# ANDHRA PRADESH
# LEGISLATIVE ASSEMBLY DEBATES

అధికార నివేదిక

**OFFICIAL REPORT**

మంగళవారము, మార్చి 1, 2005

12 వ శా. స. III స. వాల్యూం -- II నంబరు -- 5

శక సంవత్సరము - 1926, ఫాల్గుణం - 10

## TUESDAY, THE 1st MARCH, 2005

**12 L.A. III S. VOL-- II No. - 5**

**10 - Phalgun , 1926 - S.E.**

#


శాసనసభ సచివాలయము

పబ్లిక్ గార్డెన్స్

హైదరాబాదు - 500 004.

**LEGISLATURE SECRETARIAT**
**PUBLIC GARDENS**
**HYDERABAD**
**500 004.**

ఆంధ్రప్రదేశ్ శాసనసభ

# ప్రధాన అధికారులు

| | | |
|---|---|---|
| సభాపతి | ః | శ్రీ కె. ఆర్. సురేష్ రెడ్డి |
| అధ్యక్షుల పేర్ల పట్టిక | ః | శ్రీ సి. నర్సిరెడ్డి<br>శ్రీ బి. వేదవ్యాస్<br>డా. జి. కుతూహలమ్మ<br>శ్రీ డి. శ్రీధర్ బాబు<br>శ్రీ ఎ. గోవింద నాయక్ |
| కార్యదర్శి | ః | శ్రీ కె. తుల్జానంద్ సింగ్ |
| సంయుక్త కార్యదర్శి | ః | శ్రీమతి వి. జయకుమారి<br>శ్రీ పి. వెంకటరామారావు |
| ఉప కార్యదర్శులు | ః | శ్రీ ఎస్.ఆర్.సి. నర్సరాజు<br>శ్రీ బి. పద్మారెడ్డి<br>శ్రీ షాబాజ్‌ఖాన్<br>శ్రీ ఎస్. వెంకటేష్ |
| సహాయ కార్యదర్శులు | ః | శ్రీ ఎస్. రాజ సదారామ్<br>శ్రీ యు. జగదీశ్వర్<br>శ్రీ ఎన్. అంజయ్య<br>శ్రీ డి.శివరావు<br>శ్రీ ఎం. పాండురంగాచార్య<br>శ్రీ పి. సీతారాములు<br>శ్రీ కె.ఎ.నర్సింహరాజు<br>శ్రీ డి. నర్సింహులు<br>శ్రీ పి. సత్యనారాయణ |
| చీఫ్ రిపోర్టర్ | ః | శ్రీమతి వి. గిరిజా సుందరి |

--------

ఆంధ్రప్రదేశ్ శాసనసభ చర్చలు
అధికార నివేదిక

( పన్నెండవ శాసనసభ)
( మూడవ సమావేశపు ః పదకొండవ రోజు )
మంగళవారము, మార్చి **1, 2005**
సభ ఉ. గం. **8.30** లకు ప్రారంభమైనది
( గౌ. సభాపతి అధ్యక్ష స్థానములో వున్నారు )

----------

**1-3-2005**

విషయ సూచిక

1. సభా సమక్షంలో ఉంచిన పత్రములు

2. సభా సమక్షంలో పెట్టిన పత్రము

3. ప్రభుత్వ బిల్లు

2005, జాతీయ న్యాయశాస్త్ర అధ్యయన, పరిశోధనల అకాడమీ విశ్వవిద్యాలయ (సవరణ) బిల్లు

(ప్రవేశపెట్టబడినది)

4. 2005-06 సం. పు వార్షిక ఆదాయ, వ్యయ పట్టిక (బడ్జెట్) పై సాధారణ చర్చ

(ఆరవ(చివరి)రోజు)

---------

MR. SPEAKER: All Papers to be laid on the table are deemed to have been laid on the table of the House. All Papers to be placed on the table are deemed to be placed on the table of the House.

## సభా సమక్షంలో ఉంచిన పత్రములు

1. A copy of the 4th Annual Report of Eastern Power Distribution Company of Andhra Pradesh Limited, Visakhapatnam for the year 2003-04, in compliance with Sections 617 and 619(A) of the Companies Act, 1956.

2. A copy of the Fourth Annual Report of Southern Power Distribution Company of Andhra Pradesh Limited for the year 2003-04, in compliance with Sections 617, 619, 619(A) and 619(B) of the Companies Act, 1956.

## సభా సమక్షంలో పెట్టిన పత్రము

1. A copy of the report on the decisions of the Business Advisory Committee taken at its meeting held on 28th February, 2005.

## ప్రభుత్వ బిల్లు

## 2005, జాతీయ న్యాయశాస్త్ర అధ్యయన, పరిశోధనల అకాడమీ విశ్వవిద్యాలయ (సవరణ) బిల్లు

(ప్రవేశపెట్టబడినది)

SRI K. ROSAIAH: (Deputising the Hon'ble Chief Minister): Speaker sir, I beg to move:

" That leave be granted to introduce The National Academy of Legal Studies and Research University (Amendment) Bill, 2005. "

MR. SPEAKER: Motion moved. The question is :

" That leave be granted to introduce The National Academy of Legal Studies and Research University (Amendment) Bill, 2005. "

**(PAUSE)**

The motion was carried and the Bill was introduced.

## 2005-06 సం. పు వార్షిక ఆదాయ, వ్యయ పట్టిక (బడ్జెట్) పై సాధారణ చర్చ

**(ఆరవ(చివరి)రోజు)**

MR. SPEAKER: Now, discussion on Budget. Sri T. Veerabhadram Garu will start the discussion.

శ్రీ తమ్మినేని వీరభద్రం : (ఖమ్మం ) అధ్యక్షా .......

శ్రీ పై. రామకృష్ణుడు (తుని): మాకు అవకాశం ఇస్తే బాగుంటుంది సార్.

MR. SPEAKER: He has already started. Let him complete his speech.

శ్రీ ఎన్. చంద్రబాబునాయుడు (కుప్పం) : మిమ్మల్ని రిక్వెస్టు చేస్తున్నాము. వీరభద్రంగారు తమ స్పీచ్ మధ్యలో ఉన్నట్లయితే, మేము అడిగేవాళ్లం కాదు. వారు జస్ట్ డేస్ కౌంట్ కోసం ఇనీషియేట్ చేశారు. Yes, I am starting it అని చెప్పి వారు ముగించారు. Why don't you give us opportunity to start the debate?

MR. SPEAKER: Since he has already initiated, let him complete his speech. The main opposition will be given ample time in the budget discussion.

SRI KOMIREDDI RAMULU: Speaker sir, I have gone through the Budget speeches of last year and they found to be very lengthy. I request the Speaker that let there be very short discussion on the Budget.

శ్రీ తమ్మినేని వీరభద్రం : గౌరవనీయ అధ్యక్షా ! ఎట్టకేలకు బడ్జెట్‌పైన చర్చ ప్రారంభం అవుతున్నందుకు, ఆ అవకాశం నాకు ఇచ్చినందుకు సంతోషము. మీకు ప్రత్యేక ధన్యవాదాలు తెలియచేస్తున్నాను.

బడ్జెట్‌పైన చర్చను ఇనీషియేట్ చేయడానికి ప్రధాన ప్రతిపక్షానికి హక్కు ఉంది. దానిని ఎవరూ కాదనడం లేదు. అయితే వారు సస్పెండ్ అయ్యే పని చేసి బయటకు వెళ్లిపోయిన తరుణంలో వారి బాధ్యతను మేము తీసుకోవలసి వచ్చి, ఇనీషియేట్ చేశాము. అయితే ఒకసారి ప్రారంభం చేసిన తరువాత..........

(తెలుగుదేశం పార్టీ సభ్యుల నుండి అంతరాయం )

చంద్రబాబునాయుడుగారు అబ్జెక్టు చేశారు కాబట్టి చెపుతున్నాను. మాది చిన్న పార్టీయే. మీది పెద్ద పార్టీయే. అయితే స్పీకర్‌గారు ఒక హామి ఇచ్చారు, మేము ప్రారంభించినా, తొందరగా ముగించేటట్లు చూస్తాను, ప్రధాన ప్రతిపక్షానికి ఎక్కువ సమయం ఇస్తానని అన్నారు. వారికి ఎక్కువ సమయం ఇవ్వండి సార్, అభ్యంతరం లేదు, కాని మమ్మల్ని మాత్రం తొందరగా ముగించమని అనకండి.

సార్, మొత్తం రాష్ట్ర ప్రజలు ఏమనుకుంటున్నారంటే, బడ్జెట్ సమావేశాలు జరుగుతున్నాయని. కాని ఇక్కడ చూస్తే బడ్జెట్ సమావేశాలు జరుగుతున్నట్లుగా కనపడటం లేదు. గత తొమ్మిది, పది రోజులుగా చూస్తే, అజెండాలో కూడా బడ్జెట్‌పైన ఆరవ రోజు చర్చ అని, నిన్నటి రికార్డులు చూస్తే అయిదవ రోజు చర్చ అని ఇలా కేవలం కాగితాల మీదనే ఉంది తప్ప వాస్తవంగా లేదు. నేను 11 సెకండ్లు మాట్లాడి ఇనీషియేట్ చేస్తే, 11 సెకండ్లు బడ్జెట్‌పైన మాట్లాడిన తరువాత ఆరు రోజుల పాటు చర్చ ఆగిపోయిన చరిత్ర బహుశా ఈ రాష్ట్ర శాసనసభలో ఉందో లేదో నాకు తెలియదు. అటువంటి విచిత్రమైన పరిస్థితుల్లో మన బడ్జెట్ సమావేశాలు జరుగుతున్నాయి. ఇప్పుడు కూడా ఒక్క రోజులోనే చర్చను ముగించుకునే పరిస్థితి వచ్చింది. మరి ఈ బడ్జెట్‌పైన జరిగే చర్చకు న్యాయం జరుగుతుందా అనేది నాకు ఉన్న సందేహము. దీనికి ఎవరినీ బాధ్యుల్ని చేయడం లేదు. అయితే చర్చ జరగాలని కూడా ఇక్కడ ఎవరికీ ఆసక్తి ఉన్నట్లుగా నాకు కనపడటం లేదు. అటు పాలకపక్షానికి గాని, ఇటు ప్రధాన ప్రతిపక్షానికి కాని అది ఉన్నట్లయితే, ఇతర విషయాలపైన అంత అదనపు కేంద్రీకరణ, అనవసరపు కేంద్రీకరణ చేసి ఉండేవారు కాదని నా అభిప్రాయం.

సరే ఏమైనా ఈ చర్చ జరుగుతున్నందుకు సంతోషమే. కాని ఈ చర్చకు న్యాయం కల్గించేలా చేయాలని అందరికీ విజ్ఞప్తి చేస్తున్నాను. రాబోయే సంవత్సరానికి రాష్ట్రంలో చేయబోయే అభివృద్ధి కార్యక్రమాల పట్ల, అట్లాగే ఈ రంగాలకు చేసే కేటాయింపుల పట్ల ప్రభుత్వ వైఖరిని ఆర్థిక మంత్రి ప్రతిపాదించారు. బడ్జెట్‌ను చాలా వివరంగా పెట్టారు. ప్రాధాన్యత రంగాలుగా వ్యవసాయ రంగం, రైతులు, గ్రామీణాభివృద్ధి అని ప్రకటించినటువంటి ఈ ప్రభుత్వం వ్యవసాయానికి, ఆ రంగాలకు తగిన న్యాయం జరపలేదని మేము

అభిప్రాయపడుతున్నాము. ఈ రోజున నేను ఇక్కడ చెప్పే అభిప్రాయాలన్నీ మా పార్టీ అభిప్రాయాలుగా చెపుతున్నాను. నేను ముందే సెలవిచ్చినట్లుగా మాది చిన్న పార్టీయే. స్పీకర్‌గారు ఒక సందర్భంలో .....

(మీది నేషనల్ పార్టీ అని అధికార పక్ష సభ్యులు అన్నారు )

Thank you అండీ ! స్పీకర్‌గారు ఒక సందర్భంలో చెప్పినట్లుగా ఎక్కువ సంఖ్యలో మెంబర్లు ఉన్నారు కాబట్టి వారికి ఎక్కువ సమయం ఇస్తామన్నారు. అట్లాగే ప్రతిపక్షనాయకులు మాట్లాడుతూ, ఎక్కువ సంఖ్యలో ఓట్లు వచ్చాయి కాబట్టి మాకు ఎక్కువ టైమ్ ఇవ్వాలన్నారు. ఈ రెండూ కూడా కరక్టేనండీ. కాని ఈ రెండూ కూడా క్వాంటిటికీ సంబంధించిన విషయాలు. క్వాలిటీకి సంబంధించిన విషయాలు కాదు. ఇప్పుడు క్వాలిటీ కూడా చూడాలని నా అభిప్రాయం. చెప్పే విషయాలనుబట్టి, చెప్పుతున్న పార్టీ యొక్క పాత్రనుబట్టి కూడా ఆలోచించవలసిన అవసరం ఉంటుందని మొదటే విజ్ఞప్తి చేస్తున్నాను.

బడ్జెట్‌ను విశ్లేషించడం అంటే, కేవలం అంకెలను విశ్లేషించడం, ఏ అంకెలు దేనికి కేటాయించారు అని చెప్పడం ఒక పద్ధతి. ఎక్కువ జరిగిందా, తక్కువ జరిగిందా అని విశ్లేషించడం. కాని నేను అనుకోవడం, అంకెలను విశ్లేషించడం మాత్రమే కాదు, బడ్జెట్ యొక్క లక్ష్యం, మన కేటాయింపుల యొక్క లక్ష్యం సాధారణ ప్రజలకు ఎంత వరకు చేరింది అని పరిశీలన చేయవలసిన అవసరం ఉంది. కొన్ని వాస్తవాలను, కొన్ని నిజాలను అంకెలు ప్రతిబింబించలేవు. కొన్ని వాస్తవాలను అంకెలు ప్రతిబింబించవు. మామూలుగా అభివృద్ధి అంటే ఉదాహరణకు ప్రపంచ బ్యాంకు దృష్టిలో ఐ.టి. పెరుగుదల, టూరిజం పెరుగుదల, రోడ్లు, బిల్డింగుల పెరుగుదల, లాభాల పెరుగుదల, లోటు తగ్గించుకోవడం కూడా అభివృద్ధియే. ఇవీ ప్రపంచబ్యాంకు యొక్క ప్రయార్టీలు. గవర్నమెంట్ యొక్క ప్రయార్టీలు చూస్తే, సెంట్రల్ గవర్నమెంట్ కానివ్వండి, స్టేట్ గవర్నమెంట్స్ కానివ్వండి, జిడిపి పెరుగుదల, జిఎస్‌డిపి పెరుగుదల లేక అభివృద్ధి అంటే ప్రాఫిట్ రేట్లు, షేర్ మార్కెట్ పెరుగుదల ఈ రకమైన అంకెల్ని చూసి అభివృద్ధి నిర్ణయించే పరిస్థితి ఉంటుంది. కాని వాస్తవ పరిస్థితి పూర్తి విరుద్ధంగా ఉంటుంది. ఒక రైతు దృష్టిలో అభివృద్ధి అంటే ఏమిటి? పొద్దస్తమానం కష్టపడి, ఎండలో, వానలో కష్టపడి పండించిన తన మిర్చి పంటకు గిట్టుబాటు ధర వచ్చిందా లేదా అనేదే రైతు దృష్టిలో అభివృద్ధి. పొద్దస్తమానం కష్టపడిన వ్యవసాయ కూలీకి సాయంత్రానికి కడుపు నిండా తినడానికి అన్నం ఉందా లేదా అనేది వ్యవసాయ కార్మికుని దృష్టిలో అభివృద్ధి . అతనికి అన్నం ఉన్నా లేకపోయినా, ఇతనికి మిర్చి రేటు వచ్చినా రాకపోయినా ఈ దేశంలో, ఈ రాష్ట్రంలో అభివృద్ధి అనేది చాలా బ్రహ్మాండంగా కనపడే అవకాశం ఉంది. ఎందువల్లనంటే, జిడిపి, జిఎస్‌డిపి ఏమి చెపుతున్నది అంటే పండిన పంటయొక్క క్వాంటిటీ గురించి చెపుతుంది. ఖమ్మం జిల్లాలో ఒక వేయి టన్నుల మిర్చి పంట పండితే, ఆ వేయి టన్నుల పంట అభివృద్ధి కిందకే వస్తుంది. టన్నుకి నాలుగు వేల రూపాయలు వచ్చినా, తక్కువ వచ్చినా, ఆ వేయి టన్నుల క్వాంటిటీలో డిఫరెన్సు లేదు. ఒక టన్నుకి వేయి రూపాయలు వచ్చినా క్వాంటిటీలో మార్పు లేదు. క్వాంటిటీలో మార్పు లేనంత వరకు, టోటల్ ప్రొడక్షన్‌లో మార్పు లేనంతవరకు మన అభివృద్ధిలో ఏ మాత్రం తేడా ఉండదు. దేశ స్థాయిలో చూసినా, రాష్ట్ర స్థాయిలో చూసినా పండిన పంటను లెక్క వేస్తారు, తీసిన గనులను లెక్క వేస్తారు, బ్యాంకుల్లో సర్క్యులేషన్ లెక్క వేస్తారు, సర్వీసుల యొక్క క్వాంటిటీని లెక్క వేస్తారు. ఈ రకంగా క్వాంటిటీల లెక్కలు తప్ప, అంటే సంపాదన అభివృద్ధి అయిన లెక్క తప్ప, సంపాదన డిస్ట్రిబ్యూషన్ గురించి పట్టించుకోవడం లేదు ప్రభుత్వాలు. డిస్ట్రిబ్యూషన్ ఎలా? పండిన పంట విలువ పది వేల రూపాయలు ఉంటే, దాంట్లో బ్రోకర్‌కు ఎంత పోయింది, మార్కెట్ మధ్యదళారీకి ఎంత పోయింది, వ్యాపారస్తుడికి ఎంత పోయింది,

కష్టపడని కూలీకి ఎంత పోయింది, కష్టపడిన రైతుకు ఎంత వచ్చింది అని లెక్క తీస్తే, అది జిడిపిలో ఉండదు, జిఎస్‌డిపిలో ఉండదు. కాబట్టి ఈ అంకెలను మాత్రమే చూసి అది అభివృద్ధి అనుకుంటే చాలా పొరపాటు. కాబట్టి వాస్తవాల్ని ప్రభుత్వాలు పరిశీలించవలసి ఉంది. కేవలం అంకెల మీద కేంద్రీకరణ కాదు. రోశయ్యగారు చాలా సమర్థులు, చాలా వివరంగా బడ్జెట్ పెట్టారు. కాని నేను అనుకోవడం రోశయ్యగారు ఈ బడ్జెట్‌ను ప్రవేశపెట్టడంలో అర్థశాస్త్రం మీద కంటే అంకెల గణితం మీద ఎక్కువుగా ఆధారపడ్డారు. దేనికి ఎంత అంకెలు కేటాయించారు అనే విషయాన్ని చూసుకున్నారు తప్ప, దాని చేరిక ఎక్కడకు వెళ్లుతున్నది అనేది మనం పరిశీలన చేయడం లేదు. అంకెలు కాస్త కాస్త పెంచడం ఎప్పుడూ జరిగే పని. మేము అభివృద్ధి చేశామని చెప్పడానికి గత సంవత్సరపు అంకెల్ని ఈ సంవత్సరపు అంకెల్ని పోల్చి చూస్తారు. ప్రతి సంవత్సరం ఎంతో కొంత అభివృద్ధి కనపడుతూనే ఉంటుంది. ప్రతి సంవత్సరం ఆటోమ్యాటిక్‌గా ఏ ప్రభుత్వం అయినా, తెలుగుదేశం పోయి, కాంగ్రెస్ వచ్చినా,కాంగ్రెస్ పోయి తెలుగుదేశం వచ్చినా, లేదా ఈ రెండూ కాకుండా ఇంకొకటి వచ్చినా,ఆటోమ్యాటిక్‌గా జరిగే అంకెల పెరుగుదల, ఆటోమ్యాటిక్‌గా పెరిగే ఇన్‌కమ్ పెరుగుదల, ఆటోమ్యాటిక్‌గా జరిగే ఎక్స్‌పెండేచర్ పెరుగుదల ఎప్పుడూ ఉంటూనే ఉంటుంది. ఆ మాత్రం పెరుగుదలను మాత్రమే చూసి మనం సంతోషం పడితే ప్రయోజనం లేదు. మన చాతుర్యం, మన సమర్థత మన డైనమిజం ఏయే ప్రాధాన్యతా రంగాలకు ఎంత ఎక్కువ కేటాంచాము, దాని వల్ల ఎంత ఫలితం తీసుకొని వచ్చాం అనే దానిపైన ఆధారపడి ఉంటుంది. ఆ రకమైన స్పృహతో సాధారణ ప్రజలకు, బడుగు, బలహీన వర్గాలకు ఈ రాష్ట్రంలో ఉన్న దళితులకు, గిరిజనులకు, చేతివృత్తుల వారికి, మహిళలకు, గ్రామీణ పేదలకు ఉపయోగం కలిగే విధంగా మన కేటాయింపులు, మన అప్రోచ్, మన పథకాలు ఉన్నాయా అనేది పరిశీలన చేస్తే మేము ఆశించినంతగా లేవు. అసలే లేవు అని నేను అనడం లేదు. అయితే మేము ఆశించినంతగా మాత్రం ఈ బడ్జెట్ లేదు. ఆ రకమైన కృషి జరగలేదని నేను చెప్పదలచుకున్నాను. కాబట్టి అంకెలు మాత్రమే చూడకుండా వాస్తవ అభివృద్ధి ఏమిటి అనేది చూస్తే, వాస్తవంగా ప్రజలకు చేరింది ఏమిటి అనేది చూస్తే చాలా బలహీనంగా ఉంది. ఈ రోజున రాష్ట్రంలో ఉన్న పరిస్థితుల్లో అలాంటి సంక్షేమ చర్యలకు, అలాంటి సంక్షేమ పథకాలకు, సామాన్య పేదలకు అందుబాటులో తీసుకుని వచ్చే అంశాలకు ప్రాధాన్యత ఇస్తేనే సరైన బడ్జెట్ అవుతుంది.

నీటిపారుదల రంగానికి కేటాయింపులు జరిపారు. గతంలో చెప్పాము, ఇప్పుడూ చెపుతున్నాము. రాష్ట్ర బడ్జెట్‌లో గతంలో ఎన్నడూ లేనంత ఎక్కువ మొత్తాన్ని నీటిపారుదల రంగానికి కేటాయించాడం చాలా హర్షణీయమైన పరిణామం. అందుకు ఈ కాంగ్రెస్ ప్రభుత్వానికి మా పార్టీ తరఫున నేను ప్రత్యేకించి అభినందనలు తెలియచేస్తున్నాను. అందులో సందేహం లేదు. కాని అదే సమయంలో గ్రామీణాభివృద్ధి అంటే, వ్యవసాయం అంటే, కేవలం నీటిపారుదల ఒక్కటే కాదు. వ్యవసాయం అంటే నీటిపారుదల, విద్యుత్, పరపతి, మార్కెటింగ్, విత్తనాలు, ఎరువులు --ఇవన్నీ కలిపితేనే వ్యవసాయం. ఈ మొత్తాన్ని అభివృద్ధి చేసి, దానికి అవసరమైన చర్యలు ఈ ప్రభుత్వం తీసుకుంటుందా? ఈ మొత్తాన్ని అభివృద్ధిచేసే దానికి అవసరమైన కేటాయింపులు ఈ ప్రభుత్వం చేసిందా? కేవలం నీటిపారుదల వరకే కేటాయించి అదే అభివృద్ధి అనుకుంటే అది సరైన అవగాహన అని నేను అనుకోవడం లేదు. నీటిపారుదల రంగానికి కేటాయించడం మంచి పనా కాదా? మంచి పని కాదని ఎవరూ అనడం లేదు. మేమూ అనడం లేదు. పాలు తాగితే ఆరోగ్యం. దానిని ఎవరూ తప్పు పట్టరు. కాని పాలు మాత్రమే తాగి బ్రతకడం చాలా కష్టం. ఏ ఫుడ్ అయినా బ్యాలన్స్‌డ్‌గా ఉండాలి. పాలుతోపాటు ఇతర ప్రోటీన్లు, విటమిన్లతో కూడిన ఆహారం కూడా తీసుకోవాలి. ప్రకృతి వైద్యం ఏమి చెపుతుంది? నీళ్లు బాగా తాగండి అని. నీళ్లు తాగడం చాలా మంచిదే. కాని నీళ్లు మాత్రమే తాగితే

బతకరు......రాజశేఖర్‌రెడ్డిగారు నవ్వుతున్నారు. Thanks వింటున్నందుకు. నీళ్లు మాత్రమే తాగితే బతకరు. అయితే నీళ్లు తాగడం తప్పా? నీళ్లు చాలా మంచిది. అట్లాగే నీటిపారుదల రంగానికే ఎక్కువ కేటాయించామని చెప్పుకోవడం కరెక్టు కాదు. గత ప్రభుత్వంతో పోల్చినపుడు, ఈ ప్రభుత్వం నీటిపారుదల రంగానికి ఎక్కువ కేటాయింపులు జరుపుతున్నది. ఆ స్పష్టమైన తేడా చూపిస్తున్నది. దానికి మేము సంతోషిస్తున్నాము......

(అధికార పక్షం నుండి హర్షధ్వానాలు )

కానిఅదే సమయంలో నీటిపారుదల రంగానికి మాత్రమే కేటాయించడం ....ఆ కేటాయింపులో కూడా కొన్ని లోపాలున్నాయి...వాటి గురించి కూడా చెపుతాను....కాని ఆ కేటాయింపులు ద్వారా మాత్రమే రాష్ట్రం సంపూర్ణంగా, సమగ్రమైన అభివృద్ధి చెందుతుందని అంచనా వేయడం సరైనది కాదేమో ఒకసారి ఆలోచించవలసిందిగా నేను ప్రత్యేకంగా విజ్ఞప్తి చేస్తున్నాను. అయితే ఈ కేటాయింపుల్లో, ఈ బడ్జెట్ ప్రతిపాదనల్లో సమతుల్యత లోపించడం వెనక ఉన్న కారణం ఏమిటి? దీంట్లో రోశయ్యగారి పొరపాటు ఉందని నేను ఎంత మాత్రం భావించడం లేదు. ఆయన చాలా మంచి వ్యక్తి. వారు ఉదారస్వభావులని, దయా గుణం కలవారని చాలా మంది చెపుతుంటారు. నేను కూడా దానిని నమ్ముతున్నాను. అయితే నాకు ఎక్కువగా వారితో పరిచయం లేదు. కాని రోశయ్యగారి ఇష్టాఇష్టాలను బట్టి, గుణగణాలను బట్టి ఈ బడ్జెట్ రూపొందింది అని నేను అనుకోవడం లేదు. గత ప్రభుత్వ హయాంలో మేము ఒక విమర్శ చేస్తూ ఉండేవాళ్లము. ఆ ప్రభుత్వాన్ని ప్రపంచబ్యాంక్ నడుపుతున్నదని, ప్రపంచ బ్యాంక్ ఆలోచనల ప్రకారం బడ్జెట్‌లు వస్తున్నాయని, ప్రపంచ బ్యాంక్ ఆలోచనల ప్రకారం ఇక్కడ విధానాలు నిర్ణయించబడుతున్నాయని, అమలుపరచబడుతున్నాయని చెప్పి విమర్శించే వాళ్లము. దానిని అప్పుడు బాబుగారు ఖండించారు. రాజశేఖర్‌రెడ్డిగారు సమర్థించారు. నిజమే, తెలుగుదేశం ప్రభుత్వం ప్రపంచబ్యాంక్ విధానాలను అవలంభిస్తున్నది, ప్రపంచబ్యాంక్ జీతగాడు చంద్రబాబు మోసగాడు అని ఒక నినాదం ఇచ్చాము. దయచేసి చంద్రబాబునాయుడుగారు క్షమించాలి. అందులో వ్యక్తిగతమైన నింద లేదు. వ్యక్తిగతమైన పేరు పైకి కనపడినప్పటికీ, అది వ్యక్తిగతమైన నింద కాదు. ప్రపంచ బ్యాంక్ జీతగాడు అని విమర్శించామంటే, దాంట్లో విధానపరమైన విమర్శ తప్ప వ్యక్తిగత నింద కానే కాదు. తెలంగాణా ప్రాంతంలో జీతగాడు అంటే పాలేరు అని అర్థం. అంటే యజమాని చెప్పింది చేసేవాడు అనే అర్థం. అంతే తప్ప నీచుడనో, క్రూరుడనో, దుర్మార్గుడనో, పనికిమాలిన వాడనో అర్థం కాదు. యజమానికి విశ్వాసపాత్రంగా పనిచేసే వాడని. అంటే ఇక్కడ ఉన్న ముఖ్యమంత్రి లేదా ఇక్కడ ఉన్న ప్రభుత్వం ప్రపంచ బ్యాంక్‌కు విశ్వాసపాత్రంగా పనిచేస్తున్న ప్రభుత్వంగా ఉందని విధానపరమైన విమర్శతో అన్న మాటలే తప్ప వ్యక్తిగత నింద కాదు. అంటే మా ఉద్దేశ్యం ఇక్కడ ఎన్నికైన ప్రభుత్వం, ముఖ్యమంత్రి, మంత్రివర్గం, ఎగ్జిక్యూటివ్ మొత్తం కూడా ఎన్నుకున్న 8 కోట్ల మంది రాష్ట్ర ప్రజానీకాకి బాధ్యులై ఉండాలి. ఈ ప్రజల యొక్క ఆలోచనల ప్రకారం పనిచేయాలి. ఈ ప్రజలకు మనం ఏమి చెప్పామో, ఆ రకంగా పరిపాలించాలి. ఒకవేళ ప్రజలకు చెప్పిన దానికి భిన్నంగా చేయవలసి వచ్చినపుడు, తమ బుర్ర ప్రకారం పనిచేయాలి. అంతేతప్ప, ప్రపంచ బ్యాంక్ కాని, ఇతర సంస్థలు కాని, విదేశీ సంస్థల ప్రమేయం ఉండకూడదు. వారు చెప్పినట్లుగా మన పరిపాలన నడవకూడదు, డెమక్రాటిక్ రూల్, డెమక్రాటిక్ కాంక్ష ఉండాలనేదే మా విమర్శగా ఉంది. ఆనాడు రాజశేఖర్‌రెడ్డిగారు కూడా మాతో ఏకీభవించారు. అనేక సదస్సుల్లో, అనేక సభల్లో, ఎన్నికల ప్రచారాల్లో సూటిగా ఇదే విమర్శను వారు కూడా చేశారు గత ప్రభుత్వం పట్ల. అయితే ఈరోజున అనేక విషయాల్లో ఆ ప్రపంచబ్యాంక్ ముద్రలు కనపడుతున్నాయి. బడ్జెట్ కేటాయింపుల్లో కాని, బడ్జెట్‌ను ప్రవేశపెట్టిన తీరుపట్ల కాని, బడ్జెట్‌పైన ఉన్న మీ అవగాహన పట్ల కాని, ప్రపంచ బ్యాంక్ యొక్క ప్రభావం ఉంది అనేది మా అనుమానం, మా ఆరోపణ. దీనికి ప్రభుత్వం నుండి సమాధానం కావాలి అని

కోరుతున్నాను. గత తొమ్మిది సంవత్సరాలుగా ప్రపంచ బ్యాంకు గురించి చాలా తీవ్రమైన చర్చ జరిగిన నేపథ్యంలో, ఎన్నికల్లో కూడా ప్రజల ముందు ప్రపంచ బ్యాంక్ విధానాలు చర్చనీయాంశాలైన నేపథ్యంలో తప్పకుండా ఓటర్ల తీర్పు కూడా ఆ అంశాలపైనే ఉంది అనేది స్పష్టం. కాబట్టి ప్రపంచ బ్యాంక్ విధానాలను వ్యతిరేకించిన ఓటర్లను, ప్రపంచ బ్యాంక్ విధానాలను వ్యతిరేకించిన మన ప్రజల్ని మనం మోసం చేయకూడదు. వాళ్లకు ఉన్నది ఉన్నట్లుగా చెప్పాలి. మీరు ప్రపంచ బ్యాంక్ పాలసీలను అనుసరిస్తున్నారని పూర్తిగా మేము నింద వేయడమో, ఆరోపించడమో జరగక్కర్లేదు. మా విజ్ఞప్తి ఏమిటంటే, మీరు పారదర్శకంగా సభ ముందుకు రండి. తెలుగుదేశం ప్రభుత్వాన్ని ఆనాడు మనం ఏ డిమాండ్ అయితే చేశామో, ప్రపంచ బ్యాంక్ అప్పు పత్రాలను బయట పెట్టమని అడిగామో, ఏ conditionalities ను చర్చకు పెట్టమని అడిగామో, దానినే ఇప్పుడు అమలుచేయమని కోరుతున్నాము. ఈ రోజున ప్రాజెక్టుల పట్ల ప్రపంచ బ్యాంక్ వైఖరి ఏమిటి? మన బడ్జెట్ అలొకేషన్స్ పట్ల ప్రపంచ బ్యాంక్ వైఖరి ఏమిటి? మన రాష్ట్రంలో ఉన్న ఉద్యోగస్థుల పట్ల, ఉద్యోగాలను తగ్గించడం పట్ల ప్రపంచ బ్యాంక్ వైఖరి ఏమిటి? సబ్సిడీలను తగ్గించడం పట్ల ప్రపంచ బ్యాంక్ వైఖరి ఏమిటి? ఉచిత విద్యుత్ ఇస్తామని ప్రకటించిన తరువాత, దానిని వెనక్కి తీసుకోవడంలో ప్రపంచ బ్యాంక్ పాత్ర ఎంత? ఎందువల్లనంటే, ఎన్ని వందల కోట్ల రూపాయలు అయినా ఈ ప్రభుత్వం భరించగలదు. ముఖ్యమంత్రిగారు ఒక సందర్భంలో చెప్పినట్లుగా కేవలం పది శాతం మందిని మాత్రమే మినహాయిస్తాం ఈ కొత్త విధానం ద్వారా అని చెప్పిన సందర్భంలో, 90 శాతాన్ని భరించగల్గినపుడు మనం, ఆ పది శాతం మాత్రం ఎందుకు భరించలేకపోతున్నాము? అంటే పది శాతమా, తొంభై శాతమా, వంద కోట్ల రూపాయల భారం ఎక్కువా, 150 కోట్ల రూపాయల భారం ఎక్కువా అనే పాయింట్ ఇక్కడ కానే కాదు.
ఉ 8 . 50

ఉచితమా, ఉచితం లేదా అనేది ఉచితం అంటే ఒప్పుకోరు . కాబట్టి విధానం మారిందా ? మద్యం పట్ల మన పాలసీ మారడానికి కారణం ఏమిటి ? వాటి అన్నింటిపట్ల ప్రపంచబ్యాంకు ముద్ర ఉంది . ఈ విషయాలు స్పష్టంగా సభముందుంచాలని విజ్ఞప్తి చేస్తున్నాను . ప్రపంచబ్యాంకు పట్ల మన ప్రభుత్వవైఖరి ఏమిటి ? అప్పుల పట్ల మన ప్రభుత్వవైఖరి ఏమిటి ? ఒక విషయం స్పష్టంగా చెప్పదలచుకున్నాము . ప్రపంచబ్యాంకుకు గుడ్డిగా వ్యతిరేకులం కాము . అక్కడక్కడ కొన్ని మాటలు వస్తున్నాయి . మీ పశ్చిమబెంగాల్ ప్రభుత్వం ప్రపంచబ్యాంకు అప్పులు తేలేదా , మీ విధానాలే ఆచరిస్తున్న చైనా ప్రభుత్వం ప్రపంచబ్యాంకు అప్పులు తేవడంలేదా అనే చర్చకు మేము సిద్ధంగా వున్నాము . ప్రపంచబ్యాంకు అప్పులు అనే ఎజెండా తెస్తే మా చైనా ఏమిచేసింది, వెస్ట్‌బెంగాల్ ఏమిచేసింది ఆంధ్ర ఏమిచేసింది, ఆంధ్ర లో చంద్రబాబు ఏమిచేశారు, రాజశేఖర రెడ్డిగారు ఏమి చేస్తున్నారు అనే విషయాలు వివరంగా, క్యాటగరికల్‌గా చర్చ చేస్తే ఉపయోగకరంగా ఉంటుంది . అటువంటి చర్చ లో ప్రభుత్వవైఖరి ప్రపంచబ్యాంకు పట్ల చెప్పడానికి సిద్ధపడాలని కోరుతున్నాను . ప్రజలపట్ల విశ్వాసం ఉండాలి . అనేకసార్లు ప్రపంచబ్యాంకు పాలసీపట్ల చర్చ జరిగినపుడు ఒక స్పష్టమైన వైఖరి ప్రదర్శించండి . ప్రపంచబ్యాంకు అంశం ఎట్లా చేస్తున్నారు అంటే, కేంద్రంలో ముందస్తు బడ్జెటు . జీరో బడ్జెట్లు . రోశయ్యగారు ఒక సందర్భంలో చెప్పినట్లు గుర్తు . జీరో బడ్జెటు, ముందస్తు బడ్జెటు అలవాటు లేదు . నేను సంప్రదాయక బడ్జెటు ప్రవేశపెడతాను అన్నారు . ఇప్పుడు ముందస్తు బడ్జెటు వచ్చింది . ఎందుకు వచ్చింది ?

బడ్జెటు అంటే ఇంతకుముందు చాలా ఉత్కంఠ ఉండేది . బడ్జెటు వచ్చే వరకు ఆ రోజు ఉదయం లేచి సభలోకివచ్చి ఆర్థికమంత్రి నోట్లో నుండి బయటకు వచ్చేవరకు సస్పెన్స్ దేనిమీద పన్ను

పడుతుందో, పడితే , సిగిరెట్ త్రాగేవారు రెండు మూడు రోజుల ముందునుండే ప్యాకెట్లు తెచ్చి దాచుకుని , బడ్జెట్‌లో దానిపై ఒక్క పైసా పెరిగినా ఆ కొత్తరేటుకు అమ్ముకోవచ్చనే ఆలోచనతో తెచ్చి దాచుకునేవారు . అంత సస్పెన్స్ ఉండేది ఎక్కడ పోయింది ఆ సస్పెన్స్ ? ఎందుకు పోయింది ? దానికి అందమైన పేరు . ప్రజాస్వామ్యంలో ప్రజల సౌకర్యార్థం, ప్రజలకు అర్థం కావడానికి , ప్రజల అభిప్రాయాలు తెలుసుకోడానికి మేము ప్రయత్నం చేస్తున్నాము, ముందే ఇంటర్నెట్, వెబ్‌సైట్లో పెడుతున్నారు . ఒక ఉదాహరణ . దీనిని ఇంటర్నెట్‌లో చూచి ప్రజలు అభిప్రాయాలు చెప్పి ఒక రిక్షా కార్మికుడు, ఒక వ్యవసాయ కార్మికుడు, ఒక రైతు, ఓక వ్యాపారి, లేక ఒక చిన్న ఉద్యోగి వారి అభిప్రాయాలు చెబితే వారి అభిప్రాయం ప్రకారం బడ్జెట్‌లో ఉన్న అంశాలను మార్చి, ఆ పద్దును ఎక్కువ తక్కువ చేసిన సందర్భం ఇంతవరకు ఎక్కడా చూడలేదు . కాబట్టి చెప్పేమాటలు ఏదైతే ఉన్నాయో , ప్రజలకోసం చేస్తున్నట్లుగా మాటల వెనుక సింపుల్‌గా మన బడ్జెట్ ప్రపోజల్ ఆలోచన ముందు వరల్డ్ బ్యాంకు తెలియాలి . లేకపోతే వాళ్లు వూరుకునే విధంగా లేరు . ఇంతకుముందు సెక్రటేరియట్‌లో మన ఆఫీసర్స్‌తో పాటు కుర్చీల్లో కూర్చుని రెవ్యూచేసిన సందర్భాలు ఉన్నాయి . ఇప్పటికీ ఆ సంప్రదాయం నడుసున్నది . కాబట్టి ఈ అంశాలన్నింటిమీద ప్రపంచబ్యాంకు ప్రభావం ఉందని నేను బలంగా అభిప్రాయపడుతున్నాను . ఈ విషయంలో స్పష్టత ప్రభుత్వానికి ఉండాలనీ, ఈ సభలో వెల్లడించాలనీ నేను అభిప్రాయపడుతున్నాను .

అట్లాగే అధ్యక్షా, అప్పుల గురించి . మన అప్పులు పెరిగిపోతున్నాయి . మన రాష్ట్రానికి అప్పులు పెంచింది చంద్రబాబుగారు అనే ఇంప్రెషన్ రాష్ట్రంలో ఉంది . ఇంతకుముందు చాలా తక్కువగా ఉండేవి . వాస్తవం అట్లాగే ఉంది . ఈ సందర్భంలో రోశయ్యగారు కానీ ముఖ్యమంత్రిగారు కానీ, ఇతర పెద్దలంతా చెప్పినట్లుగా రాష్ట్రంలో కాంగ్రెస్ అధికారంలో దిగిపోయే నాటికి మధ్యలో ఎన్ టి రామారావుగారి ప్రభుత్వాన్ని కలుపుకుని 94 లో దిగిపోయే నాటికి కేవలం రు 15 వేల కోట్ల అప్పు ఉంది . మీరు దిగిపోయేనాటికి 50 ఏండ్లు చేసిన అప్పులు మీరు 1, 2 సంవత్సరాలలో చేస్తున్నారు అని చంద్రబాబు నాయుడిగారిని, తెలుగుదేశం ప్రభుత్వాన్ని చాలా గట్టిగా విమర్శించాము, అందులో మేము కూడా పాలు పంచుకున్నాము . గత 7, 8 నెలల పరిపాలనలో రు 7 వేల కోట్లు అప్పులు చేశాము . రాబోయే సంవత్సరంలో రు 10 వేల కోట్ల అప్పులకు ప్రతిపాదన చేశాము . మొత్తం చూస్తే రు 17 వేల కోట్లు ఈ రెండు సంవత్సరాలలో కాంగ్రెస్ ప్రభుత్వ పరిపాలనలో కొత్తగా చేస్తున్నాము . అంటే 50 ఏండ్లు కాంగ్రెస్ ప్రభుత్వం, చివరి ఏడేండ్లలో ఎన్ టి రామారావుగారి ప్రభుత్వం కలిపి మొత్తం చూస్తే ఎంత చేశామని మనం ఏదయితే లెక్కలు కట్టామో అంతకంటే ఎక్కువ ఈ రెండు సంవత్సరాలలో చేస్తున్నాము . ఇది సమంజసమా ? అయితే ఇక్కడ ఒక పాయింట్ ఉంది . ఇరిగేషన్ కోసం చేస్తున్నాము . ఇరిగేషన్ అంటే మేము మీరు అప్పుచేసినా సమర్థించే పరిస్థితిలో ఉన్నాము . సమర్థిస్తున్నాము . ఆఖరుకు మేము వ్యతిరేకించే ప్రపంచబ్యాంకు దగ్గర అప్పుతెచ్చినా ఇరిగేషన్‌ను సమర్థిస్తామని గతంలో ప్రకటించాము, ఇప్పుడు కూడా నిండుసభలో ప్రకటిస్తున్నాము . ప్రపంచబ్యాంకు కండిషన్స్‌తో నిమిత్తం లేకుండా ఇరిగేషన్ కోసం తెస్తే అభ్యంతరం లేదు కాని అప్పులకు పరిమితి ఉండాలి . అప్పుల పట్ల అవగాహన ఉండాలి . ఇప్పుడు ఏ రకంగా ఇన్‌కం సాధించి అప్పు తీరుస్తాము ? అప్పు తీరుస్తాము అనే కండిషన్ ఉండాలి గదా ? ఇప్పుడు రు 7200 కోట్ల వడ్డీ చెల్లిస్తున్నాము . అప్పులకు సంబంధించి వాస్తవ అంకెలు మన సభకు చెప్పలేదు . ప్రపంచబ్యాంకుకు చెబుతున్నారు . రు 56 వేల కోట్ల రూపాయలు అని సభకు చెప్పిన రోజే, అప్పటి తెలుగుదేశం ప్రభుత్వం ప్రపంచబ్యాంకు రు 65 వేల కోట్లు అప్పు అని చెప్పి రిపోర్టు చేసింది . ఆ లెక్కలు చూస్తే వరల్డ్ బ్యాంకుకు చెప్పే లెక్కలు, సభకు ఇచ్చే లెక్కలు, ఎకనమిక్ సర్వేలో

చెప్పే లెక్కలు పరస్పరం పొంతన లేకుండా ఉంటున్నాయి . నేను ఇంకా వాటి జోలికిపోను . ఇతర సభ్యులు, వాళ్లు చాలా అంకెలు చెబుతారు కాబట్టి ఆ విసుగులోకి పోదలచలేదు . ఎకనామిక్ సర్వే, వరల్డ్ బ్యాంకు ఎంత లెక్క చెప్పారో అంతే లెక్క ఇస్తున్నారు . ఆ గందరగోళంలోకి పోకుండా మన రాష్ట్రానికి రు 94 వేల కోట్ల అప్పు ఉంది . అంటే వచ్చే సంవత్సరం రు 10 వేల కోట్లు అప్పు తెస్తామని బడ్జెట్‌లో ఏదైతే ప్రతిపాదించారో దానితో కలిపి రు 94 వేల కోట్లు మన రాష్ట్రానికి అప్పు కాబడుతుంది . ఇది వాస్తవం కాదా ఆర్థిక మంత్రిగారు దానికి కన్ఫర్మేషన్ ఇవ్వాలి . రు 94 వేల కోట్లు అంటే రు 22 కోట్లు రోజుకు వడ్డీ కడుతున్నాము . రు 22 కోట్లు అంటే గంటకు రు 1 కోటి కడుతున్నాము . ఇంత పెద్దఎత్తున వడ్డీ చెల్లింపుల భారం మనపైన పడుతున్న తరువాత రాష్ట్ర ఆదాయం పెంచి అప్పులు తీర్చడానికి సరైన ప్లాన్, అవగాహన ఉందా ? ఉంటే సెలవివ్వండి . దాని ప్రకారం భవిష్యత్ ప్రభుత్వాలు నడిస్తే బాగుంటుంది . అట్లా లేకపోతే మనకు కాగ్ రిపోర్టు అనేకసార్లు హెచ్చరిక చేసింది . అప్పులు లిమిట్‌లో ఉండాలి . లిమిట్ దాటకుండా చట్టం తేవాలని కాగ్ రికమండ్ చేసింది . దానిని మనం పట్టించుకోలేదు . ఆర్థికమంత్రిగారు అటువంటి రికమండేషన్ పెట్టించేదానికి సిద్ధపడతారా ? అప్పులు తీరాలంటే మన రాష్ట్ర ఆదాయం మొత్తం, రాష్ట్రంలో జిఎస్‌టిపి ఎంత ? ఈ సంవత్సరం ఆదాయ, అప్పులు ఎంత ? ఒక సంవత్సరం ఆదాయం అప్పులకు కేటాయించితే తీరిపోతుంది . నాకు చక్కటి ఉపాయం తోచింది అప్పులు తీరడానికి . రాష్ట్ర ఆదాయమంతా ఒక సంవత్సరం అప్పులకు కేటాయించితే ఆ సంవత్సమంతా రాష్ట్రప్రజలంతా పస్తు ఉంటారు . అప్పులు మొత్తం తీరతాయి . తరువాత అప్పులు చేసే అవకాశం ఉండదు ఎందుకంటే సంవత్సరం పాటు పస్తులు ఉన్న తరువాత ఎవరూ బ్రతికే అవకాశం ఉండదు . కాబట్టి అప్పులు చేసే అవకాశం లేదు . ఇంతకు తప్ప అప్పులు తీరేమార్గం లేదు. ఈ సంవత్సరం రు 10 వేల కోట్లు తీరతాయి, ఇంకొక సంవత్సరం రు 20 వేల కోట్లు తీరతాయి అని అమలుచేయడం, ఆ విధానం చెప్పడానికి మన ప్రభుత్వం దగ్గర స్పష్టమైన ప్లాన్ ఆఫ్ యాక్షన్ ప్రభుత్వం చేయగలరా అనేది నేను చెప్పదలచుకున్న అంశం . మన కేటాయింపులలో అమలు కావడంలేదు . కేటాయింపులకు ఖర్చులకు పొంతన ఉండడం లేదు . దీనిని మార్చడానికి ఎక్కడెక్కడ కేటాయింపులు చేశారో, ఎంత ఖర్చు పెట్టారో చాలా వివరాలు ఉన్నాయి . ఎక్కడయినా క్రమశిక్షణ పాటించడానికి ఒక పద్ధతి పాటిస్తారా అని ఆర్థిక మంత్రిగారిని అడుగుతున్నాను . కేంద్రప్రభుత్వానికి ఒక పద్ధతి ఉంది . నెలకు ఒకసారి సమీక్ష చేస్తున్నారు . బడ్జెట్ ఎలొకేషన్ కరక్టుగా అమలయిదా లేదా అని 6 నెలలకు ఒకసారి రెవ్యూ చేస్తున్నారు . ఇక్కడ కూడా ఆ రకంగా మధ్యంతర రెవ్యూ చేయడానికి ఆర్థిక మంత్రిగారు ప్రపోజ్ చేస్తారా ?

ఉ. 9.00

పథకాలు ప్రకటిస్తున్నారు, తీసివేస్తున్నారు అమలుచేయడంలో ఇష్టారాజ్యంగా చేస్తున్నారు . ఆ పథకాల అమలు కోసం సక్రమంగా చేయడానికి సబ్ కమిటీ వేయడానికి ఆర్థికమంత్రిగారు అంగీకరిస్తారా ? దీనిని పరిశీలించాలని ప్రభుత్వాన్ని కోరుతున్నాను .

ఈ రోజు బడ్జెట్ కేటాయింపులు చూస్తే వ్యవసాయ రంగానికి తప్ప మిగతా అన్నిరంగాలకు తగ్గింపులు జరిగాయి . సామాజిక సంక్షేమం రంగానికి చాలా తగ్గింపులు జరిగాయి . విద్యాయోజన, క్రీడలు, సాంకేతిక విద్య, సాంస్కృతిక, వైద్య, నీటి సరఫరా, గృహ నిర్మాణం గానీ, అన్నింటిలో పట్టణాభివృద్ధికి కొంత ఎక్కువ కేటాయించారు . నీటి పారుదలకు ఎక్కువ కేటాయించారు . పట్టాణాభివృద్ధి కోసం కేటాయించిన కేటాయింపులు దేనికోసం ? రోడ్లు వేయడానికి, బ్యూటిఫికేషన్ కోసం ఏ రకంగా ఖర్చు చేస్తున్నారు . దానిని బట్టి ప్రజల ఉపయోగం ఆధారపడి ఉంటుంది .

వాస్తవంగా ఈ నాడు పట్టణాలలో ఉన్న పరిస్థితి, పేదలు ఇండ్లస్థలాలకు, రేషన్ కార్డులకు చాలా తీవ్రమైన ఆందోళన పడుతున్నారు . హైదరాబాద్ నగరంలో పరిస్థితి చూసినా అంతే, హైదరాబాద్, రంగారెడ్డి జిల్లాల్లో ఇండ్లస్థలాలు ఇవ్వడానికి వీలులేదని జివో తెచ్చారు . కంటోన్మెంట్ ఏరియాలో మాపార్టీ తరఫున పాదయాత్ర జరిపినపుడు స్వయంగా పాల్గొని, సాధారణ ప్రజలను కలుసుకున్నాను, చాలా హృదయ విదారకమైన పరిస్థితులు అక్కడ వున్నాయి . మంచినీరు లేదు . డ్రైనేజ్ లేదు . ఇండ్లస్థలాలు లేవు . ఏ విధమైన సౌకర్యం లేదు . చిన్న చిన్న పనులు చేసుకుని వేల సంఖ్యలో కిరాయి కడుతూ, గుడిసెలలో నానా ఇబ్బందులు పడుతున్నారు . వలసలు పెరిగిపోతున్న విషయం గౌరవసభ్యులకు తెలుసు . వారిని ఆదుకోకుండా, సాధారణమైన పేదలను ఆదుకోకుండా , ఎటువంటి చర్యలు లేకుండా పట్టణాభివృద్ధి అంటే, బ్యూటిఫికేషనా, గత తెలుగుదేశం ప్రభుత్వం చేసినట్లు పెద్ద పెద్ద ల్యాంపులు వేశారు . రోడ్లు విపరీతంగా కట్టారు, మంచిదే, రోడ్లు కట్టడం గానీ, బిల్డింగులు కట్టడం గానీ, నున్నటి తారు రోడ్లు వేయడం మంచిదే, రోడ్లు వెడల్పు అయ్యాయి కాబట్టి యాక్సిడెంట్లు పెరిగాయి . యాక్సిడెంట్లు పెరిగాయి కాబట్టి రోడ్లు అవసరం లేదనే అభివృద్ధి నిరోధకులం కాము . రోడ్లు ఉండాలి, బిల్డింగులు ఉండాలి, అందం ఉండాలి అందమైన చొక్కా వేసి క్రింద లాగు లేకుండా తిరిగితే బజార్లో ఎట్లా చూడ బుద్ధి అవుతుంది ? చొక్కా ఉంటే సరిపోతుందా ? క్రింద పీలికలైనా, పాతదైనా, చిరిగిపోయినా లాగు ఉంటే చూడబుద్ధి అవుతుంది . క్రింద ఓపెన్‌గా ఉండి, పైన రంగుల చొక్కా వేసి మా అబ్బాయి బ్రహ్మాండంగా ఉన్నాడు అంటే, వాస్తవంగా పేదల అభివృద్ధి లేకుండా, రక్షణ లేకుండా, సంక్షేమం లేకుండా, ఇండ్లు లేకుండా కనీస రక్షణ లేకుండా గిరిజనులకు రక్షణ లేకుండా ఏ రకంగా అభివృద్ధి అవుతుంది అని మనం ఆలోచించాలి .

మా ప్రతిపాదన ఏమిటంటే, సామాజిక సేవల కోసం , సంక్షేమ రంగానికి ఎస్‌సి, ఎస్‌టి, బిసి లకు కేటాయించినవి చాలా తగ్గి పోయాయి . పర్సంటేజ్ చూస్తే 3 . 46 శాతం నుండి 3 . 40 శాతానికి ఎస్‌సి, ఎస్‌టి, బిసి సంక్షేమం తగ్గిపోయింది . కార్మిక సంక్షేమం 0 . 29 నుండి 0 . 24కు తగ్గింది . సామాజిక భద్రత 1.. 36 ండి 1 . 21 శాతానికి తగ్గింది . వైద్యానికి ప్రస్తుతం గ్రామీణ ప్రాంతాలు చూస్తే ఏజెన్సీ ఏరియాలలో ఇప్పటికి స్వాతంత్ర్యం వచ్చి ఇన్నేళ్ల తరువాత ఇంత హై టెక్ టెక్నాలజీ పెరిగిన తరువాత సూపర్ స్పెషాలిటీ వైద్యసదుపాయాలు అందుబాటులోకి వచ్చిన తరువాత సాధారణ జ్వరానికి చనిపోయే పరిస్థితి గిరిజనులకు దళిత వాడలకు ఉంది . జ్వరం వస్తే వెంటనే మందు వేసే ఏర్పాటు చేయలేకపోతే, డాక్టరును పంపే ఏర్పాటు చేయలేకపోతే, పి హెచ్‌సి ఫంక్షన్ అయ్యే ఏర్పాటు చేయలేకపోతే మన కేటాయింపులు, మన బడ్జెట్, మన సంక్షేమ రాజ్యానికి అర్థం ఏమిటి అధ్యక్షా ? ప్రభుత్వం దీనిని ఆలోచించాలి . వైద్యానికి తగ్గించారు 3 . 45 నుండి 3 . 19కు వైద్య కేటాయింపులు తగ్గాయి .

మంచినీటి ప్రాధాన్యం చాలా ఎక్కువగా ఉంది . మంచినీటి సరఫరాకు 0 .91 నుండి 0 .77కు తగ్గిపోయింది . ఈ రకంగా సామాజిక సంక్షేమానికి తగ్గింపులు న్యాయం కాదు . కేవలం ఇరిగేషన్‌కు మాత్రమే కేటాయించడం కాదు . సామాజిక సంక్షేమం కోసం కేటాయింపులు పెంచాలని కోరుతున్నాను .

రైతులకు సంబంధించి, వ్యవసాయానికి సంబంధించి వ్యవసాయంలో ముఖ్యమైన మార్పు వస్తుంది . ఇరిగేషన్‌కు కేటాయించారు . సంతోషం . ఇరిగేషన్ వలన వ్యవసాయంలో ప్రొడక్టివిటీ పెరుగుతుంది . ప్రొడక్టివిటీ అనుభవించేది ఎవరు ? రైతు . రైతు మాత్రం పెరగకుండా, ఇరిగేషన్ పెరిగితే ఉపయోగం లేదు . ప్రపంచబ్యాంకు సిద్ధాంతం అది . భూమి మాత్రం అభివృద్ధి కావాలి, రైతును మాత్రం అభివృద్ధి చేయరు ఆ అవసరం లేదు . భూమి అభివృద్ధి సరిపోదు . ఎలక్ట్రిసిటీ, మార్కెటింగ్, ట్రాన్స్‌పోర్ట్, విత్తనాలు, పరపతి సౌకర్యాలు అభివృద్ధి కావాలి . విత్తనాల పరిస్థితి వ్యవసాయ శాఖ మంత్రిగారే చెప్పారు, చాలా లోపభూయిష్టంగా ఉంది . విత్తన సవరణ యాక్ట్ తేవాలి లేకపోతే ఏమీ చేయలేము అని చెప్పారు . దీని గురించి నిర్దిష్టమైన చర్యలు లేవు . విత్తనాలు పండక దివాళా తీసిన రైతు ఘోషపడుతున్నాడు, ఆత్మహత్యలు చేసుకుంటున్నారు ఎలక్ట్రిసిటీ పరిస్థితి సరేసరి . ఉచితంగా ఇచ్చారు . సంతోషం . ఎక్కువ గంటలు కరంటు లేక ఇబ్బంది పడుతున్నారు . మార్కెట్ సౌకర్యాలు మిర్చి పండించిన పంటకు గిట్టుబాటు ధర లేదు, పత్తి, ధాన్యానికి ధర లేదు . రైతులు గగ్గోలు పెడుతున్నారు . ధర లేక, ఎలక్ట్రిసిటీ లేక, నీళ్లు లేక, పరపతి సౌకర్యం లేక, సొసైటీలు రద్దు చేశారు . సొసైటీలు అవసరం లేదు అని సొసైటి ఉద్యోగులు అవసరం లేదని అన్నారు . వ్యవసాయ విస్తరణ అధికారులు అవసరం లేదని 8 వేల మందిని తీసివేశారు . రైతు చుట్టూ ఉన్న రక్షణ, రైతు అభివృద్ధి అవసరాలకు ఆవశ్యకమైన వాటిని రద్దు చేసిన తరువాత కేవలం నీటి పారుదలకు కేటాయింపులు చేసి, నీళ్లు మాత్రమే ఇచ్చి వ్యవసాయాన్ని అభివృద్ధి చేశాము అంటే ఎట్లా ? వ్యవసాయ రంగానికి కేటాయింపులు తగ్గాయి, దీనిని పునరాలోచించి, పెంచాలి, సవరణ చేయాల్సిన అవసరం ఉందని మంత్రిగారికి విజ్ఞప్తి చేస్తున్నాను . అలాగే తెలంగాణా ప్రాంతానికి 40 శాతం నీటిపారుదల సౌకర్యం కలిగించామని చెప్పారు . సంతోషం . కాని ఇప్పటివరకు ఏమీ కేటాయించకుండా ఈ రోజు ఒక సంవత్సరం కొంత కేటాయించి మొత్తం తెలంగాణాకు న్యాయం చేశామని చెప్పడం, సంతృప్తి పడడం అన్యాయం .

నీటిపారుదల కేటాయింపులలో కూడా, ప్రాజెక్టుల కేటాయింపులో కూడా ఇంకొక అన్యాయం జరిగింది . దుమ్ముగూడెం ప్రాజెక్టు క్రింద, మళ్లీ ముఖ్యమంత్రిగారికి గుర్తు చేస్తున్నాను ముఖ్యమంత్రిగారు పల్లెబాటకు వచ్చినపుడు స్పష్టమైన హామీ ఇచ్చారు . మార్చి లోపల స్టార్ట్ చేస్తామని న్నారు . దానికనుగుణంగా కొత్త ప్లాన్ తయారు చేశారు . కొత్త ప్లాన్‌కు అనుగుణంగా దుమ్ముగూడెం లింక్ కెనాల్ టెయిల్ పాండ్‌కు తెచ్చి ప్లాన్ అమలు చేయడానికి ఏదైతే ప్రయత్నం చేశారో దానివలన మా ఖమ్మం జిల్లాకు నష్టం ఉందని చెప్పాము . గౌరవ ముఖ్యమంత్రిగారిని ఖమ్మం జిల్లా శాసనసభ్యులం అందరం కలిశాము . చెప్పాము . కొత్త ప్రతిపాదన విరమించుకోడానికి అంగీకరించారు.. ఇరిగేషన్ మంత్రిగారు కూడా అంగీకరించారు . వారిని నా ధన్యవాదాలు . పాత ప్లాన్ అమలు చేయాలి, అభివృద్ధి చేయాలి పాలేరుకు లింక్ చేయాలి . ఆ రకంగా ఎన్ ఎస్‌పి కెనాల్ ఆయకట్టు మొత్తానికి స్టెబిలైజేషన్ వస్తుంది అని ప్లాన్‌లో వేయించాము . దానికి టెక్నికల్‌గా బాగుంది అని అంగీకరించారు . అమలు జరపడానికి

ఈ బడ్జెట్‌లో కేటాయింపులు చేయలేదు . మీరు వాగ్దానభంగం ఎందుకు చేస్తున్నారు అని ముఖ్యమంత్రిగారిని ప్రశ్నించదలచుకున్నాను . మీ మాటకు ఒక విలువ ఉంది సార్ . రాష్ట్రంలో తిరుగుతున్నపుడు , పల్లెబాటకు వచ్చినపుడు చెప్పారు . రాజశేఖర రెడ్డిగారు మాట అంటే అమలు చేస్తారు, చాలా పట్టుదల గల మనిషి అనే పేరు ఉంది . ఖమ్మం జిల్లాకు వచ్చి తెలంగాణాకు ముఖ్యమైన ప్రాజెక్టు పోలవరం ఒక వైపు ప్రారంభం అయింది . మా ఖమ్మం జిల్లాలోని 5 మండలాలు అందులో మునిగిపోతుంది . కండ్లకు ఇది కనపడుతుంటే తమ భూమి సాగు అవుతుందని అంటే దుమ్ముగూడెం ప్రాజెక్టు కండ్లకు కనపడకపోతే ఖమ్మం జిల్లా ప్రజల గిరిజన ప్రాంతాల ప్రజల ఫీలింగ్స్ ఎట్లా ఉంటాయి అని గతంలో ప్రశ్నించాను . ఆలోచిస్తామని అన్నారు . దుమ్ముగూడెం మార్చిలో శంకుస్థాపన చేస్తామని అన్నారు . వేలమంది బహిరంగ సభలో గరిగెపాడులో ప్రకటించారు . అమలు ఏమయింది . మర్చిపోయారా ? మధ్యలో ముఖ్యమంత్రిగారిని కలిసినప్పుడు ప్రశ్నించాను . మా దుమ్ముగూడెం ఏమయింది . మా భవిష్యత్తు దుమ్ము కొట్టారా ఏమిటి అంటే లేదు లేదు ఎడ్మినిస్ట్రేటివ్ శాంక్షన్ లేదు కాబట్టి బడ్జెట్‌లో పెట్టలేదు . నాకు తెలియక అడుగుతాను . ఎడ్మినిస్ట్రేటివ్ శాంక్షన్ ఇచ్చేది మీ ప్రభుత్వమే కదా ? ఫారెస్ట్ క్లియరెన్స్ అయితే సెంట్రల్ గవర్నమెంట్ ఇవ్వాలి . జల సంఘాలు ఇచ్చే పర్మిషన్ అయితే ఢిల్లీ వాళ్లు ఇవ్వాలి . ఎడ్మినిస్ట్రేటివ్ శాంక్షన్ అంటే మనమే మన గవర్నమెంట్‌లో ఇవ్వాలి . బడ్జెట్‌లో ఎందుకు కేటాయించలేదు ? ఎడ్మినిస్ట్రేటివ్ శాంక్షన్ లేదు కాబట్టి ? మనం ఇవ్వాల్సిన ఎడ్మినిస్ట్రేటివ్ శాంక్షన్ ఎందుకు చేయలేదు ? అంతే కాదు . దుమ్ముగూడెం ప్రాజెక్టు అమలు చేయడంలో ఎడ్మినిస్ట్రేటివ్ శాంక్షన్ లేదని చెబుతున్నారు . కానీ వెబ్‌సైట్లో టెండర్లు కాల్‌ఫర్ చేశారు . ఇంటర్నెట్‌లో ఉంది . ఎడ్మినిస్ట్రేటివ్ శాంక్షన్ లేకుండా టెండర్లు ఎట్లా కాల్‌ఫర్ చేశారు ? రు 850 కోట్లు పాత డిజైన్ ప్రకారం 3,200 క్యూసెక్కుల డిశ్చార్జ్‌తో సీతారామ పట్నం వరకు ఫస్ట్‌ఫేజ్ రు 850 కోట్ల విలువతో టెండర్లు కాల్‌ఫర్ చేశారా లేదా ? ఈ మాట బడ్జెట్‌లో పెట్టలేదు అంటే ఎడ్మినిస్ట్రేటివ్ శాంక్షన్ లేదని అంటున్నారు . ఈ గందరగోళం స్పష్టంగా ఆర్థిక మంత్రిగారు వివరించాలి . దుమ్ముగూడెం ప్రాజెక్టు టేకప్ చేస్తున్నారా లేదా ? ముఖ్యమంత్రిగారి వాగ్దానం నిలబెడతారా లేదా ? మార్చి లోపల అమలు చేస్తాము, శంకుస్థాపన చేస్తాము, భూమిపూజ చేస్తామనే మాట కు కట్టుబడి ఉన్నారా లేదా ? టెక్నికాలిటీ కోసం ఫైట్ చేసేవాడిని కాదు . ముఖ్యమంత్రిగారు మార్చి లోపల అన్నారు కాబట్టి మార్చి 31 అర్థరాత్రి 11 . 59 నిముషాలకు పూర్తి అవుతుందా లేదా ? ఆ ప్రాధాన్యత ఉందా లేదా ? దుమ్ముగూడెం ప్రాజెక్టు అంటే ఖమ్మం జిల్లా ప్రజలదే కాదు .

ఉ.9.10

ఖమ్మం జిల్లాలో 4 లక్షల ఎకరాల భూమి సాగవుతోంటే, గోదావరి నీరు తీసుకొచ్చి, కృష్ణా జలాలకు కలపగలిగే అవకాశం వున్న ప్రాజక్ట్ అదే. అటువంటి డిజైన్స్ స్పష్టంగా తయారైతే, పాలేరు దాకా గ్రావిటీ లెవెల్‌లో నీరు వస్తే, పాలేరు నుంచి టెయిల్ పాండ్ దాకా కూడా గ్రావిటీ లెవెల్‌లో నీరు వస్తుంది. అటువంటి చక్కటి ప్లాన్ తయారు చేసి మీకు సమర్పిస్తే, మీరు హామీ ఇచ్చి, అమలు చేయడం లేదంటే నీటి పారుదల ప్రాజక్టుల పట్ల, అదీ కూడా కొన్ని ప్రాంతాలలో వుండే కొన్ని ప్రాజక్టుల పట్ల మీకు ఎంత ప్రేమ వుందో తెలుస్తోంది. ఆ కొన్ని ప్రాజక్టలలో మీకు వుండే రుచి ఏమిటో తెలియదు. ఆ కొన్ని ప్రాజక్టుల పట్లే మీకు ఇంటరెస్టా ? లేకపోతే ప్రజా ప్రయోజనాలు కలిగి ఎక్కువ భూమి సాగయ్యే అవకాశాలు గల నదుల అను సంధానం వున్న దానిని ఎందుకు

అమలు జరపడం లేదని నేను ప్రత్యేకంగా ప్రశ్నిస్తున్నాను. దీనికి మంత్రి గారు సమాధానం చెప్పాలని కోరుతున్నాను.

తెలంగాణా ప్రాంతానికి 40 శాతం అన్నారు. ప్రాంతాల చర్చ వస్తోంది కాబట్టి నేను ఒక్కటే డిమాండ్ చేయిదలచుకున్నాను. గతంలో ఆర్థిక మంత్రి గారు ఒక మాట చెప్పారు. మేము జనరల్ బడ్జెట్‌ను ప్రవేశపెడతామని అన్నారు. మహిళల పట్ల ప్రత్యేకమైన మక్కువ వుంది, మహిళా సాధికారిత పట్ల, మహిళా సంక్షేమం పట్ల చిత్తశుద్ధి వుంది కాబట్టి మహిళలకు మేము కేటాయించిన దాంట్లో ఎంత చేరుతోందనేది లెక్కలు గట్టి విడదీసి జనరల్ బడ్జెట్‌ను ప్రవేశపెడతామని అన్నారు. చాలా సంతోషం. వుయ్ వెల్‌కమ్ ఇట్. అట్లానే, సోషల్ బడ్జెట్‌కూడా ప్రవేశ పెట్టాలని మేము కోరుతున్నాము. ఈ విషయంలో దయచేసి రోశయ్య గారు ఆలోచన చేయాలని నేను కోరుతున్నాను. ఈ రాష్ట్రంలో వున్న దళితులు, ఈ రాష్ట్రంలో వున్న మహిళలు, ఈ రాష్ట్రంలో వున్న వెనుకబడిన తరగతుల వారు, ఈ రాష్ట్రంలో వున్న గిరిజనులకు మన బడ్జెట్‌లో చేసిన ఎలొకేషన్లు ఎంత, అందులో వారికి ఎంత చేరుతోంది, వారు ఎంత బెనిఫిట్ అవుతున్నారు ? ఇది చెప్పగలగాలి మీరు. ఆ లెక్కలు మీరు చూపిస్తే వారు సంతృప్తి చెందుతారా ?

ఇంకొక పొలిటికల్ యాంగిల్ కూడా వుంది. ఈ రాష్ట్రంలో కాంగ్రెస్ పార్టీ అధికారం లోకి వచ్చిందంటే, ఆ దళితుల పుణ్యమే, ఆ మహిళల పుణ్యమే, ఆ గిరిజనుల పుణ్యమే. మిమ్మల్ని ఈ స్థానంలోకి తీసుకొచ్చింది ఆ వర్గాలే కాబట్టి మీరు వారి సంక్షేమాన్ని గురించి మరచిపోకూడదని చెబుతున్నాను. ఆ గిరిజనుల పరిస్థితి ఏమిటో ఆలోచించండి. ఆ గిరిజనులకు అది చేరుతోందా ? వారు అన్ని రోగాలతో, రొష్టులతో ఎందుకు వున్నారు? భూమి లేకుండా ఎందుకున్నారు ? విజయనగరం, శ్రీకాకుళం జిల్లాలలో ఒక గిరిజనుడు ఎంతో కష్టపడి చింతపండు సేకరిస్తే, దానికి కిలోకు రు.5/- లెక్కగడుతోంది గవర్నమెంట్. జి.సి.సి. అధికారిని అడిగితే, నీకు దిక్కున్న చోట చెప్పుకోమని అంటున్నారు. ఆయన అధికారంలో సాగుతున్నారు.

గిరిజన సంక్షేమం అమలు జరుగుతుందని ఆశించిన ఈ రాజ్యంలో ఒక గిరిజనుడు ఎంతో కష్టపడి చింత పండు సేకరిస్తే, బయట మార్కెట్‌లో అదే చింత పండుకు రు.25, రు.30 కె.జి.కి పలుకుతున్న ఈ రోజులలో గిరిజనుడు సేకరించిన చింతపండుకు రు.5/- లెక్కగట్టి నీకు ఇష్టమైతే అమ్ముకో, లేకపోతే నీకు దిక్కున్న చోట చెప్పుకో అంటున్నారు. ఆ గిరిజనుడు తనకు దిక్కున్న చోట చెప్పుకోవాలి. వారికి దిక్కున్న చోటు అంటే ఈ అసెంబ్లీయే. ఇక్కడి దాకా వారు రాలేరు. వారికి ఇక మిగిలిన దిక్కు మేము కాబట్టి మాకు చెప్పారు. మేము మాకు దిక్కున్న చోట చెప్పుకోవాలి. అంట మాకు మీరు సభాధ్యక్షులు కాబట్టి మేము మీకు చెప్పుకుంటున్నాము.

మీరు ప్రభుత్వానికి, ఆర్థిక మంత్రి గారికీ చెప్పి స్పష్టమైన హామీ ఇప్పిస్తారా అని అడుగుతున్నాము. కిలో రు.5/- లకు కొనే అధికారుల మీద మీరు చర్య తీసుకుంటారా ? వారికి వెలుగు పథకం క్రింద రు.2 కోట్లు విడుదల చేసామని చెబుతున్నారు. ఈ రు.2 కోట్లు విడుదలై అక్కడకు వెళ్లే లోపలే వ్యాపారుల దగ్గరకు ఆ చింత పండు చేరుతోంది. ఆ వ్యాపారుల దగ్గర నుంచే ఈ కోట్లు కొంటాయి. కాబట్టి మనం ఆశించిన ప్రయోజనం వెంటనేగిరిజనులకు అందుబాటులోకి వచ్చే విధంగా చేయాలి. ఆ విధంగా చేసేందుకు అవసరమైన ఆలోచనలు ఈ బడ్జెట్‌లో స్పష్టంగా లేవు. మీరు గిరిజనుల గురించి ఏది చేస్తున్నారో అది వారికి

చేరుతోందా ? దళితుల గురించి మీరు ఏమి ఆలోచించారో అది వారికి చేరుతోందా ? మహిళలకు ఎంత ఇవ్వాలని ఆలోచించారో అంతా వారికి చేరుతోందా ?

అందువల్ల మీరు సోషల్ బడ్జెట్‌ను తయారు చేయండి. అంతే కాదు, నేను తెలంగాణా రాజ్యం డిమాండ్ చేస్తున్నాను. తెలంగాణా అభివృద్ధి అంటే కేవలం నీటి పారుదలే కాదు. తెలంగాణా ప్రాంతంలో మొత్తం విద్య, వైద్యం, ఆరోగ్యం, సాంఘిక సంక్షేమం – ఇలా అన్ని రంగాలలో తెలంగాణా ప్రాంతానికి ఈ బడ్జెట్‌లో కేటాయింపు ఎంత చెందుతోందో చెప్పండి. తెలంగాణా అంటే నేను ప్రాంతీయ తత్వాన్ని రెచ్చగొట్టడం లేదు. తెలంగాణా వెనుకబడింది కాబట్టి చెబుతున్నాను. అట్లాగే వెనుకబడ్డ ప్రకాశం జిల్లాకు ఎంత చేరుతోంది ఈ బడ్జెట్‌లో అనేది కూడా చెప్పండి. ప్రకాశం జిల్లా – సో కాల్డ్ అభివృద్ధి చెందిన ఆంధ్ర ప్రాంతపు జిల్లా, నా లెక్కలో అది వెనుకబడిన జిల్లాయే.

ప్రకాశం జిల్లాకు ఎంత ఇచ్చారు ఈ బడ్జెట్‌లో, మహబూబ్‌నగర్ జిల్లాకు ఎంత చెందింది ? మహబూబ్‌నగర్ జిల్లాలోని 34 మండలాలలో అక్షరాస్యతా శాతం 40 శాతం కంటే లోపే వుంది. మన రాష్ట్ర యావరేజ్ ఎంత, మన దేశ యావరేజ్ ఎంత ? వంద శాతాల లక్ష్యాల మాటేమిటి ? అక్కడ బడ్జెట్ ఎలొకేషన్స్ స్పెషల్‌గా ట్రీట్‌చేయాలా వద్దా ? వెనుకబడ్డ జిల్లాలకు బడ్జెట్ ఎలొకేషన్స్‌లో ప్రత్యేకంగా ప్రాధాన్యత వుండాలి. మీరు గతంలో వుంచుతామని చెప్పారు. వెనుకబడ్డ ప్రాంతాల అభివృద్ధికి మా ప్రభుత్వం కట్టుబడి వుందని ప్రకటించారు. ఆ కట్టుబడి వున్న ప్రకారం, దానిని ఏ విధంగా అమలు జరపాలి ? ఏ విధంగా ఎలొకేషన్ చేసారో దానిని మాకు స్పష్టంగా చూపిస్తే బాగుంటుంది. ఆ వెనుకబడ్డ ప్రాంతాలకు న్యాయం చేకూర్చాలని కోరుతున్నాను. వెనుకబడ్డ జిల్లాలకు, తెలంగాణా జిల్లాలకు మీరు ఏమి చేసారో చెప్పాలని కోరుతున్నాను.

అట్లాగే ప్రాజక్ట్‌లకు కేటాయింపులు జరిపారు. ప్రాజక్ట్‌లకు సంబంధించి మేము గతంలో కూడా చెప్పాము, ఇప్పుడు కూడా మీ ద్వారా ప్రభుత్వానికి గుర్తు చేస్తున్నాము. ప్రాజక్ట్‌లకు వేల కోట్ల రూపాయలను కేటాయించారు. ప్రాజక్ట్‌ల క్రింద నిర్వాసితులైన వారికి బడ్జెట్‌లో కేటాయింపులు స్పష్టంగా, సెపరేట్‌గా వుండాలి. కాని మీరు ప్రాజక్ట్స్ అనే జనరల్ హెడింగ్ క్రిందే చూపిస్తున్నారు. దాని కాల్వ కోసమో, డ్యామ్ కోసమో, ఉద్యోగుల జీతాల కోసమో ఖర్చు పెడుతున్నారు తప్ప నిర్వాసితులైన వారికి ఖర్చు గురించి ఎక్కడా చూపించడం లేదు. నిర్వాసితులైన వారికి ఖర్చు చేయాలని ఒక స్టాట్యుటరీ ఆబ్లిగేషన్ వుండాలి. దానికి ఒక చట్టం చేయండి.

ముందర నిర్వాసితులైన వారికి భూమి చూపించిన తరువాత, వారికి ఇళ్లు వాకిళ్లు చూపించిన తరువాత మాత్రమే మిగతా పనులను చేయాలి అనే విధంగా ఆ చట్టం వుండాలి. వారిని ఆదుకోవాలి. అందుకోసం బడ్జెట్‌లో స్పష్టమైన ఎలొకేషన్ వుండాలని నేను అభిప్రాయపడుతున్నాను.

గ్రామీణ చేతి వృత్తుల వారికి సంబంధించి జరిపిన కేటాయింపులు సక్రమంగా లేవు. గొర్రెలు, మేకల పెంపకందారులు, రజకులు – ఇలా రక రకాలైన పేద వారు గ్రామాలలో జీవిస్తున్నారు. వీరంతా అభివృద్ధి చెందిన బి.సి.లు కాదు. వీరికి సక్రమంగా కేటాయింపులు చేయలేదు. మీరు బడ్జెట్‌లో చెప్పారు, పశువుల పెంపకం కోసం రు.2 కోట్లు కేటాయించామని చెప్పారు. వాస్తవంగా ఇందులో 98 శాతం వరకూ జీతభత్యాలకే పోతున్నాయి, అందులో చాలా తక్కువ మోతాదులో నిధులను మందుల కోసం కేటాయించారు. ఇది ఏ రకంగా న్యాయం ? పశు సంపదను కాపాడడం సాధ్యమేనా ? గొర్రెలను అభివృద్ధి చేస్తామని చెప్పారు. గొర్రెల అభివృ

ద్ధిలో మనం ప్రథమ స్థానంలో వున్నామని, పాల ఉత్పత్తిలో ద్వితీయ స్థానంలో వున్నామని చెప్పారు. కాని ఆ గొర్రెల కోసం జరిపిన కేటాయింపులు ఎట్లా వున్నాయి ?

ఆ వున్న కొద్ది పాటి మందులూ కూడా సక్రమంగా సంపిణీ చేయలేని పరిస్థితి. వందల, వేల గొర్రెలు చచ్చిపోతున్న పరిస్థితి వుంది కాబట్టి ఈ పద్దు మీద కేటాయింపులు ఎక్కువగా వుండాలని కోరుతున్నాము. అట్లాగే పశువుల కోసం చేస్తున్న కేటాయింపులు. పశువుల హాస్పిటల్స్ చాలా దారుణంగా వుంటున్నాయి. అక్కడ వైద్యులు వుండడం లేదు. వైద్యులను రిక్రూట్ చేసుకోవడానికి ప్రభుత్వం సరియైన చర్యలు తీసుకోవడం లేదు. అసలే తక్కువ సంఖ్యలో వున్న వెటర్నరీ వైద్యులను ఇంకా వేరే వేరే పోస్టులలో డెప్యుటేషన్‌లో వేస్తున్నారు. నేను అడుగుతున్నాను. మీకు పశువుల మీద ప్రేమ, పశు సంపద పెరగాలని ఆసక్తి వుంటే, ఇమ్మీడియట్‌గా మీరు ఆ రంగం మీద దృష్టిని సారించండి. వారికి జరిపిన కేటాయింపులను పెంచండి.

దానితోపాటుగా అసలే పశు వైద్యులు కొరతగా వున్న ఈ రోజులలో వారిని వేరే చోట డెప్యుటేషన్స్‌పై పంపించవచ్చునా, ఆ రకంగా వారి డ్యూటీలను మార్చవచ్చునా అని అడుగుతున్నాను. ఆ రకమైన ఆలోచన చేసి, వారి డెప్యుటేషన్స్‌ను క్యాన్సిల్ చేసి, వారి వారి మాతృ శాఖలకు వారిని పంపించాలని కోరుతున్నాను. కొన్ని కేటాయింపులు ఎట్లా వున్నాయో ఒకసారి మీ దృష్టికి తీసుకువస్తాను. మా జిల్లాలో కృత్రిమ గర్భోత్పత్తి కోసం కొన్ని కేటాయింపులు చేస్తున్నారు, కొన్ని వసూళ్లు చేస్తున్నారు. కృత్రిమ గర్భోత్పత్తి కేంద్రంలో ఇంజక్షన్స్ ఇచ్చిన తరువాత రు.20 వసూలు చేస్తున్నారు. ఇటీవల పశు వైద్యులు నా దగ్గరకు వచ్చి ఈ విధంగా వసూళ్లు చేయించడాన్ని రద్దు చేయించమని కోరారు. నేను అనుకున్నాను, పశు యజమానులపై ప్రేమతో, రైతులు ఆ మొత్తాన్ని కట్టలేకపోతున్నారనే ఉద్దేశ్యంతో వారు ఆ విధంగా చెప్పారని అనుకున్నాను. వారు చెప్పింది, అక్కడ ' కృత్రిమ ' లేదు, ' ఉత్పత్తి ' లేదు, కృత్రిమమైన లెక్కలని చెప్పారు. వారికి నెలకు ఇంత అని కోటా ఇస్తారు. ఆ రు.20/- డాక్టర్ కట్టాలి కాబట్టి, సిబ్బంది తమ జేబుల్లోంచి కట్టలేరు కాబట్టి దానిని రద్దు చేయించమని అడిగారు. అటువంటి అక్రమాలు పశు సంవర్ధక శాఖలో జరుగుతున్నాయి. వాటిని సరి చేయడానికి ప్రయత్నించండి.

అట్లాగే కార్మికులు, ఉద్యోగులకు సంబంధించి బడ్జెట్‌లో కొన్ని విషయాలు చెప్పారు. కంట్రిబ్యూటరీ పెన్షన్ స్కీమ్‌ను అమలు జరుపుతామని చెప్పారు. ఇది మరీ అన్యాయం. గతంలో ప్రభుత్వం ఇచ్చే దానిని వదిలిపెట్టి, బేసిక్ లోంచి 10% తీసి, డి.ఎ. మొత్తం అందులో కలిపి, ఆ విధంగా పెన్షన్ పద్ధతిని మార్చివేసి, ఉద్యోగుల మీద భారం వేయడం మంచి పద్ధతి కాదు. కేంద్ర ప్రభుత్వం నిన్న పెట్టిన బడ్జెట్‌లో ఈ విధానానికి ప్రతిపాదనలను పెడుతున్నట్లుగా చెప్పారు. విదేశీ సంస్థలను పెన్షన్ స్కీమ్‌లో పెట్టే ఆలోచనలు జరుగుతున్నట్లుగా మాకు తెలిసింది, దీనిని మేము వ్యతిరేకిస్తున్నాము.
ఉ.9.20

శాంతిభద్రతలపైన ఖర్చు పెడుతున్నాము. నక్సలైట్ల అణచివేతకు ఖర్చు చేస్తున్నాము. చాలా ఖర్చు అవుతోంది. ఈ ఖర్చు అవసరం లేకుండా రాష్ట్రం పైన ఆర్థిక భారం పడకుండా రాష్ట్రంలో శాంతిభద్రతలను కాపాడే నైతిక బాధ్యతకి రాష్ట్ర ప్రభుత్వం ఇటీవల నక్సలైట్లతో చర్చలు ప్రారంభించింది.దీనిని అర్ధాంతరంగా ఆపివేశారు. ఎందుకు అలా చేశారు? సరయినది కాదని అభిప్రాయపడుతున్నాము. చర్చలు కొనసాగించాలని కోరుతున్నాము. నక్సలైట్ల తరఫున వకాల్తా పుచ్చుకోవడం లేదు. నక్సలైట్లు మంచివారు, ఈ దేశానికి విప్లవం

వారే తీసుకువస్తారని, వారి ద్వారా రాజ్యం, సంక్షేమం వస్తుందని నమ్మడం లేదు. ఆ మాటకు వస్తే, నక్సలైట్లు సమాజానికి కొంత నష్టం చేస్తున్నారు. కమ్యూనిష్టు ఉద్యమానికి నష్టం చేస్తున్నారు. కమ్యూనిష్టు పేరుతో నక్సలైట్లు చేస్తున్న పనులు కమ్యూనిష్టు ఉద్యమానికి అప్రతిష్ట తెచ్చే విధంగా ఉంటున్నాయి. ప్రజలు చైతన్యాన్ని అతిగా అంచనా వేస్తున్నారు. ప్రజల చైతన్యాన్ని తాము కృత్రిమంగా పెంచగలమని అతిగా ఊహించుకుంటున్నారు. దీనితో తప్పుడు ఎత్తుగడలు, దుందుడుకు తప్పుడు సిద్ధాంతాలను అనుసరిస్తున్నారు. కమ్యూనిష్టు ఉద్యమానికి ఉపయోగం లేదు. ఆ నష్టం మేము అనుభవిస్తున్నాము. మా మీద కూడా దాడులు చేస్తున్నారు. భౌతికంగా మా నాయకులను చంపారు. ఖమ్మం జిల్లాలో, నెల్లూరు జిల్లాలో చంపారు. బెంగాల్‌లో కూడా అంతే. సిద్ధాంతాలఫరంగా, ఉద్యమాల ఫరంగా వారి వల్ల నష్టాలు కలుగుతున్నాయి. తెనాలి రామలింగడు ఒక కథ చెబుతూ, రాయల వారి దగ్గర ఒక సవాలు చేశారు. పిల్లి పాలు చూస్తే పారిపోతుందన్నారు. రాయలవారు ఆశ్చర్యపోయి, ఎందుకు ? పిల్లికి పాలంటే ఇష్టం కదా, మరి ఎందుకు పారిపోతుందని ఆశ్చర్యపోయారు. ప్రజలకు కమ్యునిష్టులంటే ఇష్టం, పేదలకు మరీ ఇష్టం. కమ్యూనిష్టులకు పేదలు సర్వస్వం కదా. పేదలు ఈ కమ్యూనిష్టులను చూసి పారిపోతారా? పారిపోరు. పాలు చూసి పిల్లి పారిపోతుందా? పారిపోదు. కానీ కాగే కాగే పాలు తీసుకువచ్చి పెట్టి మూతి కాల్చి పాలంటే పారిపోయే పిల్లిని తయారుచేశారు ఆనాటి తెనాలి రామలింగడు. అతిగా ఆలోచన చేసి దుందుడుకు చర్యల చేసి, హింసావాదం ప్రవేశపెట్టి, వ్యక్తిగతంగా హింసించి, కొన్ని హత్యలు చేసి, కమ్యూనిష్టు అంటే హింసావాదమని కమ్యూనిష్టు అంటే హత్యలనీ, కమ్యూనిష్టు అంటే దోపిడీలనీ, కమ్యూనిష్టు అంటే ద్వేషాలనీ కమ్యూనిష్టు అంటే సాధారణ మానవుడు ఆలోచించే సిద్ధాంతాలు కావనీ, కొంత మంది ఆదర్శ పురుషులు, దేవుడు లాంటి వారు, దయ్యంలాంటి వారు, త్యాగ పురుషులు, ఇల్లూ వాకిలీ లేని వారు, పెళ్లాం పిల్లలూ అవసరం లేనివారు, అడవులకు పోయి ఉండగలిగేవారు ఆలోచించే సిద్ధాంతం మా సిద్ధాంతం. మా సిద్ధాంతాలను ప్రజలకు దూరం చేసి నష్టం చేసిన వారు నక్సలైట్లు. దానికి మేము చాలా నష్టపోయాము. వారంటే మాకు ఏమీ సానుభూతి లేదు. వారి ఆలోచనలను, వారి వక్రమార్గాలను, వారి అతివాద పోకడను మేము సిద్ధాంతంగా ఎదుర్కొంటున్నాము. రాజకీయంగా ఎదుర్కొంటున్నాము. మేము విప్లవకారులమని నక్సలైట్లు చెబుతున్నారు. కాని వారు విప్లవకారులు కాదు. విప్లవానికి పెట్టిన వికృత శిశువులే నక్సలైట్లు. వారిని ప్రభుత్వం ఎలా ఎదుర్కోవాలి. ఏ పద్ధతిలో వారిని దారికి తీసుకువచ్చే అవకాశం ఉంది. వారితో చర్చించే పద్ధతి ఏమిటి? వారి మీద ప్రేమ ప్రభుత్వానికో, ప్రభుత్వం మీద ప్రేమ వారికో కలగడం, కలగగపోవడం కాదు. ప్రభుత్వ చర్యలవల్ల, నక్సలైట్ల చర్యల వల్ల ప్రజలు నష్టపోతున్నారు. ఈ విషయంలో ఆలోచించాలి. వీరు చర్చ వారితో ఒక నెల రోజుల పాటు చేశారు. ప్రభుత్వం వల్ల ప్రజలు నష్టపోతున్న విషయం, నక్సలైట్ల సమస్యలు చర్చ చేశారా? నక్సలైట్ల వల్ల ప్రజలు నష్టపోతున్న ఒక ఎజెండా మీద ప్రభుత్వం మధ్య నక్సలైట్ల మధ్య చర్చ ఏమైనా చోటు చేసుకుందా?ఎన్‌కౌంటర్ల పేరుతో బూటకపు ఎన్‌కౌంటర్లు జరుగుతున్నాయి. వారు ఇన్‌ఫార్మర్స్ పేరున అమాయకులను హత్య చేస్తున్నారు. గ్రామాలలో షెల్టర్ ఇస్తున్నారని పోలీసులు దాడులు చేస్తున్నారు. ప్రజా కోర్టుల పేరుతో ఇష్టం వచ్చిన తీర్పులు ఇచ్చి, ప్రజలను హింసిస్తున్నారు. కాళ్లూ, చేతులు తీసి వేస్తున్నారు. చందాల పేర్లతో బెదిరించి లక్షల, కోట్ల రూపాయలు వసూలు చేస్తున్నారు. ఇవి ప్రజలను ఇబ్బంది పెడుతున్న విషయాలు. అలా ఉంటే, నక్సలైట్ల సిద్ధాంతం మంచిదా, చెడ్డదా? వారి పైన ఉన్న కేసులు ఉండాలా, లేదా? వారి కార్యకర్తలు జైళ్లలో ఉండాలా, లేదా? బయట ఉండాలా? గెస్ట్‌హౌజ్‌లలో చర్చ ఉండాలా, చెట్టు క్రింద చర్చ ఉండాలా? వారు మాంసంతో భోజనం చేయాలా, గంజి అన్నంతో చేయాలా? ఇవా వారి చర్చలు? దీని వల్ల 8 కోట్ల జనానికి ఉపయోగమా? నక్సలైట్ల పేరుతో ఊళ్లోకి వస్తున్నారు, తంతున్నారు, నక్సలైట్లను పట్టుకునే పేరుతో పోలీసులు వస్తున్నారు తంతున్నారు. ఈ తన్నుడు, తన్నుడు రద్దు చేసే మార్గం ఏది? మాకు శాంతిని ఇచ్చే మార్గం ఏదని

ప్రజలు అంటున్నారు. గ్రామాలలో ప్రజలంతా కంటి మీద హాయిగా కునుకు తీసే సౌకర్యం కల్పించే విధంగా అందుకు అవసరమైన చర్చ చేశారా? కండీషనాలిటీస్ పెట్టి చర్చ చేశారా? అందుకు ప్రయత్నం చేశారా? ఎంత సేపటికీ ఎవరి పాయింట్స్ వారు స్కోర్ చేసుకోవాలనీ, నక్సలైట్లకు ఇచ్చిన వాగ్దానం ప్రకారంగా మేము చర్చ చేసాము, వారే చర్చలకు వెనుకకు పోయారని, సహకరించలేదని, నెపం వారి మీద నెట్టి వేయడానికి ప్రయత్నం చేశారు. ప్రభుత్వానికి చిత్తశుద్ధి లేదు. మా కోర్కె తీర్చడం లేదు, పైగా మమ్ములను చర్చలకు పిలిచారు. కాలేదంటున్నారని వారంటున్నారు. వారి స్కోర్ చేయడానికి ప్రయత్నం చేశారుతప్ప జనాన్ని సేవ్ చేయడానికి ప్రభుత్వం ప్రయత్నం చేసిందాఅని అడుగుతున్నాను. ఇప్పటికయినా చిత్తశుద్ధితో నక్సలైట్లతో చర్చలు సాగించమనండి. సైద్ధాంతికంగా ఎదుర్కోండని అంటున్నాను. వారు పెట్టిన సమస్యలు పరిష్కారం చేసామన్నారు. చాలా గొప్పగా చెబుతున్నారు. భూమి సమస్య పరిష్కారం చేసామన్నారు. చర్చల్లో వారు చెప్పింది అయిపోతుందని అంటున్నారు. భూమి సమస్య అయిపోయిందన్నారు. అలా సింపుల్‌గా చెబితే చెప్పేవారికి లేకపోయినా, వినేవారికి కామన్‌సెన్స్ ఉంది. భూమి సమస్య ఏ నాటిదో. ఎంత లోతుగా ఉందో. ఎంత విస్తృతంగా ఉందో? ఎన్నో వేల ఎకరాలు ఉన్నాయి. లక్ష ఎకరాలు పంచితే, లక్షన్నర ఎకరాలు పంచితే భూమి సమస్య పోతుందా? 15 లక్షల ఎకరాలు ఈ రాష్ట్రంలో ల్యాండ్ లార్డ్స్ దగ్గర చట్టవిరుద్ధంగా ఉన్న భూములను చూపిస్తాము. ఎక్కడెక్కడ ఉన్నాయో చూపుతాము, పంచమనండి. ఐడెంటిఫై చేస్తాము. మమ్ములను జండాలు పెడుతున్నారు, మాకు చూపించండి, చేస్తామంటున్నారు కాబట్టి లిస్ట్‌లతోసహా ప్రతి కలెక్టర్‌కి ఫలానా డేట్ పెట్టి ఆ డేట్‌లోపల ఎవరి దగ్గర ఉందో, ఎంత భూమి ఉందో లెక్కలు ఇస్తాము. దాని ప్రకారంగా పరిష్కారం చేస్తారా? మొన్ననే చేసామంటున్నారు. 1.50 లక్షల ఎకరాలు పంచామంటున్నారు, పంచారా, నిజంగా భూములు పంచారా? పట్టాలు పంచారా? నేను స్వయంగా నా నియోజకవర్గంలో పాల్గొన్నాను, పంచాను. కాని భూములు కాదు, పట్టాలు పంచాను. 30,40 సంవత్సరాలు వారి స్వాధీనంలో ఉన్న భూమి వారికే పట్టాలు పంచాను. అది మంచి పని కాదనడం లేదు. ఆ పని అయినా చేసినందుకు రాజశేఖరరెడ్డిగారికి నా అభినందనలు తెలుపుకుంటున్నాను. అది మంచి పని కాకపోతే నా నియోజకవర్గంలో నేను పాల్గొనేవాడిని కాదు. బయికాట్ చేసేవాడిని. అది మంచి పని కాబట్టి పాల్గొన్నాను. 30,40 సంవత్సరాలు వారి స్వాధీనంలో ఉన్న భూమి వారికే చెందాలని కాళ్ల చెప్పులు అరిగేటట్లుగా ఆఫీసుల చుట్టూ, చంద్రబాబునాయుడు ఆఫీస్ చుట్టూ తిరిగారు. ఆయన ఇవ్వలేదు. రాజశేఖర రెడ్డిగారు పట్టాలు ఇచ్చినందుకు సంతోషం .కానీ దీనితో అంతా అయిపోయింది. భూమి సమస్య పరిష్కారం చేసామని మనం చేసిన పని చాలా పెద్ద పని అని ఎక్కువ భ్రమలో ఉండవద్దని అంటున్నాను. వారు చేసింది చాలా చిన్న పని, చేయవలసిన పనులు చాలా ఎక్కువగా ఉన్నాయి. ఆ ఎక్కువ పనుల మీద కేంద్రీకరించమంటున్నాను. ఇప్పుడు చేసిన మంచి పని ఈ రాష్ట్రంలో చేసిన అన్ని మంచి పనులలాగా, అద్భుతమైన ఫలితాన్ని ఇచ్చే మంచి పని. రాజశేఖరరెడ్డిగారు ఎక్కడో అన్నట్లుగా గుర్తు , అంతకు ముందు చంద్రబాబు నాయుడుగారు చెప్పారు. 20 సంవత్సరాలు అధికారంలో ఉంటామన్నారు. ఇప్పుడు ఏ ముఖ్యమంత్రి వచ్చినా ఇదే ఒక స్లోగన్ అయింది. 20 సంవత్సరాలు ఉండవచ్చని చెప్పారు. బెంగాల్‌లో ఉన్నారు. 30 సంవత్సరాలు ఉన్నారు. అలా చేయమని చెప్పాము. ఈ విషయంలో రోశయ్యగారితో పని లేదు. ఇలా అన్నందుకు క్షమించమనండి. వారి డబ్బుతో పని లేదు. ఒక్క పైసా ఖర్చు లేకుండా అద్భుతమైన పని 20,30 సంవత్సరాలు చేసి రాజకీయ అధికారాన్ని అంటిపెట్టుకొనే పని. భూమి పంచేందుకు సిద్ధం అవ్వండని అంటున్నాను. చాలా మంది, ఇక్కడున్న వారు సోదరులంతా ఆలోచించాలి. ఈ కమ్యూనిస్టుల గోల ఎప్పుడూ ఇంతే. భూమి ఎప్పుడూ పంచమంటారు. వారికి ఇది తప్ప ఇంకొకటి లేదు. భూమి ఎక్కడా అంటారు. ఇంతవరకూ లాగా భూమి ఉందాఅని అంటారు. చెన్నారెడ్డి గారున్నారు, నల్గొండలో సురేందర్ రెడ్డిగారున్నారు. ఖమ్మంలో ఇంకొకరు ఉన్నారు. 1.50 లక్షల

ఎకరాల భూమి ఉంది. ఆనాడూ, ఈనాడూ కమ్యూనిస్టుల కాలం మారినా, వీరు మారరని ఆ భయంతో మాట్లాడతారు. మేము అలా మాట్లాడడం లేదు. భూస్వామి అంటే, బుర్ర మీసాలతో , గొడుగుతో పంచ చేతపట్టుకొని గట్టు మీద తిరిగే ఆ కాలంలోని భూస్వామిఅని అనడం లేదు. కాలం మారింది. భూ సంస్కరణలు మార్పులు తీసుకువచ్చిన మాట నిజం. ఈ రోజు శ్రమ చేయని వారి చేతుల్లో ఎక్కువ భూమి ఉంది. ల్యాండ్ లార్డ్ అంటే, బుర్ర మీసాలు కాదు. ల్యాండ్ లార్డ్ అంటే 1.50 లక్షల ఎకరాల భూమి ఉన్న వారని కాదు. భూమి పైన శ్రమ చేయకుండా అనుభవించేవారు. పరాన్నభుక్తులు. అటువంటి వారు ఇప్పటికీ ఉన్నారు. శ్రమ మీద ఆధారపడేవారు చాలా మంది ఉన్నారు. ఇప్పటికి ఈ ప్రభుత్వం ఇచ్చిన బడ్జట్ లెక్కల్లో 80 శాతం భూమిలో 20 శాతం వారి చేతుల్లో ఉంది. అటువంటి విషయాలన్నింటినీ లోతుగా పరిశీలించినట్లయితే, దయచేసి తప్పకుండా పంచేటటువంటి భూమి దొరుకుతుంది.

ఉ.9.30

భూమి పంచడమంటే, ఏదో కమ్యూనిస్టులు ఎప్పుడూ, పేదవారు, గోచిగుడ్డల వాళ్లకి ఇంత తిండి పెట్టమని, ఇంత భూమి ఇప్పించాలనే ఆలోచనతో చెపుతుంటారని అనుకొంటారు. మీరు మాత్రం దేశాభివృద్ధి గురించి, మార్కెట్ గురించి, ఉత్పత్తి గురించి, పంటల గురించి, వ్యవసాయాభివృద్ధి గురించి, పారిశ్రామికాభివృద్ధి గురించి మాట్లాడుతున్నామని అనుకొంటున్నారు. అది చాలా పొరపాటు. మేము మాట్లాడేది భూమి అభివృద్ధి పరిశ్రమల అభిభృద్ధి కోసమే.

మిస్టర్ స్పీకర్ :- ఒక గంటకు పైగా మాట్లాడారు. త్వరగా ముగించండి.

శ్రీ తమ్మినేని వీరభద్రం :- భూమి పంపకం అనేది కమ్యూనిస్టుల స్లోగన్ కాదు. మొట్ట మొదటగా భూమి పంపకం చేసింది కమ్యూనిస్టులు కాదు. కమ్యూనిస్టు దేశాలు కావు. అమెరికా, జపాన్, దక్షిణ కొరియా వంటి అనేక దేశాలు ఈనాడు పారిశ్రామికంగా బ్రహ్మాండమైన ఉత్పత్తిని సాధించాయంటే ఆయా దేశాల్లో జరిగిన ల్యాండ్ రిఫామ్స్‌ని చూడండి. భూసంస్కరణలు అమలు జరిగాయి. అక్కడ కమ్యూనిస్టులు చేశారా? భూసంస్కరణలు అమలు జరిగిన చోట కమ్యూనిస్టు పార్టీల చిరునామాలు లేవు. వ్యవసాయ కార్మికుల భుక్తి కోసం కాదు, భూమి పంపకం ఎర్రజండా పార్టీల నినాదం కాదు. గోచీగుడ్డ, ఎర్ర జండా నినాదం కాదు. భూమి పంపకం ఆ జాతుల, ఆయా దేశాలలోని సాధారణ పౌరుల కొనుగోలు శక్తి పెంచడానికి అద్భుతమైన ఒక మంత్రదండం. ఆ భూ సమస్య, ఆ భూ సంస్కరణలు అమలు జరిగితే, ఈ రోజు నిరుద్యోగ సమస్య ఉండదు. మన దేశంలో తయారైన మేధావుల వలస వెళుతున్నారు. వారికి ఇక్కడ పని లేదంటున్నారు. మన పరిశ్రమల్లో తయారైన వస్తువులు ఇక్కడ అమ్ముడుపోవడం లేదని అంటున్నారు. ఇక్కడ పని లేకపోవడానికి అన్ని సమస్యలకు ఈ భూమి సమస్యే పరిష్కారం ఇవ్వగలదు. గ్రామాల్లో కొనుగోలు శక్తి పెరిగితే, మనీ ట్రాన్‌జాక్షన్స్‌పెరిగితే ఆర్థికాభివృద్ధిలో తేడా వస్తుంది. ఈ భూ సమస్యను మీరెట్లా పరిష్కరించదలచుకొన్నారు. పశ్చిమ బెంగాల్ రాష్ట్రాన్ని ఒక మోడల్‌గా చూపించారు. లెఫ్ట్ ఫ్రంట్ గవర్నమెంట్ అధికారంలోకి వచ్చిన తరువాత, ఇనీషియల్ గ్రోత్‌రేటు పెరిగింది. మీరు ఇక్కడ ఎందుకు అమలు చేయరని అడుగుతున్నాను. వెస్ట్ బెంగాల్ కంటే ఇన్‌ఫ్రాస్ట్రక్చర్ మనకు ఎక్కువగా ఉంది . ఎంతో వేగంతో అభివృద్ధిని సాధించే అవకాశం మనకు ఉంది. పశ్చిమ బెంగాల్ వారు బీహార్ వారి కంటే ఎంతో వెనుకబడి ఉండే వారు. వారు, మంచి పద్ధతులను అనుసరించే చక్కని అభివృద్ధిని అక్కడ సాధించారు. మన రాష్ట్రంలో 40శాతం నిధులు నీటిపారుదల రం గానికి

కేటాయించాము. మరి బెంగాల్‌లో ఎంత కేటాయించారని మీరు అడగవచ్చు. కేటాయించాల్సిన అవసరం లేదు. అక్కడ 80 శాతం ఇరిగేటెడ్ ల్యాండ్ ఉంది.

మిస్టర్ స్పీకర్ :- దయచేసి ప్రసంగాన్ని ముగించండి.

శ్రీ తమ్మినేని వీరభద్రం :- నేను చెప్పేదేమంటే, మనకు ఉన్న అవకాశాలను స్పష్టంగా ఉపయోగించుకోవాలి. భూ సంస్కరణలకు ప్రాధాన్యత ఇవ్వాలి.

గిర్‌గ్లానీ కమీషన్ రిపోర్టు పై ప్రభుత్వం ఏమి ఆలోచిస్తోందో స్పష్టంగా చెప్పాలి. దీని కోసం ఆర్థిక పరంగా కేటాయింపులు చేయాలి. తెలంగాణాకి అన్యాయం జరిగింది. ఆ అన్యాయాన్ని సరిదిద్ది చేయాలంటే, ప్రత్యేక రాష్ట్రం తప్ప మరో మార్గం లేదని, రకరకాల పోరాటాలు, ఉద్యమాలు చోటు చేసుకొన్న తరుణంలో ఒక శాంతియుత పరిష్కారం కనుగొనడానికి 'సిక్స్‌పాయింట్ ఫార్ముల' వచ్చింది. ఈ ఫార్ముల ప్రకారం సిఫార్సులు చేశారు. నిర్ణయాలు చేశారు. ప్రెసిడెన్షియల్ ఆర్డర్ వచ్చినా అమలు చేయడంలో అనేక లోపాలు జరిగాయని కమీషన్ రిపోర్టు సారాంశం. ఈ నివేదిక, ప్రభుత్వ ఉద్యోగాల్లో నిర్ణయంచబడిన శాతం కంటే ఎక్కువ మంది ఇతర ప్రాంతాలకు చెందిన వారు ఉన్నారని చెప్పింది. దీన్ని సరిచేయడానికి మీ ప్రభుత్వం వైఖరి ఏమిటన్నది మా ప్రశ్న. దీనికి అవసరమైన కేటాయింపులు ఈ బడ్జెటులో ఏమి చేస్తున్నారు. ఇంత పెద్ద ఎత్తున ఉద్యోగులను ఒకేసారి అక్కడికి పంపించడంలో సమస్యలు వస్తాయి, క్రమ క్రమంగా సర్దుబాటు చేయాలన్న ఆలోచనలో ప్రభుత్వం ఉన్నట్లు అనిపిస్తోంది. అది సరైన వైఖరి కాదని తెలియజేస్తున్నాను. ఆ వైఖరి ఎందుకూ పనికిరాదు. గిర్‌గ్లాని కమిటి రిపోర్టుని ఆమోదిస్తున్నామని చెపుతూనే, అమలుచేయడంలో కాలయాపన చేయడం తగదు. అమలు చేయడంలో మీన మేషాలు లెక్కపెట్టడం తగదని చెపుతున్నాను. చాలా పోస్టులు ఖాళీగా ఉన్నాయి.

మిస్టర్ స్పీకర్ :- దయచేసి ముగించండి.

శ్రీ తమ్మినేని వీరభద్రం :- ఎన్నికల ముందు 2లక్షల50వేల పోస్టులు ఖాళీగా ఉన్నాయని చెప్పారు. తెలంగాణాలో ఉన్న ఆ కొత్త పోస్టులు ట్రాన్స్‌ఫర్ చేసే పద్ధతిని అనుసరించాలి. ఇంకా మిగిలిపోయిన సంఖ్య ఉంటే ప్రమోషన్స్‌లోను పెట్ట వారి పోస్టులు వారికే ఇచ్చి చేసే అవకాశం ఉంది. ఇలా అమలు చేయడం వల్ల తెలంగాణా ప్రాంతం వారికి న్యాయం చేయవచ్చు.

మిస్టర్ స్పీకర్ :- దయచేసి ముగించండి. చాలా సమయం తీసుకొన్నారు.

శ్రీ తమ్మినేని వీరభద్రం :- గిరిజన ప్రాంతాలకు సంబంధించి 1/70 అమలు జరుపుతున్నారు. మా సి.పి.ఐ.ఎమ్. వైఖరిపై అనేక అపోహలు ఉన్నాయి. చాలా మంది విమర్శలు చేసిన వారు ఉన్నారు. గిరిజనులు, గిరిజనేతరుల మధ్య చిచ్చు పెడుతున్నారని మమ్మల్ని విమర్శించారు. ప్రభుత్వం స్పష్టమైన వైఖరితో ముందుకు వెళితే, గిరిజన, గిరిజనేతర ప్రజల మధ్య సమస్యలను పరిష్కరించడానికి పూనుకొంటే ఐక్యతను సాధించవచ్చు. భద్రాచలం నియోజకవర్గం నుండి 7 పర్యాయాలు సి.పి.ఎమ్. పార్టీ గెలిచింది. అక్కడ గిరిజనులు 52శాతం మంది ఉన్నారు. గిరిజనేతరులు కూడా అక్కడ ఉన్నారు. భద్రాచలం డివిజన్‌లో గిరిజన,

గిరిజనేతరుల మధ్య ఎన్ని ఘర్షణలు జరిగాయి. ఎన్ని కేసులు పెట్టుకొన్నారు. అక్కడ గిరిజన, గిరిజనేతరుల మధ్య ఎటువంటి గొడవలు లేవు. సి.పి.ఎమ్. పార్టీ గిరిజన, గిరిజనేతరుల మధ్య ఘర్షణలు పెట్టే పార్టీగా ఉండి ఉంటే భద్రాచలం డివిజన్ పూర్తిగా రావణకాష్టంలా రగిలిపోయేదని తెలియజేస్తున్నాను. మాది అలా ఘర్షణలు పెట్టే తత్వం కాదు. త్రిపురలో 52శాతం మంది గిరిజనేతరులు ఉన్నారు. అక్కడ 1/70 యాక్ట్ అమలు చేస్తున్నారు. కొంత మంది తీవ్రవాదులు గిరిజనులపై గిరిజనేతరులపై దాడి చేస్తున్నారు. గిరిజనుల, గిరిజనేతరుల మధ్య దాడులు జరగడం లేదని తెలియజేస్తున్నాను. 1/70 యాక్ట్‌ని సి.పి.ఎమ్. రెచ్చగొట్టిందని అనుకోవడం పొరపాటు. 1/70 యాక్ట్ అమలు చేసిన ప్రాంతంలో సి.పి.ఎమ్ బలంగా ఉన్నా గిరిజనలు, గిరిజనేతరుల మధ్యచక్కని ఐక్యత ఉంది. ఈ దేశానికే ఆధర్శవంతమైన పద్ధతిని ఒక పాలసీగా ప్రభుత్వానికి విన్నవించాం. మీరు ప్రాక్టికల్‌గా ఆచరించండి. ఆనాడు చెన్నారెడ్డి గార్కి చెప్పాము. నేడు మీకూ చెపుతున్నాము. 1/70 యాక్ట్ అమలు జరిగితే............

మిస్టర్ స్పీకర్ :- మీరు ముగించాలండి. ఇంత సమయం తీసుకొంటే ఎట్లా?

శ్రీ తమ్మినేని వీరభద్రం :- గిరిజన, గిరిజనేతరుల మధ్య ఐక్యత సాధించాలంటే పేద రైతులకు మినహాయింపు ఇవ్వాలి. పది ఎకరాల లోపు రైతులకు 1/70 యాక్ట్ నుండి మినహాయింపు అమలు జరిపితే బాగుంటుంది. దీని నిమిత్తం ఒక ప్రజా కమిటి వేసినప్పుడే ఈ సమస్య పరిష్కారానికి వస్తుంది. వెస్ట్ గోదావరి లోని పోలవరం ప్రాంతంలో చాలా ఉద్రిక్త పరిస్థితులు ఉన్నాయి. అక్కడ కూడా మేముచెప్పినట్లు ప్రజా కమిటీని వేసి పది ఎకరాల లోపు మినహాయించడానికి, మిగతా ల్యాండ్స్ హ్యాండోవర్ చేసుకొని గిరిజనులకు పంచడానికి సిద్ధమైతే ఒక నెల రోజుల్లో సంపూర్ణమైన శాంతిని మనం ఆ ప్రాంతంలో సాధించగల్గుతాము. అందుకని, కమిటీకి అఆధికారం ఇస్తే సాధించేందుకు మా పార్టీ చొరవ తీసుకొంటుందని మనవి చేస్తున్నాను. గిరిజనుల పట్ల, గిరిజనేతరుల పట్ల ఒక సమగ్రమైన వైఖరి ప్రభుత్వానికి ఉండాలి. తరతరాలుగా ఉన్న వారి పట్టా హక్కుల రక్షణ ఇవ్వాలి. దానికి అభ్యంతరం లేదు. శాంతి భద్రత సమస్య వస్తున్నప్పుడు కనీసం ఈ ప్రభుత్వం రక్షించలేదా.

మిస్టర్ స్పీకర్ :- గిరిజన సమస్యలపై డిమాండ్స్ సందర్భంగా మాట్లాడండి. దయచేసి కూర్చోండి.

శ్రీ తమ్మినేని వీరభద్రం :- దొరల ఆధీనంలో గిరిజనులు ఉండే పని లేదు.

ఉ.9.40

గిరిజనులు ఉండే పని లేకుండా, లేదా గిరిజనులను రెచ్చగొట్టి కొన్ని ఉగ్రవాద శక్తులు పనిచేసే చోట గిరిజనులు ఉండే హక్కు, ఉన్న రైతు కూడా అక్కడ ఉండలేని విధంగా రెండు ఎక్స్‌ట్రీమ్ లైన్స్‌లో ఈ ప్రభుత్వం వ్యవహరిస్తున్నది. దీనిని బ్యాలెన్స్ చేసే అవకాశం ఉంది. ఆ చొరవ చూపించాలి ఈ ప్రభుత్వం అని నేను విజ్ఞప్తి చేస్తున్నాను.

మిస్టర్ స్పీకర్ : కంక్లూడ్ చేయండి. యాపిల్ టైం మీకు ఇచ్చాను. చర్చకు అవకాశం ఇచ్చినందుకు ధన్యవాదాలు చెబుతూ తమరు కూర్చోవాలి. మీరు డిమాండ్సులో మాట్లాడుదురు గాని.

శ్రీ తమ్మినేని వీరభద్రం : మీ మాట నేను గౌరవిస్తాను. ఎక్కువ టైం తీసుకోను. ముగిస్తున్నాను అధ్యక్షా, మీరు నాకు మళ్లీ మళ్లీ టైం ఇవ్వాలి. కనుక ఇప్పుడు ముగిస్తాను. ముఖ్యంగా నేను చెప్పదలచు కున్న అంశం, ఈ సబ్జెక్ట్‌లో కేటాయింపులలో బ్యాలెన్సు మెయిన్టెయిన్ చేయడంలో ఈ ప్రభుత్వం విఫలమైంది. సంక్షేమ రంగాలలో, ఎస్‌సి, ఎస్‌టి, బి.సి ఈ వర్గాలకు న్యాయం జరగలేదు . గ్రామీణాభివృద్ధికి న్యాయం జరగలేదు. నీటి పారుదలకు తప్ప మిగతా వ్యవసాయం అంతా దిగజార్చేట్లు చేశారు. మిత్రులు రఘు వీరా రెడ్డి గారు నిన్న ప్రశ్నా సమయంలో ఒక సందర్భంలో ఒక మాట చెప్పబోయారు. మీ ఆర్థిక మంత్రికి ధన్యవాదాలు చెప్పాలి కానీ వేరే సందర్భంలో చెబుతాను అన్నారు. అంత ధన్యవాదాలు చెప్పే సీన్ లేదండీ .వ్యవసాయ రంగానికి కేటాయింపులలో సంతృప్తి కరంగా లేవు. ఒక్క నీటి పారుదలకు కేటాయింపులు సంతృప్తి కరంగా ఉన్నాయి. దానికి ధన్యవాదాలు. మిగతా అంతా పునరాలోచించాలి. నీటి పారుదల రంగంలో అదనపు కేటాయింపులు అదనపు ఆదాయాన్ని ఎక్కువ చేసేలా సృష్టించి కేటాయిస్తే చాలా బ్రహ్మాండంగా ధన్యవాదాలు సిపిఐ తరపున మేము రోశయ్య గారికి చెప్పి ఉండే వారం . కానీ నీటి పారుదల రంగానికి అదనంగా కేటాయించిన కేటాయింపులు ద్వారా అదనపు ఆదాయమే లేదు. నాలుగు వేల కోట్లు అదనపు బడ్జెటులోంచి చూస్తే ఇందులో అదనపు ఆదాయం లేదు. ఈ సంవత్సరం పెట్టినది రూ. 55 వేల కోట్లు. నిజానికి అదనపు ఆదాయం సృష్టించే అవకాశం ఉంది. మంచి ఆర్థిక మంత్రి సమర్థుడైన ఆర్థిక మంత్రి అంటే ఆదాయ మార్గాలను పెంచేవాడు. ఆదాయాన్ని పెంచాలంటే వస్తువుల మీద పన్ను వేయనక్కర లేదు. రియల్ ఎస్టేట్‌మీద వేయండి. దాని మీద బ్రహ్మాండమైన ఆస్తులు వస్తున్నాయి. అలాగే ఈ రోజు చాలా పెద్ద ఎత్తున జరుగుతున్న వ్యాపారాలమీద పన్నులు వేయండి. చిన్న రైతులను, మార్జినల్ రైతులను వదలి వేయండి. భూస్వాముల మీద పన్నులు వేయండి. వ్యవసాయ రంగం మీద ఇంత వరకూ పన్నులు వేయలేదు. ఎందుకు వదలి పెట్టాలి. ఇంత కరెంటు ఇస్తున్నాం, ఇవన్నీ చేస్తున్నా మంచిదే కానీ...

ఆదాయం గురించి చెబుతున్నాం కాబట్టి మన అవగాహనలోనే ఆదాయాన్ని పెంచడానికి ఉన్న మంచి మార్గాలు వదలి పెట్టి రోశయ్య గారు సారా అమ్మి ఆదాయం పొందాలి అనుకుంటున్నారు. అది సరైంది కాదు. సారా ద్వారా 300 కోట్ల రూపాయల ఆదాయం అదనంగా రావాలన్న లక్ష్యంగా వారు పెట్టుకున్నారు. రూ. 800 కోట్లు వస్తుందని అంచనాలు వేస్తున్నారు. ఇవి పత్రికలలో వస్తున్నాయి. ఇది మంచిది కాదు. దీనివల్ల గ్రామీణ చేతి వృత్తులు నష్ట పోతున్నాయి. మహిళలు వ్యతిరేకిస్తున్నారు. మద్యం పాలసీ మార్చడం వల్ల గ్రామాలలో కల్లు తీసి వేస్తున్నారు. గ్రామాలలో గీత కార్మికులు నష్టపోతున్నారు. వారు ఉపాధి కోల్పోతున్నారు. ఇలాంటి తక్కువ ఆదాయ మార్గాలను మీరు ఎంచుకోకండి. మంచి ఆదాయ మార్గాలున్నాయి. పెద్ద వాళ్లపై పన్నులు వేయండి. వసూలు చేయండి. మిగతా రంగాలకు కేటాయించండి. ఆ విధంగా అదనపు పన్నులు పెద్ద వారికి ప్రపోజ్ చేయాలని తక్కువైన కేటాయింపులను సరిచేయాలని ఆర్థిక మంత్రి గారిని కోరుతూ, నా ప్రసంగంలో నేను లేవనెత్తిన అంశాలను మంత్రి గారు ఆలోచించి స్పష్టమైన సమాధానం ఇవ్వాలని , తమ ఆన్సర్‌లో కవర్ చేయాలని విజ్ఞప్తి చేస్తూ, నాకు అవకాశం ఇచ్చినందుకు ధన్యవాదాలు తెలియజేస్తున్నాను.

మిస్టర్ స్పీకర్ : మీరు ఇనిషియేట్ చేయలేదు గానీ మీకు రీ షెడ్యూల్ టైం . మళ్లీ మీకు కంక్లూజన్ కూడా ఉంటుంది.

శ్రీ పై. రామకృష్ణుడు :అధ్యక్షా, రీజనబుల్‌గా గుడ్ టైం అంటున్నారు. మళ్లీ కంక్లూజన్ కూడా ఉంటుంది అంటే నాకు ఏమిటో అర్థం కావడం లేదు. కంక్లూజన్ ఇదీ కలపకండి. అది వేరే టైం .

మిస్టర్ స్పీకర్ : ఇనీషియేషన్ లేక పోయినా నేను మీకు రీజనబుల్ టైం ఇస్తానని చెబుతున్నాను.

శ్రీ వై. రామకృష్ణుడు : అధ్యక్షా, కొన్ని ప్రత్యేక పరిస్థితులలో ప్రధాన ప్రతి పక్షానికి ఇనిషియేట్ చేసే అవకాశం లేకుండా పోయింది. అయినా తమరు తీసుకున్న నిర్ణయానికి మేము ఎప్పుడూ కూడా కట్టుబడి ఉన్నాం .అయితే ఇది ప్రిసిడెంట్ కాకుండా చూడవలసిన అవసరం ఉంది. ఆ విధంగా చూస్తారని భావిస్తున్నాను.

అధ్యక్షా, పాపం నిన్ననే నోముల నర్సింహయ్య గారు వాకౌట్‌ను మొదలు పెట్టారు. ఇంకా ఎన్ని వాకౌట్‌లు చేస్తారో ఏమో, ఏవిధంగా చేస్తారో వేచి చూడాలి. ఈ సెషన్‌లో నిన్న వాకౌట్‌తో మొదలు పెట్టారు.

అధ్యక్షా, యాక్చ్యువల్ బడ్జెట్‌లోకి వెళ్లే ముందు శాసన సభ సమావేశానికి సంబంధించి ఒక విషయాన్ని చెప్పాలి. ఎందుచేత నంటే ఇది చాలా ప్రధానమైనటువంటిది. సభ నిర్ణయం తీసుకోవలసినటువంటి అంశం . ఎందుచేతనంటే ముఖ్య మంత్రి గారు ఈ శాసన సభలో ప్రసంగాలు చేయడం అన్నది సమంజసం అయినదే. దాంట్లో ఎవరూ కాదనరు. వారు చేయవలసిన అవసరం , సమాధానం చెప్పవలసిన అవసరం ఉంటుంది. ఆవిధంగా చేయాలి. కానీ సమాధానం చెప్పిన తర్వాత ప్రసంగం చేసినటువంటి విషయం అంతా కూడా లాంచింగ్ రెండు రోజులలోనే మొత్తం ఈ ప్రసంగం అంతా పేపర్లలో పబ్లిష్ అవుతున్నది. మొత్తం అంతా కూడా యాజిటీస్‌గా పేపర్లలో పబ్లిష్ అవుతున్నది. ఈ యాజిటీజ్‌గా పబ్లిషింగ్ అంటే అడ్వర్‌టైజ్‌మెంట్ చేస్తున్నారు. నేను దీనిని క్వశ్చన్ చేస్తున్నాను . ఎందుచేతనంటే శాసన సభా ప్రొసీడింగ్స్ సంబంధించినంతవరకూ కూడా .........

( అధికార పక్షం తరఫున అంతరాయం )

లేకపోతే మీరు మాట్లాడండి నేను కూర్చుంటాను. అందుచేత ఇది కూడా , This issue is related to the expenditure of the Government which is mentioned in the budget. About Rs. 37 crores are being spent for this Assembly Proceedings, Assembly maintenance and Assembly other expenditure. అధ్యక్షా, రెండు మూడు రోజుల తర్వాత పేపర్లలో ఇస్తున్నారు. మనకు ఉన్న రూల్స్, మనకున్న ట్రెడిషన్స్ ప్రకారం ఏమెంబరైనా, లేదా ఎవరు మాట్లాడింది అయినా అది బులిటన్‌లో పబ్లిష్ అయిన తర్వాత దట్ బికమ్స్ ఎ పబ్లిక్ డాక్యుమెంట్. ఆ పబ్లిక్ డాక్యుమెంట్ అయిన తర్వాత మెంబర్స్ ఎవరి ఇష్టం వచ్చినట్లు వాళ్లు దానిని ఉపయోగించుకోవడానికి అవకాశం ఉంటుంది. అందుచేత అది పబ్లిష్ కాకుండా , అంటే అసెంబ్లీ దానిని బులిటెన్‌లో పబ్లిష్ కాకుండా మెంబర్స్‌గానీ, ఇంకెవరు గానీ దానిని ఉపయోగించుకోవడానికి వీలు లేదు. సంప్రదాయం కాదు. మన రూల్స్ పర్మిట్ చేయవు . ఆటువంటిది ఒకటి రెండు రోజులలో స్పీచెస్ పబ్లిష్ చేస్తారు బులిటెన్‌లో,రిలీజ్ చేస్తారు పబ్లిష్ చేస్తారు అసెంబ్లీలో అని నేను అనుకోవడం లేదు. మరి అటువంటిది జరగకుండా మన అసెంబ్లీలో జరిగినది సి.ఎమ్ గారి ప్రసంగాలన్నీ కూడా గవర్నమెంట్‌కు పబ్లిక్ ఎక్స్‌పెండిచర్ పెట్టి అక్కడ అడ్వర్టైజ్‌మెంట్ ఇస్తున్నారు. అధ్యక్షా, ఇది మన కంటెమ్ట్ ఆఫ్ హౌస్ కింద వస్తుంది. ఎందుచేత నంటే ఇప్పుడు తమరి అధీనంలో, తమరి అనుమతితో ఇక్కడ ప్రొసీడింగ్స్ అన్నీ కూడా పబ్లిష్ చేయాలి. అది రికార్డుస్‌లోకి పోవాలి. పబ్లిష్ అయిన తర్వాత అడ్వర్టైజ్ మెంట్ ఇచ్చుకున్నారంటే మాకెటువంటి అభ్యంతరం లేదు. కానీ మొత్తం యాజిటీజ్‌గా వితౌట్ ఎనీ స్మాల్ ఛేంజ్ యాజిటీజ్‌గా అడ్వర్టైజ్‌మెంట్ ఇస్తున్నారు ప్రతి అసెంబ్లీ ప్రొసీడింగ్స్ . అసెంబ్లీ

ప్రొసీడింగ్స్ పబ్లిష్ అయిన తర్వాత అడ్వర్టైజ్‌మెంట్ చేసుకుంటే ఎవరికీ ఏ విధమైన అభ్యంతరం లేదు. లేక పోతే గవర్నమెంట్ చేస్తున్న ఏ కార్యక్రమాలు అడ్వర్టైజ్‌మెంట్ చేసుకున్నా ఎవరికీ అభ్యంతరం లేదు. కానీ ఇక్కడ వచ్చినటువంటి పర్టిక్యులర్, రెగ్యులర్ ఇష్యూ ఏమిటంటే అసెంబ్లీ ప్రొసీడింగ్స్ పబ్లిష్ కాకుండా గవర్నమెంట్ ఏ విధంగా అడ్వర్టైజ్ చేస్తారన్నది ప్రధానమైన ఉద్దేశ్యం . అటువంటిది ఇచ్చినప్పుడు గవర్నమెంట్ దీనికి రెస్పాన్సిబుల్ కాదా? తమరు చెప్పాలి. అందుచేత ఇది మోర్ అన్ ఎథికల్ . లేక పోతే అడ్వర్టైజ్‌మెంట్ ఇవ్వడానికి శాసన సభ తరఫున తమరు పర్మిషన్ ఇచ్చారా? లేక పోతే అసెంబ్లీ గెజిట్‌లో పబ్లిష్ అయిందా? ఈ రెండూ కూడా క్లారిఫై చేయవలసిన అవసరం ఉంది. బహుశా అటువంటి పరిస్థితి జరగలేదు. ఆ విధంగా అడ్వర్టైజ్‌మెంట్ ఇవ్వడం ఇది అన్‌ఎథికల్ ఇష్యూ. సాంప్రదాయాలకు విరుద్ధం . రూల్స్‌కు విరుద్ధం . కాబట్టి దీనిని ఈ హోల్ ఇష్యూను ఎథిక్స్ కమిటీకి పంపించవలసిన అవసరం ఉంది. పరిశీలించ వలసిన అవసరం ఉంది.

( అంతరాయం )

MR. SPEAKER: You have made out your issue and it is before me.

SRI Y. RAMAKRISHNUDU: I am demanding on that.

MR. SPEAKER: That is before me and I will get back to you. You continue with the budget.

SRI Y. RAMAKRISHNUDU: I want answer.

MR. SPEAKER: I told you have just raised the issue. I will examine it and I will get back to you again.

శ్రీ గాదె వెంకట రెడ్డి (బాపట్ల) : అధ్యక్షా, చాలా ప్రధానమైనటువంటి విషయం . రామ కృష్ణుడు గారు శాసన సభ ముఖ్యమంత్రి గారు చేసినటువంటి ప్రసంగం పత్రికలలో వచ్చింది. చూశారు అంటున్నారు. తర్వాత వారు ఏదైతే ప్రసంగం చేశారో ఆ ప్రసంగం వేరే రూపంలో మరల పత్రికల్లో వచ్చింది అనేటువంటి మాట మాట్లాడుతున్నారు. నేను ఏమీ నిబంధనల ప్రకారం, అసెంబ్లీ రూల్స్ ప్రకారం గానీ ఈయన ఎథిక్స్ కమిటీలో డిసైడ్ చేసింది ఏమైనా ఉంటే రూల్స్ ఉంటే చెప్పండి. ఏ రూల్స్ ప్రకారం చేయకూడదో చెబితే మేము అర్థం చేసుకోవడానికి అవకాశం ఉంటుంది.

ఉ.9.50

•డా.జి.చిన్నారెడ్డి (వనపర్తి): అధ్యక్షా, గౌరవ రామకృష్ణుడుగారు, ముఖ్యమంత్రిగారు సభలో చేసిన ప్రసంగం ఒకటి రెండు రోజుల తరువాత అడ్వర్‌టైజ్‌మెంటు రూపంలో పత్రికల్లో వస్తావుంది. ఇది సభా సాంప్రదాయానికి విరుద్దం మని వారు చెప్పడం జరిగింది. ఏ మాదిరిగా అసెంబ్లీ ప్రొసీడింగ్సు బయటకు పోతున్నాయి పత్రికల్లో ఏ మాదిరిగా వస్తున్నాయి అని వారు ప్రశ్నిస్తున్నారు. ముఖ్యమంత్రిగారు మాట్లాడినప్పుడు లైవ్ టెలికాస్టులో లక్షలాది మంది టి.వి.లు చూసి ఆ ప్రసంగాన్ని వినడం లేదా? కొంతమంది రికార్డు చేయడం లేదా? అది పబ్లిక్ ప్రాపర్టీ అయిపోతావున్నది. ఈ సభలో మాట్లాడినప్పుడే దానికి సీక్రసీ ఉన్నది దానిని బయట మనం ఇచ్చుకోరాదని వారు చెప్పడం సరైనటువంటిది కాదు. అందుకని తప్పకుండా

---

• An asterisk before the name indicates confirmation by the Member.

ఈరోజు కొన్ని పత్రికలు కావాలని ప్రచారాన్ని అపుతున్నాయి. కాబట్టి తప్పని పరిస్థితులలో ఆ మాదిరిగా ఇవ్వవలసిన అవసరం పడతావున్నది ప్రజలకు తెలియాలని ఉద్దేశ్యం . అందుకని దీనిని తప్పుగా భావించవద్దు అని కోరుతున్నాను.

శ్రీ వై. రామకృష్ణుడు: అధ్యక్షా, చాలా సంతోషం తమరు ఎగ్జామిన్ చేస్తామన్నారు, ఎగ్జామిన్ చేయవలసిన అవసరం వుంటుంది. కాని పెద్దలు సభ్యులు చెప్పినట్టుగా రోజు టెలికాస్టులో కాని, లేకపోతే జరుగుతున్న ప్రొసీడింగ్సు రిపోర్టర్సు పబ్లిష్ చేసుకోవడం కాని That is a totally different thing. They have got entire freedom of expression under the Constitution. ఇక్కడ రైజ్ చేసిన ఇష్యూ దానికి దీనికి సంబంధం వేరు . ఇది గవర్నమెంటు మరుసటి రోజున,రెండవ రోజున ఇక్కడ జరుగుతున్న ప్రొసీడింగ్సు పబ్లిష్ చేసుకుంటున్నారు. Is it with the knowledge of the Speaker? Is it with the permission of the Speaker? Is it with the permission of the House? లేకపోతే బులిటెన్‌లో పబ్లిష్ చేసిన తరువాత చేసుకున్నారా ఆ క్లారిఫికేషన్ నేను అడుగుతున్నాను. అది చెప్పవలసిన అవసరం వున్నది, మనకు ఉన్నటువంటి ట్రెడిషన్.

MR. SPEAKER: That is before me. I will get back to you again. Please conclude your speech.

శ్రీ నోముల నర్సింహయ్య (నకిరేకల్): అధ్యక్షా, పాపం ఈ రోజు అయినా బడ్జెట్ 6వ రోజు కాబట్టి ఎథిక్సు జ్ఞాపకం వచ్చినందుకు రామకృష్ణుడుగారికి ధన్యవాదాలు. కంటెప్టు ఆఫ్ ద హౌస్ అన్నారు. వారు ఆ మాట వాడినందుకు వారికి మరొక మారు ధన్యవాదాలు. మన గౌరవానికి సంబంధించి మన చైర్ గౌరవానికి సంబంధించి తన తోటి సభ్యులు మన గౌరవ సభ్యులు పత్రికలకు ఎక్కుతుంటే ఈజ్ నాట్ కంటెప్టు ఆఫ్ ద హౌస్, దయచేసి తమరు రూలింగ్ ఇవ్వండి, రూలింగ్ రిజర్వు అయినా చేయండి.

శ్రీ వై. రామకృష్ణుడు: అధ్యక్షా, ఈ ఎథిక్స్ గురించి మొన్న డిస్‌కషన్ అయినది. నేను కావాలనే మాట్లాడలేదు. కాని తమరు పర్మిషన్ ఇస్తే ఈ రోజు ఎథిక్స్ గురించి డిస్‌కషన్ పెట్టండి. నేను పార్టిసిపేట్ చేస్తాను, మన నోముల నర్సింహయ్యగారు పార్టిసిపేట్ చేస్తారు. రూల్సు అన్ని ఇక్కడ డిస్‌కస్ చేస్తాము. ఏ విధంగా ఉంటే బాగుంటుంది,పాత చరిత్ర ఎట్లా ఉన్నాయి. అదే విధంగా ఎథిక్స్ కమిటి వచ్చిన తరువాత ఏ విధంగా బిహేవ్ చేశారు అనేది కూడా చర్చించుకోవలసిన అవసరం వున్నది. దాని వివరాలులోకి పోవడం లేదు. నేను ఇప్పుడు చెప్పేది ఏమంటే ఇది చాలా రిలవెంటు పాయింట్. లేదు మేము ఇచ్చుకుంటామని అనమండి తప్పులేదు. మేము అడ్వర్‌టైజ్‌మెంటు ఇచ్చుకుంటాము ఆ విధంగా ఇచ్చుకుంటాము చెప్పినా నాకు అభ్యంతరం లేదు. నేను అడిగేటటువంటిది ప్రసంగం మీ పర్మిషన్‌తో ఇచ్చారా ?లేదా? తమరు ఎగ్జామిన్ చేస్తామంటే నేను అంతటితోనే వదిలివేస్తాను. గాది వెంకటరెడ్డిగారు ఎథిక్స్ కమిటి చైర్మన్‌గా పనిచేశారు.

MR.SPEAKER: The issue is before me. I will get back to you.

శ్రీ కె.రోశయ్య: అధ్యక్షా, నేను తమరి అటెన్‌షన్ కౌల్ అండ్ షక్దర్ పేజి 1098 ఒకసారి చూడమని కోరుతున్నాను. **"Supply of Video cassettes of the proceedings of the Lok Sabha."** Video Cassettes of the proceedings of the Lok Sabha are presented/supplied on complimentary basis to Constitutional functionaries/dignitaries in India and foreign countries. The cassettes may be supplied on payment basis to Members of Parliament,

press correspondents (print and electronic media), accredited to Lok Sabha/Rajya Sabha, Ministers and Departments of Government of India/State Governments; State Legislatures, established news agencies having PIB accreditation/eminent producers in the field; libraries, teachers, research scholars of recognised educational institutions/universities; parliamentary political parties and others as may be decided by the Lok Sabha Secretariat. Whenever a request is received for providing a cassette containing speech of a member in a regular debate of any proceedings of Lok Sabha etc., రామకృష్ణుడుగారి హయాంలో నాకు గుర్తు వున్నంతవరకు సబ్జెక్టు టు కరెక్షన్ డైరక్టుగా లైవ్ టెలికాస్టు మొదలు పెట్టారు. లైవ్ టెలికాస్టు మొదలు పెట్టే రోజున మీరు, మనకు ఉన్నటువంటి నిబంధనావళిని ఏ రకంగా సవరించారు. ఎవరి పర్మిషన్ తీసుకొని చేశారు. హౌస్‌లో ఏమి చర్చ చేసి నిబంధనావళిని మార్పు చేశారు. అది లేకుండా మీరే అనేక సార్లుచెప్పారు సాంప్రదాయంగా వస్తున్నామని. మన శాసన సభ 8.30 మీట్ అవుతున్నాము, రూల్సులో 9 గంటలు అని వుంది. అయినా కూడా ఫర్వాలేదండి, మన సాంప్రదాయం కదా, సాంప్రదాయం నిబందనావళి కంటే ఎక్కువ మీరే సభలోపల బయట వాదించారు. ఎడ్జెర్నమెంటు మోషన్ క్వొశ్చన్ అవర్ తరువాత రావాలి మీరు ఎన్ని సార్లు చెప్పారు. విజ్ఞులైన మీరు ఏమన్నారు రూలు ఎట్లా ఉన్నా కూడా ఫర్వాలేదండి. మనం ఒక ప్రాక్టీస్ పెట్టుకున్నాము. కనుక అమలులో ఉన్న ప్రాక్టీస్ ఈ నాటి ప్రభుత్వం అనుసరించింది తప్ప దీనిలో ఎక్కడ పరిధి అతిక్రమించడం కాని కంటెప్టు కాని మరొకటి కాని ఏమి లేదు. ప్రజలందరికి తెలిసిందే , ఒకటి మా ఆలోచన ఏమంటే మీ లాంటి వాళ్లు కొందరు ఉదాహరణకు మీకు కొన్ని సమయల్లో ఆగ్రహం కల్గినా, బాధకల్గినా మీరు మాతో ఏకీభవించక వాకౌట్ చేస్తారు. మీలాంటి వారికి కూడా వాకౌట్ చేసిన వారికి కాని లేదా బయటప్రజలకు కూడా ఇక్కడ ఏమి జరిగింది. ఏమి మాట్లాడారు చెప్పేదానికి ప్రయత్నం తప్ప కామా కాని ఫులిస్టాప్ కాని కోల్పోవడం కాని మినహాయించడం కాని లేదు. పార్ట్ ఆఫ్ ద డ్యూటి ఆఫ్ ద గవర్నమెంటు.

శ్రీ వై. రామకృష్ణుడు: అధ్యక్షా, రోశయ్యగారు లైవ్‌లో వెళుతున్నప్పుడు అడ్వర్‌టైజ్‌మెంటు ఇచ్చుకోవడం ఎందుకు?. Is it not additional burden on the people? What is this? లైవ్ ఫుల్‌స్టాప్, కామాలు లేకుండా ప్రజలకు వెళుతున్నప్పుడు మళ్లీ అడ్వర్‌టైజ్‌మెంటు ఇచ్చుకోవలసిన అవసరం ఏమి వుంది.Is it not additional expenditure? ఆ డబ్బు వేరే దానికి ఖర్చు పెడితే బాగుంటుంది కదా?

శ్రీ కె.రోశయ్య: అధ్యక్షా,రామకృష్ణుడు గారు మొన్న ఎన్నికల ముందు 13 రకాలు పుస్తకాలు బహుశ ఇండియాలో ప్రింట్ కావడానికి చేతకానంత క్వాలిటి పేపర్ మీద 13 రకాలు పుస్తకాలు ఉపన్యాసాలు, తీర్మానాలు అన్ని గవర్నమెంటు డిసిషన్సు ఎందుకు పంచిపెట్టారండి, లక్షల కాపీలు వేశారు. అది ఎక్స్‌ట్రా ఖర్చు కాదు. ఎక్కడ నుంచి వచ్చాయి ఆడబ్బులు. ప్రభుత్వం తీసుకున్న నిర్ణయాలు కాని ప్రజా సంక్షేమ కార్యక్రమాలు ప్రచారం చేసుకోవడం మనకు కొత్తగా వచ్చింది కాదు. మాకు ఇదివరలో తెలియదు ఇంత ఖర్చు పెట్టుకోవచ్చు, ఇంత పబ్లిసిటీ ఇవ్వవచ్చు, మిమ్ములను చూసిన తరువాత నేర్చుకొని అందులో 10వ వంతవరకైనా పరిమితం చేద్దామని అనుకుంటున్నాము. అంతకంటే ఏమి లేదు.

SRI Y.RAMAKRISHNUDU: This is part of the Budget. మిమ్ములను చూసి నేర్చుకుంటున్నాము, మా టైమ్‌లో మేము చేసిన పనులకు పబ్లిసిటి అసెంబ్లీకి సంబంధం లేకుండా వేరే కార్యక్రమాలు చేశాము. అదే చేయవచ్చు కదా మీరు. ఈ ఆంధ్రప్రదేశ్ చరిత్రలో మొట్టమొదట గా అసెంబ్లీలో ముఖ్యమంత్రిగారి ప్రసంగాలు అడ్వరటైజ్‌మెంటు ఇచ్చుకొన్న సంఘటన మొదలైంది ఇప్పుడే I am raising it. It is not an old thing. కౌల్ అండ్ షక్దర్ చదివారు అది ఎప్పుడు వస్తుంది. ఒకసారి జ్ఞాపకం చేస్తున్నాను.

నేను మాట్లాడిన ప్రొసిడింగ్స్ నాకు సప్లయి చేస్తారు. నాకు సప్లయి చేసిన కరక్షన్సు నేను చేయాలి. కరక్షన్సు నేను చేసిన తరువాత అసెంబ్లీకి పంపిస్తారు. తరువాత పబ్లిష్ చేస్తారు. పబ్లిష్ చేసిన తరువాత మన అసెంబ్లీ గజెట్‌లో పబ్లిష్ చేసిన తరువాత That becomes a public document. అప్పుడు మనకు కావలసిన పత్రికలు కాని బయట వారికి కాని మనం పబ్లిక్ డాక్యుమెంట క్రింద మనకు ఇస్తారు. ఆ విధంగా తీసుకొచ్చి ముందుది వెనుక, వెనుకది ముందు, వెనుకా ముందు, ముందు వెనుక , తెనాలి రామకృష్ణుడు చెప్పినట్లు ఆ విధంగా చెప్పడం కరెక్టు కాదు.

ఉ.10.00

దీనిని అర్థంచేసుకోవలసిన అవసరం ఉన్నది. తమరు ఎగ్జామిన్ చేస్తామని అన్నారు కాబట్టి దీనితో వదిలేస్తున్నాను. లైవ్ టెలికాస్ట్‌గురించి చెప్పారు. ఆనాడు రూల్స్ కమిటీలోపెట్టి దాంట్లో అప్రూవల్ తీసుకున్న తరువాతనే లైవ్ టెలికాస్ట్ చేయటం జరిగింది. ఆనాడు ముఖ్యమంత్రిగా ఉన్న చంద్రబాబునాయుడుగారు, ఆరోజు ఉన్న ఫ్లోర్‌లీడర్స్ అందరం కూర్చుని నిర్ణయించుకున్న తరువాత, రూల్స్ కమిటీలో నిర్ణయం తీసుకున్న తరువాతనే, లైవ్ టెలికాస్ట్‌ను ఎట్లా బిగిన్ చేయాలో అట్లా చేయటం జరిగింది. ఇది సుమోటోగా లేక వాలంటరీగా చేసింది కాదు. రూల్స్ కమిటి నిర్ణయం మేరకే ఆరోజు చేశాము. అధ్యక్షా, ఇది బడ్జెట్‌లో పార్ట్ అయినప్పటికీ సపరేట్ ఇష్యూ కాబట్టి ఈవిధంగా డిస్కస్‌చేయవలసి వచ్చింది.

శ్రీ ఎన్. రఘువీరారెడ్డి: అధ్యక్షా, సుమారు రెండు లక్షలు వేస్ట్ అయినది.

శ్రీ పై. రామకృష్ణుడు: అధ్యక్షా, రఘువీరారెడ్డిగారు నన్ను నియంత్రిస్తున్నారో, నేను రఘువీరారెడ్డిగారిని నియంత్రిస్తున్నానో అర్థంకావటంలేదు. అది రఘువీరారెడ్డిగారు చెబితే బాగుంటుంది. రఘువీరారెడ్డిగారు వారి కామెంట్స్ మైక్‌లో చెబితే బాగుంటుంది, నేను కూర్చుంటాను.

శ్రీ ఎన్. రఘువీరారెడ్డి: తెలుగుదేశంపార్టీవారికి, గురివిందకు పెద్ద తేడా ఏమీలేదు. నిన్నటి రోజున ఈ సభమీద మాకు నమ్మకం లేదు, శాసనసభలో మాకు నమ్మకం జరగదు, మేము నమ్మకం కోల్పోయాము కాబట్టి బయటకుపోతున్నామని చెప్పిన పెద్దమనుషులు, ఆ మాట చెప్పి 24 గంటలు కూడా పూర్తికాకముందే ఇక్కడకు వచ్చి శాసనసభలో ఏదో జరిగిపోతోందని 30 నిమిషాలు ఈవిధంగా వృధా చేయటం ఎంతవరకు సబబు? అది కూడా చిన్న విషయంపైన 30 నిమిషాలు, అంటే సుమారు రూ.2,10,000 వేస్ట్ చేశారు. రామకృష్ణుడినుండి రికవరీ చేయాలి.

శ్రీ పై. రామకృష్ణుడు: అధ్యక్షా, ఆ పూస ఎట్లా ఉంటుంది, క్రింద ఎట్లా ఉంటుంది, పైన ఎట్లా ఉంటుందనే విషయం ఈ పూసకే తెలుసు, ఇంకెవరికీ తెలియదు. నేనేమి టైమ్ తీసుకోలేదు. నేను 10 గంటలకు బిగిన్ చేస్తున్నాను. మిగిలిన సమయం అంతా మీ విషయమే మాట్లాడాను.

మిస్టర్ స్పీకర్: ఆ విషయం కూడా మీ సమయంలోనే మాట్లాడండి.

శ్రీ పై. రామకృష్ణుడు: అధ్యక్షా, ఆ సమయాన్ని ఎక్స్‌గ్రేషియాక్రింద ఇవ్వమంటున్నాము. ఈ రాష్ట్రంలో అనేక సమస్యలు ఉన్నాయి. ఇరిగేషన్, అగ్రికల్చర్, పేదరికం, రూరల్ డెవలప్‌మెంట్, సంక్షేమ పథకాల

అమలువంటి చాలా సమస్యలు ఉన్నాయి. ఒక్క ఇరిగేషన్‌కు మాత్రమే కేటాయింపులు ఎక్కువ చేయటం జరిగింది. 2004-05 బడ్జెట్ రివైజ్డ్ ఎస్టిమేట్స్ మరియు 2005-06 బడ్జెట్ ఎస్టిమేట్స్ కూడా చూడాలి.

గత సంవత్సరం కూడా ఫైనాన్స్ మినిస్టర్‌గారు మాట్లాడుతూ మేము చాలా ప్రయత్నిస్తున్నామని చెప్పారు. క్రొత్తగా బడ్జెట్‌కు ఏమైనా రూపు ఇస్తారేమోనని ఎదురుచూశాము. 2004-05 బడ్జెట్ ఎక్స్‌పెండిచర్ చూస్తే, ఆరోజు రాష్ట్రంలో అనేక ప్రధానమైన సమస్యలు ఉన్నాయి, ఆ విషయం మేము చెప్పాము. రూరల్ డెవలప్‌మెంట్, వెల్ఫేర్, పేదరిక నిర్మూలన, అర్బన్ డెవలప్‌మెంట్, పవర్ సెక్టార్ మొదలైనచోట్ల ఎన్నో సమస్యలు ఉన్నాయి. మౌలిక సదుపాయాలను సమకూర్చుకోవలసిన బాధ్యత కూడా ప్రభుత్వంపైన ఉన్నది. ఈ సమస్యలను తీర్చగలిగే ఆయా శాఖలకు కేటాయింపులు తక్కువ చేశారు. గత సంవత్సరంలో కూడా తక్కువ కేటాయింపులే ఇచ్చారు. ఇరిగేషన్‌కే కాస్త పెంచటం జరిగింది. ఈ సంవత్సరం ఎక్స్‌పెండిచర్ సైడ్ చూస్తే రివైజ్డ్ ఎస్టిమేట్స్ వచ్చేస్తున్నాయని ఇరిగేషన్‌కు తక్కువ ఖర్చుపెట్టారు. అదేవిధంగా మిగిలిన సెక్టార్స్ అన్నింటికీ కూడా గత సంవత్సరంలో తక్కువ కేటాయింపులు, తక్కువ ఖర్చుచేశారు. ఇవి రెండూ చూసిన తరువాత ఏరకమైన అభివృద్ధి ఈ రాష్ట్రంలో జరిగిందనేది అర్థంచేసుకోవచ్చు. 2004-05 సంవత్సరంలో రివైజ్డ్ ఎస్టిమేట్స్, ఎక్స్‌పెండిచర్ చూస్తే ఈ రాష్ట్రంలో అభివృద్ధికిగాని, సంక్షేమానికిగాని పెద్ద జీరోమార్క్ తప్ప మరొకటి లేదు. దానిని బేస్‌చేసుకుని 2005-06లో ఏదైనా బాగా చేశారా అంటే ఈ సంవత్సరం కూడా అదే రిపీట్‌చేశారు. రాష్ట్రంలో ఉన్న సమస్యలకు, బడ్జెట్ కేటాయింపులకు సంబంధంలేదు. బడ్జెట్ కేటాయింపులకు, ఖర్చుకు సంబంధం లేదు. చెబుతున్నది ఒకటి, చేసేది మరొకటి. వచ్చే రిజల్ట్స్ పెద్ద జీరో. వాస్తవాలను దృష్టిలో పెట్టుకోకుండా, పరిస్థితులను దృష్టిలో పెట్టుకోకుండా ఏదో ఒక డిపార్ట్‌మెంట్‌కు ఎక్కువ ఎలొకేట్‌చేశామనే పేరుతో మిగతా డిపార్ట్‌మెంట్స్ అన్నింటికీ కుదించి, వాటిల్లో కొన్నింటికి మరింత కుదించి అభివృద్ధిలేకుండా, సంక్షేమంలేకుండా చేసిన ఘనత ఈ కాంగ్రెస్ ప్రభుత్వానికి దక్కుతుంది. రెండవ విషయం ఏమంటే ప్రభుత్వం నడవడికను మనం చెప్పుకోవాలి. రెవెన్యూస్, ఎక్స్‌పెండిచర్‌లోకి వెళ్లేముందు బ్రీఫ్‌గా చెబుతాను. ఈ రోజు రాష్ట్రంలో సెల్ డెమొక్రసీ నడుస్తోంది. ఈ ప్రభుత్వానికి ఏవిధమైన స్వేచ్ఛ ఉందనే ప్రశ్న ఉత్పన్నమౌతోంది. రాజ్యాంగబద్ధంగా ఏర్పడిన ప్రభుత్వానికి ప్రభుత్వం అనుకున్నమేరకు కార్యక్రమాలను రూపొందించుకోవటానికి, నెరవేర్చుకోవటానికి ఏవైనా అవకాశాలు ఉన్నాయా, లేవా, అవి కల్పించబడుతున్నాయా అనేది చూస్తే ఈనాడు 1983కు ముందు రాష్ట్రంలో ఏ పరిస్థితులు అయితే ఉన్నాయో ఈ రాష్ట్రంలో మరలా అవే పరిస్థితులు నెలకొన్నాయి. ఇక్కడ ఏమైనా చేయాలంటే ఢిల్లీకి సెల్‌ఫోన్‌లో మాట్లాడాలి. ఢిల్లీనుండి సెల్‌లో మెస్సేజ్ రావాలి. వీసెల్‌లో ఇక్కడనుండైనా మెస్సేజ్ వెళ్లాలి, లేకపోతే ఢిల్లీనుండైనా మెస్సేజ్ రావాలి. అంతే కాదు, ఢిల్లీనుండి ఒక సెల్ కాల్ వస్తుంది, బెంగుళూరునుండి ఒక సెల్ కాల్ వస్తుంది, అదేవిధంగా చర్లపల్లి జైలునుండి ఒక సెల్ కాల్ వస్తుంది, రామచంద్రరావునుండి మరొక సెల్ కాల్ వస్తుంది. ఈ నలుగురు తూర్పు, పడమర, ఉత్తర, దక్షిణ దిక్కులుగా, నాలుగు కార్నర్స్‌గా మారి ప్రభుత్వాన్ని నడుపుతున్నారనే పరిస్థితి వస్తోంది. Is it a real democracy or cell democracy. It is nothing but a cell democracy. ఈ ప్రభుత్వానికి సరైన స్వేచ్ఛ లేదు. మంత్రులగురించి ఇక చెప్పనవసరం లేదు. అసలు కేబినెట్ ఇక్కడ ఉంది, కిచెన్ కేబినెట్ వేరేచోట ఉంది. పాపం కిచెన్ కేబినెట్‌లో వచ్చే నిర్ణయాలు ముఖ్యమంత్రిగారు అమలుచేస్తున్నారు. This cabinet is nothing but a group of Neros. రాష్ట్రం తగలబడుతుంటే, రాష్ట్రం ఇబ్బందులుపడుతుంటే నీరో చక్రవర్తి చేసిన తీరులోనే చేస్తున్నారు. నిర్ణయాలు ఎక్కడ తీసుకుంటున్నారు, ఏమిచేస్తున్నారు? మీరు ఓన్‌గా నిర్ణయాలు చేస్తున్నారా? వాటికి మీరా రెస్పాన్సిబుల్? అధ్యక్షా, పేపర్స్‌లో చూస్తే రెడ్‌లెటర్స్‌లో మర్డర్స్, యాజిటేషన్స్, కరప్షన్, ఫాక్షన్ తదితర అంశాలు కనపడుతున్నాయి. పేపర్స్‌కు స్వేచ్ఛ ఉంది. జరుగుతున్న

విషయాలను ఎక్స్‌పోజ్‌చేస్తున్నారు. ప్రతిరోజు రెడ్‌లెటర్స్‌తో అవి కనపడుతుంటే కొంతమందికి బహుశా హార్ట్‌ఎటాక్ వచ్చే ప్రమాదం ఉన్నది. అటువంటి తీవ్ర పరిణామాలు ఈ ప్రభుత్వం తీసుకుంటున్న నిర్ణయాలవల్ల జరుగుతుందనే దాంట్లో ఏవిధమైన అనుమానం లేదు.

రెవెన్యూస్ విషయానికి వస్తే ముఖ్యమంత్రిగారు, రోశయ్యగారు చెప్పటం జరిగింది. మా ప్రభుత్వ హయాంలో 1993-94 సంవత్సరంలో మేము రూ.234 కోట్ల సర్‌ప్లస్‌తో అప్పటి రాష్ట్ర ప్రభుత్వానికి అప్పచెప్పామని చెబుతున్నారుకాని ముఖ్యమంత్రిగారు, రోశయ్యగారు మిగిలిన విషయాలు చెప్పటంలేదు. ఆనాడు 1994-95, 1995-96లో అధికారంలో ఉన్న రాష్ట్ర ప్రభుత్వం తరువాత వచ్చిన ప్రభుత్వానికి ఏ స్థితిలో అప్పచెప్పారో ఒక్కసారి చూడాలి. 1994-95లో రూ.527 కోట్లు మైనస్‌లో ఉన్నది. రెవెన్యూ డెఫిసిట్‌తో అప్పచెప్పటం జరిగింది. కాంగ్రెస్ ప్రభుత్వంవారు 1989-90 నుండి 1995-96 వరకు అధికారంలో ఉన్నారు. అప్పుడు గవర్నమెంట్‌లో ఉన్న చాలామంది ఇప్పుడు ఉన్నారు.

ఉ.10.10

అధ్యక్షా, ఆ రోజున చూస్తే ఐదు సంవత్సరాలకు గాను నాలుగు సంవత్సరాల్లో రెవిన్యూ డెఫిసిట్ వుండి కేవలం ఒక్క సంవత్సరంలో మాత్రమే సర్‌ప్లస్ వుంటే ఆ ఒక్క సంవత్సరాన్నే కోట్ చేస్తూ మేము సర్‌ప్లస్‌తో చాలా మంచి గవర్నమెంటును అప్పజెప్పామని, రెవిన్యూ మిగులుతో గవర్నమెంటును అప్పజెప్పామని చెప్పుకుంటూ అసలైన సంగతులను ఎందుకు దాస్తున్నారని అడుగుతున్నాను. ఆ నాడు 1995-96లో మైనస్ రు.727 కోట్లతో అంటే 1.1 ప ర్సెంట్ రెవిన్యూ డెఫిసిట్‌తో మాకు ప్రభుత్వాన్ని అప్పజెప్పడం జరిగింది. Is it not your legacy? Is it not your failure? అందుచేత మీ రు మాకు గవర్నమెంటును అప్పగించేటప్పుడు రెవిన్యూ డెఫిసిట్ వరకు చూస్తే ఆ విధంగా వుంది. మీరు వచ్చిన తరువాత రెవిన్యూ డెఫిసిట్‌ను తగ్గిస్తున్నామని చెబుతున్నారు. మొన్న కూడా బడ్జెట్‌ను ప్రవేశపెట్టేటప్పుడు కూడా చెప్పారు. కాని ఆనాడు చంద్రబాబు నాయుడుగారి ప్రభుత్వ హయాములో రెవిన్యూ డెఫిసిట్‌ను గ్రాడ్యువల్‌గా తగ్గించాలన్న ఆలోచనతో మరియు డెడ్ స్టాక్స్‌ను ఏ విధంగా వదులుకోవాలన్న ఆలోచనతో గతంలో కేంద్రంలో అధికారంలో వున్న ఎన్ డి ఎ గవర్నమెంటుతో ఒక Memorandum of Understandingకు రావడం జరిగింది. ఆ అండర్‌స్టాండింగ్ వల్ల అమలు చేసిన విధానాల కారణంగా మేము అమలు జరిపిన మీడియం టర్మ్ ఫిస్కల్ పాలసీ వల్ల ఈ రెవిన్యూ డెఫిసిట్ గ్రాడ్యువల్‌గా తగ్గుతూ వస్తున్నది. అంతే కాని ఈ రెవిన్యూ డెఫిసిట్ తగ్గడానికి కారణం ఈ ప్రభుత్వం యొక్క ఘన కార్యం కాని, ఈ ప్రభుత్వం యొక్క గొప్పదనం కాని లేక ఈ ప్రభుత్వం యొక్క కొత్తదనం కాని కారణం కాదని ఈ సందర్భంగా నేను తెలియజేస్తున్నాను. 2001-2002 నుంచిమీడియం టర్మ్ ఫిస్కల్ పాలసీని ఒకసారి చూసినట్లయితే 2001-2002లో రెవిన్యూ డెఫిసిట్ 2.3 శాతం వుంటే అది 2002-2003 నాటికి 1.3 శాతం వుంది.2003-2004 నాటికి అది 1.1 శాతం వుండగా 2004-2005 నాటికి 0.7 శాతం, అదే విధంగా 2005-2006 నాటికి 0.8 శాతం, 2006-2007 నాటికి 0.5 శాతం వుంది. అంటే ప్లస్ 0.5 శాతం రావాలి అంటే సర్‌ప్లస్ రావాలి అధ్యక్షా. అందుచేత మేము అనుసరించిన మీడియం టర్మ్ ఫిస్కల్ పెరామీటర్స్ వలన2001-2002 నుంచి రెవిన్యూ డెఫిసిట్ తగ్గుతూ వచ్చింది. అంటే that was indeted by the then Government but not by this Government అధ్యక్షా. అందుచేత మొత్తం ఫిస్కల్ పెరామీటర్స్ సాధించామంటే this is only because of Chandra Babu Naidu's Government తప్ప ఈగవర్నమెంట్ యొక్క గొప్పదతనం కాదని ఈ సందర్భంగా తెలియజేస్తున్నాను. అదేవిధంగా ఫిస్కల్ డెఫిసిట్ కూడా గ్రాడ్యువల్‌గా తగ్గుతూ వచ్చి 2006-2007 నాటికి 0.24 కాదు మైనస్ 0.24 గా

వుండాల్సింది. అంటే ఈ ఆ ఘనత ఈ ప్రభుత్వంది కాదని నేను చెప్పదలచుకున్నాను. అంతేకాదు అధ్యక్షా, ఆనాడు 2003-2004లో మా గవర్నమెంటులో ఫిస్కల్ డెఫిసిట్‌ను 0.54 శాతం తగ్గిస్తే, వీరు వచ్చిన తరువాత 0.6 శాతం తగ్గించారు. అదేవిధంగా ఈ ప్రభుత్వంలో తగ్గించిన రెవిన్యూ డెఫిసిట్ 0.2 శాతం వుంటే మా గవర్నమెంటులో అది 0.4 శాతం వుంది. అంటే ఈ ప్రభుత్వ హయాంలో తగ్గించిన రెవిన్యూడెఫిసిట్ పర్సెంటేజ్ కంటే మా ప్రభుత్వ హయాంలో రెండు శాతం ఎక్కువ తగ్గించినట్లు కనపడుతున్న విషయాన్ని ఈ సందర్భంగా మీ దృష్టికి తీసుకొస్తున్నాను. అధ్యక్షా, సిస్టం ఈ విధంగా వుంటే వీరేదో ఘనకార్యం సాధించినట్లు చెప్పుకుంటున్నారు. అదేవిధంగా వ్యాట్ గురించి చెప్పారు అధ్యక్షా. augumentation of further sources వుంటే వ్యాట్ కావాలని, యూరోపియన్ కంట్రీస్‌లో అమలులో వున్న సిస్టంను బయాస్సీ చేసి తీసుకురావాలని చంద్రబాబు నాయుడు గారు గతంలో ఆర్థిక మంత్రిగా వున్నప్పుడు యూరప్ కంట్రీస్‌లో టూర్ చేసినప్పుడు ఆ విధానాలను స్టడీ చేసి ఇక్కడకు తీసుకురావాలని, దానిని ఏప్రిల్ 1వ తేది, 2001 నుండి అమలులోకి తీసుకురావాలని గతంలో కేంద్రంలో వున్న ఎన్ డి ఎ గవర్నమెంటు ద్వారా ప్రయత్నం చేయడం జరిగింది. నేను కూడా దీనికి సంబంధించి చాలా మీటింగులకు అటెండ్ కావడం జరిగింది. అయితే గతంలో కేంద్రంలో ఎన్ డి ఎ ప్రభుత్వం ఈ వ్యాట్‌ను తీసుకురావాలని ప్రయత్నం చేసినప్పుడు కాంగ్రెస్ పార్టీ వాళ్లు దానికి రాజకీయ రంగు పులిమిదాన్ని రాకుండా అడ్డుకున్నారు. ఈ రోజున దాన్ని దేశవ్యాప్తంగా అమలు చేయబోతున్నారు. మన రాష్ట్రంలో కూడారేపు దీనిని lintroduce చేయబోతున్నారు. దీని అమలు చేయడానికి యాక్ట్ కూడా రెడీ అయింది. ఈ వ్యాట్ అమలుకు సంబంధించిన అంశాలన్నిటిపై మేము కూడా వర్కవుట్ చేయడం జరిగింది కాబట్టి మేము దీనిని సపోర్ట్ చేస్తున్నాము. దానిలో difference of opinion లేదు. ఆ రోజున 12 వ ఫైనాన్స్ కమీషన్ రిపోర్టును పార్లమెంటులో పెట్టిన తరువాత వారు కొన్ని రెకమెండేషన్స్ చేశారు. ఆ రెకమెండేషన్స్ అన్నిటిని కూడా కేంద్ర ప్రభుత్వం అమలు చేయడానికి యాక్సెప్ట్ చేసి A T R ను ప్రవేశపెట్టారు. 12వ ఫైనాన్స్ కమిషన్ రెకమెండేషన్స్‌పై అసిం దాస్ గుప్త గారి చైర్మన్‌షిప్‌లో ఒక స్టేట్ ఎంపవర్డ్ కమిటీని ఏర్పాటు చేశారు. ఆ కమిటీ అందచేసిన సిఫార్సులపై చిదంబరం గారు ఒక వైట్ పేపర్ రిలీజ్ చేశారు. దానిలో పన్నెండుర శాతం, నాలుగు శాతం మరియు సున్న శాతం చొప్పున వివిధ రకాలైన రేట్లతో పన్నులు విధించ బోయే కమోడిటీస్ ను చేర్చాలని నిర్ణయించడం జరిగింది. ప్రజలపై భారం మోపకుండా వుండడానికి పన్నెండున్నర శాతం పరిధిలోకి చాలా తక్కువ కమోడిటీస్‌ను తీసుకురావాలని, అదే విధంగా నాలుగు శాతం పన్ను పరిధిలోకి ఎక్కువ కమోడిటీస్‌ను తీసుకురావాలని ఎంపవర్డ్ కమిటీ తన అభిప్రాయం చెప్పింది. అయితే 12వ ఫైనాన్స్ కమిషన్ రిపోర్టును నేను చూడలేదు కాని పార్లమెంటులో ప్రవేశపెట్టినప్పుడు వాటిపై వచ్చిన కామెంట్స్‌ను యాజిటీస్‌గా పేపర్లలో ఇవ్వడంజరిగింది కాబట్టి ఆ పేపర్లలో వచ్చిన వార్తల ఆధారంగా తెలుస్తున్నదేమంటే పన్నెండున్నర శాతం పన్ను పరిధిని పన్నెండు శాతంగా చేస్తున్నట్లు, అదే విధంగా నాలుగు శాతం పన్ను పరిధిని యథాతథంగానే వుంచుతున్నట్లు తెలుస్తున్నది. కాని ఒక ప్రమాదకరమైన విషయమేమంటే నాలుగు శాతం పన్ను పరిధిలోకి వచ్చే దాదాపు 270 కమోడిటీస్ ఏవైతే న్నాయో వాటిలో మెజారిటీ నంబరాఫ్ కమోడిటీస్ అన్నిటిని కూడా పన్నెండు శాతం పన్ను పరిధిలోకి తీసుకెళ్లమన్నారు. అదేవిధంగా smaller number of commoditiesను నాలుగు శాతం పన్ను పరిధిలోకి తీసుకెళ్లమన్నారు. ఈ రెకమెండేషన్స్‌ను గనుక యాక్సెప్ట్ చేసనట్లయితే రాబోయే రోజుల్లో మన రాష్ట్రంలోనే కాదు దేశంలోని ప్రజలందరిపైనా అధిక భారం పడే పరిస్థితి వస్తుందని ఈ సందర్భంగా గుర్తు చేస్తున్నాను. అందుచేత ప్రజలపైన భారం తగ్గించడానికి వీలుగా పన్నెండు లేదా పన్నెండుర శాతం పరిధిలోకి తక్కువ కమోడిటీస్‌ను, నాలుగు శాతం పరిధిలోకి వీలైనంత ఎక్కువ కమోడిటీస్ తీసుకురావలసిన అవసరముందని ఈ సందర్భంగా ప్రభుత్వానికి మనవి చేస్తున్నాను. వాస్తవంగా 12వ ఫైనాన్స్ కమీషన్ రెకమెండేషన్స్‌ను సెంట్రల్ కేబినెట్ అప్రూవ్

చేసి ATR ను పార్లమెంటులో ప్రవేశపెట్టడంతో దాని ఇంపాక్ట్ ఏ విధంగా వుంటుందో మనం ఆలోచించవలసిన అవసరముంది.ఈ విషయాన్ని లెజిస్లేటివ్ అఫేర్స్ మినిస్టర్ మరియు ఫైనాన్స్ మినిస్టర్ గారు ప్రభుత్వంతో టేకప్ చేసి ఎంపవర్డ్ కమిటీ చేసిన రెకమెండేషన్స్‌ను రివర్స్‌లో ఇంప్లిమెంట్ చేస్తే తప్పకుండా ఆ ప్రభావం ప్రజలపై భారం మోపుతుందన్న విషయాన్ని గుర్తించి తగిన చర్య తీసుకోవలసిన అవసరముందని కోరుతున్నాను.

అదేవిధంగా న్యూ ఎక్సైజ్ పాలసీ గురించి అధ్యక్షా. ఎలక్షన్ల టైంలో మీరు చాలా సుస్పష్టంగా వాగ్దానం చేశారు.మేము అధికారంలోకి వస్తే ఫేజ్‌డ్ మ్యానర్‌లో ప్రొహిబిషన్‌ను ఎత్తి వేస్తామని. ప్రజలు అది నమ్మి ఓట్లు వేశారన్న inference వుంది. కాని మీరేం చేస్తున్నారు? ఇప్పుడు ఫ్లడ్ గేట్లు అన్నీ ఓపెన్ చేయబోతున్నారు.

ఎక్సైజ్ డిపార్ట్‌మెంట్ ఒక్కటే కొన్ని వేల కోట్ల రూపాయల ఆ దాయం తెచ్చి పెట్టగలదన్న నమ్మకంతో న్యూ ఎక్సైజ్ పాలసీ యాక్ట్‌ను తీసుకొచ్చి ఈ నాడు గ్రామాల్లో కూడా క్లబ్‌లను ఏర్పాటు చేయబోతున్నారు. బెల్ట్ షాపులన్నిటినీ క్లబ్బులుగా కన్‌వర్ట్ చేసి కొత్తగా మరి కొన్ని బెల్ట్ షాపులను తెరవబోతున్నారు. వెయ్యి, రెండు వేల జనాభా వున్న చిన్న చిన్న గ్రామాలలో కూడా సారాను అందించే పరిస్థితిని కల్పించబోతున్న ఈ ప్రభుత్వం దీనికి సమాధానం చెప్పాలని కోరుతున్నాను. రోశయ్య గారు చిన్న చిన్న గ్రామాలలో కూడా సారాను ఏ విధంగా తాగించగలరన్న దానికి సంబంధించి పేపర్లలో వచ్చిన కార్టూన్లను రోశయ్య గారు కూడా చూసి సంతృప్తి పడి వుంటారు. మీరు చేసిన వాగ్దానాలకు విరుద్ధంగా వ్యవహరిస్తున్న మీ విధానాలు ప్రజా వ్యతిరేకమైనవని, వీరు అధికారంలోకి వస్తే ప్రొహిబిషన్‌ను తీసుకురావలసింది పోయి న్యూ ఎక్సైజ్ పాలసీ ద్వారా ఎక్కువ ఆదాయం తీసుకురావడానికి ప్రయత్నించడం సమంజసం కాదని మనవి చేస్తున్నాను.

అదేవిధంగా లోన్స్ విషయానికి మన రాష్ట్రానికి గవర్నమెంట్ ఆఫ్ ఇండియా నుండి వచ్చే లోన్స్ దాదాపు 6.1 శాతం పెరిగాయి. కాని దాని వల్ల ఏ విధంగా ప్రజలపై భారం పడబోతున్న విషయాన్ని ఒకసారి ఆలోచించాలని కోరుతున్నాను. అదేవిధంగా grants in aid చూసుకుంటే 16.3 శాతం తగ్గిపోయాయి. లోన్స్ ఆరు శాతం పైగా పెరిగితే గ్రాంట్స్ ఇన్‌ఎయిడ్ తగ్గింది. ఇప్పుడు కేంద్రంలోనూ , రాష్ట్రంలోనూ కాంగ్రెస్ పార్టీనే అధికారంలో వుంది.
ఉ.10.20

రెండు ప్రభుత్వాలు కూడా కాంగ్రెస్ పార్టీకి సంబంధించినవే అయినప్పటికీ వీరు గ్రాంట్స్ తెచ్చుకోవ డంలో కాని, లేకపోతే గత ప్రభుత్వం తీసుకొచ్చిన విధానంలో తీసుకరావడంలో గాని లేదా బడ్జెటులో పెట్టిన గ్రాంట్స్ తెచ్చుకోవడంలో ఈ ప్రభుత్వం పూర్తిగా వైఫల్యం చెందిందని చెప్పడంలో ఎటువంటి సంశయం లేదు. లోన్స్ , గ్రాంట్స్ ఎక్కువగా పెరిగినట్లయితే దాని వల్ల కొంత సౌకర్యం వుంటుంది. అందుచేత గ్రాంట్స్ అన్నీ కూడా తగ్గిపోయాయి, 16శాతం అంటే it is not a small amount, it is a very big amount. 16శాతం గ్రాంట్స్ పడిపోవడం అన్నది గమనించదగ్గ విషయం . ఈ ప్రభుత్వం కేంద్రంతో మాట్లాడి వారి నుంచి అధి కంగా గ్రాంట్లు తెచ్చుకోవడంలో పూర్తిగా వైఫల్యం చెందిందని చెప్పవలసిన అవసరం వుంది. రేపు ఇంకా లోన్స్ పెరుగుతాయి. ఇంతకు ముందు భద్రం గారు చెప్పింది ఒక line of thinking. నిన్న చిదంబరం గారు ప్రవేశ పెట్టిన బడ్జెటు చూస్తే, అదే విధంగా 12 వ ఫైనాన్స్‌కమిషన్‌లో వున్న విషయాలను చూస్తే, 12 వ ఫైనాన్స్ కమిష న్‌లో వాళ్లు చెప్పిందేమంటే, ఇక గ్రాంట్స్ ఇచ్చే పరిస్థితి లేదని., ఎందుకంటే ఇంతవరకు ఎక్స్‌ట్రనల్ అసిస్టెన్స్ అంతా కూడా 70:30 రేషియోలో వచ్చింది . 12 వ ఫైనాన్స్ కమిషన్‌లో 70:30 రేషియో లేదు. మొత్తం

కూడా లోన్స్ తీసుకోండని చెప్పారు, , స్టేట్ గవర్నమెంట్స్‌ను empower చేస్తూ స్టేట్ గవర్నమెంట్స్ లోన్స్ తీసుకోవచ్చు, కేంద్రంతో సంబంధం లేదు, ఫ్లక్చ్యువేషన్ రేటు కూడా రాష్ట్ర ప్రభుత్వాలే భరించాలని చెప్పడం జరిగింది. దీనికి ప్రత్యామ్నాయం ఆలోచించమన్నారు. ఆరోజు మేము ఆలోచించాం . ఏదైతే 30 శాతం గ్రాంట్ వస్తుందో అది కూడా లోన్ పోర్షన్ క్రింద తీసుకోండి, కాకపోతే ఫ్లక్చ్యువేషన్ రేటులో , ఇంట్రస్ట్ రేటులో తక్కువ వుంటుంది, దాని మీద తగ్గడానికి అవకాశం ఉంటుంది, ఇంకా గ్యాపు ఏదైనా ఉన్నట్లయితే దాన్ని కూడా రాష్ట్ర ప్రభుత్వం వర్క్‌వుట్ చేసుకోవలసిన అవసరం వుంది. లేకపోతే లోన్ పోర్షన్ విపరీతంగా పెరిగే సందర్భం కనబడుతోంది.

అదేవిధంగా డెవల్యూషన్స్ చూస్తే, మానిటరీ లెవెల్‌లో, రూపీస్‌లో చూస్తే గత సంవత్సరానికి బడ్జెటు ఎస్టిమేట్స్, రివైజ్డ్ ఎస్టిమేట్స్‌కి పెరిగాయి, దాంట్లో నేనేమీ కామెంటు చేయడం లేదు. ఈరోజు 12వ ఫైనాన్స్ కమిషన్ గురించి సెపరేట్‌గా మాట్లాడవలసిన అవసరం లేదు. అయితే మన రాష్ట్రం మీద ఏవిధమైన ఇంపాక్ట్ వుందనే దానికి సంబంధించి ఏ సందర్భం వచ్చినపుడు ఆ సందర్భం లో చెబుతున్నాం . దానికి సంబంధించి చర్యలు కూడా తీసుకోవలసిన అవసరం వుంటుంది. 12 వ ఫైనాన్స్ కమిషన్ రిపోర్టులో డెవల్యూషన్‌కు సంబంధించి ఇచ్చిన రికమెండేషన్స్ ప్రకారం మనకు ఇప్పటివరకు 7.7 శాతం షేర్ వస్తుంటే అది 7.4 శాతానికి పడిపోతుంది. అంటే 0.3శాతం మనడెవల్యూషన్స్ పడిపోతాయి. ఏవైతే బీమారీ రాష్ట్రాలున్నాయో వాటికి మేలు జరుగుతుంది. ఏవైతే మన లాంటి బెటర్ పెర్‌ఫార్మెన్స్ స్టేట్స్ వున్నాయో వాటికి నష్టం వాటిల్లే ప్రమాదం వుంది. డెవల్యూషన్ పర్సంటేజీ 0.3 శాతానికి పడిపోయే ప్రమాదం వుంది. దీని గురించి ఆలోచించవలసిన అవసరం వుంది. మా ప్రభుత్వంలో ఆనాడు 11వ ఫైనాన్స్ కమిషన్ ఇచ్చినపుడు బెటర్ పెర్‌ఫార్మెన్స్ స్టేట్స్‌కు సరైన షేర్ ఇవ్వాలనే అభిప్రాయంతో ఆనాడున్న ప్రధానమంత్రి, అలాగే ఫైనాన్స్ మినిష్టర్‌ను కలిసి అడిషనల్‌గా మేము కొంతవరకు తీసుకరావడం జరిగింది. ఈరోజు కూడా 12 వ ఫైనాన్స్ కమిషన్‌లో అదే విధమైన పరిస్థితి కనబడుతోంది కాబట్టి, మీ పార్టీ కేంద్రంలో అధికారంలో వుంది, మీ ప్రధాన మంత్రి గారున్నారు కాబట్టి వారితో మాట్లాడి రాష్ట్రానికి అన్యాయం జరగకుండా చూడవలసిన బాధ్యత మీమీద వుందనే విషయాన్ని ఈ సందర్భంగా గుర్తు చేస్తున్నాను. ఈ సంవత్సరం బడ్జెటు చూస్తే, ఫైనాన్స్ కమిషన్ నుంచి వచ్చేది గాని, ప్లానింగ్ కమిషన్ ఇచ్చే గ్రాంట్లు చూస్తే, మనకు రావలసిన గ్రాంట్స్‌లో రూ. 1260కోట్లు తగ్గుతాయి. ఈవిధంగా గ్రాంట్లు తగ్గుతున్నపుడు ఇక రాష్ట్రంలో అభివృద్ధి ఏవిధంగా ఉంటుందో ఆలోచించుకోవలసిన అవసరం వుంది. మన ప్లాన్ ఎక్స్‌పెండిచర్ కూడా తగ్గుతుంది, మన కేపిటల్ ఎక్స్‌పెండిచర్ తగ్గుతుంది, ఓవరాల్ ఎక్స్‌పెండిచర్ తగ్గింది. మేము ఘన కార్యాలు చేశాం, చాలా అభివృద్ధి చేశాం, ఘనత సృష్టించామంటే ఏవిధంగా సృష్టించారని అడుగుతున్నాను. ఇక్కడ బడ్జెటులో కనబడలేదు, గ్రామీణ ప్రాంతాలలో లేదు, పట్టణ ప్రాంతాలలో లేదు, పేద వాళ్ల ముఖాలలో లేదు, వ్యవసాయ కార్మికుల్లో లేదు, రైతుల్లో లేదు. ఎక్కడ చూసిన సమస్యలే వున్నాయి. ఇక్కడ బడ్జెటులో కూడా ఖర్చు సరైన విధానంలో లేదు. ఎక్కువ ఖర్చు పెట్టామని చెప్పారే తప్ప అటువంటిదేమీ కనిపించడం లేదు.

అలాగే ఫిస్కల్ ప్రుడెన్స్ గురించి చెప్పారు. అన్నింటిలో మేము ఆరోజు ఒక సిస్టం ఎడాప్ట్ చేశాం కాబట్టి , బడ్జెటు రీఫార్మ్స్ తీసుకొచ్చాం కాబట్టే ఈనాడు మనం ఆ రిజల్ట్స్ చూస్తున్నాం . రోశయ్యగారు వేస్ అండ్ మీన్స్ గురించి చెప్పారు. మా టైములో వేస్ అండ్ మీన్స్ బిగినింగ్‌లో కొంత ఎక్కువే తీసుకొచ్చాం . తర్వాత గ్రాడ్యువల్‌గా తగ్గించుకుంటూ వచ్చాం . It is a fact, we are not denying it. కొన్ని రోజులు ఓ.డి. కి కూడా వెళ్లాం, దాన్ని కూడా గ్రాడ్యువల్‌గా తగ్గించుకుంటూ వచ్చాం . మీ బడ్జెటు స్పీచ్‌లో ఏమి చెప్పారు,

మేము అసలు వేస్ అండ్ మీన్స్‌కు వెళ్లడం లేదు, తీసుకరావడం లేదన్నారు. కాని బడ్జెట్ ఇన్ బ్రీఫ్‌లో ఫ్రంట్ పేజీ చూస్తే – వేస్ అండ్ మీన్స్ కు రూ.2వేల కోట్లు ఆర్.ఇ. క్రింద పెట్టారు. ఆవిధంగా ఎందుకు పెట్టవలసిన అవసరం వచ్చింది? నిజానికి మీరు వేస్ అండ్ మీన్స్‌కు రెజార్ట్ కాకపోతే, వేస్ అండ్ మీన్స్ తీసుకరావాలనే ఆలోచన లేకపోతే రేపు మార్చి 31 వరకుండే ఈ లెక్కల్లో రూ. 2వేల కోట్లు ఆర్. ఇ. క్రింద ఎందుకు చూపించ వలసిన అవసరం వచ్చింది? దీనికి సమాధానం చెప్పవలసిన అవసరం వుంది.

ఇక ఎక్స్‌పెండిచర్ సైడ్ చూస్తే, తెలుగుదేశం ప్రభుత్వ హయాంలో 2003-04 సంవత్సరంలో రూ. 5376 కోట్లు బడ్జెటు ఎస్టిమేట్స్ కంటె ఎక్కువ ఖర్చు పెట్టాం . కాని ఈ ప్రభుత్వం 2004-05 సంవత్సరంలో బడ్జెటు ఎస్టిమేట్స్ కంటె రూ. 1880 కోట్లు తక్కువ ఖర్చు పెట్టారు. కేపిటల్ ఎక్స్‌పెండిచర్‌లో దాదాపు రూ. 309కోట్లు తక్కువ ఖర్చు పెట్టారు. ప్లాన్ ఎక్స్ పెండిచర్‌లో రూ. 518 కోట్లు తక్కువ ఖర్చు పెట్టారు. EAPs(External Aided Projects) కు సంబంధించి చూస్తే, 2004-05 లో రూ. 80 కోట్లు తక్కువ వచ్చిం ది. రేపు రాబోయే సంవత్సరం అంటే 2005-06 లో రు. 600 కోట్లు తక్కువ రాబోతోంది. EAPs అన్ని కూడా ప్రోగ్రామ్ రిలేటెడ్ ఎక్స్‌పెండిచర్ అవుతుంది. ప్లాన్ ఎక్స్‌పెండిచర్ , కేపిటల్ ఎక్స్‌పెండిచర్, ఓవరాల్ ఎక్స్‌పెండిచర్ తక్కువగా వుంది. మరి అభివృద్ధి చేశారని చెబుతున్నారు, ఏవిధంగా అభివృద్ధి చేశారు? ఖర్చు పెట్టలేకపోవడానికి కారణమేమిటి? ఎక్కువ ఎల్లోకేషన్స్ చూపించి తక్కువ ఖర్చు పెట్టడం, తక్కువ ఎల్లోకేషన్స్ చూపించి ఇంకా తక్కువ ఖర్చు పెట్టిన సందర్భాలు ఈనాడు ఈ బడ్జెటులో ప్రస్ఫుటంగా కనిపిస్తున్నాయి. So, it is a grand failure of this Government in spending monies in very important sectors like Rural Development, Welfare, Energy and other Sectors. Irrigation గురించి తర్వాత చెబుతాను. ప్లాన్ ఎక్స్‌పెండిచర్ ప్రొడక్టివ్ ఎక్స్‌పెండిచర్ అంటారు. మీరు రూ. 5వేల కోట్లు unproductive expenditure చేశారని రోశయ్యగారు అంటున్నారు. కాని మీరు రూ. 1880కోట్లు తక్కువ ఖర్చు పెట్టారు, ప్రొడక్టివ్ ఎక్స్‌పెండిచర్ కూడా మీరు చేయలేకపోయారంటే దానికి మీ సమాధానమేమిటో చెప్పవలసిన అవ సరం వుంది. EAPs unproductive expenditure కాదు. మీరు ఏదైతే ఖర్చు చేయలేకపోయారో, మీకు ప్రొడక్టివ్ ఎక్స్‌పెండిచర్‌లో విపరీతమైన షార్ట్‌ఫాల్ వుంది. మీకు రాబోయే సంవత్సరంలో ఇంకా భారీగా తగ్గే ప్రమాదం కనబడుతోంది. దీనికి సమాధానం చెప్పవలసిన అవసరం వుంది. ఈ ప్రభుత్వం వెల్ఫేర్ పథకాలు చేపట్టడంలో ఫెయిల్ అయింది, పావర్టీ ఇరాడికేషన్‌లో, ఇరిగేషన్ ప్రాజెక్టులు చేపట్టడంలో , రూరల్ డెవ లప్‌మెంటులో ఫెయిల్ అయ్యారనే విషయం ఈ బడ్జెటు ఫిగర్స్ ద్వారా సుస్పష్టంగా కనిపిస్తోంది. రెవెన్యూ ఎక్స్ పెండిచర్ మేము తగ్గించామన్నారు. రెవెన్యూ ఎక్స్‌పెండిచర్ 2003-04 సంవత్సరంలో రూ. 3625కోట్లు పెరిగితే అది 2004-05 సంవత్సరం వచ్చేసరికి విపరీతంగా పెరగడం జరిగింది. ఆ పెరిగినటువంటి ఫిగర్స్ మనం చూడాలి. 2003-04 సంవత్సరం ఫిగర్స్‌ను 2005-06తో పోల్చి చూస్తే రెవెన్యూ ఎక్స్‌పెండిచర్ పెరిగిం దా, తరిగిందా? దీన్ని గమనించవలసిన అవసరం వుంది. అదే విధంగా అన్‌ప్రొడక్టివ్ ఎక్స్‌పెండిచర్ ను కూడా ఈ ప్రభుత్వం పెంచడం జరిగింది. ఒకవైపు అన్‌ప్రొడక్టివ్ ఎక్స్‌పెండిచర్, రెవెన్యూ ఎక్స్‌పెండిచర్ పెరిగింది, మరో వైపు ప్లాన్ ఎక్స్‌పెండిచర్ తగ్గింది. దీన్ని బట్టి చూస్తే ఈ ప్రభుత్వం యొక్క ఆర్థిక ప్రవర్తన ఏవిధంగా ఉందో సుస్పష్టం అవుతోంది. ట్యాక్స్ రెవెన్యూ, టోటల్ ఎక్స్‌పెండిచర్ రేషియో చూస్తే, 2004-05 లో ట్యాక్స్ కలెక్షన్స్ 25 శాతం పెరిగితే, ఎక్స్‌పెండిచర్ 0.8 శాతం మాత్రమే వుంది. 2005-06 లో ట్యాక్స్ కలెక్షన్స్ రఫ్‌గా 15శాతానికి పెరుగుతుంటే ఎక్స్‌పెండిచర్ మాత్రం 8.2శాతానికి పెరుగుతోంది. 2004-05 లో వున్న పరిస్థితి 2005-06లో కూడా రిపీట్ అయ్యే పరిస్థితి కనబడుతోంది. అందుచేత ఆరోజు ఏదైతే డెవలప్‌మెంటు జరగ లేదో అదే విధంగా 2005-06 లో కూడా ప్రొడక్టివ్ ఎక్స్‌పెండిచర్ వుండదు. డెవలప్‌మెంటు వుండదు, వెల్ఫేర్

వుండదు, కావలసిన రూరల్ డెవలప్‌మెంటు వుండదు, పేదరిక నిర్మూలన కూడా వుండదని చాలా సు స్పష్టంగా కనబడుతోందని ఈ సందర్భంగా మనవి చేస్తున్నాను.

ఉ.10.30

ఆవిధంగా మనకు ఆర్థికాభివృద్ధి రేటు పెరగాలి. మనకు ప్రధానమైన ఏరియాస్‌ను కాన్‌సంట్రేట్ చేయవలసిన అవసరం ఉంది. ఇన్‌ఫ్రాస్ట్రక్చర్ ఫెసిలిటీస్ క్రియేట్ చేయాలంటే ఇరిగేషన్, పవర్, రోడ్సు ఇవన్నీ ఇంప్రూవ్ అవ్వాలి. ఎకానామిక్ సర్వీసెస్‌లో ఈ ప్రభుత్వం ఎలా కేటాయిస్తుందో అర్థం చేసుకోవాలి. ఎకానామిక్ సర్వీసెస్ మూడు ఏరియాలలో అభివృద్ధి చెందాలి. The economic services is very important category in public expenditure.

దానిలో ఇన్‌ఫ్రాస్ట్రక్చర్‌కు ఏ విధమైన ప్రాముఖ్యత ఈ ప్రభుత్వం ఇవ్వడం లేదు. ఎక్కడైతే ఇన్‌ఫ్రాస్ట్రక్చర్ పెరగలేదో ఆ రాష్ట్రం కాని, దేశం కాని ఎకానామిక్ గ్రోత్ ఉండదని ఎకానామిస్ట్ లు చెప్పే ప్రధానమైన అంశం . ఒకవైపు ఎకానమీ పడిపోతున్నప్పుడు సరైన ఎలకేషన్ చేయకపోవడం, నిధులు ఇవ్వకపోవడం, సరైన ఖర్చు చేయకపోవడం వల్ల రాష్ట్రంలో మౌలిక సదుపాయాలు ఈ సంవత్సరంలో ఏమి జరగలేదు. భవిష్యత్తులో జరిగే అవకాశం కనపడడం లేదు. బడ్జెట్ డీటెయిల్సు చూస్తే -- I want to bring to the notice of the Government that in economic services we can develop infrastructure in the state. దానిలో మౌలిక సదుపాయాలకు 2003-04లో 71 శాతం బడ్జెట్ లో కేటాయిస్తే, ఈ ప్రభుత్వం వచ్చిన తరువాత 2004-05లో 29 శాతంకు తగ్గిపోయింది. మరల 2005-06లో 31శాతం వరకు అంటే 2 శాతం పెంచారు. 2003-04 సంవత్సరంతో ఎకానామిక్ సర్వీసెస్, ఇన్‌ఫ్రాస్ట్రక్చర్ ప్రొవైడ్ చేయవలసిన ఎక్స్‌పెండిచర్, ప్రపోజ్డ్ ఎక్స్‌పెండిచర్ ఎంతో తగ్గిపోయిందని అర్థం అవుతుంది. సోషల్ సర్వీసెస్‌లో 2003-04లో ఎస్‌సి, ఎస్‌టి, బిసి, మైనారిటీలు, ఎకానామికల్లీ బ్యాక్‌వార్డ్ క్లాసెస్‌కు, పేదరిక నిర్మూలన చేయాలని అనుకున్నప్పుడు వారికి కనీస అవసరాలు సమకూర్చవలసిన అవసరం ఉంది. దానికి సరైన ఎలకేషన్, ఎక్స్‌పెండిచర్ చేయలేని పరిస్థితి కనిపిస్తుంది. 2003-04లో 26 శాతం ఉంటే 2004-05లో 24 శాతం అంటే 2 శాతం తగ్గిపోయింది. 2005-06లో 26 శాతం మెయింటెయిన్ చేస్తున్నారు. ఇన్‌ఫ్లేషన్ రేటు 4 శాతం నుండి 6 శాతంకు వెళ్లింది. ఇన్‌ఫ్రాస్ట్రక్చర్ రేట్సును కన్‌సిడరేషన్‌లోకి తీసుకోలేదు. ఈ రోజు జరగబోయేది ఏమిటి? పేదరికాన్ని నిర్మూలించలేము. పేదవాళ్లకు స్కాలర్‌షిప్స్ ఇవ్వలేము. వారికి మౌలిక సదుపాయాలు సమకూర్చలేము అని అనడానికి ఈ ఫిగర్సు చూస్తె తెలుస్తుంది. అగ్రికల్చర్ అలైడ్ సెక్టార్సుకు 2004-05లో 11 శాతం కేటాయిస్తే 2005-06లో 9 శాతం కేటాయించడం జరిగింది. అంటే 2 శాతం తగ్గింది. 2005-06లో అగ్రికల్చర్‌కు ఎంత ప్రాధాన్యత ఇచ్చారనేది సుస్పష్టమవుతుంది. భద్రంగారు చెప్పినట్లుగా అగ్రికల్చర్‌కు చాలా అన్యాయం చేశారు. పేరుకు రైతు ప్రభుత్వం, రైతు ప్రభుత్వం అని ఊదరగొడుతున్నారు. కాని ఎలకేషన్సులో, ఎక్స్‌పెండిచర్‌లో ఫిగర్సులో చూస్తే చాలా తగ్గిపోతున్న పరిస్థితి ఉంది.

రూరల్ డెవలప్‌మెంట్‌కు సంబంధించి 15 శాతం ఉంటే 13 శాతానికి అంటే 2 శాతం తగ్గించారు. ఎక్స్‌పెండిచర్ 2004-05లో తక్కువ అనుకుంటే, ఈ సంవత్సరం ఎలకేషన్ కూడా తగ్గింది. గత సంవత్సరానికి ఈ సంవత్సరానికి 2 శాతం తగ్గింది. అటువంటప్పుడు రూరల్ డెవలప్‌మెంట్ ఎలా జరుగుతుంది? ఈరోజు ఒక నుయ్యి త్రవ్వలేదు, రోడ్డు వేయలేదు, టాప్ పెట్టలేదు. కాకపోతే మనం వెళ్లి ఓపెనింగ్సు చేస్తున్నాము తప్ప కొత్తగా గ్రామాలలో ఏమి చేయలేదు. తారు రోడ్డు కాని సిమెంటు రోడ్డు కాని వేయలేదు. మనందరం ఎమ్ఎల్ఎలుగా ఉన్నాము. ఒక స్కూలు బిల్డింగు లేదు. గవర్నమెంట్ ఆఫ్ ఇండియా నుండి వచ్చిన స్కూలు

బిల్డింగ్సు తప్ప ఇక్కడ చేసినవి ఏమి కనపడడం లేదు. ఇరిగేషన్, ఫ్లడ్ కంట్రోల్ 41 శాతం ఉంటే 49 శాతం పెట్టారు. అది బాగానే ఉంది. ఇరిగేషన్‌కు ఎలా ఖర్చు అవుతుంది? గత సంవత్సరంలో 2004-05లో రు.4240 కోట్లు పెట్టారు. రివైజ్డ్ ఎస్టిమేట్సులో రు.4222 కోట్లు అన్నారు. ఎక్స్‌పెండిచర్ వచ్చేసరికి రు.4002 కోట్లు చూపిస్తున్నారు. అది రివైజ్డ్ ఎస్టిమేట్ చూపిస్తున్నారు. దీనిలో ఒక కిటుకు ఉంది. ఇది గతంలో ఆ ఎక్స్‌పెండిచర్ ఎంత ఉందో ఎఫ్‌ఎఫ్ రిలీజ్ చేశారు. యాన్యువల్ ఫైనాన్షియల్ ప్లాన్ డ్రాఫ్ట్ డాక్యుమెంటులో రిలీజ్ చేశారు. దానిలో రు.3వేల కోట్లు ఉంది. దీనిలో రు.4 వేల కోట్లు ఉంది. వారం రోజులలో రు.1000 కోట్లు ఎలా పెరుగుతుంది? ఇరిగేషన్‌లో రు.4200 కోట్లు రివైజ్డ్ ఎక్స్‌పెండిచర్‌లో చూపించారు. It is not an actual expenditure but it includes mobilization advances of about Rs.1700 crores. ముందు రు.24 కోట్లు మోబిలైజేషన్ అడ్వాన్సు ఇచ్చారు. రివైజ్డ్ ఎస్టిమేట్‌లో చూపించడానికి రిలీజ్ చేసినట్టుగా చేసి దీనిని రు.1600కోట్లు కలిపి రు.4200 కోట్లు తీసుకువస్తే ఈ మాత్రం పరిస్థితి ఉంది. అంటేరు. 4222కోట్లకు తగ్గి ఉంది. మోబిలైజేషన్ అడ్వాన్స్ ఎందుకు ఇవ్వలేదు? ఆ అవసరం ఏమిటి? ఆత్రుత ఏమిటి? డిస్ప్యూట్సు తేల లేదు, టెండర్సు ఫైనలైజ్ కాలేదు. కాని ఇవన్నీ మోబిలైజేషన్ ఇచ్చినట్టు ఎందుకు చూపించారు? ఆ అమౌంట్ రు.1000 కోట్లు లేక రు.1500కోట్లు ఎక్కడ ఉన్నాయి? బ్యాంకులలో ఉన్నాయా? ఎల్‌బిసి లో ఉన్నాయా? కాంట్రాక్టర్సు దగ్గరున్నాయా? పిఎఒ దగ్గర ఉన్నాయా? ఆ అమౌంట్ ఎక్కడ ఉంది? గ్రౌండ్ లెవెల్‌లో వర్క్స్ మొదలు పెట్టలేదు. వర్క్స్ చూపించడం లేదు. ఎక్స్‌పెండిచర్ చూపిస్తున్నారు. మోబిలైజేషన్ అడ్వాన్సు ఎందుకు ఇప్పించినట్లు? పర్సంటేజ్ తీసుకోవడానికా? దీని మీద ప్రజలకు అనుమానం కలుగుతుంది. దీనిని క్లారిఫై చేయాలని కోరుతున్నాను. ఆ విధంగా ఇన్‌ఫ్రాస్ట్రక్చర్ పెంచడానికి, మౌలిక సదుపాయాలు పెంచడానికి కాని ఈ ప్రభుత్వం కృషి చేయలేదు. దానివల్ల గ్రామీణ ప్రాంతాలలో ఇన్‌ఫ్రాస్ట్రక్చర్‌కు, పవర్‌కు చాలా తక్కువ కేటాయించారు. పవర్ జనరేషన్ గురించి మాట్లాడడం లేదు. 11 వేల మెగావాట్సు క్రియేట్ చేశామంటున్నారు. 2004-05లో ఎంత చేశారనేది కనపడడం లేదు.

పబ్లిక్ డెట్‌కు సంబంధించి రోశయ్యగారు, రాజశేఖర్ రెడ్డిగారు తొమ్మిది సంవత్సరాలు **అప్పు పెరుగుతుంది, అప్పుల్లో ముంచెత్తుతున్నారని** అన్నారు. కాని ఇప్పుడు ఈ రాష్ట్రాన్ని తీసుకువెళ్లి ఎక్కడ ముంచుతున్నారు? ఆ రోజు చేసిన అప్పు కాని, ఖర్చు వివరాలు కాని చూస్తే ఈ రోజు చేసిన విధానాలు చూస్తే తెలుస్తుంది. 2008-09 సంవత్సరం నాటికి అంటే ఈ ప్రభుత్వం యొక్క ఐదు సంవత్సరాల కాలం పూర్తి అయ్యే సరికి రు.1లక్ష కోట్లు అప్పు తెచ్చిపెడుతున్నాము. కార్యక్రమాలు ఏమి చేపట్టకుండా ఈ రాష్ట్రాన్ని అప్పుల ఊబిలోకి గెంటివేసేది మీరు కాదా అని ప్రశ్నిస్తున్నాను. చంద్రబాబు ప్రభుత్వంలో అప్పులు తెచ్చారు, అన్‌ప్రొడక్టివ్ ఎక్స్‌పెండిచర్ చేశారని అన్నారు. ఈ రోజు మీరు చేసిన పని ఏమిటి? ఆ రోజు హెచ్‌ఆర్‌డి ఇంప్రూవ్ చేశాము. The expenditure incurred towards H.R.D., is not at all unproductive expenditure, to increase literacy rate is not an unproductive expenditure, to create health facilities is also not an unproductive expenditure. These are all called tangible assets. ఈ రోజు భారత దేశ వ్యాప్తంగా అతి ప్రధానమైనది హ్యూమన్ క్యాపిట ల్ . హెచ్‌ఆర్‌డి, హ్యూమన్ రిసోర్సెస్ జరగవలసిన అవసరం ఉంది. దానికి హెల్త్ ఫెసిలిటీస్ క్రియేట్ చేయాలి, లిట్రసీ పెంచాలి. ఎన్విరాన్‌మెంట్ పెరగాలి. దీని కోసం సరైన నిధులు కేటాయింపు చేయాలి. ఇవన్నీ ఎక్స్‌టర్నల్ ఆడిట్‌లో వచ్చిన విషయం తెలుసు. అందుచేత మనకు లోన్ పోర్షన్ పెరిగింది. చంద్రబాబుగారి హయాంలో తొమ్మిది సంవత్సరాల్లో సంవత్సరానికి యావరేజ్ చూస్తే రు.5451 కోట్లు తెచ్చారు. ఈ ప్రభుత్వం ఎస్టిమేట్సు చూస్తే రు.10 వేల

కోట్లు పెట్టారు. గత సంవత్సరం రు.8 వేల కోట్లు పెట్టారు. ఐదు సంవత్సరాలు చూస్తే సంవత్సరానికి రు.88875 కోట్లు యావరేజ్న ఈ ప్రభుత్వం అప్పు తేబడుతుంది. ఈ సంవత్సరం రు.8 వేల కోట్లు పై చిలుకు అప్పు చూస్తే ఏ ఫైనాన్షియల్ ఇన్స్టిట్యూషన్ ఇప్పటి వరకు పైసా ఇవ్వలేదు. చెన్నై ట్రస్టు కాని, ఆస్ట్రియా గవర్నమెంట్కాని, వరల్డ్ బ్యాంకు కాని ఇంకొక గవర్నమెంట్ కాని జపాన్ వాళ్లు కాని ఇవ్వలేదు.
ఉ.10.40

అదే విధంగా structural adjustments కూడా తీసుకురాలేదు. ఏజెన్సీలు ఏవీ కూడా ఇప్పటి వరకూ కూడా ఇవ్వలేదు. బయటి వ్యక్తుల నుండి తీసుకున్న ఎనిమిది వేల కోట్ల రూపాయలు ఈ సంవత్సరము అప్పు చేశారు. 2005-06 సంవత్సరములో పదివేల కోట్ల రూపాయల పైన అప్పు చేస్తున్నారు. ఇంకా ఇవన్నీ కూడా ఇన్స్టిట్యూషన్స్ అన్నీ కూడా వీళ్లనుకున్న ప్రకారం ఇరిగేషన్ ప్రాజెక్టులకు గాని ఇచ్చివున్నట్లయితే ఎన్ని వేల కోట్లు వచ్చేదో మనం అంచనా వేయలేము. అందుచేత ఏ విధంగానూ అప్పుల మీద పూర్తిగా ఆధారపడినటువంటి ప్రభుత్వం. అప్పులన్నీ కూడా సరైన విధానంలో ఖర్చు పెట్టలేకపోయినటువంటి, తేలేక పోయినటువంటి ప్రభుత్వం. దాని స్థానే లోకల్గా అప్పులు తెచ్చుకొని దేనికి ఖర్చు పెట్టాలో ప్లాన్ ఎక్స్పెండీచర్ లేదు, క్యాపిటల్ ఎక్స్పెండీచర్ లేదు, ఆ విధంగా ఈ ప్రభుత్వం వుంటే....

MR. SPEAKER : It is almost one hour, please conclude.

SRI Y. RAMAKRISHNUDU : I have completed only three papers.

మిస్టర్ స్పీకర్ : పేపర్స్ చాలా కనిపిస్తున్నాయి. తొందరగా కానివ్వండి.

శ్రీ వై. రామకృష్ణుడు : అధ్యక్షా, మీరు చాలంటే కూర్చుంటాను. నాకు అభ్యంతరము లేదు.

MR. SPEAKER : Please conclude.

శ్రీ వై. రామకృష్ణుడు : అధ్యక్షా, ఇంకా ఒక్క గంట కూడా కాలేదు. 9.45 గంటలకు నేను మొదలు పెట్టాను. పావుగంట అసెంబ్లీ దానికి సరిపోయింది. నలభై అయిదు నిమిషాలు వేరే విషయాలు మాట్లాడడం జరిగింది. I am very clear about my timings. అధ్యక్షా, ఆ విధంగా చేశారు. ఈ రోజు చూస్తే ఆ విధంగా అప్పు తీసుకొని రావడం జరిగింది. ప్రొడక్టివ్ క్యాపిటల్ ఎక్స్పెండీచర్ తగ్గిపోయింది. భవిష్యత్తులో కూడా ఇదే పరిస్థితి. వాళ్లు దీని గురించి ఏమి చెప్పారు? వాళ్లు చెప్పేటప్పుడు ఇరిగేషన్ ప్రాజెక్టులను చేపడుతున్నాం అని చెప్పారు. కాబట్టి మేము ఇంత వరకూ కూడా అప్పు చేయవలసిన అవసరం వుంది అని చెప్పారు. ఇరిగేషన్ ప్రాజెక్టులు గాని, ఏ ప్రాజెక్టులు కూడా కట్టలేదు. గ్రౌండ్ లెవల్లో కూడా చేపట్టలేదు, మొదలుపెట్టలేదు. మొదలుపెట్టకుండానే ఈ అప్పు ఇట్లా పెరిగింది. ఒకవేళ వీళ్లనుకున్న ప్రకారంగా మొదలుపెట్టడానికి ప్రయత్నం చేసి, మొదలు పెడితే ఎంత అప్పు పెరుగుతుంది? దాని వలన ఎంత రిటర్న్స్ వస్తాయి? అదే విధంగా ఈ రిటర్న్స్ వచ్చేసరికి ఈ రాష్ట్రం యొక్క పరిస్థితి ఏమిటి అనేది ఆలోచించాలి. అందుచేత ఎప్పుడో రిటర్న్స్ వస్తాయి కాబట్టి ఇరిగేషన్కి ఖర్చు పెడతామని అంటే ఈ రోజున వున్న పేదరికం యొక్క పరిస్థితి ఏమిటి? ఈ రోజున వున్న లిటరసీ పరిస్థితి ఏమిటి? యస్.సి., యస్.టి., బిసిలు., మైనారిటీస్, ఆర్థికంగా వెనుకబడి వున్న తరగతుల పరిస్థితి ఏమిటి? ఆర్థిక దుస్థితి ఏమిటి? వాటిని అడ్రెస్ చేయడం లేదు. వాటికి ఎలొకేషన్ చేయడం లేదు. వాటికి ఖర్చు పెట్టడం లేదు. రూరల్ డెవలప్మెంట్ ఏరియాలన్నీ కూడా టోటల్గా నెగ్లెట్ చేసి, ఇరిగేషన్ని భూతద్దంలో చూపించి వాటన్నిటికీ కూడా కట్ చేసి, ఇరిగేషన్కి కూడా ఖర్చు పెట్టడం

లేదు. నీటికి కేటాయింపులు లేవు. ఖర్చు లేదు. ఇటువంటి దయనీయమైన పరిస్థితి ఈ రోజున రాష్ట్రంలో ఏర్పడింది. అదే విధంగా 'ఈ్చఫఖిల్చిఇ' గురించి గవర్నర్ గారి ప్రసంగములో చెప్పారు. It is not a new thing. It was started by T.D.P. and the then N.D.A. Government. ఇప్పుడు 12వ ఫైనాన్స్ కమీషన్‌లోని రికమెండేషన్స్‌ను చూస్తే డెట్ రిలీఫ్ ఇచ్చారు. డెట్ రిలీఫ్ గాని, డెట్ రైట్ ఆఫ్ గాని పొందాలనుకుంటే రాష్ట్రాలు వాటన్నింటినీ ఫిస్కల్ రెస్పాన్సిబిలిటీ లా తో లింకప్ చేయాలి. ఏ రాష్ట్రం అయితే ఫిస్కల్ రెస్పాన్సిబిలిటీ లా తీసుకువస్తుందో, ఆ లా తీసుకువచ్చినప్పటి నుండి, ఎఫెక్ట్‌లో వచ్చిన సంవత్సరము నుండి కూడా ఈ డెట్ రిలీఫ్, అదే విధంగా Debt relief or debt write off are linked to reduction of revenue deficit. అందుచేత ఇది ఫిస్కల్ రెస్పాన్సిబిలిటీ లా తో తీసుకువచ్చారు. ఫిస్కల్ రెస్పాన్సిబిలిటీ లా డ్రాఫ్ట్ బిల్ తయారై వున్నది. మేము వున్నప్పుడే draft bill తయారు చేసి పెట్టాము. ఆ బిల్ ఎప్పుడు తీసుకువస్తారు? ఆ బిల్లు తీసుకువస్తేనే మీకు 12వ ఫైనాన్స్ కమీషన్‌లో మన రాష్ట్రానికి ఎక్కువ నిధులు వస్తాయి. ఆ రిలీఫ్‌లు అన్నీ వర్తించాలంటే ఫిస్కల్ రెస్పాన్సిబిలిటీ బిల్ తీసుకురావాలి. ఎప్పుడు తీసుకువస్తారు? ఏవిధంగా మనకు కొంతవరకూ రిలీఫ్ వస్తుందో చెప్పవలసిన అవసరం వుంది. అదే విధంగా రోశయ్య గారు మాట్లాడుతూ, మాట్లాడుతూ beg, borrow or steal అని అంటున్నారు. స్లోగన్ మంచిదే, చాలా మంది చెబుతున్నారు. మీరు కూడా అదే చెబుతున్నారు. పాపం, రోశయ్య గారు బెగ్, బెగ్ అని అంటున్నారు. కాని ఇంత వైట్ డ్రెస్‌లో తెల్లగా కనిపిస్తున్న వారికి ఎవరు ఇస్తారు? దక్షిణ ఎవరూ వెయ్యరు. బారో చేస్తామని అంటున్నారు. ఫైనాన్షియల్ ఇన్‌స్టిట్యూషన్స్ దగ్గరకు, చాలా మంది దగ్గరకు వెళ్లారు. మొన్ననే ఆస్ట్రియా ప్రెసిడెంట్ గారు వచ్చారు. రాజశేఖర రెడ్డి గారి పంచె బాగుందని అన్నారు తప్ప ఈ రాష్ట్రం బాగుందనే ఒక్క మాట కూడా మాట్లాడలేదు. అంటే పంచె కట్టు బాగుందంట. ఆయనకు పంచెకట్టు మీద మోజు ఎందుకు వేసిందో అర్థం కాలేదు కాని ఎందుచేతనంటే వీరు అప్పు అడిగితే వారు అప్పు తిరస్కరించారు. రాజశేఖర రెడ్డి గారి పంచెకట్టు బాగుందని అంటే వాళ్లు ఏ విధమైన సంకేతాలు మనకు పంపిస్తున్నారు. ఆస్ట్రియా గవర్నమెంట్‌ను మీరు అప్రోచ్ అయ్యారు. వరల్డ్ బ్యాంకును అప్రోచ్ అయ్యారు. చెన్నై ట్రస్ట్‌ను అప్రోచ్ అయ్యారు. అమెరికన్ ఇన్‌స్టిట్యూషన్స్‌ని అప్రోచ్ అయ్యారు. జపాన్‌లోని ఇన్‌స్టిట్యూషన్స్‌ని అప్రోచ్ అయ్యారు. ఎవరూ కూడా ఇప్పటి వరకు ముందుకు రాలేదు. ఇటువంటి పరిస్థితిని తీసుకురావడం జరిగింది. అయినప్పటికీ కూడా మొదటగా ఎనిమిది వేల కోట్ల రూపాయల పైన మీరు అప్పు చేశారు, ఈ ప్రభుత్వం అనేది ఈ సందర్భముగా మనవి చేస్తున్నాను. ఎసెట్స్, లైబిలిటీస్ గురించి చెప్పారు. H.R.D. is very important factor అని ఇందాకే చెప్పాను. HRD.,లో ఎసెట్స్, లైబిలిటీస్ అట్లా వుంది. ఎందుకంటే ఫిజికల్ ఎసెట్స్‌ని, ఫైనాన్షియల్ ఎసెట్స్‌ని మాత్రం తీసుకున్నారు. ఈనాడు హెచ్ఆర్‌డి.,ని కూడా తీసుకోవలసిన అవసరం వుంది. హ్యూమన్ క్యాపిటల్‌ని కూడా తీసుకోవలసిన అవసరం వుంది. హ్యూమన్ క్యాపిటల్‌ని తీసుకుంటేనే మనం రాబోయే రోజులలో సరైన అభివృద్ధి చేసేందుకు అవకాశం వుంది.

ఇరిగేషన్‌కు సంబంధించినంత వరకు మేము గొప్పగా చేశామని అంటున్నారు. ముప్పయ్యి సంవత్సరముల పాటు 1983వ సంవత్సరము ముందు వరకూ వీరే వున్నారు కదా అధ్యక్షా. 1983వ సంవత్సరము వరకు కాంగ్రెస్ ప్రభుత్వం ఈ రాష్ట్రములో వుంది. తిరిగి 1989-94 వరకు కూడా కాంగ్రెస్ ప్రభుత్వం అధికారంలో వుంది. సంవత్సరానికి సగటున 405 కోట్ల రూపాయలు ఖర్చు పెడితే, ఇరిగేషన్ మీద తెలుగుదేశం ప్రభుత్వంలో సంవత్సరానికి 746 కోట్ల రూపాయలు ఖర్చు పెట్టారు. ఆ రోజున అధికారంలో వున్నప్పుడు మీరు ఎందుకు ఎక్కువ ఖర్చు పెట్టలేకపోయారు? ఆ రోజున అధికారంలో వున్నది ఏ ప్రభుత్వం? కాంగ్రెస్ ప్రభుత్వం కాదా? ఈ రోజున గొప్పగా మేము నాలుగువేల కోట్ల రూపాయల పైన ఎలొకేట్ చేశామని

అంటున్నారు. గ్రాడ్యుయల్‌గా ఇరిగేషన్ మీద ఇంక్రీజ్ అవుతుంది. మనకు వున్న ప్రయారిటీలలో నెంబర్ వన్ ప్రయారిటీ అది కూడా. ప్రతి ప్రభుత్వము కూడా దానికి ప్రయారిటీ ఇస్తున్నారు. ఆ విధంగా agriculture and rural development is very important factor. ఎందుచేతనంటే రాష్ట్రంలోని జనాభాలో 73 శాతం జనాభా గ్రామీణ ప్రాంతాలలో నివసిస్తున్నారు. వ్యవసాయం పైన ఆధారపడిన వారు. గ్రామీణ ప్రాంతాలలోని మౌలిక సదుపాయాల పైన ఆధారపడిన వారు.

మిస్టర్ స్పీకర్ : ముగించండి.

శ్రీ వై. రామకృష్ణుడు : ముగిస్తాను అధ్యక్షా. తమరి ఫేస్ చూస్తుంటే భయం వేస్తుంది. కొద్దిగా స్మైలింగ్ చేస్తే మాటలు ఎక్కువ వస్తాయి.

మిస్టర్ స్పీకర్ : నా ఫేస్‌తో మీకు ఎందుకు భయం? అప్పుతో భయం వేస్తుందని మీరు అన్నారు. నాకు సమయంతో భయం.

శ్రీ వై. రామకృష్ణుడు : అధ్యక్షా, అప్పు చేసిన రోశయ్య గారు స్మైలింగ్ ఫేస్‌తో వున్నారు, మీరు సీరియస్‌గా వుండి మాట్లాడమంటే ఎలా మాట్లాడతాను, మీరు కొద్దిగా స్మైలింగ్ ఫేస్ పెడితే నేను నాలుగు మాటలు మాట్లాడి, కంక్లూడ్ చేస్తాను. అగ్రికల్చర్ అండ్ రూరల్ డెవలప్‌మెంట్‌కి సంబంధించి రెండూ ప్రధానమైన సెక్టారులు. ఎందుచేతనంటే ఎక్కువ జనాభా అక్కడే వుంటున్నారు కాబట్టి. రూరల్ డెవలప్‌మెంట్‌లో గత సంవత్సరము తక్కువ కేటాయించారు. ఖర్చు తక్కువ పెట్టారు. ఈ సంవత్సరము కూడా తక్కువ కేటాయింపులు జరిగాయి. 2004-05 సంవత్సరపు బడ్జెట్ ఎస్టిమేట్స్‌లో అగ్రికల్చర్ అండ్ రూరల్ డెవలప్‌మెంట్‌కి సంబంధించి 1542 కోట్ల రూపాయలు కేటాయిస్తే, రివైజ్డ్ ఎస్టిమేట్స్‌లో 1544 కోట్ల రూపాయలు చూపిస్తున్నారు. రాజీవ్ పల్లె బాట గాని, ఏసిడిపి., గాని చూపించలేదు. ఆ రోజున చూపించకుండా 2005-06 సంవత్సరము వచ్చేసరికి 1684 కోట్ల రూపాయలు చూపించారు. ఈ 1684 కోట్ల రూపాయలలో రాజీవ్ పల్లెబాటకు 92 కోట్ల రూపాయలు చూపించారు. రెండవది ఏసిడిపి., 147 కోట్ల రూపాయలు చూపించారు. అంటే ఈ రెండూ పోతే 1444 కోట్ల రూపాయలు అగ్రికల్చర్‌కు, రూరల్ డెవలప్‌మెంట్‌కు చూపించిన ఘనత వుంటే, ఏ విధంగా అగ్రికల్చర్‌కు, రూరల్ డెవలప్‌మెంట్‌కు ఎక్కువ చేశారని చెప్పుకుంటున్నారు. అంటే ఏసిడిపి.,దీనిలో కలిపివేస్తున్నారు. అదే విధంగా రెండవది వచ్చేసరికి పల్లెబాట. ముఖ్యమంత్రి గారు ప్రచారానికి వెళుతున్నారు. దేనికి వెళుతున్నారో గాని అక్కడ రిప్రజెంటేషన్స్ వస్తాయి. ఇండివిడ్యువల్ రిప్రజెంటేషన్స్ వస్తాయి. ఇంకేవో వస్తాయి. దానికి ఖర్చు పెట్టిన 92 కోట్ల రూపాయలను దీనిలో చూపిస్తున్నారు. ఇండివిడ్యువల్ బెనిఫిట్స్ గాని, ఇంకొకటి గాని వాటిని కూడా కలుపుతున్నారు. మొత్తం మీద చూసినట్లయితే, 94-95వ సంవత్సరములో ఖర్చు పెట్టిన దానికంటే గత సంవత్సరములో ఖర్చు పెట్టిన 1444 కోట్ల రూపాయలు చాలా తక్కువగా వుంది. తక్కువ ఎలొకేషన్ చేస్తున్నారు. ఇంకా ఎంత ఖర్చు అవుతుందో తెలియదు. అదే విధంగా మారిటోరియం గురించి ఏమి చేశారు? మారిటోరియం వల్ల రైతులకు రుణాలు లేకుండా చేశారు. మారిటోరియం, మారిటోరియం అని ప్రచారం చేసుకుంటూ వుంటే అక్కడ చిదంబరం గారు 18 శాతం, 30 శాతం లోన్స్ కమర్షియల్ బ్యాంకుల ద్వారా ఇస్తామని అన్నారు. మీరేమో అందరికీ లోన్‌లు అందేటట్లు చేస్తామని అన్నారు. చివరకు ఇప్పుడేమి చెబుతున్నారు. ఏడు వేల కోట్ల రూపాయల పైచిలుకు రుణాలు అందించామని చెబుతున్నారు. మారిటోరియం వలన కోఆపరేటివ్ రుణాలు గాని, కమర్షియల్

బ్యాంకులు గాని రుణాలు ఇవ్వలేదు. మారిటోరియం పెట్టి ఆరు,ఏడు నెలలు అయింది కాని రిజల్ట్ ఏమిటి? రైతులందరూ రుణాలు లేకుండా this Government is totally responsible for credit failure to the farming community. ఎందుచేతనంటే ఏ టైంలో అయితే ఇన్వెస్ట్‌మెంట్ పెట్టుకోడానికి అవకాశం వుందో ఆ టైంలో క్రెడిట్ లేకుండా చేసిన ఘనత ఈ ప్రభుత్వానికి దక్కిందని ఈ సందర్భముగా మనవి చేస్తున్నాను. It is due to the malpractice of moratorium. ఆ విధంగా చేయడం వల్ల వచ్చిన పరిస్థితి. కాని దానిని కాంపెన్సేట్ చేశారా? ఆల్టర్‌నేటివ్ అరేంజ్‌మెంట్స్ చేశారా? అంటే ఆల్టర్‌నేటివ్ అరేంజ్‌మెంట్స్ చేయలేదు. వాటిని చేయకపోవడం వల్ల కేంద్ర ప్రభుత్వం అనౌన్స్ చేసిన 30 శాతం రాలేదు. 15 శాతం కూడా ఇవ్వలేకపోయారు. కోఆపరేటివ్ రుణాలు ఏవైతే ఏడు వేల కోట్ల రూపాయలు ఇచ్చామని అన్నారో అవన్నీ కూడా పేపర్ అడ్జస్ట్‌మెంట్స్. మూడవది వచ్చేసరికి పబ్లిక్ నుండి రుణాలు లేకుండా పోవడం జరిగింది. This is the fate of the farming community. ఆ విధమైనవి తీసుకొని రావడానికి కారణం ఈ ప్రభుత్వం. ఈనాడు రైతుల ఆత్మహత్యలు దాదాపు 2,500 పైన జరిగాయి. ఇవన్నీ జరగడానికి ఈ ప్రభుత్వం చేసినటువంటి వ్యవసాయపరమైన నిర్ణయాలని ఈ సందర్భముగా మనవి చేస్తున్నాను.

ఉ.10.50

మేఘమథనం కొరకు రు. 100 కోట్లు ఖర్చు చేశామని అన్నారు. మేఘమథనం ఏమయింది, ఏమయినా రిజల్ట్స్ వచ్చాయా అనేది మంత్రిగారు తరువాత చెప్పాలి. రు. 100 కోట్లు ఖర్చు చేయడం వల్ల ఏ మేఘం కురిసింది? ఏ మేఘం కురవలేదు? మేఘాల్లోకి మీరు వెళ్లారా, లేదా అనే డిటెయిల్స్ చెప్పవలసిన అవసరం వుంది. మేఘ మథనానికి సంబంధించి భవిష్యత్ పాలసీ ఏమిటో చెప్పలేదు. 2005-06 సంవత్సరానికి మేఘమథనానికి సంబంధించిన పాలసీ ఏమిటో ఎక్కడా చెప్పలేదు. గత సంవత్సరం ఇది ఫెయిల్ అయిందనేది స్పష్టంగా తెలుస్తోంది. వేరే విధంగా చర్చకూడా అవసరం లేదు.

యంయస్‌పి విషయం చూసినప్పుడు ప్యాడీకి మినిమం సపోర్ట్ ప్రైస్ లేదు. మిత్రులు కూడా చెప్పారు. మాకు మిత్రులు కాదు, కానీ మా పక్కనే వున్నారు కాబట్టి ' మిత్రులు ' అంటున్నాము. నోముల నర్సింహయ్య గారు చెప్పారు , కాటన్, టొబాకో, ఛిల్లీస్‌కు యంయస్‌పి లేదని. రేపు క్వశ్చన్ అవర్ తరువాత యంయస్‌పి మీద చర్చ పెట్టవలసిందిగా తమను రిక్వెస్ట్ చేస్తున్నాము. నేను డిటెయిల్స్‌లోకి పోవడం లేదు.

మిస్టర్ స్పీకర్: యంయస్‌పి పైన చర్చ ఈరోజే పెట్టాము.

శ్రీ వై. రామకృష్ణుడు: మధ్యాహ్నం 1.30 గంటలు దాటితే ట్రెజరీ బెంచెస్ వారికి ఆకలి వేస్తుంది. మీరు కూడా వుంటామంటే రాత్రి 1.30 గంటల వరకు కూర్చుందాము. కొన్ని సందర్భాల్లో we sat till the dawn of the next day. రాత్రి 12 గంటలు దాటిన తరువాత కూడా హౌస్‌లో కూర్చున్నాము. అందరం కూర్చుంటే వుయ్ విల్ డిస్కస్ ఆన్ లెంగ్త్ . రాత్రికి వర్కింగ్ లంచ్ పెట్టినా మాకు అభ్యంతరం లేదు.

(INTERRUPTIONS FROM SRI N. RAGHUVEERA REDDY)

అధ్యక్షా, డ్రౌట్ విషయం ప్రస్తావించదలచుకున్నాను. Schedule IV Rule 8 does not allow interference. తరువాత రఘువీరారెడ్డి గారిని డిటెయిల్డ్‌గా చెప్పమనండి. బయట అడ్వర్‌టైజ్‌మెంట్స్

వస్తున్నాయి. మాకు అడ్వర్‌టైజ్‌మెంట్స్‌కు స్కోప్ లేదు గనుక యిక్కడ చెప్పుకోవాలి అధ్యక్షా. షబ్బీర్ ఆలీగారు బాక్స్ కట్టి మరీ వేస్తున్నారు. ఎప్పుడూ చూడలేదు యిటువంటి అడ్వర్‌టైజ్‌మెంట్స్ . I am telling the fact. I am not telling any false. వన్ టైమ్ సెటిల్‌మెంట్‌కు సంబంధించి చెప్పదలచుకున్నాను.

( ఇంటరప్షన్స్ )

Yes. We have done it. కానీ మీరు చేసినట్లు చేయలేదు.

మిష్టర్ స్పీకర్: ప్లీజ్ కన్‌క్లూడ్.

శ్రీ వై. రామకృష్ణుడు: అధ్యక్షా, మరొక అరగంటలో ముగిస్తాను. మొత్తం 756 డ్రౌట్ మండలాలను డిక్లేర్ చేశారు. మొత్తం 756 డ్రౌట్ మండలాల్లో కరువు పనులను చేపడుతున్నారు? మా దగ్గర 16, 17 మండలాలను డ్రౌట్ మండలాలుగా డిక్లేర్ చేస్తే , అందులో నాలుగు మండలాల్లో కరువు పనులు చేపట్టి గ్రామానికి వంద మంది చొప్పున సెలెక్ట్ చేస్తే , గ్రామాలలోని మిగతా వారి పరిస్థితి, జిల్లాలోని మిగతా డ్రౌట్ ఎఫెక్టెడ్ మండ లాల పరిస్థితి ఏమిటి? ముందుచూపు లేకుండా కరువు మండలాలను డిక్లేర్ చేశారు. ఈ విషయం అగ్రికల్చర్ మినిష్టర్ గారు ఓపెన్‌గా ఒప్పుకున్నారు. డిక్లరేషన్‌లో తేడా వుందని, రెక్టిఫై చేస్తామని చెప్పినప్పటికీ యిప్పటివరకు రెక్టిఫై చేయలేదు. క్రాప్ కటింగ్ తరువాత డిక్లేర్ చేస్తామని అన్నారు. క్రాప్ లేనప్పుడు కటింగ్ ఎక్కడ వుంది? మొదటి పంటకు సరిగా నీరివ్వలేదు. రెండవ పంటకు టెయిల్ ఎండ్ ఏరియాస్‌కు నీరు యివ్వలేదు. వాటర్ మేనేజ్‌మెంట్ ఎఫెక్ట్ అయింది. కృష్ణా డెల్టాకు, మిగతా ప్రాంతాలకు వాటర్ యిప్పటికీ అందడం లేదు. ఇరిగేషన్ మినిష్టర్ స్టేట్‌మెంట్ యిచ్చారు. ఒక్క క్రాప్‌కు నీరివ్వగ లను, రెండో క్రాప్‌తో సంబంధం లేదు అని ఆయన అన్నారు. అక్కడ నాట్లు వేసుకున్న రైతాంగం పరిస్థితి ఏమిటి? ఎందుకు వాటర్ మేనేజ్‌మెంట్ సరిగా చేయలేకపోతున్నారు? ఎందుకు రెగ్యులేట్ చేయలేకపోతున్నారు? వాటర్ ఎవైలబిలిటీ వుండి కూడా ఎందుకు సప్లయ్ చేయలేకపోతున్నారు? వీరి యిన్‌టెన్షన్ , రెగ్యులర్ యాక్టివిటీ ఏమిటో అర్థం కావడం లేదు. ఒక వైపు రైతాంగ ప్రభుత్వం అనీ, యిరిగేషన్‌కు ప్రాధాన్యత అనీ అంటారు. మరొక వైపు వాటర్ మేనేజ్‌మెంట్ చేసి ఫస్ట్ అండ్ సెకండ్ క్రాప్స్‌కు నీరు అందించలేని పరిస్థితి వుంటే,మనం రైతాంగ ప్రభుత్వమని ఎలా అనగలం ?

కోఆపరేటివ్ లోన్స్ రిషెడ్యూల్ గురించి ప్రస్తావించదలచాను. లాస్ట్ టైమ్ అసెంబ్లీలో మేము ప్రస్తావించినప్పుడు కన్నా లక్ష్మీనారాయణ గారు మాట్లాడుతూ ' మీకు అన్నీ తెలుసు. పదిసార్లు ఎందుకు అడుగుతారు? నాబార్డ్‌కు వ్రాశాము అని అన్నారు. మేము నమ్మకంతో ఊరుకున్నాము. ఆ విషయం ఏమయిందో యింతవరకు చెప్పలేదు. ఆ రోజే సమాధానం చెప్పి వుంటే బాగుండేది. నాబార్డ్ నుండి పర్మిషన్ రాలేదు. ఈజ్ యిట్ నాట్ ఎ ఫ్యాక్ట్? రిషెడ్యూల్‌కి నాబార్డ్ పర్మిషన్ యివ్వలేదు. అందువల్ల ఏ పరిస్థితి ఏర్పడింది? డ్రౌట్ డిక్లేర్డ్ మండల్స్‌లో కూడా రిషెడ్యూల్ జరగలేదు. మరొకవైపు యంయస్‌పి సరిగా లేదు. ఈనాడున్న పరిస్థితులను సరిగా అర్థం చేసుకోవాలి. గ్రామాల్లో దారుణ పరిస్థితి ఏర్పడింది. అందువల్ల వ్యవసాయానికి మీరు యిస్తామన్న మద్దతు ధర ఏవిధంగా వుందో ఆలోచించవలసిందిగా కోరుతున్నాను. అందులో రియాలిటీ కనబడడం లేదు. రైతులకు ఆత్మహత్యలు తప్ప మరొక దారి కనబడడం లేదు. ఎగ్రికల్చర్, రూరల్ డెవలప్‌మెంట్‌కు ప్రాధాన్యత యివ్వకపోవడం వల్ల 73 శాతం పాపులేషన్ నష్టపోతోంది. దానికి ఈ ప్రభుత్వమే కారణమని, ఇది మేజర్ క్రైమ్ అని మనవి చేస్తున్నాను. ఎన్నికల వాగ్దానాలలో రాజశేఖరరెడ్డిగారు,

నీరు ఎక్కడికి వెడితే అక్కడ ' మేము కలెక్షన్ చేయము. వ న్ టైమ్ సెటిల్‌మెంట్ ' అని అన్నారు. కానీరాష్ట్రంలోని డ్రౌట్ ఎఫెక్టెడ్‌గా డిక్లేర్ చేసిన మండలాల్లో కూడా కోఆపరేటివ్ రుణాలను ఫోర్సిబుల్‌గా వసూలు చేస్తున్నారు. నోటీసులు యిస్తున్నారు. పేదవారి బిందెలు, పాత్రలు బయటపడవేస్తున్నారు. మేము డిడిఆర్‌సి మీటింగ్‌లో ఈ యిస్యూ రెయిజ్ చేస్తే యిన్‌ఛార్జ్ మంత్రిగారు తాత్కాలిక చర్యలు చేపడతామని అన్నారు. రిషెడ్యూల్ లేదు, క్రెడిట్ లేదు. యంయస్‌పి లేదు. సపోర్టింగ్ విధానాలు లేవు. ఈ విధమైన దుస్థితిలో రైతులు వున్నారు. రాష్ట్ర ప్రభుత్వం చూస్తూ వూరుకుంటుందా అని అడుగుతున్నాను. ఈనాడు ఫోర్సిబుల్ కలెక్షన్స్ జరుగుతున్నాయి. వీటిని ఆపవలసిందిగా మేము డిమాండ్ చేస్తున్నాము. రాజశేఖరరెడ్డిగారు పాదయాత్రల సందర్భంగా అనేకసార్లు చెప్పారు. ' మేము అధికారంలోకి వస్తే కలెక్షన్స్ చేయము. వన్ టైమ్ సెటిల్‌మెంట్ చేస్తాము' అన్నారు. ' ఎవరయినా కలెక్షన్ చేస్తే మాకు ఫోన్ చేయండి. ఫోన్ నంబర్ యిస్తున్నాము. ఒక్క ఫోన్ చేస్తే అక్కడ వాలుతాము' అని చెప్పిన వారు ఈనాడు కలెక్షన్స్ చేస్తూ వుంటే ఎక్కడ వాలుతున్నారని అడుగుతున్నాను. ఫోర్సిబుల్ కలెక్షన్స్ వల్ల రైతులు ఆత్మహత్యలకు గురి అవుతూవుంటే ఈ రాష్ట్ర ప్రభుత్వం ఏవిధంగా పనిచేస్తోందని అడుగుతున్నాను. రైతుల పట్ల తమకు ఎంతో ఆప్యాయత వున్నట్లుగా వన్ టైమ్ సెటిల్‌మెంట్ గురించి చెప్పారు. ఎన్నికల మేనిఫెస్టోలో వన్ టైమ్ సెటిల్‌మెంట్ పెట్టారు. వన్‌టైమ్ సెటిల్‌మెంట్‌పై యిప్పటివరకు ఎందుకు నిర్ణయం తీసుకోలేదు? తీసుకుంటారో, లేదో చెప్పవలసిందిగా కోరుతున్నాను. ఈనాడు రైతులు విపరీతమైన రుణ భారంతో వున్నారు. రైతులను మరొకసారి ఛీట్ చేయకుండా వన్ టైమ్ సెటిల్‌మెంట్ విషయంలో నిర్ణయం తీసుకోవలసిందిగా కోరుతున్నాను. ఫ్రీ కరెంట్ విషయంలో రైతులను ఛీట్ చేసినట్లుగా దీని విషయంలో ఛీట్ చేయకుండా నిర్ణయం తీసుకొని రైతులను ఆదుకోవలసిందిగా కోరుతున్నాను. లేనట్లయితే రైతులకు ఏమి జరిగినా మీరు బాధ్యులవుతారని తెలియజేస్తున్నాను.

ఇంటరెస్ట్ రిబేట్ విషయానికి వచ్చినప్పుడు 3 శాతం వడ్డీకి రుణాలు యిస్తామని అన్నారు. రైతు ప్రభుత్వం అంటున్నారు అధ్యక్షా. రైతు ప్రభుత్వంలో చేసిన కార్యక్రమాలను గురించి చెప్పాలి. ఇంటరెస్ట్ శాతం మూడు అన్నారు. అది ఏమయింది? మేమంతా గొడవ పెట్టినా ఐదు శాతానికి తెచ్చారు. తెలుగుదేశం ప్రభుత్వంలో ఐదున్నర శాతానికి రుణాలు యిచ్చాము. ఇందులో కొత్తదనం ఏముంది? డ్వాక్రా మహిళలకు మూడు శాతానికో, రెండు శాతానికో యిస్తామని అన్నారు. బ్యాంక్‌లకు యింటరెస్ట్ రేట్‌కు సంబంధించి మేము రెమిటన్స్ యిచ్చినట్లుగా మీరు కూడా యివ్వవలసిన అవసరం వుంది. డ్వాక్రా మహిళలకోసం పది శాతం వడ్డీకి రుణం తీసుకుంటే మూడు శాతం మీరు యిస్తే మిగతా ఏడు శాతం వడ్డీ రెమిట్ చేశారా? పంచాయతీరాజ్ మంత్రిగారు జవాబు చెప్పాలి.

ఈ గవర్నమెంట్ మార్కెటింగ్ ఫెసిలిటీస్ ప్రొవైడ్ చేయడంలో కూడా ఫెయిల్ అయింది. ఫుడ్ ప్రాసెసింగ్ యిండస్ట్రీ ఒకటి కూడా రాలేదు. ఎటెమ్ట్ చేయడంలో కూడా ఫెయిల్ అయింది. రైతులకు రెమ్యునరేటివ్ ప్రైసెస్ యివ్వడంలో కూడా ఫెయిల్ అయింది. లో కాస్ట్ యిన్వెస్ట్‌మెంట్ రాలేదు. రావలసిన అవసరం వుంది. ఉన్న యిన్వెస్ట్‌మెంట్ తీసివేసి రైతులకు లాభం లేకుండా చేశారు. నేను టెక్నాలజీ గురించి మాట్లాడడం లేదు. వాటర్ మేనేజ్‌మెంట్ ప్రాపర్‌గా లేదు. ఇటువంటి ఫెయిల్యూర్స్ ప్రభుత్వంలో వున్నాయి. ఇవన్నీ రైతాంగానికి చేసిన అన్యాయాలు. ఒకవైపు రైతాంగ ప్రభుత్వం అనిచెబుతూ మరొకవైపు రైతాంగ వ్యతిరేక కార్యకలాపాలను చేపట్టారు. గ్రోత్ రేట్ చూసినప్పుడు ఈ విషయాలు సుస్పష్టంగా కనబడుతున్నాయి.

ఉ.11.00

నేను కేవలం ప్రాక్టికల్ విషయాలు చెప్పాను. ఔట్‌కం గ్రోత్ చూసినట్లయితే 2003-04లో ఎగ్రికల్చర్ గ్రోత్ రేట్ 17.9 శాతం కాగా ఈ ప్రభుత్వం వచ్చిన తరువాత 2004-05 సంవత్సరంలో నెగెటివ్ గ్రోత్ రేట్ 5.6 శాతం వుంది. రెండు కేలిక్యులేట్ చేస్తే యించుమించు 25 శాతం పడిపోయింది. ప్రైమరీ సెక్టార్‌లో 2003-04 సంవత్సరంలో 10.7 శాతం వుంటే, 2004-05 సంవత్సరంలో 3.6 శాతానికి పడిపోయింది. లైవ్ స్టాక్‌కు ప్రాధాన్యత యివ్వాలనేది అనేక సందర్భాలలో బయటకు వచ్చింది. లైవ్ స్టాక్ మీద ఆధారపడి చాలామంది ప్రజలు, రైతాంగం వున్నారు. వీకర్ సెక్షన్స్ వారు కూడా వున్నారు. లైవ్‌స్టాక్ 5 శాతం నుండి 3.6 శాతానికి పడిపోయింది. ఫుడ్ ప్రొడక్షన్ విషయానికి వస్తే ప్రొడక్షన్ 26 లక్షల టన్నులు పడిపోయింది. క్రాప్ విషయానికి వచ్చినప్పుడు సోన్ ఏరియా 4 లక్షల 12వేల హెక్టార్లకు పడిపోయింది, అంటే తక్కువగా సోన్ అయింది. రైస్ విషయంలో 1 లక్షా 60 వేల టన్నుల రైస్ ప్రొడక్షన్ పడిపోయింది. ఎగ్రికల్చర్‌కు సంబంధించి ఇటువంటి పరిస్థితి వుంది. ఈ విధంగా ఫినాన్షియల్ ఎలకేషన్స్‌లో, రియాలిటీలో, అదే విధంగా మనకు వచ్చే గ్రోత్స్‌లో, ఈ మూడు ఏరియాస్‌లో రైతాంగానికి అన్యాయం జరిగిందనడానికి ఇంతకంటే మంచి ఉదాహరణ యింకొకటి లేదు. ఫుడ్ గ్రైన్స్ విషయంలో నెగెటివ్ గ్రోత్ 8.7 లక్షలకు పడిపోయింది. రైతు ప్రభుత్వం, రైతు ప్రభుత్వం అని పదేపదే అంటున్నారు. పారామీటర్స్ యిలా వుంటే , రైతులకు బాగా చేస్తున్నామంటూ భుజాలు చరుచుకుంటున్నారు. మాస్ మైగ్రేషన్స్ ఎందుకు జరుగుతున్నాయి? గతంలో ఊరికి నాలుగైదు కుటుంబాలు వలస పోయే పరిస్థితి వుంటే నేడు ఊళ్లకు ఊళ్లే వలస పోతున్నాయి. వీరంతా ఎక్కడికి పోతున్నారు? గతంలో యిలాంటి పరిస్థితుల్లో విజయవాడ, హైదరాబాద్, వైజాగ్ మొదలైన చోట్లకు పనులు చేసుకొవడం కోసం కన్‌స్ట్రక్షన్, రియల్ ఎస్టేట్ మొదలైన వాటికి కూలి పనుల కోసం పోయేవారు. ఈనాడు బొంబాయి, బెంగుళూరు మొదలైన యితర రాష్ట్రాలకు పోతున్నారు. మన దగ్గర ప్రైమరీ సెక్టార్ పడిపోయింది.సెకండరీ సెక్టార్‌లో కన్‌స్ట్రక్షన్ యాక్టివిటీ పూర్తిగా పడిపోయింది. తెలుగుదేశం ప్రభుత్వంలో సెకండరీ సెక్టార్‌లో కన్‌స్ట్రక్షన్ యాక్టివిటీ 8.4 శాతం వుంటే, అది ఈనాడు మైనస్ 7.7 శాతానికి వచ్చింది. కన్‌స్ట్రక్షన్ యాక్టివిటీ ఎంతగా పడిపోయిందనేది ఆలోచించవలసిందిగా కోరుతున్నాను. పెర్ క్యాపిటా యిన్‌కం పడిపోయింది. స్టాండర్డ్ ఆఫ్ లివింగ్ కూడా పడిపోయింది మైనస్ 3.2 శాతానికి. సర్వీస్ సెక్టార్, రియల్ ఎస్టేట్, కన్‌స్ట్రక్షన్ యాక్టివిటీస్‌కు సంబంధించి ఇవి మూడు పేదవర్గాలకు కూలి పని యిప్పించే సెక్టార్స్. ఒక సెక్టార్‌లో పని లేకపోతే మరొక సెక్టార్‌లో చేసుకోవచ్చు. కానీ రాష్ట్రంలో ఎక్కడా పని లేదు. ఇతర రాష్ట్రాలకు మైగ్రేట్ అయ్యే పరిస్థితిని ఈ ప్రభుత్వం కల్పించింది అనడంలో ఏమాత్రం సందేహం లేదు. రియల్ ఎస్టేట్ 7.72 శాతం వుండేది 6.64 శాతానికి పడిపోయింది. అంటే 1.14 శాతం నెగెటివ్ గ్రోత్ వుంది. ఫిషింగ్‌కు సంబంధించి మైనస్ 3.77 శాతం వుంది. ఫిషర్‌మెన్ ఎంతో యిబ్బందిపడుతున్నారు. ఫిషర్‌మెన్ హౌసింగ్‌కి సంబంధించి తెలుగుదేశం ప్రభుత్వంలో రు. 40 వేలు యిచ్చేవారు. ఇప్పుడు రు. 25 వేలు యిస్తున్నారు. వీకర్ సెక్షన్స్‌కు సంబంధించి బడ్జెట్ తగ్గిస్తున్నారు. వీకర్ సెక్షన్స్‌కు సరియగు న్యాయం చేయడంలేదు. బిసి ఎలకేషన్స్‌కు సంబంధించి 2003-04 సంవత్సరంలో కంటే 2005-06 సంవత్సరంలో తక్కువ వుంది. 2003-04 ఎక్స్‌పెండిచర్ కంటే 2005-06 ఎక్స్‌పెండిచర్ బిసిలకు సంబంధించి తక్కువ వుందంటే ఏవిధంగా పేదలను వుద్ధరిస్తున్నారో చెప్పవలసిన అవసరం వుంది.

శ్రీ కె. రోశయ్య: అధ్యక్షా, రామకృష్ణుడు చాలా యిన్‌ఫర్‌మేషన్ యిస్తున్నారు, శ్రద్ధగా వింటున్నాను. ఫ్యాక్చువల్ యిన్‌ఫర్‌మేషన్ యిచ్చేటప్పుడు మీలాంటి వారు కరెక్ట్‌గా వుండాలి. అధ్యక్షా, మత్స్యకారులకు యిస్తున్న యిళ్లకు యూనిట్‌కాస్ట్ రు. 40 వేలు వుంది. మత్స్యకారులకు అన్ని యూనిట్స్ యివ్వగా అదనంగా

యింకా యిద్దామనే వుద్దేశంతో జనరల్ హౌసింగ్ నుండి ట్రాన్స్‌ఫర్ చేశాము. డిస్క్రిపాన్సీని కనుక్కొని మత్స్యకారులకు ప్రత్యేకంగా యిచ్చే యిళ్ల యూనిట్‌కాస్ట్ రు. 40 వేల కంటే యిది రు. 15 వేలు తక్కువగా వున్నట్లుగా కనుక్కొని అదనంగా రు. 15 వేలు యివ్వడం జరిగింది. ఈ వాస్తవం మీకు తెలియదేమోనని నేను సమాచారం అందిస్తున్నాను.

శ్రీ వై. రామకృష్ణుడు: హౌస్‌లో మంత్రిగారు చెబితే నమ్మాలికదా, నమ్ముతున్నాను. వారు మాట్లాడుతూ డిస్క్రిపాన్సీ వున్న విషయం వాస్తవం, రెక్టిఫై చేశాము అన్నారు. డిస్క్రిపాన్సీ రావడానికి కారణం ఏమిటి? గతంలో ఫిషర్‌మెన్ కమ్యూనిటీ యాజిటేషన్ చేస్తే , అది ప్రభుత్వం దృష్టికి వచ్చి డిస్క్రిపాన్సీ వుందని కనుక్కొని రెక్టిఫై చేశాము అని చెబుతున్నారు. కానీ క్రింది స్థాయి వరకు ఆర్డర్స్ రాలేదు. డిస్క్రిపాన్సీ వుంది, అండర్‌స్టాండింగ్ లోపం అని అన్నారు. మీరే ఒప్పుకున్నారు.

శ్రీ కె. రోశయ్య: వారు యిందాక చెప్పినప్పుడు మీరు చేసిన ఎలాట్‌మెంట్‌లోనే డిస్క్రిపాన్సీ వుందని అన్నారు. తరువాత మాట్లాడుతూ మీ దృష్టికి తెచ్చాము, రెక్టిఫై చేశారు అని అన్నారు. క్రింది వరకు రాలేదని మీరు చెబితే వెంటనే కనుక్కొని వుండే వాడిని. యూనిట్ కాస్ట్ రు. 40 వేల నుండి రు. 25 వేలకు తగ్గించారని చెప్పారు. ఇది సరియగు వాదన కాదు.

శ్రీ వై. రామకృష్ణుడు: రాంగ్ డెసిషన్ అని మాకు తెలిసింది. మీ రికార్డులను గురించి మాకు తెలియదు. అవి మాకు యింతవరకు రాలేదు. సునామీ బాధితులకు పెంచారు. అది క్లారిఫై చేస్తారా? సునామీ ఎఫెక్టెడ్ వారి విషయంలో కరెక్షన్ వుంటుందని చెప్పారు. అది క్రింది వారికి వచ్చిందో రాలేదో తెలియదు. రెక్టిఫికేషన్‌కు సంబంధించి జీవో కాపీని క్రింది వారికి పంపించండి. మాకు కూడా ఈ రోజు సాయంత్రానికి ఒక కాపీని పంపించండి. సునామీ బాధితులు కాకుండా , మిగతతా ఫిషర్‌మెన్ విషయం ఏమిటి?

షేర్ ఆఫ్ అగ్రికల్చర్ యిన్ యస్‌యస్‌డిపి గురించి చూద్దాము. రాజశేఖరరెడ్డిగారు, రోశయ్య గారు మాట్లాడుతూ మేము వున్నప్పుడు 30 నుండి 40 శాతం వరకు షేర్ వుండేది యస్‌యస్‌డిపికి సంబంధించి . మీరు వచ్చాక 17 శాతమే వుంది అని అన్నారు. This is a structural change through-out the world. వారు చెప్పింది మేము కాదనడం లేదు. అప్పటి నుండి తక్కువ వచ్చింది. నేను రోశయ్యగారిని కోరుతున్నాను. 1983కి ముందు అగ్రికల్చర్ షేర్ యిన్ యస్ యస్‌డిపి 50.9 శాతం వుండేది. 1983– 84లో 43.14 శాతానికి వచ్చింది. మీ ప్రభుత్వం వున్న 32 సంవత్సరాల్లో తగ్గింది కదా అధ్యక్షా. ఎందుకు తగ్గింది? అగ్రికల్చర్‌కు యిచ్చారనుకోవాలా? 1990– 91 లో 98.04 వుంటే 1994– 95లో 23.61 శాతానికి వచ్చింది. అంటే మరలా త గ్గింది. దీన్ని పట్టుకొని ' మీరు వచ్చాక షేర్ తగ్గింది. మీరు యింపార్టెన్స్ యివ్వలేదు. చిన్నచూపు చూశారు' అంటారు. దీన్ని బట్టి ఏమి చెబుతారు? బుక్స్‌లో ఫిగర్స్ వుంటాయి. చదివితే తెలుస్తాయి. It is nothing but a structural change. వై.యస్. రాజశేఖరరెడ్డిగారు చైనా వెళ్లినప్పుడు అగ్రికల్చర్‌కు యింపార్టెన్స్ యిచ్చామని అన్నారు. అగ్రికల్చర్ షేర్ చైనా జిడిపిలో 19 శాతం వుంది. మన దేశపు అగ్రికల్చర్ షేర్ జిడిపిలో 20 శాతం వుంది. స్ట్రక్చరల్ ఛేంజెస్‌లో సెకండరీ సెక్టార్ ఎక్కువ వుండవచ్చు. మరొక చోట సర్వీస్ సెక్టార్ ఎక్కువ వుండవచ్చు. యునానిమస్‌గా వరల్డ్ ఫెనోమినాలో , స్ట్రక్చరల్ ఛేంజెస్‌లో ఆల్‌ట్రేషన్స్

జరుగుతున్నాయి. That is because of the structural change and not because of TDP or something-else.
ఉ 11.10

అట్లా అనుకుంటే 60 నుంచి 61 నుంచి మీరు చూస్తే ఈ రోజు అగ్రికల్చర్ గ్రోత్ షేర్ తగ్గిపోవడానికి కారణం మీరే అన్నది కూడా అర్థం చేసుకోవలసిన అవసరం ఉంటుంది అని ఈ సందర్భంగా మనవి చేస్తున్నాను.

మిస్టర్ స్పీకర్:- రామకృష్ణుడు గారు ప్లీజ్ కన్‌క్లూడ్ చేయండి.

శ్రీ వై. రామకృష్ణుడు:- 15 నిముషాలలో ముగిస్తాను. మాట్లాడడానికి చాలా ఉన్నాయి కానీ రెండు, మూడు ఇంపార్టెంట్ ఇష్యూస్ మాత్రం చెబుతాను. ఫ్రీ పవర్ అధ్యక్షా. ఫ్రీ పవర్‌లో ఫైనాన్స్ మినిస్టర్ గారు ---

( ఈ సమయంలోశ్రీ కె. రోశయ్య గారు సభ నుంచి బయటకు వెళ్లారు)

MR.SPEAKER: They have to take a small break. Agriculture Minister will make note of the points.

శ్రీ వై. రామకృష్ణుడు:- ఫైనాన్స్ మినిస్టర్ గారు ఉరి తాడు తెచ్చుకోవడానికి వెళ్లారా? తెచ్చిన ఉరి తాడు అగ్రికల్చర్ మినిస్టర్ గారికి వేయకుండా ఉంటే బాగుంటుంది. ఎందుకంటే ఫ్రీ పవర్ గురించి 1989 లో మాట్లాడుతూ అప్పుడు రోశయ్య గారు ఫైనాన్స్ అండ్ పవర్ మినిస్టర్‌గా ఉన్నారు. ఈ రోజున ఫైనాన్స్ అండ్ లెజిస్లేటివ్ అఫైర్స్ మినిస్టర్‌గా ఉన్నారు. ఆరోజు మొట్టమొదటి స్పీచ్‌లో నేను పవర్ సెక్టార్‌ను సెట్‌రైట్ చేయకపోతే ఉరి తాడు తెచ్చి నేను ఇక్కడ ఉరి వేసుకుంటాను అని చెప్పారు. బహుశా అప్పుడు మీరు కూడా ఉన్నారనుకుంటాను. ఇక్కడ ఉరి వేసుకుంటాను అని చెప్పారు. సో ఆ టర్మ్ చివరకు వచ్చేసరికి ఉరి తాడు తెచ్చుకుని ఉరి వేసుకోబోతే మనం అందరమూ ఆపాము. రోశయ్య గారిని ఇప్పటికి కూడా చూడగలుగుతున్నాము. చాలా సంతోషం. ఈరోజు కూడా ఉచితంపై తొందర పడ్డామని రోశయ్య గారు చెప్పారు. ముఖ్యమంత్రి గారు వారిని దెబ్బలాడినట్లు పేపర్‌లో వచ్చింది. ఎంతవరకు నిజమో మాకు తెలియదు. ఈ తొందరపాటు ఎన్ని సంవత్సరాలు పడుతుంది? ఎందుచేతనంటే, ఫ్రీ పవర్ ఇస్తామని క్లియర్ కట్‌గా ప్రజలకు వాగ్దానం చేశారు. ప్రతి ఇంటికి వెళ్లీ గడప గడపుకు వెళ్లి ఇక్కడ ఉన్న శాసనసభ్యులు కాని ఓడిపోయిన శాసనసభ్యులు కాని మీ పార్టీ వాళ్లు ఇంటింటికి వెళ్లి ఫ్రీ పవర్ పేరిట everything free free అని చెప్పి ఫ్రీగా పవర్‌లోకి వచ్చేశారు. ఇప్పుడు ఫ్రీ పవర్ సంగతి ఏమిటి? ఎవరికీ ఫ్రీ లేదు. ఇంకా అసత్యమైన మాటలు బడ్జెట్ స్పీచ్‌లో మాట్లాడారు. 90% of existing consumers. మీరు ఫ్రీ పవర్ అందజేస్తామని బడ్జెట్ స్పీచ్‌లో ఒక లైన్ ఉంది. ట్రాన్స్‌కో ఫిక్స్ చేసిన క్రైటీరియా కాని ఈ ప్రభుత్వం చెప్పిన క్రైటీరియా కాని చూస్తే అసలు ఒక్క శాతం ఫ్రీ పవర్ కన్స్యూమర్స్‌కి అందడం లేదు. ప్రతిపక్షాలు, పేపర్‌లు చెబుతున్నా , న్యూట్రల్స్ చెబుతున్నా ఇంకా బడ్జెట్ స్పీచ్‌లో అసత్యమైన మాట మాట్లాడడానికి రోశయ్య గారు కాబట్టి మాట్లాడారు. కాని, మిగతావారు మాట్లాడడానికి సాహసించలేదు. ఈ విధంగా చూసినట్లయితే మీరు కూడా చర్యలు తీసుకోవలసిన అవసరం ఉంది. రియాలటీస్ మీరు తెప్పించుకోవలసిన అవసరం ఉంది.

శ్రీ ఎన్. రఘువీరా రెడ్డి: గౌరవ రామకృష్ణుడి గారు నియోజక వర్గంలో ఏదైనా అప్ల్యాండ్ ఉంటే, మోటార్ల మీద ఆధారపడిన విలేజెస్‌కు నేను, వారు కలిసి వెళ్తాము. అక్కడకి వెళ్లీ ఈ నిబంధనలు ఏదైతే పెట్టామని అంటున్నారో, అవన్నీ వాళ్ల ముందు చర్చిస్తాము. మనము అక్కడికి పోదాము. వాళ్ల ఊరిలో ఎంత మంది కరెంట్ ఫీ కట్టేవారున్నారో తేలుతారు. నిన్న నేను అదిలాబాదు వెళ్లాను. 3000 మంది రైతులు అడిగిన అవన్నీ ఎక్స్‌ప్లెయిన్ చేసే విధంగా ఉంది కాని 3 పంపు సెట్ల కంటే ఎక్కువగా ఉన్నటువంటి రైతులు ఎంత మంది ఉన్నారో చేతులెత్తమంటే, 3000 మంది రైతులలో ఒక్కరు కూడా చేతులు ఎత్తలేదు. రామకృష్ణుడు గారి నియోజక వర్గంలో ఉన్న ఏ ఊరికైనా పోదాము. ఈ సాటర్ డే, సండే వెళ్దాము. తెలుస్తుంది. 90 శాతం కంటే ఎక్కు వగా ఫ్రీగా సప్లై చేస్తున్నామా లేదా అన్నది అతనితోనే చెబుతారు, దానికి అతను రెడీనా చెప్పమనండి!

(అంతరాయం)

శ్రీ జి. కిషన్ రెడ్డి (హిమాయత్‌నగర్): మేము రెడి మేము రెడి.

శ్రీ వై. రామకృష్ణుడు: రఘువీరా రెడ్డి గారు నాకు చాలా మంచి మిత్రుడు. గవర్నమెంట్ పని కాబట్టి మేమిద్దరం వెళ్తే బాగుండదు. ఎందుకంటే, అక్కడ ప్రజలు చాలా అట్టుడికి పోయి ఉన్నారు. ఆయనకు ఏదైనా అయితే వారు నన్ను అడ్డు పెట్టుకునే ప్రయత్నం చేస్తున్నారు. నేను అడ్డుగా ఉండడానికి సిద్ధంగా లేను. ఆయననే వెళ్లి తెలుసుకోమనండి. ఏ విలేజ్‌కైనా వెళ్లమని చెప్పండి, ఎంత మందికి కరెంట్ ఇస్తున్నారో తెలుసుకోమనండి. ఎంత మంది పేద వర్గాలకు ఎస్.సి, ఎస్.టి కాలనీలలో ఫ్రీ బల్బులిస్తున్నారో తెలుసుకోమనండి. నన్ను తీసుకొని అక్కడికి వెళ్తే ఉప్పెన వస్తుంది. అక్కడ నన్ను అడ్డం పెట్టుకొని ఈయన పారిపోయి వచ్చే పరిస్థితి వద్దు. ఆయనను తప్పకుండా వెళ్లమనండి. వెళ్లి ఆయనను ఏ రిపోర్ట్ ఇస్తే దానిని మేము యాక్సెప్ట్ చేస్తాము.

శ్రీ ఎన్. రఘువీరా రెడ్డి: ఆ ఇబ్బంది మాకు ఏమి లేదు. రైతులు మమ్మల్ని అభినందిస్తున్నారు. చాలా హ్యాపిగా ఉన్నారు. ఫ్రీ పవర్ గురించి ఇబ్బంది వారికే ఉంది. ఎందుకంటే, ఈ ఫ్రీ పవర్ ఎప్పుడు ఆపేస్తారా, ఎప్పుడు ఆపేస్తారా అని వారు కాచుకొని ఉన్నారు. ఎందుకంటే, వారు ఎలక్షన్స్‌లో చెప్పారు. ఫ్రీ పవర్ ఇస్తే వైర్ల మీద బట్టలు ఆరేసుకోడానికి మాత్రమే పనికొస్తుందని అప్పుడు అన్నారు. అందుకని, ఈ ఫ్రీ పవర్ ఎప్పుడు ఆపేస్తారా అని ఎదురుచూస్తున్నారు. ఫ్రీ పవర్ ఆపేయాలనేది వారి ఆకాంక్ష. రైతులు మీ మీదే ఆగ్రహం వ్యక్తం చేస్తున్నారు. మీ ప్రొటెక్షన్ మాకు అవసరం లేదు. We are here to protect you. Do not worry.

శ్రీ వై. రామకృష్ణుడు: ఇక్కడ డి.డి.ఆర్.సి ఇంఛార్జ్ మంత్రులున్నారు. వాళ్లు గ్రామాలు వెళ్లి, తిరిగి చూస్తే గ్రామాల యొక్క పరిస్థితి ఎట్లా ఉందో వారికే అర్థం అవుతుంది. అక్కడ వచ్చే రియాక్షన్‌ని బట్టి యాక్షన్ అర్థం చేసుకోవచ్చు. అసలు రియాక్షన్స్ తప్ప యాక్షన్స్ లేవు. Energy is an important sector in infrastructure. ఎనర్జీకి చేసిన అలకేషన్స్ చూస్తే 2003-2004లో 3008 కోట్లు, ఇప్పుడు 2005-06 లో 2192 కోట్లు చేశారు. దానిని బట్టి చూస్తే ఎఫిషియెన్సీ ఎలా పెరుగుతుంది, ఎట్లా చేస్తారో చెప్పవలసిన అవసరం ఉంది.

Housing is also an important sector so far as weaker sections is concerned. హౌసింగ్ వచ్చిన తరువాత 2.67 లక్షల ఇళ్లు కట్టామని అసెంబ్లీలో బడ్జెట్ స్పీచ్‌లో చెప్పారు. ఈ 2.67 లక్షల

ఇళ్లు కూడా తెలుగుదేశం పార్టీ హయాంలో మొదలుపెట్టినవే. అవన్నీకూడా ఈరోజుకి జరుగుతున్నాయి. ఆ రోజు శాంక్షన్ ఇచ్చినవి, ఏవైతే బెనిఫిషరీస్‌కు ఇచ్చినవి కలిపి మేము చేసామని చెప్పుకుంటున్నారు. ఈ బడ్జెట్ స్పీచ్‌లో రోశయ్య గారు కాని ముఖ్యమంత్రి గారు కాని 8 నుండి 6 లక్షలు, 6 నుండి 4 లక్షలని చెప్పి 4 లక్షలలో 1.50 లక్షలు క్యాన్సిల్ చేసి మళ్లీ మిగతా 2.5 లక్షల ఇళ్లు వేసుకొని దాదాపు 4 లక్షల ఇళ్లు కడతామని చెప్పారు. ఇక్కడ మనం తెలుసుకోవలసిన అవసరం ఉంది. ఎంత అసత్యమైన మాటలు మాట్లాడుతున్నారో తెలుసుకోవాలి. తమరు కూడా ఎం.ఎల్.ఏ, నియోజక వర్గంలో 50 శాతం హౌసింగ్ ఇస్తున్నారు. కాని, ఎన్ని శాంక్షన్ ఇచ్చారు? ఎప్పుడు ఇచ్చారు? అదే విధంగా ఎప్పుడు కన్‌స్ట్రక్షన్ మొదలు పెట్టారు? ఫౌండేషన్ వేసిన తరువాత, కన్‌స్ట్రక్షన్ మొదలుపెట్టిన తరువాత లింటల్ లెవల్ వరకు వెయ్యాలి. లింటల్ లెవల్ అయిన తరువాత బిల్లు పెడతారు. ఆ బిల్లు పే చెయ్యాలి. కొత్తగా గ్రౌండ్ చేసిన ఇళ్లు ఎన్ని ఉన్నాయో చెప్పవలసిందిగా కోరుతున్నాను. ఒకే ఒకటి సి.యం గారి అఫీషియల్ రెసిడెన్స్ 8 కోట్లు పెట్టి 8 నెలల్లో కట్టారు. 8 నెలలో కట్టి న ఘనత మీకు ఉంది. కాని 8 మందికి కూడా 8 వేలు పెట్టి ఇళ్లు కట్టలేదు. ప్రజలు మిమ్మల్ని ఏ విధంగా నమ్ముతారు? పేద వారికి ఇళ్లు ఏ విధంగా నిర్మిస్తారు? ఎన్ని ఇళ్లకు ఫౌండేషన్ వేశారు, ఎన్ని ఇళ్లు లింటల్ లెవల్ వరకు వచ్చాయి, ఎన్ని ఇళ్లకు బిల్లు పే చేశారు, అవన్నీ చెప్పవలసిన అవసరం ఉంది.

(ఈ సమయంలో హెచ్.ఎ. అప్పయదొర గారు లేచి నిలబడి తమకు అవకాశం ఇవ్వాలని అంతరాయం కలుగజేయసాగారు.)

దొర గారు, మీరు కూర్చోండి. మీకు తెలియదు. Let us not suppress facts. ఇది వెరిఫై చేయమనండి. ఎంత మందికి శాంక్షన్ చేశారు, కన్‌స్ట్రక్షన్ మొదలుపెట్టిన తరువాత లింటల్ లెవల్ వరకు వెయ్యాలి. లింటల్ లెవల్ అయిన తరువాత బిల్లు పెడతారు. ఆ బిల్లు పే చెయ్యాలి. వాటికి సంబంధించి హౌస్‌లో ఛార్ట్ పెట్టమనండి. అందరికీ తెలుస్తుంది. ఒక ఇల్లు కూడా చేయకుండా 776 కోట్లు అలకేషన్ చేస్తూ 2004 - 05 సంవత్సరరలో రు.766 కోట్లు ఖర్చుపెట్టామని అన్నారు. ఎవరికి ఖర్చు పెట్టారు? నాబార్డు వారికి అప్పు కట్టారేమో లేకపోతే పాత ఇళ్లకు పే చేశారేమో తెలియదు. ఈ ప్రభుత్వం వచ్చిన తరువాత ఒక ఇల్లు కూడా మొదలు కాలేదు. ఊరికే శాంక్షన్ మాత్రమే ఇచ్చారు. ఈ విధమైన పరిస్థితి ఉంది. తప్పుడు లెక్కలు చూపించవలసిన అవసరం లేదు.

శ్రీ వనమా వెంకటేశ్వర రావు (కొత్తగూడెం) : అధ్యక్షా, అధ్యక్షా ...

మిస్టర్ స్పీకర్ : వనమా వెంకటేశ్వర రావు గారు, ప్లీజ్ కూర్చోండి. వారు పూర్తి చేస్తున్నారు.

శ్రీ వై. రామకృష్ణుడు : ఫారిన్ డైరెక్ట్ ఇన్వెస్టిమెంట్ గురించి ఇన్‌ఫ్రాస్ట్రక్చర్ సరైన విధానంలో చేయలేదు. వైజాగ్ వెళ్తే మేమే చేశామన్నారు, విజయవాడ వెళ్తే మేమే చేశామన్నారు.

(శ్రీ వనమా వెంకటేశ్వర రావు చే అంతరాయం)

శ్రీ వై. రామకృష్ణుడు: అధ్యక్షా, ఒక్కో నియోజకవర్గానికి 1000 ఇళ్లు వచ్చాయి. వెంకటేశ్వర రావు గారి నియోజక వర్గంలో వెయ్యి ఇళ్లు వచ్చాయి. నా నియోజక వర్గంలో యాభై శాతం అంటే 500 ల ఇళ్లు శాంక్షన్ చేశారు. ఎంత మందికి శాంక్షన్ చేశారు? ఎన్ని ఫౌండేషన్ వేశారు? కన్‌స్ట్రక్షన్ మొదలుపెట్టిన తరువాత

లింటల్ లెవల్ వరకు ఎన్ని వచ్చాయి? ఎన్నిటికి బిల్లు పే చేశారు? కొత్త ఇళ్లు ఎన్ని వచ్చాయో మంత్రి గారిని చెప్పమనండి తరువాత వారిని మాట్లాడమనండి.

ఫారిన్ డైరెక్ట్ ఇన్వెస్ట్‌మెంట్ వచ్చేసరికి ఇది ఇండస్ట్రియల్ ఇన్వెస్టిమెంట్‌కు సంబంధించినది. ముఖ్యమంత్రి గారు కాని, మంత్రి గారు కాని వైజాగ్ వెళ్తే అక్కడ ఊదర గొడుతున్నారు. టెక్స్‌టైల్ పార్క్ చేశామని అన్నారు. కాకినాడకు వెళ్తే కాకినాడ టు వైజాగ్ కారిడార్ మేమే తెచ్చామని అన్నారు. గంగవరం పోర్టు మేమే చేశామని అన్నారు. ప్రాజెక్టులు మేమే చేపట్టామని చెబుతున్నారు. మీరు వచ్చినతరువాత ఎన్ని కొత్తగా పెట్టారు? పాతవి చెప్పడం కాదు, కొత్తవి ఎన్ని చేశారో చెప్పండి.
ఉ. 11.20

భారతదేశానికి ఫారిన్ డైరెక్ట్ ఇన్వెస్ట్‌మెంట్ 6 బిలియల్ డాలర్స్ వస్తే – కన్వర్ట్ చేస్తే, దాదాపు రు. 27 వేల కోట్లు వస్తుంది. అదే చైనాకు 16 బిలియన్ డాలర్స్ వచ్చింది. చైనా కంటే మనకు చాలా తక్కువగా ఉంది. మన దేశానికి రు. 27 వేల కోట్లు మన డబ్బులో వస్తే, మనకు వచ్చింది ఒక కోటి రూపాయలా? 2004-05లో ఎకనమిక్ సర్వేలో చూపారు. రు. 1 కోటి చూపారు. రు. 1 కోటి చూపి, రాష్ట్రంలో ఉండే అభివృద్ధి అంతా, ఇన్ని ప్రాజెక్టులు మేము చేపట్టాం అంటూ చెబితే ఎవరు నమ్ముతారు? ఆ రకంగా నమ్మించే ప్రయత్నాలు చెయ్యకండి. సిన్సియారిటీ నిజంగా ఉంటే, ఇన్‌ఫ్రాస్ట్రక్చర్ డెవలప్‌మెంట్‌కి డబ్బు పెట్టామా అనేది చూడాలి. ఏం పెడతారో ఐడియా లేదు. ఏ ఇన్‌ఫ్రాస్ట్రక్చర్ లేకుండా, ఇన్వెస్టిమెంట్ రాదు.

లా అండ్ ఆర్డర్ సమస్య ఉంది. టోటల్‌గా ఫెయిల్ అయింది. లా అండ్ ఆర్డర్ ప్రాబ్లమ్ వల్ల ఇన్వెస్ట్‌మెంట్స్ రావడానికి స్కోప్ లేదు. ఇటువంటి పరిస్థితులలో ఫారిన్ డైరెక్ట్ ఇన్వెస్ట్‌మెంట్ కానీ, ఇండస్ట్రియల్ ఇన్వెస్ట్‌మెంట్ కానీ ఈ రాష్ట్రంలో వస్తుందని ఏ విధంగా ఊహించాలి? ఈ సంవత్సరం రాలేదు. దానిని బేస్ చేసుకుని, వచ్చే సంవత్సరం వచ్చే పరిస్థితి రాలేదు. ఎంత పర్సంటేజ్ వచ్చింది? రు. 27 వేల కోట్లలో, మనకు రు. 1 కోటి వచ్చిందంటే పర్సంటేజీ 0. 000 .... ఎంతో తెలీదు, అంతే ఆల్‌మోస్ట్ నిల్ అని చెప్పాలి. ఇండస్ట్రియల్ ఇన్వెస్ట్‌మెంట్‌లో కానీ ఎఫ్.డి.ఐలో కానీ నిల్ సాధించి, ఇండస్ట్రియల్ డెవలప్‌మెంట్ చేస్తున్నామంటే ఎట్లా నమ్ముతారు?

అదే విధంగా ఎంప్లాయిమెంట్ జనరేషన్. ఏం క్రియేట్ చేశారు? గ్రూప్-1 మేము ఇచ్చాము. గ్రూప్-2 ఆ రోజున మేము సెటిల్ చేశాము.

(బెల్)

ఇంపార్టెంట్ ఇష్యూ అధ్యక్షా, పది నిమిషాలలో ముగిస్తాను. వారు ఎంప్లాయిమెంట్ రిక్రూట్‌మెంట్ క్రొత్తగా ఏమయినా ఇచ్చారా? కోఆపరేటివ్ డిపార్ట్‌మెంట్ ఎంప్లాయిస్ విషయంలో నిన్న ఎర్ర మిత్రులు వాకౌట్ చేశారు. మొన్న అందరం ఎం.పి.వో‌లు 5 వేలు, 6 వేల మంది విషయం డిస్కస్ చేశాము. యూజర్ ఛార్జిలతో పేద వారిని హాస్పటల్స్ శుభ్రం కోసం పెడితే దానిని తీసేశారు. ఎలక్షన్ టైంలో ఇద్దరు కనిపించినా సరే, రెగ్యులరైజ్ చేస్తాము, మా ప్రభుత్వం వస్తే అని చెప్పుకుంటూ పోయారు. తీరా వచ్చిన తరువాత, గత ప్రభుత్వంలో ఈ విధంగా చేశారు, అదే మేమూ ఫాలో అవుతున్నామని అంటారు. ఎలక్షన్స్ టైంలో అదే మాట చెప్పి ఉండవచ్చు కదా? ఇదొక రకమైన చీటింగ్ అవుతోంది. ఎడ్యుకేటెడ్ యూత్‌ని చీట్ చేస్తోంది ఈ ప్రభుత్వం అనే విషయం చెప్పాలి. వాస్తవాలను ఆ రోజే ఎందుకు చెప్పలేదు? ఆ రోజు ఇచ్చిన 500, 600 ఉద్యోగాలే మళ్లీ చెప్పుకోవడం కాక

క్రొత్తగా ఏమయినా నోటిఫై చేశారా? దాదాపు 7 వేల మంది ఎం.పి.ఒలను తీసేసి 400 మందిని పర్మనెంట్ చేస్తామంటున్నారు. అగ్రికల్చరల్ యూనిట్స్‌కు సరైన ఎక్స్‌టెన్షన్ సర్వీసెస్ ఉండవు. ఆ విధంగా అన్యాయం చేశారు. ఎడ్యుకేటెడ్ యూత్‌కు, రైతులకు అన్యాయం చేశారు. ఎంప్లాయిమెంట్ జనరేషన్ అనేది ఈ రాష్ట్రంలో వీరికి పట్టడం లేదు. మరొక ముఖ్యమైన విషయం. శాలరీస్, పెన్షన్స్ తగ్గిస్తున్నారు. అటువంటప్పుడు రేపు రిక్రూట్‌మెంట్ జరుగుతుందా అనే అనుమానం వస్తోంది. రిక్రూట్‌మెంట్ ఉండదు అనే సంకేతాలు పంపుతున్నారు కదా? ఒక వేళ ఉంటాయి అంటే, ఎంత ఖర్చవుతుంది, అదనంగా ఎంత ఖర్చవుతుంది, నాన్ ప్లాన్ ఎక్స్‌పెండిచర్, రెవెన్యూ ఎక్స్‌పెండిచర్ ఎంత పెరుగుతుంది అనేది సూచనప్రాయంగా చెప్పాలి కదా? ఎందుకు ఈ విధంగా నెగెటివ్ సంకేతాలు పంపుతున్నారు? రాబోయే 2005-06లో రిక్రూట్‌మెంట్ ఏ విధమైన స్థాయిలోను ఉండదు అనేది చాలా సుస్పష్టంగా చెబుతోందని మనవి చేస్తున్నాను.

రాజీవ్ ఇంటర్నెట్ విలేజ్ అన్నారు. ఐ.టి గురించి ఎట్లా ప్రచారం చేశారు?చంద్రబాబు నాయుడుగారు ఎప్పుడూ ఐ.టి, ఐ.టి అంటారు, రైతుల గురించి వారు మాట్లాడలేదు, ఇరిగేషన్ గురించి మాట్లాడలేదు అన్నారు. మరి వీరేం చేస్తున్నారు? రాజీవ్ ఇంటర్నెట్ విలేజ్ అని పెట్టారు. ఐ.టి మీద వారికి ఇష్టం లేకపోతే ఎందుకు ఆ పేరు పెట్టాలి? ఐ.టి వారికి పడదని అన్నారు. ఐ.టి వల్ల ఉపయోగం లేదన్నారు. ఐ.టి వల్ల గ్రామీణ ప్రాంతాలలో అభివృద్ధి జరగదు అన్నారు. ఎలక్షన్స్‌లో చెప్పారు. ఐ.టి వల్ల నెగిటివ్ ఎఫెక్ట్ ఉంటే, రాజీవ్ గాంధీ పేరు ఎందుకు పెట్టాలి? ఈ కార్యక్రమాన్ని భారీ యెత్తున తీసుకునే అవసరం ఉందా? అంటే ఆ రోజు మేము చెప్పింది యదార్థం అని ఇప్పుడు వీరు ఒప్పుకుంటున్నారనే కదా? ప్రభుత్వంలోకి వచ్చిన తరువాత ఒప్పుకుంటున్నారు కానీ ప్రతిపక్షంలో ఉండగా ఒప్పుకోలేదు. ప్రజల ముందు తప్పుగా చిత్రీకరించారనేది సుస్పష్టంగా తెలుస్తోంది.

లోకల్ బాడీస్ విషయంలో చూస్తే, మునిసిపల్ ఎలక్షన్స్ లేవు. ప్రజాస్వామ్యం మీద నమ్మకం లేదనేది తమరికి తెలుసు, నాకు తెలుసు, అందరికీ తెలుసు. ఎప్పుడు వచ్చినా, ఎలక్షన్స్ పోస్ట్‌పోన్ చేసుకోడానికే చూస్తారు. అదే విధంగా ర్యాప్ట్ అని పెట్టారు. ఎలెక్టెడ్ బాడీస్ ఉన్నా కూడా ఇప్పుడు రు. 1380 కోట్లు వరల్డ్ బ్యాంక్ నుంచి తెస్తామన్నారు. వరల్డ్ డ్యాంక్ ఇండియా డైరెక్టర్ చెప్పారు.ఇప్పుడు సాధ్యం కాదు, పరిశీలనలో ఉందన్నారు. అంటే ఒక సంవత్సరం పడుతుంది. ఒక సంవత్సరం వరకూ ఎలక్షన్స్ లేవని అర్థం చేసుకోవాలి. వీరేదో ఆ డబ్బు వచ్చిన తరువాత ర్యాప్ట్ ద్వారా నోడల్ ఆఫీసర్స్ ద్వారా ఖర్చు చేయించి, పబ్లిక్‌లో మంచి ఇమేజ్ తెచ్చుకోవాలనే ఆలోచనగా చెబుతున్నారు. ఎప్పుడు ఆ డబ్బు వస్తుంది, ఎట్లా ఖర్చు చేస్తారు అనేది తెలియదు.ఇప్పుడు గల ప్రజాస్వామ్య పద్ధతులలో ఎలక్షన్స్ ఎందుకు పెట్టడం లేదు? మార్చిలోగా పెట్టవలసిన అవసరం ఉంది. ఎందుకు దాట వేస్తున్నారనేది చెప్పవలసిన అవసరం ఉంది.

అదే విధంగా డిస్ట్రిక్ ప్లానింగ్ కమిటీలు ఇప్పటి వరకూ రాలేదు. ఆ రోజున మేము సిద్ధం చేశాము. దానిని కూడా వెంటనే తెచ్చే అవసరం ఉంది. అదే విధంగా గ్రామీణ ప్రాంతాలలో సర్పంచులకు విలువ లేదు. మొన్ననే యాజిటేషన్ చేశారు. మండల పరిషత్‌లకు, జిల్లాపరిషత్ ఛైర్‌పర్సన్స్‌కు విలువ లేదు. ఎలక్టెడ్ బాడీస్‌ను పట్టించుకోవడం లేదు. గ్రామ సభలు లేవు. ఎవరూ లేకుండా డైరెక్ట్‌గా వీరే రాజీవ్ నగర బాట, రాజీవ్ పల్లె బాట అంటూ కార్యక్రమాలు చేస్తున్నారు. ఎవరికీ తెలియకుండా చాటున జరుగుతున్నాయంటే, అసలు ప్రజాస్వామ్య పద్ధతులలో పని జరుగుతోందా, గ్రామీణ వ్యవస్థ పనిచేస్తోందా అనే అనుమానం వచ్చే విధంగా ఈ ప్రభుత్వం

నడుస్తోంది. ఆ విధంగా గ్రామ స్వరాజ్యం నిర్వీర్యం చేశారు. మహాత్మా గాంధీ పేరు చెప్పుకోవడం తప్ప, ఏ విధమైన మక్కువ గ్రామ స్వరాజ్యం మీద లేదనేది సుస్పష్టంగా తెలుస్తోంది.

ఫైనల్‌గా మనం చూసేది జి.ఎస్.డి.పి. రాష్ట్ర స్థూలాదాయం. బడ్జెట్ స్పీచ్‌లో కన్వీనియెంట్‌గా ఇచ్చారు. 2000-01 నుంచి ఈ నాలుగు సంవత్సరాలలో యావరేజ్ ఎంత ఉంది? వారు సాధించినది ఈ సంవత్సంలో ఎంత ఉంది? 4 సంవత్సరాల నుంచి యావరేజ్ 5.87 శాతం ఉంటే ఈ సంవత్సరం 2004-05లో చూస్తే 4.96 శాతం ఉందంటే తక్కువ ఉందా, ఎక్కువ ఉందా? పెర్ క్యాపిటా ఇన్‌కమ్ చూస్తే 4 సంవత్సరాల యావరేజ్ 4.7 శాతం ఉంటే 3.43 శాతానికి పడిపోయింది. పెర్ క్యాపిటా ఇన్‌కం, స్థూలాదాయం, కన్‌స్ట్రక్షన్ యాక్టివిటీ, రియల్ ఎస్టేట్ అన్నీ కూడా పడిపోవడం జరిగింది. ఎక్కడా డెవలప్‌మెంట్ లేదు. అటువంటి అగమ్యగోచరమైన పరిస్థితిలో రాష్ట్రప్రభుత్వం నడిపిస్తోంది. పరిపాలన అనేది ఆ రకంగా ఉందనేది సుస్పష్టమవుతోంది. ఈ విధమైన ఫైనాన్షియల్ ఇండికేటర్స్, ఫిస్కల్ ఇండికేటర్స్ కానీ ఫీల్డ్ లెవెల్ ఎక్స్‌పీరియెన్స్ కానీ చూస్తే, 2003-04 కంటే 2004-05లో అభివృద్ధి కుంటు పడింది. అదే విధంగా 2005-06లో మరింత కుంటుపడుతుందనే పరిస్థితి బడ్జెట్ ఫిగర్స్ చెబుతున్నాయని హెచ్చరిస్తున్నాను. ఏ విధంగా గ్రోత్ రేట్ పడిపోతున్నాయి అనేది చూడండి. ఇప్పుడయినా జాగ్రత్త పడండి. పేరుకే రైతు ప్రభుత్వం తప్ప అగ్రికల్చర్ గ్రోత్‌లో వీరు చేసింది సున్నా. రైతులకు చేసింది పెద్ద జీరో. ఇరిగేషన్‌లో ఖర్చు చెయ్యలేదు. 10 శాతం కమిషన్ క్రింద రు. 17 వందల కోట్లు మొబిలైజేషన్ అడ్వాన్స్ తీసుకోడానికి చూపి, రు. 4,002 కోట్లు ఖర్చు పెట్టారని చెప్పారు. అది కూడా చూసుకోవలసిన అవసరం ఉంది. లా అండ్ ఆర్డర్, సోషల్ సెక్టార్, ఇన్‌ఫ్రాస్ట్రక్చర్ అన్ని రంగాలలో కూడా ఈ ప్రభుత్వం ఫెయిల్యూర్ అయింది.

ఉంటే ఒకటే ఒకటి ఉంది. సునామీ చూశాము. పొలిటికల్ సునామీ కోసం ఎదురుచూస్తున్నాము. ఇండియా ప్లేట్స్, బర్మా ప్లేట్స్ ఢీకొనడం వల్ల సునామీ వచ్చింది. రాజశేఖర రెడ్డిగారి ప్లేట్స్, యాంటీ రాజశేఖరరెడ్డిగారి ప్లేట్స్ కదులుతున్నాయి. ఎప్పుడు ఢీకొంటాయో తెలీదు. ఢీకొంటే పొలిటికల్ సునామీ వస్తుంది. ఈ రాష్ట్రం ఏ విధంగా ముందుకు పోతోందనేది అర్థం చేసుకోవాలని తెలియచేస్తూ, నాకీ అవకాశం ఇచ్చినందుకు ధన్యవాదాలతో సెలవు తీసుకుంటున్నాను.

మిస్టర్ స్పీకర్ః టీ బ్రేక్ కొరకు సభను 10 నిమిషాల పాటు వాయిదా వేస్తున్నాను.

( సభ ఉదయం గం. 11.30 నిమిషములకు టీబ్రేక్‌కు గాను వాయిదా పడింది.)

(టీ విరామనంతరం సభ తిరిగి ఉదయం 11 గం .47 ని.లకు ప్రారంభమయింది.)
(గౌరవ సభాపతి  అధ్యక్షస్థానంలో ఉన్నారు )

MR. SPEAKER: I am to announce to the House that a Working Lunch has been arranged at 1.00 P.M for the Members in the inner lobby of the Assembly Hall and for the Press behind the Committee Hall No. (1) of the Assembly Hall. All the Members and the Press are requested to participate in the Working Lunch. Now, Dr. G. Chinna Reddy.

డా. జి. చిన్నారెడ్డి : అధ్యక్షా, గౌరవ ఆర్థిక శాఖామాత్యులు శ్రీ రోశయ్యగారు పోయిన నెల 18వ తారీఖునాడు ఈ సభలో ప్రవేశపెట్టినవంటి 2005-06 సంవత్సరం బడ్జెట్‌పై మాట్లడటానికి నాకు అవకాశం కల్పించినందుకు మీకు మొట్టమొదటగా నా కృతజ్ఞతలు తెలియచేస్తున్నాను.

అధ్యక్షా, ఈ బడ్జెట్‌ను ప్రవేశపెట్టడంలో గౌరవనీయులైన రోశయ్యగారికి ఒక ప్రత్యేకత ఉంది. ఈ రాష్ట్ర శాసనసభలో అత్యధికంగా బడ్జెట్ ప్రవేశపెట్టిన వ్యక్తుల్లో శ్రీ బ్రహ్మానందరెడ్డిగారు మొట్టమొదటివారు. ఒక ఆరు పర్యాయాలు ఆర్థికశాఖామాత్యులుగా మరియు ముఖ్యమంత్రిగా ఉంటూనే, ఆర్థిక శాఖ పదవిని కూడా నిర్వహిస్తూ, మరో మూడు పర్యాయాలు, ఆ విధంగా మొత్తం తొమ్మిదిసార్లు ఈ ఆంధ్రప్రదేశ్ శాసనసభలో ఎక్కువసార్లు బడ్జెట్ ప్రవేశపెట్టిన వ్యక్తిగా ఆయన మొదటిస్థానం వహిస్తే, అయిదుమార్లు ఈ రాష్ట్ర శాసనసభలో బడ్జెట్ ప్రవేశపెట్టిన వ్యక్తిగా గౌరవనీయులైన రోశయ్యగారు ఈనాడు రెండవ స్థానంలో నిలుస్తారు.

ఉ.11.50

రాబోయే మిగతా 3 సంవత్సరాలూ కూడా వారే బడ్జెటును ప్రవేశపెట్టాలని బ్రహ్మానంద రెడ్డి గారి కన్నా ఇంకా ఒక్క సంవత్సరం మాత్రమే వారు తక్కువ ఉంటారు కాబట్టి ఆ రికార్డును కూడా అధిగమించడానికి, ఆ తర్వాత వచ్చే ఎన్నికలలో కూడా కాంగ్రెసు పార్టీ గెలవాలని, మళ్లీ వారు ఆర్థిక శాఖా మంత్రిగా రికార్డు బ్రేక్ చేయాలని కోరుకుంటున్నాను.

అధ్యక్షా, ఈ బడ్జెటు అనే పదం ఏ విధంగా వచ్చిందంటే, బ్రిటిష్ పార్లమెంటులో అప్పటి ప్రధాని మిస్టర్ వాల్‌పోల్ ఆర్థిక శాఖను కూడా నిర్వహిస్తూ ప్రతి సంవత్సరం బడ్జెటును ప్రవేశపెట్టేవారు. వారు పార్లమెంటుకు బడ్జెటును ప్రవేశపెట్టడానికి వచ్చినపుడు ముఖ్యంగా అపోజిషన్ పార్టీల ఎంపీలు వీరిని 'బొగోటా' 'బొగోటా' అని

పిలుస్తూ నినాదాలు చేసే వారు. ' బొగోటా' అంటే అది ఒక ఫ్రెంచి పదం. లెదర్ బ్యాగ్ అని దాని అర్థం. ఈయన లెదర్ బ్యాగ్‌లో కాగితాలు తెచ్చేవాడని, టాక్సులు వేసే వాడని వాళ్లు అలా పిలిచే వారు. అదే బొగోటాకు ఈ రోజు కరప్ట్ అనే వర్డ్ బడ్జెట్. బడ్జెట్ అనేది, it is on annual financial statement of receipts and expenditure. బడ్జెట్ అనేది కేవలం ఆదాయ వ్యయ పట్టికో లేక కేటాయింపులో అని మాత్రమే కాదు. వర్ధమాన దేశాలలో సామాజిక ఆర్థిక అభ్యున్నతిని సాధించడానికి సమతౌల్యమైన ప్రగతిని అందుకోవడానికి బడ్జెట్ ఉపకరించేదిగా దోహద పడుతుందని గౌరవ ఆర్థిక మంత్రి రోశయ్య గారు తమ ప్రసంగంలో చెప్పారు.

మన భారతీయుడు, ఈ మధ్యనే ఆర్థిక శాస్త్రంలో నోబుల్ బహుమతిని పొందిన వాడా ప్రొఫెసర్ అమర్త్యసేన్ చెప్పిన అర్థం ఏమిటంటే, ఇది అంకెల గారడీ కాదని, కరువు, పేదరికం, బాల కార్మికులు, స్త్రీపురుషుల మధ్య వివక్షతను తొలగించేది, భూ సంస్కరణలను అమలు చేయడానికి, విద్య, వైద్యం అన్ని విధాలుగా ప్రజలందరికీ కల్పించాలనే అంశాన్ని శాస్త్రీయంగా అధ్యయనం చేసి, ఆ శాస్త్రానికి మానవత్వ భావాన్ని జోడించిన గొప్ప వ్యక్తి అమర్త్య సేన్. బడ్జెట్ అంటే కాగితాలు, కూడికలు తీసివేతలు, అని తప్పుగా అనుకున్నాం. వీటికి మానవతా దృక్పథాన్ని జోడించాలి. ముఖ్యంగా భారతదేశం వంటి పేద దేశాలలో సభకు సమర్పించిన అంకెలు మానవతా దృక్పథాన్ని అలవరచుకుని, పేదల బాగోగులు చూడటానికి ఉపయోగించాలని చెప్పడం జరిగింది.

కేవలం 5 సార్లు బడ్జెట్ ప్రసంగం చేయడం రోశయ్య గారికి ఒక రికార్డు మాత్రమే కాదు, మొదటిసారిగా ఆంధ్రప్రదేశ్‌లో రూ.50 వేల కోట్లు దాటిన బడ్జెట్ ఇది. మొదటి సారిగా వారీ విధంగా బడ్జెటును ప్రజెంట్ చేశారు. ఈ సంవత్సరం అది రూ.55,331 కోట్లు. పోయిన సంవత్సరం కూడ రూ.50 వేల కోట్లు దాటిన బడ్జెట్టే కాని రివైజ్డ్ ఎస్టిమేట్స్‌లో రూ.49 కోట్ల వరకూ మిగిలిపోయింది. ఈ సంవత్సరం మరో గొప్ప విశేషమేమిటంటే, అదనంగా టాక్సులు వేయలేదు. నిన్న కేంద్ర ప్రభుత్వంలో ఆర్థిక శాఖా మంత్రి చిదంబరం గారు బడ్జెటును ప్రవేశ పెడతారంటే అన్ని పత్రికలలో వ్యాసాలెన్నో వచ్చాయి. ప్రతి ఒక్కరూ ఎదురు చూశారు, దేని మీద టాక్సు పెరుగుతుంది, దేని మీద తగ్గుతుంది అని. ఏ విధంగా ఉండబోతోంది అని. కాని మన బడ్జెటులో చాలా సంవత్సరాలుగా కొత్తగా టాక్సులు వేయకపోవడం ఆనవాయితీగా వస్తోంది. ఆ విధంగా టాక్సు లేని బడ్జెటును సమర్పించడం జరిగింది. ఇంకా కొత్త విషయం ఏమిటంటే, మొదటిసారిగా బడ్జెటులో 'వ్యాట్'ను ప్రవేశ పెడుతున్నారు. గౌరవ ఆర్థిక శాఖ మంత్రి రోశయ్య గారు చెప్పినట్లు ఏప్రిల్ 1 నుంచి ఈ వ్యాట్ సిస్టం మనకు రాబోతోందని సవినయంగా మనవి చేసుకుంటున్నాను. గత ప్రభుత్వం మాదిరిగా కాకుండా మనం దాదాపు తొమ్మిదిన్నర నెలల పాటు అధికారంలో ఉండి, ప్రభుత్వం ఒక్క నయా పైసా కూడా 'వేస్ అండ్ మీన్స్' ద్వారా తీసుకోకుండ చేసి నడిపించగల్గారు. కాని గత ప్రభుత్వం రూ.6 వేల కోట్లు పైగా వేస్ అండ్ మీన్స్ ద్వారా డబ్బు తీసుకొని, ప్రభుత్వాన్ని నడిపించారు. కాని రోశయ్య గారు ఒక్క నయా పైసా కూడా తీసుకోకుండా తొమ్మిదిన్నర నెలలు నడిపించారు. అదే విధంగా రెవెన్యూ డెఫిసిట్ కూడా చాలా బాగా తగ్గించారు. గతంతో పోల్చుకుంటే బడ్జెటులో చాగా తగ్గించారు. ఈ మాదిరిగా తగ్గిస్తూ పోతే మనకు ప్లానింగ్ కమిషన్ వారు ఇచ్చిన ఆదేశాలను పాటించినట్లవుతుంది. వారు 2002 నుంచి 2008 వరకూ రెవెన్యూ డెఫిసిట్ ను తగ్గించాలని చెప్పారు. అది తప్పకుండా జరుగుతుందనే ఆశాభావం వ్యక్తం చేస్తున్నాను. మనమూ, కర్ణాటక రాష్ట్రం ఈ జీరో డెఫిసిట్ వుండే విధంగా ముందుకు పోతున్నాము. అందరూ ఒప్పుకుంటున్నారు. ఈనాడు ఎసెట్, లయబిలిటీ రేషియో చూసుకుంటే కూడా గతంలో ప్రభుత్వం దాదాపు రూ.46 వేల కోట్లు ప్రపంచ బ్యాంకు నుంచి అప్పు తీసుకురావడం జరిగింది. ఎసెట్, లయబిలిటీ రేషియో చూస్తే మనకు ఎసెట్

63 శాతం తీసుకున్నా లయబిలిటీ 100 శాతం మిగిలిపోయింది. 63 : 100 ఉంది. గతంలో మనం ఇంతకు ముందు ప్రభుత్వం నడిపినప్పుడు కూడా ఆనాడు తీసుకున్న అప్పులు, ఎసెట్స్ తీసుకుంటే 101 శాతం ఎసెట్స్ ఉంటే 100 శాతం లయబిలిటీ ఆనాడుంది. అందుకనే ఈ సంవత్సరం రోశయ్య గారు సభకు సమర్పించిన బడ్జెటు కూడా చాలా పెద్ద ఎత్తున ఎసెట్ క్రియేటింగ్‌గా, ప్రొడక్టివ్ ఇన్‌వెస్టుమెంట్ ఓరియెంటెడ్‌గా ఉందని మనవి చేస్తున్నాను. ఒకసారి పూర్వ పరిస్థితులను గమనించాలి. 1947లో మనకు స్వతంత్రం వస్తే ఆనాడు దేశం పరిస్థితి ఏ విధంగా ఉంది? కేవలం 15 – 16 శాతం అక్షరాస్యతా శాతం ఉంది. దాదాపు 5 లక్షల 87 వేల గ్రామాలుంటే విద్యుచ్ఛక్తి దేశం మొత్తం మీద ఉత్పత్తి కేవలం 1400 మెగావాట్లు. ఎం దుకు చెబుతున్నానుంటే, ఇంత తక్కువ ఉత్పత్తిలో అన్ని గ్రామాలకు కరెంటు ఇవ్వలేకపోయాం. చాలా తక్కువ ఉండేది. ఆ రోజు బ్రిటిష్ వారు ఏర్పాటు చేసిన రైల్వే సిస్టం, పోస్టాఫీసు సిస్టం, కేవలం 1 లేక 2 లక్షల గ్రామాలకు మాత్రమే టెలిఫోన్ సౌకర్యం ఆ రోజు ఉండేది.

మనకు దాదాపు 80 నుంచి 85 శాతం ప్రజల ప్రధాన వృత్తి వ్యవసాయం. ఒక అదృష్టం ఏమిటంటే, మనకు మొత్తం భూమిలో 55 శాతం భూమి వ్యవసాయానికి అనుకూలంగా ఉంది. ప్రపంచం యావరేజ్ చూస్తే కేవలం 11 శాతం పొలం మాత్రమే భూభాగంలో వ్యవసాయానికి అనుకూలంగా ఉంది. ఇంత మంచి అగ్రో క్లైమాటిక్ కండిషన్సు ఉన్న దేశం మనది. ఎన్నో జీవ నదులు పొంగి పొరలు తున్నాయి. అటువంటి దేశానికి మొట్ట మొదటిసారిగా ప్రధాని జవహర్లాల్ నెహ్రూ ప్రమాణ స్వీకారం చేసేక, వ్యవసాయం పైన, పరిశ్రమల పైన పెద్ద ఎత్తున ప్రగతి సాధించగలిగారు. ముఖ్యంగా వ్యవసాయ రంగంలో ఒకనాడు తిండి గింజల కోసం ఇతర దేశాల మీద ఆధారపడితే, శ్రీమతి ఇందిరా గాంధీ గారు ప్రధానమంత్రి అయిన తర్వాత 1960 దశకంలో మనం స్వయం సమృద్ధి సాధించడం జరిగింది. ఎన్ని కరువులు కాటకాలూ వచ్చినప్పటికీ ఇతర దేశాల మీద ఆధారపడకుండా ధాన్యాన్ని ఎగుమతి చేసుకునే పరిస్థితికి తెచ్చారు. ముఖ్యంగా 1947 నుంచి 1991 వరకూ కేంద్ర ప్రభుత్వం టోటల్‌గా సెంట్రలైజ్డ్ ప్లానింగ్ మీద ఎక్కువ ఆధారపడింది. ఒక బిహెచ్ ఇల్ ఫ్యాక్టరీ పెట్టాల న్నా, ఒక ఇసిఐఎల్ ఫ్యాక్టరీ పెట్టాలన్నా, ఒక ఆర్డినెన్సు ఫ్యాక్టరీ తేవాలన్నా, శ్రీశైలం, నాగార్జునసాగరు, భాక్రానంగల్ వంటి ప్రాజెక్టులు కట్టాలన్నా ప్లానింగ్ కమిషన్ నిర్ణయించేది. దేశంలో అన్ని ప్రాంతాలూ సమానంగా అభివృద్ధి జరగాలనే ఉదేశ్యంతో వారు కేరళలో ఒక ఫ్యాక్టరి కడితే, మరొకటి ఏ ఉత్తర భారతదేశంలో కట్టేవారు. పశ్చిమాన గుజరాత్‌లో ఒక ఫ్యాక్టరీ కడితే ఈశాన్యంలో ఏ అస్సాంలోనో, మేఘాలయ లోనో కట్టాలని తలపోసేవారు. ఆ విధంగా యూనిఫారంగా, ఆల్‌రౌండ్ డెవలప్‌మెంట్ దేశవ్యాప్తంగా రావాలని ప్లానింగ్ కమిషనుతో ప్రభుత్వాలు పెద్ద ఎత్తున కృషి చేసిన మాట వాస్తవం అని మనవి చేస్తున్నాను. కాని 1991లో లిబరలైజేషను, గ్లోబలైజేషను ఇవన్నీ కూడా అపాదించుకుని, అంగీకరించినప్పటి నుంచి రాష్ట్ర ప్రభుత్వాల యొక్క ప్రాధాన్యతలు పెరిగాయి. 1947 నుంచి 1991 వరకూ దాదాపు ప్లానింగ్ కమిషన్ గాని, కేంద్ర ప్రభుత్వం గాని చేసిన సూచనలను పాటించి మనకున్న చిన్న చిన్న అవసరాలను తీర్చుకునేవాళ్లం. కాని 1991 తర్వాత మన ప్రాధాన్యతలు పూర్తిగా మారిపోయాయి. రాష్ట్రాలకు స్వేచ్ఛ వచ్చింది. ఏం చేసినప్పటికీ లిబరలైజేషను పేరుతో ఫారెన్ ఇన్వెస్టిమెంట్ పేరుతో మనమే ప్లానింగ్ చేసుకునే పరిస్థితి మనకు వచ్చింది.
మ. 12.00

1991 తర్వాత 1994లో ఈ రాష్ట్రంలో తెలుగుదేశం అధికారంలోకి రావడం జరిగింది. 1995లో చంద్రబాబు నాయుడు గారు ముఖ్యమంత్రిగా ప్రమాణ స్వీకారం చేశారు. దాని తర్వాత 2004 వరకూ 9 సంవత్సరాలు వారు ముఖ్యమంత్రిగా ఉన్నారు. ఈ రాష్ట్రంలో ప్రధాన వృత్తి అయిన వ్యవసాయాన్ని , నీటి

పారుదల రంగాన్ని , విద్యుత్ రంగాన్ని పూర్తిగా విస్మరించారు. ప్రణాళిక మొత్తం వారి చేతిలో ఉండేది. ముఖ్యమంత్రి గాని, ఆర్థిక శాఖా మంత్రి గానిఈ రంగాలను విస్మరించేరు. కేవలం ఐటి అనో, బిటి అనో, టూరిజం అనో, అవుట్‌సోర్సింగ్ అనో ఆంధ్రప్రదేశ్‌ను ఒక పెద్ద షో కేస్‌గా చూపిస్తూ బంగారంలా ఇక్కడ వెలిగిపోతోందని, మీరందరూ రండి, ఇన్వెస్ట్‌మెంట్ చేయండి అని నినాదా లిస్తూ వారు ముందుకు పోయారు. అందుకనే వారు ఎంచుకున్న ప్రాధాన్యతలు ఏ మాత్రం ఈ రాష్ట్రానికి సరిపోలేదు.

ఈ రోజు రైతులు ఆత్మహత్యలు చేసుకుంటున్నారు. ప్రతి పక్ష సభ్యులు మాట్లాడుతున్నారు, కాంగ్రెసు పార్టీ ప్రభుత్వంలోకి వచ్చింది, రైతు అనుకూల ప్రభుత్వం వచ్చింది, మరి రైతుకు ఒరగబెట్టింది ఏమిటి అన్నారు. రైతులు ఆత్మహత్యలు చేసుకుంటున్నారన్నారు. 9 సంవత్సరాలలో మీరు తీసుకున్న రైతు వ్యతిరేక నిర్ణయాలే ఈ రోజు రైతుల ఆత్మహత్యలకు కారణం అని మనవి చేస్తున్నాను. మీరు ఆ 9 సంవత్సరాలలో ఎంచుకున్న ప్రాధాన్యతల్ని బట్టి ఇదేదో బయటి వారు ఖర్చు చేస్తున్నట్లు మీరు రూ.46 వేల కోట్లు అప్పు తీసుకున్నారు. అధ్యక్షా, నేను తమరి ద్వారా గౌరవ రోశయ్య గారిని కోరుతున్నాను. దయచేసి వారు చేసిన అప్పు రూ.46 వేల కోట్లు పై ఒక శ్వేత పత్రాన్ని ప్రకటించాలని కోరుతున్నాను. ఈ రూ.46 వేల కోట్లు దేనికి ఖర్చు చేశారు? చంద్రబాబు నాయుడు గారు, వారితో ఆనాడున్న మంత్రులు, ఎమ్మెల్యేలు, ఎం.పి.లు కార్యకర్తల ఆస్తులను పెంచుకోవడం కోసం ఈ డబ్బును ఉపయోగించుకున్నారే తప్ప రాష్ట్ర అభివృద్ధికి మాత్రం కాదని మనవి చేస్తున్నాను. ఈ రోజు ఎసెట్ లయబిలిటీ తీసుకున్నప్పటికీ రెవెన్యూ డెఫిసిట్ ఒకసారి చూడండి. ఆంధ్రప్రదేశ్ రాష్ట్రం 1956-57లో ఏర్పడితే మనకు దాదాపు ఇంతకు ముందు గౌరవ రామకృష్ణుడు గారు మాట్లాడుతూ చెప్పేరు, 1989లో మీరు అధికారంలోకి వచ్చారు. 1983లో మొదటిసారిగా కాంగ్రెసు ప్రభుత్వం ఓడిపోవడం జరిగింది. మళ్లీ 1989లో కాంగ్రెసు అధికారంలోకి వచ్చింది. 1994 వరకూ మీరు అధికారంలో ఉన్నారు. మీరు గొప్పలు చెబుతున్నారు. రూ. 232.28 కోట్లు సర్‌ప్లస్‌తో రాష్ట్రాన్ని అప్పజెబితే దానిని నాశనం చేశారంటున్నారు. పదే పదే ఒక్కటంటున్నారు. ఆ ఒక్క సంవత్సరం కాదు పై 4 సంవత్సరాలు చూడండి అంటున్నారు. నేను ఒప్పుకుంటాను, కాదనడం లేదు మైనస్ ఉంది. 1956-57 నుంచి 1993-94 వరకూ ఒకసారి చూడండి. మనం అన్ని సంవత్సరాల సరాసరి చూసినప్పటికీ సర్‌ప్లస్ రూ. 128.44 కోట్లు ఉంది. వాస్తవంగా మనకు 1983 వరకూ చూస్తే దాదాపు 6 సంవత్సరాలు మాత్రమే మైనస్ ఉన్నాం. ఆ మైనస్ కూడా 5.53, 12.42, 7.78, 4.87 ఈ మాదిరిగా రూ. 10 కోట్ల లోపల రెవెన్యూ డెఫిసిట్ ఉంది. 1983లో ఎన్‌టి రామారావు గారు ముఖ్యమంత్రి అయినాక 1983-84లో రెవెన్యూ డెఫిసిట్ రూ.138.58 కోట్లు ఉంది. 1984-85లో రూ.169.04 కోట్లు రెవెన్యూ డెఫిసిట్ ఉంది. 1985-86లో రూ.7.31 కోట్లు రెవెన్యూ డెఫిసిట్ ఉంది. 1986-87లో రూ.128.45 కోట్లు రెవెన్యూ డెఫిసీట్ఉంది. 1987-88 రెవెన్యూ సర్‌ప్లస్ ఉంది. 1988-89 రెవెన్యూ సర్‌ప్లస్ ఉంది. అందుకని మీరున్న 7 సంవత్సరాలలో మా 5 సంవత్సరాలు మైనస్ ఉంది. కేవలం 2 సంవత్సరాలు మాత్రమే అది కూడా రూ.33 నుంచి 37 కోట్లు సర్‌ప్లస్ ఉంది. ఆంధ్రప్రదేశ్ ఏర్పడినప్పటి నుంచి ఎక్కువ కాలం కాంగ్రెసు పరిపాలించిన ఈ రాష్ట్రంలో మనం చూస్తే కేవలం ఒక 6 సంవత్సరాలు తప్పిస్తే, మిగిలిన అన్ని సంవత్సరాలలో సర్‌ప్లస్ ఉంది. ఓవరాల్‌గా మీ 7 సంవత్సరాలూ కలుపుకున్నప్పటికీ తర్వాత 1994 వరకూ మా 5 సంవత్సరాలు కలుపుకుంటే రూ.128.44 కోట్లు రెవెన్యూ సర్‌ప్లస్‌తో మీకు అప్పగించాము. అదే కాకుండా ఇప్పటికి కూడా 1994లో మళ్లీ తెలుగుదేశం అధికారంలోకి రావడం జరిగింది. 1995లో చంద్రబాబు నాయుడు గారు ముఖ్యమంత్రి అయ్యారు. ఒక్క సంవత్సరం కూడా రెవెన్యూ సర్‌ప్లస్ లేదు. ప్రతి సంవత్సరం రెవెన్యూ డెఫిసిట్ ఉంది. అది కూడా రూ.727.74 కోట్లు 1994-95లో, అలాగే 1995-96లో రూ.738.79 కోట్లు. 1996-97లో రూ.3,199.05 కోట్లు. ఈ

మాదిరిగా చూస్తే 1997-98లో రూ. 70319 కోట్లు, 1998-99లో రూ.286.05 కోట్లు, 1999-2000లో రూ.1233.25 కోట్లు, 2000-01లో రూ.3,595.12 కోట్లు రెవెన్యూ డెఫిసిట్ ఉంది. మీకు కూడా జ్ఞాపకం ఉండి ఉండాలి. 2000-01లో మనకు చాలా మంచి వర్షాలు కురవడం జరిగింది.

మ.12.10

మనకు ఆ సంవత్సరం పడ్డ వర్షాలే. తరువాత మళ్లీ మంచి వర్షాలు లేవు. బాగా వర్షాలు వచ్చిన ఆ సంవత్సరంవలో కూడా ఈ రాష్ట్రం రు.3,595.12 కోట్ల రెవిన్యూ డెఫిసిట్‌తో నడిచింది. అందుకని, 1994-95 నుంచి 2003-04 వరకూ చూసుకుంటే, రు.21,994.16 కోట్ల రెవిన్యూ డెఫిసిట్ వుంది. మేము మీకు రు.232.28 కోట్ల రెవిన్యూ సర్‌ప్లస్‌తో అప్పగించిన రాష్ట్రాన్ని, 2004వ సంవత్సరంలో కాంగ్రెస్ పార్టీ తిరిగి అధికారంలోకి వచ్చినపుడు రు.21,99.42 కోట్ల రెవిన్యూ డెఫిసిట్‌తో అప్పగించడం జరిగిందనే మాటను ఈ సందర్భంగా నేను మనవి చేస్తున్నాను.

నేను మనవి చేసేదేమంటే, ఈ మాదిరిగా నిర్వాకం చేసిన సందర్భంలో 10 సంవత్సరాలకూ యావరేజ్ తీసుకున్నా కూడా సంవత్సరానికి రు.2,199.42 అవుతుంది. కేవలం ఈ 2 సంవత్సరాలలో, పోయిన సంవత్సరం రోశయ్య గారు బడ్జెట్‌ను ప్రవేశపెట్టడం జరిగింది, ఈ సంవత్సరం కూడా బడ్జెట్‌ను ప్రవేశ పెట్టడం జరిగింది. ఈ 2 సంవత్సరాలలో వున్న డెఫిసిట్ తీసుకున్నా కూడా రు.1431.1 కోట్లు మాత్రమే రెవిన్యూ డెఫిసిట్ వుంటుందనే మాటను కూడా నేను సభ దృష్టికి తీసుకు వస్తున్నాను.

ఈ ప్రకారంగా రెవిన్యూ డెఫిసిట్‌ను తగ్గించుకుంటూ పోతున్నాము. దీని ఉద్దేశ్యమేమిటంటే, మనం బయట నుంచి తెచ్చుకున్న అప్పులను రెవిన్యూ డెఫిసిట్‌ను పూడ్చుడానికి కాకుండా అసెట్ క్రియేషన్‌కు ఉపయోగించాలని. మన గౌరవ ముఖ్యమంత్రి గారు ఈ రాష్ట్రాన్ని హరితాంధ్రప్రదేశ్ చేయాలనే ఉద్దేశ్యంతో వారు పదవీ స్వీకారం చేస్తూనే 26 ప్రాజెక్ట్‌లకు రూపకల్పన చేయడం జరిగింది. దాదాపుగా రు.46000 కోట్లకు బడ్జెట్ ప్రతిపాదనలను తీసుకురావడం జరిగింది. ఆ మాదిరిగా మనం తీసుకొచ్చే ప్రతి నయాపైసా కూడా మనం ప్రజల నుంచి పన్నుల రూపంలో వసూలు చేసే ప్రతి నయాపైసా కూడా వృధా కాకుండా అసెట్ క్రియేషన్ చేయాలన్నదే ఈ ప్రభుత్వ ఆలోచన తప్ప మరొక ఆలోచన లేదనే మాటను ఈ సందర్భంగా నేను మనవి చేస్తున్నాను.

ఆ మాదిరిగా ఆలోచన చేయడం వల్లనే, కేవలం ఈ 2 సంవత్సరాలలో, గతంలో రు.2199.42 కోట్లు వుండే రెవిన్యూ డెఫిసిట్‌ను ఈ రోజు రు.1,431.51 కోట్లకు తగ్గించుకోవడం జరిగింది. మొన్నటి రోజున ప్రతిపక్ష సభ్యులు మాట్లాడుతూ ఈ రాష్ట్ర ప్రభుత్వానికి ఒక దశా, దిశా లేవని, వీరు ఎక్కడకి పోతున్నారో అర్థం కాకుండా పోతోందని పదే పదే చెప్పడం జరిగింది. అందుకనే నేను మనవి చేస్తున్నాను, గణాంకాలను ఒక్కసారి గమనించాల్సిందిగా గౌరవ సభ్యులందరినీ కోరుతున్నాను, ఈ రాష్ట్ర ప్రజలందరినీ కోరుతున్నాను. 9 సంవత్సరాల పాటు మీరు అధికారంలో వున్నపుడు రు.46000 కోట్లు ప్రపంచ బ్యాంకు నుంచి అప్పు

తీసుకొచ్చారు. కేవలం అదే కాకుండా దాదాపుగా రు.1,66,662 కోట్ల ఆదాయం రాష్ట్ర ప్రజల నుంచి టాక్సుల ద్వారా ఈ రాష్ట్ర ప్రభుత్వానికి వారి కాలంలో సమకూరింది.

ఆ రకంగా రాష్ట్ర ప్రభుత్వానికి రు.2,12,000 కోట్ల ఆదాయం మీకు అందుబాటులో వున్నా కూడా ఏ మాత్రమూ ప్రొడక్టివ్ ఇన్‌వెస్ట్‌మెంట్ చేయకుండా, ఆంధ్ర ప్రదేశ్ రాష్ట్రాన్ని స్వర్ణాంధ్ర పేరుతో రుణాంధ్రగా, ఆత్మహత్యల ఆంధ్ర ప్రదేశ్‌గా మిగిల్చిపోయారు. వ్యవసాయ రంగాన్ని కాని, నీటి పారుదల రంగాన్ని కాని పూర్తిగా నిర్లక్ష్యం చేయడం వల్ల, ఈ ప్రభుత్వం 9 మాసాల క్రితం పగ్గాలు చేపట్టినా ఇంకా ఒక దారికి రాని పరిస్థితిని మనం చూస్తున్నాము. వారు ఈ రాష్ట్రాన్ని ఏ దశలో, ఏ దిశలో ఒదిలిపోయారో ఒక్కసారి గమనించాలని గౌరవ సభ్యులను కోరుతున్నాను. ఈ ప్రభుత్వానికి ఐక నిర్దిష్టమైన దశా వుంది, దిశా వుంది. మాకున్న దిశ అంతా ఈ రాష్ట్రాన్ని హరితాంధ్ర ప్రదేశ్‌గా మార్చాలనే తప్ప మరొకటి కాదని మనవి చేస్తున్నాను. దశ విషయానికొస్తే, ఈ రాష్ట్రానికి ఒక మహర్దశ ఇవ్వాలనే ఆలోచన తప్ప మరొకటి మనకు ప్రధానమైనది కాదనే మాటను కూడా ఈ సందర్భంగా నేను మనవి చేస్తున్నాను.

దాదాపు 70, 75 శాతం మంది ప్రజలు గ్రామీణ ప్రాంతాలలో ఆధారపడి బ్రతుకుతున్నది పూర్తిగా వ్యవసాయం పైనేననే విషయం మనకందరికీ తెలుసు. ప్రత్యక్షంగా కాని, పరోక్షంగా గాని ఎక్కువ శాతం మంది ప్రజలు ఆధారపడి జీవిస్తున్న ఈ వ్యవసాయ రంగానికి పూర్వ వైభవం తీసుకు రావాలనేదే ఈ రాష్ట్ర ప్రభుత్వ ఆలోచన, ఈ ముఖ్యమంత్రి గారి ఆలోచన, మా మంత్రులందరి ఆలోచన. ఈ ప్రభుత్వం వచ్చి కేవలం తొమ్మిదిన్నర మాసాలైంది. ప్రధాన ప్రతిపక్షం వారు ఈ ప్రభుత్వంపై లేనిపోని అపనిందలు వేస్తున్నారంటే, వారికి అధికారం చేజారిపోయిందనే అక్కసును తట్టుకోలేకపోతున్నారు తప్ప మరొకటి కాదనే మాటను ఈ సందర్భంగా నేను మనవి చేస్తున్నాను.

ఈ రోజున వారు వారికి ఏ విధంగా కావాలంటే ఆ విధంగా ప్రభుత్వం పై అభాండాలను వేయడానికి శాసన సభను వాడుకోవాలని చూస్తున్నారు. శాసన సభ బయట కూడా ప్రభుత్వం పైన అభాండాలను వేస్తున్నారు. ముఖ్యమంత్రి గారిని మాటి మాటికీ 'ముఠా నాయకుడ'ని అంటూ, ప్రజలలో వారి పట్ల చెడ్డ అభిప్రాయం కలిగించాలనే ప్రయత్నం చేయడం జరుగుతోంది. వారికి ఆ విధంగా చేయడం కొత్తేమీ కాదు. గతంలో మేము ప్రతిపక్షంలో వున్నపుడు కూడా, ఆ 5 సంవత్సరాల కాలంలో మీ పైన ఇన్ని కేసులు వున్నాయి, మీరు నేర చరితుడు అనే మాటలు పదే పదేచెప్పడానికి ప్రయత్నం చేసారు.

ఎన్నికలలో ప్రజలు తిరస్కరించిన తరువాత, అధికారం కోల్పోయిన తరువాత కూడా 5 సంవత్సరాల పాటు ప్రతిపక్ష పాత్రను సక్రమంగా నిర్వహిద్దాము, ప్రతిపక్షంలో వుండి ప్రభుత్వానికి సహకరిద్దాము, ప్రభుత్వం తప్పులు చేస్తే వాటిని ప్రభుత్వం దృష్టికి తీసుకెళ్లి సరిచేద్దామనే ఆలోచనను వదిలిపెట్టి, ఒక్క వ్యక్తి పైన, అదీ ఈ రాష్ట్ర ముఖ్యమంత్రి గారి పైన, ఎక్కడో రాష్ట్రంలో ఒక ఫాక్షన్ మర్డర్ జరిగితే, ముఖ్యమంత్రి గారికీ, వారి కుమారుడికీ, వారి కుటుంబానికీ సంబంధం వుందని ఆరోపణలు చేస్తూ పోతూ, ఈ రాష్ట్ర ప్రజలలో వారి పట్ల ఒక చెడు అభిప్రాయాన్ని కలిగించడానికి ప్రయత్నం చేస్తున్నారు.

వారు ముఖ్యమంత్రి గారిని ముఠా నాయకుడని అన్నారు, అది సరే. దాదాపుగా ఈ రాష్ట్రానికి గత 10 సంవత్సరాలలో తీసుకొచ్చిన అప్పులు వసూలు చేసిన టాక్సులు రు.2,12,000 కోట్ల మేరకు వున్నాయి.

మనకు వుండే ఆస్థులు, అప్పుల నిష్పత్తి 63 ః 100 గా వుంది. ఆ డబ్బులన్నీ ఎవరు కొల్లగొట్టారంటే వారు కాక మరొకరు కాదు. కాబట్టి చంద్రబాబు నాయుడు గారిని దొంగల ముఠా నాయకుడని, డబ్బులు దోచుకున్న వారికి నాయకుడని అనాలా అని అడుగుతున్నాను. ఈ విధంగా తప్పుడు ఆరోపణలు చేయవద్దని వారిని మరీ మరీ కోరుతున్నాను.

( తెలుగుదేశం సభ్యులచే తీవ్ర అంతరాయం )

శ్రీ కె.కళా వెంకట్రావు (ఉణుకూరు) ః సర్, వారు అన్న మాటలను రికార్డుల నుంచి ఎక్స్‌పంజ్ చేయండి.

MR. SPEAKER : He has not expressed anything wrong.

( తిరిగి అంతరాయం )

But at the same time I would like to request the Members to be restraint. ఏదైనా ఈ హౌజ్‌లో చర్చ జరిగేటపుడు, ఒక ఎక్స్‌ప్రెషన్ వచ్చినపుడు, let us not quote any bad examples. Let us confine to the budget.

డా. జి.చిన్నారెడ్డి ః అధ్యక్షా, నేను వారిని మిమ్మల్ని ఆవిధంగా అనాల్న అని అడిగానే తప్ప మరొకటి కాదు. ప్రతి నిత్యమూ వారికి అదే పని. నేను ఈ రోజు వాస్తవాలు మాట్లాడితే తట్టుకునే పరిస్థితి లేదు. సర్, వారు ఏ స్థాయికి వెళ్లారంటే, నిన్నటి రోజున పరిటాల రవి గారి హత్య పైన 304 క్రింద చర్చ జరుగుతోంటే ముఖ్యమంత్రి గారిపైన, వారి కుటుంబ సభ్యులపైనా వ్యక్తిగతమైన ఆరోపణలు చేసారు. ఆ ఆరోపణలకు ముఖ్యమంత్రి గారు సమాధానం చెప్పుకుంటానంటే, మీరు చెప్పడానికి వీలు లేదని, మీరు చెప్పేటట్లయితే మేము వాకౌట్ చేస్తామని చెప్పే స్థాయిలో ప్రతిపక్ష సభ్యులున్నారు. ప్రశ్నోత్తరాల సమయంలో కూడా ఒక మంత్రి సమాధానం చెబుతూ వుంటే, లీడర్ ఆఫ్ ది హౌజ్‌గా ముఖ్యమంత్రి గారు లేచి ఏ సమయంలోనైనా ఇంటర్‌వీన్ అయి సమాధాం చెప్పడానికి అవకాశం వుంది.

మ.12.20

సొంతగా వారిపై వచ్చిన విమర్శలకు మాట్లాడడానికి అడిగితే వీలు లేదనే స్థాయిలో ఉన్నారు. ఇది చాలా అన్యాయమయిన సంస్కృతి. గౌరవ రామకృష్ణుడుగారు వారి ప్రసంగానికి ముందు చెప్పారు. ముఖ్యమంత్రిగారు మాట్లాడిన ప్రసంగపాఠం మరుసటి రోజు, పేపర్లలో అడ్వైర్‌టైజ్‌మెంట్ మాదిరిగా వస్తుందనీ, దీనికి అనుమతి ఉందాఅనీ, ఖర్చు ఎవరు భరిస్తున్నారనీ అడిగారు. సభా నాయకుడు, ముఖ్యమంత్రిగా నేను వివరణ ఇస్తాను అంటే అడ్డుకునేందుకు తమరి అనుమతి వారికి ఉందా? అధ్యక్షా! అడగడానికి వారికి ఏమి హక్కు ఉంది? ఇప్పటికయినా, ఇంకా నాలుగు సంవత్సరాలు పైన వారు ఆ పాత్ర పోషించాలి, మేము ఈ పాత్ర పోషించాలి. వారు పోషించే వారి పాత్రని సక్రమంగా పోషిస్తే ప్రజలు మెచ్చుకుంటారు. మళ్లీ వారు ఈ స్థానంలోకి రావడానికి అవకాశమందిస్తారు. ఆ మాదిరిగా వారిని ప్రయత్నం చేయమనండి. ఏదో ఆక్కసుతో అడగడం కాదు. ఇలాగే అయితే వారు అక్కడే శాశ్వతంగా ఉంటారని సవినయంగా మనవిచేస్తున్నాను. వ్యక్తిగత ఆరోపణలతో ఒక వ్యక్తిని మనం ముద్ర వేసి, బద్‌నాం చేసి వారిని తీసివేయిస్తే మా పబ్బం గడుస్తుందని అనుకుంటున్నారు. చంద్రబాబునాయుడుగారు ఎంత దూరం

పోయారంటే, కాంగ్రెస్ హై కమాండ్‌కి రాజశేఖర రెడ్డిగారిని మార్చాలని అపీల్ చేశారు. నేను తమ ద్వారా వారిని ఒక్కటే అడగదలచాను. రాజశేఖర్ రెడ్డిగారిని మార్చమని ఎందుకు వారు అడుగుతున్నారు? కాంగ్రెస్ పార్టీ బాగుపడాలనా, కాంగ్రెస్ పార్టీ బాగు పడితే వారికి భవిష్యత్తు ఉండదుకదా? లేకుంటే, చంద్రబాబునాయుడుగారికి కాంగ్రెస్ పార్టీలో చేరే కోర్కె ఉందా? పాత పార్టీలో మళ్లీ ఆయన రావాలనే ప్రయత్నంలో ఉన్నారా? ఈ రోజు వారు చేసే ఆరోపణ హాస్యాస్పదంగా ఉంది. కాంగ్రెస్ పార్టీ హైకమాండ్‌కి, రాజశేఖరరెడ్డిగారిని మార్చమని కోరే స్థాయికి వారు వెళ్లారు. వారి ఉద్దేశ్యం ఏమంటే, ఈ నాయకుడిని మారిస్తే కాంగ్రెస్ పార్టీని అధోగతిపాలు చేయవచ్చుననే తప్ప మరొకటి కాదు. అందుకే వారంతా భయపడి ఇలా మాట్లాడుతున్నారు. ఈ తప్పుడు ఆలోచనలు మానుకోమంటున్నాను. సక్రమంగా వీరి ప్రతిపక్ష పాత్ర నిర్వర్తించమనండి, ప్రజలు మెచ్చుకుంటారు.

శ్రీ వై. రామకృష్ణుడుః చిన్నారెడ్డిగారు మాట్లాడుతూ, రాజశేఖరరెడ్డిగారంటే, తెలుగుదేశం పార్టీకి భయమని అంటున్నారు. రాజశేఖరరెడ్డిగారు లేకపోతే వారి పార్టీలో లీడర్స్ లేరనే అర్ధం వచ్చేటట్లు చెబుతున్నారు. నా క్లారిఫికేషన్ ఏమంటే, రాజశేఖరరెడ్డిగారు బలమైన నాయకులా లేక కాంగ్రెస్ పార్టీ బలమైనదాఅనేది క్లారిఫై చేస్తే బాగుంటుంది.

శ్రీ కె. రోశయ్యః అధ్యక్షా, రాజకీయాల్లో వారి పార్టీ వ్యవహారాల్లో వారి పార్టీ నాయకుడిని పెట్టుకోవడం వారి ఇష్టం. మాకు ఎవ్వరికీ చంద్రబాబునాయుడిని తప్పించి రామకృష్ణుడు ఉండాలనో, దేవేందర్‌గౌడ్ ఉండాలనో ఆప్షన్స్ లేవు. తెలుగుదేశం పార్టీ, తెలుగుదేశం పార్టీ మీ నాయకుడిని ఎవరిని పెట్టుకుంటారు? ఎవరు ఉపయుక్తంగా ఉంటారో వారిని పెట్టుకోమనండి. కాంగ్రెస్ పార్టీకి సంబంధించినంతవరకూ, కాంగ్రెస్ హై కమాండ్ దగ్గరకు వెళ్లడం, అమ్మా, రాజశేఖరరెడ్డి అయితే ఉండేటట్లు లేరు అంటే, ఎవరయినా నవ్విపోతారనే ఆలోచన లేదాఅని రామకృష్ణుడుగారిని తమద్వారా అడుగుతున్నాను. ఇది ఏమి కోర్కె. మరొక రాజకీయ పార్టీలో ఎవరు ఉండాలి, ఏ స్థానంలో ఉండాలని వీరు వెళ్లి అడగడం, వారు మాకు చెప్పడం, వారు చెప్పినట్లు నడుచుకోవడం, ఇది ఏమిటి? అంటే, వారు ఇంకా ఊహలలో నుండి క్రిందకు దిగి వచ్చినట్లు లేరు.

శ్రీ వై. రామకృష్ణుడుః తెలుగుదేశం పార్టీకి సంబంధించినంతవరకూ మా పార్టీ నాయకుడు చంద్రబాబునాయుడుగారే. మాకు ఎవరూ ఆప్షన్స్ లేరని రోశయ్యగారు మాట్లాడుతూ అన్నారు. కానీ అక్కడ ఢిల్లీలో ప్లేట్లు కదులుతున్నాయి. అక్కడ ప్లేట్ల గురించి మాట్లాడడం లేదు. వారి పార్టీకి మేము వెళ్లి చెప్పలేదు. మాకు అన్యాయం జరిగిందని చెప్పాము. కానీ వీరి వారే రాజశేఖరరెడ్డి కంటిన్యూ అయితే ఈ రాష్ట్రం అధోగతిపాలవుతుందని వీరి నాయకులే చెబుతున్నారు. దానికి సమాధానం చెప్పమనండి.

శ్రీ కె. రోశయ్యః మరొకసారి చెబుతున్నాను. మా అంతర్గత విషయాల కోసం వారి అమూల్య సమయాన్ని తెలివితేటలను ఎందుకు వృధా చేసుకుంటారని అంటున్నాను. నిన్న వారే చెప్పారు. ఇక మేము ప్రజలలో వెళతామన్నారు. నాకు అర్ధం కాలేదు. ఇదివరకు వీరు ప్రజలకు దూరంగా ఉన్నారాఅని? ఇక ముందు నుండి ప్రజలలోకి వెళతామన్నారు. వారిని ఎవరూ వద్దనరు. సాయంత్రం పూట ఇక్కడ నుండి రోజూ వెళ్లమనండి, సెలవు రోజుల్లో వెళ్లమనండి, లేదంటే, అసెంబ్లీకి ఖచ్చితంగా రావాలని ఎవరినీ నిర్బంధించడం లేదు.సెలవు పెట్టమనండి, వారి ఇష్టం వచ్చినట్లు ప్రజలలోకి వెళ్లమనండి. నేను ఏమి మాట్లాడుతున్నానంటే, దయచేసి తమ తమ వ్యవహారాలను చక్కదిద్దుకోమనండి. వారి పార్టీ రీజనల్‌పార్టీ. హైకమాండ్, మీడియం

కమాండ్, లో కమాండ్ అంతా వారినే సర్దుకోమనండి. మాకు సంబంధం లేదు. మేము ఎప్పుడూ బహిరంగంగా వారి పార్టీలో కానీ, రహస్యంగా వారి పార్టీలో కానీ ఫలానా వారిని పెట్టుకోండనో, వారిని తప్పించి దేవేందర్‌గౌడ్‌గారిని పెట్టమనో ఎవరికయినా చెప్పామా? మా సంగతి వారికెందుకు? మా సంగతి మేము చూసుకోగలము. తెలివితేటలు మాకూ ఉన్నాయి. 118 సంవత్సరాల చరిత్ర కాంగ్రెస్ పార్టీకి ఉంది. కాంగ్రెస్ పార్టీకి వారు ఇచ్చే సలహాలు అవసరం లేదు. వారి వ్యవహారం వారిని చూసుకోమనండి. మా వ్యవహారం మేము చూసుకుంటాము. ఇక్కడ అందరం కలిసి రాష్ట్ర ప్రజల సౌభాగ్యం కోసం ఆలోచన చేద్దాము. మా బడ్జెట్‌లో లోటు ఉంటే చెప్పడానికి ప్రయత్నం చేశారు, సంతోషం. నాకు అభ్యంతరం లేదు. నేను ఒకే మాట ఆలోచించాను. వారు అనుభవం కలిగినవారు, చదువుకున్నవారు ఇక్కడింత పెట్టారు, అక్కడింత పెట్టారు, దీనిని ఇక్కడ తగ్గించి ఫలానా చోట కలపండి, అడిషనల్‌గా పెట్టండని అంటారనుకొన్నాను. అదేమీ లేకుండా, అది బాగా లేదు, ఇది బాగా లేదు. ఏమీ బాగా లేదుఅని వారు కూర్చున్నారు.

శ్రీ పై. రామకృష్ణుడుః రోశయ్యగారు మా పార్టీకి సలహాలు ఇవ్వవలసిన అవసరం లేదు. మేము బాగా ఉన్నాము. రోశయ్యగారి సలహా తీసుకుంటే రాజకీయ సునామి వస్తుంది. అటువంటి పరిస్థితి వస్తుంది. వారి సలహా అవసరం లేదు. ఇచ్చే సలహా హనుమంతరావుగారికి ఇస్తే సునామిని ఆపుచేయవచ్చు.

డా. జి. చిన్నారెడ్డిః ఈ రోజు రు.58,000 కోట్లకుపైగా బడ్జట్ కేటాయించడం జరిగింది. గౌరవ ఆర్థిక శాఖామాత్యులను కోరేదేమంటే, ఈ డబ్బు విడుదల చేసేప్పుడు క్వార్టర్లీ రిలీజు చేస్తాము. గత ప్రభుత్వ ఆర్థిక నిర్వహణ చూస్తే, మొదటి క్వార్టర్, రెండవ క్వార్టర్, మూడవ క్వార్టర్ రిలీజు చేశేవారు. నాలుగవ క్వార్టర్ ఎప్పుడూ రిలీజు చేసిన పాపాన పోలేదు. ఆ విధంగా చూడాలంటే, వారు గతంలో ఖర్చు పెట్టిన వారి ప్లాన్ అవుట్‌లే చూస్తే 89-90లో ప్లాన్ అవుట్‌లే రు.1300 కోట్లు. మనం అధికారంలో ఉన్నాము. కేటాయించి దానికన్న రు.44 లక్షలు ఎక్కువ ఖర్చు పెట్టాము. 1990-91లో రు.1183 కోట్లు ప్లాన్ అవుట్‌లే అయితే రు.1,465 కోట్లు ఖర్చు పెట్టాము. 1991-92లో రు.1,410 కోట్లు ప్లాన్ అవుట్‌లే అయితే ఖర్చు పెట్టింది రు.1,567.80 కోట్లు. 1993-94లో అంతకన్నా ఎక్కువ ఖర్చు పెట్టడం జరిగింది. 1995-96లో తెలుగుదేశం పార్టీ అధికారంలోకి వచ్చిన తరువాత వారి ప్లాన్ అవుట్‌లే రు.3,159 కోట్లు అయితే ఖర్చు రు.2,569.37 కోట్లు. 1999-2000లో ప్లాన్ అవుట్‌లే రు.5,491.51 కోట్లయితే ఖర్చు రు.4,525 కోట్లు, ఇవి ఈ విధంగా ఉన్నాయి. 2000-01లో ప్లాన్ అవుట్‌లే రు.7,708 కోట్లయితే ఖర్చు రు.6,717 కోట్లు మాత్రమే. ఈ విధంగా కేటాయించుకుంటున్నాము. ఖర్చు చేయడం లేదు. దీనికి ప్రధాన కారణం నాలుగవ క్వార్టర్ రిలీజు చేయకపోవడం, కాబట్టి గౌరవ ఆర్థిక శాఖామాత్యులు ప్రతీ క్వార్టర్ అంటే, 1,2,3,4 అన్నీ కూడా టైమ్‌లో రిలీజు చేయమంటున్నాను. కేటాయించుకున్న డబ్బు ఖర్చు పెట్టకపోతే మనం అనుకున్న అభివృద్ధి సాధించలేము.

మ.12.30

మొత్తం అనుకొన్నటువంటి ఈ ప్రాజెక్టు నిర్మాణాలు సక్రమంగా చేసుకోడానికి అవకాశం ఉంటుందని మనవి చేస్తున్నాను. శాసనసభ సమావేశాలు వర్షాకాలంలోనూ, శీతాకాలంలోనూ జరుగుతూ ఉంటాయి, కాబట్టి ఆ సమావేశాల్లో బడ్జెటుకు సంబంధించిన క్వార్టర్లీ రిలీజ్ మరియు ఎక్స్‌పెండీచర్ చేసిన వివరాలు సభా సమక్షంలో పెడితే బాగుంటుందని సవినయంగా మనవి చేస్తున్నాను. బడ్జెట్ రిలీజ్ చేసిన తరువాత ఎంత ఖర్చౌవుతోందన్న విషయాలు తెలుసుకోడానికి, కొంత మంది నిపుణులతో శాఖల వారీగా కమిటీ వేస్తే

బాగుంటుంది. డిపార్ట్‌మెంట్‌లో రిటైర్డైన వ్యక్తులు, సమాజంలో గుర్తింపు ఉన్న వ్యక్తులతో ఎక్స్‌పెండీచర్‌ని మొనిటర్ చేయడానికి, కమిటి వేస్తే బాగుంటుందని మనవి చేస్తున్నాను.

గత ప్రభుత్వ హయాంలో, రెండు రూపాయలకు కిలో బియ్యం పేరుతో, సంపూర్ణ మద్య నిషేధం పేరుతో హార్స్‌పవర్ రుణం పేరుతో ఆర్థిక ఇబ్బందులను తట్టుకోలేమని అత్యధికంగా పన్నులు వేయడం జరిగింది. దాదాపు పది సంవత్సరాలలో ఒక కోటి 66లక్షల667 వేలు ఆదాయం రావడం జరిగింది. ఈ పది సంవత్సరాల్లో రూ.46వేల కోట్ల అప్పు తీసుకురావడం జరిగింది. వీటిపై శ్వేతపత్రం రిలీజ్ చేస్తే వారు ఏ విధంగా పనిచేశారు, రాష్ట్రాభివృద్ధికి ఎవరు పనిచేస్తున్నారన్న వాస్తవాలు తేటతెల్లమౌతాయి. రాజకీయాల్లో ఉన్నప్పుడు ఉన్నత ప్రమాణాలను నెలకొల్పడానికి ప్రయత్నం చేయాలి. రాష్ట్రంలో అనేక కార్యక్రమాలను గత ప్రభుత్వం చేపట్టింది. జన్మభూమి, నీరు మీరు, ఆదరణ, ముందడుగు, వెనకడుగు, చైతన్యం వంటి కార్యక్రమాలు చేశారు. జన్మభూమి కార్యక్రమంలో రూ.1600 కోట్లు మిస్‌యూజ్ అయినట్లు తెలిసింది. నీరు-మీరు కార్యక్రమంలో రూ. 2500కోట్లు దుర్వినియోగం అయినట్లు తెలిసింది. పనికి ఆహారం పథకంలో రు. 1000 కోట్లు అలాగే వివిధ కార్యక్రమాల గురించి చెప్పుకొంటూ వెళితే, వారు చేసిన దుర్వినియోగం తెలుస్తుంది. ఎన్నికల ముందు కోటి వరాల కార్యక్రమం క్రింద బియ్యం కార్డులు ఇవ్వడం, కార్డులు ఇచ్చిన వారితో నేరుగా ఉత్తర ప్రత్యుత్తరాలు జరపడం జరిగింది. మా ప్రభుత్వాన్ని, తెలుగుదేశం పార్టీని మర్చేపోరాదని ఉత్తరాలు రాసిన సంస్కృతికి శ్రీకారం చుట్టారని తెలియజేస్తున్నాను. ఇంత పెద్ద ఎత్తున డబ్బు అందుబాటులో ఉన్నా రాష్ట్రంలో ప్రధాన రంగాల్లో మాత్రం అభివృద్ధి కనిపించడం లేదు. ఈ డబ్బు ఎక్కడ దుర్వినియోగం జరిగిందో ఆలోచించాలని కోరుతున్నాను. మన ప్రభుత్వం అభివృద్ధి కార్యక్రమాలకు ఖర్చు చేస్తోంది. అందుకని శాఖల వారీగా క్వార్టర్లీ రిలీజెస్ తప్పకుండా చేయాలి. అలాగే ఎక్స్‌పెండీచర్‌ని మానిటర్ చేయడానికి మంచి వ్యక్తులతో ఒక కమిటిని ఏర్పాటు చేస్తే బాగుంటుందని కూడా మనవి చేస్తున్నాను. ఈ ప్రభుత్వం అధికారంలోకి వచ్చి 9 మాసాలైంది. ప్రతిపక్ష నాయకులు, ఈ ప్రభుత్వం ఏమి చేసింది, ఏమి చేసిందని తప్పుడు ప్రచారం చేస్తోంది. 9 సంవత్సరాలు మీరు (తెలుగుదేశం) చేసిన నిర్వాకం 9నెలల్లో మను చేసిన కార్యక్రమాలను చూడండి. ఉచిత విద్యుత్‌పై తొలి సంతకం ముఖ్యమంత్రి గారు చేయడం జరిగింది. రూ. 1200 కోట్ల విద్యుత్ బకాయిలు మాఫీ చేయడం జరిగింది. దీంట్లో అన్ని పార్టీల వారు ఉన్నారు. రూ.1200 కోట్ల బకాయిలు మాఫీ చేయడం వల్ల రైతులు లబ్ది పొందారు. ఉచిత విద్యుత్ ని ఇవ్వడం జరుగుతోంది. కొన్ని కారణాల వల్ల ఈ రోజు ఆర్థికంగా ఎవరైతే బాగా ఉన్నారో, వారికి మాత్రం ఉచిత విద్యుత్ ఇవ్వడం లేదు. పేద వర్గాల వారికి, పేద రైతులకు తప్పకుండా ఉచిత విద్యుత్ ఇవ్వడం జరుగుతుంది. ముఖ్యమంత్రి గారు, ఈ ప్రభుత్వం ఈ విషయంలో గట్టిగా ఉందని తెలియజేస్తున్నాను. రామకృష్ణుడు గారు మాట్లాడుతూ, ఎంత మందికి ఇస్తున్నారో చెప్పమని అన్నారు. నా దగ్గర ఆ సమాచారం ఉంది. మన రాష్ట్రంలో 24లక్షల95వేల 306 విద్యుత్ కనెక్షన్స్ ఉంటే 22లక్షల32వేల405 కనెక్షన్‌కి ఉచిత విద్యుత్ వస్తోంది. అంటే 89.5శాతం అని తెలియజేస్తున్నాను.

( తెలుగుదేశం శాసనసభ్యులు 'ఫాల్స్ ఇన్ఫర్‌మేషన్, 'ఫాల్స్ ఇన్ఫర్‌మేషన్,' అని నినాదాలు చేశారు.)

ఈ రోజు కార్పోరేటు గానీ, ఇన్‌కం ట్యాక్స్ అసెసీ గానీ 46వేల995 మంది ఉన్నారు. అలాగే ఎవరైతే వెట్ ల్యాండ్ ఫార్మర్స్ ల్యాండ్ హోల్డింగ్స్ 2.5 కంటే ఎక్కువ ఉన్న కనెక్షన్స్ 1లక్ష27వేల774 ఉన్నాయి. అలాగే మెట్ట ప్రాంత రైతులు ఉన్నారో మూడు ఎకరాల కంటే ఎక్కువ ఉన్నాయో, అటువంటి రైతులు 55,512 మంది ఉన్నారు. వీరందర్ని కలుపుకొంటే, లేటెస్ట్‌గా 2005-06 వరకు 2లక్షల62వేల901 కనెక్షన్స్‌కి మాత్రమే వీరు

కేవలం 10.5శాతమని తెలియజేస్తున్నాను. 89.5 శాతం మందికి ఈ ప్రభుత్వం ఉచిత విద్యుత్ ఇస్తున్నదని తెలియజేస్తున్నాను. ఇన్‌కం ట్యాక్స్ అసెసీలు, రెండున్నర ఎకరాల బెట్ ల్యాండ్ రైతు డ్రై ల్యాండ్‌లో మూడు కనెక్షన్స్ కంటే ఎక్కువ ఉన్న రైతులను మినహాయించడం జరిగింది. ప్రతిపక్ష పార్టీలు ఉచిత విద్యుత్ పోయింది, పోయింది అని గగ్గోలు పెడుతున్నారు. వాస్తవ ఫిగర్స్ అందరికి తెలుసు. ప్రభుత్వాన్ని బద్‌నామ్ చేయాలని అనుకొంటున్నారు. పేద రైతాంగానికి, ఉచిత విద్యుత్ ఇవ్వడానికి కట్టుబడి ఉంది. రాబోయే నాలుగైదు సంవత్సరాల్లో రూ.46వేల కోట్లతో 26 ప్రాజెక్టులను నిర్మించాలని ప్రభుత్వం తలపెట్టడం జరిగింది. గత ప్రభుతం ఏమి చేసిందో ఒకసారి జ్ఞాపకం చేసుకొంటే, ఎన్నికలు వస్తున్నాయంటే ప్రాజెక్టులకు శంకుస్థాపన చేశారు. పోవడానికి దారి లేకపోయినా, భూమి పూజ చేయడానికి పూజారిని హెలీక్యాప్టర్‌లో తీసుకు వెళ్లి మరీ శంకుస్థాపనలు చేశారు. వీరికి ఎన్నికలప్పుడే శంకుస్థాపనలు గుర్తుకు వస్తాయి. ఎన్నికలైపోయిన తరువాత ఈ ప్రాజెక్టుల గురించే మాట్లాడరు. రాజశేఖరరెడ్డి గారి నాయకత్వంలో మా పార్టీ అధికారంలోకి వచ్చిన తరువాత, రూ.46వేల కోట్లు ఖర్చు చేసి, ప్రాజెక్టులు కడతామని చెప్పారు. అంత డబ్బు ఎక్కడ నుండి వస్తుందా అని మేము అనుకొన్నాము. బాగా కరువు పీడిత ప్రాంతమైన మహబూబ్ నగర్ జిల్లా నాది. నాకు 50 సంవత్సరాలు. మా జిల్లాలొ గత 50 సంవత్సరాల నుండి భీమ, కల్వకుర్తి, నెట్టంపాడు, కోయిల్‌సాగర్, ఆర్.డి.ఎస్. ల నుండి ఒక్క ఎకరానికి నీరిచ్చిన పాపాన పోలేదు. కేవలం ఎన్నికల సమయంలోనే భీమ,నెట్టెంపాడు, సంగంబండ తదితరాలకు విడగొట్టి ఎమ్.ఎల్.ఏ.తో భూమి పూజ చేయించారు. ఎన్నికలప్పుడు ప్రజలను మభ్య పెడుతున్నారు. తాత్కాలిక కార్యక్రమాలను చేస్తున్నారు.

మ. 12.40

అధ్యక్షా, ఈ రోజు రాజశేఖర్ రెడ్డి గారికి 5 సంవత్సరాల సమయం అవసరం లేదు. అయినా ఈ రాష్ట్ర రైతాంగానికి కావలసింది, ముఖ్యంగా కరువు ప్రాంతాలలో, మెట్ట ప్రాంతాలలో ఎక్కడైతే నదులు ఉన్నాయో, ఎక్కడయితే నీరు ఉందో అది ఆ రైతాంగానికి అందించలాలన్న సదుద్దేశ్యంతో చాలా కష్టతరమైన పని అయినా కూడా రూ. 46 వేల కోట్ల 26 ప్రాజెక్టులకు రూపకల్పన చేసి దాదాపు అన్ని ప్రాజెక్టులకు శంకుస్థాపన చేశారు. మీరు ఎనో అడ్డంకులు కల్పించారు. హైకోర్టు, సుప్రీం కోర్టు అంటూ అడ్డంకులు కల్పించారు. అయినా ఈ ప్రాజెక్టులను పూర్తి చేయడమే మా లక్ష్యం ఈ రాష్ట్రంలో ఉన్నటువంటి సాగు భూమిని అదనంగా 65 లక్షల ఎకరాల భూమికి సాగు నీరు అందించాలి., అలాగే సాగు నీరు అందక స్థిరీకరణ కావాల్సిన వాటికి నీరు అందించి స్థిరీకరణ కావించాలన్నదీ మా ప్రయత్నం . నీరు అందించాలి. ఇంకా 35 లక్షల ఎకరాల భూమిని అదనంగా సాగులోకి తీసుకు రావాలని అన్న విధంగా ఈ ప్రభుత్వం ముందుకు పోతున్నది. ఇది గొప్ప ప్రయత్నం కాదా అని అడుగుతున్నాను. ఈరోజు ఇందిరా ప్రభ పేరుతో దాదాపుగా మూడు లక్షల ఎకరాలకు రాష్ట్ర వ్యాప్తంగా రూ. 500 కోట్లు ఖర్చు పెట్టి, గతంలో , స్వాతంత్ర్యం వచ్చినప్పటి నుంచి ఈ నాటి వరకూ పేద హరిజన, గిరిజనులకు, వెనుకబడిన వర్గాల వారికి ప్రభుత్వం పొలాలు ఇవ్వడం జరిగింది. అవన్నీ సాగుకు అనుకూలంగా లేవు. పేదలు పెట్టుబడి పెట్ట లేరు . అలాంటి వాటిని సాగుకు అనుకూలంగా చేసేందుకు ఒక కార్యక్రమాన్ని తీసుకోవడం జరిగిందని తెలియజేస్తున్నాను. ప్రతి చోటా ఈ కార్యక్రమం మొదలైందని మనవి చేస్తున్నాను.

ఈ నాడు యువతరానికి ఉద్యోగాలు ఎక్కడ ఎక్కడ ఉన్నాయని అందరూ అంటున్నారు, లేవని అంటున్నారు. ఒకసారి అవతల కూర్చున్న సభ్యులను అడుగుతున్నాను. మీ గుండె పైన చేయి వేసుకుని మీరు చెప్పండి. మీరు ప్రభుత్వంలో ఉన్న 9 సంవత్సరాలలో ఎన్ని ఖాళీలను భర్తీ చేశారు, భర్తీ

చేసేందుకు అవకాశం ఉన్నా కూడా ఆ ఉద్యోగాలను ఎందుకు భర్తీ చేయలేదని అడుగుతున్నాను. మేము మీకు ప్రభుత్వాన్ని అప్పచెప్పినప్పుడు కేవలం 32 లక్షల మంది మాత్రమే నిరుద్యోగ యువత ఎంప్లాయ్‌మెంట్ ఎక్చేంజ్‌లలో వారి పేరు నమోదు చేసుకున్నారు. ఈ రోజు మీరు మాకు ప్రభుత్వం అందించేసరికి, మా ప్రభుత్వం వచ్చినప్పుడు ఆ సంఖ్య తగ్గకుండా 35 లక్షలకు పెరిగిందనే మాటను మనవి చేస్తున్నాను. 3 లక్షల మంది నిరుద్యోగ యువత తమ పేర్లను ఎంప్లాయ్‌మెంట్ ఎక్స్ఛేంజ్‌లలో నిరుద్యోగులుగా అదనంగా పేర్లు నమోదు చేసుకున్నారని మనవి చేస్తున్నాను. గ్రూప్ –1, గ్రూప్–2, ఎక్సైజ్ కానిస్టేబుల్స్, హోం గార్డ్స్, పోలీసు కానిస్టేబుల్స్ లేదా టీచర్సు ఉద్యోగాలు గానీ, ఎస్సి, ఎస్టి, బిసి, మైనారటీస్ బ్యాక్ లాగ్ పోస్ట్‌లను గానీ మేము భర్తీ చేసేందుకు ప్రయత్నం చేస్తున్నామని మనవి చేస్తున్నాము. కానీ ప్రభుత్వంలో ఉన్న ఖాళీలతో ఈ నిరుద్యోగం తీరదు. గ్రామీణ ప్రాంతాలలో ఉండే నిరుద్యోగ యువత నిస్పృహకు గురి కాకుండా ఉండాలన్న ఉద్దేశ్యంతో రూ. 321 కోట్లు ఖర్చు పెట్టి రాజీవ్ యువశక్తి పేరుతో దాదాపు లక్షమంది యువకులకు ఉపాధి కల్పించడం కోసం ప్రభుత్వం ప్రయత్నం చేస్తున్నదని మనవి జేస్తున్నాను. రేపు రాబోయే బడ్జెట్‌లో రెట్టింపు చేసి దాదాపు రూ. 642 కోట్లు ప్రభుత్వం కేటాయించడానికి సిద్ధ పడుతున్నదని చెబుతున్నాను. మొన్న జనవరి 26 వ తేదీన గణతంత్ర దినోత్సవం సందర్భంగా లక్షా 55 వేల ఎకరాలు రాష్ట్రవ్యాప్తంగా భూ పంపిణీ చేయడం జరిగింది. ఇది చిన్న విషయమా? ఇవన్నీ కూడా ఆరోజున పట్టాల పంపిణీ కార్యక్రమంలో పట్టాలు పొందిన వ్యక్తి కేవలం పట్టాలు మాత్రమే పంచారని, భూమి పంచలేదని అంటున్నారు. కానీ ఎవరికీ భూమి ముట్టలేదని అంటున్నారు. నిజానికి భూములకు పట్టాలు మాత్రమే పంచుతారు. భూమిని చేతిలో పట్టుకుని తీసుకువచ్చి అందజేయలేము కదా? భూమి అక్కడే ఉంటుంది. దున్నుకునే వాడిదే భూమి అవుతుంది. మన భూమి మనకుంటుంది. అధికారికంగా పట్టాలను మాత్రమే మనం పంచగలం . పట్టా రూపంలో దానిని ఇవ్వడం అవాస్తవం కాదని చెబుతున్నాను. భూమిని పట్టాల రూపంలో వారికి పంచినపుడు భూమికి సంబంధించిన మ్యాప్ తో సహా చేసి ఇచ్చిన ఘనత ఈ ప్రభుత్వానిది అని తెలియజేస్తున్నాను . ఇంకా మిగులు భూమి ఉంటే దానిని రేపు రాబోయే ఆగస్టు 15 వ తేదీన పంచే ప్రయత్నం ఈ ప్రభుత్వం చేస్తుందని మనవి చేస్తున్నాను. ఎవరైనా నాయకుడు ముఖ్యంగా, ముఖ్యమంత్రి గానీ సామాన్యంగా ఎప్పుడు అయితే అవసరం పడుతుందో అప్పుడే ప్రజల మధ్యలోకి పోవడం జరుగుతుంది. కానీ రాజశేఖర రెడ్డి గారు ముఖ్యమంత్రి అయిన తర్వాత ప్రజలకూ, ప్రభుత్వానికీ మధ్య ఏ మాత్రం దూరం ఉండేందుకు వీలు లేదనే విధంగా ప్రజలతో నేరుగా సంబంధం ఉండే ఉద్దేశ్యంతో రాజీవ్ పల్లెబాట పేరుతో 22 జిల్లాల సందర్శన వారు పూర్తి చేయడం జరిగింది. అది గొప్ప కార్యక్రమం కాదా అని అడుగుతున్నాను. అక్కడ వారు వాస్తవంగా ప్రజలు ఇచ్చిన విజ్ఞప్తులు గానీ, దరఖాస్తులు గానీ అమలుకు నోచుకోవడం లేదని ప్రతిపక్షాలు వాపోతున్నాయి. ఈ రోజు ఈ ప్రభుత్వానికి వచ్చిన విజ్ఞప్తులు తీసుకోవడమే కాదు వాటిని అమలు పరచడం జరుగుతోంది. ఇది ఒక లైవ్ కనెక్షన్ అని తెలియజేస్తున్నాను. గతంలో ముఖ్యమంత్రిని కలవడానికి ప్రజలకు చాలా కష్టంగా ఉండేది. నేడు ఒక ఎమ్ఎల్ఏ గానీ , సామాన్య కార్యకర్త గానీ లేక్‌వ్యూ గెస్ట్ హౌస్‌లో ముఖ్యమంత్రి ని నేరుగా కలవాలి అంటే వచ్చిన వారు తమ పేరు అక్కడ నమోదు చేసుకుంటే చాలు ఆయనను కలవడానికి, దరఖాస్తులు ఇచ్చుకునేందుకు అవకాశం ఉంది. అదే విధంగా రాజీవ్ నగర బాటలో ఈపట్టణంలో ఉండే ప్రజలకు మేలైన సౌకర్యాలను కల్పించేందుకు గాను ఈ రాజీవ్ నగరి బాట పేరుతో ప్రతి మునిసిపాలిటీకి వెళ్లి చూడటం జరుగుతోంది.

ఫ్లోరైడ్ ఎఫెక్ట్ నల్గొండ జిల్లాలో మనం చూశాము. ఈ రోజు దాని మూలంగా అక్కడ ఉన్న వాళ్లు 10, 20 సంవత్సరాల వయస్సులోనే ముసలి వారిగా వడలి పోయే పరిస్థితి వచ్చింది. కాళ్లు, చేతులు, వంకర్లు

పోతున్నాయి. పళ్లు ఊడి పోయి బాధ పడుతున్నారు. వారికి ఈ బాధల నుంచి తప్పించడానికి గాను రూ. 100 కోట్లు రక్షిత మంచి నీటి సౌకర్యాలు కల్పించడానికి ఖర్చు చేయడం జరిగింది. కేవలం తొమ్మిదిన్నర మాసాల కాలంలో ఈ ప్రభుత్వం చేసిన ఈ కార్యక్రమం మీకు కనపడటం లేదా అని అడుగుతున్నాను. కేవలం ఒక తప్పుడు ప్రచారంతో, ఈ ప్రభుత్వాన్ని అప్రతిష్ట పాలు చేయడవల్ల మీకు ఏమి లాభం వస్తుందో గాని అలాంటి ప్రయత్నం మీరు చేస్తున్నారు తప్ప ఇంకోటి కాదని మనవి చేస్తున్నాను.

ముఖ్యంగా చిన్న విషయం, మహబూబ్‌నగర్ జిల్లా, ప్రకాశం జిల్లా, తూర్పు గోదావరి జిల్లాలలో దాదాపుగా 4 సంవత్సరాలుగా స్వీపర్స్‌కు జీతాలు కూడా ఇవ్వకుండా పోయింది. ఆనాటి ప్రభుత్వం ఈ రోజు ఈ ప్రభుత్వం 44 నెలల స్వీపర్స్ జీతాలకు నిధులు విడుదల చేయడం జరిగింది. కిశోర బాలికల కార్యక్రమం, గ్రామీణ ప్రాంతంలో ఇచ్చేటువంటి ఐసిడిఎస్ బియ్యం 5 , 6 మాసాలుగా ఇవ్వకుండా ఆపి వేశారు. మేము ఈ మధ్యనే వాటిని కూడా రిలీజ్ చేయడం జరిగిందని తెలియజేస్తున్నాను. బాలికా సంరక్షణ పథకం అని గతంలో వారు చాలా గొప్పగా చెప్పుకున్నారు. ఆడపిల్ల పుడితే బాధ పడకండి. ఆడపిల్ల పుట్టిందని మాకు చెబితే ఆ బిడ్డ పేరిట మేము బ్యాంకులో రూ. 5 వేలు డిపాజిట్ చేస్తాము. ఆ పిల్లకు 18 సంవత్సరాలు వచ్చే సరికి అది రూ. ఒక లక్షగా మారుతుంది. అమ్మాయి పెళ్లికి పనికి వస్తుందని అన్నారు. కానీ కోకొల్లలుగా అందుకోసం దరఖాస్తులు వస్తే ఒక్క దానిని కూడా వారు చూడలేదు. ఒక్కరికి కూడా రూ. 5 వేలు బ్యాంకులో వేయలేదని మనవి చేస్తున్నాను. ఈ మధ్య ఈ ప్రభుత్వం కొన్ని వేల మంది బాలికల పేరిట ఈ పథకం కింద డబ్బు విడుదల చేయడం జరిగింది. స్వీపర్స్ జీతాలను ఇవ్వడం, కిశోర్ బాలికా బియ్యం విడుదల చేయడం, బాలికా సంరక్షణ పథకం వంటి కార్యక్రమాలన్నీ ఈ ప్రభుత్వం అమలు చేయడం జరిగిందని మనవి చేస్తున్నాను.

ఈ రాష్ట్రం వ్యవసాయక రాష్ట్రం . వ్యవసాయ రంగం ఈ నాడు పూర్తిగా మరుగున పడిపోయింది. ఒకప్పుడు వ్యవసాయ డిపార్టుమెంట్‌లో పని చేసే అధికారి అంటే చాలా గొప్పగా, గౌరవంగా ఉండేది. ఎందుకంటే ఆయన ఎరువులు, విత్తనాలు, పురుగుల మందులు, స్ప్రేయర్సు ఇచ్చేవాడు. ఈ రోజు గత ప్రభుత్వ హయాంలో చాలా వరకూ వ్యవసాయాధికారులు లేకుండా చేసిన ఘనత వారిదే నని తెలియజేస్తున్నాను. ఈ రోజు దాదాపుగా అగ్రికల్చరల్ ఆఫీసరుల విషయం చూస్తే మనకున్న శాంక్షన్ స్ట్రెంగ్త్ చాలా తక్కువ. 2,112 పోస్టులు ఉంటే, దానిని రీడిప్లాయ్‌మెంట్ పేరుతో ప్రపంచ బ్యాంకు ఆదేశాలకు అనుగుణంగా 1492 గా తగ్గించడం జరిగింది. ఈ విధంగా 620 పోస్టులను తీసి వేయడం జరిగింది. అదే విధంగా అగ్రికల్చర్ ఎక్స్‌టెన్షన్ ఆఫీసర్స్/ సబ్ అసిస్టెంట్ గానీ గతంలో 4,186 ఉంటే రీ డిప్లాయ్‌మెంట్ ద్వారా ఈ రోజు 2,811 గా చేశారు. దాదాపు 1,375 పోస్టులను తీసి వేయడం జరిగింది. వెంటనే దీనిని పునరుద్ధరించాలని , అవసరం అయితే ఇంకా ఎక్కువ చేయాలని కోరుతున్నాను . ఎందుకంటే మన రాష్ట్రంలో ఒక కోటీ 30 లక్షల హెక్టార్స్ పొలం సాగుకు అనుకూలంగా ఉంది. ప్రక్కన ఉన్న మహారాష్ట్ర , కర్ణాటక రాష్ట్రాలలో ఒక 1000 హెక్టార్స్‌కు ఒక ఎక్స్‌టెన్షన్ ఆఫీసరు ఉన్నారు. ఆవిధంగాచూస్తే మన రాష్ట్రంలో ఎక్స్‌టెన్షన్ ఆఫీసర్సు 13 వేల మంది అవసర పడతారు . ఇప్పుడున్న ఆఫీసర్సు ఈ 2,813 మందే కాకుండా మరో 13 వేల మంది ఎక్స్‌టెన్షన్ ఆఫీసర్సును పెంచాలనీ, అప్పుడే వ్యవసాయం కొనసాగుతుందనీ లేకపోతే కష్టమనీ మనవి చేస్తున్నాను. ఈ రోజు ఎమ్‌పిఓలు తీసి వేశామనే మాట చెబుతున్నారు. ఈ ఎమ్‌పిఓలకు ఉన్న విద్యార్హత ఏమిటని నేను అడుగుతున్నాను .

మ.12.50

అగ్రికల్చర్ డిప్లమో ఉన్న వాళ్ల అందరిని మేము తీసుకుంటామని వ్యవసాయ శాఖ మంత్రిగారు పదే, పదే చెప్పడం జరిగింది. కాని 10వ తరగతి పాసైన వాళ్లు, ఇంటర్‌మీడియట్ , డిగ్రీ ఫైల్ అయిన వాళ్లు ఇవాళ వ్యవసాయంతో ఏమి సంబంధం అని నేను అడుగుతున్నాను. వాళ్లను ఎక్కడో గ్రామ సెక్రటరీ, రెవెన్యూ సెక్రటరీగా పెట్టుకోవలసిన వాళ్లను, మీ పార్టీ కార్యకర్తలను తీసుకొచ్చి ఈ డిపార్టుమెంటులో పెట్టి వాళ్ల భారం మోయమని అది కూడా కాంట్రాక్టు సిస్టంపైన వాళ్లను పెట్టి అది కూడా 9 నెలలు అయిపోయిన సందర్భంలో వాళ్లను కొనసాగించాలని ఏమాత్రం కూడా మనకు ఇది ఉపయోగం కాదు. ఈ నాడు మన భారత రాష్ట్రపతి అబ్దుల్ కలామ్‌గారు పదే, పదే చెప్పడం జరుగుతోంది. భారత దేశంలో రెండవ హరిత విప్లవం రావాలని వారు చెప్పడం జరుగుతోంది. ఆ నాడు 1960లో ప్రధాన మంత్రిగా ఇందిరాగాంధీ గారు ఉన్నప్పుడు మొదటి హరిత విప్లవం వచ్చింది. ఈ నాడు రెండవ హరిత విప్లవం రావాలంటే మనకు భూమి పెరిగే అవకాశం లేదు. నీటివనరులు పెరిగే అవకాశం లేదు. పర్ యూనిట్ ప్రొడక్షన్ మాత్రమే పెంచడానికి మనకు అవకాశం వున్నది. ఈరోజు వరి పంట విషయానికి వస్తే మన రాష్ట్రానికి అన్నపూర్ణగా పేరుంది. మన రాష్ట్ర ఈ నాడు కేవలం 2700 కిలోలు ఒక హెక్టారుకు పండిస్తున్నాము. మన ప్రక్కన ఉన్న తమిళనాడులో 3443 కిలోలు ఒక హెక్టారుకు పండించడం జరుగుతుంది. అదనంగా 700 కిలోలు హెక్టారుకు పంట పండించడం జరుగుతుంది పంజాబ్‌లో 3152 కిలోలు ఒక హెక్టారుకు పండించడం జరుగుతుంది. అదే మాదిరిగా చెరకు విషయానికి వస్తే తమిళనాడులో 134 మెట్రిక్ టన్నులు పండిస్తున్నారు. మన రాష్ట్రంలో కేవలం 78 మెట్రిక్ టన్నులు పండించడం జరుగుతుంది. అందుకని ప్రొడక్టవిటి మనం పెంచుకొంటునే రైతుకు లాభం వుంటుంది. ప్రొడక్టవిటిని పెంచుకోనంతవరకు వ్యవసాయం ఏ మాత్రం లాభసాటిగా వుండదు. అయితే మనకు డబ్ల్యుటిఒ ఒప్పందం వచ్చింది. ప్రపంచీకరణ జరిగిందో మన రైతు ఈ రోజుప్రపంచం నుంచి మిగతా దేశాల నుంచి వచ్చే దిగుబడులలో మనం పోటీపడలేకుండా ఉన్నాము. వ్యవసాయానికి పూర్తి స్థాయిలో ప్రభుత్వం అండగా నిలబడి రైతుకు అండగా నిలబడి రైతుకు ధైర్యాన్ని చెప్పి వ్యవసాయానికి కావలసిన అన్ని హంగులు, నీటిపారుదల, ఉచిత విద్యుత్, వ్యవసాయ అధికారులు, మేలైన విత్తనాలు, ఎరువులు, పురుగుల మందులు, గిట్టుబాటు ధర ఇవ్వాలి. ఈ మధ్య పేపర్లో చదువుతున్నాము మిర్చి రైతుకు ధర రావడం లేదు అని పత్తి రైతుకు ధర రావడంలేదని ఇది మాత్రం మన ప్రభుత్వంలో జరగడానికి వీలులేదని నేను మనవిచేస్తున్నాను. మినిమమ్ సపోర్టు ప్రయిస్ గవర్నమెంటు ఆఫ్ ఇండియా మనకు ప్రకటిస్తున్నది. దానికన్నా ఎవరైనా తక్కువ కొనడానికి ప్రయత్నం చేస్తే అవసరం అయితే వాళ్లపైన క్రిమినల్ కేసులు పెట్టడానికి ప్రభుత్వం వెనుకకు పోవద్దు . మినిమమ్ సపోర్టు ప్రయిస్ గిట్టుబాటు ధర కాదు. రైతుకు ఇవ్వవలసిన కనీస ధర . కనీస ధర కన్నా ఎవరు అయినా తక్కువ కొనడానికి ప్రయత్నం చేస్తే వ్యాపారస్థులపైన మనం కేసులు పెట్టడానికి ప్రభుత్వం వెనుకకు పోవద్దు. రైతుకు అండగా నిలబడవలసిన అవసరం వున్నది. రైతు రాజ్యం తీసుకురావలసిన అవసరం వున్నది. హరితాంధ్రప్రదేశ్ రావాలంటే రైతు కష్ట పడితే వస్తుంది. ఆ మాధిరిగా మనకు అధునాతనమైన టెక్నాలాజి కూడా రైతుకు అందించడానికి వ్యవసాయ అధికారులను ఎంత ఎక్కువ వుంటే అంత మంచిది చేసుకోవలసిన అవసరం వున్నది. ఈ రోజు బ్యాంక్ అప్పులు కాకుండా ప్రయివేటు అప్పులు తీసుకున్న రైతులు ఎక్కువగా ఆత్మహత్యలకు పాల్పడుతున్నారు. ఎందుకంటే ప్రకృతి వైపరీత్యాలు వచ్చినప్పుడు పంట నష్టపోయి ప్రయివేటు అప్పులుపైన వడ్డీలు విపరీతంగా కట్టలేక వడ్డీ వ్యాపారస్థులు పేట్టే అవమానాలు తట్టుకోలేక ఈ రోజు రైతు ఆత్మహత్య చేసుకోవడం జరుగుతోంది. వీటిని ఆపడానికి ముఖ్యంగా ఇవాళ కోపరేటివ్ బ్యాంకుల నుంచి జాతీయ బ్యాంక్ నుంచి వీలైనంత ఎక్కువగా పరపతి సౌకర్యం కల్పించవలసిన అవసరం వున్నది. మనం ఖరీఫ్‌కు 7,010 కోట్ల రూపాయలు అంద చేయడం జరిగింది. రబీలోకూడా 4219 కోట్లరూపాయలు మనం

లక్ష్యంగా పెట్టుకోవడం జరిగింది. కేటాయింపులు కూడా ఎక్కువ పెరగవలసిన అవసరం వున్నది.ఈ నాడు తోటల పెంపకం కూడా ఎన్ని ప్రాజెక్టులు కట్టుకున్నా అది మనకు వర్షాలు సరిగా ఉండే సీజన్‌లో మనం అనుకున్న లక్ష్యాన్ని సాధించాలంటే చాలావరకు నీటిని తక్కువగా వాడేటటువంటి పంటలకు పోవలసిన అవసరం వున్నది. తోటలు ప్రాంతాలను ఎంతో పెద్ద ఎత్తున ప్రభుత్వం బలబర్చాల్సిన అవసరం వున్నది. మన రాష్ట్రంలో ఉండవలసిన అడవులు 33 శాతం అయితే 23 శాతం మాత్రమే ఉన్నాయి.దేశంలో తోటలు పెంచడంవలన రెండు విధాలుగా లాభం అవుతుంది. తక్కువ నీరుతో మనం ఎక్కువ పంట తీసుకోడానికి అవకాశం ఉంటుంది. వ్యవసాయం వుంటే రైతుకు ఎక్కువగా ఆదాయం పొందడానికి అవకాశం వుంటుంది . అదే సమయంలో ట్రీ కవరేజ్ ఫారెస్టు ఏరియాలకు కూడా మనం పెంచుకోడానికి అవకాశం వున్నది. తోటలకు కావలసినది బిందు సేద్యం, ఇవి అన్ని 90 శాతం సబ్సిడీ వరకు పోవలసిన అవసరం వున్నది. మనకు కంపెనీలతో అవసరం లేదు. గత ప్రభుత్వానికి కంపెనీల అవసరం పడ్డాయి కాని మనకు కంపెనీలు అవసరం లేదు. కంపెనీలు లేకుండా నేరుగా రైతులు మార్కెటులో పోయి ఈ డ్రిప్పు కొనుక్కొని తన తోటలకి పెట్టుకొనేటటువంటి పరిస్థితి రావాలి. మన ఫీల్డు క్రాపుకు సపోర్టు ప్రయిస్ భారత ప్రభుత్వం ప్రకటికగినట్లు హార్టీ కల్చర్ క్రాపు మద్దతు ధర ప్రభుత్వం ప్రకటించాలి . హార్టీ కల్చర్ క్రాపుకు కనీస మద్దతు ధర ప్రయిత్నించవలసిన అవసరం వున్నది. గౌరవ ముఖ్యముంత్రిగారు ఈ విషయంలో కేంద్ర ప్రభుత్వంతో మాట్లాడి హార్టీ కల్చర్ క్రాపుకు మద్దతు ధర ప్రకటించవలసిందిగా కోరుతున్నాను. ఈ పశు సంవర్ధక శాఖ వ్యవసాయం డిపార్టుమెంటు కన్న అధ్వాన్నంగా వున్నది ఈ పశుసంవర్ధక శాఖ కూడా అంతా కష్టంగా నడుస్తుంది. ఇక్కడ దాదాపుగా 931 వెటర్నరీ పోస్టులు ఖాళీగా ఉన్నాయి. వెటర్నరీ డాక్టర్సు పోస్టులు 609 ఖాళీగా ఉన్నాయి. ఉదాహరణకు మహబూబ్‌నగర్ జిల్లాను తీసుకుంటే 100 వెటర్నరీ డాక్టర్సు పోస్టులలో 40 మంది పనిచేస్తున్నారు, 60పోస్టులు ఖాళీగా ఉన్నాయి. వెటర్నరీ అసిస్టెంటు సర్జిన్ పనిచేస్తావుంటే వెటర్నరీ అసిస్టెంటు సర్జన్ పనిచేసేటటువంటి హాస్పటల్సును పశు పర్యవేక్షిక కేంద్రం అంటాము. దీనికి బడ్జెటు కేవలం సంవత్సరానికి 12 వేల రూపాయలు మాత్రమే. 12 వేల రూపాయలు సంవత్సరం బడ్జెటుతో ఈ పశు కేంద్రాలు నడపడం మాత్రం చాలా కష్టమైన పని. గ్రామీణ పశువైద్యశాలలో కేవలం వెటర్నరీ అసిస్టెంటు లైవ్‌స్టాక్ అసిస్టెంటు కాని జూనియర్ వెటర్నరీ ఆఫీసర్ కాని వుంటే కేవలం 9 వేల రూపాయలు సంవత్సరానికి ఇవ్వడం జరుగుతోంది. ఎప్పుడో 25 సంవత్సరాల క్రితం ఏర్పాటు చేసిన బడ్జెటు. ఈ నాడు పెరిగిన మందుల ధరలు చూసుకుంటే సంవత్సరానికి ఇచ్చే బడ్జెటు ఒక రెండు నెలలకు సరిపోవడం లేదు. ప్రతి నియోజకవర్గం స్థాయిలో వుంటే వెటర్నరీ హాస్పటల్ ఒక అసిస్టెంటు డైరక్టర్ వుంటే ఇక్కడ బడ్జెటు కేవలం 18 వేల రూపాయలు మాత్రమే, ఇక్కడ ఏమాత్రం సరిపోవడం లేదు. పాడి పరిశ్రమపైన, కోళ్ల పరిశ్రమ పైన,గొర్రెల పెంపకంపైన ప్రత్యేకమైనశ్రద్ధ పెట్టాలి. మన రాష్ట్రం కోళ్ల పరిశ్రమలో చాలా ముందు వున్నది. అదే మాదిరిగా గొర్రెల పెంపకంలో రెండవ స్థానంలో ఉన్నాము. దీనికి ముందుకు పోవలసిన అవసరం వున్నది. మత్స్యశాఖ తరుపున కోస్తాలో దాదాపు 900 కిలోమీటర్లు కోస్తా లైను వున్నది. ఈ ప్రాంతంలో ఉండేటటువంటి మత్స్య కారులను పూర్తిగా రక్షించవలసిన అవసరం వున్నది. త్సునామీ బాధితులకు ఇంకా ఎక్కువ సహాయపడి ఆదుకోవలసిన అవసరం వున్నది. నేను గతంలో చెప్పాను 46 వేల కోట్ల రూపాయలుతో 26 ప్రాజెక్టులు 5 సంవత్సరాలలో పూర్తి చేయాలనే లక్ష్యంతో మనం ముందుకు పోతున్నాము. మన రాష్ట్రంలో గోదావరి, కృష్ణా నదులు ఉన్నాయి. కృష్ణా నదిపై కర్నాటక ప్రాంతంలో ఎక్కువ ప్రాజెక్టులు కట్టడం జరిగింది. ముఖ్యంగా ఆల్‌మట్టి డ్యామ్ కట్టిని తరువాత మన పరిస్థితి చాలా గడ్డుగా వున్నది మన రాష్ట్రంలో ఉన్నటువంటి జ్యూరాల, శ్రీశైలం, నాగార్జునసాగర్, ప్రకాశం బ్యారేజి, ఇవి అన్ని కృష్ణా నదిపైన ఆధారపడి ఉన్నాయి. ఆల్‌మట్టి పూర్తి అయిన తరువాత మనకు అగష్టు, సెప్టెంబరు మాసాల తర్వాత నీరు క్రిందకు వస్తున్నది. దానికి ముందు రావడంలేదు. అందుకని ఖరీఫ్

పంట పోతున్నది ఈ ప్రాంతాల్లో మనకు మొదటి పంటగా నీరు గురించి ఎదురు చూడకుండా వర్షాధార పంటలు మొదటి పంటగా వేసుకోవలసిందిగా నేను కోరుతున్నాను. ఒకవేళ నీరు ఆలశ్యంగా వచ్చినా కూడా సెప్టెంబరు, అక్టోబరు వచ్చే రెండవ పంటగా వరికి పోవడానికి అవకాశం వుంటుంది. ఐ.డి. పంటను ముందుగా వేసుకుంటే ఈ రైతులు నష్టపోకుండా రెండు పంటలు తీసుకోడానికి అవకాశం వుంటుంది. ఒకవేళ వర్షాభావ పరిస్థితులో ఉన్న కూడా మనకు ఇరిగేషన్ అవసరం పడితే లేటుగా వచ్చినటువంటి కృష్ణా నది నీరు పారించుకొనడానికి అవకాశం వుంటుంది అనే మాట మనవిచేస్తున్నాను.

మ.1.00

గోదావరి నదినుండి సుమారు 3,000 టి.ఎం.సి.ల నీరు ఈనాడు సముద్రంలో కలసిపోతోంది. అటువంటి నీటిని వాడుకోవాలి. ముఖ్యంగా కరువుపీడిత తెలంగాణా ప్రాంత ప్రజల దాహార్తిని తీర్చటానికి, ఆ ప్రాంతంలోని రైతాంగానికి కావలసిన నీటివసతి కల్పించటానికి ఈ గోదావరి నీటిని వినియోగించుకోవచ్చు. సముద్రంలోకి పోతున్న ఈ 3,000 టి.ఎం.సి.లలో వీలైనంత ఎక్కువ నీటిని ఈ కరువుపీడిత ప్రాంతాలకు ఇచ్చి మిగతా నీటి వినియోగం కోసం కృష్ణానదితో అనుసంధానంచేయండి. ఆవిధంగాచేస్తే రాష్ట్రం సుభిక్షంగా అవ్వటానికి అవకాశం ఉన్నది. కృష్ణావాటర్ డిస్ప్యూట్ ట్రిబ్యునల్ను బచావత్ ట్రిబ్యునల్ కాలపరిమితి అయిపోయిన తరువాత క్రొత్తగా ఏర్పాటుచేశారు. కృష్ణానదిపై ఈరోజు తెలంగాణా, రాయలసీమలలో, కోస్తా ఆంధ్రలలో ప్రాజెక్టులు ఉన్నాయి. మీరు ఈ ట్రిబ్యునల్లో నియమించే మెంబర్స్ ఈ మూడు ప్రాంతాలకు ప్రాతినిధ్యం వహించేవిధంగా ఒక్కొక్క ప్రాంతంనుండి ఒక్కొక్క మెంబర్ను నియమించండి. ముగ్గురినీ ఒక ప్రాంతం వారినే కాకుండా, ఒకే ప్రాంత హక్కులు కాపాడేవిధంగా కాకుండా చూడాలి. గతంలో జరిగిన బచావత్ అవార్డ్ కేటాయింపులలో తెలంగాణా ప్రాంతానికి అన్యాయం జరిగింది. 810 టి.ఎం.సి.ల నీటి కేటాయింపు ఉంది. క్యాచ్మెంట్ ఏరియా ప్రకారం 560 టి.ఎం.సి.లు కేటాయించవలసి ఉన్నప్పటికీ తెలంగాణాకు కేవలం 266 టి.ఎం.సి.లు మాత్రమే కేటాయించారు. కనీసం రాబోయే క్రొత్త ట్రిబ్యునల్లో అయినా అన్ని ప్రాంతాలకు న్యాయం జరుగుతుందని ఆశిస్తున్నాము. ముఖ్యంగా తెలంగాణా ప్రాంతానికి న్యాయం జరిగేలాచూడాలి.

విద్యుచ్ఛక్తి విషయానికివస్తే ఎందుకు ఆంధ్రప్రదేశ్లో ఉచిత విద్యుత్ అవసరమనే అంశంపై నేను కొన్ని వాస్తవాలు తెలియచేయాలనుకుంటున్నాను. మన దేశంలో యు.పి. పెద్ద రాష్ట్రం. అక్కడ దాదాపు 450 లక్షల టన్నుల ఆహారధాన్యాలు పండిస్తున్నారు. అయినప్పటికీ అక్కడ కేవలం 8,35,642 విద్యుత్ కనెక్షన్లు మాత్రమే ఉన్నాయి. పంజాబ్ రాష్ట్రంలో 250 లక్షల టన్నుల ధాన్యం పండిస్తుండగా అక్కడ కేవలం 8,35,651 విద్యుత్ కనెక్షన్లు మాత్రమే ఉన్నాయి. హర్యానాలో ఈరోజు 140 లక్షల టన్నుల ధాన్యం పండిస్తున్నారు. అక్కడ విద్యుత్ కనెక్షన్లు 4,35,537 మాత్రమే ఉన్నాయి. వెస్ట్బెంగాల్లో 160 లక్షల టన్నుల ధాన్యం పండిస్తున్నప్పటికీ విద్యుత్ కనెక్షన్లు చాలా తక్కువగా, అనగా 1,12,362. ఆంధ్రప్రదేశ్లో మనం పండించేది 140 లక్షల టన్నులు అయినప్పటికీ విద్యుత్ కనెక్షన్లు సుమారు 26 లక్షలు ఉన్నాయి. యు.పి.లో సుమారు 8 లక్షల విద్యుత్ కనెక్షన్లకే దాదాపు 450 లక్షల టన్నుల ఆహారధాన్యాలు పండిస్తుంటే ఆంధ్రప్రదేశ్లో 140 లక్షల టన్నులకే సుమారు 26 లక్షల విద్యుత్ కనెక్షన్లు అవసరమయ్యాయి. మనకు ఉన్న నదీజలాలను మనం సద్వినియోగంచేసుకోగలగాలి. యు.పి., పంజాబ్వంటి రాష్ట్రాలు హిమాలయన్ సబ్రీజియన్లో ఉన్నాయి. కాబట్టి అక్కడ ప్రవహించే నదులు జీవనదులు. మనం దక్షిణాదిన ఉన్నాము. అయినప్పటికీ మనం కృష్ణా, గోదావరి నదీజలాలను సక్రమంగా వాడుకోలేకపోయాము. అందుకనే రైతులు ఈ భూగర్భజలాలపై ఎక్కువగా ఆధారపడ్డారు. లక్షల రూపాయల సొంత డబ్బుతో బోరు, మోటారు బిగుంచుకున్న రైతుకు మేలుచేయాలనే ఉద్దేశ్యంతోనే ఈ ఉచిత విద్యుత్ ప్రభుత్వం ఇవ్వటం జరుగుతోంది. పేదరైతుకు తప్పనిసరిగా ఉచిత విద్యుత్ అందాలి. మన రాష్ట్రంలో ఉన్న

విద్యుత్‌సంస్థ ఒకప్పుడు చాలా గొప్ప సంస్థగా ఉండేది. తెలుగుదేశంపార్టీ అధికారంలోకి వచ్చిన తరువాత అది పూర్తిగా నష్టాలలోకి పోయింది. దాదాపుగా రూ.3,600 కోట్లు సంవత్సరానికి నష్టాలు వస్తున్నాయి. ఆర్.టి.సి. కూడా గతంలో చాలా గొప్పగా నడుపబడిన సంస్థ. ఈరోజు అనేక ప్రభుత్వ కార్యక్రమాలవల్ల ఆర్.టి.సి. కూడా నష్టాలలోకి పోయింది.

పాఠశాలవిద్య విషయానికి వస్తే అక్షరాస్యతలో మనం చాలా వెనుకబడి ఉన్నాము. భారతదేశంలో 28 రాష్ట్రాలు ఉంటే లిట్రసీలో మనం 28వ స్థానంలో ఉన్నాము. భారతదేశంయొక్క నేషనల్ యావరేజ్ లిట్రసీ 65% పైన ఉన్నది. మన రాష్ట్రంయొక్క లిట్రసీరేటు 61.11%గా ఉన్నది. విద్యపైన ఇంకా ఎక్కువ డబ్బు కేటాయించాలి. కావలసిన పాఠశాలలు, గదులు, ఉపాధ్యాయులు నియమించాలి. ఈరోజు పిల్లలకు మధ్యాహ్న భోజనం పెట్టటం చాలా గొప్ప విషయం. బీద కుటుంబాలవారు ఉదయాన్నే లేచి పొలాల్లో పనిచేసుకునే నిమిత్తం ఇళ్లనుండి వెళ్లినప్పుడు పిల్లలు మధ్యాహ్నంపూట ఎక్కడ ఉండాలో తెలియని పరిస్థితిలో మధ్యాహ్నం భోజనం పెట్టటంద్వారా వారిని పాఠశాలలో ఉండేట్లు చేసి తద్వారా అక్షరాస్యత పెంపుకు కృషిచేస్తున్న భారత ప్రభుత్వ నిర్ణయం హర్షణీయం. ఈ మధ్యాహ్న భోజన పథకం చాలా చక్కగా ఉన్నది. రెండు, మూడు సంవత్సరాల క్రితం ప్రాథమిక విద్య, కంపల్సరీ ఎడ్యుకేషన్ అనే పదాలు వ్రాసుకున్నాము. ఈమధ్యన దీనిని కాన్‌స్టిట్యూషన్‌లో ఫండమెంటల్ రైట్స్‌లో చేర్చటం జరిగింది. ఎవరైనా ఒక విద్యార్థి నాకు చదువుకోవటానికి అవకాశం ఇవ్వటంలేదని కోర్టుకు చెబితే కోర్టు ప్రభుత్వానికి డైరెక్షన్ ఇచ్చే పరిస్థితి వచ్చింది. ఇది కాన్‌స్టిట్యూషనల్ రైట్ అయినది కాబట్టి ప్రభుత్వం శ్రద్ధపెట్టి 6 సంవత్సరాలనుండి 14 సంవత్సరాల లోపు పిల్లలందరినీ బడికి తీసుకువచ్చే ప్రయత్నంచేయాలి. ఆ దిశలో ఎక్కువ కేటాయింపులు చేయాలి. ఉన్నత విద్యపై కూడా ఇంకా ఎక్కువ కాన్‌సన్‌ట్రేట్ చేయాలి. అదేవిధంగా సాంకేతిక విద్యపై కూడా పెద్దయెత్తున కాన్‌సన్‌ట్రేట్‌చేయాలి. మనకు ఎన్నో ఇంజనీరింగ్ కళాశాలలు వచ్చాయి. విద్యా ప్రమాణాలు కోల్పోకుండా చూడాలి. ఐ.ఐ.టి.ల విషయంలో ఒక్క మాట చెబుతాను. మన రాష్ట్రానికి బిల్ క్లింటన్ వచ్చినప్పుడు కూడా మన ఐ.ఐ.టి.లను పొగడటం జరిగింది. హైదరాబాదులోనే ఈవిధంగా ఐ.ఐ.టి.లలో పొగ డటం జరిగింది. ఐ.ఐ.టి. విద్యా ప్రమాణాలవలన ప్రపంచంలో ఏ మూలకు వెళ్లినప్పటికీ ఐ.ఐ.టి. గ్రాడ్యుయేట్లకు మంచి గుర్తింపు ఉన్నది. అటువంటి ఐ.ఐ.టి. మన రాష్ట్రంలోని బాసరలో నెలకొల్పాలి. ఖరగ్‌పూర్ ఐ.ఐ.టి. విస్తరణాకేంద్రం కూడా మనవద్ద పెడతామని అంటున్నారు. అది కూడా రావాలి. ఆవిధంగా ఉన్నతవిద్యా ప్రమాణాలు టెక్నికల్ ఎడ్యుకేషన్‌లో కూడా పెంచుకోవాలి.

ఆరోగ్యం విషయానికి వస్తే మనకు చాలా కష్టంగా ఉన్నది. గత ప్రభుత్వహయాంలో డాక్టర్స్ నియామకం జరగలేదు కాబట్టి చాలాచోట్ల డాక్టర్స్ పోస్టులు ఖాళీగా ఉన్నాయి. ఏరియా హాస్పటల్స్, డిస్ట్రిక్ట్ హాస్పటల్స్, పి.హెచ్.సి.లలో డాక్టర్స్‌లేని పరిస్థితులు ఉన్నాయి. మందులు కూడా లేని పరిస్థితిని మనం చూస్తున్నాము. ఈ సంవత్సరం 1000 మంది డాక్టర్స్‌ను నియమించుకోవటం కోసం నిర్ణయంచేశారు. వచ్చే సంవత్సరం కూడా ఖాళీలు భర్తీచేయాలి. చదువుకున్న మెడికల్ గ్రాడ్యుయేట్స్ అందుబాటులో ఉన్నారు. వారిని నియమిం చుకోవాలి. విద్య, ఆరోగ్యం ప్రజలకు, ముఖ్యంగా బీదప్రజలకు అందించాలి. ఆ బాధ్యత ప్రభుత్వంపైన ఉన్నది. ఇంత పెద్ద శాఖకు మంత్రి లేకపోతే చాలా ఇబ్బందిగా ఉన్నది. ఆరోగ్యశాఖకు మంత్రిని వీలైనంత తొందరగా ఏర్పాటుచేయమని తమరిద్వారా విజ్ఞప్తిచేస్తున్నాను.

క్రీడల విషయానికి వస్తే క్రీడలను ప్రభుత్వం ఒక పాలసీగా ఏర్పాటుచేస్తే మంచిది. గ్రామీణప్రాంతాలలో కొంతమంది ఆణిముత్యాలు ఉన్నారు. వారికి అవకాశం లేకుండాపోతోంది. ఒక నిర్దుష్టమైన ప్రోగ్రామ్

ఏర్పాటుచేసుకుని గ్రామీణస్థాయినుండి మండలస్థాయివరకు క్రీడల పోటీలు జరిగేట్లుచూడాలి. మండలస్థాయినుండి జిల్లాస్థాయిలో, ఆ తరువాత రాష్ట్రస్థాయిలో, ఆపై జాతీయస్థాయిలో పోటీలుపెట్టాలి. ఆ మాదిరిగా గ్రామీణ ప్రాంతాలలో ఉన్న క్రీడాకారులను ఎంకరేజ్‌చేసేవిధంగా గ్రామీణ క్రీడాకారులను ప్రోత్సహించేవిధంగా క్రీడల పాలసీని తయారుచేయాలి. క్రీడాకారులకు ఇచ్చే ప్రోత్సాహం కూడా ఎక్కువ చేయాలి.

సాంఘిక సంక్షేమం విషయంలో తమరిద్వారా ప్రభుత్వం దృష్టికి తీసుకురావలసిన విషయం ఏమంటే రెసిడెన్షియల్ స్కూల్స్‌లో చాలా చక్కటి ఫలితాలు వస్తున్నాయి. అక్కడ చాలా చక్కటి విద్యా ప్రమాణాలు ఉన్నాయి. ఎక్కడైతే హాస్టల్స్ ఉన్నాయోఅక్కడ విద్యా ప్రమాణాలు అంత గొప్పగా లేవనే మాట మనవిచేస్తున్నాను. ఆశ్రమ పాఠశాలలు, గురుకుల పాఠశాలల్లో విద్యా ప్రమాణాలు మెరుగ్గా ఉండటానికి కారణం అక్కడ చదువుచెప్పే టీచర్, హాస్టల్ మెయింటైన్‌చేసే వార్డెన్ ఒకరే ఉంటారు. రోజంతా వారితో కలసి ఉంటారు కాబట్టి ఆ మాదిరిగా పిల్లలకు గొప్పగా విద్యాబోధన జరుగుతుంది. మిగిలిన ఎస్.సి., ఎస్.టి., బి.సి. వెల్ఫేర్ హాస్టల్స్‌లో సాంఘిక సంక్షేమశాఖ తరపున ఒక వార్డెన్ ఆ హాస్టల్స్ మెయింటైన్ చేస్తారు. హాస్టల్ మెయింటెనెన్స్ కోసమే ప్రత్యేకంగా వార్డెన్ ఉంటారు. స్కూల్ హెడ్‌మాస్టర్, స్కూల్‌లో ఉండే ముఖ్యమైన టీచర్స్, స్కూల్ విద్యాప్రమాణాలను కాపాడేవారికి ఈ బాధ్యతను అప్పచెబితే విద్యా ప్రమాణాలు మెరుగుపడటానికి అవకాశం ఉంటుంది. వార్డెన్‌తో లాభం ఉండదు. హెడ్‌మాస్టర్, టీచర్ అంటే పిల్లలకు భయం ఉంటుంది కాబట్టి చదువుకోవటానికి అవకాశం ఉంటుంది.
మ.1.10

అదేమాదిరిగా అధ్యక్షా, గిరిజన సంక్షేమానికి కూడా ఈ బడ్జెట్‌లో నిధులు పెంచడమనేది చాలా సంతోషించదగ్గ విషయం . అలాగే జనాభాలో 50 శాతానికి పైగా వున్న వెనుకబడిన తరగతుల సంక్షేమానికి కూడా నిధులుబాగానే ఇచ్చినప్పటికీ వాటిని ఇంకా పెంచవలసిన అవసరముంది. వెనుకబడిన తరగతులకు సంబంధించి స్త్రీల అక్షరాస్యతను పెంచడం కోసం వంద గురుకుల పాఠశాలలను ఏర్పాటు చేయడానికి చర్యలు తీసుకోవడం చాలా సంతోషకరం. అదేవిధంగాఈ రోజున వెనుకబడిన తరగతులకు చెందినచేతివృత్తులవారైన చేనేత, వడ్రంగి, కమ్మరి, కుమ్మరి మొదలైన వారు దాదాపు 65 నుండి 70 శాతం వరకున్నారు. వారికి అవసరమైన పని కల్పించేందుకు చర్యలు తీసుకోవల్సిన అవసరముందని మనవి చేస్తున్నాను. ముఖ్యంగా చేనేత కార్మికులకు సంబంధించి ఆర్థిక మంత్రి గారికి తెలియనిది కాదు. వారి నియోజకవర్గంలోనే వీరు అధిక సంఖ్యలో వున్నారు. వారి కష్టాలను గమనించే మొదటి సారిగా 50 వేల పెన్షన్లను ఈ చేనేత కార్మికులకు ఇవ్వడం అభినందించదగ్గ విషయం .

అదే మాదిరిగా వీరికి పది వేల గృహాలు వర్క్‌షెడ్స్‌తోబాటు నిర్మాణం చేయడమనేది చాలా చక్కటి విషయము. ఇక వికలాంగుల సంక్షేమ విషయానికి వస్తే వారిలో కూడా యాభై వేల మందికి పింఛన్లు ఇవ్వడానికి ముందుకు రావడం హర్షనీయం. గతంలో వీరికున్న 75 రూపాయల పెన్షన్‌ను వంద రూపాయలు చేస్తే బాగుంటుంది. అదే విధంగా ఈ పెన్షన్లను వీలైతే పోస్టాఫీసు ద్వారా ఇప్పించే ఏర్పాటు చేస్తే బాగుంటుంది. ఎందుకంటే, ప్రస్తుత పద్ధతిలో విలేజ్ ఆఫీసర్స్ కుమ్మక్కై పేరు లేని వారి పేరుతో సంతకాలు చేసి తీసుకునే పరిస్థితి ఉంది. అందువల్ల పోస్టాఫీసు ద్వారా చెల్లించినట్లయితేవారికి న్యాయం జరిగే అవకాశం ఉంది. అల్పసంఖ్యాక వర్గాల సంక్షేమ విషయానికొస్తే వారికి విద్య, ఉద్యోగ రంగాలలో 5 శాతం రిజర్వేషన్ కల్పించే

ప్రయత్నం చేసినా కోర్టు దానిని కొట్టివేయడం తో బి.సి కమీషన్ ద్వారా రిపోర్ట్ తెప్పించుకొని వారికి సత్వరమే రిజర్వేషన్ కల్పించాలని మనవి చేస్తున్నాను. ఇక మహిళా సంక్షేమ విషయానికొస్తే ....

మిస్టర్ స్పీకర్: చిన్నారెడ్డి గారు, అప్రోప్రియేషన్ బిల్లు సంధర్భంలో కూడా మాట్లాడవచ్చు కదా, కంక్లూడ్ చెయ్యండి.

డా.జి. చిన్నారెడ్డి: అధ్యక్షా, రెండు మూడు విషయాలు మాట్లాడి ముగిస్తాను. మహిళా సాధికారతకు గతంలో పెద్ద ఎత్తున కార్యక్రమాలు తీసుకోడం జరిగింది. గతంలో మండలానికి రు. 20, 25లక్షల చొప్పున ఇచ్చే అప్పులను డా. రాజశేఖర రెడ్డి గారు ముఖ్యమంత్రి అయిన తరువాత మండలానికి కోటి రూపాయల చొప్పున వారికి అందజేయడం జరుగుతున్నది. అంతేకాకుండా, వారు చెల్లించే వడ్డీపై కేవలం మూడు శాతం వడ్డీ మాత్రమే విధించి మిగిలిన వడ్డీని ప్రభుత్వమే భరిస్తూ వస్తుంది.

(శ్రీమతి పడాల అరుణచే అంతరాయం)

పరిశ్రమల విషయానికొస్తే, ఈ రోజు మనకు డబ్ల్యు.టి.ఒ ఒప్పందం మరియు గ్లోబలైజేషన్ వచ్చిన తరువాత చిన్న చిన్న పరిశ్రమలన్నీ మూత పడ్డాయి. గతంలో ఇందిరా గాంధి గారు మెదక్ పార్లమెంట్ సభ్యురాలిగా ఉన్నప్పుడు హైదరాబాదు నుండి సంగారెడ్డి వరకు రోడ్డుకి ఇరుప్రక్కలా ఏర్పాటుచేయబడిన అనేక చిన్న చిన్న పరిశ్రమలన్నీ నేడు మూతపడ్డాయి. అలాంటి పరిశ్రమలకు తగిన ఊతమిచ్చి వాటిని పునరుద్ధరణ చేయవలసిన అవసరం ఉందని మనవి చేస్తున్నాను. గతంలో రాష్ట్రప్రభుత్వం ఈ రాష్ట్రానికి ఫారిన్ డైరెక్ట్ ఇన్వెస్టిమెంటును ఎక్కువ సంఖ్యలో సాధించడం జరుగుతున్నదని చాలా గొప్పలు చెప్పింది కాని చేసింది మాత్రం చాలా తక్కువ. మన దేశంలో ఉన్న లిస్టును ఒకసారి చూస్తే మనం 5వ స్థానంలో కూడా లేము. మహారాష్ట్ర, ఢిల్లీ, తమిళనాడు, కర్నాటక, గుజరాత్, రాష్ట్రాల తరువాతనే మనకు స్థానం దక్కింది. కాబట్టి ఈ ఫారిన్ డైరెక్ట్ ఇన్వెస్టిమెంటును ఎక్కువగా సాధించడానికి చర్యలు తీసుకోవలసిన అవసరం ఉందని మనవి చేస్తున్నాను. ఇక టూరిజం రంగానికొస్తే మన రాష్ట్రానికి వచ్చిన టూరిస్టులు ఎక్కువగా ఎక్స్ప్లాయిటేషన్‌కు గురవుతున్నారు. అలా కాకుండా వారికి ఎయిర్‌పోర్ట్, రైల్వే స్టేషన్, బస్ స్టాండ్ ప్రాంతాలలో వారికి అవసరమైన ఆటో, టాక్సీలను ఏర్పాటు చేసి చేరవలసిన గమ్యస్థానాలకు సురక్షితంగా చేరడానికి అవసరమైన రక్షణ కల్పించవలసిన అవసరం ఉంది. మొన్న ముఖ్యమంత్రి గారు ఈస్ట్ గోదావరి జిల్లాలు పర్యటించినప్పుడు పర్యాటక రంగానికి సంబంధించి అనేక ప్రాజెక్టులకు శంఖుస్థాపన చెయ్యడం జరిగింది. మన రాష్ట్రంలో కొన్ని పైలెట్ ప్రాజెక్టులను చేపట్టి పర్యాటక రంగానికి సంబంధించి అనేక ప్రాంతాలలో గెస్ట్ హౌసులను పర్యాటక కేంద్రాలను ఏర్పాటు చేసి టూరిస్టులు నిర్భయంగా చేరడానికివీలుగా తగిన ఏర్పాట్లుచేయవలసిన అవసరం ఉంది. మన రాష్ట్రానికి సంబంధించిన వ్యక్తే కేంద్రంలో టూరిజం మంత్రిగా ఉన్నారు. వారి సహకారంతోమన రాష్ట్రంలో టూరిజంకు సంబంధించి అనేకప్యాకేజి టూర్లను ఏర్పాటు చేయడానికి తద్వారా మన రాష్ట్రాన్ని ఒక పర్యాటక కేంద్రంగా తీర్చిదిద్దడానికి అవసరమైన చర్యలు తీసుకోవలసిందిగా మనవి చేస్తున్నాను. జాతీయ పనికి ఆహార పథకం క్రింద మన రాష్ట్రానికి సంబంధించి 8 జిల్లాలను మాత్రమే తీసుకున్నారు. వాటి సంఖ్యను మరింతగా పెంచడానికి తగిన చర్యలు తీసుకోవలసిందిగా మనవి చేస్తున్నాను. అదే విధంగా హైద్రాబాదులో అంతర్జాతీయ విమానాశ్రయం ఏర్పాటు కోసం ఏర్పాట్లు జరుగుతున్నవి. అది 2007 నాటికి ప్రారంభించవలసిన అవసరం ఉంది. అదే విధంగా ఈరోజు కరువు విషయానికి వస్తే, గత నాలుగు సంవత్సరాలలో మన రాష్ట్రంలో కరువు పరిస్థితులు ఏర్పడ్డాయి. ఈ కరువు నివారణ కోసం, కూలీలకు ఉపాధి

కల్పించడం కోసం తగిన చర్యలు తీసుకోవలసిన అవసరముంది. నేను నా నియోజక వర్గంలో ఒక గ్రామానికి వెళ్లినప్పుడు ఒక సామాన్య మహిళ మనుషులకు నోరుంది కాబట్టి వారికి కావలసిన వాటి గురించి అడుగుతారు, కాని పశువులకు నోరు లేదు కదా, వాటికి కావలసిన పశుగ్రాసం గురించి ఎవరు పట్టించుకుంటారని ప్రశ్నించింది. కాబట్టి ఈ కరువు పరిస్థితులో పశుగ్రాసం కొరత లేకుండా తగిన చర్యలు తీసుకోవలసిన అవసరం ఉంది. ఈనాడు చాలా మంది ప్రజలు గ్రామాలలోతగిన ఉపాధి అవకాశాలు లేక, గ్రామాలలో వున్న పరిస్థితులకు తట్టుకోలేక, సరైన పనులు లేక పట్టణాలకు వలస పోతున్నారు. ఈ విధంగా వలసపోవడం వల్ల పట్టణాలలో కూడా వనరుల కొరత ఏర్పడుతుంది. ఆ విషయం గమనించి వారికి పట్టణాలలో ఉపాధి కల్పించడానికి తగిన చర్యలు తీసకోవలసిన అవసరం ఉంది.

అధ్యక్షా, ఈ మధ్య కొత్త జిల్లాల ఏర్పాటు విషయం తరచుగా వినిపిస్తుంది. ముఖ్యమంత్రి గారు కూడా 8 జిల్లాలు ఇస్తామని చెప్పినట్లు సమాచారం వచ్చింది. ఈ విధంగా నేను కోరానని వనపర్తి జిల్లా లేదా ఇంకొకరు కోరారని కల్వకుర్తి జిల్లా ఏర్పాటు చేయడమనేది కాకుండా, రేపు అసెంబ్లీ కాన్స్‌టిట్యూయెన్సీ మరియు పార్లమెంటరీ కాన్స్‌టిట్యుయెన్సీలను డీ లిమిటేషన్ చేసిన తరువాత జనాభాను సమానంగా విభజించి అసెంబ్లీ కాన్స్‌టిట్యూయెన్సీ మరియు పార్లమెంటరీ కాన్స్‌టిట్యుయెన్సీలలో సమాన జనాభా ఉండేలా తగు చర్యలు తీసుకోవడం జరుగుతుందని చెబుతున్నారు కాబట్టి 8 జిల్లాలు లేక 10 జిల్లాలు అని కాకుండా మొత్తం రాష్ట్రంలో 42 పార్లమెంటరీ కాన్స్‌టిట్యుయెన్సీలున్నాయి కాబట్టి రాష్ట్రంలో వున్న మొత్తం 42 పార్లమెంటు నియోజకవర్గాలను 42 జిల్లాలుగా చేస్తే బాగుంటుందని నా వ్యక్తిగత అభిప్రాయం.

మ.1.20

ఇది నా వ్యక్తిగతమైన ఆలోచన . అప్పుడు ఎలాంటి ఒత్తిడులుండవు. సమానమైన జనాభా వుంటుంది కాబట్టి మనకు పరిపాలనా సౌలభ్యం కూడా వుంటుంది. కేంద్రం నుంచి లేదా బయటి నుంచి ఏ స్కీము వచ్చినా జిల్లాల వారీగా పంచవచ్చు జనాభా సమానంగా వుంటుంది కాబట్టి . ఇంకొక మంచి అవకాశం ఏమంటే, ఈరోజు మనకుండే నిబంధనల ప్రకారం మన రాష్ట్ర మంత్రివర్గంలోకి 43 మంది కంటె ఎక్కువ మందిని తీసుకోలేము. అందుకే 42 జిల్లాలు వస్తే, వాటికి జిల్లాకొకరు చొప్పున 42 మంది మంత్రులు, ఒక ముఖ్యమంత్రి గారు వుంటారు, ఆవిధంగా 43 మందికి సరిపోతుంది. జిల్లాలో వర్గ పోరాటాలు కూడా వుండవు. జిల్లాలో ఇద్దరు మంత్రులుంటే, నేను పెద్దనా నీవు పెద్దనా అనే సమస్య కూడా వుంటుంది కాబట్టి జిల్లాకు ఒక మంత్రి వుంటారు, మొత్తం 42 మంది మంత్రులు, ఒక ముఖ్యమంత్రిగారుంటారు, మొత్తం 43 మంది సరిపోతారని సవినయంగా మనవి చేస్తున్నాను.

అదేవిధంగా నక్సలైట్ల విషయంలో ముఖ్యమంత్రిగారిని కోరేదేమంటే, ఇది ఒక శాంతిభద్రతల సమస్యగా కాకుండా దీన్ని ఒక సామాజిక సమస్యగా మనం పరిగణంలోకి తీసుకున్నాం . ఆ మాదిరిగా చర్చల ద్వారా మనం ముందుకు కూడా పోయాం . నాగాలాండ్, కాశ్మీర్, పంజాబు వంటి ప్రాంతాలలో ఇలాంటి సమస్యలు వచ్చినపుడు కొంతమంది ఉన్నతాధికారులను ముందు పెట్టి చర్చలు కొనసాగించడం జరిగింది. అదే విధంగా మనం కూడా చాలా పరిణతి చెందిన కొంత మంది ఉన్నతాధికారులను ముందు పెట్టి చర్చలు కొనసాగిస్తే బాగుంటుంది. నక్సలైట్ల ఎజెండాకు, కాంగ్రెస్ పార్టీ ఎజెండాకు పెద్ద మార్పు వుందని నేను అనుకోవడం లేదు. అవి ఇందిరాగాంధీ తీసుకున్న సంస్కరణలకు ఏమాత్రం తీసిపోవు. వారు కోరినటువంటి భూపంపిణీ కార్యక్రమం ఈరోజు ముఖ్యమంత్రిగారు పెద్ద ఎత్తున చేపట్టడం జరిగిందని మనవి చేస్తున్నాను. అందుకే వాళ్ల

కుండే ఆలోచనలు, ఎజెండా మనకు అమలు చేయడానికి ఆచరణయోగ్యం అయితే తప్పకుండా అమలు చేద్దాం . మనం ఆవిధంగా అమలుచేయడానికి సిద్ధపడ్డప్పుడు వాళ్లు వాళ్ల ఆయుధాలు వదలిపెట్టి జనజీవన స్రవంతిలోకి రావాలి. వాళ్లు మనతోబాటు కలసిపోవాలి. ఈ రాష్ట్రంలోగాని, దేశంలో గాని బ్యాలెట్ ద్వారానే అధికారం వస్తుంది గాని బ్యారెల్ ద్వారా మాత్రం రాదని మనవి చేస్తున్నాను. ఆవిధంగా వాళ్లు ముందుకు రావాలని సవినయంగా మనవి చేస్తూ, ఈనాడు మీరు ఇచ్చిన అవకాశానికి నా హృదయపూర్వక కృతజ్ఞతలు తెలియజేసుకుంటూ సెలవు తీసుకుంటున్నాను.

శ్రీ చాడా వెంకటరెడ్డి (ఇందుర్తి)ః అధ్యక్షా, పెద్దలు ఆర్థిక శాఖా మంత్రివర్యులు రోశయ్యగారు ఫిబ్రవరి 18 వ తారీఖున ఈ బడ్జెటును ప్రవేశపెట్టారు. 18 నుంచి ఈనాటి వరకు కూడా ఈ బడ్జెటుపై చర్చ జరుగలేదు. ఈరోజు ఉదయం ఆరంభమై ముగ్గురు సభ్యులు మాత్రమే చర్చలో పాల్గొన్నారు. అంటే దీనర్థం ఎలా వుందంటే, మా నరసింహయ్య అయితే సామెతలు చెబుతాడు, నేను చెప్పను – నేతి బీర కాయలో నెయ్యి ఉంటుందని అనుకుంటారు, కాని దాన్ని కోసి చూస్తే నెయ్యి వుండదు – ఆవిధంగా వుంది పరిస్థితి. ఈ బడ్జెటు కూడా చర్చ జరగకుండా గెలిటన్ చేసి ఆమోదించే పరిస్థితి వచ్చింది. టెక్నికాలిటీస్ ప్రకారం ఆరు రోజులు బడ్జెటుపై చర్చలు జరగాలి. జరగలేదు కాబట్టి ఆటోమేటిక్‌గా పాస్ చేస్తామనే పరిస్థితి ఈరోజు వచ్చిం ది. బడ్జెటు అన్నది రాష్ట్ర ప్రజల జీవన ప్రమాణాలకు సంబంధించినది, ఒక సంవత్సరం పాటు ప్రజా సంక్షేమాని కి, లేదా వారి బాగోగులకు సంబంధించిన అంశం . దీనికి సంబంధించి మా పార్టీ తరపున మేము కొన్ని విష యాలు చెప్పదలుచుకున్నాం . రోశయ్యగారు సాంప్రదాయబద్దంగా, టెక్నికాలిటీస్‌లో భాగంగా పెట్టిన గత 8 నెలల బడ్జెటు ప్రస్తుత 2005-06 కు సంబంధించి ప్రవేశపెట్టిన బడ్జెటుకు దిక్సూచి, అంటే వీటి గమ్యం ఒకటే నన్నది కనబడుతోంది. బడ్జెటు అన్నది జమాఖర్చుల పట్టిక , కేటా యింపుల పట్టిక, అంకెల గారడీ కారాదు. ఆర్థిక పునాదుల మీదే మన సామాజిక అభివృద్ధి ఆధారపడి వుందనే విషయం మనకందిరికీ తెలుసు . ఈ బడ్జెటు ద్వారా రాష్ట్ర సమగ్రాభివృద్ధి సాధించాలని, అనగా సామాజికంగా, ఆర్థికంగా వెనుకబడిన, కరు వుకాటకాలకు నిలయంగా వున్న ప్రాంతాలను దృష్టిలో పెట్టుకుని మరింత లోతుగా పరిశీలించి ఈ బడ్జెటును రూపకల్పన చేసి వుంటే మరింత బాగుండేదని మేము అభిప్రాయపడుతున్నాం .

మన రాష్ట్ర ఆదాయానికి సంబంధించి, అభివృద్ధి రేటుకు సంబంధించి , జాతీయ సగటు రేటుకు సంబంధించి అనేక విషయాలు గవర్నర్ ప్రసంగం సందర్భంగా వివరించి చెప్పడం జరిగింది. మళ్లీ ఇప్పుడు ఆ విషయాల్లోకి వెళ్లి సమయాన్ని వృధా చేసుకోదలుచుకోలేదు. గత ప్రభుత్వ కాలంలో అప్పులు బాగా పెరిగిపో యాయి, ఆస్తులు తరిగిపోయాయి. ఆస్తులు 63 శాతం వున్నాయి, అప్పులేమో నూరు శాతం వున్నాయి. అంటే ఆస్తులు తగ్గాయి, అప్పులు పెరిగాయి. ఒక రకంగా మన రాష్ట్ర అభివృద్ధి కుంటుపడుతున్న దశలో వుంది, లేక మన రాష్ట్రం ఆర్థికంగా ఒడిదుడుకులలో కొట్టుమిట్టాడుతోందనే విషయం దీని వల్ల మనకు అర్థం అవుతోంది. ఇప్పుడు మన రెవెన్యూ రాబడులకు సంబంధించి మనం ఒకసారి పరిశీలన చేసుకుంటే – మనకు డైరెక్ట్ ట్యాక్స్‌లు లేవు . అంతా ఇన్‌డైరెక్ట్ ట్యాక్స్‌లే. అంటే పరోక్ష పన్నుల రూపేణా మన ప్రభుత్వం ఆదాయాన్ని పొందుతోంది. డైరెక్ట్ ట్యాక్సులు వేస్తే ప్రజలు ఊరుకోరు, ఇదేమి ప్రభుత్వం , ఇదేమి ప్రజాస్వామ్యం అని అడు గుతారు. అందువల్ల పరోక్ష పన్నుల రూపంలో మన ఖజానా నింపుకుంటున్నాం . ఆవిధంగా నిధులు సమీక రించుకోవడం జరుగుతోంది. కేంద్రం విధించే పన్నుల ద్వారా మనకు రూ. 6688కోట్లు వస్తున్నాయని, రాష్ట్ర ట్యాక్సెస్, ఇతర పన్నులు ఎక్సైజ్ డ్యూటీ, సేల్స్ ట్యాక్స్ ద్వారా రూ. 19980.79 కోట్లు, రెవెన్యూ నాన్ ట్యాక్సెస్ రూ. 2031.44 కోట్లు, రెవెన్యేతర నాన్ ట్యాక్సెస్ – కేంద్రం నుంచి వచ్చే సబ్సిడీలు రూ. 7276కోట్లు, ఈవి ధంగా మొత్తం రాబడులు రూ. 35976.59కోట్లు . అదే విధంగా ఖర్చుకు సంబంధించి చూస్తే – మన ప్రజ లకు అందిస్తున్న ఇతర సేవలు, అభివృద్ధికి సంబంధించిన అంశాలు చూసుకుంటే వాటికి రూ. 22115.70కోట్లు, అప్పుల వడ్డీల క్రింద రూ. 7923.28కోట్లు చెల్లిస్తున్నారు, అంటే అప్పులపై వడ్డీలు ఎక్కు వగా చెల్లిస్తున్నారనే విషయం అర్థం అవుతోంది. పరిపాలనా ఖర్చులు 2005.14కోట్లు, ట్యాక్స్‌లు వసూలు చేయడానికి పెడుతున్న ఖర్చులు రూ. 538.70కోట్లు, ఇతర ఖర్చులు రూ. 4795.15 కోట్లు, మొత్తం రెవెన్యూ ఖర్చులు రూ. 37377.91 కోట్లు , అంటే మొత్తం ఖర్చు రూ. 37377.91 కోట్లుంది, మొత్తం రాబడులు రూ.

35976.59కోట్లు . అంటే రూ. 1401.38 కోట్ల వరకు మనం లోటులో వున్నాం . ఈ లోటును ఏవిధంగా పూడుస్తారు? దీనికి సంబంధించి మినిస్టర్‌గారు ఎక్కడా కూడా తన ప్రసంగంలో చెప్పలేదు. ఈ లోటును భర్తీ చేయడానికి ప్రజల మీద ట్యాక్స్‌లు వేస్తారా? పన్నులు పెంచుతారా? లేక రోశయ్యగారు ఏదైనా మంత్ర దండం తిప్పుతారా? ఏవిధంగా ఈ లోటును పూడుస్తారో నాకు అనుమానంగా వుంది. దీనికి సంబంధించి స్పష్టమైన జవాబు చెబితే బాగుంటుందని ఈ సందర్భంగా మనవి చేస్తున్నాను. మనం ఈ రాష్ట్రానికి సంబంధించి మొత్తం రూ. 55368 కోట్ల అంచనాలు తయారుచేసుకున్నాం . అయితే మనం రూ. 55331 కోట్లు ఖర్చు పెడుతున్నాం . ఇక్కడ రూ. 3716కోట్లు లోటుగా కనిపిస్తున్న పరిస్థితి వుంది. దీనికి సంబంధించి లోతుగా పరిశీలన చేయవలసిన అవసరం వుంది. కేంద్ర, రాష్ట్ర పన్నులకు సంబంధించి మన రాష్ట్రంలో దాదాపు రూ. 10వేల కోట్ల వరకు పన్నుల ఎగవేత జరుగుతోంది. దీనికి సంబంధించి గత ప్రభుత్వం కూడా లోతుగా పరిశీలించిన పరిస్థితి వుందని నేను భావించడం లేదు. ఎగవేస్తున్న పన్నులను వసూలు చేయడానికి ఈ ప్రభుత్వం ఏమైనా ఆలోచిస్తుందా? అని తమరి ద్వారా రోశయ్యగారిని, ప్రభుత్వాన్ని కోరుతున్నాను. దీనికి సంబంధించి పరిపాలనా పరమైన సంస్కరణలు తీసుకరావలసిన అవసరం వుందని నేను భావిస్తున్నాను. ప్రభుత్వానికి చిత్త శుద్ధి వుంటే పన్నుల ఎగవేతను అరికట్టవచ్చు . కొన్ని వ్యాపారాలకు సంబంధించి ట్యాక్స్ ఎగ్జంప్షన్ ఇస్తున్నారు, అలా ఎందుకు ఇస్తున్నారనే విషయాన్ని పరిశీలించాలి. సినిమాలు, ఎగుమతుల తదితర వ్యాపారాలకు ట్యాక్స్ ఎగ్జంప్షన్ ఇవ్వవలసిన అవసరం ఏమిటి? టూరిజం, విమానాలు, కార్పోరేటు వ్యవసాయం, ఇంజినీరింగ్ విభాగాలు, కార్పోరేటు వైద్యశాలలు, రియల్ ఎస్టేట్ వ్యాపారం తదితర వాటికి పన్నుల ఎగ్జంప్షన్ ఇస్తున్నారు.
మ.1.30

ఏమి లేని వారు సైతం పది ఎకరాలు తీసుకొని డెవలప్ చేసి రియల్ ఎస్టేట్ వ్యాపారం చేసి డబ్బులు గడిస్తున్నారు. వారిపై ఎందుకు టాక్సులు వేయడం లేదు? ఆ టాక్సులు వసూలు చేస్తే రు.10 వేల కోట్లు మన రాష్ట్రానికి ఆదాయం రావడానికి అవకాశం ఉందని తెలియచేస్తున్నాను. 25 శాతం మంది ప్రజలకు మాత్రమే ఇవి ఉపయోగపడుతున్నాయి. 75 శాతం ప్రజలకు వీటి గురించి సంబందం లేదు. దరిద్రంలో ఉన్నవారు నూటికి 70 శాతం మంది ఉన్నారు. దీని గురించి ప్రభుత్వం పరిశీలన చేస్తే మంచిది. వారు టాక్సులు ఎగవేస్తున్నారు. కేంద్ర, రాష్ట్ర ప్రభుత్వాల సంబంధాలు ఎలా ఉండాలనే సర్కారియా కమీషన్ వేసి దాదాపు 20 సంవత్సరాలు కావస్తుంది. ఇప్పటి వరకు దీని గురించి పార్లమెంటులో చర్చ జరగలేదు. సగం శాతం డబ్బులు కేంద్రం తన వద్ద ఉంచుకొని సగం శాతం డబ్బులు రాష్ట్రాలకు ఇస్తే అభివృద్ధి సమతుల్యంగా ఉంటుందని కమీషన్ వెల్లడించింది. సబ్సిడీలు, గ్రాంట్లు అన్ని కలిపి 26 శాతం మాత్రమే కేంద్రం నుండి రాష్ట్రాలకు విడుదల చేస్తుంది. మిగిలిన 24 శాతం నిధులు విడుదల చేయడం లేదు. 12వ ఫైనాన్సు కమీషన్ 1 శాతం పెంచగా 27 శాతం కేంద్రం టాక్సుల నుండి మన రాష్ట్రాలకు విడుదల చేయడానికి నిర్ణయించింది. రాష్ట్రంలో, కేంద్రంలో కాంగ్రెసు ప్రభుత్వం అధికారంలో ఉంది కాబట్టి ప్రతిసారి కేంద్ర ప్రభుత్వం యొక్క దయాదాక్షిణ్యాల పై ఆధారపడి మాకు గ్రాంట్సు ఇవ్వండి ప్రకృతి వైపరీత్యాలు వచ్చాయి, అనేక ఇబ్బందులు వచ్చాయని అడగవలసి వస్తుంది. పన్నులన్నీ కేంద్రానికి వెళుతున్నాయి. ప్రతి సంవత్సరం ఐదు శాతం పెంచుకోవడానికి , మన పన్నులను రాష్ట్రానికి రాబట్టుకోవడానికి ఢిల్లీ – కేంద్ర ప్రభుత్వంపై ఒత్తిడి చేస్తే మంచిదని అభిప్రాయపడుతున్నాను. 2005–06 సంవత్సరానికి సంబంధించి రు.10,316 కోట్లు అప్పులు తీసుకున్నాము. ఇన్‌స్టాల్‌మెంట్సు, వడ్డీలు కట్టడానికే ఎక్కువ ఖర్చు చేస్తున్నాము. తక్కువ వడ్డీకి తెచ్చి ఎక్కువ వడ్డీలను వదిలించుకోవాలని అంటున్నారు అది మంచిదే. తెచ్చిన అప్పు వడ్డీ మీద ఖర్చు పెడుతున్నారా అని ప్రభుత్వాన్ని అడుగుతున్నాను. 2003–04 సంవత్సరం రు.3112 కోట్లు కేంద్రం నుండి

అప్పు తెచ్చాము. మనం తెచ్చిన అప్పులను చెల్లించడానికి రు.3700 కోట్లు చెల్లించాము. అంటే మన రాష్ట్ర ఖజానా నుండి రు.582 కోట్లు చెల్లించవలసి వస్తుంది. మన వనరుల నుండి కొంత వడ్డీ రూపంలో, కొంత ఇన్‌స్టాల్‌మెంట్సు రూపంలో చెల్లించవలసి వస్తుంది. 2004-05లో రు.972 కోట్లు అదనంగా చెల్లించవలసి వచ్చింది. దానికి అదనంగా అప్పు తీసుకొని అదనంగా కొంత కలిపి వారికి వడ్డీ, ఇన్‌స్టాల్‌మెంట్సు కలిపి ఇవ్వవలసి వస్తుంది. దీని గురించి లోతుగా పరిశీలన చేయవలసిన అవసరం ఉంది. రాష్ట్ర అప్పుల పరిస్థితి చూస్తే చాలా అయోమయంగా, గందరగోళంగా కనపడుతుంది. 2003-04 వరకు రు.58775.26 కోట్లు ఉంటే 2004-05కు రు.66202.86 కోట్లు, 2005-06కు రు.76519.70 కోట్లు అప్పులు పెరిగిపోతున్నాయి. వీటిని ఏ రకంగా తట్టుకోవాలి? వాటి నుండి ఎలా బయట పడాలి? మధ్య తరగతి నుండి బిలో ది పావర్టీ వరకు ఉన్న ప్రజలకు ఏమి ప్రయోజనాలు చేకూర్చగలుగుతున్నాము? మనం బడ్జెట్‌లో వారి కోసం ఏమి కార్యక్రమాలు చేపడుతున్నాము. బిసి సంక్షేమానికి, గిరిజన సంక్షేమానికి, వ్యవసాయ రంగానికి , ప్రాజెక్టులకు ఎక్కువగా నిధులు కేటాయిస్తున్నాము? కాని మన పరిపాలన ఎలా ఉంది? యధా రాజ తథా ప్రజా అన్న సామెతలాగా ఉంది. మన ప్రభుత్వంలో ఉండే మంత్రి వర్గం యంత్రాంగం , ప్రజాప్రతినిధులందరూ డెమోక్రసీలో ప్రధాన పాత్ర నిర్వహిస్తున్నాము. దీని మీద ప్రభుత్వ యంత్రాంగం ఆధారపడి ఉంది. ఉద్యోగులకు సంబంధించి దాదాపు 60 నుండి 70 శాతం వరకు వేతనాలు చెల్లిస్తున్నాము. కాని వారు లేకుండా పరిపాలన చేయలేము. ఉద్యోగులతో పని చేయించాలి. వారిలో అంకిత భావం కనపడడం లేదు. పరిపాలన సంస్కరణలకు సంబంధించి ఎమ్‌ఆర్‌ఒ నుండి ఛీఫ్ సెక్రటరి వరకు 23 నుండి 25 స్టెప్స్ కనపడుతున్నాయి. వీటి వల్ల ప్రజాసమస్యల పరిష్కారం ఆలస్యం అవుతుంది. ఉద్యోగులలో ఎకౌంటబిలిటీ పెంచాలి. పరిపాలనా సంస్కరణలకు సంబంధించి ప్రత్యేకమైన ఆలోచన చేయగలిగితే పేద ప్రజలకు సంక్షేమ పథకాలు క్రింది వరకు అందించడానికి అవకాశం ఉంటుంది. ఇన్ని స్టెప్పు ఉండడం వల్ల సంక్షేమ పథకాలు క్రింది వరకు అందడంలో అనేక అవకతవకలు జరుగుతున్నాయి. ప్రభుత్వంలో అనుసరిస్తున్న విధానాల మూలంగా పేద వాడు మరింత పేదవాడుగా కటిక దరిద్రంలోకి నెట్టబడుతున్నాడు. ధన వంతుడు మరింత ధనవంతుడుగా అందలం ఎక్కుతున్నాడు. దీనిని లోతుగా అధ్యయనం చేయాలని కోరుతున్నాను. మన రాష్ట్ర జనాభా 8 కోట్లు ఉంది. ఇందులో 2.5 కోట్ల మంది ప్రజలు పూరి గుడిసెలలో చాలి చాలని తిండితో, విద్య లేక దుర్భరమైన దారిద్ర్యాన్ని అనుభవిస్తున్నారు. అమెరికా డాలర్ విలువ రు.45లు. అంటే రు.45లు సంపాదించిన వారంతా బిలో దిపావర్టీ లైన్ క్రిందకు వస్తున్నారు. అంత కంటే ఎక్కువ సంపాదించే వారు అబౌ ది పావర్టీ లైన్‌కు సంబందించిన వారు. అమెరికాలో పదకొండు డాలర్ల కంటే తక్కువ సంపాదించే వాడు బిలో దిపావర్టీ లైన్ క్రిందకు వస్తాడు, అంత కంటే ఎక్కువ సంపాదిస్తే అబౌ ది పావర్టీ లైన్‌కు సంబందించిన వాడు అవుతాడు. గత 25 లేక 30 సంవత్సరాల పరిస్థితి , ఇప్పుడున్న పరిస్థితి చూస్తే ప్రజల జీవన ప్రమాణాలలో వచ్చిన సంస్కరణలు చూస్తే మనిషికి రు.45లు సరిపోయే పరిస్థితి లేదు. రెండు డాలర్లు అయినా సంపాదించడానికి కేంద్ర రాష్ట్ర ప్రభుత్వాలలో, వాము పక్షాల నుండి చర్చ జరుగుతుంది. పేద వాడికి కనీస న్యాయం చేయాలని చర్చ జరుగుతుంది. దీనిపైన ప్రభుత్వం ఆలోచన చేయాలి. కనీస సగటు ఆదాయం 2 డాలర్లు చేయగలిగితే నాలుగు కోట్ల మంది దారిద్ర్య రేక దిగువన ఉండే పరిస్థితి మన రాష్ట్రంలో కనపడుతుంది. దీనికి సంబందించి గత కాలంలో పరిపాలనా సంస్కరణల గురించి కనీసం ఆలోచించిన పాపాన పోలేదు. మీరైనా ఆలోచించాలని కోరుతున్నాము. మా మిత్రులు వీరభద్రం మాట్లాడుతూ ప్రపంచ బ్యాంకు జీతగాడు చంద్రబాబు అని చెప్పారు. దారిద్ర్య రేఖ దిగువన ఉన్న ప్రజల జీవన ప్రమాణాలు పడిపోతున్నాయి. వారు ఉపాధి అవకాశాలు కోల్పోతున్నారు. వారు గుడిసెలలో ఉంటున్నారు. హైదరాబాదు, ఢిల్లీ వెళితే బ్రహ్మాండమైన ఎయిర్ కండిషన్ భవంతులు, ఆకర్షణీయమైన పద్ధతిలో భవనాలు

కనపడుతున్నాయి. క్రింది స్థాయిలో పరిస్థితి చాలా దుర్భరంగా కొట్టుమిట్టాడుతుంది. మన దేశంలో ఉన్న రిలయన్స్ అంబానీ వారి ఆస్తులకు సంబందించి చూస్తే 20 సంవత్సరాల క్రితం వాళ్ల యొక్క ఆస్థి ఏమిటి? ఇప్పుడున్న వారి ఆస్థి ఏమిటి? రు.90 కోట్లు ఆస్తులు పెరిగాయి. ప్రభుత్వానికి కట్టవలసిన పన్నులు కట్టకుండా ఉండడం వల్ల మరింత ధనవంతులుగా మారిన పరిస్థితి ఉంది. దీని గురించి లోతుగా అధ్యయనం చేయవలసిన అవసరం ఉంది. ఆంధ్ర ప్రదేశ్ ప్రజల జీవన ప్రమాణాలను దృష్టిలో పెట్టుకొని భూమి పంపకం మొదలు పెట్టాము. దున్నే వాడిదే భూమి అనే నినాదంతో కమ్యూనిస్టులు భూములు పంచాలని అంటున్నాము. మమ్ములను అదొక రకంగా చూసే పరిస్థితి ఉంది. ఈ ప్రభుత్వం భూములు పంచడానికి ముందుకు వచ్చింది. జనవరి 26 వతేది 1,55,000 ఎకరాలు పంచింది.

మ.1.40

అధ్యక్షా, ఈ ప్రభుత్వం భూములను పంచడానికి ముందుకు వచ్చింది. జనవరి 26 నాడు ఒక లక్షా యాభై అయిదు వేల ఎకరాలు పంచింది. మంచిది. అయితే దానికి సంబంధించి తెలంగాణాలో గాని సాయుధ పోరాటం భూములను పంచేందుకు వచ్చింది. అక్కడ ఇప్పుడు ఎక్కువగా భూములు కనబడడం లేదు. ఇంకా భూములు వున్నప్పటికీ, మిగులు భూములు వున్నాయి, కొన్ని ప్రభుత్వ భూములు వున్నాయి. ఆంధ్ర ప్రాంతములో లేదా రాయలసీమ ప్రాంతములో భూముల పంపకానికి చాలా అవకాశాలు వున్నాయి. నేను కూడా ఈ మధ్య ప్రత్యేకంగా కొన్ని జిల్లాలను పర్యటించినప్పుడు నాకు చాలా విషయాలు లోతుగా తెలుసుకొనడం జరిగింది. ఇప్పుడు కొల్లేరు సరస్సును చూస్తే ఎవరు ఆక్రమించుకున్నారు? గతంలో వున్న తెలుగుదేశం ప్రభుత్వానికి సంబంధించిన వారు, ఇప్పటి కాంగ్రెస్ ప్రభుత్వానికి సంబంధించిన వారి అనునూయులు దాదాపు 58 వేల ఎకరాలలో చేపల చెరువులు త్రవ్వుకున్నారు. కొత్తపట్నంలో కూడా అలాగే జరుగుతుంది. ఈ భూమి సమస్య చాలా పెద్ద సమస్యగా వుంది. దీనికి సంబంధించి ఈ ప్రభుత్వం యొక్క చిత్తశుద్ధిని శంకించడం లేదు. మిగులు భూములకు సంబంధించి 1982లో తెల్లకాగితాల పైన రాసుకున్న అమ్మకపు పత్రాలు చెల్లవని సుప్రీం కోర్టు ఇచ్చింది. ఆ తీర్పును చట్టముగా తీసుకొని రావడం ద్వారా పేద ప్రజలకు పంచేదానికి ప్రయత్నం చేయాలని నేను అభిప్రాయ పడుతున్నాను. ఆ సాంప్రదాయాన్ని గురించి కొంతమంది ముందుకు వచ్చి వాలంటరీగా భూములను దానం చేయడం ద్వారా లేదా ప్రభుత్వానికి స్వాధీనం చేయడం ద్వారా ఒక మంచి సాంప్రదాయాన్ని సృష్టిస్తున్నారు. అటువంటి సాంప్రదాయాన్ని సృష్టించమని చెప్పి ఈ సందర్భముగా కోరుతున్నాను. వేలాది ఎకరాలు పడావ్‌గా వుంటున్నాయి. వాటికి సంబంధించి ఈ మధ్యనే చర్చలు జరుగుతున్నాయి. శ్రీ పి.వి. నరసింహరావు గారు స్వర్గస్తులు అయిన తరువాత చూస్తే మొత్తం రెండు వేల ఎకరాల భూములు పడావ్‌గా వుంటాయని చెప్పడం జరిగింది. పడావ్ వున్న భూములు పేద ప్రజలు వ్యవసాయం చేసుకొని బ్రతకడానికి, పొట్ట నింపుకోడానికి ఉపయోగపడే పరిస్థితిలో వారికి ఈ భూములు పంపిణీ చేస్తే మంచిదని చెప్పి తమ ద్వారా కోరుతున్నాను. అలాగే గిరిజన ప్రాంతాలలో వనపు 70 యాక్టని అమలు పరచడం ద్వారా కొన్ని భూములు పంచవచ్చు. రెగ్యులరైజ్ చేయవచ్చు. దీనిని కూడా దృష్టిలో పెట్టుకొని పరిశీలిస్తే మంచిదని తమ ద్వారా కోరుతున్నాను. ఇప్పుడు ఈ భూములకు సంబంధించి మా పార్టీ వైపున కూడా కొన్ని భూమి పోరాటాలు

(శ్రీ సి.నర్సిరెడ్డి అధ్యక్ష స్థానంలో ఉన్నారు)

చేసిన పరిస్థితి వుంది. కృష్ణా జిల్లాలో కనిమెర్ల, పర్వతపురంలో వున్న ప్రభుత్వ భూములు 2,300 ఎకరాలు వున్నాయి. వాటిని పంపిణీ చేయడానికి అవకాశం వుంది. పశ్చిమ గోదావరి జిల్లాలోని గోపాలపురం మండలములో, భీమలిలో 300 ఎకరాల భూములు వున్నాయి. వరంగల్ జిల్లాలో హసనపర్తి దగ్గర 40 ఎకరాలు పంపిణీ చేయడానికి అవకాశం వుంది. పశ్చిమ గోదావరి జిల్లాలోని సర్కార్ అగ్రికల్చర్ డెవలప్‌మెంట్ కార్పోరేషన్‌కి సంబంధించిన భూమి పడావ్ వుంటుంది. కర్నూలు జిల్లా జూపాడులో సీడ్ ఫార్మ్ భూములు 2,400 ఎకరాలు వున్నాయి. ఈ విధంగా ప్రతి జిల్లాలో వందలాది ఎకరాలు భూముల పంపకానికి అవకాశం వుంది. అందువలన ఈ భూమిని పంపిణీ చేయడానికి ప్రభుత్వం మరింత చిత్తశుద్ధితో తమ ప్రయత్నం కొనసాగిస్తే మంచిదని తమ ద్వారా కోరుతున్నాను. అలాగే ఈ ప్రభుత్వం ప్రాజెక్టుల గురించి కొంత ప్రత్యేక శ్రద్ధ వహించడం మంచి పరిణామమని గతంలో కూడా చెప్పాను. ఇప్పుడు కూడా చెబుతున్నాను. అయితే మేము ఇందాక అభిప్రాయపడినట్లుగా కేటాయింపులు ప్రధానం కాదు, ఖర్చు ప్రధానం. మనం అనుకున్న లక్ష్యం నెరవేరాలి. మన గమ్యం చేరుకోవాలి. దానికి సంబంధించి నేను చాలా స్పష్టంగా చెప్పాను, మరలా చెప్పి సమయాన్ని వృధా చేయదలచుకోలేదు. చంద్రబాబు నాయుడి గారి కాలంలో వారు 1997 నుండి 2004 వరకు 8,593 కోట్లు ఖర్చు పెట్టారు. ఆ మొత్తాన్ని అంతా ఒకే సంవత్సరములో ఖర్చు పెట్టాలనేది ఈ ప్రభుత్వం యొక్క తాపత్రయం, మంచిదే. అయితే దానికి సంబందించి కూడా ఈ టెండర్లలో జరిగే అవకతవకలకు సంబందించి గాని, తరువాత ఇపిసి., పనులకు సంబంధించి కొంత గందరగోళం అయిన పరిస్థితి వుంది. అసలు ఈ ఇపిసి., అంటే ఇరిగేషన్ ప్రొక్యూర్‌మెంట్ కన్‌స్ట్రక్షన్. దీనికి సంబందించి భూమి పైన ఉపయోగం తప్ప, భూమి లోపల అసలు ఎక్కడ రాక్ వుంది, లేకుంటే హార్డ్ రాక్ వుంది, లేకుంటే ఏమి వుంది అని తెలుసుకొనే పరిస్థితి వుంది. దానికి సంబంధించి కూడా ఇక్కడ అమలు పరచడం అనేది ఇబ్బందికరముగా వుంది. మేము చాలా సంవత్సరాలుగా వరద కాలువ కొరకు పోరాడుతున్నాము. గతంలో టెండర్లు చేసినప్పుడు చూస్తే కిలోమీటరు త్రవ్వితే ఎంత అయినదని కాంట్రాక్టర్‌ను అడిగితే కిలోమీటరుకి నాలుగు కోట్ల రూపాయలు ఖర్చు అయినదని అన్నాడు. ఇప్పుడు ఇపిసి., తీసుకుంటే దాదాపు పదకొండు కోట్ల రూపాయల దాకా పోతుందని చెబుతున్నారు. దీనిని కూడా పరిశీలన చేయాలని చెప్పి తమరి ద్వారా ప్రభుత్వాన్ని అడుగుతున్నాను.

ఛైర్మన్ : వెంకట రెడ్డి గారూ, అరగంట అయింది. తొందరగా ముగించండి. స్పీకరు గారు వెళుతూ మీకు అరగంట సమయం అని చెప్పి వెళ్లారు.

శ్రీ చాడా వెంకట రెడ్డి : అధ్యక్షా, స్పీకరు గారు మాకు ఒక గంట అని చెప్పారు. ప్రభుత్వానికి మేము కొన్ని సూచనలు ఇచ్చాము. సముద్రం పాలౌతున్న దాదాపు 50 టియంసి.,ల గోదావరి జలాలను సద్వినియోగం చేసుకుంటే తెలంగాణా ప్రాంతములో దాదాపు 40 లక్షల ఎకరాలకు సాగునీరు, త్రాగునీరు, హైదరాబాద్‌కు సాగునీరు, పారిశ్రామిక రంగానికి నీరు అందించడానికి ఎత్తిపోతల పథకాలను సత్వరం చేపట్టాలి. ఇందులో భాగంగా దేవాదుల, ఎల్లంపల్లి, దుమ్ముగూడెం ప్రాజెక్టులను వెంటనే చేపట్టాలి. శ్రీరాంసాగర్ వరదకాలువ రెండవ దశ నిర్మాణం పనులు చేపట్టాలి. ఇచ్చంపల్లి ప్రాజెక్టును జాతీయ ప్రాజెక్టుగా గుర్తించి నిర్మాణం చేపట్టాలి. ఈ రకంగా మొత్తం ఒక ప్రయారిటీ సెక్టారుగా ఈ ప్రాజెక్టులను నిర్మాణం చేయాలని చెప్పి ఈ మధ్యన ముఖ్యమంత్రి గారిని కలిసి మేము మెమోరాండం కూడా అందజేశాము. ఇవన్నీ ఆర్డర్ ఆఫ్ ప్రయారిటీలో మొత్తం మీద ఈ గోదావరి జలాలు వృధాపోకుండా చేయాలి. మనం ఇప్పటికే నష్టపోయాము. మూడు వేల టియంసి.,ల నీళ్లు సముద్రంలో కలిసిపోతున్నాయి. వాటిని సద్వినియోగం చేసుకోవాలనేదే మా ఉద్దేశ్యము. దుమ్ముగూడెంకు సంబందించి బడ్జెట్ కేటాయింపులు లేకపోవడం కొంత ఆందోళనకరంగా వుంది. దాని

గురించి ప్రత్యేకంగా కేటాయించడానికి ప్రయత్నం చేస్తే మంచిదని నేను తమద్వారా ప్రభుత్వాన్ని కోరుతున్నాను. పోలవరం ప్రాజెక్టు ప్రధాన లక్ష్యము దెబ్బతినకుండా, ప్రధాన రిజర్వాయర్ ఎత్తు తగ్గించడం ద్వారా ఖమ్మం జిల్లాలోని ముంపును తొలగించి, నిర్వాసితులకు న్యాయబద్ధమైన నష్టపరిహారం చెల్లించి, పునరావాస నిర్మాణాలు చేపట్టాలి. విశాఖపట్టణమనకు త్రాగునీరు, పరిశ్రమలకు నీరు అందించాలి. వివిధ జిల్లాలలో నిర్మాణంలో వున్నటువంటి చిన్న మరియు మధ్యతరహా ప్రాజెక్టులను సత్వరమే పూర్తి చేసుకోవాలి. ఈ రకంగా ఈ ప్రాజెక్టులకు సంబంధించి ఒక ప్రాధాన్యతా క్రమమును ఏర్పాటు చేయాలి. అన్ని ప్రాంతాలలో ప్రాంతీయ విభేదాలు ఏర్పడుతున్నాయి. తెలంగాణాకు అన్యాయం జరిగిందని, రాయలసీమలో వెనుకబడిన ప్రాంతాలు లేవా అని, ఆంధ్ర ప్రాంతములో వెనుకబడిన ప్రాంతాలు లేవా అని ఇలాంటివన్నీ చర్చ జరుగుతున్నాయి. తెలంగాణాకు, రాయలసీమకు, ఆంధ్ర ప్రాంతములోని వెనుకబడిన ప్రాంతాలకు ఒకే పోలిక కట్టడం సరైన పద్ధతి కాదు. అందుకని దానికి సంబంధించి ఈ ప్రాజెక్టులకు సంబంధించి ఈ బడ్జెట్‌లో ఎక్కువగానే కేటాయింపులు చేశారని చెబుతున్నారు. తెలంగాణాకు బాగానే కేటాయింపులు చేయడం కనబడుతోంది. దానిని తప్పు పట్టడం లేదు. అయితే కేటాయింపులను ఖర్చు చేయాలి. కేటాయింపులను ఏ రకంగా ఖర్చు చేస్తారో అని కొన్ని సందేహాలు కనబడుతున్నాయి. ఇదివరకు కూడా నేను చెప్పి వున్నాను. ఇంజనీర్స్ పోస్టులు చాలా ఖాళీగా వున్నాయి. ఇ.యన్.సి.,లు రెండు ఖాళీగా వున్నాయి. సి.ఇ., ఒక పోస్టు ఖాళీగా వుంది. యస్.ఇ.,లు 20 పోస్టులు ఖాళీగా వున్నాయి. ఇ.ఇ.,లు 200 ఖాళీగా వున్నాయి. డి.ఇ.ఇ.,లు 220 మంది ఖాళీగా వున్నారు. ఏ.ఇ.,లు 1500 మంది వున్నారు. ఈ మధ్యనే మూడు వందల మందిని రిక్రూట్ చేసుకున్నారు. అసలు ఇంజనీరింగ్ ఉద్యోగులు లేకుండా, ఇంజనీర్స్ లేకుండా ఈ ప్రాజెక్టుల నిర్మాణం ఎలా చేపడతారు ఎవరి ద్వారా చేపడతారు, ఎలా చేపడతారు, అనేది మనం ఇప్పటికే పబ్లిక్ అకౌంట్స్ కమిటీలో చూస్తే అన్నీ తప్పుడు లెక్కలు, అన్నీ అబద్ధాలే, అన్నీ దొంగ లెక్కలే. అడ్వాన్స్‌లు ఇవ్వడంలో కుంభకోణాలు. ఇలాంటి దశలో ఈ ప్రభుత్వం భగీరథ ప్రయత్నం చేస్తామని, హరితాంధ్ర ప్రదేశ్ చేస్తామని లేకపోతే ఒక జల యజ్ఞం చేస్తామని చెబుతున్న దశలో దీనికి కావలసినంత ఇన్‌ఫ్రాస్ట్రక్చర్ ఏర్పాటు చేసుకోకుండా ఎలా సాధ్యమని చెప్పి నేను తమరి ద్వారా ప్రభుత్వాన్ని అడుగుతున్నాను. ఈప్రాజెక్టులకు సంబంధించి ప్రపంచ బ్యాంకు ఇచ్చిన అప్పులు సకాలంలో వినియోగించుకోలేకపోవడం వల్ల ఏపి-1, ఏపి-2, ఏపి-3 అగ్రిమెంట్ రద్దు అయింది. యస్.ఆర్.యస్.పి-1, యస్.ఆర్.బి.సి., శ్రీశైలం రైట్ బ్యాంక్ కెనాల్‌కి 2003, జనవరి 31 వరకు వున్న అగ్రిమెంట్ రద్దు అయినందువలన ఈ ప్రాజెక్టు తిరిగి కొత్త అగ్రిమెంట్ తీసుకొని, పనులను పూర్తి చేయాలని చెప్పి తమరి ద్వారా ప్రభుత్వాన్ని కోరుతున్నాను. ఈ రకమైన పద్ధతులలో ఈ ప్రాజెక్టులను కూడా పూర్తి చేయడానికి పూనుకోవలసి వుందని కోరుతున్నాను. విద్యుచ్ఛక్తికి సంబంధించి నేను గవర్నర్ ప్రసంగములో చాలా వివరంగా చెప్పాను. కాబట్టి ఇక్కడ వివరంగా చెప్పవలసిన అవసరం లేదు. కాకపోతే ఈ మధ్య రైతాంగములో కొంత ఆందోళన కలుగుతుంది. సన్నకారు, చిన్నకారు, చిన్న రైతులు, పేద రైతులు కొంతమంది దగ్గర భూములు కొనుక్కున్నారు. అయితే ఈ ఎలక్ట్రిసిటీ కనెక్షన్స్‌ను వారి పేరుతో మార్చుకోలేదు. మార్చుకోనందున ఎలక్ట్రిసిటీ వారు ఏమంటున్నారంటే మీరు కట్టాలని అంటున్నారు. అందువల్ల వారి దగ్గర డాక్యుమెంట్స్‌ను చూసి, ఎవరి దగ్గర కొనుక్కున్నారో, ఎప్పుడు కొనుక్కున్నారో చూసి, రిజిస్ట్రేషన్ ఇతరత్రా పద్ధతులలో పట్టేదారు ఇవన్నీ వుంటాయి కాబట్టి వారికి ఎగ్జెంప్షన్‌లో అవకాశం ఇవ్వడానికి ప్రయత్నం చేయాలని కోరుతున్నాను. ఇక్కడ భాగస్వామి పేరు వుంది కాబట్టి ఆయన పేరుతో మూడు, నాలుగు కనెక్షన్స్ వుంటాయి కాబట్టి ప్రభుత్వం తిరిగి కనెక్షన్ ఇవ్వనట్లయితే ప్రభుత్వం పైన వ్యతిరేకత వచ్చే అవకాశం వుంది. దానిని దృష్టిలో పెట్టుకొని దీనిని ఆలోచన చేసి మార్పు చేస్తే మంచిదని అభిప్రాయపడుతున్నాను. నెల్లూరులోని థర్మల్ పవర్ స్టేషన్‌ని మూసివేయడానికి ప్రయత్నం చేస్తున్నారు. ఇది అన్యాయమైన పరిస్థితి. ప్రభుత్వ సెక్టారులో వీలైనంతవరకు ఈ పరిశ్రమలను

కాపాడడానికి ప్రయత్నం చేయాలి. ప్రభుత్వ రంగములో కూడా విద్యుచ్ఛక్తి ఉత్పాదన చేయడానికి ప్రభుత్వం సిద్ధముగా లేదు. మన ప్రభుత్వం ఆలోచించడం లేదు, ప్రభుత్వానికి అవసరం లేదు అనే భావన కలిగి వుంటే దాని వలన సింప్టమ్స్ రాకుండా పోతున్నాయి. మనం ప్రైవేటును ప్రోత్సహించడానికి మన సెక్టారును మూసివేస్తున్నాము, మనం రద్దు చేస్తున్నామనే భావన ప్రజలలోకి వెళుతుంది. జెన్‌కో ఆధ్వర్యంలో విద్యుచ్ఛక్తి ఉత్పత్తి చేయవలసిన ఆవశ్యకతను ఈ ప్రభుత్వం తప్పనిసరిగా దాని వైపున ఆలోచన చేయాలని చెప్పి తమరి ద్వారా కోరుతున్నాను. అలాగే కరువుకి సంబంధించి నేను ప్రత్యేకంగా చెప్పదలచుకుంది ఏమిటంటే గ్రామీణ ప్రాంతాలలో నిత్యం ఈ రైతు కూలీల మధ్య వుండి మా కార్యక్రమాలను కొనసాగించేవాళ్లము.

మ.1.50

అధ్యక్షా, ఈ కరువు సహాయక చర్యలు ప్రజలకు అందడం లేదనే పరిస్థితి నెలకొంది. అందువల్ల ఈ కరువు సహాయక చర్యలకు సంబంధించి ఆలోచించాలి. నిన్న కేంద్ర ప్రభుత్వం కూడా 250 జిల్లలకు ఉపాధి హామి పథకం పెడతామన్నారు. మంచిదే! మన ఆంధ్రప్రదేశ్‌లో చూస్తే, 23 శాతం వర్షపాతం తక్కువగా ఉంది, 43 శాతం తెలంగాణాలో తక్కువగా ఉంది. కాబట్టి ఇలాంటి జిల్లాలకు ఉపాధి హామి పథకం వర్తిస్తుందని అభిప్రాయపడుతున్నాను. కరువుకు సంబంధించి కూలీలకు పని కల్పించడానికి.. ఈనాడు మహబూబ్‌నగర్, నల్గొండ, వరంగల్, కృష్ణా, కరీంనగర్ చాలా జిల్లాలనుండి ప్రజలు వలసపోతున్నారు. వీరందరూ ఎక్కడికి పోతున్నారంటే పట్టణాలకు పోతున్నారు, పట్టణాలలో కూడా ఈ నాడు ఏమి లేదు. ఈనాడు ఎక్కడ చూసినా వ్యాపారస్తులు చెబుతున్నారు. రైతులకు ఏమి లేదు కాబట్టి పై వారికి కూడా కూడా ఏమి లేనటువంటి పరిస్థితులున్నాయి. అందువల్ల ఈ కరువు పరిణామాలు, ఈ కరువు యొక్క స్థితిగతులు వ్యాపార వర్గాల మీద పడ్డాయి కాబట్టి కూలీలకు ఉపాధి కల్పించి వాళ్లకు కనీస ఆకలితో అలమటించే వాళ్లకు ఇంత తిండి పెట్టాలని కోరుతున్నాము. ప్రభుత్వం కూడా ఆలోచన చెయ్యాలని కోరుతున్నాము.

(బెల్)

మేము కూడా మీకు ప్రత్యేకంగా చెప్పేది ఏమిటంటే, గతంలో తీవ్రమైన కరువు ఉన్నప్పుడు అంబలి కేంద్రాలను పెట్టి ప్రజలను ఆదుకున్నాము. ఇప్పుడు కూడా అవి పెట్టాలని కోరుతున్నాము. అదే విధంగా త్రాగు నీటికి సంబంధించి ... ఎండలు బాగా మండిపోతున్నాయి, భూగర్భజలాలు అడుగంటిపోతున్నాయి, బావులు ఎంత లోతు త్రవ్వినా నీళ్లు వచ్చే పరిస్థితి లేదు. ట్రాన్స్‌పోర్టేషన్ ద్వారా ఇతర పద్ధతుల ద్వారా ముఖ్యమంత్రి గారు రెవ్యూ చేసి ఇన్స్‌ట్రక్షన్స్ ఇచ్చారని తెలుస్తుంది. చాలా చోట్ల కేటాయింపులు సరిపోవడం లేదని కలెక్టర్స్ చెబుతున్నారు. కరువు క్రింద నిధులు సరిపోవడం లేదని ప్రజల నుండి ఒత్తిడి పెరుగుతుంది, ఎక్కడికి పోయినా కూడా బిందెలు పట్టుకొని ఉంటున్నారని వారు చెబుతున్నారు. కరువుకు ముఖ్యమంత్రి గారు పదే పదే చెబుతుందేమిటంటే, త్రాగడానికి ఎలాంటి ఇబ్బందులు లేకుండా ప్రభుత్వం చూస్తుంది, ఎన్ని నిధులైనా ఖర్చుపెడతామనే మాట చెప్పారు. దానిని అమలు పరచాలని ఈ సంధర్భంగా మేము కోరుతున్నాము. అదే విధంగా, రేషన్ కార్డు లేనటువంటి వారు, పేదలుగా ఉన్నటువంటి వారు అనేక మంది ఉన్నారు, వీళ్లకి సంబంధించి కూడా ఆలోచించాలి. కరువు పింఛన్లు కూడా ఈ బడ్జెట్‌లో ఏ మాత్రం మెన్షన్ చెయ్యలేదు. ప్రత్యేకంగా ఇస్తారని అభిప్రాయపడుతున్నాము. 60 ఏళ్లు దాటిన ప్రతి వాళ్లకు కూడా కరువు పింఛన్లు ఇవ్వాలని, పది కిలోల బియ్యం, కొంత డబ్బు ఇచ్చి ఆదుకోవాలని కోరుతున్నాను. అలాగే, చేనేత రంగానికి సంబంధించి చూస్తే, రైతుల ఆత్యహత్యలు ఏ విధంగా జరుగుతున్నాయె... నిన్న పత్రికలలో చూస్తే, 2 చేనేత కార్మికులు ఆత్యహత్యలు చేసుకున్నారు, 6 రైతులు ఆత్మహత్యలు చేసుకున్నారు. ఈ రకమైన వార్తలు

వస్తున్నాయి. చేనేత వృత్తి మన రాష్ట్రంలో ప్రధానమైన వృత్తి. దీనికి సంబంధించి ఈ బడ్జెట్‌లో కేవలం 76.80 కోట్లు కేటాయించారు. ఇది చాలా అన్యాయంగా ఉంది. తమిళనాడులో చూస్తే 250 కోట్లు కేటాయించారు. మన రాష్ట్రంలో కేటాయింపులు చాలా తక్కువగా ఉన్నాయి. అందువల్ల ఈ కేటాయింపులు పెంచాలని కోరుతున్నాను. మన ఈ ప్రసంగంలో పాళీ వస్త్ర జనత చీరలు ప్రవేశపెడుతున్నామని అన్నారు. దానిని ప్రవేశపెట్టాలని, చేనేత వృత్తిని నమ్ముకొని పనిచేసే వారికి ఎటువంటి ఇబ్బందులు లేకుండా చూడాలని కోరుతున్నాను.

అధ్యక్షా, చేనేత వృత్తి రక్షణకు, సహకార సంఘాలు, చేనేత కురువు ఉపాధికి తీసుకున్న చర్యలేమిటి? దీనికి కేటాయింపులు ఎంత? ఉత్పత్తులు వెంటనే ప్రొక్యూర్ చేసి డబ్బులు చెల్లించడానికి ఆలోచన చెయ్యాలి. అదే విధంగా వృద్ధులకు పెన్షన్ ప్రవేశపెట్టారు చాలా మంచిదే! అయితే ఆకలి చావులు, ఆత్మహత్యలు చేసుకునేటటువంటి చేనేత కార్మిక కుటుంబాలకు ఎక్స్‌గ్రేషియా చెల్లించాలని మేము ఇది వరకు చెప్పాము. ప్రకాశం జిల్లా చీరాలలో వృద్ధ దంపతులు ఆత్యహత్య చేసుకుంటున్నామని మంత్రి రోశయ్య గారికి ఉత్తరం వ్రాసారు. మాకు మరొక మార్గం లేని పరిస్థితులలో ఆత్మహత్యలు చేసుకుంటున్నామని రాసారు. ఇలాంటి అనేక సమస్యలు చేనేత రంగం ఎదుర్కుంటుందని మనవి చేస్తూ, దీనికి సంబంధించి ఆలోచన చెయ్యాలని కోరుతున్నాను. ఇక్కడ పరిశ్రమలకు 293 కోట్ల కేటాయించామన్నారు, సరే బాగానే కేటాయించారు. అయితే, కేటాయింపులు నామమాత్రంగా ఉన్నాయని నేను అభిప్రాయపడుతున్నాను. ఈ కేటాయింపుల ద్వారా మూసేసిన పరిశ్రమలను ఏ మేరకు తెరిపించగలరు? ప్రభుత్వం వైపునుండి ఈ విషయంలో స్పష్టమైన హామి ఇవ్వవలసిన అవసరం ఉంది. అదే విధంగా సహాయ, చెక్కర, నూనె మిల్లులు, డైరీ ఇతర రంగాలలో మూసి వేసిన పరిశ్రమలను తెరిపించడానికి ప్రభుత్వం ఏమైనా ఆలోచిస్తుందా? ఆలోచన చెయ్యాలని నేను కోరుతున్నాను. ఈ ఉపాధి అవకాశాలతో తెరిపిస్తే మెరుగయ్యే అవకాశం ఉంది. చిన్న తరహా పునరుద్ధరణ పథకాన్ని ప్రవేశపెట్టడం అది మంచి పరిణామం. కొంత మంది నిరుద్యోగ యువతకు ఉపాధి దొరికే అవకాశం ఉంటుంది. ఈ రకమైన దాని పైన ఆలోచన చేస్తే మంచిదని నేను ప్రత్యేకంగా అభిప్రాయపడుతున్నాను. సరే, మన బడ్జెట్ ప్రసంగం చూసుకుంటే, 6 రోజులు సాగ లేదు. ఈ రోజు సాగుతుంది. ఈ రోజు సాగడం అంటే నిన్న బి.ఎ.సిలో తీసుకున్న నిర్ణయాలను తూచాతప్పకుండా అమలు అవుతున్నాయని భావిస్తున్నాము. ప్రధాన ప్రతిపక్షమైన తెలుగుదేశం కాని అధికార పక్షం కాని .. అనుకున్న ప్రకారం ఈ రోజు జరుగుతుంది. చాలా సంతోషం. అయితే, ఈ ఫ్యాక్షనిజానికి సంబంధించి, ఫ్యాక్షన్ హత్యలకు సంబంధించి మా పార్టీ కార్యదర్శి శ్రీ సురవరం సుధాకర్ రెడ్డి, ఎం.పి టి.డి.పి పార్టీ అధ్యక్షునికి అలాగే ముఖ్యమంత్రి గారికి, కాంగ్రెస్ పార్టీ అధ్యక్షునికి కూడా ఉత్తరం వ్రాసారు. ఈ రెండు పార్టీలలోనే ఫ్యాక్షనిస్టులున్నారు కాబట్టి వారిని దూరం పెట్టండి, మీరు సీట్లు ఇవ్వకండి అన్నారు. మొత్తం మీద వాళ్ల కుటుంబాలను దూరం పెట్టడం వల్ల నేరమయ రాజకీయాలను అంతమొదించడానికి రాబోయే పెనుకొండ ఉప ఎన్నికల నుండి ప్రారంభించండి. ఎక్కడ ఫ్యాక్షనిజం ఉంటే అక్కడ ఈ రెండు పార్టీల వాళ్లు వారిని వెలివేయడం ద్వారా, వారిని దూరంగా పెట్టడం ద్వారా ఆ కుటుంబాలకు టికెట్స్ ఇవ్వకుండా నిరోధించడం వల్ల ప్రయోజనకరంగా ఉంటుంది. ముఖ్యమంత్రి గారు నిన్న మాట్లాడుతూ మేము తప్పని సరిగా అటువంటి వారికి టికెట్ ఇవ్వమని చెప్పారు, తెలుగు దేశం పార్టీ వైపు నుండి కూడా ఆ విధంగా ప్రకటిస్తే బాగుంటుందని అభిప్రాయపడుతున్నాను. లోక్‌సత్తా కన్వీనర్ జయప్రకాశ్ నారాయణ్ కూడా చెప్పారు, ఈ రెండు పార్టీలలో ఫ్యాక్షనిస్టులున్నారని ఎన్నికల కంటే ముందే వారు చెప్పారు. అందుకని రెండు పార్టీలను అపీల్ చేస్తున్నాము, ఫ్యాక్షనిస్టులను దూరంగా ఉంచాలని కోరుతున్నాము. అదే విధంగా శాంతభద్రతలకు సంబంధించి విషయాన్ని మనం లోతుగా పరిశీలించాలి. ఈ ప్రభుత్వం

అధికారంలోకి వచ్చిన తరువాత మావోయిస్ట్, నక్సలైట్లకు సంబంధించి జనశక్తి వారితో ప్రత్యేకంగా చర్చలు జరిపారు. మొదటి దఫా చర్చ జరిగింది. సామాజిక, ఆర్థిక సమస్యగా గురించారు. అయితే, కమ్యూనిస్ట్ పార్టీలుగా వామపక్షాలుగా మేము మొదటి నుండి భూ సమస్య మీద మాట్లాడుతున్నాము. వాళ్లు కూడా అదే పెట్టారు. భూ సమస్యలతోబాటు అనేక సమస్యలున్నాయి. మౌలిక సమస్యలు, కనీస సమస్యలు, ఉపాధి సమస్యలకి సంబంధించి ప్రభుత్వం అధ్యయనం చేసి వీటి పరిష్కారం కోసం ప్రయత్నం చేస్తే బాగుంటుంది. మొదటి దఫా చర్చలయ్యాయి. రెండో దఫా చర్చలు జరగలేదు. కర్నూలు జిల్లాలో 8 మంది గిరిజనులను తీసుకెళ్లి కాల్చి చంపారని చెప్పారు. రోజు రోజుకు శాంతిభద్రతలు దూరమవుతున్నట్లుగా కనిపిస్తుంది. భుటకపు ఎన్‌కౌంటర్లు కాని కరీంనగర్‌లో బాగా ఎన్‌కౌంటర్లు అయ్యాయని, అన్యాయంగా జరిగాయని మన మంత్రివర్యులు పెద్దలు సత్యనారాయణ రావు గారు చెప్పారు. నా జిల్లాలో జరిగాయని ఆయన ఆవేదన వ్యక్తం చేశారు. ఇలాంటివి రాకుండా పోలీస్ యంత్రాంగాన్ని కట్టడి చేయడం కాని అదే విధంగా ఇటు నక్సలైట్లు వ్యక్తిగత హింసను మానుకోడం ద్వారా గాని రెండవ దఫా చర్చలు చేసి మన రాష్ట్రంలో శాంతి నెలకొల్పడానికి, ప్రత్యేక పరిస్థితులు నెలకొల్పడానికి , పేదరికాన్ని దూరం చేయడానికి ప్రభుత్వం ఇనిషియేట్ చేసి మధ్యవర్తుల ద్వారా ప్రయత్నిస్తే బాగుంటుందని మనవి చేస్తున్నాను.

మ. 2.00

ఎక్సైజ్ పాలసీకి సంబంధించి 2004-05 టాడీ చట్ట సవరణతో పాటు, సహకార సంఘాలకు సంబంధించి రెంటల్స్‌ను తగ్గించాలి. కల్తీ కల్లు చేసే నేరస్థులను శిక్షించాలి. ఆధునిక సాంకేతిక పద్ధతులను అనుసరించి, కల్లు గీత పరిశ్రమలను అభివృద్ధి చేసి, కల్లు గీత కార్మికుల సంక్షేమం కోసం సమగ్ర చట్టం ప్రవేశ పెట్టాలని మేము అభిప్రాయ పడుతున్నాను. ఈ తాటి చెట్లు, ఈత చెట్లకు సంబంధించి రెండు ఈత చెట్లయితే ఒక తాటిచెట్టుతో సమానం అనే పద్ధతిలో ఎక్సైజ్ అధికారులు లెక్కలు చెబుతున్నారు. ఈత చెట్టుకు పారే కల్లుకి, తాటిచెట్టుకి పారే కల్లుకీ తేడా ఉంటుంది. నాలుగు చెట్లయినా సమానం కాదు. దేనికి దానికే లెక్క చెయ్యవలసిన అవసరం ఉంది. రెంటల్స్‌కు సంబంధించి పునరాలోచన చెయ్యాలి. రాష్ట్రవ్యాప్తంగా గీత కార్మికులు ముంజలు తెచ్చుకుని అమ్ముకుంటున్నారు. కల్లు తెస్తే నిరోధిస్తున్నారు. ఇది ఏ మేరకు న్యాయం? అందు వల్ల క్రొత్త చట్టంలో లోతుగా అధ్యయనం చేసి వారికి చెయ్యాలని మనవి చేస్తున్నాను. బ్రాందీ షాపుల విషయంలో సిండికేట్ అయ్యారని, గతంలో అన్యాయం జరిగిందని, క్రొత్తగా పెడతామని ప్రయత్నం చేస్తున్నారు. ఎన్నికలకు ముందు స్లోగా మద్యపాన నిషేధం తెస్తామని అన్నారు. బ్రాందీ షాపులు ఎక్కువగా పెట్టడం వల్ల పేదలకు అందుబాటులోకి తెస్తున్నారనే అభిప్రాయం కలుగుతోంది. ఇప్పటికే పేదలు గుడంబాతో ఆరోగ్యాలు చెడగొట్టుకుని, చనిపోతున్నారు. మద్యపానం అందుబాటులోకి తేవడం వల్ల ఆర్థికంగా అప్పులపాలయ్యేందుకు కారణం అవుతుంది. వీలయినంత వరకు తగ్గించేందుకు ప్రయత్నం చెయ్యాలి. మద్యపాన నిషేధ కమిటీ పెద్దలు వచ్చారు. నేను వారిని సి.ఎం గారి వద్దకు తీసుకు వెళ్లాను. దానికి సంబంధించి మాట్లాడితే మంచిదని ఈ సందర్భంగా ప్రత్యేకంగా కోరుతున్నాను.

ఇళ్ల స్థలాలకు సంబంధించి సీరియెస్‌గా చర్చ జరుగుతోంది. రంగారెడ్డి, హైదరాబాదు జిల్లాలలో, ప్రతి జిల్లాలో కూడా సమస్యలు ఉన్నాయి. 5 లక్షల మంది ఇళ్ల స్థలాలు లేని నిరుపేదలు ఇక్కడున్నారు. సింగరేణి కాలనీలో ఒక దుర్మార్గుడు నిప్పు వేస్తే, మొత్తం కాలిపోయింది. 2500 గుడిసెలు దగ్ధం అయ్యాయి. చాలా చోట్ల గుడిసెలు వేసుకుంటున్నారు. ముఖ్యమంత్రిగారితో మాట్లాడాము. వారు జి ప్లస్ 2 ఇస్తామన్నారు. మేము జి ప్లస్

1 ఇవ్వమన్నాము. ఏదయినా సరే ఏదో రకంగా ఇవ్వాలని కోరుతున్నాము. ఇళ్ల స్థలాలు లేని వారికి, నివాసం లేని వారికి ఇవ్వడం ద్వారా ప్రభుత్వం చిత్తశుద్ధితో ప్రవర్తించాలని కోరుతున్నాను.

ఎస్.సిల వర్గీకరణకు సంబంధించి సుప్రీం కోర్టు అభిప్రాయాన్ని వ్యక్తం చేసింది. రాజ్యాంగ సవరణ చేసి, మాదిగలు, ఇతర కులాల ప్రయోజనాలను కాపాడడానికి తక్షణ చర్యలు తీసుకోవాలని, అందుకు గాను కేంద్రం మీద వత్తిడి చేసే ప్రయత్నం చేస్తే బాగుంటుందని కోరుతున్నాను.

విద్య, వైద్య రంగాల పరిస్థితి ఒకసారి లోతుగా చూస్తే, విద్యకు సంబంధించిన అంశం మీద అనేక సందర్భాలలో చెబుతూ వచ్చాము. విద్య అనేది ప్రాథమిక విద్య వరకూ కొంత శ్రద్ధ తీసుకుంటోంది. ఇప్పటికే ప్రైవేటు విద్య బాగానే ఏర్పడింది. ఒక విధంగా 10వ తరగతి వరకు ప్రభుత్వపరంగా ఒక మోస్తరుగా ఉంది. ఏం లేదని చెప్పలేము. జూనియర్ కాలేజీలకు వచ్చేసరికి మొత్తం ప్రైవేటు అవుతోంది. మండలానికి ఒక జూనియర్ కాలేజీ కూడా లేదు. చాలా అన్యాయంగా ఉంది. డిగ్రీ కాలేజీ నియోజక వర్గానికి ఒకటి కూడా లేదు. ప్రభుత్వం విద్య పట్ల నిర్లక్ష్యం చేస్తోంది, చిన్న చూపు చూస్తోంది. 10 వ తరగతి వరకే ఆపేస్తున్నారు. విద్య అందుబాటులో లేకపోవడం, డబ్బు లేక పోవడం, దూరంగా వెళ్లి చదువుకోవలసి వచ్చే పరిస్థితుల వల్ల ఆపేస్తున్నారు. పేదరికం ప్రతిభను అడ్డుకుంటోంది. దానికి సంబంధించి ప్రభుత్వం ఆలోచిస్తే మంచిదని మా అభిప్రాయం. మండలానికి ఒక జూనియర్ కాలేజీ ఇస్తామని గతంలో రామారావుగారు చెప్పారు. చదువు అందుబాటులో లేని పరిస్థితి ఉందన్నారు. ఆ పరిస్థితులలో దాని గురించి ఆలోచించాలని ఈ సందర్భంగా కోరుతున్నాను.

వైద్యానికి సంబంధించి కేటాయింపులు కనిపిస్తున్నాయి. వేరే ఉద్దేశంతో మాట్లాడనవసరం లేదు. కేటాయింపులు ఉన్నప్పటికీ కూడా 17 వందల కోట్లు లేదా 18 వందల కోట్ల రూపాయలో కేటాయిస్తున్నారు. అయితే డాక్టర్ల పోస్టులు ఖాళీగా ఉన్నాయి. గ్రామీణ ప్రాంతాలలో పేదలకు వైద్యం అందుబాటులో లేదు. ఎ.ఎన్.ఎం పోస్టులు ఖాళీగా ఉన్నాయి. వైద్యం అందుబాటులో లేక పేదల అందుకోసం పట్టణాలకు పోయి, డాక్టర్ల కన్సల్టేషన్ ఫీజు ఇచ్చుకుని, మందులు కొనుక్కుని, టెస్టులకు అడ్డగోలుగా డబ్బు చెల్లించవలసి వస్తోంది. వైద్యం పేదలకు అందుబాటులో లేక, వారు అప్పులపాలయి, ఆత్మహత్యల పాలవుతున్నారు. హార్ట్ఎటాక్ వస్తే, ఇంక అవుటే. డబ్బు ఉండదు. సి.ఎం, పి.ఎం రిలీఫ్ ఫండ్ రాదు. అది వచ్చేసరికి జీవితం చాలించుకునే పరిస్థితి ఉంది. దానికి సంబంధించి కూడా ఆలోచించాలి. గ్రామీణ ప్రాంతాలలో వైద్యం అందుబాటులోకి తేవడానికి కార్యాచరణ పథకాన్ని రూపొందించే అవసరం ఉంది. ఈ మధ్యన నేను ముఖ్యమంత్రిగారితో్ప మాట్లాడాను. ప్రిన్సిపల్ సెక్రెటరీ సుబ్బారావుగారితో మాట్లాడాను. వారు చెప్పారు. 1000 మంది డాక్టర్స్‌ను ఇస్తున్నామని ముఖ్యమంత్రిగారు నిన్న కూడా అన్నారు. దాంతో సరిపోదు. మొత్తం మీద స్ట్రీమ్‌లైన్ చెయ్యాల్సిన అవసరం ఉంది. ఈ శాఖకు మంత్రి లేక, ముఖ్యమంత్రిగారి వద్దనే ఉండడం వల్ల అంతగా న్యాయం జరగడం లేదని మా అభిప్రాయం. దీనిపై లోతుగా ఆలోచిస్తే మంచిదని మా అభిప్రాయం. పేదలుకు వైద్యం లేక, విద్య అందుబాటులో లేదు. వారికి బ్రతకాలనే కోరిక, బాగు చేసుకోవాలనే భావం, ఆరోగ్యం మెరుగుపరచాలనే ఆలోచన ఉన్నందు వల్ల, వైద్యం అందుబాటులో లేక చిక్కులు ఎదుర్కుంటున్నారు. వైద్యాన్ని అందుబాటులోకి తేవాలి. దానికి పద్ధతులు ఉన్నాయి. వాటిని అనుసరించి, తప్పకుండా ప్రయత్నం చెయ్యవలసిన అవసరం ఉంది. ఫ్లోరైడ్ సమస్య గురించి చెప్పారు. అటువంటి ప్రాంతాలలో త్రాగు నీరు సమస్యకు సంబంధించి సీరియెస్‌గా తీసుకుని, అవసరమయితే కేంద్రంతో మాట్లాడే ప్రయత్నం చెయ్యవలసిన అవసరం ఉంది.

మౌళిక సదుపాయాలకు సంబంధించి రోడ్ల పరిస్థితి కొంత మెరుగయింది. గత ప్రభుత్వం నుంచీ కొంత నడుస్తోంది. ఇప్పుడు కూడా బడ్జెట్‌లో కేటాయించారు. అయితే అనుకున్న పద్ధతిలో ఇంకా ముందుకు పోవడానికి, ఇంకా లోతుగా ప్రయత్నం చేసే అవసరం ఉంది. రవాణా సౌకర్యాలు పెంపొందించవలసిన అవసరం ఉంది

గిరిజన సంక్షేమానికి సంబంధించి చాలా చోట్ల ఐ.టి.డి.ఎల ద్వారా సంక్షేమ కార్యక్రమాలను అమలు చేస్తున్నారు. స్కాటర్డ్‌గా ఉన్న లంబాడీ తండాలకు ఐ.టి.డి.ఎల ఏర్పాటు వీలు లేదు. గిరిజన తండాలకు ఏ విధమైన సంక్షేమ పథకాలు ఇచ్చే పరిస్థితి లేదు. దానికి సంబంధించి, గిరిజన ప్రాంతాలలో సంక్షేమ పథకాల అమలు అవరోధకంగా ఉంది. తండాలు దూరంగా ఉండడం వల్ల, సుదూరంగా ఉండడం వల్ల పథకాలు చేరడం లేదు. దేవర కొండ ప్రాంతంలో ఆడశిశువులను గిరిజనులు అమ్ముకుంటున్నారు. గతంలో వాటి అభివృద్ధికి ప్రత్యేక ప్యాకేజీని ఇచ్చారు. కానీ అది ఇంత వరకూ అమలులో లేదు. అక్కడే కాదు.మిగతా గిరిజన ప్రాంతాలలో కూడా అటువంటి పరిస్థితి ఉంది. దానికి సంబంధించి కూడా ప్రత్యేకంగా గతంలోకూడా చెప్పడం జరిగింది. విడివిడిగా ఉన్న తండాలకు సంబంధించి తప్పకుండా చర్య తీసుకుంటామని అన్నారు. తీసుకోవాలని ప్రత్యేకంగా కోరుతున్నాను.

బి.సిల సంక్షేమానికి సంబంధించి ఏదో ఒక వృత్తి మీద ఆధారపడి లేరు. అనేక వృత్తుల మీద ఉన్నారు. 50 శాతంగా గల బి.సిలున్నారు. వారి పరిస్థితి అర్థం చేసుకోవలసిన అవసరం ఉంది. వారిలో వివిధ వృత్తులు రోజు రోజుకూ నీరసపడుతున్నాయి. నిర్వీర్యం అవుతున్నాయి. నిరాశానిస్పృహలతో కొట్టుమిట్టాడుతున్నారు. చేతి వృత్తుల వారు బి.సిలలో ఎక్కువగా ఉంటారు కనుక వారికి సంబంధించి బడ్జెట్ కేటాయింపులు సరిపోవు. గతంలో బి.సిలకు స్కాలర్‌షిప్స్ కూడా ఇవ్వలేని పరిస్థితి ఉంది. వారి సంక్షేమానికి ప్రత్యేకంగా చర్యలు తీసుకోవాలి. జనాభాలో సగ భాగంగా గల వారి ఉన్నతికి కృషి చెయ్యాలని, వారిని ఆదుకోవాలని ప్రత్యేకంగా కోరుతున్నాను.
మ 2.10

పోయిన సారి రు.264 కోట్లు పెట్టారు. ఇప్పుడు రు.299 కోట్లు పెట్టారు. ఇవి సరిపోతాయని చెప్పి నేను భావించడం లేదు. గొర్రెల పెంపకం దారులు ఉన్నారు. రజకులు ఉన్నారు. రజకులకు దోబీఘాట్స్ లేకుండా అనేక గ్రామాలు ఉన్నాయి. గతంలో చెరువులు, కుంటలు ఉండేవి. చాకలి రేవులు ఉండేవి. ఇప్పుడు దోబీఘాట్స్ తప్ప మరొక మార్గం లేదు. కాబట్టి దోబీఘాట్స్ నిర్మాణానికి సంబంధించి నేను ఇందాక చెప్పిన చర్యలు తీసుకోవాలి. కమ్మర, కుమ్మర, కార్పెంటర్స్, గోల్డ్‌స్మిత్స్ వీరు కూడా బిసిల క్రిందకు వస్తారు. వారి సంక్షేమానికి సంబంధించి ప్రభుత్వం ప్రత్యేకమైన శ్రద్ధ తీసుకోవలసిన అవసరం ఉంది అని నేను అభిప్రాయపడుతున్నాను.

అలాగే మైనారిటీలకు సంబంధించిఈసారి కొంచెం కేటాయింపులు పెంచినా, మైనారిటీల రిజర్వేషన్‌కు సంబంధించి ఈ రోజున రాజ్యాంగ బద్ధంగా పెండింగ్‌లో ఉండి, చెల్లదని అన్నారు కాబట్టి మళ్లీ దానికి సవరణ తెచ్చి కూలంకషంగా చర్చించవలసిన అవసరం ఉంది. మైనారిటీలకు 5 శాతం రిజర్వేషన్ ప్రభుత్వం ప్రకటించింది. ఆనాడు ఎన్నికలలో వాగ్ధానం చేశారు. దానిని అమలు పరచడానికి జి.ఓ తీసినా అమలు కాలేదు కాబట్టి ఇక్కడ ప్రత్యేకమైన పద్ధతులలో అమలు చేయడానికి ఆలోచన చేయాలని కోరుతున్నాను. వారికి

అప్పులు ఇచ్చిన విషయంలో కూడా సబ్సిడీ లేని పరిస్థితి ఉందని మైనారిటీలు ఆవేదన వ్యక్తం చేస్తున్నారు. దానిని దృష్టిలో పెట్టుకుని ప్రత్యేకమైన ఆలోచన చేయాలని నేను కోరుతున్నాను.

ఎస్.సిలకు సంబంధించి భూమి కొనుగోలు పథకాన్ని ప్రవేశ పెట్టినా ఎకరానికి రు.25 వేలు ఈ రకమైన రేట్లు ఉన్నందువల్ల ముందుకు వచ్చే పరిస్థితి లేదు. రు.40 వేలకు కూడా దొరకని పరిస్థితి ఉంది. పెరిగిన ధరవరలు, పరిస్థితులు
దృష్టిలో పెట్టుకుని వీరికి తప్పనిసరిగా భూమి కొనుగోలు చేసి ఇచ్చే ల్యాండ్ పర్చేజింగ్ స్కీమ్ లో దానిని రేటు పెంచి ఎస్సిలకు సంబంధించి కొనుగోలు విషయంలో కూడా ప్రత్యేకమైన చొరవ చూపాలని ప్రభుత్వాన్ని కోరుతున్నాను. ఎస్సిలకు సంబంధించిన చేతివృత్తులు చేసుకునే వారికి ప్రోత్సాహం ఇవ్వాలని కోరుతున్నాను. అలాగే మహిళల సాధికారత కోసం ప్రభుత్వం ఈసారి రు.356 కోట్లు కేటాయించారు. మంచిదే. పొదుపు సంఘాలను మనం కూడా చూస్తున్నాము. మండలానికి కోటి రూపాయల చొప్పున 25 పైసలకే వడ్డీకి ఇస్తున్నారు. మంచిదే. అభినందించదగ్గ పరిణామమే. మహిళలలో నూతన ఉత్తేజం కలుగుతోంది. చైతన్యం వస్తోంది. మహిళలకు వారికి కావలసిన చిన్న చిన్న కుటీర పరిశ్రమలు ఏర్పరచుకోవడానికి సహాయం అందజేయాలి. ముఖ్యమంత్రి గారు ఈ మధ్య చైనా కి వెళ్లి వచ్చారు. చైనా అభివృద్ధి చెందింది అంటే గ్రామీణ ప్రాంతాల అభివృద్ధి, చేతివృత్తుల వారిఅభివృద్ధి, ఆర్టిజాన్స్‌కు సంబంధించిన అభివృద్ధే కారణం. చేతి కళల్లో నైపుణ్యం మూలాన చైనా దేశం అభివృద్ధి చెందిన పరిస్థితి ఉంది. దానికి సంబంధించి ఈ ప్రభుత్వం చైనాను ఆదర్శంగా తీసుకుంటామన్న భావన వ్యక్తం చేసింది. కుటీర పరిశ్రమలను అభివృద్ధి చేయడానికి, మార్పు తీసుకురావడానికి మహిళల్లో చైతన్యం తీసుకు రావడానిక ప్రయత్నం చేయవలసిన అవసరం ఉందని నేను ప్రత్యేకంగా అభిప్రాయపడుతున్నాను.

యువజన సంక్షేమానికి సంబంధించి గతంలో తక్కువ కేటాయింపు చేశారు. ఇప్పుడు ఎక్కువ కేటాయింపులు చేశాము. రాజీవ్ యువజన పథకాన్ని సక్రమంగా అమలు చేస్తామని ప్రభుత్వం చెబుతోంది. చెప్పిన దానిని అమలుపరచాలి. అనేకమంది యువకులు ఉపాధి లేక నిరుద్యోగ సమస్యతో కొట్టుమిట్టాడుతున్నారు. మన రాష్ట్రంలోప్రభుత్వ కార్యాలయాల్లో దాదాపు 2.50 లక్షల ఉద్యోగాలు ఖాళీగా ఉన్నాయి. వాటిని భర్తీ చేయడానికి పబ్లిక్ సర్వీస్ కమిషన్ ద్వారా మేము చేస్తాము అని ప్రభుత్వం చెబుతోంది. ఎమ్.పీ.ఓలు 5 వేల మంది బయటకు పోయారు. ఉద్వాసన పలికారు. కంట్రాక్ట్ పద్ధతి గతంలో ప్రవేశ పెట్టారు. అన్ని ప్రభుత్వ శాఖలలో కంట్రాక్ట్ ఉద్యోగులు ఉన్నారు. ఇప్పుడు ఉన్న పరిస్థితులలో ఈ నిరుద్యోగ యువకులకు ఉద్యోగ అవకాశాలు కల్పించి ఉపాధి అవకాశాలు పెంచమని తమరి ద్వారా ప్రభుత్వాన్ని కోరుతున్నాను. ఖాళీలు భర్తీ చేసి స్ట్రీమ్‌లైన్ చేసి పలు సంస్థలు తీసుకు వచ్చి వీలయినంత వరకు మార్పులు తీసుకురావడానికి ప్రయత్నం చేయాలి.

అలాగే ఈరోజున సాగునీటి, తాగునీటి రంగాలపైన ప్రభుత్వ దృష్టి కేంద్రీకరించింది. చాలా మంచి పరిణామమే. రానున్న కాలంలో ఈ సంవత్సరం మంచి కేటాయింపులు చేస్తున్నారు. అలాగే వ్యవసాయం రంగం పైన ఎక్కువ కేటాయింపులు పెట్టే పరిస్థితులు ఉన్నాయి. ప్రభుత్వం కేటాయించిన కేటాయింపులను నేను బలపరుస్తున్నాను. వ్యవసాయ కార్మికులు గ్రామాలలో ఎక్కువగా ఉన్న సంగతి మీకు తెలుసు. పేద వారికి సంబంధించి కేంద్రంలో యునైటెడ్ ఫ్రంట్ ప్రభుత్వం అధికారంలోఉన్నప్పుడు 18 మాసాలలో కేంద్రం వ్యవసాయ కార్మికులకు సమగ్ర చట్టాన్ని తీసుకు రావడానికి ప్రయత్నం చేసింది. సమగ్ర కేంద్ర వ్యవసాయ

చట్టాన్ని తీసుకు వచ్చి పార్లమెంటులో ప్రవేశ పెట్టారు. అంతలో ప్రభుత్వం పడిపోయి ఆగిపోయింది. మన దగ్గర కూడా వ్యవసాయ కార్మికులకు సంబంధించి ప్రత్యేకమైన చర్యలు తీసుకోవాలని నేను అభిప్రాయపడుతున్నాను.

అలాగే సహకార రంగానికి సంబంధించి చాలా ప్రాముఖ్యత ఉంది. ఆ రోజున పెద్దలు అందరూ కలలు కన్నారు. సహకార రంగాలు స్వాహాకారం అయిపోయిన పరిస్థితి. నిర్వీర్యం అయిన పరిస్థితి ఈ మధ్య కాలంలో హైదరాబాదులో చూస్తున్నాము. కృషి, చార్మినార్, వాసవి, ప్రుడెన్షియల్ సహకార బ్యాంకులు చాలా అధ్వాన్నంగా తయారయ్యాయి. డిపాజిటర్స్ అందరూ ఆత్మహత్యలు చేసుకున్నారు. ఆందోళన చెందిన పరిస్థితి ఉంది. దానిలో మమ్ములను కూడా రాష్ట్రంలో కమిటీ మెంబర్లుగా నలుగురు ఎమ్.ఎల్.ఏలను అధికారులతో కలిపి వేసింది. దాని పరిస్థితి ఏమంటే డబ్బులు ఉండి కూడా విల్‌ఫుల్ డిఫాల్టర్స్ అప్పులు చెల్లించకుండా ఉన్నారు. తరువాత మేనేజ్‌మెంట్‌లతో ఉన్న ఛైర్మన్‌లు, డైరెక్టర్లు. వీరు కూడా అప్పులు తీసుకుని చెల్లించకుండా చాలా అన్యాయం చేసిన పరిస్థితి. చార్మినార్, వాసవి బ్యాంకుల పరిస్థితి చాలా ఘోరంగా ఉంది. సి.బి.ఐ ద్వారా ఈ నేరస్తులను విచారణ జరిపి శిక్షించడంతోబాటు వారి వ్యక్తిగత ఆస్థులను డిపాజిటర్లకు చెల్లించడానికి ప్రభుత్వం పూనుకోవాలి అని ఈ సందర్భంగా ప్రత్యేకంగా మీ దృష్టికి తీసుకు వస్తున్నాను. ఉద్దేశ పూర్వకంగా బకాయిలు ఎగవేసే వారి వద్ద నుంచి నిక్కచ్చిగా రుణాలను వసూలు చేయాలి. నియంత్రణ అధికారుల వైఫల్యం కారణంగా బ్యాంకులు పతనం అవుతున్నాయి. కేంద్ర, రాష్ట్ర ప్రభుత్వాలు బాధ్యత వహించి డిపాజిటర్లకు నష్టం రాకుండా వడ్డీతో సహా డిపాజిటర్లకు తిరిగి చెల్లించేట్లు చూడాలి. ఇందుకోసం చార్మినార్, వాసవి, ప్రుడెన్షియల్ బ్యాంకుల ఆస్థులను ఇతరం బ్యాంకులతో విలీనం చేసి వాటిని పరిరక్షించడానికి కృషి చేయాలి అని తమరి ద్వారా ప్రభుత్వాన్ని కోరుతున్నాను. ఈ రకమైన పరిస్థితులలో మొత్తం సహకార రంగం ఎటువైపు అన్న ప్రశ్న ఉదయిస్తున్నది. నిన్న కూడా ప్రత్యేకంగా చెప్పడం జరిగింది. సహకార రంగం నిర్వీర్యం అయిన పరిస్థితులలో మరింత పటిష్టం చేయడానికి సహకార రంగంలో బోగస్ సభ్యత్వం తీసివేయడం మంచిదే కానీ, నష్టాలలో ఉంది కాబట్టి, వయబిలిటీ లేదు కాబట్టి తీసి వేస్తాము, మండలానికి ఒక్కటి కూడా ఉంచము అనే పద్ధతి మంచిది కాదు. వీలయినంత వరకు సహకార రంగాలను పరిరక్షించడానికి, కాపాడడానికి కృషి చేయవలసిన అవసరం ఉంది అని నేను ప్రత్యేకంగా ప్రభుత్వాన్ని కోరుతున్నాను.

అలాగే ఈ రోజున బీడీ కార్మికులకు సంబంధించిన కార్మికులు లక్షల సంఖ్యలో ఉన్నారు. వారు చాలా ఇబ్బందికర పరిస్థితులలో ఉన్నారు. వారికి సంబంధించి ఈ మధ్య అనేకమైన మార్పులు కలుగుతున్నాయి. విదేశాలలో కొనే పరిస్థితి లేదు. అమ్మే పరిస్థితి లేదు. సేల్స్ లేవు. అందువల్ల పర్చేజెస్ లేవు అని యాజమాన్యం చెబుతోంది. బీడీ పరిశ్రమలో మహిళా కార్మికులు ఎక్కువ. వారు ఆందోళన చెందుతున్నారు. వారికి పక్కా ఇళ్లు, వారి పిల్లలకు స్కాలర్‌షిప్స్, వైద్యం లాంటి సౌకర్యాలు కల్పించడానికి ప్రత్యేకమైన కృషి చేయవలసిన అవసరం ఉంది.

మన రాష్ట్రంలో ప్రధానంగా ఈ ప్రభుత్వ సెక్టార్‌లో రెండు పెద్ద పరిశ్రమలు ఉన్నాయి. సింగరేణీ కాలరీస్‌కు సంబంధించి రోజు రోజుకు ప్రైవేటు పరం చేసే పరిస్థితులలో గత ప్రభుత్వం ప్రపంచ బ్యాంకు ఒప్పందం చేసుకున్న దాని మీద మనం అందరమూ విమర్శించాము. సింగరేణీని పరిరక్షించడానికి, కాపాడడానికి, ప్రేవేట్ పరం చేయకుండా ఉండడానికి దానిని కార్మికులకు కావలసిన పద్ధతిలో సౌకర్యాలు

కల్పించడం లేదు. ప్రభుత్వరంగ సంస్థలలో సింగరేణీ పెద్ద పరిశ్రమ. సింగరేణీని పరిరక్షించడం ద్వారా ప్రభుత్వ రంగ సంస్థను కాపాడిన వారం అవుతాము. కొంతమంది కుటుంబాలను మనం పోషించిన వారం అవుతాము.

ఆర్.టి.సి గురించి ఈ సభలో చర్చ జరిగింది. ఇది కూడా పెద్ద ప్రభుత్వ రంగ సంస్థ. దీనికి మేనేజ్‌మెంట్ వైపు రోజు రోజుకు వైఫల్యం చెందుతున్నారు. మనవైపు నుంచి ఆర్.టి.సి కి కొన్ని నష్టాలు జరుగుతున్నాయి. ప్రెస్ రిపోర్టర్లకు, ఎమ్.ఎల్.ఏలకు, ఫ్రీడం ఫైటర్స్‌కు రాయితీలు ప్రకటించినందువల్ల నష్టం జరుగుతోంది. డీజిల్ ధరలు అడుగడుగునా పెరుగుతున్నందున అనేక ఇబ్బందులు వస్తున్నాయి. ఆర్.టి.సి ని పరిరక్షించాలి. ప్రైవేటు బస్సులకు వేసిన టాక్స్‌కంటే ఎక్కువ టాక్స్ ఆర్.టి.సి బస్‌ల పైన వేస్తున్నారు. ఇది చాలా అన్యాయంగా ఉంది. దానిని కూడా సమతుల్యం చేయడానికి తగిన చర్యలు తీసుకోవాలి. ఇంకా అనేక సమస్యలు ఉన్నాయి.

వ్యవసాయానికి సంబంధించి మనం చెబుతున్నవి అన్నీ కూడా గ్రామీణ ప్రాంతాలలో అమలు కావలసిన అవసరం ఉంది. వ్యవసాయానికి గణనీయంగా ఉపయోగపడే సంపద పశువులు. పశు వైద్యానికి సంబంధించి హాస్పిటల్స్ గతంలో ఏమీ ఏర్పాటు చేయలేదు. ఈ ప్రభుత్వం అయినా 3, 4, 5 గ్రామాలకు కలిపి ఒక హాస్పిటల్ ఏర్పాటు చేయడం ద్వారా పశువుల ఆరోగ్యాన్ని పరిరక్షించడం ద్యారా వ్యవసాయాన్ని అభివృద్ధి చేయగలుగుతాము. వీటికి కేటాయింపుల విషయంలోచిన్న చూపు చూడకుండా కేటాయింపులు ఎక్కువ చేసే ప్రయత్నం చేయాలి.

మ.2.20

ప్రధానంగా ఈ రాష్ట్రంలో వున్న కరువు సమస్యలు , కరువు పరిస్థితులు, త్రాగునీటి ఎద్దడి మొదలైన సమస్యలకు సంబంధించి ప్రత్యేకంగా ఈ ప్రభుత్వం కాన్‌సెన్‌ట్రేట్ చేసింది. ఈనాడున్న యిబ్బందుల్లో, ఈనాటి పరిస్థితుల్లో ఆంధ్రప్రదేశ్ ప్రజలను ఆదుకోవాలి. గత నాలుగు సంవత్సరాలుగా కరువు పరిస్థితులు నెలకొని వున్నందున కరువు బారి నుండి ప్రజలను రక్షించడం కోసం పకడ్బందీగా చర్యలుతీసుకోవాలి. ఈ బడ్జెట్‌ను తనకున్న అనుభవంతో, ఎంతో సుదీర్ఘంగా చర్చించిన తరువాతనే రోశయ్యగారు ప్రవేశపెట్టారని నేను అనుకుంటున్నాను. చేసిన కేటాయింపులను పకడ్బందీగా అమలుపర్చవలసివుంటుంది. వారు ఎంతో ఎక్సర్‌సైజ్ చేసి చేసిన కేటాయింపులు సక్రమంగా ఖర్చయ్యే విధంగా చూడాలి. వాస్తవంగా దుర్వినియోగం కాకుండా జవాబుదారీతనంతో ఖర్చయ్యేవిధంగా చూడాలి. ప్రభుత్వ యంత్రాంగంలో పరిపాలనా సంస్కరణలను తీసుకురావడం ద్వారా యంత్రాంగాన్ని చేరువ చేయడం ద్వారా ఈ ప్రభుత్వం ప్రజలకు చేరువలో వుండే విధంగా ప్రయత్నం చేయాలని కోరుకుంటూ ఈ అవకాశం కల్పించిన తమకు ప్రత్యేకంగా ధన్యవాదాలు తెలియజేస్తూ సెలవు తీసుకుంటున్నాను.

శ్రీ మతి యం. పద్మ దేవేందర్ రెడ్డి (రామాయంపేట): అధ్యక్షా, 2005-06 సంవత్సరానికి ఆర్థిక శాఖామాత్యులు రోశయ్యగారు ప్రవేశపెట్టిన బడ్జెట్‌ను తెలంగాణా రాష్ట్రీయ సమితి తరఫున ఆహ్వానిస్తున్నాము. వ్యవసాయానికి పెద్ద పీట వేస్తూ , పెండింగ్ ప్రాజెక్టులను పూర్తి చేస్తామని వాగ్దానం చేస్తూ ఆ వాగ్దానాన్ని అమలు చేసే దిశగా చర్యలు చేపడుతూ బడ్జెట్‌లో పెండింగ్ ప్రాజెక్టులకు కేటాయింపులు జరపడం హర్షించదగ్గ పరిణామం . గత పది సంవత్సరాలుగా వెన్ను విరిగే రీతిలో పన్ను పోటుతో కూడిన బడ్జెట్‌ను అనుభవించిన ప్రజానీకానికి ముఖ్యంగా సామాన్య ప్రజానీకానికి, రైతాంగానికి ఊరట కలిగించే విధంగా ఈ బడ్జెట్‌ను రూపొందించడం జరిగింది. ఒక తుఫాను చెలరేగిన తరువాత జరిగిన విధ్వంసం కళ్లారా చూస్తూ ఆ నష్టాన్ని భరిస్తూ తిరిగి పునర్నిర్మాణం చేయవలసిన క్లిష్టమైన బాధ్యతను మన ముఖ్యమంత్రి మరియు ఆర్థిక మంత్రివర్యులు ఒక సవాలుగా తీసుకొని , ఈ ఆర్థిక విధ్వంసాన్ని అధిగమించి మన రాష్ట్రాన్ని ఒక ఆదర్శ రాష్ట్రంగా తీర్చిదిద్దాలనే దృఢ సంకల్పంతో ముందుకు పయనించే తీరులో వేసే తొలి అడుగుగా ఈ బడ్జెట్‌ను అభివర్ణించవచ్చు. ఏ అంశం తీసుకున్నా గత ప్రభుత్వం తీసుకున్న నిర్ణయాల కారణంగా ఏర్పడిన అలజడి కనబడుతుంది. ఆయొక్క ప్రగతి నిరోధకాలను ముందుగా సరిచేసి తరువాత ప్రణాళికలను అమలుచేయవలసిన క్లిష్ట పరిస్థితిలో మన రాష్ట్ర ఆర్థికవ్యవస్థ ఊగిసలాడుతోంది. గత దశాబ్దం అంతా ప్రగతి నిశ్శబ్దం . ప్రచార పటాటోపం, అనవసర ఆర్భాటం, అనుత్పాదక వ్యయ ప్రకోపం , జనం నెత్తిన శఠగోపం అధ్యక్షా. ఇక్కడ ఒక ప్రధాన ప్రతిపక్షం వుంది. వారికి అధికారంలో వున్నప్పుడు ప్రజల నెత్తిన శఠగోపం పెట్టడమే సరిపోయింది. ఈ సందర్భంగా నాకు ఒక పంచతంత్ర కథ జ్ఞాపకం వస్తోంది. అనగనగా ఒక ఊరు. ఆ ఊరిలో చాలామంది అమాయక ప్రజలు వున్నారు. ఆ ప్రజలందరూ కష్టపడి సంపాదించిన ధాన్యాన్ని ఒక ధాన్యాగారంలో భద్రపరచుకున్నారు. ఆ విధంగా వుంటే కథ వుండేది కాదు. ఆ ధాన్యాగారం మీద కొన్ని ఎలుకల దృష్టి పడింది. ఎలా అయినా ఆ ధాన్యాన్ని కొల్లగొట్టి తమ వంతు తాము తీసుకోవాలనే వుద్దేశంతో ఆ ఎలుకలు ప్లాన్ ప్రకారం ఆ ప్రజల దగ్గరకు వెళ్లి ఆ అమాయక ప్రజలను మోసగించే దిశలో ప్రయత్నం చేశాయి.

( ఇంటరప్షన్స్ )

నేను ప్రధాన ప్రతిపక్షానికి విన్నవిస్తున్నాను. ఏవయినా అభ్యంతరాలుంటే తరువాత మాట్లాడండి. దయచేసి కొత్త వారికి అవకాశం యివ్వండి. జూనియర్స్ తమను ఫాలో అయ్యేవిధంగా చేసి మాకు సహకరించండి. అధ్యక్షా, ఆడవారికి ఆడవారే శత్రువులు అంటారు. నేను మాట్లాడుతూ వుంటే అడ్డుపడుతున్నారు .

( శ్రీమతి పి. అరుణ నుండి యింటరప్షన్స్ )

ఆమె నాకంటే సీనియర్ అధ్యక్షా. ఆమె నాతో సహకరించి నన్ను ప్రోత్సహించాలి. తరువాత ఏవయినా ఆబ్జెక్షన్స్ వుంటే మాట్లాడాలి. మరలా కథలోకి వస్తాను. ఆ ఎలుకలు అమాయక ప్రజల దగ్గరకు వెళ్లి ' ధాన్యానికి కాపలా వుంటాము. మేము చూసుకుంటాము. మాపై భరోసా వుంచండి ' అంటూ ఆ ఎలుకలు నమ్మబలికాయి. ఆ అమాయక ప్రజలు నమ్మారు. ధాన్యాగారాన్ని ఎలకలకు అప్పజెప్పారు. ఆ ఎలుకలు చేసే పని చేశాయి. పైకి అభివృద్ధి వున్నట్లుగా చూపెడుతూ ' పైన పటారం, లోన లొటారం ' చందంగా పైన ధాన్యం ధాన్యంగా వుంచుతూనే లోపలి ధాన్యాన్ని తినివేశాయి. ఈ విధంగా చేసే ప్రక్రియలో ఆ అమాయక ప్రజలు మోసపోతున్నారని గ్రహించిన ఒక కుందేలు ఆ ఎలుకల భాగోతాన్ని ఆ ప్రజల దగ్గరకు తీసుకుపోయింది. ప్రజలు ఎలుకలు ఏమి చేస్తున్నాయో చూద్దామని ఒకసారి వాటి దగ్గరకు వస్తే ఆ ఎలుకలు ' లేదండీ. మేము

చాలా బాగా చేస్తున్నాము. చక్కగా కాపలా చేస్తున్నాము ' అంటూ పై పై ధాన్యాన్ని చూపించాయి. ప్రజలు ఆ ఎలుకల మాటలు నమ్మి, ఆ కోపాన్ని కుందేలు పైన చూపించి రాళ్లతో కొట్టారు. కుందేలు మెదలకుండా వూరుకుంది, ప్రజలు జరిగింది తెలుసుకోలేకుండా వున్నారనే వుద్దేశంతో. ఆ ఎలుకలకు చెప్పేవారే లేకుండా పోయారు. అందువల్ల అవి అదే పనిగా ధాన్యాగారాన్ని ఖాళీ చేయడం ప్రారంభించాయి. అప్పుడు కుందేలు మరలా ప్రజల దగ్గరకు వెళ్లి, గడప గడపకు వెళ్లి' మీ ధాన్యాగారం ఖాళీ అవుతోంది.దయచేసి గమనించండి' అంటూ ప్రాధేయపడింది. ప్రజలు రాళ్లు తీసుకున్నారు. ఎలుకలు మరలా బాగా కాపలా చేస్తున్నాము అని చూపించడానికి ప్రయత్నించి నమ్మబలికాయి. ఈ సారి ప్రజలు రాళ్లు వేశారు. ఎవరిపై వేశారంటే ఎలుకలపైన వేశారు. దానితో పారిపోయిన ఎలకలు పారిపోగా కొన్ని మిగిలాయి.

( అధికార పార్టీ సభ్యుల నుండి హర్షధ్వానాలు )

ఈ కుందేలు పెద్దమనిషి ఏమి చేసిందంటే సంచులకు ఏర్పడిన రంధ్రాలకు మాసికలు వేయడానికి దబ్బనం, దారం తీసుకుంది. ధాన్యం సంచులకు మాసికలు వేసి ధాన్యాన్ని కాపాడడానికి ప్రయత్నం చేసింది. దబ్బనం తీసుకొని మాసికలు వేయడానికి సంచులను పొడుస్తూ వుంటే మిగిలిన ఎలుకలు ' అదిగో, అదిగో దబ్బనంతో సంచులకు రంధ్రాలు వేసి తింటున్నారు' అన్నారు. ఎంతసేపు సంచులకు రంధ్రం వేశారనే ఆలోచన తప్ప సంచులకు మాసికలు వేస్తున్నారనే ఆలోచనే లేదు. చిల్లులు పడిన ఆర్థిక వ్యవస్థకు మాసికలు వేస్తున్నారనే ఆలోచనే వారికి లేదు.

( అధికార పార్టీ సభ్యుల నుండి హర్షధ్వానాలు )

అటువంటి పెద్దమనుషులను గురించి చెబుతున్నాను, మిగతా వారిని గురించి చెప్పడం లేదు.

(ఇంటరప్షన్స్ )

అధ్యక్షా, ఒక దశాబ్దం పాటు ఈ రాష్ట్రాన్ని పరిపాలించిన వారు అనవసర ప్రచార హోరుతో ఈ రాష్ట్రాన్ని ఎంత భీభత్సం చేయాలో అంతా చేశారు. ఈ భీభత్సాన్ని క్రమంగా సరిచేస్తూ , ఎంతో శ్రమకోర్చి ఒక గాడిలో పెట్టవలసిన అవసరం ఈ ప్రభుత్వానికి వుంది. ప్రభుత్వం ఆ దిశలో ప్రయత్నిస్తున్న తరుణంలో ఏవో కొంపలు మునిగినట్లుగా అర్థంపర్థం లేని ఆరోపణలతో నానా యాగీ చేస్తూ , ప్రతిపక్ష పాత్ర పోషించకుండా ఆ అర్థాన్ని తిరగరాస్తున్నది ప్రధాన ప్రతిపక్షం .

( బడ్జెట్ గురించి చెప్పమ్మా అంటూ ప్రతిపక్షం నుండి కామెంట్ )

మీ గురించి మీ చరిత్ర గురించి చెబితే గాని మీరు చేసే పని మీకు అర్థం కాదు. తొమ్మిది సంవత్సరాల్లో జరిగిన నష్టాన్ని తొమ్మిది నెలల్లో పూడ్చడం సాధ్యపడుతుందా? ఈ వ్యవస్థను ఒకగాడిలో పెట్టడానికి ఎంతో సమయం పడుతుందని చెప్పకతప్పదు. అధ్యక్షా, 1994లో తెలుగుదేశం ప్రభుత్వం అధికారంలోకి వచ్చినప్పుడు రాష్ట్ర ఆర్థిక పరిస్థితి ఎంతో మెరుగ్గా వుండేది. రు. 234 కోట్లు సర్‌ప్లస్ రెవిన్యూ వుండేది. అప్పుడు అధికారంలోకి వచ్చిన తెలుగుదేశం పార్టీ ప్రభుత్వం తిరిగి కాంగ్రెస్‌కు అధికారాన్ని అప్పగించినప్పుడు రు. 221 కోట్ల రెవిన్యూ డెఫిసిట్ వుంది. ఆర్థిక వ్యవస్థ పూర్తిగా ఛిన్నాభిన్నం అయ్యే పరిస్థితిలో వుంది. మానవ అభివృద్ధి సూచిక ప్రకారం మన రాష్ట్రం తొమ్మిదవ స్థానం నుండి పదవ స్థానానికి నెట్టివేయబడింది. జియస్‌డిపి, అంటే రాష్ట్ర స్థూల అభివృద్ధి పెరుగుదల రేటు 1980 – 1991 మధ్య కాలంలో , ఇండియా 5.68 శాతం కాగా ఎపి 6.43 శాతం

వుంది. అంటే మన రాష్ట్రానిదే అభివృద్ధి రేటు ఎక్కువ వుంది. 1995-2002 నాటికి 6.43 శాతం నుండి 5.107 శాతానికి తగ్గింది. మ. 2.30

2002-04 నాటికి ఇండియా 5.7 శాతం కాగా ఏపి 4 శాతం వుంది. దేశం సగటు కంటే ఒకప్పుడు ఎక్కువగా వున్న అభివృద్ధి రేటు ఈ పది సంవత్సరాల్లో గణనీయంగా పడిపోయింది. ఇవి సర్వే రిపోర్టులు, మేము చెప్పింది కాదు. దీనికి కారణం మితిమీరిన అనుత్పాదక వ్యయం అని చెప్పకతప్పదు. గణాంకాలు ఎలా వున్నా 1990- 96 నాటికి రాష్ట్రానికి వున్న అప్పు రు. 15,164 కోట్లు. 2003-04 నాటికి నికర అప్పు రు. 58,770 కోట్లు. అంటే తొమ్మిది సంవత్సరాల కాలంలో రు. 43 వేల కోట్లు అప్పు చేయ డం జరిగింది. ఈ డబ్బు ఏమి చేశారు? ఉత్పాదక రంగంలో పెట్టుబడి పెట్టి వుంటే పరిస్థితి మెరుగుపడేది. తొమ్మిది సంవత్సరాల కాలంలో నీటిపారుదల ఉత్పాదక రంగం అనే విషయం వారు మరచిపోయారు. తొమ్మిది సంవత్సరాల కాలంలో నీటిపారుదల రంగంపై రు. 8,735 కోట్లు ఖర్చుచేశారు. రు. 43 వేల కోట్లను , రెవిన్యూ లోటు అయిన రు.21,994 కోట్లు తీర్చడానికి ఉపయోగించారు. 1996-97లో ఈ పరిస్థితి మరీ దారుణంగా వుంది. ఒక సంవత్సరంలో అప్పు తెచ్చింది రు. 3,111 కోట్లు, రెవిన్యూ లోటు రు. 3,199 కోట్లు. అంటే రెవిన్యూలోటు ఎక్కువగా వుంది. తెచ్చిన అప్పు మొత్తం రెవిన్యూ లోటు తీర్చడానికే ఉపయోగించారు. ఇది గత ప్రభుత్వం చరిత్ర అధ్యక్షా. అధ్యక్షా, గత ప్రభుత్వ హయాంలో తీవ్ర నిర్లక్ష్యానికి గురియై , బూజు పట్టించబడిన ప్రాజెక్టులకు మోక్షం కలిగించడానికై , ఈ ప్రభుత్వం జల యజ్ఞం పేరుతో ఆంధ్రప్రదేశ్‌ను హరితాంధ్ర ప్రదేశ్‌గా తీర్చిదిద్దాలనే మహోన్నత లక్ష్యంతో ప్రాజెక్టుల నిర్మాణాన్ని అంకితభావంతో, అమితోత్సాహంతో చేపట్టడం జరిగింది. స్వల్ప కాలిక మరియు దీర్ఘకాలిక లక్ష్యంతో ఇది నిర్దిష్ట రూపం దాల్చే అవకాశం వుంది. నీటికి అవసరమయ్యే నిధులను సమకూర్చే అత్యంత కీలక కార్యక్రమంలో ఈ ప్రభుత్వం నిమగ్నమైంది. ఈ పథకం ద్వారా ప్రజలకు నూతనోత్సాహం కలిగే విధంగా, రైతులకు నూతనోత్సాహం కలిగే విధంగా చేస్తోంది. గత ప్రభుత్వ హయాంలో పూర్తిగా నిర్లక్ష్యం చేయబడిన నీటి పారుదల రంగానికి పెద్ద పీట వేసి, ప్రాజెక్టుల నిర్మాణానికి నడుం బిగించడం ముదావహం . ఐదు సంవత్సరాల కాలంలో రు. 46 వేల కోట్లను 26 ప్రాజెక్టులను పూర్తిచేయడానికి జలయజ్ఞం పేరుతో ప్రారంభించడం అనేది ప్రభుత్వం యిరిగేషన్ రంగానికి యిస్తున్న ప్రాధాన్యానికి నిదర్శనం . గత ప్రభుత్వ హయాంలో 9 సంవత్సరాల్లో రు. 4250 కోట్లు యిరిగెషన్ రంగానికి కేటాయించగా , ఈ ప్రభుత్వం ఈ సంవత్సరం యిరిగేషన్ రంగానికి రు. 6,400 కోట్లు కేటాయించడం జరిగింది. రానున్న ఐదు సంవత్సరాల కాలంలో 65 లక్షల ఎకరాల భూమికి సాగు నీటిని అందించే లక్ష్యంతో ప్రభుత్వం ముందుకు సాగుతోంది. ఈ సందర్భంగా చిన్న మనవి చేయదలచుకున్నాను. తెలంగాణా నీటి వాటా వినియోగానికి సంబంధించి కాకతీయులు, అసదాయులు తదితరుల కాలం నుండి వున్న ప్రత్యేకమైన గొలుసు చెరువుల వ్యవస్థను పరిరక్షించవలసిన అవసరం ఎంతయినా వుంది. అందుకు అనుగుణమైన సమగ్ర వ్యూహం కొరకు ఈ ప్రభుత్వం తగు చర్యలు చేపట్టవలసిన అవసరం వుంది. అధ్యక్షా, చిన్న విన్నపం . ప్రభుత్వం పూర్తిచేయ తలపెట్టిన ప్రాజెక్టులు 26. అందులో తెలంగాణాకు సంబంధించినవి ఎనిమిది వున్నాయి. రానున్న రెండు సంవత్సరాల కాలంలో పూర్తి చేయ తలపెట్టిన ప్రాజెక్టులు గోదావరి లిఫ్ట్ యిరిగేషన్ ప్రాజెక్ట్ రు. 930 కోట్లు, అలీసాగర్ లిఫ్ట్ యిరిగేషన్ ప్రాజెక్ట్, గుత్పా లిఫ్ట్ యిరిగేషన్ ప్రాజెక్ట్ మొత్తం రు. 1189 కోట్లు ఖర్చవుతుంది. తద్వారా 5 లక్షల 92 వేల 580 ఎకరాలు యిరిగేట్ అవుతుంది. రానున్న ఐదు సంవత్సరాల కాలంలో శ్రీశైలం ఎడమ కాల్వ, యస్ఆర్‌యస్‌పి వరద కాల్వ, భీమా, కల్వకుర్తి, అలీసాగర్ , యివన్నీ ప్రభుత్వం చేపట్టింది అధ్యక్షా. అంచనాల ప్రకారం వచ్చే ఐదు సంవత్సరాల కాలంలో తెలంగాణా ప్రాజెక్టుల మీద పెట్టుబడి రు. 8762 కోట్లు. అభివృద్ధిపరచబడే ఆయకట్ 19 లక్షల 500 ఎకరాలు. అంటే

రాష్ట్రం మొత్తంతో పోల్చుతే 20 శాతం నిధులు పెచ్చించి దాదాపు 31 శాతం కొత్త ఆయకట్‌ను అభివృద్ధి చేస్తున్నాము. ఇప్పటికీ ఎంతో వెనుకబాటుతనంతో మగ్గుతున్న తెలంగాణా ప్రాంతానికి జలయజ్ఞం ద్వారా 20 శాతం నిధులు కేటాయించడం అనేది కొంతమేరకు బాధాకరం . ఈ విషయంలో ప్రభుత్వం ముందుకు వచ్చి చొరవ తీసుకొని తెలంగాణా ప్రాంతానికి నిధులు పెంచి , ప్రాజెక్టులకు ప్రాధాన్యత యివ్వాలని తమ ద్వారా ప్రభుత్వాన్ని కోరుతున్నాను. ఈ నిష్పత్తిలో సమతూకం పాటించాలి. తెలంగాణా వెనుకబడి వున్నందున సమతూకం పాటించినా అభివృద్ధి కాదు కనుక నిధులు మరింత ఎక్కువగా కేటాయించవలసిన అవసరం వుంది. ఈ సంవత్సరం యిరిగేషన్‌కు కేటాయించిన బడ్జెట్‌లో , అంటే రు. 6400 కోట్లలో 40 శాతం తెలంగాణాకు కేటాయించినట్లుగా ఆర్థికమంత్రివర్యులు తెలియజేశారు. ఇది చాలా మంచి పరిణామం . గతంలో కూడా తెలంగాణా ప్రాంతానికి ఎక్కువ కేటాయింపులు చేసినప్పటికీ, వాటిని కేవలం కాగితాలకు పరిమితం చేసి తదుపరి యితర ప్రాంతాలకు అక్రమంగా తరలించడం జరిగింది. గత ప్రభుత్వం యిటువంటి జిమ్మిక్స్ చేసినందున ప్రజలు అక్కడ ప్రతిపక్షంలో కూర్చోబెట్టారు. తెలంగాణాకు కేటాయించిన నిధులను ఆ ప్రాంతానికే పూర్తి స్థాయిలో ఖర్చు చేసే విధంగా గట్టి చర్యలు తీసుకోవలసిందిగా తమ ద్వారా కోరుతున్నాను. అధ్యక్షా, దుమ్ముగూడెం ప్రాజెక్టుకు సంబంధించి చిన్న విన్నపం . తెలంగాణా ప్రాజెక్టుల విషయంలో దుమ్ముగూడెం ప్రాజెక్టును కూడా కలిపి లెక్కలు చెప్పారు. కానీ అది విద్యుత్ ప్రాజెక్ట్ . ఆంధ్రప్రదేశ్ రాష్ట్రం మొత్తానికి అది విద్యుదుత్పత్తి చేసే ప్రాజెక్టు కాబట్టి దాన్ని తెలంగాణా ప్రాజెక్టులలో కలపకుండా లెక్క చేయవలసిన అవసరం వుంది అధ్యక్షా. అధ్యక్షా మెదక్ జిల్లాకు సంబంధించిన ఏకైక భారీనీటిపారుదల ప్రాజెక్ట్ సింగూరు ప్రాజెక్టు. సింగూరుకు రు. 10 కోట్లు కేటాయింపు జరిగింది. అక్కడ ప్రధాన డిమాండ్ కాల్వల తవ్వకం . కాల్వల తవ్వకం ఎప్పుడో మొదలైనా యింకా పూర్తి కాలేదు. రు. 103 కోట్లతో ప్రతిపాదనలు వున్నాయి. కానీ యిప్పటివరకు ప్రభుత్వం ఆవైపు అడుగులు వేయకపోవడం బాధాకరం . మెదక్ జిల్లా రెవ్యూ పెట్టినప్పుడు ముఖ్యమంత్రిగారు సింగూరు నీటిని హైదరాబాదుకు తరలిస్తున్నందున ఆప్రాంతం రైతులు యిబ్బందిపడుతున్నారనే విషయం గమనించవలసిందిగా కోరాము. ఈవైపు వారు చర్యలు తీసుకోవాలని తమ ద్వారా విజ్ఞప్తి చేస్తున్నాను. ఎన్నో సంవత్సరాలుగా తమ భూములను బీడు పెట్టుకుంటూ జంటనగరాల ప్రజల దాహార్తిని తీరుస్తున్నారు మెదక్ జిల్లా వాసులు. కృష్ణా జలాలను జంటనగరాలకు తరలించే ప్రక్రియను ప్రారంభించినప్పుడు , మెదక్ జిల్లా రైతులకు సింగూరు జలాలు దక్కే విధంగా చర్యలు చేపట్టవలసిన అవసరం వుంది. ఈయొక్క రు. 10 కోట్లు ఎందుకు కేటాయించారంటే , అక్కడ ఒక పైప్‌లైన్ వస్తుంది జిల్లాకు నీరు అందించడానికి. మధ్య మధ్య రంధ్రాలు పడి బయటకు వచ్చే నీటిని పట్టుకొని ప్రజలు త్రాగుతున్నారు. ఈ రు.10 కోట్లతో ఆ కంతలను మూసివేస్తారు. వారు ఆ నీటిని కూడా త్రాగడానికి వుండదు. సింగూరు పైప్‌లైన్ పరిస్థితి అలా వుంది. రు. 10 కోట్లు ఎందుకు కేటాయించారు? అక్కడి త్రాగునీటి సమస్య, యిరిగేషన్ సమస్యలను గురించి ప్రభుత్వం ఆలోచించవలసిన అవసరం వుంది. త్యాగమయులు మెదక్ జిల్లా వాసులు. వారి కన్నీటితో సునామీని సృష్టించవద్దని ప్రభుత్వాన్ని కోరుతున్నాను. విద్యుదుత్పాదనను ఆపి టెయిల్ పాండ్ నిర్మించవలసిన అవసరం వుంది. పులిచింతల ఆయకట్ ముంపుకు గురి అవుతోంది. అక్కడ ఐదు చెక్ డ్యామ్స్ కడితే అక్కడ వాటర్ స్టోర్ చేసుకోవచ్చు. ఆ విషయం పరిశీలించవలసిందిగా తమ ద్వారా ప్రభుత్వాన్ని కోరుతున్నాను.

( బెల్)

అధ్యక్షా, ఇదే వద్దన్నాము. మీరు బెల్ కొట్టకండి. 26 మంది శాసనసభ్యులు వున్న మాకు, ఇద్దరు శాసనసభ్యులు వున్న వేరే వారికి ఒకటే టైమ్ యిస్తున్నారు. ఇదేమిటి?

మ 2 . 40

ప్రభుత్వం రైతుల సంక్షేమం దృష్టిలో పెట్టుకుని కీలకమైన అడుగేసి ఉచిత విద్యుత్ నిర్ణయం ప్రకటించడం చాలా హర్షించదగిన విషయం . ఇక్కడ ఉచిత కరంటు ఎప్పుడు ఎత్తివేసారా అని కూర్చున్నారు . కాని అటువంటిది జరగదని ప్రజలకు తెలుసు . ఉచిత కరంటు విధానం ప్రభుత్వం తప్పకుండా అమలు చేస్తుందని విశ్వసిస్తున్నారు . చేస్తుంది అనే నమ్మకం నాకుంది .

( టిడిపి వైపు నుండి అంతరాయం )

మీరు 9 సంవత్సరాలు చేశారు కదా బురదకుంటలో నిలబడి చిందులు వేస్తే పక్కవాళ్ల మీద కూడా బురద పడుతుంది, దానితో వారు కూడా బురదలో వున్నారనే అపోహ పడతారు కొంచెం ఆపండి . ఉచిత విద్యుత్‌కు పరిమితులు అవసరమే గానీ తెలంగాణాలో 80 శాతం బోర్ల మీద ఆధారపడి జీవిస్తున్నారు . రెండవ పంట ఎవరు వేసుకుంటే వారికి ఉచిత కరంటు ఉండదు అని ప్రకటించడం సమంజసం కాదు . మెట్ట ప్రాంతాలకు, వెనుకబడిన ప్రాంతాలకు గాయపడిన ఎద్దులను రెండింటినీ కలిపి వ్యవసాయం చేస్తే ఏ విధంగా ఉంటుందో ఆ విధంగా ఉంటుంది కాబట్టి ఉచిత కరంటు విషయం ప్రాంతాల వారీగా కేటాయించవలసిన అవసరం ఉంది . పరిస్థితులను బట్టి ఉచిత కరంటు అమలు చేయాలని మీద్వారా ప్రభుత్వాన్ని కోరుతున్నాను .

ఆంధ్రప్రదేశ్‌లో దాదాపు 21 లక్షల 78 వేల ఆథరైజ్డు కనెక్షన్స్ ఉన్నాయి . ఈ కనెక్షన్లలో 13 లక్షల 55 వేల 431 అంటే దాదాపు 66 శాతం వరకు తెలంగాణా ఉన్నాయి . వీటికి 42 లక్షల 62,151 విద్యుత్ వినియోగించబడితే, దాదాపు 50 . 5 వినియోగం తెలంగాణాలో జరుగుతున్నది . ఆంధ్ర ప్రాంతానికి సంబంధించి 8 లక్షల 23 వేల 202 కనెక్షన్లు వున్నాయి . 38 శాతం ఉంది . వినియోగం 41 లక్షల 65 వేల 232 అంటే 49 శాతం దాదాపు సమానంగా జరుగుతోంది . కనెక్షన్లు తక్కువ వున్నా, తేడా ఎక్కడ వున్నదో అర్థం కావడంలేదు . ఈ తేడాలు గమనించితే తెలంగాణాకు 50 శాతం, ఆంధ్రకు 49 శాతం ఉన్నాయి కాబట్టి ఆథరైజు కనెక్షన్లు ఎక్కువ ఎక్కడ ఉన్నాయో అక్కడ ప్రభుత్వం ప్రత్యేక శ్రద్ధ వహించాలని మీద్వారా ప్రభుత్వాన్ని కోరుతున్నాను . పిపిఎల్ విధానం ఇంకా చేపట్టబడలేదు . దీని ద్వారా వేల కోట్లు ప్రభుత్వపరం కాకుండా కాపాడిన వాళ్లం అవుతాము కాబట్టి పిపిఎల్‌ను పునస్సమీక్షించాలని కోరుతున్నాను . ఇక నిర్బంధ వసూళ్లు , గ్రామగ్రామాలు నేడు అంధకారంలో మునిగిపోతున్నాయి . మనం ఒకవైపు ఆహారభద్రత కార్యక్రమం తీసుకున్నాము, ఇది చాలా మంచిది . ప్రభుత్వానికి తెలుసు . ప్రభుత్వం ఆకలిచావులు ఆపడానికి, వలసలు ఆపడానికి ఆహారభద్రత అనే కార్యక్రమం తీసుకుని రైతుకూలీలకు అనువైన విధంగా చర్యలు చేపడుతున్నది . సంతోషం . రైతుకూలీలు చాలా సంతోషంగా ఉన్నారు . అటువంటి వి కల్పిస్తూనే కరంటు బకాయిలు నిర్బందంగా డొమెస్టిక్ వసూళ్లు అధికారులు చేస్తున్నారు . దీనితో ఆహారభద్రత పని చేసుకోడానికి పక్కన గ్రామాలకు వెళుతుంటే, అధికారులు ఇండ్లలో కరంటు తీసి వెళుతున్నారు . అసలు ఓనరు ఉన్నాడా, టెనెంట్ ఉన్నాడా, బిల్ ఎంతవరకు కట్టారు అనేది లేకుండా అధికారులు గ్రామాల మీద పడి నిర్బధ వసూళ్లు చేస్తున్నారు . అదేవిధంగా వచ్చేది ఎండాకాలం, నీటి ఇబ్బంది కూడా ఉంది కాబట్టి నిర్బంధ వసూళ్లు కనీసం 4 మాసాలయినా ఆపాలి . వసూలు చేయండి కాని బలవంతపు వసూళ్లు ఆపాలని కోరుతున్నాము . అధికారులు మాకు పైనుండి ఇనస్ట్రక్షన్స్ ఉన్నాయి కాబట్టి చేస్తున్నాము లేకపోతే

మమ్ములను డీగ్రేడ్ చేస్తున్నారు, మమ్ములను చేతగాని వాళ్ల క్రింద కడుతున్నారు అని అంటున్నారు . ఈ విధంగా చూడాల్సిన బాధ్యత ప్రభుత్వం మీద ఉందని నేను ప్రభుత్వానికి మనవి చేస్తున్నాను .

విజిలెన్స్ దాడులు ఘోరంగా జరుగుతున్నా . దానిని ఆపాల్సిన పరిస్థితి ఉంది . కరువు కాటకాలలో కొట్టు మిట్టాడుతున్నారు కాబట్టి విజిలెన్స్ దాడులు ఆపాలి . ఉచిత భూ పంపిణీకి సంబంధించి మొన్న జనవరి 26 న భూ పంపిణీ చేయడం జరిగింది . నిజంగా చాలా గొప్ప విషయం . దీంట్లో కూడా రాజకీయం . ఈ కుడి పక్కన వున్నవాళ్లు దీంట్లో కూడా రాజకీయం చేసి కాంగ్రెస్ కార్యకర్తలకు ఇచ్చారు, గ్రామాలలో పొజీషన్‌లో వున్న వాళ్లకు ఇచ్చారు అని వాళ్లు అసలు ఏదీ చేయలేదు, కాని చేసిన పనులకు ఈ విధంగా అనడం సరైనది కాదు కాబట్టి వాళ్లను ఇందుకు సంబంధించి క్లారిటి తెచ్చుకుంటే బాగుంటుందని తెలియజేస్తున్నాను . ఈ విధంగా మభ్యపెట్టి మంచి కార్యక్రమాలను కూడా గోల్‌మాల్ చేస్తున్నారు . ఇది మంచి పద్ధతి కాదు . వాళ్లకు నమ్మకం కలిగించాము . పొజీషన్లో ఉన్నా, వ్యవసాయం చేసుకోడానికి, రుణాలు పొందడానికి అనుకూలంగా ఒక ఆత్మస్థైర్యం గల ఒక భూమికి యజమానిని అనే ధైర్యం కలిగించడం చాలా గొప్పవిషయం . దీనిని అందరూ హర్షించాలి . నిరుపేద వ్యవసాయ కార్మికులకు పంచడానికి ప్రభుత్వభూములు సరిపడకపోతే పెద్ద పైతుల నుండి భూములు కొని పంచాలి, దానికి బడ్జెట్‌లో నిధులు సమీకరించాలని కోరుతున్నాను . ఇంధ్రప్రభ చాలా మంచి కార్యక్రమం . ఇంతకుముందు భూమి కేటాయించారు గానీ పేదవారు ఏ విధంగా సాగు చేసుకుంటారు అనే ఆలోచన ఉండేది కాదు . ఇంధ్రప్రభలో పేదలకు సదుపాయం కలిగిస్తూ, వారి భూమిని వారే సాగు చేసుకునే విధంగా వారికి కూలి ఇచ్చే విధంగా కార్యక్రమం చేపట్టడం నిజంగా చాలా గొప్ప విషయం . అందుకు ఈ ప్రభుత్వాన్ని అభినందిస్తున్నాను .

చిన్నపిల్లల ఆపరేషన్లను కూడా రాజకీయం చేశారు . ఆపరేషన్లు చేయించడానికి బడ్జెట్ కేటాయింపులు తక్కువగా ఉన్నాయి, వాటితో ఆపరేషన్ చేయిస్తారా అని అడగడం జరిగింది . 9 సంవత్సరాల వారి పరిపాలనలో చిన్నపిల్లలు లేరా ? వాళ్ల హార్ట్స్‌కు రంధ్రాలు లేవా ? వాళ్లకు ఆపరేషన్లు జరగలేదా ? వీళ్లు మంచిపనులను ఎందుకు విమర్శిస్తున్నారు .

( బెల్ )

అధ్యక్షా, దయచేసి బెల్ కొట్టవద్దు అధ్యక్షా, దయచేసి వున్నవాళ్లమే తక్కువగా ఉన్నాము . ఎప్పుడు లేడీస్ చేయి ఎత్తినా, ఎప్పుడు మాట్లాడడానికి అవకాశం అడిగినా వారందరికీ అవకాశం ఇవ్వాలని సభాముఖంగా మీ దృష్టికి తెస్తున్నాను .

ఛైర్మన్ ః మాట్లాడమని బెల్ కొడుతున్నాను .

శ్రీమతి ఎం పద్మా దేవేందర్ రెడ్డి ః యువజన సంక్షేమం రాష్ట్రానికి దేశానికి వెన్నెముక అయి యువతకు స్వయం ఉపాధి కల్పించే దిశగా రాజీవ్ స్వయం శక్తి అని ఒక మంచి అవకాశం కల్పించింది . ఈ సంవత్సరం ఒకటిన్నర లక్షల మందికి ఉపాధి కల్పించాలని ప్రభుత్వం నిర్ణయం తీసుకుంది . ఈ పథకం లబ్ధిదారుల ఎంపిక విషయంలో కొంచెం ట్రాన్స్‌పరెన్సీ మెయిన్‌టెయిన్ చేయాల్సిన అవసరం ఉంది . బ్యాంకర్ల ద్వారా కొంత ఇబ్బంది జరుగుతున్నది . దీనికి బ్యాంకర్లు మరింత సహకరించే విధంగా

కట్టుదిట్టమైన చర్యలు తీసుకోవలసిన అవసరం ఉంది . యువతలో ఆత్మస్థైర్యం కలిగించే విధంగా హైదరాబాద్‌లో యువజన వారోత్సవాలు మన రాష్ట్రంలో జరగడం సంతోషకరం . దానికి ముఖ్యమంత్రిగారిని అభినందించక తప్పదు . చాలా బాగా సఫలీకృతం అయ్యారు . సెంట్రల్ మినిస్టర్ సునీల్ దత్‌గారు, హరీష్‌రావుగారు శ్రద్ధగా కార్యక్రమం సఫలీకృతం అయేవిధంగా కృషి చేశారు .
మ. 2 . 50

ప్రతి జిల్లాలో బాలురకు ఒకటి, బాలికలకు ఒకటి వంతున గురుకుల పాఠశాలలు ఏర్పాటుచేయడం బిసి సంక్షేమానికి ఎంతో ఉపయోగపడుతుంది . కులాల వర్గీకరణ విషయంలో ఒక కమీషన్ కొత్తగా ఏర్పాటు చేయడం చాలా అభినందించదగిన విషయం . వికలాంగుల సంక్షేమానికి కేటాయింపులు రు 21 .67 కోట్ల నుండి రు 32 . 93 కోట్లుకు పెంచడం జరిగింది . వారికి ఇస్తున్న పెన్షన్లు రు 75 నుండి రు 100 కు పెంచడం జరిగింది . వారికి చేయూత ఇవ్వవలసి ఉంది . పెన్షన్లు కూడా అదనంగా 50 వేలు మంజూరుచేశారు . సంతోషం . ఈ సంఖ్య ఇంకా పెంచి తమ ఉదారతను చూపాలి . దీనికి డబ్బు కూడా ఇంకా పెంచవలసిన అవసరం ఉంది . వితంతువులకు ఇంకా ఎక్కువ పెన్షన్లు ఇవ్వవలసి ఉంది . చాలా రోజుల నుండి చాలామంది వితంతువులకు పెన్షన్లు రావడంలేదు . ఆ సంఖ్య పెంచాలి . వారికి కుటీర పరిశ్రమలకు, చేతివృత్తుల వారికి ఉపాధి కల్పించవలసి ఉంది . ఓల్ ఏజ్ పెన్షన్ల విషయంలో రు 150 వరకు పెంచాలి . పెన్షన్ల సంఖ్యకూడా ఇంకా పెంచాలని కోరుతున్నాను . పాఠశాల విద్యకు రు 4436 కోట్లు కేటాయించడం చాలా సంతోషం హర్షనీయం గానీ అక్షరాస్యతలో మనం 28వ స్థానంలో ఉండం దారుణం . అక్షరాస్యత శాతం పెంచడానికి కేటాయించిన బడ్జెట్‌లో ఎక్కువ శాతం డిమాండ్‌ను బట్టి ఇన్‌ఫ్రాస్ట్రక్చర్ డెవలప్ చేయడానికి, మౌలిక సదుపాయాలు కలిగించడానికి రూరల్ ఏరియాలలో దీనిని అభివృద్ధి చేయాల్సిన అవసరం ఉంది . హయ్యర్ ఎడ్యుకేషన్ విషయం చూస్తే మండలానికి ఒక జూనియర్ కాలేజ్ ఇస్తామని అన్నారు . డిగ్రీకాలేజ్‌లకు ఏదైతే మారిటోరియం ఉందో దానిని ఎత్తివేయాల్సిన అవసరం ఉంది . పాఠశాలలో బిసి స్కాలర్‌షిప్స్ రావడంలేదు . మనం జూనియర్ కాలేజ్‌లలో సీట్లు పెంచనందున ప్రైవేటు కాలేజ్‌లలో చదువుకుంటున్నారు . అయితే మనం గవర్నమెంట్ కాలేజ్‌లలో చదువుకునే బిసిలకే స్కాలర్‌షిప్స్ ఇస్తున్నాము . ఆ విధంగా కాకుండా ప్రైవేటు కాలేజ్‌లలో చదువుకునే బిసిలకు కూడా స్కాలర్‌షిప్స్ ఇవ్వాలని కోరుతున్నాను . సాంకేతిక విద్యకు రు 163 కోట్లు కేటాయించడం జరిగింది . ఐ ఐ టి ఖరగపూర్ విస్తరణ కేంద్రం గురించి కృషి చేయాలి . అదేవిధంగా బాసరలో ఐ ఐ టి బాసరలో ఏర్పాటుచేయడానికి కృషి చేయాలని కోరుతున్నాను .

కోపరేటివ్ సెక్టారు తీసుకుంటే సహకార బ్యాంకుల ద్వారా రుణాలు 2002-03 లో గత ప్రభుత్వ హయాములో ఒకసారి గమనించితే రాష్ట్రం మొత్తం మీద రు 1690 కోట్ల రుణ సదుపాయం ఉంది . అందులో తెలంగాణా జిల్లాల్లో రు 463 కోట్లు అంటే 28 శాతం తెలంగాణాకు ఉంటే 72 శాతం మిగతా ప్రాంతానికి ఇవ్వడం జరిగింది . దీనిని సరిచేయాలని మీద్వారా ప్రభుత్వాన్ని కోరుతున్నాము . సునామీ బాధితులకు తక్షణ చర్యలు చేపట్టి, వారిని ఆదుకుని శాశ్వత పరిష్కారం వైపు అడుగులు వేయడం నిజంగా అభినందించదగిన విషయం . గత 5, 6 సంవత్సరాల నుండి చాలాచోట్ల తెలంగాణా, రాయలసీమ జిల్లాల్లో నీటి వనరులు లేక కరువు కాటకాలు రావడం జరిగింది . ఇది కూడా ప్రకృతి వైపరీత్యం కాబట్టి కరువు అని భావించకుండా, ప్రకృతి వైపరీత్యంగా భావించి దీనికి కూడా శాశ్వత

పరిష్కారం దిశగా అడుగులు వేయాలని మీ ద్వారా మనవిచేస్తున్నాను. కరువు ప్రాంతాలలో ఉన్న జిల్లాలకు ప్రాజెక్టుల నిర్మాణంలో అత్యంత ప్రాధాన్యత ఇవ్వాలని కోరుతున్నాను. ప్రకృతి భీభత్సం కారణంగా వడగళ్ల వర్షం కురిసి పంట నష్టం సంభవించినపుడు హెక్టారుకు రు. 1250 ప్రభుత్వం కేటాయించింది. అంటే ఎకరానికి రు 500 ఇచ్చారు. ఇది చాలా తక్కువ. ఎప్పుడో కేటాయించిన ఈ మొత్తానికి మార్పులు చేయాలి. ఈ డబ్బుతో కనీసం విత్తనాల ధర కూడా రాదు. ఏడ్చినవాడి కండ్లు తుడిచినట్లుగా కాకుండా వారికి ఎక్కువమొత్తం కేటాయించి సహాయం చేయాలని మీ ద్వారా ప్రభుత్వాన్ని కోరుతున్నాను. కొబ్బరిచెట్టు వయసును బట్టి కాకుండా, పంట నష్టం బట్టి లెక్క కట్టి కేటాయింపులు ఇవ్వాలని మీద్వారా ప్రభుత్వాన్ని కోరుతున్నాను.

తెలంగాణా వెనుకబడిన ప్రాంతం అని సిపి ఐ, సిపిఎం, బిజెపి, టిడిపి ఈ సభలో ఉన్న అన్నిపార్టీలు ఒప్పుకుంటాయి. దానికి సంబంధించి గౌరవనీయులు, పెద్దలు రాష్ట్రపతిగారు ఇక్కడకు వచ్చినపుడు వారిని ఒక ప్రశ్న వేసినపుడు, దానికి సమాధానంగా వారు ఒక వికలాంగుని స్టోరీ చెప్పడం జరిగింది. పరుగు పందెంలో అందరితో పాటు వికలాంగుడు కూడా పాల్గొనడం జరుగుతుంది. పరుగెత్తుతూ వికలాంగుడు వారికి అడ్డు పడి, పడిపోతాడు. వాళ్లు పరిగెత్తుకుంటూ వెళుతూ, పడిపోయిన అతనిని లేపుతారు. , మళ్లీ లేపుతారు. చివరకు ఆ వికలాంగుని పట్టుకుని అందరూ కలిసి వెళ్లిపోతారు. తెలంగాణా వెనుకబడి ప్రాంతం కాబట్టి ఎక్కువ నిధులు కేటాయించి కలుపుకుని పోయే విధంగా ఉండాలి గానీ ఇందులో తేడా చూపించవద్దని ప్రభుత్వానికి మనవిచేస్తున్నాను.

వెనుకబడిన ప్రాంతాలలోను, మండలాలలోను, మన అధికారులు ఎక్కడయితే బద్ధకంగా పనిచేస్తారో, లేక అధికారులు పని చేయకుండా ఉంటారో అతనిని తీసుకుని పోయి మారుమూల ప్రాంతానికి బదిలీ చేసే చర్య సరైనది కాదు. వెనుకబడిన ఏరియాలలో యాక్టివ్‌గా ఉన్న ఉద్యోగిని, ఎఫిషియెంట్‌గా పనిచేసే వారిని పంపాలి గానీ, పనిష్‌మెంట్ లాగా అటువంటి ప్రాంతాలకు పంపే విధానం ప్రభుత్వం తిరగరాయాల్సిన అవసరం ఉందని మీద్వారా విన్నవిస్తున్నాను. అదేవిధంగా ప్రతి డిపార్ట్‌మెంట్‌లో కూడా ఉద్యోగ నియమాకాలలో ఎస్‌సిలకు 15, ఎస్‌టిలకు 7 శాతం కేటాయించవలసి ఉండగా ఈ కేటాయింపులు ఎక్కడా సక్రమంగా జరగడంలేదు. దీనిని సక్రమంగా అమలయే విధంగా చూడాలని కోరుతున్నాను.

స్పోర్ట్స్ గురించి రు 120 కోట్లు అప్పుతెచ్చి గత ప్రభుత్వం హైదరాబాద్ చుట్టుప్రక్కల ఉన్న 1000 ఎకరాలలో స్టేడియాలు కట్టింది. విలువైన భూములను అమ్మడం కూడా జరిగింది. విచిత్రం ఏమిటంటే, రు 120 కోట్లు అప్పు తెచ్చి, ఏడున్నర ఎకరాలు జూబిలీ హిల్స్‌లో కేటాయించి, స్టేడియం తీసుకుని పోయి అతనికి అప్పగించి, మనం ఒక నెల మాత్రమే వాడుకుని 11 నెలలు అతనికి ఇవ్వడం ఇది చాలా అన్యాయం . దీనిని పునరుద్ధరించాల్సిన అవసరం ఉందని విజ్ఞప్తి చేస్తున్నాను. గోల్ఫ్ స్పోర్ట్స్‌కు 520 ఎకరాలు వెచ్చించి షామీర్‌పేట, గోల్కొండ బూంబ్స్ ఇంకా ఎక్కడెక్కడో నాలుగు గోల్ఫ్ స్టేడియాలు కట్టారు. నీటివసతి లేక రైతు కన్నీరు కార్చి ఆత్మహత్యలు చేసుకుని చనిపోతుంటే ఆ ఆర్తనాదాలు వింటూ గోల్ఫ్‌కు అంత విలువైన భూమి కేటాయించిన గత ప్రభుత్వ అనాలోచిన చర్యను పునరాలోచించాలని మీద్వారా ప్రభుత్వాన్ని కోరుతున్నాను.

తెలంగాణా ఉద్యమం పుట్టుకకు మూడు కారణాలు నీరు, నిధులు, నియామకాలు . ఉద్యోగ నియమాకాలలో జరిగిన వివక్ష వలన సిక్స్ పాయింట్స్ ఫార్ములా ప్రెసిడెన్సియల్ ఆర్డరు వచ్చిన తరువాత 610 జివో ముందుకు వచ్చిన తరువాత గర్ గిలాని గారి రిపోర్టు పై ప్రభుత్వం ముందుకు వచ్చి అఖిలపక్షం ఏర్పాటుచేసి రిపోర్టు పెట్టడం జరిగింది . దానికి కృతజ్ఞతలు తెలియజేస్తున్నాను . అక్రమంగా ఉద్యోగాలు పొందినవారిని స్వంత ప్రాంతాలకు పంపాల్సి ఉంది, ఆ ఖాళీలను తెలంగాణా ప్రాంతం వారితో నింపవలసిన అవసరం ఉందని తెలియజేస్తున్నాను . హోం డిపార్ట్‌మెంట్‌లో అమలుచేసిన విధానం అమలుచేయాలని 325 ఎస్ ఐ , 3158 కానిస్టేబుల్ పోస్టులలో స్థానికేతరులతో నింపినట్లుగా ప్రకటించడం జరిగింది . ఇందులో ప్రభుత్వం చర్య తీసుకుంటూ, గౌరవనీయులైన జానారెడ్డిగారు జివో పాస్‌చేసి వారిని వెనుకకు పంపే చర్య చేపట్టడం జరిగింది . అన్ని డిపార్ట్‌మెంట్లు తక్షణమే ~~ఈ~~ విషయాన్ని పరిశీలించాలి

شبنم سے کیا پھول کھلے      جب تک برسات نہ ہو
ایک خط سے کیا دل بھرے      جب تک ملاقات نہ ہو

.

~~ఈ~~ డిపార్ట్‌మెంట్‌నే కాకుండా మిగతా డిపార్ట్‌మెంట్స్‌ను కూడా స్క్రూట్రినీ చేసినపుడే దీనికి సార్థకత లభిస్తుంది .

మ.3.00

అధ్యక్షా, తెలంగాణా ఉద్యమాన్ని గురించి చాలా మంది చాలా రకాలుగా మాట్లాడారు. పెద్దలు కిషన్

جناب اسپیکر صاحب - بہت خوب آپ ختم کیجئے -

రెడ్డిగారు మొన్న మాట్లాడుతూ 1969లో తెలంగాణా ఉద్యమం నీరు కారింది, ఆ విధంగా మోసం చేసారు, ~~ఈ~~ విధంగా మోసం చేసారు, రాజకీయ లబ్ది అని ఏదేదో మాట్లాడారు. ఒక ఓటు, రెండు రాష్ట్రాలు అన్నది పాత విషయమైపోయింది. అద్వానీ గారు చిన్న రాష్ట్రాలకు మద్దతు తెలుపుతామని 81 స్థానాలున్న జార్ఖండ్‌ను రాష్ట్రంగా చేసారు, 107 స్థానాలున్న తెలంగాణా వారికి కనపడలేదు. గల్లీ నుంచి ఢిల్లీ వరకూ తెలంగాణా అంటారు, సమైక్యవాదులతో కలసి వుంటారు. ఎవరిది రాజకీయమో గమనించవలసిన అవసరం వుంది.

అధ్యక్షా, కెరటం మాకు ఆదర్శం. అది లేచి పడుతున్నందుకు కాదు, పడి లేస్తున్నందుకు. పడి మళ్లీ, మళ్లీ లేస్తు న్నందుకు మాకు కెరటం ఆదర్శం. దీనిని కిషన్‌రెడ్డి గారు గమనించాలని కోరుతున్నాను. ఉద్యమమన్నది పవిత్రమైనది, రాజకీయ లబ్ది గురించి చేసేది కాదు. వివక్షతను భరించలేక ఉద్యమిస్తున్నామని మనవి చేస్తున్నాను.

***భుక్తి కోసం పోరాడతాం, మేము విముక్తి కోసం పోరాడతాం***
***మా భాష గురించి పోరాడతాం, మా యాస గురించి పోరాడతాం***
***మూడున్నర కోట్ల మంది పడుతున్న ఘోష గురించి పోరాడతాం***
***ప్రత్యేక రాష్ట్ర ఉద్యమంలో సమిధలమై కరుగుతాం, మా తెలంగాణా కొరకు ప్రమిదలమై***
***వెలుగుతాం.***

ఇది నా మాట కాదు, ఇక్కడున్న మా 26 మంది శాసన సభ్యులతోపాటుగా మా తెలంగాణా ప్రజలు, తెలంగాణా రాష్ట్ర సమితి కార్యకర్తలందరి మాటగా చెబుతున్నాను. నాకు ఈ అవకాశం ఇచ్చినందుకు తమకు నా ధన్యవాదాలు తెలుపుకుంటూ సెలవు తీసుకుంటున్నాను.

శ్రీ యు.పురుషోత్తమ రెడ్డి (రామన్నపేట) : అధ్యక్షా, ఈ బడ్జెట్‌పై ప్రసంగించే అవకాశం నాకు ప్రసాదించినందుకు మీకు ముందుగా నా ధన్యవాదాలు తెలుపుకుంటున్నాను. ఈ సెషన్ పేరు 'బడ్జెట్ సెషన్'. కాని బడ్జెట్ పైన ఒక్కటే రోజు చర్చిస్తున్నాము. ఇప్పుడు ప్రధాన ప్రతి'పక్షులు' ఎక్కడికో ఎగిరిపోయాయి. దానిని బట్టే వారికి ఎంత ఇంటరెస్ట్ వుందో అర్థమవుతుంది. అనవసరమైన విషయాలకు ప్రాధాన్యతనిచ్చి బడ్జెట్ టైమ్‌ను ఈ విధంగా తగ్గించడం చాలా అన్యాయం. బడ్జెట్ ను గురించి తలొక రకంగా అభివర్ణించారు. గుడ్డి వారు మాదిరిగా, కళ్లు వుండి చూడలేని వారుగా చెప్పారు.

**' దశ, దిశ లేని ప్రజా వ్యతిరేక బడ్జెట్ '**-- *చంద్రబాబు*
**' ప్రజల మనోభావాలకు అద్దం పట్టలేదు '** -- *నోముల*
**' బడ్జెట్‌లో ఎన్నికల హామీల ఊసే లేదు '** -- *చాడా*
**' ఇదంతా అంకెల గారడీ '** -- *కిషన్ రెడ్డి*

అయ్యా, దీంట్లో ఏమీ లేదా ? అసలు బడ్జెట్ లో ఏమీ లేదని అన్నట్లుగా చెబుతున్నారు. మనకందరికీ తెలుసు. ఒక ఏనుగు, నలుగురు గుడ్డివాళ్ల కథ. నలుగురు గుడ్డివాళ్లు పోతూ పోతూ వుంటే వారికి దారిలో ఒక ఏనుగు తారసపడింది. అందులో ఒకడు ఏనుగు కాలు పట్టుకుని ఇదేమిటి స్తంభంలాగ వుందని అన్నాడట. ఇంకొకడు తోకను పట్టుకుని తాడు లాగ వుందన్నాడుట. ఇంకొకడు చెవి పట్టుకుని ఇది చేట అన్నాడట. ఇంకొకడు దంతాలను పట్టుకుని ఇదేదో 'కొమ్ములు' లాగ వున్నాయన్నాడట. అట్లా వుంది. ఎంతో ప్రయాస పడి బడ్జెట్ తయారు చేస్తే, నోముల వారికి రెండు వైపులా కొట్టే అలవాటు.

శ్రీ నోముల నర్సింహయ్య : సర్, పెద్దలు పురుషోత్తమ రెడ్డి గారు నాకు రాజకీయ గురువుతో సమానం. కాని మద్దెల కొట్టడం విషయానికి వస్తే నేను ఆయన ముందు పనికి రాను కాని, ఇక్కడ ఆయన ఏనుగు గుడ్డివాళ్ల కథ చెప్పారు. కాని మా పురుషోత్తమ రెడ్డి గారు తెలుగుదేశం మీద వున్న అక్కసును ఇవతలకు నెట్టేసి నన్ను కాంగ్రెస్‌కూ దూరం చేస్తున్నారు, ప్రజలకూ దూరం చేస్తున్నారు. మొదట ఈ బడ్జెట్‌కు ఒక దశ, దిశ లేదన్నది చంద్రబాబు నాయుడు గారు. అవి లేకుండా చేసింది ఆయన. అందువల్ల సంక్షేమం ప్రక్కకు పోయిందని చెప్పాము.

ఆ రకంగా కాకుండా ప్రజలకు కొన్ని వాగ్దానాలు చేసారు రాజశేఖర రెడ్డిగారు. ఆయన సుదీర్ఘమైన పాదయాత్రలు చేసారు. ఆ సమయంలో వారు చాలా విషయాలను ప్రాక్టికల్‌గా చూసారు. తెలుగుదేశానికి దశ, దిశ లేదని మేమే చెప్పాము. ఉదయం మా పార్టీ వైపు నుంచి మా నాయకుడు చెప్పారు. నేను అనేది పురుషోత్తమ రెడ్డిగారూ, తినే వానిని తినని వానిని ఒకే గాటన కట్టకండి మహా ప్రభో, కొంచం ఆలోచించి మాట్లాడండని కోరుతున్నాను.

శ్రీ యు.పురుషోత్తమ రెడ్డి ః  అధ్యక్షా, చంద్రబాబు నాయుడు గారిని తప్పు పట్టలేము.  ఆయన దశ తిరిగిపోయింది కాబట్టే ఇప్పుడాయన దిశలు చూస్తున్నాడు.  నేను డిటెయిల్స్‌లోకి వెళ్లను కాని, సంజీవ రెడ్డి గారూ, బ్రహ్మానంద రెడ్డిగారూ తరువాత రైతుల గురించి ఆలోచించి, రైతుల సంక్షేమాన్ని కోరే రైతు బాంధవుడు అనిపించుకున్నవాడు రాజశేఖరుడు.  రు.46000 కోట్లు పెట్టి 26 పెద్ద ప్రాజక్ట్‌లను పూర్తి చేస్తామనే ధైర్యం ఒక్క రాజశేఖరునికే వుందని మనవి చేస్తున్నాను.  ఈ సంవత్సరం రు.4000 కోట్లు, వచ్చే సంవత్సరం రు.6000 కోట్లు ఖర్చు పెట్టాలని రోశయ్య గారు తీసుకున్న నిర్ణయం చాలా సంతోషించదగ్గ విషయం.  ఇది ఇప్పుడన్నది కాదు.  ఎన్నికల కంటే ముందు చెప్పినప్పుడే అవహేళన చేసారు.  ఆ, ఇదంతా ఎన్నికల వాగ్దానంలే, వీరు అట్లానే అంటారు, కాంగ్రెస్ వారి పద్ధతే ఇదని అన్నారు.  అదయిన తరువాత, ఈ డబ్బు ఎక్కడ నుంచి తెస్తాడు రాజశేఖర రెడ్డి అన్నారు.  అదీ అయిన తరువాత వీరికి కేంద్రం నుంచి క్లియరెన్స్ వస్తుందా అన్నారు.  దాని తరువాత, ఇదేదో కుమ్మక్కు జరుగుతోంది, డబ్బుల కోసం చేస్తున్నారు, రాజశేఖర రెడ్డి అంతా వేసుకు పోయాడు, 2, 3 రాష్ట్రాలలో ఎన్నికలు జరుగుతున్నాయి, అక్కడకు పంపించేసాడని అన్నారు.  ఇంకా ఏదీ జరగక ముందే చెప్పారు.  అసలు ఏమైనా అర్థముందా ?

ఒక మంచి పని చేస్తున్నపుడు సంతోషపడాలి కాని ఈ విధంగా మాట్లాడడం చాలా అన్యాయం. హైకోర్టు 'స్టే' ఇవ్వగానే సంతోషం.  మళ్లీ సుప్రీం కోర్టు చెప్పిన తరువాత ఇంకొకటి.  ఈ రకంగా వారు చేయడం న్యాయం కాదు.  వారు ఎప్పుడూ ఇటువంటి పనులు చేయకూడదని మనవి చేస్తున్నాను.  ఇది వరకు మీరు ఎప్పుడూ చేయలేదు.  మీరు చేసిన పనులు వేరే వున్నాయి.  మీరు ఖర్చు పెట్టలేదని కాదు.  ఖర్చు పెట్టారు, ఇంత కంటే ఎక్కువే ఖర్చు పెట్టారు.  ఇంకుడు గుంతలు, నీరు– మీరు, బీరు–మీరు, మీరు–మేము, వారూ–వీరు.  ఏమి పేర్లండీ ఇవి, ఎక్కడకు పోయాయి ?  ఒక్క కాలువ చూపించండి మీరు చేయించింది.

కాని ఒక్క విషయం ఏమిటంటే, రాజశేఖర రెడ్డిగారు కొంచం చంద్ర బాబు కంటే తెలివితేటలలో తీసికట్టు.  అది మాత్రం మేము ఒప్పుకోవాలి.  గుట్టు చప్పుడు కాకుండా జేబులు నింపుకున్నది ఆయన పని. అసలు టెండర్లు ఎందుకయ్యా బాబూ రాజశేఖరా ?  టెండర్లు లేకుండానే చంద్రబాబు నడిపించలేదా ఆ పని ? 200 % ఎక్కువకు ఇవ్వలేదా ?  ఇదంతా అబద్ధమని చెప్పమనండి, ఇక్కడే వున్నారు కదా రామకృష్ణుడు గారు, ఆయనను చెప్పమనండి.  మీరు ఇవన్నీ చేస్తారు, ఏమీ లేకుండా మమ్మల్ని బదనామ్ చేసే ప్రయత్నం చేస్తారు. రామకృష్ణుడు గారు ఉదయం మాట్లాడుతూ ఇప్పుడు సునామీ పట్టుకుందని అన్నారు.  'సునామీ' అంటే మంచి పేరు వచ్చిందని అర్థం.  మీకు బదనామ్ వచ్చింది, అంటే చెడ్డ పేరు వచ్చిందని మేము అనడం లేదే. కాబట్టి సహకరించండి, పని చేయనివ్వండి.  5 సంవత్సరాలలో చేస్తానన్నందుకు ఆయనను ప్రసంసించండి, ప్రోత్సహించండి కాని ఈ విధంగా బయట ఇష్టం వచ్చినట్లు మాట్లాడడం న్యాయం కాదని మనవి చేస్తున్నాను.
మ.3.10

శ్రీ పై. రామకృష్ణుడుః  నేను రాజకీయ సునామి గురించి చెప్పాను.  పురుషోత్తమరెడ్డిగారి లాంటి వారి స్టేట్‌మెంట్ చూస్తే, నాకు ఇన్‌స్పిరేషన్ వస్తుంది.

శ్రీ యు. పురుషోత్తమరెడ్డిః   నాకు అభ్యంతరం లేదు.   నేను అందరికి వర్తించేది చెప్పాను. పోయినసారి చంద్రబాబునాయుడుగారి గురించి చెప్పాను.  You are first among equals. నేను రాజశేఖర రెడ్డిగారి గురించి చెప్పలేదు.  జనరల్‌గా పాలిటిక్స్ గురించి చెప్పాను.  ప్రజలు చూస్తున్నారు, చాలా మంచి

పనులు చేస్తున్నారని చెప్పలేదు. వారి మాదిరిగా బయట ఒకటి, లోపల ఒకటి అనము. ఆ రోజుల్లో చంద్రబాబునాయుడుగారి గురించి 85 శాతం ఎం.ఎల్.ఏలు వ్యతిరేకంగా ఉన్నారు. నాతో మాట్లాడారు. వారందరూ సంతకాలు పెట్టిస్తే, కాన్‌స్టుయెన్సీ ఫండ్ ఇవ్వలేదు. అనవసర మాటలు మాట్లాడలేదు. This is not an end. This is not an end. This is not even beginning of the end. This is not even end of the beginning. It is only beginning of the beginning. ఇది రాజశేఖరరెడ్డిగారు చేయబోయే పనిఅని అర్థం చేసుకోవాలని కోరుతున్నాను. ఇంత ధైర్యం ఎక్కడిదని అన్నారు. రు.46,000 కోట్లు ఎక్కడి నుండి తెస్తారని వారన్నారు. ఒక చిన్న సామెత చెబుతాను.Only dead fish swims with the stream. ప్రవాహం నుండి పోయేది చనిపోయిన చేపలు. ప్రవాహానికి ఎదురీదుతూ వెళ్లేవి బ్రతికి ఉన్న చేపలు. రాజశేఖరరెడ్డిగారు బ్రతికి ఉన్న చేప. ఆ విషయం వారు అర్థం చేసుకోవలసిన అవసరం ఉంది.

వారు ఎంత సేపటికి చిన్న చిన్న పనులు చేపట్టి అనవసర డబ్బు ఖర్చు పెట్టారు అప్పుడు. వీరు ఇప్పుడు మంచి పని చేస్తూ ఉంటే, ఫరవాలేదు. కీర్తి కోసం చేస్తూ ఉంటే, ప్రతీ క్షణం అడ్డుపడే ప్రయత్నం మంచిది కాదు. ఉచిత విద్యుత్ గురించి ఎందుకంత అర్భాటం, గోల. ఇది ఉచిత విద్యుత్ కాదు. ఉత్తుత్త విద్యుత్‌అని అన్నారు. మేము తప్పు చేస్తున్నాము. వారెమయినా ఇస్తున్నారా? ఉచిత విద్యుత్ సాధ్యం కాదని అన్నారే, ఎన్ని సార్లో అన్నారు. మేము ఉచిత విద్యుత్ ఇస్తూ ఉంటే, దీనిలో ఏముంది, సవరణలు చేస్తే ఇది తప్పు, మీరు అన్న మాటలకు వెనుకకుపోతున్నారని అంటున్నారు. వారు వద్దుఅని చేస్తే సంతోషించేవారము. వారు చేయనిది చేస్తూ ఉంటే, వారికి ఎందుకు అంత కష్టం. ఇంతకుముందు రఘువీరారెడ్డిగారు చెప్పారు. ఛాలెంజ్‌గా తీసుకోండని అన్నారు. ఊరికే వారు ఎందుకు మాట్లాడతారు. ఎక్కడికి అయినా వెళ్లి చూద్దామని అనండి. మంచి చేస్తున్నప్పుడు హర్షించమనండి. వారి హయాంలో గోళ్లూడకొట్టి బకాయిలు వసూలు చేశారు. అది పోనివ్వండి. రు.1,400 కోట్లు బకాయిలు మాఫీ చేసింది నిజమా, అబద్దమా? రు.1,400 కోట్లు చిన్న విషయమా? అన్నీ ఆలోచించి మాట్లాడాలి. ఊరికే మాట్లాడరాదు.

విద్యుచ్ఛక్తి విషయంలో ముఖ్యమంత్రిగారు కొంత దృష్టిని సారించారు. ఆర్థిక శాఖామాత్యులకు తమ ద్వారా చెప్పేదేమంటే, దుబారా ఖర్చు చాలా అవుతోంది. లంచగొండితనం డిపార్ట్‌మెంట్స్‌లో ఎక్కువగా ఉంది. ఒక్క విషయం చెప్పదలచాను. 1996-97 నుండి 1998-99 వరకూ రు.1,083 కోట్ల ఖర్చుతో 220 కె.వి సబ్‌స్టేషను, ఎనిమిది 132 కె.వి. సబ్‌స్టేషన్స్ నిర్మించారు. 1999-2000 సంవత్సరంలో 1,099 కోట్లుకు ఎక్కువగా ఖర్చు పెడితే 220 కె.వి. సబ్‌స్టేషన్ ఒక్కటే ఒక్కటి చేశారు. అదివరకూ 9 చేస్తే తరువాత ఒక్కటే ఒక్కటి చేశారు. ఇది ఏమిటి? రోశయ్యగారు దీనిని పట్టిం చుకోవలసిన అవసరం ఉంది. అనవసరంగా దుబారా ఖర్చుకాకుండా చూసుకోవలసిన అవసరం ఉంది.

రాజీవ్ యువశక్తి , ఇంతకుముందు వారు చేశారా, ఎప్పుడైనా జరిగిందా? రు.50,000, లక్ష, మూడు గ్రూప్స్‌కి మూడు లక్షల వరకూ ఇస్తున్నారు. ఎంతో కొంత మంచి పని. దీనిని హర్షించమంటున్నాను. ప్రతీదానికి ఏమీ లేదు, ఏమీ లేదు, దీనిలో ఏముంది, దానిలో ఏముందిఅని అనడం కాదు. అలాంటిది జరుగుతున్నప్పుడు చెప్పవలసిన అవసరం ఉంది. ఇంక 'ఇందిర ప్రభ' గురించి చెప్పాలంటే, అసలు 'ఇందిర'పేరు చెబితేనే కోపాలు వస్తున్నాయి. నాకు అర్థం కావడం లేదు. వారి పుణ్యం వల్ల రామారావుగారి మరణానికి కారకులైన వీరు ఆయన పటాన్ని పెట్టుకొని లబ్ధి పొంది పొందుతున్నారు. కానీ మేము అలా కాకుండా ఎవరి పేరు పెట్టుకోకుండా ఇప్పటికీ నడిపిస్తున్నాము. వ్యవసాయానికి పనికి రాకుండా ఉన్న

భూములు రు.500 కోట్లతో , చెట్లు చేమలు ఉన్న వాటిని సద్వినియోగంలోకి తీసుకురావడానికి ప్రయత్నం చేస్తున్నాము. వికలాంగులకు, వృద్ధులకు పెన్షన్ రు.75 నుండి రు.100 చేశాము. ఇవన్నీ ప్రాక్టికల్‌గా జరుగుతున్నాయి. దీనిలో అబద్ధాలుంటే మాట్లాడమనండి.

డ్వాక్రా మహిళల సంఘాల విషయంలో ప్రతి ఒక్క సంఘానికి 1 లక్ష రూపాయల నుండి రు.1.50 లక్షల వరకూ ఇవ్వడం జరిగింది. మా నియోజకవర్గంలో 5 మండలాలలో నేను అక్కడ పంచి వచ్చాను. మళ్లీ 5,6వ తేదీలలో వెళుతున్నాము. ఇదివరకూ ఇలా జరిగిందా? ఇంతకు ముందు వారు రు.10,000 ఇచ్చి జబ్బలు చరిచి ఎన్నోసార్లు చెప్పారు. డ్వాక్రా, డ్వాక్రా అంటే ఏమో అనుకున్నాము. ఇస్తున్నారా, లేదా? ఇది అబద్ధమా? ఇస్తున్నారు. దశ లేదా, దిశ లేదా? 25 పైసల వడ్డీతో ఇస్తున్నారు. మిగతా డబ్బంతా ప్రభుత్వం భరిస్తుంది. సంఘ బంధం భవనాలకు రు.6.50 లక్షలు పెట్టి కట్టిస్తున్నారు. ఇవన్నీ కూడా ఇప్పుడు జరుగుతున్నాయి. పనులు మొదలయ్యాయి.

ఇక ఆబ్కారీ విధానం కొంపముంచిందంట. తెలుగుదేశం పార్టీవారందరూ మహాత్మాగాంధీలాగా మాట్లాడుతున్నారు. ఎన్.టి. రామారావుగారు పాపం, మద్య నిషేధం పెట్టారు. వారు కొంచెం మానవత్వం ఉన్న మనిషి కాబట్టి ఎవరయినా డాక్టర్లు అంటారేమోనని, పేషంట్లు మద్యం తీసుకోకపోతే గుండె ఆగి చస్తారేమో, బాలింతలు త్రాగవలసిన అవసరం ఉందనో, క్రిష్టియన్స్ చర్చ్‌లలో వైన్‌ని చర్చ్ బ్లడ్‌గా ఇస్తారనో ఆయన పర్మిట్స్ ఇవ్వడానికి ఒప్పుకున్నారు. అబ్బా, చంద్రబాబునాయుడు చండశాసనుడయి ససేమీరా కుదరదు, ఇది ఏమిటి, అన్యాయం, మద్యనిషేధం అంటే పరిపూర్ణ మద్యనిషేధంఅని దీనిలో తగ్గడానికి వీలు లేదని అన్నారు. డిస్టలరీస్ నడపడానికి వీలు లేదన్నారు. మూసివేసాక, వారు వెళ్లిపోయాక షాప్స్ తెరిచారు. మేము లైసెన్సులు ఇస్తామంటున్నాము. దొంగచాటుగా చేసింది లేదు, వారి మాదిరిగా బెల్ట్ షాప్స్ కాదు. దాని గురించి మాట్లాడుతూ, రాజశేఖరరెడ్డిగారు మహాపాపం చేశారట. వీరేమో సత్యసంధులనీ, వారికే తెలివితేటలున్నట్లు మాట్లాడితే ఎలా? మ.3.20

మమ్మల్ని ఏమంటున్నారంటే, మీరు షాప్స్ పెట్టి ఏదో దండుకుంటున్నారని అన్నారు. మద్యనిషేధం పెట్టినప్పుడు, ఇప్పటి కంటే ఎక్కువగా విస్కీ మార్కెటులోకి వచ్చింది. 'బ్యాగ్ పైపర్' విస్కీ ఎవరిదో తెలియదు, కానీ అది మార్కెట్‌లోకి విచ్చల విడిగా వచ్చింది. ఆ సమయంలో దానిని 'బాబు పైపర్' అనే వారు. మద్య నిషేధ సమయంలో ఎక్కడ పడితే అక్కడ దొరికేది.

రోశయ్య గార్కి కోపం రావచ్చు. కానీ ఏమీ అనుకోరాదు. మా దగ్గర కొందరు వైశ్యులు మద్యం సేవించే వారు ఉన్నారు. వారిలో కొంత మంది నా దగ్గరకు వచ్చి ' మీకు పుణ్యాం ఉంటుంది. మద్య నిషేధాన్ని ఎప్పుడూ ఎత్తివేయమని అనకండి' అని అన్నారు. ఎందుకని అడిగితే, అంతవరకు షాప్స్‌కి వెళ్లి కొనుక్కొనే వారం. మా పరువు పోయేది. ఇప్పుడు మా ఇళ్లకే తెచ్చి ఇస్తున్నారని, బాబు గార్కి ధన్యవాదాలు తెలియజేస్తున్నామన్నారు. In theory, it is pious. But in practice, it is a failure. In this regard, Telugu Desam Party is not brutally sincere but sincerely brutal. ఈ సందర్భంలో చిన్న కథ చెపుతాను. ఒక చర్చిలో ఒక ఫాదర్ సెర్మన్స్ చెపుతున్నాడు. అసత్యం ఆడరాదు, పొరుగువారిని ప్రేమించవలెను, దొంగతనము చేయరాదు అన్నారు. అక్కడ వింటున్న వారిలో ఒక పెద్ద మనిషికి టెన్షన్‌లోకి వచ్చారు. ఆ వ్యక్తి చాలా మంచి వాడు, ఎందుకు టెన్షన్‌లోకి వచ్చాడా అని ఆ చర్చి ఫాదర్ అనుకొన్నాడు.

పరస్త్రీ లను తల్లిగా భావించవలెను, దేవుని ఎడల నమ్మకం ఉంచవలెను, వ్యభచార గృహాలకు వెళ్లరాదు అని చెప్పుతున్నాడు. ఆ వ్యక్తిలో టెన్షన్ తగ్గి రిలాక్స్‌గా ఉన్నట్లు ఫాదర్‌కి అనిపించింది. దొంగతనంచేయరాదు అని చెప్పినప్పుడు మీలో టెన్షన్ కనిపించింది, అలాగే వ్యభిచార గృహాలకు వెళ్లనద్దన్నప్పుడు రిలాక్స్ అయిపోయావు, నీవు చాలా మంచివాడివి కదా. నీవు ఎందుకు అప్పుడు టెన్షన్‌కి గురైనావు సంగతి ఏమిటని ఆయన అడిగాడు. అప్పుడు, ఆయన నేను చాలా మంచి వాడిని. కాకపోతే నా భార్య గయ్యాళి ముండ. దొంగ తనం చేయరాదు అని మీరు చెప్పినప్పుడు నా గొడుగు ఎక్కడ పోయిందా అని టెన్షన్ పడ్డాను. వ్యభిచార గృహములకు వెళ్ల రాదు అనే సరికి ఎక్కడ మర్చే పోయానో నాకు అర్ధమయింది. ఇది మన కథ.

అనంతపురంలో థామస్ మన్రో గారు 1800 సంవత్సరంలో కలెక్టర్‌గా ఉన్నారు. ఆయనే రైతువారి సిస్టం చేశారు. ఆయన అనంతపూర్‌కి 'ఎవ్వర్‌పూర్'గా పేరు పెట్టారు. ఇది దరిద్రపు కొంప ఎప్పటికీ పోయేది కాదు. దీనిని మన నాయకులు అనంత 'పోరు'గా చేశారు. ముఖ్యమంత్రి గారు మంచి సలహాలు ఇస్తున్నారు. అందరూ వినాలి. రాష్ట్రం బాగుపడాలంటే ఫ్యాక్షనిజాన్ని నిర్మూలించాల్సి ఉంది. ఫ్యాక్షనిజంపై కఠినంగా వ్యవహరించాల్సిన అవసరం ఉంది. హోం మంత్రి గార్ని గట్టిగా ఉండమని చెప్పండి. ఏ పార్టీ అయినా గట్టిగా ప్రవర్తించాల్సిన అవసరం ఉంది. ఆయన (హోం శాఖ మంత్రి) ఆకుకి అందకుండా, పోకక పొందకుండా మ్లాడతారు. ఏదమైనా ఈ ఫ్యాక్షనిజాన్ని నిర్మూలించాలి. విచిత్రమేమంటే, ఈ సమావేశాలు ప్రారంభం కాక ముందు తప్పకుండా తెలుగుదేశం వారు పరిటాల రవి గారి విషయంలో శాసనసభను స్థంభింపజేస్తారని నేను అనుకొన్నాను. కానీ వారు ఆ ఊసే ఎత్తలేదు. వారికి ఎప్పుడు జ్ఞాపకం వచ్చిందంటే, కాంగ్రెస్ వారు 304 నిబంధన క్రింద ఇచ్చినప్పుడు అక్కడ, ఇక్కడ చూసి అటు బల్లలు ఇటు బల్లలు చెదరగొట్టి, ఇక మేము దీని మీద పట్టుబట్టం . స్పీకర్ గారి ఇష్టం అన్నారు. ఇది తమాషానా, ఈ హౌజ్‌ని అల్లకల్లోలం ఎందుకు చేస్తున్నారు. ప్రజా ధనం, సమయం ఎంత వృధా అవుతోంది. ఈ సభ గురించి కొంత ఆలోచించాల్సిన అవసరం ఉంది.

మాకు మీరు నాయకులు. మీ ఆదేశాలు మేము పాటించాల్సి ఉంది. మీ తరువాత సభానాయకుడు ముఖ్యమంత్రిగారు. వారి తరువాత ప్రతిపక్షనాయకుడు చంద్రబాబునాయుడు గారు. మీ ముగ్గుర్ని మేము గౌరవించాలి. సభకి సంబంధించినంత వరకు స్పీకర్‌గారిదే ఫైనల్ వర్డ్‌గా ఉండాలి. అధ్యక్షా, 50 సంవత్సరాల క్రితం శాసనసభలో, ఆ రోజు సభ్యుణ్ణి కాకపోయినా చూసే అవకాశం నాకు కలిగింది. ఆనాడు కాశీనాథరావు వైద్య గారు ఉండేవారు. ఎప్పుడైనా ఆయన హౌజ్‌లోకి వస్తే అందరూ లేచి నిలబడేవారు. ఆయని ఏది చెపితే అది ఆజ్ఞ. ఇక్కడే కాకుండా ప్రయివేటు ఫంక్షన్స్‌లో కూడా స్పీకర్ వస్తున్నారంటే, వంద గజాల దగ్గర స్పీకర్ ఉంటే, ముఖ్యమంత్రి గారితో సహా అందరూ లేచి నిలబడే వారు. బూర్గుల రామకృష్ణారావు గారు, కె.వి. రంగారెడ్డి లాంటి వారు కూడా నిలబడేవారు. ఇక్కడ స్పీకర్‌ని ఎదిరించి మాట్లాడే పరిస్థితికి వస్తే 'గొంతు నొక్కుతున్నారని' అంటే ఏమిటిది. ఎవరికోసం. ఈ టి.వి.ల్లో లైవ్ ప్రసారం కోసమా మన తగాదా. మరి దేని కోసం. ఇలా సహకరిస్తూ కోర్చోవడం సరేనా. తమరి మంచితనం వల్ల అలా చేసినా, మా లాంటి వారికి నష్టం జరుగుతోంది కదా. ఎంతో మంది సభ్యులు మాట్లాడలేకపోతున్నారు. ప్రజలు విసుక్కొంటున్నారు. ప్రజాస్వామ్యంపై నమ్మకం పోయే పరిస్థితి వస్తే మనం చేసేదేమిటి? చెప్పేదేమిటి? ముఖ్యమంత్రిగా ఎవరున్నా ఆయనకు గౌరవం ఇవ్వాలి. వారు మాట్లాడింది వినాలి. అలాగే, ప్రతిపక్ష నాయకుడు లేస్తే మేమంతా కూర్చోవాలి. ఈ విధంగా మీరు ఒక సాంప్రదాయాన్ని పెట్టండి. మీరు కఠినంగా ఉండండి. తమరు దయగల వారే గానీ, ఒక్కొక్క సమయంలో నిర్దయులు కావాల్సిన అవసరం ఉంది. అందర్ని దృష్టిలో పెట్టుకోండి. ఎవర్నీ

మన్నించాల్సిన పని లేదని మనవి చేస్తున్నాను. మద్రాసు విషయం చెపుతాను. రాజగోపాలా చారి గారు చాలా గొప్ప వారు. గాంధీ గారు, ఒక సందర్భంలో ఆయనను ప్రధానమంత్రి చేయాలని అనుకొన్నారు. అటువంటి వ్యక్తిని మద్రాస్ అసెంబ్లీలో కాంగ్రెస్‌కి మెజారిటీ తక్కువగా ఉందని, రాజగోపాలాచారి తప్ప ఎవరూ నడపలేరని నెహ్రూ పంపించారు. కట్టమంచి రామలింగారెడ్డి గారు కౌన్సిల్‌లో ఎమ్.ఎల్.సి. గా ఉన్నారు. వీరిద్దరు గొప్ప మేధావులు. ఉద్దండులు. ఒకసారి రాజగోపాలాచారి లేచి ఒక బిల్ ప్రవేశపెట్టారు. అప్పుడు కట్టమంచి రామలింగారెడ్డి గారు లేచి 'ఏమండి ముఖ్యమంత్రి గారు ఈ బిల్‌ని మీరు ప్రవేశ పెట్టడం ఎంతవరకు సమంజసం, ఇంత ప్రజావ్యతిరేక బిల్లు ఈ కాలానికి తగింది కాదని ఉపన్యాసం మొదలుపెట్టారు.

మ. 3.30

రాజగోపాలా చారి లేచి రెడ్డి గారూ ఈ బిల్లు ప్రవేశపెట్టాలని మీరు అంతా కలసి ఒక జాబు రాశారు. అది ఇక్కడ నా వద్ద ఉంది. చూడండి అన్నారు. ఇంకోరయితే ఆ మాటలకు అక్కడే ఫెయింట్ అయి పడిపోయే వారు. కానీ కట్టమంచి రామ లింగా రెడ్డి కాబట్టి ఆయన ఫెయింట్ కాలేదు. ఆయన ఏమన్నారంటే Mr.Chief Minister, when lovers depart they exchange their letters and they do not exhibit. వెంటనే కూర్చున్నారు. లెటర్ పంపించారు. అది సంప్రదాయం . కానీ ఇదెక్కడి దౌర్భాగ్య సాంప్రదాయం? ముఖ్యమంత్రిని నీవు డబ్బు తిన్నావు, డబ్బు తిన్నావు. రెండు వేల కోట్ల రూపాయలు తింటున్నావు అంటే ఇదేమిటండీ? మనకు భాష రాదా? తెలుగు మరచి పోయారా? అసలు మొన్న మనం మాతృ భాషా దినాన్ని 24 వ తేదీన కాబోలు చేసుకున్నాం . మనం మన భాష గురించి మాట్లాడాలి. దాని గురించి కూడా ఆలోచన చేయవలసిన అవసరం ఉంది. కృష్ణ దేవరాయలు కన్నడిగుడు అయినా కూడా ఆయన దేశ భాషలందు తెలుగు లెస్స అన్నారు. ఇటాలియన్ ఆఫ్ ది ఈస్ట్ అన్నారు. ఈస్ట్ అనేటువంటి మహా కవి ఏదైనా సివిలైజ్డ్ దేశం ఉంటే , ఆ దేశ ప్రజలు తమ మాతృ భాషలోనే మాట్లాడు కుంటారన్నారు.

కానీ మనకు ఇక్కడ మన మాతృ భాషలో మాట్లాడుకోవడం నామోషీ . మన ఇంట్లో కూడా ఈ రోజు మమ్మీ, డాడీల సంస్కృతి వచ్చింది. ఇక సినిమాలలో అయితే తెలంగాణా, రాయలసీమ, నెల్లూరు,కోనసీమ యాసలతో భాషను జోడించి నాశనం చేస్తున్నారు. సినిమాలలో అవమానకరమైన దృశ్యాలు, అశ్లీల దృశ్యాలు వీటన్నింటినీ మనం ఓర్చుకో వలసిందేనా? మంత్రులను దేశ ద్రోహులుగా చూపిస్తూ ప్రభుత్వానికి వ్యతిరేకంగా చేసేది ఎవరంటే హోం మినిస్టరు, హోం మినిస్టరుకు వత్తాసు ఎవరంటే ముఖ్యమంత్రి అంటూ ఇవన్నీ చూపిస్తారు. పిల్లలు ఏది నమ్ముతారు? సినిమాలో , ఒక 16 ఏళ్ల అమ్మాయి వచ్చి ఇష్టం వచ్చినట్లు మాట్లాడుతుంది. బూతులు మాట్లాడుతుంది. ఏమిరా నీకు బలిసిందా అని హీరోయిన్ హీరోను అంటే ...., ఇది ఎక్కడి సంప్రదాయం ? ( మహిళా సభ్యులను ఉద్దేశించి ) ఒక పిక్చర్‌లో చూసింది చెబుతున్నాను. మీరు ఏమీ అనుకోవద్దు . నేను ఏదో అనాలని అనడం లేదు. ఆ సినిమాలో ఒకామె అంటుంది. నేను నిన్ను ఉంచుకుంటాను అని. ఆమె వద్దకు వచ్చి ఎవరో అయ్యో అలా అనవద్దు అని అంటే , పెట్టుకుంటానని అంది. ఆ అమ్మాయి అమెరికా నుంచి వచ్చిందిట. ఏమిటిది? ఇవన్నీ మనం చూస్తూ ఊరుకోవాలా? ఏమండీ రోశయ్య గారూ దీనిని మీరు నియంత్రించ లేరా?

( అంతరాయం )

అయామ్ నాట్ ఈల్డింగ్. రోశయ్యగారూ మీరు ఈ విషయంలో కఠినంగా ఉండాలి. సెన్సార్ బోర్డు ఉంది. స్టేట్ గవర్నమెంటుకు కూడా ఇందులో హక్కులు ఉన్నాయి. మీరు ఏదైనా చేయవచ్చు. మీరు కొంచెం ఈ విషయంలో నియంత్రణ చేయండి. సినిమాలను ఒక త్రోవకు తీసుకు రావాలని నేను మనవి చేస్తున్నాను.

యనమల రామకృష్ణుడు గారు మేమే అన్నీ అప్పుడే చేశామని చెప్పారు. మేము శాంక్షన్ చేసిన వాటిని మీరు ఇప్పుడు పెట్టకుంటున్నారని, పునాది రాళ్లు వేస్తున్నారు అంటున్నారు. అది తప్పండీ. అప్పుడు మీరు పునాది రాళ్లు వేసిన దానికి మేము ఇప్పుడు శాంక్షన్ ఇస్తున్నాం .

మా వద్ద రెండు పనులు ఉన్నాయి. రూ. 2 . 60 కోట్లు రోడ్డుకు, రూ. 2.75 కోట్లు ఒక బ్రిడ్జి కొరకు. కానీ ఉమా మాధవ రెడ్డి గారు మంత్రి గా ఏమి శాంక్షన్ చేసింది లేదు. ఎన్నికల ముందు , మా ఎవరికీ చెప్పకుండా ఆమె సరాసరి రావడం, వచ్చి అక్కడో రాయి, ఇక్కడో రాయి వేసి వెళ్లడం జరిగింది. శాంక్షన్ ఏమీ చేయలేదు. దానికి మేము వచ్చినట్లు ఇప్పుడు శాంక్షన్ చేయవలసి వచ్చింది. డబ్బంతా అక్కడ పెట్టవలసి వచ్చింది. కాబట్టి ఇవన్నీ మీరు చేశారు. మేము చేయలేదనడం సరికాదు. సరే జరిగింది ఏదో జరిగింది. ఇప్పుడయినా మనం అందరం ఈ రాష్ట్రాన్ని అభివృద్ధి చేయడానికి కలసి పని చేద్దామని మనవి చేస్తున్నాను. మా ముఖ్యమంత్రి గారు మీకు స్నేహ హస్తాన్ని చాచారు. దానికి మీరు ఏదో సలహాలు ఇవ్వండి. మనం అంతా కూర్చుందాం, మాట్లాడుకుందాం . ఇది ఎవరి సొత్తూ కాదు, అందరి సొత్తూ, ప్రజల సొత్తు అని మనవి చేస్తూ సెలవు తీసుకుంటున్నాను.

మ.3.40

SRI AKBARUDDIN OWAISI (Chandrayanagutta): Mr. Speaker, Sir, it is unfortunate that the general discussion on the State budget fort 2005-06 could not be taken up during the sittings for five days last week. It is on the sixth and concluding day of the discussion that the debate was taken up at last.

I really do not know how and what would be the real future of the demand. I want to avail the opportunity and try to do justice to the real problems faced by the people through the budget.

The second budget of the Congress Government, presented by the Finance Minister, Sri K. Rosaiah is like a Xerox copy of the first one that was tabled in the Assembly in June 23 last year. That budget for 2004-05 was technically for a nine-month period but this one is a full-fledged budget for 2005-06.

I feel a bit uncomfortable at the attempts of the Finance Minister to lambaste the previous Telugu Desam regime by recalling their failures and lopsided priorities. You may agree that is the reason why the Telugu Desam has been sent to the opposition benches.

Mr. Rosaiah also blamed them for pushing the State into debt trap by diverting the money t o unproductive schemes. You also claimed that your Government has tried to curtail the expenditure on unproductive works and enhanced the outlay for productive schemes.

I agree when the Finance Minister says that nine months is too short a period to put the State finances back on the rails. It is amusing to see the Finance Minister patting himself for doing a commendable job by reducing the revenue and fiscal deficits. It would be better if others appreciate your good work and you do not crow about your own achievements.

When the Finance Minister says that it is too short a time for Congress the same thing could be said by the opposition benches because the State had been ruled by the

Congress and nine years could not have been enough for them to get back the State on the real track.

I know how Sri Rosaiah has done this. He has cut down the budgeted expenditure for the current year 2004-05 by almost Rs. 1,880 crore. The revised estimate of total expenditure is only Rs. 49,262 crore as against budget estimate of Rs. 51,142 crore. Otherwise, the actual situation would have been t totally different with much higher revenue and fiscal deficits.

With regard to borrowing from foreign banks I remember how the Congress Party, when in the opposition for almost a decade, had been criticizing Sri Chandrababu Naidu for pushing the State into debt trap through heavy borrowings from World Bank, DFID, JBIC and Indian financial institutions as well as through market borrowings. YSR, when he was leader of opposition for five years used to criticize the Telugu Desam for turning AP into a debt-ridden State.

True, the State's debt has soared from Rs. 11,672 crore when Sri Chandrababu Naidu became CM to Rs. 58,770 crore when he lost power. He single-handedly added over Rs. 47,000 crore to State's public debt in nine years in power. But, I am sorry to say that the Congress Government also following in the footsteps of the Telugu Desam by resorting to huge borrowings since coming to power in May last year.

The State's public debt has increased by almost Rs. 7,433 crore to Rs. 66,203 crore in the current financial year which closes on March 31. It is going to increase by Rs. 10,000 crore next year to an all-time high of Rs. 76,520 crore, which means that every citizen of AP - old, young, men, women, children and infants - carry a per capita public debt of Rs. 10,000 on their head. In fact, in two years of Congress rule, the State debt is slated to rise by Rs. 17,750 crore. Now, the opposition parties have reason to find fault with the Congress for pushing the State far deeper into the debt trap. As the English saying goes, those living in glass houses should not throw stones at others.

Even on the issue of borrowings and grants from external funding agencies, the Congress has virtually turned its back on its poll promises. YSR had shouted from rooftops that the State would not seek funds from World Bank, JBIC, and DFID, NETHERLANDS Government but raise the resources from within the country. He had also criticized the previous Government for succumbing to pressures and conditionalities of World Bank and other foreign lending agencies.

But, what has YSR done after becoming Chief Minister? He has met World Bank country director Michael Carter in Delhi and in Hyderabad to seek more and more funds from the Bank. Similarly, he has impressed upon DFID and JBIC to extend more assistance to A.P. In the ensuing financial year, the Government is launching two new projects - AP Urban Reforms & Municipal Services Project with World Bank assistance at an estimated outlay of Rs. 1,380 crore to finance infrastructure needs in urban areas and another project for restoration of Hussainsagar lake with an estimated cost of Rs. 31 crore with assistance from JBIC.

The Chief Minister or the Finance Minister may not admit it openly but they have given subtle indications that they are also kow-towing to the World Bank and trying to please the Bank officials. The Finance Minister devotes three pages of his lengthy speech to what the Government has been doing to reduce the so-called unproductive expenditure, increasing the revenue collections and bring about greater fiscal discipline. This is nothing but acknowledging that the budgetary reforms are being taken up to fulfil the conditionalities of the World Bank.

There is no doubt that the Congress has been implementing the State level reforms suggested by the World Bank. A contributory pension scheme has been introduced for employees recruited after September 1, 2004 in the name of pension reforms to contain the growing pension burden on State finances. The Government has taken up debt swapping whereby the existing high-interest loans are repaid after securing fresh loans at low interest rates.

It is good that the State has effected some savings by reducing the interest burden of the Government. The State Government, under Sri Rosaiah's stewardship, has totally avoided ways and means advances and overdrafts from the Reserve Bank of India. During the previous Government's tenure, the State used to take ways and means advances and overdrafts for almost all the working days during the financial year except holidays.

I appreciate this. But, I understand that when the Hon'ble Chief Minister was giving reply on the Governor's Address when I mentioned that the second and third instalments to the Minorities Welfare Department are not released the Hon'ble Chief Minister referred to one G.O and gave details that the second and third instalments are being released. The G.O is issued but the money has not reached the Department. He has misled this House. As Leader of the House he has misled the House giving me that answer to me. I think it is how Mr. Rosaiah is doing by allocating funds but not releasing the funds. This is the real mantra which Mr. Rosaiah has adopted Sir.

To induce fiscal discipline Sri Rosaiah has proposed to introduce a bill on Fiscal Responsibility and Budget Management. Do you need any more proof that the Congress Government also likes the World Bank and it would not hesitate to please them, if need be, by recasting the Government's policies, as it has happened in the case of free power policy for the farm sector.

As regards Free Power Policy the free power policy for all farmers is being restricted to some categories of farmers. The Government claims that 90 per cent of the farmers will continue to benefit from free power but what is that you are expected to gain is only Rs. 68 crore during the next financial year but do you realize the damage it has done to the Congress Party and Government's credibility?

In so far as the Constituency Development Fund is concerned one good thing is that the Chief Minister Rajasekhar Reddy has decided to revive the Assembly Constituency Development programme with an allocation of Rs. 50 lakh per Constituency though we have been demanding Rs. one crore per Constituency.

But, I would like to know what are the guidelines. I was reading in one Newspaper that out of Rs. 50 lakh an amount of Rs. 25 lakh would be spent on the housing for the weaker sections and Rs. 25 lakhs would be spent for other basic amenities work. I really do not understand that when the Government is saying that they are going to take up housing schemes for weaker sections why Rs. 25 lakhs from this MLAs' fund should be given for weaker section housing scheme? It is the same as how it is for MP LAD scheme. How they do it? About Rajiv Bata it is the same what the previous Government had. The Rajiv Bata and Janma Bhoomi are one and the same.

YSR has launched Rajiv Palle Bata and Rajiv Nagara Bata programmes to interact with the people in villages and towns through district visits. In the next year's budget, allocation of Rs. 92 crore has been made for taking up works identified under Palle Bata programme and Rs. 50 crore for initiating works under Nagara Bata programme.

But, I would only like to caution the Chief Minister not to make Palle Bata and Nagara Bata programmes like Janmabhoomi programme of the previous Government, which for instance, had failed to improve the civic amenities in the Old City of Hyderabad despite umpteen visits by your predecessor. You also need to ensure that the promises and assurances given during Palle Bata and Nagara Bata programmes should be fulfilled or otherwise you may imitate your predecessor whom you had accused of making countless promises during Janmabhoomi without fulfilling them.

With regard to drinking water so far as Hyderabad City is concerned the Government has promised measures to mitigate drinking water scarcity in the twin cities by advancing the implementation of Stage II of Krishna Drinking Water Supply Project with an estimated cost of Rs. 1,000 crore to complete it by March 2006. But, there is immediate need to tackle the alarming situation with regard to drinking water supply to the twin cities and adjoining municipalities due to the fall in water levels in Manjira and Singur and drying up of Himayatsagar and Osmansagar reservoirs.

Possibilities should be worked out. Can Godavari Waters be brought to Hyderabad City? Recently, there was a notification issued by the H.M.W.S for enhancement of tariff on water. The water charges have been enhanced from first of February. There is acute shortage of drinking water and we are facing severe summer. I do not find any need to enhance the water tariff in the City of Hyderabad. Through you, I request the Government to roll back on the enhanced water cess and please make sure that proper water supply is made to the residents of Hyderabad and Secunderabad.

Regarding Flyovers in the City Mr. Rosaiah in his budget speech was saying that five Flyovers are taken up in the City of Hyderabad. I would like to know how could the State Government take credit of building five Flyovers? Can the five Flyovers bring the traffic to smooth passage? Can the traffic jams be reduced because of these five Flyovers? I really fail to understand what is the grant given to MCH by the State Government to take up these five Flyovers? The MCH is spending its own money and it is getting its own loans and it is going to pay on its own. What is the share of the State Government? Is the State Government going to give any share like what the previous Government has done? The HUDA has made Flyovers? The MCH is doing. If the State Government is willing to give or allocate some funds to MCH let Mr. Rosaiah go and inaugurate one fly over and let one Flyover be in the name of Indira Gandhi or Rajiv Gandhi, YSR or Rosaiah or anybody. The State Government is not giving even single Pie and they are taking credit for the Flyovers.

Hyderabad is choked now. In Hyderabad residential areas are being converted into commercial areas. How the State Government is converting these areas? There is sound pollution in the City of Hyderabad. Traffic is getting jammed. All sorts of Malls are coming up. New legislation should be brought and appropriate parking facilities should be created on the main roads.

There are many issues, which I would like to discuss on the Municipal Demand.

About MMTS there was a proposal. From Delhi a team had come, inspected and made a proposal for underground train and MMTS. I hope that in the yesterday's budget also the Union Government had promised to allocate some funds. Rs. 5500 crores are given for local transport and underground train. Hyderabad is also going to have some amount. I hope that the State Government would go and get some funds. I would like to say through you, Sir that nearly Rs. 10,000 crores are collected from Hyderabad City as State taxes.

మ.3.50

An amount of Rs.10,000 crores is collected from Hyderabad people towards State taxes. These are sales tax, professional tax, excise tax, vehicle tax and stamp duty. What is the share that Hyderabad is getting from the Government side? A sum of Rs.10,000 crores has been collected every year. In the last Budget allocation, the grants for Municipal Corporation of Hyderabad were reduced. All the City MLAs are agitated over this. The Hon'ble Finance Minister had promised that he would look into it. In spite of the funds getting reduced, the reduced amount of Rs.50 crores has not yet been released to Municipal Corporation of Hyderabad. I would like to know how can the Government forget the Municipal Corporation of Hyderabad which is ruled by Congress and M.I.M. and treat it as the step-child and do injustice to Municipal Corporation of Hyderabad which has been ruled by Congress and M.I.M. It is not only Rs.10,000 crores that is collected towards State taxes, but money over and above the amount of Rs.10,000 crores is being collected towards Central taxes also from Hyderabad City. What is the share of Hyderabad in that?

We have been demanding and requesting to get an A-1 Status for Hyderabad, but unfortunately till now we could not get A-1 Status. Why couldn't Hyderabad get A-1 Status? We should get that status and see that Hyderabad gets all the facilities, which a real Metro City should be getting.

Sir, the scheme for rejuvenation of Hussainsagar lake is a welcome step, but it is equally important to implement the Pollution Abatement project on River Musi on a war-footing. Unfortunately, this project remains on paper since so many years. The Government has promised to construct one lakh EWS houses in Hyderabad urban agglomeration and other cities in the State. The scheme should be implemented without any delay.

For the minorities who constitute 11% of State's total population, the Government has increased Budgetary allocation modestly to Rs.49 crores next year from Rs.39 crores in the current year. Sir, last year was an election year. I agree. But last year Telugu Desam regime also allocated Rs.39 crores. They had given again and again allocations. They made it more than Rs.60 crores. Rs.60 crores were given and spent last year by Telugu Desam. When Congress came to power, the Budgetary allocation was reduced to Rs.39 crores and now it has been made Rs.49 crores which is not really sufficient enough. If we have to see the real population of minorities in the State of Andhra Pradesh, it is 11%. The total Budget for the State is above Rs.55000 crores. The Budget for the minorities is only Rs.49 crores. The per centage of Budget for the minorities is 1/10th of one per cent. It is 1/10th of one per cent and the population of minorities is 90 lakhs. If we really calculate the Budget among all the minorities it comes to Rs.55/- per annum. That is what one minority person of Andhra Pradesh is getting in the Congress regime. Sir, this is not the real justice which has been expected by the minorities of the State of Andhra Pradesh. The allocation made by the Government to minorities is only peanut. The Government has ignored the repeated plea of our party to increase the outlay for minorities to Rs.100 crores annually. This will still be 1/5h of one per cent of State Budget. But it will make a lot of difference to minorities who stepped in poverty, unemployment, illiteracy and other socio-economic problems. The previous Government launched "Roshni" for the minorities, but the present regime has done little to spread the Roshni further.

We demand that a White Paper on the status of minorities in the State should be brought out by the Government here on the same lines of a White Paper on the status of minorities in the country, promised in the President's Address to the Parliament. This will bring out in black and white the sorry plight of minorities despite fifty years of independence due to their neglect by successive Governments in the Sate and at the Centre.

Similarly our party has repeatedly sought a special package of Rs.100 crores for Old City and a manifold increase in the outlay for Quli Qutub Shah Uban Development Authority, which was constituted by the previous Government. Regarding the Budget allocation made to Quli Qutub Shah Urban Development Authority, I would like to come on record and express our thanks to the Hon'ble Finance Minister, Sri Rosaiah Garu for allocating more than Rs.25 crores to the Quli Qutub Shah Development Authority in the last Budget. I hope that Rs.100 crores would be given for Old City. Why I am demanding a package for the Old City for the development of Old City is that Old City is the real City of Hyderabad. The same is the City where once Kohinoor was found. We lost Kohinoor. But let us not lose the real Hyderabad. Let us not forget the real Hyderabad. We have been forgetting the real Hyderabad. The real Hyderabad was the city of bangles, the city of pearls, the city of Charminar. Those four minarets which are high rising are going down and are repeatedly requesting the Government "Please look at me, look at me and the residents. The people who are surrounded me are being neglected for the last fifty years. But nobody is there to help." We look upon the four minarets of Charminar. The Charminar is pleading with the Government, "Please don't ignore me. Please look at me. They are also human beings living in Old City. This Hyderabad is the real Hyderabad, which was found in the love of Hyder Mahal. It was Shah Jahan who made one monument of love named as Taj Mahal. But Quli Qutub Shah founded the entire City with so many monuments. But that City has been ignored again and again by all the Governments. We need some assistance. We hope that Government will give it. Every development comes in new City. What does Old City have? Old City does not have anything. Only congestion and pollution, but nothing else. Stadia are there. The cricket stadium has come up. It has come up in Mr.Devender Goud's Constituency. The Gachi Bowli stadium is there. It is in New City, Sir. Parks are there in the new City. NTR Park is in the New City. Afro-Asian games were conducted by the Telugu Desam regime. Not a single event was conducted in Old City. Not even a Kabaddi event has been conducted in the Old City. Don't the Old City people want to be part of the game? There is no Mulltiplex in Old City. Parks are there in New City. Nothing is there in Old City. What does the Old City have? It has nothing. We have been crying and sobbing. That is the reason why I want through you to request the Hon'ble Chief Minister, who is the Chairman of Quli Qutub Shah Urban Development Authority to call for a meeting of Quli Qutub Shah Urban Development Authority and see what that Authority is doing and what funds he could give for the people of Old City.

Sir, within nine months in power, the Congress has found some excuse or other to modify several schemes which it had introduced to fulfil its poll promises. The Finance Minister pointed out that the ideology of late Indira Gandhi and the dynamism and vision of late Rajiv Gandhi guide the development agenda of this Government. Indira Gandhi strived very hard to eradicate extreme poverty and hunger and to ameliorate the living conditions of poor people and Rajiv Gandhi fought for the economic independence of our country and placed India on top of the world in the fields of science and technology.

The State has launched several schemes or renamed and re-launched some other schemes. These include Indira Prabha, Indira Kranthi Padham, Rajiv Yuvashakti, Rajiv Internet village, Rajiv Gruha Kalpa, Food assurance scheme and Broadband net work to perpetuate the memory of two Prime Ministers who contributed their best to the development and progress of the country. But it is not just enough to name the schemes after these leaders. What is more important is to implement these schemes effectively so that the benefits reach the targeted sections.

The Finance Minister says that the focus of Congress Government is rejuvenation of agriculture, completion of irrigation projects, creation of reliable power grid, quicker expansion of educational and medicare facilities and welfare of dalits,

Girijans, backward classes, minorities, women, youth, handloom weavers, disabled persons etc. But much closer monitoring of the schemes is required to see that there are no lacunae in their implementation.

It is good that the Chief Minister has reiterated time and again that greater emphasis on agriculture and irrigation sectors does not mean that the Congress Government is against Information Technology, Bio-Technology etc., The Finance Minister has promised industrial promotion by wooing new industries and by earmarking a separate fund of Rs.100 crore for revival of thousands of small industries that were closed down due to sickness.

The Finance Minister also assures that information technology would be an important tool for overall development of the state through multifarious activities. According to latest estimates, the software exports from the State recorded 30% growth over the previous year and they are expected to reach Rs.6500 crore in the current financial year. e-Seva network has been extended to all municipalities in the State. The Congress Government has assured to give a fillip to development of roads, ports, airports, tourism etc.,

In the Budget, there is a substantial increase in the allocations for municipal administration and urban development to Rs.1418 crore in 2005-06. There are a dozen municipalities in Rangareddy district, including ten on the periphery of Hyderabad-Secunderabad. There are in all 118 municipalities and municipal Corporations in the State and the next elections in 114 urban bodies are due since the five year term of existing elected bodies is coming to an end in March this year. I urge the Congress Government to prove its sincerity and popularity by holding the civic elections on time and not postponing them.

సా.4.00

Sir, about Muslim reservation also, I have requested the Hon'ble Chief Minister that reservation be implemented in this academic year so that something could be done to them.

While listing out the activities on sports and sports infrastructure development, if the Minister for Finance mentions about a Sports Complex for Old City, I would have been happy but unfortunately there is no such mention in spite of my repeated requests for Sports Complex in Old City. I would like to point out that there are several enthusiastic youth even in Old City and if properly trained with good infrastrctural facilities; they can bring laurels to the country and to our Andhra Pradesh State. We have one biggest example Sir. One girl from Muslim minority community by name Sania Mirza has really brought glory to the State of Andhra Pradesh and to Hyderabad. This shows that here is a talent in the Muslim minority only. The only thing is that a chance should be given and the talent should be tapped. This is the reason why I say that we also need an infrastructure in Old City to tap the real capability of the youth of the Old City. It is not just showering some words of praise that will do. Let us give some presentations to Sania Mirza also. Let us give some encouragement as was given by the State Government to the former Cricketer Azaruddin, V.V.S.Lakshman and the Shuttle Champion Pullela Gopichand. Let us give some incentives and some presentations to these people also so that other sportsmen are encouraged.

Sir, now about Wakf Board. I would like to bring to the notice of this august House that several erstwhile rulers have donated crores of property for the welfare of Muslim community. Had this property been managed and protected, we would not have faced with the present situation of seeking funds from others. Either these properties are occupied by Government departments or influential people or organisations and when this comes to notice, they are either sold cheaply or brought into dispute by

creating legal hurdles for years together, so that everybody can forget about them. For example, at Visakhapatnam, land belonging to Dargah Hazrath Isaac Madani was acquired by previous Telugu Desam Government and sold to Hindujas and others. Part of these sale proceeds was used to construct Haj House at Hyderabad. Balance of crores of rupees is still with the Government. Is the Government going to release that money to the Wakf Board or not, and when is it going to release the money? The former Telugu Desam Government without mentioning the source of these funds, made a big propaganda that they constructed the Haj House. Even the present Congress Government sold forty acres of wakf property worth crores of rupees to private individuals who encroached upon it at a cheaper rate through a G.O., instead of getting those encroachers evicted, as they are highly influential.
When we questioned it, the G.O. was cancelled but not the registrations. It was delayed and a way was given to those people to go to a Court of Law and the Court gave them a stay. (Bell)

Sir, I need fifteen more minutes. I am really not wasting the time. The House is a witness to what has happened all these years. I am standing here and seeking justice and raising the issues of importance. I am not criticizing. My criticism is also constructive. In the heart of the City, several properties are encroached causing loss to the Wakf Board. Viceroy Hotel is constructed on a wakf property. House Committee has given its recommendations. What happened to those recommendations? Nothing has been known, Sir. I request the Hon'ble Chief Minister to call for a meeting of all Muslim Legislators and also the Wakf Board members and find out whether the legislation is strong enough to protect the wakf lands and if it is not strong enough, let us gather the strong laws which are there is Delhi, which are there in Haryana and which are there in Panjab and have necessary legislation brought here to save the wakf lands once and for all, Sir.

Now about Urdu Sir. I have been repeatedly bringing to the notice of this House that injustice is done to Urdu language. Before the session could start, from five years M.I.M. was requesting for an Urdu Translator to be appointed in this House. But all the five years, assurance has been given. For six months also after the new Government took over, we were requesting for it. When this session had started I gave my questions in Urdu and the Department was not accepting the Urdu questions on the ground that they did not have any Translator. This is the status of Urdu in this House, Sir. I gave an adjournment motion in Urdu. That was also not accepted. Everybody is worried. A Translator was called. Finally I gave a letter saying that these are my questions and asked to give in writing stating that my questions given in Urdu cannot be accepted. Then it was accepted. Later on a Translator was also appointed. I thank you Sir for that. Is this the real justice expected to give to Urdu? Urdu has been declared in sixteen districts as second official language. The Government machinery should see to it that there is proper implementation of Urdu. No police station accepts our complaint in Urdu. No Minister's Peshi receives a letter in Urdu though it is second official language. So much of injustice is done to Urdu.

Even in Old City of Hyderabad where there is Urdu speaking population, most of the police stations lack Urdu speaking staff, leave alone people who can read and write Urdu. Another worst area where Urdu is highly neglected is the Urdu Schools and appointments of Urdu teachers. I will give a detailed account of the bad state of affairs during discussion on education demands. What I now request is the creation of an Official Language Commission for Urdu akin to that of Official Language Commission for Telugu. If it is difficult to create such a Commission, entrust this responsibility to the present Official Language Commission with a suitable and competent officer with adequate powers to see implementation aspect for Urdu as Second Official Language. At present 15 districts are identified for implementation of Urdu as Second Official Language. But unfortunately, it is only on paper. No infrastructure or even nucleus staff

is created in those districts for this purpose. Not even a single official in districts has been given the duty to monitor the implementation of Urdu as second language.

Regarding Minority Finance Corporation. In their poll promises Congress assured that special measures will be taken to provide employment to youth among minorities through A.P. Minorities Finance Corporation by additional allocations in Budget and it will not only release margin money but also take steps to release loans by the banks to the beneficiaries. But no additional allocation was made. Our another demand is direct loaning from the Minority Corporation like B.C. and S.C. Corporations instead of through banks. Another poll promise yet to be implemented is the formation of a separate Minority Women Welfare Corporation. But it is not to be seen anywhere in the Budget speech. Sir, there are so many irregularities. In my last Budget speech I had given a list of irregularities that are taking place in the Minorities' Finance Corporation. Corruption is there. Irregularities are there. A new dispute is also there between two Managing Directors. One Managing Director is given posting by the State Government and another Managing Director took the posting from the Court. Both the Managing Directors are fighting for the post. One comes and sits at 9.00 a.m. and the another comes at 10.00 a.m. Both are fighting. One says that he has Court order and the other says that he has Government order. What is this? There are Rs.18 crores lying upspent. But a sum of Rs.12 crores has been spent in just four days. What a fast Government machinery we have! I will give all the details. But I request that a vigilance enquiry should be ordered immediately into this.

సా.4.10

Sir, regarding Medical and Health, we have a severe shortage of staff. For example, the total number of posts of doctors is 6906 and at present, there are only 3906 doctors available in the State. So, there are still 3000 posts lying vacant in the State. With regard to Staff Nurses, the requirement is 6809 and the present strength is only 1500. With regard to Paramedical Staff, the requirement is found to be 75,825 whereas the present strength is only 18,629. Sir, this is the existing state of affairs.

Sir, the user charges have been taken out, but there is no proper maintenance at Government hospitals. Kindly look at the condition of the Government Hospitals, such as Osmania Hospital, Gandhi Hospital etc. What is the state of maintenance over there? There, the equipment is not working and some of the euipments are not even available. Our Hon'ble Chief Minister is himself a doctor. Sir, what is the system of education that is being followed by the State of Andhra Pradesh. What is the mode of selection of any individual or any organization, any trust or any authority to open a medical college? Sir, I want to know as to how much new permissions were given to establish new medical colleges during this year. Sir, we do not have adequate staff to do real justice to the PG graduates. Sir, there is a shortage of staff in the entire country and in AP also we are facing similar situation. Sir, a graduate after completing his MBBS course is supposed to do three years of postgraduation and after that, he has to be associated with a teaching college and has to be in teaching line for 9 years, and after 9 years he is eligible to become a professor. Sir, so, after 9 years, a medical student will get his postgraduation in medicine.

Sir, hospitals are in a bad condition and in educational institutions we have shortage of staff. Hospitals does not have doctors. There is severe shortage of super-specialty doctors. Sir, with regard education, our learned Minister for Education has stated that Education is Development. So, there is no development without education. The total allocation for education is found to be Rs.5350.45 crores and several schemes are being proposed for Elementary, Secondary and Higher Education. Inspite of all this this tall claim made by the Government, our State stands first in Child Labour. Sir, what are the reasons for this existing state of affairs? May be it is due to higher rate of dropouts, lack of facilities in the schools and poor standard of education. Our present

school Education Minister is the witness to the state of schools in Old City. I thank the Minister for coming and seeing the schools in the old city. Sir, through you, I would like to appeal to the Government to kindly look into the state of affairs existing in Government Schools.

**(Bell)**

Sir, I am completing. Sir, I want to say a few words with regard to liquor policy. Mr. NTR road back to power in 1994 using the plank of total prohibition and Rs.2 per KG. rice scheme. But the subsequent TDP Government has somehow diluted those schemes. During that time Congress was in opposition and they raised hue and cry against that. The Congress has even made a mention in its poll promises that they should implement total prohibition, if they come back to power. Sir, I am unable understand as to why the Congress after coming back to power is resorting to double standards by adopting a liquor policy which is harmful to the common man. Where is the need for that? What are we doing and where are we going?

Sir, I am really surprised that in the Budget Speech, the Hon'ble Finance Minister had not made any mention about law and order problem. Sir, there is a severe law and order problem in the State. Sir, we have got a news and I do not know whether the House is aware of this incident or not ? May be, the Hon'ble Finance Minister have the information with him. Sir, in the early hours of today, one brutal incident had taken place in Kurnool District. Eight upper caste people were killed in Vempeta village of Kurnool Dist. The reason being attributed to this clash was the differences between Daliths and upper caste people, in the factional ridden village. Thirty people were taken and out and 8 people were killed. Sir, this is the law and order situation in the State.

Sir, today's newspapers say that in Rangareddy Court a man was hacked to death. Within fifteen days, this is the third such incident happened in Rangareedy District Court. Sir, a man has burnt alive in Musheerabad by throwing kerosene on him and this is the state of law and order problem. Sir, this Government is failing and is failing in all aspects. The law and order situation is very bad. Sir, it is the duty of the Government to inform the House when such big incidents took place in the State. The Government should take the House into confidence and place before it the entire details pertaining to that incident. But either the Leader of the House or the Hon'ble Home Minister does not bother to inform the House about the same and Sir, this is the law and order situation in the State. Sir, this is very bad. We are all expecting that we would be informed and it is unfortunate that we were not informed about the Vempeta Incident. Sir, it is also most unfortunate that the Hon'ble Home Minister is not present in the House at this time. I think he is taking rest somewhere. May be it his afternoon nap time. Sir, what is this? The Government should be alive to the feelings of the House. Sir, I do not know where this Government is going?

Sir, next I want to say a few words with regard to Irrigation. Sir, lot of promises were made with regard to irrigation. A number of projects are going to be constructed. The House only knows when these projects are going to be completed and whether this Government is going to keep up its promises or not?

Sir, then about Telangana. My friend is saying something about Telangana. Sir, I think that TRS has also not done real justice to Telangana people. Sir, Lalu Prasad Yadav is far better than the Telanagana leader. He took the Ministry only on one demand, stating that a separate package should be given to the State of Bihar. Why not the TRS leader request the Government and got a development package for Telangana. MIM demands that a separate package should be given to Telangana. Sir, the 610 GO got to be implemented. Girglani Commission's recommendations should be implemented in the true letter and spirit. Sir, there is a rumour that another House Committee is going to be constituted to look into the 610 GO and Girglani Commission's

recommendations. All these are delaying tactics. Sir, there is no need of another House Committee for this. The recommendation is already there and it should be implemented once for and all and justice should be delivered to the people of Telangana.

Sir, regarding Telangana agitation, it failed previously because MIM did not support it. Muslims did not support it. Today also Telangana is not possible, unless and until the Muslims of Hyderbad city and the Muslims residing in other Telangana districts would support the movement and give consent to the state of Telangana. Sir, then only Telangana will come. Sir, if there is any injustice done to the people of Telangana, then MIM would definitely going to fight on their behalf.

Sir, what about the poll promises made by the Congress Government. Only poll promises are there in the manifesto. Sir, the MIM was always there with Sri Rajasekahara Reddy when he was fighting the elections. It was there, behind him, infront him, beside him, when he was fighting the elections. But it is unfortunate that after elections he has forgotten the MIM and the Muslims of Andhra Pradesh. They have totally forgotten us. Sir, we do not bother about the thing happened to us. But we are certainly bothered about injustice being done to the people. Sir, the Congress is in power for nine months and during these nine months it has done nothing and nothing to the people. Sir, during Chandrababu Naidu's regime, my leader Sri Asaduddin Owaisi has fought for the Congress. He was with the Congress. He was there with Dr.Y.S.Rajasekhara Reddy. Sir, during the Ganesh Immersion time, some police officials had beaten black and blue my leader, Sri Asaduddin Owaisi. After the said incident, the then Chief Minister Sri Chandrababu Naidu had said that he was responsible for such an unfortunate incident. But Sir, during the Congress regime, those police officials who were responsible for beating my leader have been again posted in Hyderabad City. Not only that Sir, those police officials who were held responsible for various encounters in Babu's regime have been recommended for President's Medal during this Congress regime. Is this justice? MIM Party and the Muslims of Andhra Pradesh did not find a difference in between Telugu Desam and Congress regimes. We want justice and we hope justice will be delivered to us. How long are we going to wait and see? We have been waiting for the past fifty years. Being away from the power for quite a long time, the Congress has not learnt lessons. The results in the recent elections are very clear. No Member of the Gandhi family can give rescue to the Congress Party. No rescue could be given in Uttar Pradesh and no rescue is going to be given in Bihar also. Now, I hope the Congress will realize this fact and do something for the Muslims of Hyderabad and also the Muslims of Andhra Pradesh.

Sir, lastly through you, I want to give an advice to the Telugu Desam Party. It is high time that Sri Chandrababu Naidu would leave the communal forces, leave the BJP by severing ties with them. Kindly realize the fact that the Congress is taking the undue advantage of the situation. I hope during the next Session the TDP gets separated from communal forces. I ask them to finish their honeymoon with the BJP. .. a long honeymoon.. and come independently and join hands with us and fight for the real cause of Muslims. We will also strengthen your hands. I hope you will realize this and leave the BJP at the earliest. Sir, I thank you for giving me this opportunity.
సా.4.20

శ్రీ జి. కిషన్ రెడ్డిః అధ్యక్షా, ఈ బడ్జెట్‌పై జరుగుతున్న చర్చలో పాల్గొనే అవకాశం కల్పించినందుకు ధన్యవాదాలు. కాంగ్రెసు పార్టీ ఈ రాష్ట్రంలో సుమారు తొమ్మిది సంవత్సరాలు పైగా ప్రతిపక్షంలో ఉన్నప్పుడు తిరిగి అధికారంలోకి రావడం కోసం అనేక రకాల వాగ్ధానాలను, హామీలను ప్రజల ముందు పెట్టడం జరుగుతుంది. ఏ రకమైన హామీలంటే అరచేతిలో వైకుంఠం చూపించారు. నేను ఈ సందర్భంగా మనవి చేసేదేమంటే కాంగ్రెసు పార్టీ అధికారంలోకి వచ్చి తొమ్మిది నెలలు అయింది. మీరు ప్రవేశపెట్టిన పూర్తి స్థాయి

బడ్జెట్ గురించి ఈ రోజు చర్చ జరుగుతుంది. మీరు ఇచ్చిన హామీలు ఈ రోజు ప్రవేశపెట్టిన బడ్జెట్‌లో మీరు చెప్పిన మాటలు నీటిమూటలుగా మారిపోయాయి. అర్థం కాని లెక్కలు చూపించి ఆర్థిక మంత్రిగారు మసి పూసి మారేడు కాయ చేశారు. సాగునీటి ప్రాజెక్టులకు పెద్ద పీట వేస్తామన్నారు. వేశారు కూడా. ఎన్నికల సందర్భంలో మీరు రాష్ట్ర ప్రజానీకానికి హామీ ఇచ్చారు. ఈ బడ్జెట్‌లో 40 శాతం నిధులు సుమారు రు.6.5 కోట్లు కేటాయించడం పట్ల బిజెపి స్వాగతం పలుకుతుంది. సాగునీటి ప్రాజెక్టులతోబాటు వ్యవసాయ రంగం, విద్య, వైద్యం, పరిశ్రమలు, ఉపాధి, సంక్షేమం సమాంతరంగా అభివృద్ధి జరగవలసిన అవసరం ఉంది. ఈ బడ్జెట్‌లో ఆ దృక్పథం లేకుండా వ్యవహారం చేశారని ఈ సందర్భంగా మనవి చేస్తున్నాను. దీనిని వివేక వంతమైన బడ్జెట్ అని అనరు. సమతూకమైన బడ్జెట్ అని ఎలా అనుకుంటామని ఆర్థిక మంత్రిగారిని ప్రశ్నిస్తున్నాను. రాష్ట్రంలో ఒక వైపు కరువు విలయ తాండవం చేస్తుంది. ప్రజల బ్రతుకుదెరువు కోసం గ్రామీణ ప్రాంతాల నుండి పట్టణాలకు వలస వెళుతున్నారు. పసిపిల్లలను, వృద్ధులను పోషించవలసిన యువకులు ఈ రోజు పట్టణ ప్రాంతాలకు వలస వెళుతున్నారు. గతంలో గ్రామీణ ప్రాంతాల నుండి ఆంధ్ర ప్రదేశ్‌లోని పట్టణాలకు మాత్రమే వలస వెళ్లే వారు. కాని ఇప్పుడు ఆంధ్ర ప్రదేశ్ మాత్రమే కాకుండా ఇతర రాష్ట్రాలకు కూడా వలస వెళుతున్నారు. మన సమాజం ముందు ప్రభుత్వం ముందు ఛాలెంజ్ అయిన పరిస్థితి ఉంది. పేదల సంక్షేమం కోసం కోట్లాది రూపాయలు ఖర్చు పెడుతున్నాము.హౌసింగ్ స్కీములో ఇన్ని ఇళ్లు ఇస్తామని చెబుతున్నారు. మీరు పత్రికలు, టివిలు చూసే ఉంటారు. పేద ప్రజలకు ఇళ్లు ఇస్తామంటే, సైకిల్సు ఇస్తామంటే ఎక్కడో ఉన్న రాజస్థాన్‌కు, ఇతర, రాష్ట్రాలకు వలస వెళ్లిన దయనీయమైన పరిస్థితి ఆంధ్ర ప్రదేశ్‌లో కరువు, పేదరికం కారణంగా కనిపిస్తుంది. అందరూ దీనిని మానవతా దృక్పథంతో చూడాలని కోరుతున్నాను. కాంగ్రెసు పార్టీ నాయకుల ప్రచారంలో ఒక పాట పెట్టింది పల్లె కన్నీరు పెట్టిందని పెద్దయెత్తున విస్తృతంగా ప్రచారం చేశారు. ఈ రోజు ఎక్కడకు పోయింది? పల్లె నిజంగా కన్నీరు పెడుతుంది. మీరు అధికారంలోకి రాకముందు పల్లె నిజంగా కన్నీరు పెట్టిందో, లేదో కాని మీరు అధికారంలోకి వచ్చిన తరువాత ఆంధ్ర ప్రదేశ్ తల్లి ఈ రోజు కన్నీరు పెడుతుంది. ఇంత పెద్దయెత్తున ఆంధ్ర ప్రదేశ్‌లో కరువు తాండవిస్తుంటే బడ్జెట్‌లో కరువు సహాయక చర్యల గురించి సమగ్రమైన కార్యాచరణ ప్రణాళికను ఈ బడ్జెట్‌లో ఆర్థిక మంత్రిగారు రోశయ్యగారు పెడతారని ఎక్స్‌పెక్ట్ చేశాము. కాని ఆ రకమైన విధానాన్ని పొందుపరచలేదు. సాగునీరు లేక గ్రామాల ప్రజలు అనేక రకాల ఇబ్బందులకు గురి అవుతున్నారు. గ్రామీణ ప్రజలు పట్టణ ప్రాంతాలకు వలస వెళుతున్నారు. పట్టణ ప్రాంతాలకు త్రాగునీటి ప్రాజెక్టులకు సంబంధించి కోత విధించారు. ఈ పట్టణప్రాంతంలోని ప్రాజెక్టులకు 70 శాతం అంటే రు.71 కోట్లు కోత విధించడం జరిగింది. 2004-05 సంవత్సరంలో పట్టణ ప్రాంతాలలో త్రాగునీటి ప్రాజెక్టులకురు.101 కోట్లు కేటాయిస్తే, 2005-06లో రు.29.88 కోట్లు మాత్రమే కేటాయించడం జరిగింది. ఈ కాంగ్రెసు పార్టీ ఆర్థిక విధానం నేల విడిచి సాము చేస్తున్నట్లుగా ఉంది. ఒక వైపు సామాజిక పరిస్థితులు ఇంత తీవ్రంగా ఉండగా, వీటి పరిష్కారానికి నిధులు కేటాయించకపోవడం అంటే రోగం ఒక దగ్గర ఉంటే మందు ఒక దగ్గర పెడుతున్నారు రోశయ్యగారు. ఈ ప్రభుత్వం 2 ఏళ్లలో కొన్ని ప్రాజెక్టులు, 5 ఏళ్లలో కొన్ని ప్రాజెక్టులు పూర్తి చేస్తామన్నారు. గత సంవత్సరం బడ్జెట్‌లో కూడా 2 ఏళ్లలో కొన్ని ప్రాజెక్టులు, 5 ఏళ్లలో కొన్ని ప్రాజెక్టులు అన్నారు. ఈ సంవత్సరం బడ్జెట్‌లో కూడా 2 ఏళ్లలో కొన్ని ప్రాజెక్టులు, 5 ఏళ్లలో కొన్ని ప్రాజెక్టులు అని అంటున్నారు. ఈ ఐదు సంవత్సరాలు కూడా 2 ఏళ్లలో కొన్ని ప్రాజెక్టులు, 5 ఏళ్లలో కొన్ని ప్రాజెక్టులు అని అనుకుంటూ ఐదు సంవత్సరాలు పూర్తి చేస్తారేమోనని నాకు అనుమానంగా ఉంది. గత బడ్జెట్‌లో సవరించిన అంచనాలను పరిగణనలోకి తీసుకున్నట్లయితే రెవిన్యూ వృద్ధి కాని, వ్యయం పద్దులో కాని వృద్ధి కనిపిస్తుందని రోశయ్యగారు చెప్పారు.

సా.4.30

అధ్యక్షా, ద్రవ్యోల్బణం తగ్గిస్తామని చెప్పారు. ఏ రీతిలో తగ్గిస్తారో ఈ బడ్జెట్‌లో చెప్పలేదు. కేంద్రప్రభుత్వ పథకాలు, నిధుల ప్రస్తావన ఈ బడ్జెట్‌లో అధికంగా ఉంది తప్ప ఏమి లేదు. రానున్న రోజులలో ఆంధ్రప్రదెశ్ ప్రజానీకం మున్సిపల్ ఎన్నికల తరువాత స్థానిక ఎన్నికల తరువాత మేము పన్నులు విధించబోమని అనేటువంటి హామి రోశయ్య గారు ఈ బడ్జెట్ స్పీచ్‌లో ఇవ్వగలుగుతారా అని అడుగుతున్నాను. ఏ బడ్జెట్‌కైనా రెస్పాన్సిబిలిటీ, బాధ్యత, సంపూర్ణకత, సరళత్వం, వాస్తవికత, నిజాయితీ వంటి లక్షణాలుంటేనే ఉత్తమ బడ్జెట్ క్రిందికి వస్తుంది. ఈ బడ్జెట్‌లో ఈ 5 ఇంటిలో ఒక్క లక్షణం కూడా కనిపించలేదు. ఇందులో కనిపించింది రుణాలలో ప్రగతి, పేదల సంక్షేమంలో పురోగతి. కాంగ్రెస్ పార్టీ చెప్పింది, కాంగ్రెస్ రాష్ట్రం పేదల నేస్తమని చెప్పింది. కాని బడ్జెట్‌లో ఆ రకంగా కనిపించ లేదు. హరితాంధ్రప్రదేశ్ అన్నారు, ఎక్కడికి పోయింది హరితాంధ్రప్రదేశ్? ఈనాడు అది ఆత్మహత్య ప్రదేశ్‌గా మారుతుంటే మీ ప్రభుత్వం దీనికి సవాలు కాదా? వీటిని అరికట్టడం కోసం ఈ ప్రభుత్వం ఏమి చేస్తుంది? మరొక దిక్కు మధ్యాంధ్రప్రదేశ్‌గా మారుతుంది. మధ్యాన్ని అన్ని గ్రామాలకు పంపిస్తామంటున్నారు. ఈరోజు చాలా విషయాలు మాట్లాడవలసిన అవసరం ఉంది. గవర్నర్ గారి ప్రసంగానికి ధన్యవాదాలు తెలిపే తీర్మానంలో ముఖ్యమంత్రి గారు మూడు గంటలు మాట్లాడారు. వారి ప్రసంగం విన్న తరువాత ఒక సామెత గుర్తుకు వస్తుంది. నీకు చెవుడా అంటే, అతను తవుడా అన్నాడు. ప్రతిపక్షాలు లేవనెత్తినటువంటి ప్రశ్నలకు సమాధానం చెప్పకుండా,సి.యం గారు అనేక విషయాలలో గవర్నర్ ప్రసంగలో కప్ప దాటుడు వైఖరి అవలంభించారు. మౌలిక విషయాల మీద చెవిటి వాని మీద శంఖం ఊదినట్లుంది తప్ప ఆయన పద్ధతి మార్చుకోలేదు. ఈ ప్రభుత్వంలో వన్ మ్యాన్ షో ఉంది. గతంలో తెలుగుదేశం పార్టీ అధికారంలో ఉన్నప్పుడు, ఈ రాష్ట్రంలో వన్ మ్యాన్ షో ఉందని చెప్పి అనేక రకాలుగా ప్రచారం చేశారు.

అధ్యక్ష, గత పది నెలలుగా పది, పదిహేను శాఖలు ముఖ్యమంత్రి దగ్గరే ఉన్నాయి. అధికారం అంతా కేంద్రీకృతమై ఉంది. సి.యం గారు ఏకపక్షంగా నిర్ణయాలు తీసుకుంటున్నారని, ఎవరితో మాట్లాడడం లేదని మంత్రులు బహిరంగ స్టేట్‌మెంట్ ఇస్తున్నారు. నేను అనడం లేదు, ఇక్కడ కూర్చున్నటువంటి మంత్రులు, ముఖ్యమంత్రి గారు ఏ నిర్ణయాలు మాతో చర్చించడం లేదని చెబుతున్నారు. కాంగ్రెస్ పార్టీ నాయకులు గాంధి భవన్‌లో మీటింగ్ చెబుతున్నారు. స్వంత పార్టీ నాయకులే అంటున్నారు. పత్రికలలో వచ్చింది . గాంధి భవన్‌లో మీటింగ్ అయిన తరువాత ఎల్.పి.సి ద్వారా మొత్తం రాజశేఖర రెడ్డి గారికి వ్యతిరేకంగా వ్రాయించారు. గతంలో చంద్రబాబు నాయుడుని వన్ మ్యాన్ షో అని విమర్శించినప్పుడు, ఈరోజు ఈ రాష్ట్రంలో ఏమి జరుగుతుందని నేను అడుగుతున్నాను. ప్రధాన శాఖలైన విద్యుత్, వైద్య ఆరోగ్యం, కుటుంబ సంక్షేమం, చేనేత జౌళి, గృహ నిర్మాణం, గిరిజన సంక్షేమం, ఆబ్కారి మధ్యపానం, ఇన్‌ఫర్మేషన్ టెక్నాలజి, మార్కెటింగ్, లీగల్ న్యాయ శాఖ, మహిళా శిశు సంక్షేమం, క్రీడలు, వికలాంగులు, ఫిల్మ్ డెవలప్‌మెంట్ వంటి శాఖలకు అసలు మంత్రులే లేరు.

(ట్రజరీ బెంచెస్ నుండి అంతరాయం)

మీరందరూ, చాలా మంది కాచుకొని కూర్చున్నారు. నేను అందుకే చెబుతున్నాను.

అధ్యక్షా, గతంలో జన్మభూమిని విమర్శించారు. ఈ రోజు పల్లె బాట, నగర బాట అంటున్నారు. జన్మభూమి సంధర్బంగా ఒక్క చంద్రబాబు నాయుడు గారే తిరగలేదు. ఏ మండలానికి ఆ మండలానికి వారు

సమాంతరంగా ప్రోగ్రామ్ ప్లాన్ చేశారు. తొమ్మిది నెలలు అయ్యింది. పల్లెబాట గాని, నగర బాట కాని రాజశేఖర రెడ్డి గారి చుట్టూ తిరుగుతుంది. మంత్రులెవ్వరూ లేరా? మంత్రులెవ్వరూ తిరగొద్దా, ఎం.ఎల్.ఏలు తిరగొద్దా? ఆలోచించండి. రాజశేఖర రెడ్డి గారు వస్తేనే పల్లె బాట, రాజశేఖర రెడ్డి గారు వస్తేనే నగర బాట, ఇదెక్కడి న్యాయం? రాజీవ్ గాంధి పేరు చెప్పుకొని అధికార వికేంద్రీకరణ చేశారు. ఈనాడు గ్రామ పంచాయితీ వ్యవస్థకు, స్థానిక సంస్థలకు మేము పునరంకితమవుతామని చెప్పారు. నగర బాట, పల్లె బాట మీద డబ్బులు కేటాయించి అధికార పూర్వకంగా కేటాయించి, అధికార వికేంద్రీకరణ చేస్తున్నారు. రాజశేఖర రెడ్డి గారు అధికార కేంద్రీకరణ చేస్తున్నారా, ఇది నేను అనడం లేదు, మీ మంత్రులే అంటున్నారు. గాంధి భవన్‌లో మీటింగ్ పెట్టి అంటున్నారు.

అధ్యక్షా, అసలు ఈ పార్టీలో మార్పు రాదు. ఇన్ని సంవత్సరాలైనా కాంగ్రెస్ పార్టీలో మార్పు వస్తున్నట్లు లేదు. రాజశేఖర రెడ్డి గారు మాట్లాడుతూ, ఈ ప్రభుత్వ పథకాలను ప్రతిపక్షం అడ్డుకుంటుందని మూడు గంటల పాటు అనేక రకాలుగా విమర్శించారు. మేము అధికారాన్ని అడ్డుకోవడం లేదు. అధికారాన్ని మేము 2009 వరకు కాంగ్రెస్ పార్టీ నుండి లాక్కునే సమస్యే లేదు. 2009 వరకు కాంగ్రెస్ పార్టీకి ఏ రకంగా కూడా ప్రమాదం ఉండదు కాని ఆయనకు పొంచి ఉన్న ప్రమాదం ఏమిటంటే, ఆయన లెఫ్ట్ నుండి, ఆయన రైట్ నుండి వాళ్ల నుండే ప్రమాదం ఉంది. ప్రతిపక్షాల నుండి ఏ రకమైన ప్రమాదం లేదు. గతంలో చూశాము చెన్నా రెడ్డి గారికి, టి. అంజయ్య గారికి ఏమయ్యిందో! మా పథకాలను అడ్డుకుంటుందని ముఖ్యమంత్రి గారు అంటున్నారు, మేము పథకాలను అడ్డుకోవడం లేదు. సాగునీటి ప్రాజెక్టులు కట్టండి, నిజాయితీతో టెండర్లు వెయ్యండి. మేము పూర్తిగా సహకరిస్తామని చెబుతున్నాను. ఎందుకంటే ఈ రాష్ట్రంలో ముఖ్యమంత్రిని గద్దె దించడం కోసం హైదరాబాద్ నగరంలో మతకలహాలు ...

(ట్రెజరీ బెంచెస్ నుండి అంతరాయం)

చెన్నారెడ్డి గారే స్వయంగా చెప్పారు. అది నేను అనలేదు.

శ్రీ ఎన్. కిరణ్‌కుమార్ రెడ్డి (వాయల్పాడు): అధ్యక్షా, పోయిన సారి తెలుగుదేశం పార్టీని పొగిడి పొగిడి ఇప్పుడు ఇద్దరే అయిపోయారు, ముందుకొకరు, వెనుక ఒకరు ఉన్నారు. అది కూడా పోగొట్టుకుంటారు. భద్రంగా మాట్లాడాలని వారికి చెబుతున్నాను.

శ్రీ జి. కిషన్ రెడ్డి: అధ్యక్షా, రాజశేఖర రెడ్డి గారు చాలా కష్టపడి అధికారంలోకి వచ్చారు. ఈ విషయాన్ని కాంగ్రెస్ పార్టీ శాసనసభ్యులందరికీ చెబుతున్నాను. పాద యాత్రలు చేశారు, కష్టపడి అధికారంలోకి వచ్చారు. ఈ రోజు కేకెలు, కాకాలు, ఎం.ఎస్.ఆర్‌లు, డి.ఎస్.ఆర్‌లు అనేక మంది ప్రతిరోజు ప్రత్యక్షంగా, పరోక్షంగా ముఖ్యమంత్రి గారిని విమర్శిస్తున్నారు. ఇది వారు ఆత్మవిమర్శన చేసుకోవాలని కోరుతున్నాను. మమ్మల్ని విమర్శిస్తారెందుకు? వాస్తవాలు ఈ రకంగా ఉంటే, మమ్మల్ని ఎందుకు ఆడిపోసుకుంటున్నారు? ముఖ్యమంత్రి గారిని గద్దె దించాలని, భర్తరఫ్ చేయాలని మేము అనడం లేదు. ఆధారంతోనే ముఖ్యమంత్రి గారిని విమర్శిస్తున్నాను తప్ప ముఖ్యమంత్రి గారు గద్దె దిగాలని మేము అనడం లేదు.

శ్రీ జక్కంపూడి రామ్మోహన రావు: అధ్యక్షా, సభలో లేని వారి పట్ల కేకేలు, కాకాలు అని వ్యంగ్యంగా మాట్లాడడం మన సభాసాంప్రదాయం కాదు. రెండవది, గతంలో ప్రభుత్వం వారు ఉండి, అనేకసార్లు ప్రతిపక్ష

నాయకులు రాజశేఖర రెడ్డి గారు లేచి, హైదరాబాదులో అల్లర్లు కాని మరొకటి గాని కేంద్రంలో మీ ప్రభుత్వం ఉంది, రాష్ట్రంలో మీ ప్రభుత్వం ఉంది సరైన విచారణలు జరిగాయి, రిపోర్ట్స్ ఇచ్చాయి అయినా మీరు ఏ చర్య తీసుకోని చేత కాని దద్దమ్మ గవర్నమెంట్లు మీవి అని గతంలో చాలా సార్లు చెప్పారు. ఇప్పుడు కూడా మళ్లీ ఆ విషయాన్ని పట్టుకొని మాట్లాడుతున్నారంటే .. అందుకే వాళ్లను అక్కడ కూర్చోబెట్టారు. మా ప్రభుత్వం వచ్చింది. ఇంకా బుద్ధిరాకుండా మాట్లాడితే ఎలా?

సా.4.40

శ్రీ జి. కిషన్ రెడ్డి: అధ్యక్షా, మమ్మల్ని ఛీ అన్నారు, ఇక్కడకి వచ్చి కూర్చున్నామో కాని ఇందిరా గాంధి సాక్షిగా, రాజీవ్ గాంధి సాక్షిగా, సోనియా గాంధి గారి సాక్షిగా ఫోటోలు వేసుకొని, పబ్లిసిటీ చేసి మ్యానిఫెస్టోను ఒక్కసారి చూసుకోవాలని కోరుతున్నాను.

శ్రీ కె. రోశయ్య: మిత్రుడు యువకుడైన కిషన్ రెడ్డి గారు మాట్లాడారు. మాకు ఇందిరా గాంధి, రాజీవ్ గాంధి గారు ఈ దేశం కోసం వాళ్ల ప్రాణాలను అర్పించిన మహానాయకులు కాబట్టి వాళ్ల ఫోటోలు వేసుకొని మేము చేసుకుంటున్నాము. దురదృష్టవశాత్తు వాళ్లకు ఎవరు లేరు కాబట్టి వాళ్లు ఇబ్బంది పడుతున్నారు. అంతేనా ఇంకేమైనా ఉందా? మీకు దొరికారు, మాకు ఎవరు దొరకలేదని బాధపడుతున్నారు. ఎప్పుడైనా అలాంటి అవకాశం వచ్చినప్పుడు తప్పకుండా వినియోగించుకోండి.

శ్రీ జి. కిషన్ రెడ్డి: ఆ అవసరం మాకు లేదు. అనేకమైనటువంటివి రాజశేఖర రెడ్డి గారు చెప్పారు. ఈరోజు దేశంలోనే కాదు, ప్రపంచంలోనే ఈ యొక్క ఇందిరా గాంధి, రాజీవ్ గాంధి గారి కుటుంబం గొప్ప కుటుంబం కాబట్టి ప్రాజెక్టులకు పేర్లు పెడుతున్నామని అన్నారు. పేర్లు పెట్టండి. పేర్లు మార్చుకోండి. రోశయ్య గారు రాజీవయ్య అని పెట్టుకున్నా మాకు అభ్యంతరం లేదు, రఘువీరా రెడ్డి గారు రాజీవ్ శేఖర రెడ్డి గారని పెట్టుకున్నా మాకు అభ్యంతరం లేదు. ప్రజలు భయపడుతున్నారు ఆంధ్రప్రదేశ్ పేరు ఎక్కడ మారుస్తారా అని, ఇందిరా ప్రదేశో, రాజీవ్ ప్రదేశో పడతారని వారు భయపడుతున్నారు. దయచేసి, ఆ పని మాత్రం చెయ్యొద్దని మనవి చేస్తున్నాను.

అధ్యక్షా, ఈనాడు ప్రభుత్వాన్ని ఎందుకు మేము విమర్శిస్తున్నామని మీరు అంటున్నారు. మేము అనేకమైన వాస్తవాలను చెబుతున్నాము. నిద్ర పోయే వాడిని లేపొచ్చు కాని నిద్రపోయినట్లు నటిస్తున్న వాడిని లేపలేము. ఆ విధంగా ప్రభుత్వం తప్పుడు పంథాలో పోతుంటే, దానిని సరైన పద్ధతిలో నడిపించాలని, ఆ రకంగా చేయవలసిన అవసరం ఉందని చెబుతున్నాను. మీ లోపాలను, తప్పుడు విధానాలను ఎత్తి చూపితే మమ్మల్నే కాదు, పత్రికలను కూడా విమర్శిస్తున్నారు. నెహ్రూ గారు ఒక మాట అన్నారు. ప్రజాస్వామ్యంలో పత్రికలు లేకుండా వ్యవస్థ ఉండదని అన్నారు. ఆ మాటను గుర్తుపెట్టుకోవాలి. రా రాష్ట్రానికి అనేక మంది మ్యుఖమంత్రులు వచ్చారు. ఈ రకంగా పత్రికలను విమర్శించడం కాదు. ఈ రాష్ట్రంలో పత్రికల వారికి స్వేచ్ఛ ఉంది. ఉన్నవి, లేనవి రాస్తే, విశ్వాసనీయతను కోల్పోతారని పత్రికల వారికి ఉంటుంది. ఒకవేళ పొరపాటున రాస్తే ప్రజలలో పలుకుబడి తగ్గిపోతుంది. ఏమి రాయాలనేది పత్రికల వారి విజ్ఞతకే వదిలెయ్యాలి కాని అసెంబ్లీలో, బయట పత్రికలను విమర్శించడం సమంజసం కాదని మనవి చేస్తున్నాను. మీకు అనుకూలంగా రాస్తే మంచి సాంప్రదాయం, లేకపోతే ఏమో ... ఇదెక్కడి న్యాయం? ఈ రకంగా మాట్లాడడం ప్రాజాస్వామ్యానికి ఆరోగ్యకరం కాదు. ముఖ్యమంత్రి గారు, మంత్రులు, ఎం.ఎల్.ఏలు గాని పత్రికా వ్యవస్థ మీద ఏ రకంగా వాళ్లు

గౌరవిస్తారు? ప్రజాస్వామ్య వ్యవస్థను మనం కాపాడుకోవలసిన అవసరం ఉందని మనవి చేస్తున్నాను. ఈనాడు పత్రికలను అన్నారు. కాంగ్రెస్ పార్టీ వారికి ఎందుకు ఇంత ద్వేషం? గౌరవ ముఖ్యమంత్రి గారు ప్రతిపక్షంలో ఉన్నప్పుడు వారు పాదయాత్రలు చేస్తున్నప్పుడు ఇవే పత్రికలు పేజీలకు పేజీలు, శీర్షికలకు శీరిక్షలు ఆ రోజు పెట్టినప్పుడు ఆ రోజు సమర్థించలేదా? అనాడు పాదయాత్రలు చేస్తుంటే, ప్రచారానికి పోటీలు పడి అన్ని పత్రికలు రాసాయి. అప్పుడు మీది కాంగ్రెస్ పార్టీ కాదా? అదే ఇప్పుడు మిమ్మల్ని విమర్శిస్తే దారి తప్పుతున్నాయని విమర్శించడం సమంజసం కాదు. ప్రజాస్వామ్యంలో అభిప్రాయబేధాలుంటాయి. విమర్శలు సర్వసాధారణం. అసహనంగా ఉండకూడదు. కార్టూన్‌లను కూడా విమర్శించే స్థాయికి మినిస్టర్లు వచ్చారు. దానిని సరదాగా స్వీకరించాలి. ఈనాడు ముఖ్యమంత్రి గారు ఏ షూస్ వేసుకున్నారు, ఏ పంచ కుట్టుకున్నారు, తన మనవడితో ఏరకంగా ఆడుకున్నారు, ఏ రకంగా రోడ్డు పక్కన సేద తీరారు, ఏ రకంగా పేద ప్రజలను కౌగిలించుకున్నారు, రైతుల సమస్యల మీద కంటనీరు పెట్టుకున్నప్పుడు అవన్నీ రాసారు కదా! పత్రికలలో ఫోటోలు వేశారు. అవన్నీ గుర్తు పెట్టుకోవాలి. పత్రికల వారు అవాస్తవాలు రాస్తే వారి విజ్ఞతకే వదిలెయ్యాలి కాని ఈ రకంగా మాట్లాడడం సమంజసం కాదని మనవి చేస్తున్నాను. పి.వి. నరసింహా రావు గారి శవ దహనం విషయంలో చెప్పారు. ఆ నాడు టి.విలు ఉన్నప్పుడు మంత్రులు రఘువీరా రెడ్డి గారు మిగతా వారు ఒకరు మీద ఒకరు పడి నిలబడ్డారు, ఆ టీవిలు లేనప్పుడు ఎవరూ లేరు.

అధ్యక్షా, తెలంగాణాకి సంబంధించి కాంగ్రెస్ పార్టీ గతంలో శాసనసభ్యులుగా ఉన్నప్పుడు ప్రతిపక్షంలో ఉన్నప్పుడు టి.ఆర్.సి.సి తీసుకొస్తామని అన్నారు. అది ఎక్కడికి పోయింది? తెలంగాణా శాసనసభ్యుల ఫోరం ప్రతిరోజు రెగ్యులర్ ప్రెస్ కాన్ఫరెన్స్ ఉంటుంది. అధికారంలోకి వచ్చిన తరువాత ఆ ఫోరం ఎక్కడ కనిపిస్తుంది? మీరు అధికారంలోకి వచ్చిన తరువాత బాధ్యతతో వ్యవహరించాలని నేను గతంలో చెప్పాను.

శ్రీ చాడా వెంకట రెడ్డి: అధ్యక్షా, ఆది బడ్జెట్ ఉపన్యాసమా లేక రాజకీయ ఉపన్యాసమా? వ్యక్తిగత మైనటువంటి పేరు తీసుకొని .. అసలు బడ్జెట్ ఏమిటి, ప్రజల సమస్యలేమిటి, ఎట్లా ఉందని మాట్లాడకుండా ఇదేమిటి. వివిధ డిపార్ట్‌మెంట్‌లకు సంబంధించి మాట్లాడితే బాగుంటుంది. రాజకీయ ఉపన్యాసం అసెంబ్లీలో కాకుండా బయట చేస్తే బాగుంటుంది.

శ్రీ జి. కిషన్ రెడ్డి: అధ్యక్షా, మిత్రులు పురుషోత్తం రెడ్డి గారు ఇప్పటి వరకు ఏమి మాట్లాడారో ఒకసారి సి.పి.ఐ మెంబర్స్ గుర్తు తెచ్చుకుంటే బాగుంటుంది. ఉచిత విద్యుత్ సాధ్య పడదని కొంత మంది నిపుణులు చెప్పారని చెబుతున్నారు. నిజంగా ఉచిత విద్యుత్ ఇస్తామంటే, రాజకీయాలకు అతీతంగా అందరం స్వాగతం పలికాము. రాజశేఖర రెడ్డి గారు ఈ బడ్జెట్‌లో, రోశయ్య గారు గత సంవత్సరమేమో ఉచిత విద్యుత్‌కు ప్రొవిజన్ ఇచ్చారు, సబ్సిడీ ఇస్తామన్నారు. ఈసారి ఎంత ఉచిత విద్యుత్ మీద సబ్సిడీ ఇస్తారో పొందుపరచలేదు. 10 శాతం .. రైతులకు మాత్రమే! మరొక విధానం వర్తించదు.... 90 శాతం వర్తిస్తుంది. నిజంగా ఈరోజు రఘువీరా రెడ్డి గారు చెప్పారు. ఉచిత విద్యుత్ విషయంలో ప్రతిపక్షాలు విమర్శించకూడదంటున్నారు. మేము విమర్శించము. ఎన్నికల ముందు మీరు ఉచిత విద్యుత్ పై ఏమి చెప్పారు? ఎన్నికల తరువాత ఏమి మార్పు తీసుకొచ్చారు, ప్రజాభిప్రాయ సేకరణకు సిద్ధంగా ఉందా ఈ ప్రభుత్వం? ఉచిత విద్యుత్ పథకానికి గ్యాలం వేసి దానిని నీరు కారుస్తున్నారనే విషయాన్ని తెలియజేస్తున్నాను. ప్రజలు మీకు అనుకూలంగా తీర్పు ఇస్తే ఉచిత విద్యుత్ విషయంలో మేము నోరెత్తము.

సా. 4.50

మాట్లాడం. కాంగ్రెస్ పార్టీ ప్రభుత్వానికి ఉచిత విద్యుత్  మారిన విషయంలో మేము పూర్తిగా సమర్థిస్తాము. దానికి గాను ప్రజాభిప్రాయ సమీకరణకు సిద్ధంగా ఉన్నారా అని కాంగ్రెస్ పార్టీ ప్రభుత్వాన్ని కోరుతున్నాను.

ఛైర్మన్ః కంక్లూడ్ చెయ్యండి.

శ్రీ జి. కిషన్ రెడ్డిః 12 గంటల పాటు విద్యుత్ ఇస్తామని చెప్పారు. కానీ అయిదారు గంటలు కూడా రావడం లేదు. ఒక్క నల్గొండ జిల్లాలోనే ఎన్ని కరెంటు మీటర్లు కాలిపోయాయి? ఎంత మంది రైతులు ఇబ్బంది పడుతున్నారు? విద్యుత్ రాకపోవడంతో ఏ రకంగా కష్టపడుతున్నారు? ఈ విషయాలన్నీ ప్రభుత్వం ఒక్కసారి ఆలోచించాలి.

(కాంగ్రెస్ పార్టీ సభ్యుల నుండి అంతరాయం)

మాది రైతు రాజ్యం అని చెప్పుకుంటున్న ఈ ప్రభుత్వం వ్యవసాయానికి సంబంధించి 6.37 శాతం నుంచి 5.4 శాతానికి నిధులను కుదించారు.  సాధారణ విద్యకు సంబంధించి 7.4 శాతం నుంచి 6.11 శాతానికి తగ్గించారు. సంక్షేమానికి సంబంధించి నిధులు తగ్గించారు. వైద్య రంగానికి సంబంధించి 4.42 శాతం నుంచి 4.06 శాతానికి తగ్గించారు. డ్రింకింగ్ వాటర్‌కు 2.76 శాతం నుంచి 2.2 శాతానికి తగ్గించారు. గ్రామీణాభివృ ద్ధికి6.90 శాతం నుంచి 5.35 శాతానికి తగ్గించారు. విద్యుత్ రంగానికి సంబంధించి 14.38 శాతం నుంచి 12.23 శాతానికి తగ్గించారు. ట్రాన్స్‌పోర్ట్‌కు సంబంధించి 4.2 శాతం నుంచి 2.98 శాతానికి తగ్గించారు. అట్లాగే వృద్ధాప్య ఫించనులకు సంబంధించి మేనిఫెస్టోలో రు. 225 ఇస్తామని చెప్ప రు. 100 చేశారు.

(కాంగ్రెస్ పార్టీ సభ్యుల నుండి అంతరాయం)

ఛైర్మన్ః కంక్లూడ్ చెయ్యండి.

శ్రీ జి. కిషన్ రెడ్డిః కార్మిక సంక్షేమానికి కూడా గత బడ్జెటుతో పోలిస్తే 24 శాతం తగ్గించారు. దీపం పథకం క్రింద గల వారందరికీ కిరోసిన్ ఇవ్వము అని అంటున్నారు. హైదరాబాదు నగరంలో కిరోసిన్‌కు కోత పెట్టిన తరువాత వంట చెరకు ధర పెరిగింది. అంతకు ముందు కిలో రు. 1.50 ఉండేది కిలో వంట చెరకు రు. 4.50 అయింది. ఇది వాస్తవం. దీపం క్రింద కానీ మరొక పథకం క్రింద కానీ ఎల్.పి.జి గ్యాస్ సిలెండర్‌కు ఎంత సబ్సిడీ ఇస్తున్నారు? కిషన్ రెడ్డికి ఎంత సబ్సిడీ ఇస్తున్నారో అంతే సబ్సిడీ వారికి ఈ ప్రభుత్వం ఇస్తోంది. ముఖ్యమంత్రిగారికి ఎంత సబ్సిడీ ఇస్తున్నారో అంతే సబ్సిడీ వారికి ఇస్తున్నారు. రోశయ్య గారికి ఎంత ఇస్తున్నారో అంతే వారికి ఇస్తున్నారు. దారిద్ర్య రేఖకు దిగువన గల గ్యాస్ తీసుకున్న పేదలకు కూడా అంతే సబ్సిడీని ఇస్తున్నారు. గ్యాస్ తీసుకున్నారు కనుక వారికి కిరోసిన్ ఇవ్వము అనే విషయంలో ఆలోచించాలని కోరుతున్నాను. హైదరాబాదు నగరంలో మునిసిపాలిటీలలో కిరోసిన్ తగ్గించారు. దాని కారణంగా పేదలు వంట చెరకు కొనే పరిస్థితి ఏర్పడింది. ఇది పురోగమన చర్యా లేక తిరోగమన చర్యా?  ప్రభుత్వం ఆలోచించాలి.

(బెల్)

రాష్ట్రంలో జనాభా రు. 8 కోట్లు ఉంటే, ప్రతి పౌరుడి మీదా తలసరి రుణం గత సంవత్సరంలో రు. 8 వేల 370 ఉంటే ఈ సంవత్సరం రు. 9 వేల 560 అయింది అంటే ఒక్క సంవత్సరంలోనే రు. 11 వందలు పెరిగింది. గతంలో విమర్శించిన మనం, ఇప్పుడేం చేస్తున్నామో అనే విషయం ఆలోచించవలసిన అవసరం ఉంది. ఈ రాష్ట్రంలో వర్షాభావ పరిస్థితులు పెరిగాయి. భూగర్భ జలాలు తగ్గుతున్నాయి. భూమి వేడెక్కుతోందని చెబుతున్నారు. వాతావరణ సమతుల్యానికి, పర్యావరణ పరిరక్షణకు గాను అటవీ శాఖకు నిధులు తగ్గించారు. దీనిని ఆలోచించవలసిన అవసరం ఉంది.

ఛైర్మన్: కంక్లూడ్ చెయ్యండి.

శ్రీ జి. కిషన్ రెడ్డి: సాగు నీరు ప్రాజెక్టులలో 40 శాతం నిధులు కేటాయించారు. ఆరున్నర వేల కోట్లు కేటాయించారు. ఎప్పుడు ప్రాజెక్టులు పూర్తవుతాయి? ప్రాజెక్టులు త్వరగా పూర్తి కావాలి. టెండర్స్ విషయంలో సిండికేట్ అవుతున్నారని, ప్రభుత్వ ఆదాయానికి గండి కొడుతున్నారని  అంటే దానికి ఇరిగేషన్ మంత్రిగారు అంటారు, '' నేనేం చేస్తాను సిండికేట్ అయితే'' అంటారు. గతంలో ఎప్పుడూ లేదు. కాంట్రాక్టర్లే పోయి ల్యాండ్ చూడాలి, ఎస్టిమేట్స్ వెయ్యాలి, ప్రాజెక్టుల టెండర్లకు సంబంధించి వారు కూడా పాల్గొనాలి అంటూ అనేక విధాలుగా కాంట్రాక్టర్ల మీద వదిలేశారు.

ఛైర్మన్: కూర్చోండి. కృష్ణారావు గారూ మాట్లాడండి.

శ్రీ జి. కిషన్ రెడ్డి: పూర్తి చేస్తాను అధ్యక్షా. ఈ ప్రాజెక్టులు కడితే, క్వాలిటీ ఉంటుందో, లేదా, సరిగ్గా కడుతున్నారో లేదో తెలియదు. అవకతవకలు జరుగుతున్నాయా, ఏ విధంగా సూపర్‌వైజ్ చెయ్యాలనేదానికి మన ఇంజనీరింగ్ డిపార్ట్‌మెంట్‌కు శిక్షణనిచ్చి, యాక్టివైజ్ చెయ్యాలి. ఇప్పుడు గల ఇంజనీర్లు పెద్ద ప్రాజెక్టులు ఎప్పుడూ కట్టలేదు. ఆలోచించవలసిన అవసరం ఉంది.

ఛైర్మన్: కృష్ణారావుగారూ మాట్లాడండి. కిషన్‌రెడ్డిగారూ మీకు సఫిషియెంట్ టైం ఇచ్చాను 35 నిమిషాలు ఇచ్చాను. కంక్లూడ్ చెయ్యకపోతే ఎట్లా?  త్వరగా కంక్లూడ్ చెయ్యండి.

శ్రీ జి. కిషన్ రెడ్డి:  మేనిఫెస్టోలో టెక్నాలజీ కమిషన్ అన్నారు. ఆత్మహత్యలు చేసుకున్న రైతులకు నష్టపరిహారం అన్నారు. రైతు ఉత్పత్తులకు 2 శాతం అమ్మకం పన్ను తగ్గిస్తామన్నారు. గ్రామీక బ్యాంకు ఏర్పాటు చేస్తామన్నారు. నాన్‌ఫార్మ్ సెక్టార్ కోడ్  ఏర్పాటు చేస్తామన్నారు. జనతా చీరెలు, ధోవతుల విషయం పునరుద్ధరిస్తామన్నారు. పంచాయతీలకు త్రాగు నీటి పథకాలన్నారు. కలకత్తా తరహాలో భూగర్భ రైలు సౌకర్యం ఏర్పాటు చేస్తామన్నారు. కొలేటరల్ సెక్యూరిటీ అవసరం లేకుండా సంస్థాగత మద్దతు కోసం, నిరుద్యోగ సమస్య పరిష్కారం కోసం రు. 500 కోట్లతో నిధులు ఏర్పాటు చేస్తామన్నారు. సాగునీరు, విద్యుత్ ప్రాజెక్టుల అమలు కోసం ఫైనాన్స్ కమిషన్ ఏర్పాటు చేస్తామన్నారు. చిన్న పరిశ్రమల మార్కెటింగ్ కోసం ఏర్పాటు చేస్తామన్నారు.

ఛైర్మన్: కూర్చోండి. కృష్ణారావుగారూ మాట్లాడండి.

శ్రీ జె. కృష్ణారావు (కొల్లాపూర్)ః అధ్యక్షా, నేను బడ్జెట్ ఫిగర్స్ చెబుతున్నాను. ప్రజాస్వామ్యంలో బడ్జెట్ యొక్క అంతిమ లక్ష్యం సమ సమాజ స్థాపన. కానీ దురదృష్టవశాత్తు దశాబ్దాలుగా ప్రవేశపెడుతున్న బడ్జెట్‌లలో కామన్ మెన్ పరిస్థితి మెరుగుకాకుండా దీనాతిదీనంగా తయారయింది. ముఖ్యంగా గ్రామీణ రైతుల పరిస్థితి .....

(తెలుగు దేశం పార్టీ సభ్యులు కిషన్‌రెడ్డిగారికి అవకాశం ఇవ్వాలని డిమాండ్ చెయ్యసాగారు.)

ఛైర్మన్ః కిషన్ రెడ్డిగారూ మేనిఫెస్టో చదవడం కాదు. కంక్లూడ్ చెయ్యండి.

శ్రీ జి. కిషన్ రెడ్డిః అధ్యక్షా ఉదయం గం 8.30 నుంచీ కూర్చున్నాను. నేను ఏమయినా వాస్తవాలు మాట్లాడక పోతే చెప్పండి. మండల కేంద్రాలలో మార్కెట్ కాంప్లెక్స్‌లని అన్నారు. ఒక బల్బు ఉన్న వారికి కరెంటు ఉచితం అన్నారు. తుస్సుమనిపించారు.

(అధికార పక్ష సభ్యుల నుండి అంతరాయం)

50 యూనిట్స్ వాడుకునే వారికి సబ్సిడీ ఇస్తామన్నారు. అదెక్కడికి పోయింది? పేదలు వాడుకునే గ్యాస్ సిలిండర్‌కు రు. 100 సబ్సిడీ ఇస్తామన్నారు. కనీసం అది ఈ బడ్జెటులో పెట్టకపోయినా వచ్చే దానిలో అయినా పెట్టండి. లేదా సవరించే బడ్జెటులో అయినా పెట్టండి. వారి మంచి కోసమే చెబుతున్నాను. కాంగ్రెస్ పార్టీ మంచి కోసమే చెబుతున్నాను. దీనికి ఫైనాన్స్ మినిస్టర్‌గారు తమ సమాధానంలో చెప్పాలని కోరుతున్నాను. దశల వారీగా మద్య నిషధం కోసం ప్రయత్నిస్తామన్నారు. రిజిస్ట్రేషన్ ఛార్జెస్‌లో మహిళలకు రాయతీ కల్పిస్తామన్నారు. గ్రామాలలో బెల్ట్ షాపులను రద్దు చేస్తామన్నారు. 6 నెలలకు ఒకసారి మేనిఫెస్టో మీద రెవ్యూ చేస్తామన్నారు. ముఖ్యమంత్రిగారు ఇంకా ముందుకు వెళ్లి మూడు నెలలకు ఒకసారి రెవ్యూ అన్నారు. ఇప్పటికి ఎన్ని సార్లు రెవ్యూ చేశారు? ప్రజలకు తెలుపవలసిన అవసరం ఉంది. నిరుద్యోగులకు పావలా వడ్డీకి రుణాలిస్తామన్నారు. కరవు జిల్లాలలో కృత్రిమ వర్షాలన్నారు. ఎక్కడకు పోయాయో తెలియదు. లోకాయుక్త పరిధిలోకి ముఖ్యమంత్రిని పెడతామన్నారు. ఈ సమాశాలలో ఆ బిల్లు పెట్టాలని కోరుతున్నాను. ఎన్నికల సమయంలో అనేకమైన వాగ్దానాలను చేశారు. వాటిని ఈ బడ్జెటులో పొందు పరచాలి. ముఖ్యంగా గ్రామీణాభివృద్ధి, మద్యం దుకాణాల విషయంలో కాంగ్రెస్ పార్టీ ఇచ్చిన హామీలు వైఫల్యం కాకుండా చూడాలి. ఇంకా సమయం ఉంది. హామీలను సరిచేసుకుని, ఇచ్చిన హామీలను అమలు చెయ్యాలని మంచి సలహా ప్రభుత్వానికి ఇస్తున్నాను. విద్యుత్ విషయంలో మరొకసారి సలహా ఇస్తున్నాను. ఉచిత విద్యుత్‌కు చేస్తున్న మార్పులను ప్రజలు ఆమోదిస్తున్నారనడానికి ప్రజాభిప్రాయ సేకరణకు గాను ఈ ప్రభుత్వం సిద్ధంగా ఉందా? ఒకవేళ ప్రజలు అంగీకరిస్తే, మేము విమర్శించము.

సా 5.00

లేకపోతే ప్రజాభిప్రాయ సమీకరణలో ఉచిత విద్యుత్ విషయంలో మీ విధానాలను మార్చుకోవాలి. లేకపోతే ఇచ్చిన హామీల నుంచి పక్కకు తప్పుకున్నందుకు ప్రభుత్వం అయినా రాజీనామా చేయాలి అని నేను కోరుతున్నాను.

శ్రీ జె. కృష్ణారావు:- అధ్యక్షా, నేటి గ్రామీణ పరిస్థితి 100 కి 80 శాతం ఉన్న గ్రామీణ రైతాంగం, రైతు కూలీల పరిస్థితి మనం ఎన్ని బడ్జెట్‌లు ప్రవేశ పెట్టినా కూడా వారి యొక్క జీవన విధానాలు కనీస అవసరాలు కూడా తీరలేదు. ఈ రోజు రాష్ట్రంలో కానీ, దేశంలో కానీ ఈ మాత్రం అభివృద్ధి జరిగిందీ అంటే, ఫ్యాక్టరీలు వచ్చాయి అంటే ఉత్పత్తి జరిగిందీ అంటే just because of 10 to 15 percent purchasing capacity ఉన్నందువల్ల 15 శాతం అభివృద్ధి అయినా జరిగింది. Above politics మనం అందరమూ ఆలోచన చేయవలసిన అవసరం ఉంది. Unless and until we increase the purchasing capacity of the rural mass which contribute 80 percent - ఈ రాష్ట్రం కానీ దేశం కానీ అభివృద్ధి చెందదు. తెలుగు దేశం పార్టీ వారు బడ్జెట్ గురించి మాట్లాడుతూ దశ దిశ లేదని చెప్పడం జరిగింది. గ్రామీణ వాతావరణంలో మార్పు రావాలంటే గౌరవ ముఖ్యమంత్రి గారు ప్రతిపక్షనాయకులుగా ఉన్నప్పుడు ఈ యొక్క ప్రజాప్రస్థానం ద్వారా గ్రామ గ్రామాలు తిరిగి రైతుల యొక్క దీన స్థితి చూసి కూలీల యొక్క దీన స్థితి చూసి కాంగ్రెస్ పార్టీ అధికారంలోకి వస్తే ప్రధానంగా రాష్ట్రం కానీ, దేశం కానీ అభివృద్ధి చెంది బాగుపడాలంటే 100 కి 80 శాతం ఉన్న రైతు కూలీల కొనుగోలు శక్తి పెంచితే తప్ప వేరే గత్యంతరం లేదన్న లక్ష్యంతో అధికారంలోకి రాగానే దేశంలోనే ప్రప్రథమంగా రాష్ట్రానికే కాదు ఈ దేశానికి కూడా దిశ నిర్దేశం చూపించే పద్ధతిలో నదుల అనుసంధానం చేపట్టడం జరిగింది. గతంలో నేను విద్యార్థిగా ఉన్నప్పుడు 1970 లో గార్లెండ్ కెనాల్ అని వినేవాళ్లం. గంగ - కావేరి, కృష్ణా-గోదావరి నదుల అనుసంధానం గురించి. గత 30, 40 సంవత్సరాల నుంచి వింటున్నాము కానీ ఈ రోజే కళ్లారా చూసే పరిస్థితి వచ్చింది. అంటే దీనికి దశ ఉన్నదా, లేదా అని ప్రతిపక్షాలు గమనించాల్సిన అవసరం ఉంది. దేశంలో కానీ, మిగతా రాష్ట్రాలలో కానీ ఆంధ్ర ప్రదేశ్‌ని ఆదర్శంగా తీసుకునే పరిస్థితి తీసుకువచ్చే కార్యక్రమం చేపట్టింది. దశ అంటే ఈ ప్రాజెక్టులు కూడా అనుకున్న 5 సంవత్సరాల కాలంలో పూర్తి చేసి ప్రతి సెంటు, కుంటా భూమికి నీళ్లు పారే పరిస్థితి తీసుకు వస్తే రైతు దశ తప్పక మారుతుంది. తెలుగు దేశం పార్టీ వారు దశ దిశ లేదు అంటున్నారు. అసలు దశ అంటే పది కాలాలపాటు రాష్ట్రంలోని గ్రామాలు పచ్చగా ఉండడానికి ఈ ప్రభుత్వం చేసే కార్యక్రమం. వారి ఉద్దేశ్యంలో దశ అంటే అటువంటి పనులు చేయకుండా ఏ విధంగా అయితే పనికి ఆహారం పథకం ద్వారా పచ్చచొక్కాలు వేసుకున్న కార్యకర్తలకు 24 గంటలలో వారి దశ తిరిగే కార్యమ్రం జరిగింది. ఎటువంటి కష్టం చేయకుండా సంపాదించే కార్యక్రమం వస్తే దానిని దశ అంటారా? గత శాసన సభలో ఆనాటి ముఖ్యమంత్రి చంద్రబాబు నాయుడు గారు ప్రతిపక్షాల వారిని ఉద్దేశిస్తూ మంచి సూచనలు ఇవ్వండి, మంచి సలహాల ఇవ్వండి మేము పాటిస్తాము అన్నారు. ఇదే సభలో గతంలో 4 సంవత్సరాలు శాసన సభ్యుడిగా ఉండి ప్రతి బడ్జెట్ సమయంలో మేము కోరింది ఒక్కటే. 10 సంవత్సరాలు వాస్తవాలను మర్చిపోయి మీరు రకరకాల స్కీములు పెట్టారు. మీరు దత్తత తీసుకున్న పాలమూరు జిల్లాలో ఏ ఒక్క స్కీము అక్కరలేదు, కేవలం 5 సంవత్సరాల కాలానికి 5 వేల కోట్ల రూపాయలు ఆ జిల్లాకు ఇచ్చి కల్వకుర్తి, బీమా, నెట్టంపాడు, కోయిల్‌సాగర్ పూర్తి చేయండి మహాప్రభో అని ఎన్నోసార్లు వేడుకున్నాము. రు.5 వేల కోట్లు కాదు కదా కేవలం రు. 5 కోట్లు కూడా ఖర్చు పెట్టలేదు. కేవలం ఎన్నికల ముందు మాత్రం కల్వకుర్తికి 2000-2001 లో రు.5 కోట్లు, 2002-2003 లో రు.5 కోట్లు మాత్రం ఇచ్చి అందులో ఒక్కరూపాయి ఖర్చు పెట్టిన పాపాన పోలేదు. ఈ రోజు రు.46 వేల కోట్లతో 26 ప్రాజెక్టులు చేపట్టింది. స్వతంత్రం వచ్చిన ఇన్ని సంవత్సరాలకు కనీ వినీ ఎరుగని రీతిలో 65 లక్షల ఎకరాలకు సాగునీరు అందించి రైతుల కళ్లల్లో వెలుగు నింపాలని గతం నుంచీ ఈ ప్రభుత్వం ఈ రాష్ట్రాన్ని బాగు చేయాలని ఆలోచన చేస్తున్నది. అటువంటిది ఈ ప్రభుత్వానికి దశ దిశ లేదు అంటున్నారు. ఈ రాష్ట్ర రైతాంగం రైతు కూలీలు వారి యొక్క జీవితాలలో వెలుగు నింపాలని ప్రభుత్వ యోచన. ప్రాజెక్టులు కట్టి పూర్తి చేస్తే వారి జీవితాలలో వెలుగు వస్తుందా, లేక గత ప్రభుత్వం ఏదైతే వెలుగు కార్యక్రమం పెట్టి అప్పులు ఇచ్చి వడ్డీలకు ఇచ్చి బియ్యం బాకీ ఇచ్చి

వసూలు చేస్తే ఆ వెలుగు వల్ల వెలుగు వస్తుందా? ఈ ప్రాజెక్టుల వల్ల వెలుగు వస్తుందా? ఇప్పటికైనా వారు అర్థం చేసుకోవాలని చెప్పి కోరుతున్నాను.

మేము నియోజక వర్గాలకు వెళ్లినప్పుడు చిన్న చిన్న లిఫ్ట్ ఇరిగేషన్స్ అడుగుతున్నారు. వాటి గురించి సర్వే చేశాము. గ్రామాలకు వెళితే కల్వర్ట్స్ చిన్న చిన్న లిఫ్ట్ ఇరిగేషన్స్ కావాలని అడిగాము వాటిని చేయమంటే వారి దగ్గరకు వెళ్లే ధైర్యం ఉండేది కాదు. ఈ రోజు మేము ఈ చిన్న లిఫ్ట్స్ అవసరం లేదు. పాలమూరుకు, జిల్లా మొత్తానికి 8 లక్షల ఎకరాలు శిస్తు అయ్యే పరిస్థితి ఉంది, బడ్జెట్ కేటాయించడం జరిగింది. నీటికి టెండర్స్ పిలిచారు. పనులు ప్రారంభించబోతున్నారు అని తెలియచెప్పడం జరిగింది. కిషన్ రెడ్డి గారు మాట్లాడుతూ ఇ.పి. సి అంటే ఇంజనీరింగ్, ప్రొక్యూర్‌మెంట్ వారే చేయాలి అంటున్నారు. గతంలో కూడా బీమా ప్రాజెక్టు గురించి 15 సంవత్సరాలు సర్వే చేశారు. పూర్తి కాలేదు. కల్వకుర్తి లిఫ్టి ఇరిగేషన్ కూడా 10 సంవత్సరాల నుంచీ సర్వే గురించి డిపార్ట్‌మెంట్ ఉంది. ఇప్పటికీ సర్వే పూర్తి కాలేదు. ఏ మంచి పని చేయాలన్నా ఒక లక్ష్యం పెట్టుకుని విథిన్ పిరియడ్‌లో కంప్లీట్ చేయాలన్నప్పుడు మనం కొన్ని నిర్ణయాలు తీసుకోవలసిన అవసరం ఉంటుంది. మీ పద్ధతి ప్రకారం పోతే, మీరు చెప్పిన లెక్కల ప్రకారం పోతే 10 సంవత్సరాలు కాదు కదా 50 సంవత్సరాలైనా ఒక్క ప్రాజెక్టు కూడా పూర్తి చేయలేదు.

జూరాల రు.100 కోట్ల ప్రాజెక్టు. 1981 లో ప్రారంభం చేశారు. 24 సంవత్సరాల కాలంలో 18 సంవత్సరాలు తెలుగు దేశం పార్టీ అధికారంలో ఉంది. రు.100 కోట్ల విలువ గల ప్రాజెక్టు పూర్తి చేయడానికి 18 సంవత్సరాలు అయింది. ఈ లెక్క ప్రకారం రు.46 వేల కోట్ల ప్రాజెక్టులు పూర్తి చేయాలంటే ఎన్ని సంవత్సరాలు సరిపోతాయి? ప్రతి దానికీ రాద్ధాంతం చేసే కార్యక్రమం చేస్తున్నారు. అంతిమంగా చూస్తే ఈ రాష్ట్ర ప్రజలు చూసేది ప్రభుత్వ ఖజానా పై లాభం వస్తుందా, నష్టం వస్తుందా, ఏ విధంగా మేలు జరుగుతుంది అన్న ఆలోచన చేయాలి. బీమా ప్రాజెక్టు 1996 అంచనాల ప్రకారం కేవలం రు.700 కోట్లు. 8 సంవత్సరాల తరువాత ఈ రోజున రేట్ల ప్రకారం అది రు.1500 కోట్లకు వచ్చింది. అంటే ఈ ఒక్క ప్రాజెక్టు పైన రు.700 కోట్లు పైన పెరిగింది. ఈ లెక్కన గౌరవ ముఖ్యమంత్రి గారు ఏవైతే ఈ ప్రాజెక్టుల నిర్మాణం చేయడానికి చొరవ చేస్తున్నారో రు.46 వేల కోట్ల విలువ గల ప్రాజెక్టులు – మీరు ప్రపంచ బ్యాంకు నుంచి రు.50 వేల కోట్లు అప్పు తెచ్చి సంవత్సరానికి రు.7 వేల కోట్లు వడ్డీ కడుతున్నారు. రు.50 వేల కోట్ల అప్పుకు రు.30 వేల కోట్లు వడ్డీ అంటే మొత్తం రు.80 వేల కోట్లు అయింది. ఈరోజు కొత్త ప్రభుత్వం చేపట్టిన రు.46 వేల కోట్ల ప్రాజెక్టులకు ఆ రోజు కనుక టెండర్లు పిలిచి ప్రాజెక్టులు పూర్తి చేస్తే కేవలం రు.23 వేల కోట్లకే అయిపోయేది. ఇప్పుడు ఈ ప్రాజెక్టులను అన్నిటినీ ఒక్కసారి చేపట్టకపోతే యుద్ధప్రాతిపదికన చేయకపోతే వచ్చే 5 సంవత్సరాలలో ఈ రు.46 వేల లక్షల కోట్లయినా ప్రాజెక్టులు పూర్తి కావు. ఈ ప్రాజెక్టులు యుద్ధ ప్రాతిపదికన తొందరగా పూర్తి చేయాలనే సదుద్దేశ్యంతో ఉన్నారు. రైతులకు మేలు జరిగే కార్యక్రమం చేస్తాము. మీరు వాస్తవాలను మర్చిపోయారు. వీరికి హైటెక్నాలజీ అవసరం లేదు. క్వశ్చన్ ఆఫ్ కామన్‌సెన్స్.
సా.5.10

మనం హైటెక్ గురించి మాట్లాడనక్కరలేదు. ఉన్న టెక్నాలజీని సక్రమంగా వుపయోగిస్తే రాష్ట్రం అభివృద్ధి అయ్యేది. ఈ కార్యక్రమాలు పూర్తి చేసి వుంటే ఈనాడు నిరుద్యోగ సమస్య కాని, యువకులు పక్కదారి పట్టే సమస్య కాని వచ్చేది కాదు. గత ప్రభుత్వంలో ముఖ్యమంత్రి అధికారులను ఒక్క క్షణం కూడా వూరికే వుంచకుండా వాళ్లతో టెలీ కాన్ఫరెన్సులు, మీటింగ్స్ పెట్టి దమ్మిడీ ఆదాయం, ఒక్క ఘడియ ఫుర్సత్ లేకుండా

తిరిగే కార్యక్రమం చేశారు తప్ప జరిగింది సున్న. దీనివల్ల రాష్ట్రానికి, ప్రజలకు ఎటువంటి మేలు జరగలేదు అధ్యక్షా. అధ్యక్షా, నేను ఉచిత విద్యుత్తు గురించి మాట్లాడదలచుకున్నాను. ఎన్నికలకు ముందు డాక్టర్ రాజశేఖరరెడ్డి గాని, కాంగ్రెస్ పార్టీ గాని ఏదయితే మాట చెప్పారో , ఆ మాట ప్రకారం రు. 1200 కోట్లు విద్యుత్ బకాయిలను మాఫీ చేయడం జరిగింది. ఇది వాస్తవమా, కాదా? ఏవరయితే యిన్‌కంట్యాక్స్ పేయీస్ వున్నారో, ఫార్మ్ హౌసెస్‌లో, గెస్ట్ హౌసెస్‌లో లగ్జూరియస్‌గా తిరుగుతున్నారో వారికి ఈ ఫెసిలిటీ యివ్వడం న్యాయం కాదనే వుద్దేశంతో మార్పులు చేసే కార్యక్రమం చేశారు తప్ప మరొకటి కాదు. వీరి రాద్ధాంతం తప్ప గ్రామాల్లో ఎక్కడ చూసినా రైతులు సంతోషంగా వున్నారు అధ్యక్షా. వారు 'వచ్చే మూడున్నర సంవత్సరాల్లో మా కష్టాలు దూరం అవుతాయి. సమస్యలు దూరం అవుతాయి' అనే ఆలోచనతో వున్నారు. మాట్లాడినటువంటి టిడిపి సభ్యులను, బిజెపి నాయకుడిని ఒకటి అడుగుతున్నాను. మీరు గత పది సంవత్సరాలుగా అధికారంలో వున్నారు కదా. ఈ బడ్జెట్ సక్రమంగా లేదని మీరు మాట్లాడుతున్నారు. సామాజిక సేవల విషయంలో, మిగతా విషయాలలో బడ్జెట్ ఎలకేషన్స్ సరిగా లేవని చె బుతున్నారు. సమస్యను వేలెత్తి చూపడం చాలా సులభం . సమస్యకు పరిష్కారం చూపండి. ఎక్కడ ఆదాయం పెంచాలో, ఎక్కడ ట్యాక్సులు పెంచాలో, ఎక్కడ ఫిల్‌ఫరేజ్ వుందో, ఎక్కడ ఉద్యోగాలు తగ్గించాలో, ఎక్కడ జీతాలు తగ్గించాలో , ఏమిచేయాలో చెప్పండి. ఆదాయం పెంపు మార్గాలు చెప్పండి. పది సంవత్సరాల్లో మీరు చేయలేని పనులు ఇప్పుడు చెప్పి చేయించండి. మీరు మంచి సూచనలు చేయండి. ఈ ప్రభుత్వం ప్రజా శ్రేయస్సు దృష్ట్యా అన్ని మంచి కార్యక్రమాలు చేపట్టడానికి ముందుకు వస్తుంది.

( బెల్ )

మా పాలమూరు జిల్లా వాసులం తెలంగాణా ప్రాంతంలో కానివ్వండి, యావత్ రాష్ట్రంలో ప్రాజెక్టులు యింత త్వరగా చేపడతారని ఊహించలేదు. ఇందుకుగాను పాలమూరు జిల్లా వాసుల తరఫున ముఖ్యమంత్రిగారికి కృ తజ్ఞతలు తెలియజేస్తున్నాను. ఇది పొగడ్త కాదు, మినిమం కర్టెసీ. మీరు చేసి వుంటే మీకు చెప్పి వుండే వారము. గతంలో నియోజకవర్గ అభివృద్ధి కోసం కోటి రూపాయలు యివ్వండంటే కోటి కాదు కదా ఒక్క రూపాయి కూడా యివ్వలేదు. ఈ బడ్జెట్ ద్వారా ముఖ్యమంత్రిగారు శాసనసభ్యులకు కాన్‌స్టిట్యుయెన్సీ డవలప్‌మెంట్ ఫండ్ క్రింద రు. 50 లక్షలు యిస్తున్నందుకు వారికి కృతజ్ఞతలు. ఈ సందర్భంగా ఒక మనవి చేయదలచాను. గతంలో శ్రీశైలం ముంపులో భూములను కోల్పోయిన రైతుల కుటుంబాలలోని నిరుద్యోగ యువకులకు ఉద్యోగాలు యిచ్చే విషయంలో జీవోయంయస్ నంబర్ 98 యిష్యూ చేశారు. కర్నూల్ జిల్లావాసులకు ఐదారు వందల ఉద్యోగాలు యిచ్చారు. పాలమూరు జిల్లా వాసులకు ఒక్క ఉద్యోగం కూడా యివ్వలేదు. ఈ ప్రభుత్వం కనీస బాధ్యతగా స్వీకరిస్తూ , విలేజ్ అసిస్టెంట్ పోస్టులు ఖాళీగా వున్నందున వంద పోస్టులైనా ఫిలప్ చేయవలసిందిగా మనవి చేస్తున్నాను.

( బెల్ )

మీ ద్వారా ప్రభుత్వానికి విజ్ఞప్తి చేస్తున్నాను. యుద్ధ ప్రాతిపదికన సాగునీటి ప్రాజెక్టులను చేపట్టిన విధంగానే , అక్కడే రిజర్వాయర్స్ కూడా కన్‌స్ట్రక్ట్ చేస్తున్నారు కాబట్టి , మంచినీటి సౌకర్యం కోసం రిజర్వాయర్స్ క్రింద డిఫరెంట్ యూనిట్స్ వేసి , అదే యుద్ధ ప్రాతిపదిక మీద త్రాగునీటి ప్రాజెక్టులను కూడా చేపట్టవలసిందిగా కోరుతున్నాను. గతంలో మేము ప్రతిపక్షంలో వున్నందున పక్షపాతంతో ఏ ఒక్క రోడ్డు కూడా శాంక్షన్ చేయలేదు. కొల్లాపూర్, అచ్చంపేట, కల్వకుర్తి నియోజకవర్గాలు బాగా వెనుకబడి వున్నాయి. ఈ ప్రాంతాలలో ఒక్కరోడ్డు లేదు. వీటికి అత్య ంత ప్రాధాన్యత యివ్వవలసిందిగా కోరుతున్నాను. పత్రికల్లో రోజు ఎర్రటి

అక్షరాలతో వార్తలు వస్తున్నాయని తెలుగుదేశం వారు మాట్లాడుతున్నారు. గత పది సంవత్సరాలుగా అధికారంలో వున్న చంద్రబాబు నాయుడు గారు విజన్ 2020 అంటూ ఏదయితే చెప్పారో, అప్పటిదాకా అధికారంలో వుండాలని ఏదయితే ఆశించారో, ఆ కోరిక నెరవేరని కారణంగా ఆయన ముఖ్యమంత్రి స్థానంలోకి వెళ్లేవరకు దాన్ని జీర్ణించుకోలేని పరిస్థితిలో భ్రాంతిలో వున్నారు. ఆయన మానసిక పరిస్థితి అలా వుంది. కింగ్ జార్జ్ లూయిస్-14 , ఆయన తానే రాజుగా వుండాలనే కోరికతో after me, it is a deluse. అంటే వుంటే నేను రాజుగా వుండాలి, నా తరువాత సర్వం నాశనం కావడమో, మునగడమో, కొట్టుకుపోవడమో కావాలనే వుద్దేశంతో వుండేవాడు. King lost but kingdom remained. ఇప్పటికైనా ఆయన వాస్తవాలు తెలుసుకొని రాష్ట్రాభివృద్ధి గురించి, గ్రామాల అభివృద్ధి గురించి పాటుపడాలి. మనపై ఎన్నో ఆశలు పెట్టుకున్న రైతుల కన్నీరు తుడవడానికి , నిరుద్యోగ యువకుల కష్టాలు తీర్చడానికి, అన్ని పార్టీల వారం పరస్పర సహకారంతో ఈ రాష్ట్రాభివృద్ధికి సహాయపడాలని అందరికి విజ్ఞప్తి చేస్తూ సెలవుతీసుకుంటున్నాను.

శ్రీ యస్. ఉదయభాను (జగ్గయ్యపేట): అధ్యక్షా, గౌరవ ఆర్థిక మంత్రిగారు ఈ నెల 18వ తేదీన ప్రవేశ పెట్టిన ఆదాయ వ్యయ పట్టిక మీద సాధారణ చర్చకు తమరు దయతో నాకు అవకాశం యిచ్చినందుకు మీకు ధన్యవాదాలు తెలియజేస్తున్నాను. రాష్ట్ర సమగ్రాభివృద్ధికి దోహదం చేయడానికి ఈ బడ్జెట్ ఎంతగానో ఉపయోగపడుతుంది. అదే విధంగా ఈ బడ్జెట్ ఎంతో విప్లవాత్మకమైన బడ్జెట్‌గా నేను భావిస్తున్నాను. అధ్యక్షా, తమకు, గౌరవ సభ్యులకు తెలుసు. సభకు నివేదించిన ప్రతి బడ్జెట్ ఆ ప్రభుత్వ ఆలోచనలకు, ప్రాధాన్యతలకు అద్దం పడుతుంది. అధ్యక్షా, ప్రతి బడ్జెట్‌ను చర్చకు తీసుకునే ముందు పరిమిత ఆర్థిక పరిస్థితి, వారసత్వపు పోకడలు, ప్రాధాన్యతలు, భవిష్యత్ అవసరాలు మరియు ప్రభుత్వ ప్రాధాన్యతలను పరిగణనలోనికి తీసుకోవలసిన అవసరం వుంటుంది. బడ్జెట్‌ను పరిశీలించినట్లయితే ముఖ్యంగా రు. 55,337 కోట్లతో రూపొందించిన ఈ బడ్జెట్ ఎటువంటి కొత్త పన్నులు విధించలేదు. రెవిన్యూ లోటు విషయానికి వస్తే గత తెలుగు దేశం ప్రభుత్వం అధికారంలో వున్నప్పుడు 2003-04 ఆర్థిక సంవత్సరంలో రెవిన్యూ లోటు రు.2961.64 కోట్లు వుండగా కాంగ్రెస్ పార్టీ అధికారంలో వున్న 8 నెలల కాలంలో 2004-05 సంవత్సరంలో కేవలం రు.1421.64 కోట్లకు తగ్గించబడింది.

సా.5.20

అంతే కాదు, రానున్న 2005-06 సంవత్సరాంతానికి 1,401.38 కోట్లకు తగ్గించేందుకు ఆర్థిక మంత్రి తమ ధృఢ సంకల్పాన్ని వెలిబుచ్చారు. ఇది ఒక శుభ పరిణామంగా మనం భావించవచ్చు.

అధ్యక్షా, 1994-2004 సంవత్సరపు తెలుగుదేశం పార్టీ హయాంలో ఆ రోజున ఉన్న స్టేట్ జిఎస్‌డిపి చూస్తే, గౌరవ ఆర్థిక మంత్రిగారు అందజేసిన సమాచారం మేరకు తెలుగుదేశం పార్టీ అధికారంలో వున్న 1994-2002 సంవత్సరాల మధ్య కాలంలో మన రాష్ట్ర జిఎస్‌డిపి గణనీయంగా తగ్గి ఎప్పుడూ లేని విధంగా 5.01 శాతానికి చేరుకున్నది. అదే కాలంలో వున్న జాతీయ సగటుకు ఇది 0.88 శాతం వెనుకబడి వున్నది. ఉపాధి వృద్ధి రేటు ఎప్పుడూ లేని విధంగా తగ్గి 1.1శాతంగా నమోదైంది.

అధ్యక్షా, ప్రభుత్వ రంగ సంస్థల విషయానికి వస్తే, అవి పూర్తిగా నిర్లక్ష్యానికి గురిచేయబడ్డాయి. ఆనాడు మన రాష్ట్రంలో సుమారు 15 వేల కోట్ల రూ.లతో ఉన్న ప్రభుత్వ రంగ సంస్థలు తెలుగుదేశం ప్రభుత్వం అధికారంలో ఉన్నప్పుడు పెట్టుబడులన్నీ కూడా పోయి నష్టాలకు గురై, కేవలం ఏడు వేల కోట్ల రూ.లకు

పడిపోయింది. ఆనాడు కేంద్రప్రభుత్వానికి మన రాష్ట్రం మద్దతు ఇస్తున్నప్పటికీ, ప్రభుత్వ రంగ సంస్థలను మూసివేయడం జరిగింది. కనీసం వాటిని తెరిపించడానికి కూడా ప్రయత్నం చేయకపోవడం వల్ల అనేక మంది కార్మికులు బజారున పడిన సంగతి మన రాష్ట్ర ప్రజలందరికీ తెలిసిన విషయమే.

అధ్యక్షా, అదే విధంగా మన రాష్ట్రం వ్యవసాయక రాష్ట్రం. అటువంటి ముఖ్యమైన వ్యవసాయ రంగం ఎక్కువగా నిర్లక్ష్యం చేయబడింది. తత్ఫలితంగా వ్యవసాయ రంగపు సగటు వార్షిక వృద్ధి రేటు తెలుగుదేశం ప్రభుత్వపు పాలనలో ఒక శాతం కంటె తక్కువగా నమోదైంది. తెలుగుదేశం అధికారంలో వున్న 1997-2004 సంవత్సరాల మధ్య కాలంలో అంటే ఏడు సంవత్సరాల కాలంలో నీటిపారుదల రంగానికి రాష్ట్ర బడ్జెట్‌లో ఏడు సంవత్సరాలు కలిపి 18 శాతం మాత్రమే ఖర్చు పెట్టారు. ఈరోజు డా.వై.ఎస్.రాజశేఖర్‌రెడ్డి నేతృత్వంలో ఈ ప్రభుత్వం 2005-06 సంవత్సరపు బడ్జెట్‌లో నీటిపారుదల రంగానికి రూ.6350 కోట్ల రూ.లు కేటాయించడం జరిగింది. అంటే ఈ సంవత్సరపు బడ్జెట్‌లో 41 శాతానికి పెంచడమయింది. మొత్తం మీద రూ. 8539 కోట్లు మాత్రమే ఖర్చు చేయడం జరిగింది. అప్పటి ప్రణాళికా వ్యయంలో ఇది 18శాతం మాత్రమే. కాని శ్రీ వై.యస్. రాజశేఖర్ రెడ్డిగారి నేతృత్వంలోని ఈ ప్రభుత్వం 2005-06 వ సంవత్సరం బడ్జెటులో నీటిపారుదల రంగానికి ఎన్నడూ లేని విధంగా రూ. 6350 కోట్లు కేటాయించడం జరిగింది. ఇది ప్రణాళికా వ్యయం మొత్తంలో 41 శాతంగా నమోదైంది. దీనిని బట్టి ఇరు ప్రభుత్వాలు అతి ముఖ్యమైన వ్యవసాయం రంగాన్ని ఏ దృక్పథంతో పరిశీలించాయో అనే విషయం అర్థమవుతోంది. అధ్యక్షా, ఒక healthy budget కొన్ని మౌలికమైన అంశాలను పరిగణనలోకి తీసుకుంటుంది. అధ్యక్షా, ఇవి ప్రపంచ వ్యాప్తంగా అంగీకరించబడిన అంశాలు . ఏమిటంటే - <u>నిధుల వినియోగం ద్వారా చేకూరే ప్రయోజనం కనీసం వినియోగ నిష్పత్తిలో ఉండాలి.</u> ఉదాహరణకు గత తెలుగుదేశం ప్రభుత్వం దాదాపు రూ. 40వేల కోట్ల పైచిలుకు రుణాలు ప్రపంచ బ్యాంకు నుండి తీసుకొని వచ్చిన విషయం మనందరికీ తెలిసిందే. అభివృద్ధి పనులకు ఆస్తులను పెంపొందించేందుకు, రాష్ట్రాభివృద్ధికి, అప్పులను చేయడంలో తప్పు లేదు. కాని అసంబద్ధ ప్రాధాన్యతల వల్ల, వ్యవసాయం లాంటి మౌలిక రంగాలను నిర్లక్ష్యం చేయడం వల్ల, అంటే వాటిపై నిధులు సరైన రీతిలో ఖర్చు చేయకపోవడం వల్ల అభివృద్ధి పూర్తిగా కుంటుబడి ఆర్థిక వ్యవస్థ ఛిన్నాభిన్నమైంది. చేసిన అప్పులు ప్రాధాన్యతగల రంగాలపై ఖర్చుపెట్టకపోవడం వల్ల రిటర్న్స్ అనుకున్న రీతిలో రాకపోవడం, అంతే కాకుండా చేసిన అప్పులపై 6000 కోట్ల రూపాయల పైచిలుకు మొత్తాన్ని వడ్డీ రూపంలో ప్రతి సంవత్సరం చెల్లించడం వల్ల ప్రభుత్వ ఖజానా కుంటుపడి దివాళా తీసే పరిస్థితికి చేరుకుంది. ఈరోజు రాష్ట్రంలోని ప్రతి వ్యక్తిని దాదాపు రు. 10,000 రుణానికి గురిచేయడం మినహాయించి తెలుగుదేశం పార్టీ తన పదేళ్ల పరిపాలనా కాలంలో ఈ రాష్ట్రానికి ఒనకూర్చిన ప్రయోజనం ఏమి లేదు. ఒక్క మాటలో చెప్పాలంటే తెలుగుదేశం పార్టీ తన ఆర్థిక విధానం ద్వారా ఈ రాష్ట్రాన్ని ఆర్థిక సునామీకి గురి చేసింది. ఈ విషయాన్ని సామాన్యుడు గ్రహించాడు. ఎన్నికల ద్వారా తన నిర్ణయాన్ని ప్రకటించాడు. తత్ఫలితంగా వై.యస్. రాజశేఖరరెడ్డి గారి నేతృత్వంలోని ఈ ప్రభుత్వం అధికార పగ్గాలు చేపట్టింది. ఛిన్నాభిన్నమైన ఆర్థికవ్యవస్థ, అనుబంధిత వారసత్వపు యిబ్బందులను అధిగమించడంలో తన వంతు ప్రయత్నం చేయడం ప్రారంభించింది.

18వ తారీఖున ప్రవేశపెట్టిన ఈ బడ్జెట్‌లో గౌరవ ఆర్థికమంత్రి తన ప్రభుత్వపు ఆలోచనలను గౌరవ సభ ముందుంచారు. అనుభవం, ముందుచూపు మరియు అపారమైన పోరాట పటిమ గల మన ఆర్థిక మంత్రిగారు ఏమి చెప్పారంటే "ప్రణాళికేతర వ్యయం తగ్గి, ప్రణాళికా వ్యయం పెరిగి తద్వారా అభివృద్ధి

జరగాలి. ఆదాయం పెరగాలి. అభివృద్ధి పనులు మరియు ఉపాధి కల్పన విషయాలలో మాత్రమే అప్పులు తీసుకురావాలి". ఇది ఆర్థిక వ్యవస్థ పరిపుష్టికి అవసరమని ఆయన చెప్పడం జరిగింది.

అధ్యక్షా, " రాష్ట్ర ప్రభుత్వం మధ్యంతర ద్రవ్య ప్రణాళికను అనుసరించి 2006- 07 నాటకి రెవిన్యూ లోటును లేకుండా చేయడాన్ని లక్ష్యంగా గుర్తించడం జరిగింది. అధ్యక్షా, మరొక్క విషయం ఏమంటే ద్రవ్యలోటుకు రెవిన్యూ లోటుకు గల వ్యత్యాసాన్ని పరిశీలించినట్లయితే 2003-04 సంవత్సరంలో తెలుగుదేశం పార్టీ అధికారంలో వున్నప్పుడు యిది 39.75 శాతంగా వుంది. ప్రస్తుత ప్రభుత్వం అధికారం చేపట్టిన 8 నెలల కాలంలో ఈ వ్యత్యాసాన్ని గణనీయంగా తగ్గించడం జరిగింది. దీనిని 17.76 శాతానికి తీసుకురావడం జరిగింది. 2005-06 సంవత్సరాంతానికి దీనిని 16.72 శాతానికి తగ్గించడం ప్రభుత్వం తన లక్ష్యంగా పెట్టుకుంది. These are all steps in the right direction. ఇక లక్ష్య సాధన విషయానికి వస్తే ఎవరు వీటి విషయంలో అనుమానించవలసిన అవసరం లేదు. ఉదాహరణకు ప్రస్థుత ఆర్థికమంత్రి రోశయ్యగారు గతంలో ఆర్థికమంత్రిగా వున్న 1994 సంవత్సరంలో ఆ తరువాత వచ్చిన తెలుగుదేశం ప్రభుత్వానికి 114 కోట్ల రూపాయల మిగులుతో ప్రభుత్వ ఖజానాను అప్పగించిన విషయం రాష్ట్ర ప్రజలందరికీ తెలుసు.

అధ్యక్షా, ఇకపోతే ఇరిగేషన్ రంగంలో 8 ప్రాజెక్టులు రానున్న రెండేళ్లలో మరియు 18 ప్రాజెక్టులను రానున్న 5 ఏళ్లలో పూర్తి చేయగలమన్న విశ్వాసాన్ని ప్రభుత్వం వెలిబుచ్చింది. తత్ఫలితంగా అధనంగా 65 లక్షల ఎకరాల భూమికి నీరు అందించేందుకు వీలవుతుంది. అదే విధంగా పవర్ సెక్టార్‌కు 2187 కోట్ల నిధులను చేకూర్చడం జరిగింది. ఇది గత ఏడాది కేటాయించిన 1336 కోట్ల కంటే చాలా అధికంగా ఉంది. దీనిలో 375 కోట్లను డిస్ట్రిబ్యూషన్ లాసెస్‌ను రికవర్ చేసేందుకు మరియు మన రైతులకు అందజేసే ఉచిత విద్యుత్ తాలుకు లోటును పూరించేందుకు వినియోగించడం జరుగుతుంది.

అధ్యక్షా, ఒక క్రొత్త విపత్తు మనకు సునామి రూపంలో ఇటీవల ప్రత్యక్షమైనది. ఇది మన రాష్ట్రానికే గాక మన దేశానికి కూడా మొట్టమొదటి సారిగా ఎదురైన విపత్తు. మనం ప్రకృతిని శాసించలేకపోయినా ప్రకృతి విపత్తు నుండి కొంత మేరకు రక్షించుకునే అవకాశం ఒక ఎఫెక్టీవ్ సమాచార వ్యవస్థ వల్ల మాత్రమే సాధ్యమవుతుంది. ఎందుకంటే, సునామి ఏర్పడిన ఎపి సెంటర్ నుండి అలలు తీర ప్రాంతాన్ని చేరడానికి సుమారు ఒకటి నుండి రెండు గంటల వ్యవధి పడుతుంది. ఒక మంచి సమాచార వ్యవస్థ వల్ల ఈ సమాచారాన్ని ముందుగా మనం తెలుసుకొని తీర ప్రాంతపు ప్రజలను ఈ ప్రదేశం నుండి తరలించి ప్రాణ నష్టాన్ని చాలా వరకు అరికట్టవచ్చు. అయితే ఇది చాలా వ్యయప్రయాసలతో కూడుకుంది. దీనికి కేంద్ర ఆర్థిక సహాయం మాత్రమే కాక సాంకేతిక సహాయం మరియు ఇతర దేశాల సహకారంతో ఒక కామన్ నెట్‌వర్క్‌ను ఇన్‌ఫర్మేషన్ సెంటర్స్‌ను ఏర్పరచవలసి ఉంటుంది. ఈ బడ్జెట్‌లో ప్రభుత్వం సునామి వల్ల నష్టపోయిన రాష్ట్ర ప్రజానీకాన్ని ఆదుకునేందుకు వీలుగా ప్రభుత్వం 317 కోట్ల రూపాయలతో పునరావాస కార్యక్రమాలను చేపట్టేందుకు కార్యాచరణ ప్రణాళికను 2005/2006 మనం బడ్జెట్‌లో రూపొందించుకున్నాము.

అధ్యక్షా, ఇక సెక్టోరల్ అలకేషన్స్‌కి వస్తే సంక్షేమ రంగానికి 1031 కోట్లు కేటాయించబడ్డాయి. ఇది గత సంవత్సరంతో పోలిస్తే, 15.6 శాతం ఎక్కువ. అదే విధంగా చేనేత రంగంలో నిధులు 83.8 శాతం ఎక్కువగా కేటాయించబడ్డాయి. గత ప్రభుత్వ హయాంలో అనేక మంది చేనేత కార్మికులు రాష్ట్రమంతటా ఆత్మహత్యలు చేసుకున్నారు. వాటిని తగ్గించేందుకుగాను చేనేత రంగానికి అధికంగా ఈ బడ్జెట్‌లో నిధులు కేటాయించడం

జరిగింది. అదే విధంగా ఆరోగ్య రంగానికి 12.4 శాతం, అర్బన్ డెవలప్‌మెంట్‌కు 20.16 శాతం, మైనరిటీస్ వెల్ఫేర్‌కు 27.8 శాతం ఎక్కువగా నిధులు కేటాయించబడ్డాయి.
సా.5.30

ఇక సాఫ్ట్‌వేర్ రంగానికి వచ్చినట్లయితే, ఎగుమతులు 3668 కోట్ల రూపాయల నుండి 5025 కోట్ల రూపాయలకు పెరిగింది. రానున్న సంవత్సరంలో ఈ పెరుగుదల 30 శాతానికి పైబడి ఉంటుందని నిపుణులు అభిప్రాయపడుతున్నారు. ఇది ఒక శుభపరిణామం. మన రాష్ట్రానికి గర్వకారణం. ఈ సాఫ్ట్‌వేర్ ఉత్పత్తులలో దేశంలో రెండవ స్థానంలో ఉన్న మన రాష్ట్రం త్వరలోనే మొదటి స్థానాన్ని సాధిస్తుందని ఆశిద్దాం! అదే విధంగా చాలా కాలంగా పెండింగ్‌లో ఉన్న పేద వింతువులు మరియు వృద్ధులకు ఇచ్చేందుకు ప్రస్తుత బడ్జెట్‌లో 75 రూపాయల నుండి 100 రూపాయలకు పెంచడం జరిగింది. అదే విధంగా అధనంగా 50 వేల మందికి కొత్తగా పింఛన్లు మంజూరు చేసే కార్యక్రమాన్ని చేపట్టడం జరిగింది.

అధ్యక్షా, రాజీవ్ పల్లె మరియు నగర బాటలకు 92 కోట్లు మరియు 50 కోట్లు కేటాయించడం జరిగింది. ప్రభుత్వాన్ని ప్రజలకు మరింత దగ్గరగా చేర్చే ఈ ప్రక్రియకు మరిన్ని నిధులు కేటాయించాలని ప్రభుత్వాన్ని కోరుతున్నాను.

అధ్యక్షా, మరెన్నో విషయాలపై మాట్లాడాలని కోరిక ఉన్నా సమయాభావం మేరకు నా ఈ ప్రసంగాన్ని ఇంతటితో ముగిస్తున్నాను.

గౌ.డా.వై.ఎస్. రాజశేఖర రెడ్డి గారి నేతృత్వంలోని ఈ ప్రభుత్వం రెండు చారిత్రాత్మక నిర్ణయాలతో ముందుకు వచ్చింది. ఒకటి జలయజ్ఞం రెండవది హరితాంధ్రప్రదేశ్. ఇవి సఫలీకృతం అవడమే కాకుండా ముఖ్యమంత్రి గారి పాలనలో ఆంధ్రప్రదేశ్ స్వర్ణయుగానికి దారి తీస్తుందని నిస్సంశయంగా చెప్పగలము. అదే విధంగా అత్యంత జాగురుకతతో ఆలోచించి భేషైన బడ్జెట్ సమర్పించిన గౌరవ ఆర్థిక మంత్రి గారికి నా హృదయ పూర్వక ధన్యవాదాలు తెలుపుతున్నాను.

గత అదే విధంగా గత ప్రభడుత్వం 2003-04వ సంవత్సరంలో వేస్ అండ్ మీన్స్ క్రింద రూ.6859 కోట్ల ఓవర్ డ్రాఫ్ట్‌తీసుకు వచ్చి 175 రోజులు ఓవర్ డ్రాఫ్ట్‌తో నడిపిన విషయనాన్ని రాష్ట్ర ప్రజానీకం గమనించాలి. కాంగ్రెస్ ప్రభుత్వం వచ్చిన 9 నెలల కాలంలో ఒక్క రోజు కుడా ఓవర్ డ్రాఫ్ట్ వాడుకోకుండా ఉన్న బడ్జెటుతో కొనసాగిస్తున్నాము ఈ విషయాన్ని కూడా రాష్ట్ర ప్రజలు తెలుసుకోవాలి. వారు అప్పుచేసి ఓవర్ డ్రాఫ్ట్‌తో ప్రభుత్వాన్ని నడిపినా, ఎటువంటి సంక్షేమ కార్యక్రమాలు చేయలేకపోవడం శోచనీయం. ఈ ప్రభుత్వం అధికారంలో వచ్చిన తరువాత 'రాజీవ్ పల్లెబాట', 'రాజీవ్ నగరబాట' రాజీవ్ యువశక్తి' 'ఇందిరా ప్రభ' 'ఇందిరా క్రాంతి' వంటి కొత్త, కొత్త కార్యక్రమాలను చేపట్టి ప్రజలకు అనేక కార్యక్రమాలను చేస్తున్న విషయాన్ని ప్రజలు గమనించాలి. ఎన్నో రకాలైన హామీలను నెరవేర్చాము. ఉచిత విద్యుత్, విద్యుత్ బకాయిల మాఫీ, 25పైసల వడ్డీకే డ్వాక్రా మహిళలకు ఋణాలు, గ్రూప్ 1, గ్రూప్ 2 ఉద్యోగాల నియామకాలు, ఆత్మహత్యలు చేసుకొన్న వారికిప్రత్యేక ప్యాకేజీ క్రింద ఇచ్చాము. గత ప్రభుత్వంలో రైతులు ఆత్మహత్యలు చేసుకొంటే వారిక ఎటువంటి సహాయం ఆ ప్రభుత్వం చేయలేదు. ఈ ప్రభుత్వం ఆత్మహత్యలు చేసుకొన్న రైతులకు లక్ష రూపాయల చొప్పున ఆర్థిక సహాయం చేసింది. ప్రకృతి వైపరీత్యాలు సంభవించిన సమయంలో అనేక రకాల కార్యక్రమాలను

చేసింది. గత ప్రభుత్వం అనేక పనులు చేసి వాటికి సంబంధించిన బిల్స్‌ని చెల్లించలేదు. ఈ ప్రభుత్వం పనికి ఆహార పథకం క్రింద లో బియ్యం నిలువల నుండి ఇచ్చారు. మార్కెట్ ఫీజ్ చెల్లింపు, పెన్షన్, కరువు భత్యం వంటివి గత ప్రభుత్వం ఇవ్వకపోవడంతో ఈ ప్రభుత్వం చెల్లించిందని తెలియజేస్తున్నాను. వ్యవసాయ ఋణాలపై వడ్డీ మాఫీ చేసింది. ఈ బడ్జెటులో పరిశ్రమకు, శాంకేతిక పరిజ్ఞానానికి, గ్రామీణాభివృద్ధికి, పేదరిక నిర్మూలనుకు, గ్రామీణ రహదారుల శాఖకు, గ్రామీణ మంచినీటి పారుదల రంగానికి, పేదరిక నిర్మూలనకు ఎక్కువగా నిధులు కేటాయించింది. ఇందిరా ప్రభ కార్యక్రమం ద్వారా పేద ప్రజలకు పట్టాలు ఇస్తే, ఆ పట్టా పొలంలో రాళ్లు రప్పలు, కంచె ఉంటే తీసివేయడానికి గాను, బావులకు ఎలక్ట్రిసిటీ కనెక్షన్స్ కోసం ప్రభుత్వం రూ.500 కోట్లు ఖర్చు చేయడం జరుగుతోంది. పట్టణాభివృద్ధి కోసం రాజీవ్ నగరబాటు కార్యక్రమం ద్వారా రూ. 50కోట్లు కేటాయించారు. పర్యావరణ పరిరక్షణ, మహిళా సాధికారత కోసం 2005-06వ సంవత్సరంలో రూ.286 కోట్లు కేటాయించడం జరిగింది. యువత సంక్షేమం కోసం రాజీవ్ యువశక్తి కార్యక్రమం ద్వారా 2005-06వ సంవత్సరంలో ఒక లక్షా 50వేల లబ్ధిదారులకు 30శాతం సబ్సిడీ ఇస్తున్నారు. మైనారిటీలకు 5శాతం రిజర్వేషన్‌ని కల్పించడానికి ఈ ప్రభుత్వం ప్రయత్నించగా, కోర్టు అభ్యంతరం చెప్పింది. బి.సి. కమీషన్ రిపోర్టు రాగానే మైనారిటీ వెల్ఫేర్‌కి 5శాతం రిజర్వేషన్ ఇవ్వడానికి నిర్ణయం తీసుకోవడం జరుగుతుంది. వారి ప్రభుత్వంలో కేవలం నాలుగు కోట్ల రూపాయలు మైనారిటీ పిల్లలకు స్కాలర్ షిప్స్ ఇవ్వగా, కాంగ్రెస్ ప్రభుత్వం అధికారంలోకి వచ్చి దానిని 9 కోట్లకు పెంచింది. షాదిఖానాలకు రూ.5కోట్లు కటాయించడం జరిగింది. గత ప్రభుత్వం మైనారిటీల సంక్షేమానికి రూ.39కోట్లు కేటాయించగా, ఈ ప్రభుత్వం 2005-06 సంవత్సరానికి రూ. 49.12 కోట్లు కేటాయించింది. దయచేసి ఈ విషయాలు ఆలోచించాలి. ఈ ప్రభుత్వం, మైనారిటీ వర్గానికి చెందిన వ్యక్తిని ఉస్మానియా యూనివర్శిటికీ వైస్ ఛాన్సిలర్‌గా నియమించిందని తెలియజేస్తున్నాను. వెనుకబడిన తరగతుల సంక్షేమం, సాంఘీక సంక్షేమం, ఆరోగ్యం, క్రీడలు, ఉన్నత విద్య,ప్రథమిక విద్యల్లో సర్వ శిక్షా అభయాన్ ద్వారా ఫండ్స ఇవ్వడం జరుగుతోంది. బడ్జెట్‌లో అన్ని రంగాలకు ప్రాధాన్యతని ఇస్తున్నామని తెలియజేస్తున్నాను. పేద ప్రజానీకాని ఉపయోగపడే విదాంగా బడ్జెటుని ఆర్థికమంత్రి గారు రూపొందించినందుకు ధన్యవాదాలు తెలియజేస్తూ, ఈ అవకాశం నాకు ఇచ్చినందుకు ధన్యవాదాలు తెలియజేస్తున్నాను.

డా.ఎన్.జనార్ధనరెడ్డి :- అధ్యక్షా, బుద్ధి రూపేత్యతే తాతా యాత్రెయా ఖర్మఫలోదయా, దాహాయ తాస్సుత ఏవయాద్యసే భవితవ్యతం. దీని భావమేమంటే, ఎవరెవరి ఖర్మఫలాలను భావదశ ఎటువంటిదోఅటువంటి బుద్ధి కలుగుతుంది. జరుగవలసిన విధిననుసరించి, సహాయకులు కూడా అటువంటి వారే లభించి అటువంటి పనుల్లో తోడ్పడతారు.

అధ్యక్షా, డెట్ ట్రాప్ గురించి గతంలో రోశయ్య గారు మాట్లాడారు. 2004-05కి సంబంధించిన రివైజ్డ్ ఎస్టిమేట్స్ రూ.8 వేల కోట్లు. ప్రస్తుత బడ్జెట్ ఎస్టిమేట్స్ ప్రకారం మరో పది కోట్లు పెరుగుతుందని అంచనా వేశారు. సంవత్సరానికి దాదాపు 5వేల కోట్లు గతంలో ఖర్చు చేస్తే, ఇంకా రెండు సంవత్సరాలు తక్కువ.. ఇప్పుడు రెండు సంవత్సరాల వీళ్ల కాలంలో ఈ డెట్స్ 18వేల కోట్లకు వెళుతోంది. అంటే రాష్ట్రాన్ని ఎటువైపు తీసుకు వెళుతున్నారో రోశయ్య తెలియజేయాలని కోరుతున్నాను.

సా. 5 . 40

రాష్ట్ర రెవిన్యూ డెఫిసిట్ గురించి మీ రివైజ్ ఎస్టిమేట్స్ ప్రకారం మీకు వచ్చిన రెవిన్యూ చూడగా రు 31,993 కోట్లయితే, మీ రెవిన్యూ ఎక్స్‌పెండిచర్ రు 33,455 కోట్లు . ఇది 2003-04 తో కంపేర్ చేస్తే మీ ఆదాయం రు . 501 కోట్లు పెరిగింది . ఎన్నికలకు ముందు మీరు పన్నులు మన రాష్ట్రంలో అత్యధికం అన్నారు . ఈ సంవత్సరం భారం మోపారు . మునుపు ఎన్నడూ లేని విధంగా ఈ సంవత్సరం పెద్దఎత్తున భారం మోపారు . ఎంత ఆదాయం వచ్చింది . ఆదాయానికి తగినట్లుగా ఎక్స్‌పెండిచర్ ఉందా ఒకసారి తెలియజేయాలని కోరుతున్నాను . అది పెట్టలేదు . పెట్టనందుకు రెవిన్యూ డెఫిసిట్ తగ్గించామని అంటున్నారు . సంక్షేమం లేని, అభివృద్ధి కార్యక్రమాలు చేపట్టలేని ఈ ప్రభుత్వం ఏ విధంగా డబ్బు మిగుల్చుకుంటుంది మనకు తెలియందికాదు . మీరు ఖర్చు పెట్టకుండానే కూర్చున్నారు .. ఎన్నో కార్యక్రమాలు కుంటుపడ్డాయి . అభివృద్ధి ఆగిపోయింది . మేము వాసన్ మిల్స్‌కు పోలేదని అదేదో గొప్పతనంగా చెప్పుకున్నారు . కంట్రిబ్యూటరీ పెన్షన్స్ స్కీము గురించి చాలా గొప్పగా చెప్పారు . వచ్చే రాగానే వెనుకముందు చూడకుండా 2004 సెప్టెంబరు 1 నాడు నోటిఫై చేశారు . అది ఏ రకంగా ఉద్యోగులకు ఉపయోగకరంగా ఉంటుందో ఆలోచించారా ? ఈ డెబ్ట్, మెజర్స్ గురించి మా ప్రభుత్వం చాలా ఇంప్లిమెంట్ చేశాము . వడ్డీల భారం తగ్గించడానికి ఎన్నో చర్యలు చేపట్టాము . అప్పుడు తప్పులు పట్టారు . ఇప్పుడు సేవింగ్స్ విషయం గొప్పగా ఈ బడ్జెట్‌లో చెప్పుకుంటున్నారు . వ్యాట్ విషయం పన్నుల చెల్లింపు కొరకు ట్రాన్స్‌పరెన్సీ, చెల్లింపులో సౌలభ్యం కొరకు ఈ బిల్ శాసనసభలో ప్రవేశపెడితే మద్దతు ఇస్తున్నారా, వ్యతిరేకిస్తున్నారా ఏమీ చేయలేని అయోమయంలో ఆనాడు మీ పరిస్థితి ఉంది . బాధ్యత కల ప్రతిపక్షంగా ఒక సందేశం ప్రజలకు ఇవ్వలేకపోయారు . బిల్లుకు మద్దతు తెలుపకుండా కుంటిసాకులు పెట్టుకుని వాకౌట్ చేశారు . ఇపుడు మంచిది అని మీ బడ్జెట్‌లో పెట్టి మీ స్పీచ్‌లో పొగుడుతున్నారు .

ఇక వ్యవసాయం గురించి రు . 702 కోట్లు అన్నారు . ఇది అగ్రికల్చర్, కోపరేటివ్ రెండు కలిపి ఉంది . ఇది 2003-04 కంటే తక్కువ . మీది రైతు ప్రభుత్వం అని చెప్పారు . అక్కడ సీడ్స్ దొరకని పరిస్థితి, సబ్సిడీ లేని విషయం, ఫెర్టిలైజర్స్ దొరకని పరిస్థితి ఉంది . పెస్టిసైడ్స్ కల్తీ పెరిగిపోయింది . సీడ్స్ కల్తీ, కావాలంటే వరంగల్‌లో వెళ్లి చూద్దమంటే చూద్దాము . ఈ విధంగా రైతులు బాధపడుతుంటే, రైతులకు ఏదయితే ఎక్స్‌టెన్షన్ పనులకు ఉపయోగపడుతున్నారో ఆ ఎంపిఇవోలను 6500 మందిని తొలగించి 6, 7 వందల మంది ఏఇవోలను పెడతామని అంటే ఏ విధంగా సరిపోతుంది ? రైతులకు 3 శాతానికే వడ్డీకి ఇస్తామని అన్నారు . వారికోసం ఈ బడ్జెట్‌లో ఎంత డబ్బు కేటాయించారు ? వీళ్లు రైతులను ఈ విధంగా మోసం చేశారు . దీనిని విశదీకరించాలని రోశయ్యగారిని కోరుతున్నాను . మారిటోరియం అన్నారు . అది రైతు పాలిట ఉరి అయింది . రాష్ట్రంలో ఎక్కడా అప్పు దొరకని పరిస్థితి క్రియేట్ చేశారు . అదేవిధంగా బిందుసేద్యం . ఎన్నికల ముందు మేము 50 శాతం ఇస్తామని అంటే మేము 90 శాతం ఇస్తామని అన్నారు . ఎక్కడ పోయింది . ఎంత డబ్బు ఖర్చు చేశారు ? ఖర్చు పెట్టినది ఎంత ? మీరు రిలీజ్ చేసినది ఎంత ? డబ్బు విడుదల చేయకుండానే లక్ష్యాలను సాధించాలని అధికారులను నిలదీసే పరిస్థితిలో ఈ ప్రభుత్వం ఉంది . దీనికి ఈ ఆర్థిక మంత్రిగారు ఏమన్నా సమాధానం చెబుతారా ? ఈ సంవత్సరం కూడా బిందుసేద్యం హుళక్కే . ధరలు పెరిగాయి . మొత్తం దీంట్లో అవినీతి మయం అయింది . రైతుల ఆత్మహత్య లు రాష్ట్రంలో ఏ విధంగా పెరిగిందో ఆ విషయం తరువాత ప్రస్తావిస్తాను .

ఇరిగేషన్ విషయానికి వస్తే అంచనాలు ఎట్లా తారుమారు అవుతున్నాయి ? నెట్టెంపాడు, బీమా, కోయిల్‌సాగర్, పోలవరం, ఫ్లడ్‌ఫ్లో కెనాల్ చూశాము . క్యాటగరీ 2 నుండి 1కి మార్చిన అంచనాలు చూశాము . రాష్ట్రంలో టెండర్ల విధానం ఒకటి వచ్చింది . ఈ టెండర్ల విధానంలో ఎన్ని అవకతవకలు జరిగాయి ? ఈ రోజు హైకోర్టు ప్రభుత్వాన్ని స్పష్టంగా తప్పు పట్టింది . మొట్టికాయ వేసింది . ప్రభుత్వం తీసుకున్న నిర్ణయాలను అడ్డంగా కొట్టివేసింది . మీరు, మీ మంత్రివర్గ సభ్యులు సాంకేతిక కారణంతో హైకోర్టు రాష్ట్ర హైకోర్టు చిన్నగా తప్పు పట్టింది అని ప్రచారం చేసుకున్నారు . కంట్రాక్టర్లు హైకోర్టు తీర్పుపై రెవ్యూ పిటీషన్ వేశారు . వేసే అవకాశం మీరే ఇచ్చారు . మధ్యంతరం ఉత్తర్వులు అమలుచేయకుండా రాష్ట్ర ఖజానాకు తూట్లు పొడిచింది ఎవరు ? కనీసం ఆ రెవ్యూ పిటీషన్‌పై ఎడ్వకేట్ జనరల్ ప్రతివాదన వినిపించలేదు . కంట్రాక్టర్లకు అనుకూలంగా తీర్పు వచ్చింది . స్వీట్లు పంచుకుని, చంకలు చరుచుకున్నారు . ఈ ప్రభుత్వం టెండర్ల వ్యవస్థను భ్రష్టు పట్టించింది . ప్రజా ప్రయోజనాల వ్యాజ్యంలో హైకోర్టు ధర్మాసనం ఇచ్చిన తీర్పు త్రికరణ శుద్ధిగా మొదటి క్యాటగరీ పనులు అమలుచేసి ఉంటే అవినీతి ప్రణాళికకు బ్రేక్ పడి ఉండేది . కోర్టు తీర్పులో లేని రింగ్ కాని రెండవ క్యాటగరీ పనులను రద్దు చేశారు . ఇది ఏమి వింత అధ్యక్షా ? మొదటి క్యాటగరీకి 5 శాతం ఎక్సెస్, రెండవ క్యాటగరీలో 20 నుండి 21 లెస్ వస్తే లెస్ వచ్చినదానిని క్యాన్సిల్ చేసి, ఎక్సెస్ వచ్చినదానిని కొనసాగించి, కంట్రాక్టరుకు మేలుచేశారు.. ఇది ప్రజల ప్రభుత్వమా ? ఏ ప్రభుత్వం, ఈ ప్రభుత్వం ఇంటరెస్ట్ ఏమిటో తెలియజేయాలని పెద్దలు రోశయ్యగారికి మనవిచేస్తున్నాను . చాలా ప్రాజెక్టులకు నీటి లభ్యత, సాంకేతిక పరమైన ఇతర అంశాలు వచ్చి కేంద్ర జలసంఘం నుండి అనుమతి లేదు . పర్యావరణ మంత్రిత్వ శాఖ నుండి క్లియరెన్స్ లేదు . ఆర్థికపరమైన అంశాలకు ప్రణాళిక సంఘం నుండి గ్రీన్‌సిగ్నల్ లేదు . ఈ విధంగా రకరకాల దశలలో ఉన్న ఈ ప్రాజెక్టులకు ఏ విధంగా ఫైనాన్షియల్ క్లియరెన్స్ ఇస్తారో తెలియజేయవలసిందిగా కోరుతున్నాను . ఇంకొక విషయం మీ దృష్టికి తెస్తున్నాను . ఇక్కడే ముఖ్యమంత్రిగారు ఉన్నారు . వారికి నేను మనవి చేసేది ఏమిటంటే 43 భారీ మధ్య తరహా ప్రాజెక్టులకు రు 46 వేల కోట్లు అన్నారు . కల్వకుర్తికి రు . 15 వందల కోట్ల నుండి రు . 3 వేల కోట్లకు పోయింది . అట్లా కూడా రు . 46 వేల కోట్లే ఉంది . ఈ ప్రాజెక్టుల అంచనా ఎంత ? ఈ రు 46 ఫిగర్ ఎట్లా అంటున్నారు ? 26 ప్రాజెక్టులు న్నారు, 4 అన్నారు, అది 43కు వచ్చింది . మొత్తం మీ అంచనా విలువ ఎంత ? ఫ్లడ్ ఫ్లో కెనాల్‌కు 70 వ కిలోమీటరు నుండి 122 వరకు క్యాటగరీ 2 గా 7 ప్యాకేజ్‌లు పిలిచారు . వీటి అంచనా రు . 500 కోట్లు . వీటికి గాను టెండర్లు పిలిస్తే క్యాటగరీ 2 లో రు . 350 కోట్లు 30 శాతం తక్కువ వచ్చింది . ఈ ప్రభుత్వానికి ఏమయింది ? 30 శాతం లెస్ వచ్చినదానిని క్యాన్సిల్ చేసి 70 వ కిలోమీటరు నుండి 122 వరకు ఉన్న 7 ప్యాకేజ్‌లలో మూడింటిని క్యాటగరీ 1 క్రింద మార్చారు . అంచనాలు పెంచారు . రు . 500 నుండి రు . 632 కోట్లు చేశారు . క్యాటగరీ 1 టెండర్లు పిలిచారు అధ్యక్షా .

సా.5.50

శ్రీ పట్టి వసంతకుమార్ (ఉంగుటూరు) ః అధ్యక్షా, వారు ఆర్థిక శాఖా మంత్రిగా వున్నపుడు మందులు రాకుండా, ఎక్విప్‌మెంట్ రాకుండా బిల్స్ పే చేసిన విషయాన్ని ఈ సభ గమనించింది, ఆ విషయం ఈ రాష్ట్రానికీ, మొత్తం ప్రపంచానికీ కూడా తెలుసు. అటువంటి వారు కూడా నీతులు మాట్లాడుతుంటే ఎట్లా ? దయచేసి ఆ విషయాన్ని గమనించమని కోరుతున్నాను.

డా. ఎన్. జనార్ధన రెడ్డి (నాగర్‌కర్నూల్)ః అధ్యక్షా, ప్రభుత్వం వారిది వుంది. ముఖ్యమంత్రి వై.ఎస్.రాజశేఖర రెడ్డి గారే, నా మీద చాలా ప్రేమ వున్న వారే. ఇక్కడ రోశయ్య గారికి కూడా నా మీద చాలా ఎక్కువగా ప్రేమ వుంది. అన్ని ఫైల్స్‌నూ మీ దగ్గర పెట్టమనండి, చూడండి. జనార్ధనరెడ్డి ఎన్నడూ పొరపాటు చేయలేదు, నీతి కోసం బ్రతికాడు కాని ఈనాడు వీళ్లలాగ నికృష్టంగా బ్రతకలేదని మీకు మనవి చేసుకుంటున్నాను. అధ్యక్షా, నేను కేవలం 2 గంటలు మాత్రమే మాట్లాడతాను. ఈ ఇంటరప్షన్స్ అన్నిటినీ నాకు కేటాయించిన టైమ్‌లోంచి తీసివేయాలి. ఆ అవకాశం కల్పించమని కోరుతున్నాను.

చైర్మన్ ః మీకు కేటాయించిన టైమ్ 30 నిమిషాలే.

శ్రీ పొన్నాల లక్ష్మయ్య ః అధ్యక్షా, గౌరవ జనార్ధన రెడ్డిగారు మళ్లీ అవే విషయాలను చెబుతున్నారు. ఈ హౌజ్‌లో గతంలో ఏవైతే మాట్లాడారో, అవే విషయాలను మళ్లీ రెపీట్ చేస్తున్నారు. దానికి నా రిప్లయ్‌లో చాలా స్పష్టంగా ఐటెమ్ బై ఐటెమ్ క్లారిఫికేషన్ ఇచ్చాను. చెప్పిందే మళ్లీ చెబుతూ, ప్రజలకు మేము ఏదో తప్పు చేసామని, మోసం చేసామని ప్రచారం చేస్తున్నారు కాని అవి వాస్తవాలు కాదు. ఈ హౌజ్‌లోనూ, బయట పత్రికా విలేకరుల సమావేశంలోనూ నేను ప్రతి ఐటమ్‌నూ నేను క్లారిఫై చేసాను. కాని బడ్జెట్ సమావేశంలో మళ్లీ అదేదో బడ్జెట్ గురించి మాట్లాడుతున్నట్లు ప్రజలకు తప్పుడు సమాచారం ఇచ్చే పనిలో ప్రచారం చేసే ప్రక్రియ కాని మరొకటి కాదని నేను మనవి చెస్తున్నాను.

డా. ఎన్. జనార్ధన రెడ్డి ః అధ్యక్షా, మీమీదైనా వారికి నమ్మకం వుంటే అన్ని ఫైల్స్‌నూ తీసుకొచ్చి మీ ముందర పెట్టమన్నాము. వీరు మారనంత వరకూ, ఈ అవినీతి ఆగనంత వరకూ ఈ అసెంబ్లీలో ఈ అంశాన్ని ఖచ్చితంగా మేము లేవనెత్తుతూనే వుంటాము. నేను సూటిగా అడుగుతున్నాను. 70వ కి.మీ. నుంచి 122వ కి.మీ. వరకూ క్యాటగిరీ-2లో పిలిచినపుడు రు.500 కోట్లు వున్న అంచనా ఈ రోజు రు.632 కోట్లు ఎట్లా అయింది ? ఆ రోజు రు.350 కోట్లకు టెండర్లు వేస్తే అది తరువాత రు.629 కోట్లు ఎట్లా అయింది ? ఈ రోజు 279 కోట్ల మేరకు నష్టం జరిగింది కదా ? అది ఎక్కడ నుంచి తెస్తారు ? మీ కమీషన్ల నుంచి తెచ్చి ఇస్తారా అని అడుగుతున్నాను. ఇది ఎవడబ్బ సొమ్ము ?

దయచెసి నన్ను రెచ్చగొట్టవద్దని లక్ష్మయ్య గారినీ, గౌరవ సభ్యులందరినీ వేడుకుంటున్నాను. ముఖ్యమంత్రి గారిని దయచేసి నవ్వ వద్దని కూడా వేడుకుంటున్నాను. రోశయ్య గారిని ప్రశాంతంగా వినమని కోరుకుంటున్నాను. నేను ఈవాళ ఉదయం నుంచీ మీకు కనిపించలేదు. నేను ధ్యానంలో వున్నాను. నేను ఈ రోజు నుంచీ మారాలని అనుకున్నాను. ఎవర్నీ ఒక్క మాట కూడా అనకూడదని అనుకున్నాను. నన్ను రెచ్చగొట్టే మాటలు మాట్లాడవద్దని కిరణ్‌కుమార్ రెడ్డి గారికి కూడా విజ్ఞప్తి చేస్తున్నాను.

శ్రీ ఎన్.కిరణ్‌కుమార్ రెడ్డి ః ఇది మంచి భాష కాదు, I request the Hon'ble Member to withdraw it. Otherwise, remove it from the records.

డా. ఎన్. జనార్ధన రెడ్డి ః అధ్యక్షా, నేను మాట్లాడితేనేమో అన్నిటినీ తీసెయ్యమంటారు. అవతల వారు ఎంత అన్‌పార్లమెంటరీగా మాట్లాడినా అవన్నీ రికార్డులలోకి పోతాయి. ఇదేమి అదృష్టమో నాది, నాలుగు సార్లు

శాసన సభ్యుడిగా వున్నాను కాని ఎప్పుడూ ఇటువంటి పరిస్థితి రాలేదు. అయ్యా కిరణ్‌కుమార్ రెడ్డి గారూ, మీ వారు మాట్లాడినపుడు కూడా ఇవే సలహాలూ, సూచనలూ ఇవ్వండి, మేము చాలా సంతోషపడతాము.

( ట్రెజరీ బెంచెస్ వైపు నుంచి 'బియ్యం, బియ్యం' అని బిగ్గరగా వినవచ్చింది )

బియ్యమా ? ఆ విషయం గురించి కూడా సమాచారం తీసుకొచ్చాను, అది కూడా ముఖ్యమంత్రి గారికి పంపిస్తాను. దాని మీద కూడా విచారణ చేయాలి. మీరు తొందర పడకండి, నేను అన్నిటికీ సిద్ధంగా వున్నాను. అధ్యక్షా, ఈ రోజు పత్రికలన్నీ ఘోషిస్తున్నాయి. 'విచారణలో బయట పడిన నెట్టెంపాడు అక్రమాలు'. ఎంత క్లియర్‌గా వార్తలు వచ్చినా సరే, ఈ ప్రభుత్వానికి ఎప్పుడూ చలనం వుండదు. ప్రభుత్వంలో వున్న ఏ అధికారికీ నెట్టెంపాడులో వున్న అవినీతి కనిపించడం లేదు.

ఎంక్వైరీ చేసిన అధికారి రు.170 కోట్లు ఎక్సెస్ చూపారని చెప్పారు. నేను ఒక్కటే ముఖ్యమంత్రి గారికి సవినయంగా మనవి చేస్తున్నాను. పోలవరం విషయంలోనూ, ఫ్లడ్‌ఫ్లో కెనాల్ విషయంలోనూ అట్లానే వచ్చాయి. ఆ రెండింటి మీదా విచారణ చేయించండి. వాటిలో తప్పులు జరిగాయని తేలినపుడు ఈ రాష్ట్రంలో వున్న అన్ని ప్రాజక్ట్‌లూ .....

( అంతరాయం )

ఎందుకంటే, స్ట్రక్చర్లు ఎక్కడున్నాయి, ఎక్కడ కాల్వలు త్రవ్వాలి అనేవి ఊహించుకుని, ఊహాజనితంగా ఎస్టిమేట్లు వేసుకుని పనులు చేస్తున్నారంటే ఇది మన రాష్ట్రానికే చేటు. ఈ రోజు కాంట్రాక్టర్ల జేబులు నింపేటందుకు, రాజకీయంగా కొంత మంది బలమైన వ్యక్తుల జేబులు నింపేటందుకు ఇవి ఉపయోగపడతాయి కాని ప్రజల కోసం కాదని నేను సవినయంగా మనవి చేస్తున్నాను. ఈ అక్రమాలను అరికట్టినపుడు రోశయ్య గారు బడ్జెట్‌లో ఎక్కువ నిధులను కేటాయించవలసిన అవసరం లేదు, సక్రమమైన అంచనాలను వేయించండి, అప్పుడే న్యాయం జరుగుతుంది, ప్రజా ధనం వృధా కాకుండా వుంటుందని మనవి చేస్తున్నాను. ముఖ్యమంత్రి గారు నవ్వకుండా వుండాలని, నేను చెప్పే మంచి సూచన వినాలనీ నా కోరిక.

(గౌ. సభాపతి అధ్యక్ష స్థానంలో ఉన్నారు)

పోలవరం రైట్ కెనాల్ విషయంలోనూ అట్లానే జరిగింది, ఫ్లడ్ ఫ్లో కెనాల్ విషయంలోనూ నేను చెప్పాను. రు.270 కోట్లు ఎట్లా ఎక్సెస్ అయిందనేది గమనించమని కోరుతున్నాను. ఈ రోజు మీకు సభలో బలం వుండవచ్చు. కాని ప్రజలు మిమ్మల్ని గమనిస్తునారు, ఆ విషయాన్ని లక్ష్మయ్య గారు మరచిపోకూడదని నేను కోరుతున్నాను.

సర్, ఇక్కడ పెద్దలు ఎం.ఎస్.ఆర్. గారు లేరు. వారు నీరు లేని చోట్ల ప్రాజక్టులని అన్నారు. ఇంకొక మంత్రి గారు డబ్బులు ఎక్కడ నుంచి తెస్తారో మాకు తెలియదు, మా ముఖ్యమంత్రి గారినే అడగాలని అంటారు. వారి క్యాబినెట్ కొలీగ్‌లలో కూడా అనుమానాలు వుంటే ఎక్కడ నుంచి డబ్బులు వస్తాయి ? ఈ రోజు పెండింగ్ ప్రాజక్ట్‌ల విషయంలో ఎస్టిమేట్లు వేసేటందుకు కూడా అధికారులు రింగ్ అయ్యారని చెప్పిన తరువాత ఇంకా ఎందుకండీ ఈ మాటలు ?

పోలవరం రైట్ కెనాల్‌కూ, ఫ్లడ్ ఫ్లో కెనాల్‌కూ కూడా మీరు విచారణ జరిపించండి. ఎక్కడైనా ఏమైనా పొరపాట్లుంటే వాటిని సరిద్దుకుందాము, ఈ రాష్ట్ర ప్రజల, టాక్స్ పేయర్స్ ఇంటరెస్ట్ కాపాడదామని చెబుతున్నాను. అధ్యక్షా, ప్రాజక్ట్‌ల అనుమతుల కోసం మల్లు రవి గారిని అక్కడ వుంచారు. ఆయన డిసెంబరులో చెప్పారు. 2 నెలల్లో ప్రాజక్టులకు మొత్తం క్లియరెన్స్‌లు తీసుకు రాకపోతే నేను అక్కడ వుండనని అన్నారు. కాని ఈ రోజు ఆయన అక్కడనే వున్నారు. కాని ఒక్క ప్రాజక్ట్‌కూ అనుమతి రాలేదు. ఈ ప్రభుత్వం యొక్క వాటర్ మేనేజ్‌మెంట్ ఎట్లా వుందంటే, నీరు వుండీ చేలను ఎండబెట్టారు. ఈ రోజు నీరు వుండీ చేలను ఎండబెట్టిన ఘనత రాజశేఖర రెడ్డి గారి ప్రభుత్వానికే దక్కింది. వారి ఉసురు పోసుకోవద్దని, దాని మీద కొంచం దృష్టి సారించమని, కొంచం సమయాన్ని వెచ్చించమని, కంటిన్యువస్‌గా ఆ విషయాన్ని రెవ్యూ చేయమని కోరుతున్నాను. ఆ విధంగా ఆ పంటలను కాపాడాలని కోరుతున్నాను.

అదే విధంగా ఇప్పుడు కృష్ణా జలాలకు సంబంధించి కొత్త ట్రిబ్యునల్ వస్తోంది. 2000 సంవత్సరం నాటికి బచావత్ ట్రిబ్యునల్ టైమ్ అయిపోయింది. కర్ణాటక, మహారాష్ట్ర, ఆంధ్రప్రదేశ్ రాష్ట్రాలున్నాయి. మనం అన్ని అఫిడవిట్స్ ఫైల్ చేసాము. ట్రిబ్యునల్‌కు జడ్జిని కూడా నియమించారు అది ఫంక్షనింగ్ స్టార్ట్ అవుతోంది. ఈ తరుణంలో, మీ ప్రభుత్వానికి ఈ కృష్ణా నదీ జలాల వివాదం గురించి తెలుసో తెలియదో, ఆ ఆలోచన వుందో లేదో నాకు తెలియదు కాని, ట్రిబ్యునల్ వారు చాలా స్పష్టంగా చెప్పారు. గోదావరి నీరు ఒకవేళ మళ్లిస్తే, మొత్తం 80 టి.ఎం.సి.ల నీటిలో 45 : 35 రేషియోలో కర్ణాటకు, మహారాష్ట్రకు పోతుంది. ఇప్పటికీ పోలవరం వస్తుందో లేదో తెలియదుకాని, ఆర్డర్ వచ్చినపుడు 35 టి.ఎం.సి.లను ఇతర రాష్ట్రాలు వాడుకునే అవకాశం వుంటుంది. ఇప్పటికైనా, నీరు లేని ఈ పరిస్థితులలో కొంచం ఆలోచించమని కోరుతున్నాను. మనం నష్టపోకుండా చూడాలని కోరుతున్నాను.

సా.6.00

అంతేకాకుండా, దుమ్ముగూడెం గురించి చెప్పారు. 198 టియంసి ఏ విధంగా తీసుకువచ్చి నాగార్జునసాగర్ నుండి వేస్తారు.

శ్రీ పొన్నాల లక్ష్మయ్య: వారంతా అంటున్నారు. వారు అర్థం చేసుకున్నారా, లేదా తెలుసుకోవడానికి లేచాను. పోలవరం 80 టియంసి నీరు 45 టియంసి, 35 టియంసి నీరని చెప్పారు. పోలవరం మీద వారి స్టాండ్ ఏమిటని అడుగుతున్నాను. దీని గురించి ఏమి ఆలోచించి సలహా ఇస్తారో చెప్పమనండి.

మిస్టర్ స్పీకర్: ఒక అడ్వైజ్ ఇవ్వదలచాను. అన్ని సబ్జక్ట్స్ మీద టచ్ చేస్తూపోతే ఫైనాన్స్ మినిస్టర్ రిప్లయి చెబుతారు. వెంటనే డిమాండ్స్ వస్తాయి అప్పుడు మీరు మాట్లాడవచ్చు. మినిస్టర్‌వైజ్ రిప్లయి వస్తుంది.

డా. ఎన్. జనార్ధనరెడ్డి: లక్ష్మయ్యగారికి విజ్ఞప్తి చేస్తున్నాను. ఇటువంటి పరిస్థితులు ఉన్నప్పుడు అన్ని పార్టీల సలహాలు, అభిప్రాయాలు తెలుసుకోవాలి. పోలవరం ఖచ్చితంగా కావలసినదే. ఏ పార్టీ ఏమి చెబుతుందో వినవలసిన బాధ్యత ఉంది. మంచి సలహాలు తీసుకోవలసిన బాధ్యత ఉంది. ప్రభుత్వాన్ని దుమ్ముగూడెం గురించి ఆరోజు అడిగితే, ఫ్లడ్‌వాటర్ తీసుకుంటామన్నారు. ఎన్ని రోజు ఫ్లడ్ ఉంటుంది. 198 టియంసి

నాగార్జునసాగర్ నుండి లిఫ్ట్ చేయాలంటే అక్కడ ఇన్‌ఫ్రాస్ట్రక్చర్ ఏమిటి? ఏమి చేయగలుగుతారనేది సవివరంగా తెలియచేయవలసిన బాధ్యత ప్రభుత్వానికి ఉంది. ఒకవేళ ఆర్డర్ ఇస్తే, 90 టియంసి పోతుంది.

మిస్టర్ స్పీకర్ః ఫైనాన్స్ గురించి రోశయ్యగారు చెబుతారు. వాటర్ మీద అంటే డిమాండ్స్‌లో పోతుంది.

డా. ఎన్. జనార్ధనరెడ్డిః మంత్రులందరి కంబైన్డ్ రెస్పాన్సిబిలిటి. నేనూ మంత్రిగా 9 సంవత్సరాలు పని చేశాను. అందరు మంత్రులు ఇరిగేషన్ అంటే ఇరిటేట్ అవుతున్నారు. మంచిది కాదు. ఇక పవర్ గురించి మాట్లాడుతున్నాను.

మిస్టర్ స్పీకర్ః ఇరిగేషన్‌తో ఇరిటేట్ కావద్దు. ఎటర్నల్‌గా ఉండొద్దు. వేరే సబ్జక్ట్‌కి వెళ్లండి.

డా. ఎన్. జనార్ధనరెడ్డిః అధ్యక్షా, నేను ఈ రోజు మంచిగా ధ్యానం చేసి వచ్చాను. మీ అడ్వైజ్ వింటాను. కాబట్టి ఎక్కువ సమయం ఇవ్వాలి. వాస్తవంగానే మెడిటేషన్ చేసాను. ఎందుకంటే ఒక్కోసారి టెంపర్ లూజ్ అవుతున్నాను. అలా లూజ్ కాకూడదని ధ్యానం చేసాను. రోశయ్యగారు చెప్పారు. దాదాపు 194 మెగావాట్ల కెపాసిటి 2008 సంవత్సరానికి అదనంగా సమకూరుస్తామన్నారు. ఆర్.టి.పి.ఎస్ సెకండ్ స్టేజ్ ఏమోకానీ, వి.టి.పి.ఎస్., మేము లోన్ తయారుచేసినదే. ఆర్.టి.పి.ఎస్‌కి మైలవరం జలాశయం నీరు అడుగంటిన్నాయి. ఈ రోజు డెడ్ స్టోరేజ్ కూడా రెపు మార్చ్ వరకు వస్తాయి. ఈనాడు నీరు తెస్తామంటున్నారు. కాలువలు రెండు రోజులు తీసి, నీరు విడిచిపెట్టామంటారు. జాగ్రత్తఅని చెబుతున్నాను. రేపు మార్చ్‌లో ఆర్.టి.పి.ఎస్ మూత పడే పరిస్థితి వస్తే, దానికి బాధ్యత వారే వహించవలసి వస్తుంది. ఇక పి.పి.ఏల రెవ్యూ అన్నారు. పి.పి.ఏలు అంటే నాకేమీ తెలియదు. నేను మంత్రిగా ఉన్నా తెలుసుకోవడానికి ప్రయత్నం చేయలేదు. రాజశేఖరరెడ్డిగారు మాట్లాడుతూ ఉంటే, నేను కొంచెం తెలుసుకోవాలని కోరుకున్నాను. కొద్దిగా ప్రయత్నం చేసాను. ఇప్పుడు ఈ అసెంబ్లీలో వినపడడం లేదు, కనుమరుగయింది. ఎవరు, ఎవరిది మాట్లాడుకున్నా అయిపోయింది. ఉచిత విద్యుత్ గురించి ఆరోజు చెప్పాము. ప్రభుత్వం ఆలోచించి నిర్ణయాలు తీసుకోవాలని చెప్పాము. ఎంత పెద్దవారయినా, ఎంత చిన్నవారయినా ఎన్ని హార్స్‌పవర్లయినా ఇచ్చే ధర్మం మాదని ఆ రోజు మేము వేసిన రోడ్ల మీద బూట్లతో తిరిగుతూ చెప్పిన రాజశేఖరరెడ్డి ఎందుకు తూట్లు

( అంతరాయం )

పొడిచారు. మా ప్రభుత్వం వేసిన రోడ్ల మీద అని చెప్పాను అంతే. ఈ రోజు అక్రమ కనెక్షన్స్‌పేరుతో రైతుల కరెంట్ కనెక్షన్స్ తొలగిస్తే మేము తాండూరులో పరుగెత్తికెళ్లి చూసివచ్చాము. పాపం ఆ రైతు కరెంటు తీగనే పట్టుకొని చనిపోయారు. ఇది కొత్త రకమైన ఆత్మహత్య . సభ్య సమాజంలో అది సిగ్గులని అనిపించదా? ఈనాడు ఎస్.సి, ఎస్.టి కాలనీలలో వెళ్లి చూస్తే అక్కడంతా కరెంటు డిస్‌కనెక్ట్ చేశారు. కావాలంటే మంత్రిగారిని మా వెంట రమ్మనమనండి ఎస్.టి తండాలకు మొత్తం కరెంటు తీసారు. అదంతా అంధకారం చేశారు. ఈ లంబాడాల ఉసురు తగులుతుంది.

శ్రీ కె. రోశయ్యః జనార్ధనరెడ్డిగారు మాజీ మంత్రిగా ఇప్పుడు ప్రతిపక్షంలో ఉపనాయకులుగా ఉన్నారు. వారొకసారి వారి సోర్సెస్ ద్వారా తెలుసుకొని మాట్లాడితే బాగుంటుంది. అబెయన్స్‌లో పెట్టిన మాట వేరు.

మేము రద్దు చేశామని అనడం వేరు. ఇది ఒకటే కాదు. ప్రొఫెషనల్ టాక్స్ ఆన్ గవర్నమెంట్ ఎంప్లాయిస్ మేము రద్దు చేయలేదు. అబెయన్స్‌లో పెట్టారు. ఎస్.సి., ఎస్.టి కాలనీస్ కలెక్షన్స్ ఎన్నికలు దృష్టిలో పెట్టుకొని ప్రస్తుతం పోస్ట్‌పోన్ చేసి తరువాత చేద్దామనే ఉద్ధేశ్యంతో పోస్ట్‌పోన్ చేయడం జరిగింది. వారు రద్దు చేస్తే,దానికి కాంపెన్‌సేటరీగా బడ్జట్ నుండి డబ్బు ఇచ్చిన దాఖలాలు ఉంటే, ఒక్కసారి రామకృష్ణుడుగారికి జ్ఞప్తి చేసామని చెబుతున్నాను. రికార్డ్స్ స్ట్రైట్ చేద్దామని కూర్చున్నాము. కాబట్టి మా పైన ఆరోపణలు చేయడం, లేకపోతే మేము ఇక్కడ అధికారంలో ఉన్నామని ఇలా చేయాలని చేయడం మర్యాద కాదు. వాస్తవం ఉంటే చెప్పమనండి, లేకుంటే తెలుసుకొని చెప్పమనండి. వారు రద్దు చేయలేదు. అబెయన్స్‌లో పెట్టారు.

డా.ఎన్. జనార్ధనరెడ్డిః అబెయన్స్‌లో పెడుతున్నారు. కలెక్షన్స్ మాత్రం మొదలుపెట్టారు. ఒప్పుకుంటున్నారు. ఈ రోజు మా దగ్గర లట్టుపల్లి గ్రామంలో 8 తాండాలు ఉన్నాయి. గంగారం గ్రామంలో 10 తాండాలు ఉన్నాయి. మొత్తం కూడా రాత్రిపూట కరెంటు ఉండదు. గత ప్రభుత్వం1/2 ఉంటే ఈ ప్రభుత్వం 1/3 చేశారు. రాత్రి పూట ఒక్క విద్యార్థి కూడా చదువుకోరాదా? హాస్టల్స్‌కి కూడా కరెంటు తొలగించారు. బకాయిలు ఉన్నాయి. సోషల్ వెల్‌ఫేర్ మినిస్టర్ ఎవరో నాకు తెలియదు. బకాయిలన్నీ కూడా చెల్లించమని చెప్పమంటున్నాను.

( అంతరాయం )

హాస్టల్స్‌కి కరెంటు ఇబ్బంది లేకుండా తద్వారా విద్యార్థులకు ఇబ్బంది లేకుండా చూడమని తమ ద్వారా మనవి చేస్తున్నాను.

శ్రీ కె. రోశయ్యః అనేక మంది సూచనల మేరకు ఎస్.సి., ఎస్.టి కాలనీలలో ఉన్న బకాయి వసూలు చేసుకోమని ట్రాన్స్‌కోకి చెప్పి, వీరు అబెయన్స్‌లో పెట్టి తరువాత చేయండని వెళ్లిపోయారు. మేము వచ్చిన తరువాత చేయమని చెప్పాము. ఆ మాట వాస్తవం. ప్రజా అభిప్రాయాన్ని శాసనసభ్యుల అభిప్రాయాన్ని గమనంలోకి తీసుకొని ముఖ్యమంత్రిగారు ఆ వసూలు ఆపివేశారు. సర్‌ఛార్జ్ రద్దు చేయడం జరిగింది. 24 గంటల్లో వసూలు చేసుకోమన్నారు. కనెక్షన్స్ డిస్‌కనెక్ట్ చేశారు. తిరిగి మళ్లీ రీకనెక్షన్స్ ఇవ్వమని ప్రభుత్వం ఆదేశించింది.

శ్రీ ఎన్. చంద్రబాబునాయుడుః క్యాబినెట్ డిసీషన్‌ని కూడా వెరిఫై చేయమంటున్నాను. ఎస్.సి., ఎస్.టి సంబంధించి బకాయిలు రద్దు చేయాలని అప్పుడు డిసీషన్ తీసుకున్నాము. ప్రొసీజర్ వారికి తెలుసు. దానిని అబెయన్స్‌లో పెట్టి ట్రాన్స్‌కోని రెగ్యులేటరి కమీషన్‌కి అప్లై చేసి పర్మిషన్ తీసుకురండి, ఇది కమీషన్‌కి సబ్‌స్క్రైబ్ చేస్తామని క్లియర్‌గా డిసీషన్ తీసుకున్నాము. దాని మీద బకాయిలు వసూలు చేయకుండా అబెయన్స్‌లో పెట్టాము. రెవ్యూ చేసి చాలా క్లియర్‌గా డిసిషన్ తీసుకున్నాము. ఈ రోజు అందరం ఆలోచన చేయవలసి ఉంది. ముఖ్యంగా ఎస్.సి., ఎస్.టి, పేద వారు ఉన్నారు. కరువు 5 సంవత్సరాలు ఉంది. ఆ ఉద్ధేశ్యంతో నిర్ణయం తీసుకున్నాము. కావాలంటే వెరిఫై చేయమనండి. దాని మీద నిర్ణయం తీసుకుందామని కోరుతున్నాను.

శ్రీ కె. రోశయ్యః వారికి ధన్యవాదాలు, తప్పకుండా వెరిఫై చేస్తాను. ఈ మధ్య ఒక మాట అన్నారు. గవర్నమెంట్ ఎంప్లాయిస్ మీద ప్రొఫెషనల్ టాక్స్ రద్దు చేశామన్నారు. వీరు చెప్పిన మాట విని నా అపోహ అని,

తెలిసిన సమాచారం తప్పేమోనని, ఒకటికి నాలుగుసార్లు వెరిఫై చేశాను. వారు అబెయన్స్‌లో మాత్రమే పెట్టారు. అలాగే ఎస్.సి., ఎస్.టి., కాలనీస్ నుండి రావలసిన బకాయిల గురించి క్యాబినెట్ డిసీషన్ తీసుకుందని అన్నారు.

నేను తప్పకుండా వెరిఫై చేస్తాను. మరొకసారి తప్పక చూస్తాను. క్యాబినెట్ రెజల్యూషన్‌ని నేను చూడలేదు. నేను తప్పకుండా వెరిఫై చేస్తాను.
సా.6.10

డా. ఎన్.జనార్ధనరెడ్డి :- థాంక్యూ రోశయ్య గారు.

శ్రీ ఎన్.చంద్రబాబునాయుడు :- అధ్యక్షా, రోశయ్య గారు ప్రొఫెషనల్ ట్యాక్స్ విషయంలో వెరిఫై చేసుకోవాలి. ప్రొఫెషనల్ ట్యాక్స్ భారమౌతోంది, దయచేసి కన్సిడర్ చేయమని ఆ రోజు ఎన్.జి.ఓ. లు వచ్చి రెక్వెస్ట్ చేశారు. మేము అబేయన్స్‌లో పెట్టాము. ఈ రోజు వరకు అని డేట్ పెట్టలేదు. అలాగే సింగరేణీకాలియరీస్ వారు కూడా వచ్చి రెక్వెస్ట్ చేస్తే అబేయన్స్‌లో పెట్టాము. అలాగే, మీరు కూడా అబేయన్స్ కంటిన్యూ చేస్తే సరిపోతుంది. ఇప్పుడు కలెక్ట్ చేయవద్దని కోరుతున్నాను.

శ్రీ కె.రోశయ్య :- అధ్యక్షా, మీ సూచన బాగానే ఉంది. మీరు అబేయన్స్‌లో పెట్టినట్లు మీకు గుర్తుండి కూడా, మొన్న మాట్లాడుతూ మేము రద్దు చేశామని చెప్పారు. ఇది న్యాయమా, ధర్మమా? మీ స్థాయిలో ఉన్న వారు ఇలా చెప్పడం న్యాయమా? చెప్పండి.

శ్రీ వై. రామకృష్ణుడు :- అధ్యక్షా, తెలుగుదేశం ప్రభుత్వం ప్రొఫెషనల్ ట్యాక్స్‌కి సంబంధించిన అంశాన్ని అబెయన్స్‌లో పెట్టింది. ఇప్పుడు మీ అభిప్రాయం ఏమిటి? అబెయన్స్‌ని కంటిన్యూ చేస్తున్నారా? తీసేస్తున్నారా? చెప్పండి. ఇది వదిలిపెట్టి మాట్లాడితే ఎట్లా.?

డా.ఎన్. జనార్ధనరెడ్డి :- ఎస్.టి కాలనీల్లో గిరిజనులు ఉన్నారు. వారి కాలనీలు అంధకారంలో ఉన్నాయి. అక్కడ విద్యుత్ సరఫరాను పునరుద్ధరించాలి. తెలుగుదేశం ప్రభుత్వం ఇచ్చినా, మీరు ఇప్పుడు ఎందుకు ఇవ్వలేకపోతున్నారు మీరు వెంటనే ఆదేశాలు ఇవ్వండి. అక్కడ ఉన్న తండాలకు కరెంటు వచ్చే విధంగా మీరు చర్యలు గైకొనాలని కోరుతున్నాను.

ఒక బల్బ్ రూ.పది తో సరిపెట్టుకొన్నారు. అది ఓట్లు వేసిన వారి ఇష్టం. మీ ఇష్టం అని తెలియజేస్తున్నాను.

విద్య విషయానికి వస్తే, మేము ఖర్చు చేసిందంతా అన్ ప్రొడెక్టీవ్ అన్నారు. Education is development అని రోశయ్య గారు ఒప్పుకొన్నందుకు ధన్యవాదాలు. మేము ఎడ్యుకేషన్ పై ఖర్చు చేస్తే అన్ ప్రొడక్టీవ్ ఖర్చుగా అభివర్ణించారు. ఇరిగేషన్‌పై ప్రొడక్టీవ్ ఖర్చు అన్నారు. ఆ ఆలోచన ఇప్పటికైనా మార్చుకొన్నందుకు సంతోషంగా ఉంది. అధ్యక్షా, గతంలో మేము బర్రెలు కాచెటోణ్ణీ, గొర్రెలు కాచెటోణ్ణి తీసుకువచ్చి స్కూల్లో చేరిస్తే, వారు (పిల్లల తల్లిదండ్రులు) మా పిల్లలను పనిచేయనీయకుండా స్కూల్లో

పెడతారా అని ఆగ్రహించి ఓట్లు వేయలేదు. అయినా, మేము వదల్లేదు. స్కూల్లో వేశాము. మీరు కూడా వారిని స్కూల్లో పెట్టండి.

శ్రీ కె. రోశయ్య :- జనార్ధనరెడ్డి గారు, మీరు ఆ పిల్లలను పట్టించుకొని రాజకీయంగా నష్ట పోయారు. ఇప్పుడు మీరు వారిని అక్కడే గొర్రెలు కాచుకోమంటున్నారా? లేక వద్దని చెపుతున్నారా ?

శ్రీ నోముల నర్సింహయ్య:-అధ్యక్షా, జనార్ధనరెడ్డి గారు తెలంగాణా పటేల్ గారు. బర్రెలుకాచెట్టోణ్ణి, గొర్రెలుగాచెటోణ్ణి అనే పదాలు అన్నారు. ఆ పదాలను ఉపసంహరించండి.

డా. ఎన్.జనార్ధనరెడ్డి :- అధ్యక్షా, నన్ను మాట్లాడనీయకుండా అన్ని వైపుల నుండి అడ్డు పడుతున్నారు. ప్రాథమిక విద్య బాలల హక్కు. At least School Education వరకు చదువు చెప్పించే బాధ్యత ఈ ప్రభుత్వం తీసుకోవాలి. కానీ మీరు విడిచిపెట్టారు. బిల్డింగులకు బడ్జెటులో డబ్బు లేదు. కేంద్రం నుండి వచ్చే సొమ్ముని ఖర్చు చేస్తున్నారు. బాల కార్మికులను స్కూల్స్‌లో చేర్చాలని కోరుతున్నాను.

మీ సమస్యలు పరిష్కారం చేసుకోండి. 'రగిలిన జి.ఓ. రాజకీయం' అనాలోచితంగా జి.ఓ.33 ని జారీ చేసిన రాజ్యలక్ష్మిని ముఖ్యమంత్రి గారు మందలించారని వదంతులు. ఇది ఆనం బ్రదర్స్ కుట్ర అని నేదురుమల్లి వర్గీయుల ఆగ్రహం. అని పత్రికల్లో వార్తలు వచ్చాయి. మీ సమస్యలనే పరిష్కారం చేసుకోలేని పరిస్థితిలో ఉంటే, విద్యారంగంలో ఉన్న పరిస్థితులు, సమస్యలు ఎట్లా పరిష్కరిస్తారని నేను రాజ్యలక్ష్మి గార్ని అడుగుతున్నాను. మీరైనా దయతలచి అందరికీ చదువు చెప్పించండి. ఆ ఉపాధ్యాయుల ఇబ్బందులను తొలగించండి. వారిని కాన్ఫిడెన్స్‌లోకి తీసుకోండి. కౌన్సిలింగ్ చేయండి. గతంలో మా ప్రభుత్వం చేసిన మంచి విధానాలను మీరు కూడా చేయండి. మీకు చెడ్డగా అనిపిస్తే ఆలోచించండి. మీరు మంచి పనులు చేయండి.

శ్రీమతి ఎన్. రాజ్యలక్ష్మి :- అధ్యక్షా, గౌరవనీయులు జనార్ధనరెడ్డి గారు 9 నెలల ఈ ప్రభుత్వాన్ని విమర్శిస్తున్నారు. బాలలపై, ప్రాథమిక విద్యపై, పిల్లలను బడిలో చేర్పించడానికి గాను ఉపన్యాసాలు ఇస్తున్నారు. 9 సంవత్సరాలు వారు చేసిన పాపాల భారాన్ని మేము మోస్తున్నాము. ఈ రోజు ఏ ముడి విప్పినా అది పీట ముడే తప్ప సమాన్యంగా సమస్యలు పరిష్కరించే పరిస్థితుల్లో లేవు. నాకు వచ్చే ప్రశ్నల ద్వారా గత ప్రభుత్వం చేసిన పనులన గురించి ఇంకా, ఇంకా చెపుతాను.

డా. ఎన్.జనార్ధనరెడ్డి :- అధ్యక్షా, మంత్రిగార్ని స్టాటిస్టిక్స్ చూడమని చెపుతున్నాను. రాష్ట్రంలో, గత 35 సంవత్సరాల కాంగ్రెస్ పాలనలో ఏమి సాధించారు. మేము అధికారంలోకి వచ్చిన తరువాత 44 శాతం ఉండే దాన్ని 74 శాతానికి తీసుకువెళ్లాము. ఈ ఘనత శ్రీ చంద్రబాబునాయుడు గారికే దక్కుతుంది.

ఆరోగ్యం విషయానికి వస్తే, ముఖ్యమంత్రి గార్కి వైద్యా ఆరోగ్య శాఖకు ఒక ఫుల్‌ఫ్లెడ్జ్‌డ్ మంత్రిని నియమించమని గత శాసనసభలో చెప్పాను. కానీ పెట్టలేదు. అన్ని శాఖల భారంమోసే శక్తి రాజశేఖరరెడ్డి గార్కి లేదని నేను అనడం లేదు. ఈనాటి ముఖ్యమైన సమస్య హెచ్.ఐ.వి. ఎయిడ్స్. దీని విషయంలో ప్రత్యేకమైన శ్రద్ధ తీసుకోకపోతే రాష్ట్రం అధోగతి పాలౌతుంది. నేను ఉగాండా, అరబ్ దేశాలు తిరిగి వచ్చాను.

అక్కడ మిడిల్ ఏజ్డ్ పీపుల్ యొక్క ప్రొడక్టివ్ ఏజ్ గ్రోత్ నాశనమైపోయింది. చాలా మంది సభ్యులు ఇక్కడ మాట్లాడిన వారు 'ప్రో ఎక్స్‌ప్యాన్షన్' స్పీచెస్ ఇచ్చారు. ఒక్కటి కూడా ఉపయోగకరమైన స్పీచ్ లేదు.

(అంతరాయం)

నాకు మంత్రి పదవి అక్కర లేదు. మిత్రపక్షంగా మీరు ఉన్నారు. అవకాశం ఉంటే మీరు తీసుకోండి నర్సింహయ్యగారు.

శ్రీ నోముల నర్సింహయ్య :- అధ్యక్షా, ఈ రోజు నాగం జనార్ధనరెడ్డి గారు ఏ మాత్రం కోపం లేకుండా ఉన్నారు. మంచి మెడిటేషన్‌లో ఉన్నారు. రాజశేఖరరెడ్డి గారి మంత్రుల్లో డాక్టర్లు తక్కువగా ఉన్నారేమో. మేము ప్రధాన మంత్రి పదవి వస్తేనే వద్దన్నాము. ఈ వైద్య ఆరోగ్య శాఖ మాకెందుకు. డాక్టరుగా మీరు వెసలుబాటుగా ఉన్నారు. కాబట్టి మిమ్మల్ని తీసుకొమ్మని చెప్తుమంటున్నాము.

డా.ఎన్.జనార్ధనరెడ్డి :- గతంలో రెండు పర్యాయాలు, మూడున్నర సంవత్సరాల పాటు వైద్య ఆరోగ్య శాఖ మంత్రిగా చేశాను. కేంద్రంలో వారి పార్టీ ఏమి చెపుతోంది, రాష్ట్రంలో మీ పార్టీ ఏమిచెపుతోందో మొత్తం విశ్లేషించుకోవాలని మనవి చేస్తున్నాను.

**సా. 6.20**

ఇక్కడ మంత్రి లేడు, మంత్రులు లేరు. డాక్టర్లు లేరు. సిబ్బంది లేరు. క్లీన్లీనెస్ అసలే లేదు. యూజర్స్ చార్జీలని గురించి మేము ఆరోజు చెప్పాం ఉన్నవాళ్ల దగ్గరనుంచి డబ్బు తీసుకుని లేని వాళ్ల మీద ఖర్చు పెట్టమని చెప్పాము. జి.ఓను తీశాము. ఈ రోజు వారు ఏ ఆలోచనా లేకుండా దానిని తీసి వేశారు సార్. పేదల వద్ద నుంచి వసూలు చేయవద్దని అక్కడ ఉన్న అధికారులకు చెప్పాము. డాక్టర్లకు అధికారం ఇచ్చాము. దానిని తీసి వేసి మీరు డబ్బు ఇవ్వక పోతే ఎలాగండీ ? మీరు ఇచ్చిన ఈ రూ. 5 కోట్లు ముక్కులో నశ్యం వేసుకోవడానికి కూడా సరిపోవు. దయచేసి దీనిని మీరు పునఃపరిశీలించాలని, దీనిని పకడ్బందీగా నష్టం కలుగకుండా, పేదలకు ఇబ్బంది కలుగకుండా ఏదైనా ఒక విధానం చేయండి. లేదా మీరు బడ్జెటు ఇంక్రీజ్ చేసి ఇచ్చినా సరే, ఆ విధంగా చేసి మీరు బడ్జెటు ఇచ్చినా మాకేం ఇబ్బంది లేదు. మేము సంతోషంగా ఆహ్వానిస్తాం . ఒకసారి దానిని పరిశీలించాలని కోరుతున్నాను.

చిన్నపిల్లల గుండెల ఆపరేషన్స్ గురించి రూ. 8 కోట్లు ఇచ్చారు. ఇదే ముఖ్య మంత్రి గారు రెండు కోట్లరూపాయలను టీచింగ్ హాస్పటల్స్‌కు ఇస్తున్నామని చెప్పారు. రూ. 20 కోట్లు అని చెప్పారు. మరి రోశయ్యగారు ఆ ఫైల్ ఎక్కడ పెట్టుకుని కూర్చున్నారో తెలియదు. ఇంతవరకూ ఆ రెండు కోట్ల రూపాయలు రాలేదని వారు చెప్పారు. ఈ రోజు ఆపరేషన్స్ కోసం రూ. 8 కోట్లు ఇచ్చామని చెప్పారు. అది సరిపోదు. మేము కూడా ముఖ్యమంత్రి గారు ఈ చర్య చేపట్టడం పట్ల చాలా సంతోషించాము. మా టిడిఎల్పి కూడా ఈ పిల్లల ఆపరేషన్స్ కోసం అవసరం ఉంటుందని చెప్పి రూ. 5 లక్షల ను తీసుకుపోయి మా ముఖ్యమంత్రి గారి సహాయ నిధికి ఇచ్చాము. అందుచేత మీరు ఇంకా ఎక్కువ నిధులు ఇచ్చేందుకు పెద్ద గుండె చేసుకుని, నిధులు ఇచ్చి చిన్న గుండెలకు ఆపరేషన్స్ చేయించవలసిందిగా నేను సవినయంగా మనవి చేసుకుంటున్నాను. అదే విధంగా గతంలో మేము ఆపరేషన్స్ చేయించాము. ఎవరు మాట్లాడినా మేము ఏమీ చేయించలేదని అంటున్నారు. లేదు చేయించాము. కో కొల్లలు చేయించాము.

అధ్యక్షా, ఈ రోజు హెచ్ఐ వి గురించి మాట్లాడ దలచుకున్నాను . కొద్దిగా సమయం ఇవ్వండి. ప్రకాశం జిల్లాలో 4 పర్సెంట్, గుంటూరు లో 3.7 పర్సెంట్, ఈ స్టు గోదావరిలో 3 పర్సెంట్ , కరీం నగర్‌లో 3 పర్సెంట్, ఒక్క మెదక్, హైదరాబాద్, మహబూబ్ నగర్‌లలో బిలో వన్ పర్సెంట్ అధ్యక్షా . వరంగల్‌లో 2 పర్సెంట్ ప్లస్ ఉంది. దీని మీద I wholeheartedly thank the Hon'ble Chief Minister because he talked of creating a cell and that should be activated at the earliest. I also request that there must be a detailed discussion in this aspect. Sir, I want a detailed discussion with regard to HIV and AIDS also. వెంటనే దీని గురించి డిస్కషన్ జరగనీయండి. ప్రజలకు హెచ్ఐవి ఎయిడ్స్ గురించి వారు దాని బారిన పడకుండా ఏ విధంగా కాపాడుకోవాలో అన్న దానిపై చర్చ కూడా ఇక్కడ జరిగితే బాగుంటుంది. ఈ రోజు ఎస్ఎల్‌డి ఇది క్లినిక్స్‌లో కూడా ప్రివెంటివ్ మెజర్స్ ద్వారా అంటే మదర్ టు ఛైల్డ్, అంటే పేరెంట్స్ టు ఛైల్డ్ అనీ విస్తరింపజేయాల్సిందిగా కోరుతున్నాను. అధ్యక్షా. ఈ రోజు దీనిని పిల్లలకు, స్త్రీలకు తెలిసే విధంగా విస్తరింపజేయాల్సిందిగా కోరుతున్నాను . విసిటిసి లు గతంలో 93 ఉంటే ఇప్పుడు 12 ఎక్కువ చేశారు. ప్రతి కమ్యూనిటీ హెల్త్ సెంటర్‌లో విసిటిసి లను పెట్టమని వాలంటరీ కౌన్సిలింగ్ అండ్ టెస్టింగ్ సెంటర్ పెట్టమని నేను గవర్నమెంట్‌తో విజ్ఞప్తి చేస్తున్నాను.

అదే విధంగా హెచ్ఐవితో బాధపడుతున్న వారు, ఏ తప్పూ చేయని మహిళ భర్త ఎక్కడో తిరిగొచ్చి ఆ రోగాన్ని తనకు అంటగడితే డెలివరీ అప్పుడు టెస్ట్ చేసి అందులో హెచ్ఐవి పాజిటివ్ వస్తే ఆమెను డాక్టర్స్ బయటకు పంపిస్తున్నారు. We have to create them the necessary awareness. I am requesting through this august House to kindly provide them all necessary measures to treat these patients, to operate these patients and to perform surgeries on these patients. డాక్టర్స్‌కు కూడా కాంప్లెక్స్ క్రియేట్ చేయండి. డాక్టర్స్ అందరం కలిసి అప్పీలు చేసుకుందాం . దాని విషయంలో ప్రత్యేక శ్రద్ధ తీసుకోవాలని నేను మనవి చేస్తున్నాను. ప్రివెంటివ్ మెజర్స్ అధికంగా చేయాలి. విమెన్ స్కూల్స్‌లో, కాలేజీలలో ఈ చర్చ చేపట్టడం జరిగింది. విమెన్ స్కూల్సు ఉన్నాయి, యూత్ గ్రూప్స్, ఇండస్ట్రియల్ వర్కర్సు ఉన్నారు. ఎడోలసెన్స్ గరల్స్ ఉన్నారు. మైగ్రేటెడ్ పాపులేషన్ ఉంది. డ్రైవర్సు ఉన్నారు. వీళ్లల్లో బాగా అవగాహన పెంచేందుకు అన్ని చర్యలూ చేపడదామని మీకు మనవి చేసుకుంటున్నాను.

స్పోర్ట్సు గురించి. మంచి ప్రతిభ కనపరచిన వారికి పుల్లెల గోపీచంద్ గాని, కరణం మల్లీశ్వరి గాని, వారికి సత్కారం చేస్తే గత సంవత్సరం వారు ఈ పిల్లలతో పని ఏమిటి అన్నారు. ఆ రోజు ముఖ్యమంత్రి కంగ్రాట్యులేట్ చేస్తే తప్పు పట్టేరు. ఈ రోజు మంచిది అంటున్నారు. ఈ రోజు సానియా మీర్జా విషయంలో నేను మిమ్మల్ని అప్రీషియేట్ చేస్తున్నాను. కేవలం బడ్జెట్‌కే పరిమితం చేయకుండా మా ఎంఐఎం మిత్రుడు కోరినట్లు ఆమె యొక్క స్కిల్సు పెంచుకునేందుకు ఇక్కడ గాని, మరో దేశంలో గాని ఎంత డబ్బు అయినా ఖర్చు గానీ ప్రభుత్వ సహాయ సహకారాలు అందించి, మరింత ప్రోత్సాహం ఇవ్వవలసినదిగా సవినయంగా మనవి చేస్తున్నాను. క్రీడల కొరకు పెద్ద ఎత్తున 'శాప్' నిర్వహించారు. ఎంతో ప్రోత్సాహం ఇచ్చారు. ఇన్‌ఫ్రాస్ట్రక్చర్ ఇచ్చారు. డెవలప్ చేశాము. ఒక శాసన సభ్యుడు మాట్లాడుతూ ఒక నెల రోజులు ఆడించి, ఊరుకున్నారని న్యూస్ పేపర్లో వచ్చింది. వారికి కూడా తెలుసు. వాటిని నిరుపయోగంగా పెట్టకుండా ఇక్కడ ఉన్న యువతకు ఆ కోర్సు పై మంచి ప్రోత్సాహం ఇచ్చి, వారు మరింత రాణించే విధంగా ఇటువంటి పుల్లెల గోపీచంద్, సానియా మీర్జా, కరణం మల్లీశ్వరి వంటి ఎంతో మందిని క్రియేట్ చేయవలసిందిగా గవర్నమెంటుతో మనవి చేస్తున్నాను.

సోషల్ వెల్ఫేర్. చాలా మంది మాట్లాడేరు. మొత్తం మీద స్కాలర్‌షిప్పులు పంచేస్తే ఎలా అధ్యక్షా? పిల్లలు స్కాలరు షిప్పుకోసం పడిగాపులు పడే పరిస్థితి రాకూడదు. గత ప్రభుత్వం కొనసాగించిన విధానాన్ని మీరూ కొనసాగించి, వారికి స్కాలర్‌షిప్పులు ఇవ్వండి. హాస్టల్సులో కూడా మరింత మేలైన వసతులు కల్పించి, సరిగా మెయిన్‌టెయిన్ చేయాలని చెబుతున్నాను.

అదే విధంగా, మైనారిటీస్ విషయానికి వస్తే గతంలో మేము చేసిన కార్యక్రమాలు ...

## (ట్రెజరీ బెంచీల నుంచి అంతరాయం)

నేను మిమ్మల్ని ఎవర్నీ క్రిటిసైజ్ చేయడం లేదు. ఎందుకిలా చేస్తున్నారో ఆలోచించండి. ఈ రోజు చేతి వృత్తుల వారున్నారు. అక్కడ చేనేత కార్మికులు ఉన్నారు. ఆఖరుకి చనిపోయేటప్పుడు వారు మరణ వాంగ్మూలాన్ని రాసి, చని పోయే పరిస్థితి వచ్చింది. ఈ రాష్ట్రంలో వారిని ఆదుకోవలసిన బాధ్యత ప్రభుత్వానిది కాదా? గొర్రెలు కాసే వారు, వడ్రంగి, కంసాలి ఏ వృత్తుల వారైనా సరే గీత కార్మికులను కూడా కాపాడాలి. గీత కార్మికుల వారి కోసం ఒక జీవో ఇచ్చారు. దానిని ఉపసంహరించుకోవలసిందిగా కోరుతున్నాను. వారికి కష్టం కలిగించే పనులు చేయవద్దు. వృత్తులు కోల్పోయే పనులు చేయవద్దు. రైతులే ఆత్మహత్యల వైపు పోతున్నారంటే, ఇంకా ఇతర వృత్తుల వారిని కూడా ఆత్మహత్యలు చేసుకునే వైపు నెట్టవద్దు అని నమస్కరిస్తూ సవినయంగా మనవి చేస్తున్నాను.

మైనారిటీ వెల్ఫేర్. సార్. మీరు తలకాయ అలా ఊపకండి. దండం పెడతాను. మీరలా ఊపుతున్నారంటే నాకు అర్థమైంది . నాకు ఒక గంట టైము ఇవ్వండి. ఎన్నిసార్లు లేచి కూర్చున్నాను! ఈ రోజు సమయం ఇవ్వాలండి.

మైనారిటీ వెల్ఫేర్‌కు రూ.60 కోట్లు అని చెప్పేరు. మీరు రూ.6 కోట్లు కూడా ఖర్చు పెట్టలేదు. గత సంవత్సరం బడ్జెటులో ఎంత ఖర్చు పెట్టేరో చెప్పండి. రోశయ్య గారూ, నాకు భయం అవుతున్నది. నా చుట్టూ పండుకున్నట్టు మైనారిటీలను అందరినీ మీ చుట్టూ చేర్చుకుని ఓట్లు దండుకుని మీరు అధికారంలోకి వచ్చారు. వారిని విస్మరించారు. ఇదేమి న్యాయం? రోశయ్య గారు జీవో ఇచ్చినపుడు మేము చెప్పాము. మీకు చిత్తశుద్ధి వుంటే అటువంటి జీవోలు ఇవ్వరు. కోర్టు కొట్టేసే జీవోలు ఆలోచించకుండా అనాలోచితంగా ఇచ్చి వాటిని కోర్టు కొట్టేస్తే, ఈ ప్రభుత్వం నిస్సహాయ స్థితిలో ఉంది. బాగాలేదు.

ఎస్‌సి, ఎస్‌టి వర్గీకరణలో ప్రభుత్వం చొరవ తీసుకోవాలి. ఇక్కడ వాళ్ళు, ప్రభుత్వం వాళ్లు వారికి సరైన న్యాయం చేయాలని కోరుతున్నాను. గతంలో మనం యునానిమస్‌గా ఒక తీర్మానం పాస్ చేశాం. దానిని అమలు చేయాలి. ఏదో లోకల్ బాడీస్‌లో చేసినట్లు, ఇక్కడ చెప్పేది ఒకటి, అక్కడ చేసేది ఒకటి అయితే మంచిది కాదు.

ఇక హౌసింగ్ విషయంలో గతంలో మేము మొదలు పెట్టిన ఇళ్లు 2 లక్షల 20 వేలు పూర్తి చేశారు. ఒక్క హౌసు కూడా కొత్తగా కట్ట లేదు. ఇంత వరకూ శాంక్షను కూడా కాలేదు. రోశయ్య గారూ, తెలుసుకోండి.

మీరు బడ్జెటులో రూ.756 కోట్లు ఖర్చు అవుతుందని అంటున్నారు. అది ఎక్కడకు పోయిందో నాకు తెలియదు.

**(అంతరాయం)**

( ట్రెజరీ బెంచీల వైపు చూస్తూ ) మీ ఇంట్లో ఉన్నాయా? నీవు మైకు తీసుకుని మాట్లాడితే నేను చెబుతాను.

శ్రీ కె. రోశయ్య : జనార్ధన రెడ్డి గారూ, మీరు ఉదయం లేరు. ప్రిపరేషనులో ఉన్నారనుకుంటాను. మీ వెనక ఉన్న రామకృష్ణుడు గారు మాట్లాడుతూ 2 లక్షల 40 వేలు అన్నారు. నీవు 2 లక్షల 20 వేలు అంటున్నావు. ఉదయానికి ఇప్పటికి 20 వేలు తేడా వచ్చింది. ఇద్దరూ ఒకసారి రీ కన్సిడర్ చేసుకుని చెప్పండి.

డా. ఎన్. జనార్ధన రెడ్డి : నాకున్న సమాచారం ప్రకారం 2 లక్షల 20 వేలు వచ్చింది. వాళ్లు బడ్జెటులో చెప్పింది మీరు 2 లక్షల 20 వేలు అంటున్నారు. మరి ఈ 10 రోజులలో ఏమి చేశారో నాకు తెలియదు.

శ్రీ వై. రామకృష్ణుడు : అధ్యక్షా నేను చెప్పింది ఒకటి అయితే రోశయ్య గారు ఒకటి చెబుతున్నారు. నేను చెప్పింది 2.67 లక్షలు అనేటువంటిది మీరే చెప్పారు. ఇవి ఏమీ కొత్తవి కాదు. గవర్నర్ గారి అడ్రెస్‌లో 2.27 లక్షలు అని చెప్పారు. రెండింటికీ టాలీ కావడంలేదు. అయితే ఇప్పుడు బడ్జెట్ మీద ప్రసంగం అవుతుంది కాబట్టి నేను రోశయ్య గారు చెప్పింది రెఫర్ చేశాను. అయితే ఇవి కూడా గత ప్రభుత్వంలో మొదలు పెట్టి శాంక్షన్ ఇచ్చిన వాటినే మీరు చేస్తున్నారు తప్ప మీరు ఈ సంవత్సరం కొత్తగా చేయడం లేదని మా ఎలిగేషన్ .

సా.6.30

డా.ఎన్.జనార్ధన్‌రెడ్డి: అధ్యక్షా, మీరు ఇచ్చిన పేపర్ 227, 240 ఇచ్చినారు ఒకసారి చూడండి. ముఖ్యమంత్రిగారు 25 సంవత్సరాల నుంచి పోరాడుతున్నటువంటి ఆయన కలలు సఫలం అయినది. కాబట్టి ఒక ఇంద్ర భవనం కట్టారు. అక్కడ గతంలో ఇద్దరు మంత్రులు ఉన్నారు. ఇప్పుడు బిల్డింగ్స్ రెండింటిని కొట్టివేసినారు. దాదాపు 2, 3 కోట్ల విలువచేసే బిల్డింగ్సు పడగొట్టే అధికారం ఎవరు ఇచ్చారు వీళ్లకు. ఇవాళ సొంత బిల్డింగ్ కాకున్నా కేంద్రంలో మంత్రులు ఎట్లా వుంటారు? ఎవరు ఎం.పిగా వుంటే ఆయన మంత్రి అయితే ఆ బిల్డింగ్‌లోనే కంటిన్యూ అవుతారు. ఇంద్రభవన నిర్మాణానికి కాంట్రాక్టర్లు ఎవరు? 10 కోట్ల రూపాయలు అంటే 6 కోట్ల రూపాయలు అంటున్నారు ముఖ్యమంత్రిగారు. వాస్తవం ఏమిటో వెల్లడించమని రోశయ్యగారిని కోరుతున్నాను. ఎంత మీరు ఖర్చు పెట్టినారు, నిజంగా దాని మీద ఎంత అయినది. గతంలో ఎన్నికల ముందు బిటి రోడ్లు వేస్తే కొరుక్కుతింటారా అన్నారు, ఎవరన్నా బిటి రోడ్లు కొరుక్కు తింటారా? రోడ్ల మీద బడ్జెట్టు ఎట్లాగు తగ్గించివేశారు. వీళ్లు రోడ్లు వేయరు, ఏమి చేయరు? వీళ్లు సోషల్ వెల్ఫేర్, విద్యా, ఆరోగ్యం కోసం ఎంత ఖర్చు పెట్టారు?, మందుల కోసం ఖర్చు పెట్టింది ఎంత? ఇచ్చింది కేవలం 80 కోట్లు దానిలో ఖర్చు పెట్టింది 40 కోట్ల రూపాయలు, డాక్టర్సు ఎట్లా వైద్యం చేస్తారు అక్కడ చెప్పండి రోశయ్యగారు. ఎంత ఖర్చు పెట్టినారో హృదయ పూర్వకంగా చెప్పమని నేను విజ్ఞప్తి చేస్తున్నాను.

{Interruptions from Sri Kanna Lakshminarayana}

నేను ఆయన పేరు తీసుకోలేదు, శాఖ పేరు తీసుకోలేదు. నేను అగ్రికల్చర్ మంత్రిగారిని తప్పించి అన్ని మాట్లాడదామని అనుకున్నాను. ఎట్లా ఆయన వన్ టైమ్ సెటిల్‌మెంటు గురించి మాట్లాడుతారా ఇప్పుడు. నార్త్ సౌత్ కారిడార్ వున్నది. 4 లైన్సు వేయాలి కదా? అదిలాబాద్ నుంచి పాలమూరు, కర్నూలు, అనంతపూర్ దగ్గర మొత్తం బీద ప్రాంతం .గతంలో ప్రభుత్వం మొత్తం ఉన్నట్టి టెండర్లు పిలిచింది. ప్రీ క్వాలిఫికేషన్ టెండర్లు పిల్చినారు. కాని యుపిఎ గవర్నమెంటు రాగానే 50 నుంచి 60 శాతం బిఒటి క్రింద పిల్చినారు. నార్మ్స్ ప్రకారం 10 శాతం కంటే ఎక్కువ మించి బిఒటి పిల్చే అధికారం లేదు. ఈ పేదలు వుండే ప్రాంతంలో లోపల ఈ రోడ్డు మీద టోల్ ట్యాక్సి ఎవరు కట్టాలి? పేద వాళ్లు కట్టాలా? గతంలో కూడా మంత్రిగారికి చెప్పినాము. దీని మీద శ్రద్ధ తీసుకోండి, కేవలం తమిళనాడు కోసం మంత్రులు లేరు అక్కడ, డిఎంకె వాళ్లు భయపెట్టించి వాళ్లు చేసుకుంటే, మీకు బయపెట్టడం చేతకాదా? దయచేసి నేను మీతో విజ్ఞప్తి చేస్తున్నాను. బిఒటి వద్దు, మీరు కూడా ఖచ్చితంగా ఈ యొక్క రెగ్యులర్ ఫండ్సు నుంచి తీసుకురావలసిందిగా నేను కోరుతున్నాను. రోడ్సు మీద యాలకేషన్ పూర్తిగా తగ్గించారు. కడప జిల్లాలో వై.ఎస్. వివేకానందరెడ్డిగారు ఉన్న నిధుల నుంచి శాంక్షన్ ఇచ్చారు. దాంట్లో 30 శాతం క్యాష్ 70 శాతం బియ్యం, సి.సి. రోడ్డు వేస్తున్నారు. ఆ కాపి మీకు పంపిస్తున్నాను. కడప జిల్లాలో ఇచ్చినందుకు నన్ను బియ్యం రెడ్డి అనాలా, రాజశేఖరరెడ్డిగారిని బియ్యం రెడ్డి అనాలా ఇవ్వాళ.

(అంతరాయం)

MR. SPEAKER: You can send the papers to me. Please conclude now because it is almost one hour.

డా.ఎన్.జనార్దన్‌రెడ్డి: ప్రతిపక్షనాయకుడుగా మేము హరీ అంటే వాళ్లు తిరి అన్నారు. కాంగ్రెస్ శాసన సభ్యుల అందరి చేత నిరాహారదీక్ష చేయించినారు. కొందరు రాత్రిపూట ఫలహార బిక్ష చేశారు అనుకోండి. శ్రీరామ జపం చేసినట్టు పెంచిన విద్యుత్ చార్జీలు రోల్ బ్యాక్ అని గొంతెత్తి అర్చినారు. 9 మాసాలు అయినది తీసుకున్న చర్యలు ఏమిటి? పత్రికల్లో చూస్తా వుంటే రెగ్యులేటరీ కమీషన్ సిబ్బంది పెట్టినప్రతిపాదనలు అయితే నేమి ట్రాన్సుకో సబ్‌మిట్ చేసిన ఎఆర్ఆర్ పరిశీలిస్తే విద్యుత్‌చ్చక్తి చార్జీస్ పెరుగుతాయని అనుమానం కల్గుతుంది. 6 నెలల్లో 3 1/2లక్షల ఉద్యోగాలు ఇస్తామని అన్నారు కేవలం 2,500 ఉద్యోగాలు ఇచ్చినారు. 15 వేల మందిని తీసివేసినారు. ఈ యొక్క 9 నెలలు వాళ్లు చేసిన ఘనకార్యం మైనస్ 12,500 మంది నెట్ రిజల్టు రైతులు ఆత్మహత్యల గురించి 2,537 మంది రైతులు ఆత్మహత్యలు చేసుకున్నారు. వీవర్సు 245 మంది, ఎట్లా ఇంతమంది ఆత్మహత్యచేసుకుంటే ప్రభుత్వానికి చీమ కుట్టినట్లుగా లేదు. వీళ్ల ఇచ్చే డబ్బులు ఆపివేసింది. They want to discourage the people. అట్లాఅనుకోవడం లేదు. ఒకవేళ ఎవరన్నా నేను చచ్చిపోతే నా కుటుంబానికి మేలు జరుగుతుందని చెప్పి ఒకవేళ చచ్చిపోతే వీళ్ల పైసలు కోసం ఆత్మ ఘోషించదా? రోశయ్యగారు వెంటనే మీరుపైసలు ఇవ్వకపోతే వాళ్ల ఆత్మలు అన్ని దయ్యాలు అయి మిమ్ములను పట్టుకుంటాయి చూడండి. రైతుల ఆత్మహత్యలు గురించి ఆపే మార్గం చెప్పండి మానిసిక వైద్యులను కోరిన రఘువీరారెడ్డి. గతంలో నేను హెల్త్ మినిస్టర్‌గా ఉన్నప్పుడు ఎందుకు రైతులు ఆత్మహత్యలు చేసుకుంటున్నారు ఒక గ్రామంలోనే 4గురు ఆత్మహత్యలు చేసుకున్నారు. నేను అక్కడికి కౌన్సిలింగ్ కోసం సైక్రాటిస్టులను పంపిస్తే, నన్ను పిచ్చిపట్టిందా వీళ్లను ఎందుకు తోలిస్తున్నారని అన్న వీళ్లను, ఇవాళ సైక్రాటిస్టులను అడగమని చెబుతున్నాను. సైక్రాటిస్టును ప్రక్కన కూర్చోని పెట్టుకుని ఇవాళ ఈ మంత్రులు మాట్లాడిన అనేటటువంటివి మర్చిపోవద్దు, ఊరకే మీరు ఏదో ఒకటి మాట్లాడితే అది మీ నెత్తిన పడుతుంది. ఈ మేఘమధనం చూస్తే ఇవాళ ఇంద్రజిత్తుగారు లేరు, ఎక్కడికో వెళ్లిపోయినారు. మరి 70 కోట్లరూపాయలు పెదజల్లేందుకు

ప్రయత్నం డిఆర్‌డిఒ చెప్పినా రక్షణ శాఖ విమానాలు వద్దు, అగ్నియేవియేషనే ముద్దు, కురిసిన వర్షం, ఎంత అంచనాలు శాస్త్రీయ సమీక్ష లేకుండా కొనసాగింపు మేఘాలకోసం విమానం అయినది, ఫలాల్లో నీలాకాశం ఎక్కలేనంత సమన్వయ లోపంతో ప్లయింగ్ అవర్సు, వేశవి రాకముందే నీటి ఎద్దడి, మరి మదనం నీరు ఏమైనది. అవినీతి సహిత భారీ ప్రచారంలో మదించిన వారు, ఒక పేపరు రాసింది ఫలించింది శూన్యం, గడించింది మాత్రము ఘనం . మేఘమదనం అంతా రైతుల పొలాల్లో మాత్రం వర్షం కురవలేదు కాని నాయకుల ఇళ్ల లోపల కనక వర్షం కురిసింది. అది మంత్రి బయటపెట్టి తీరాలి దానికి బాధ్యత వాళ్ల ముఖ్యమంత్రిగారా?

శ్రీ కె. రోశయ్య: అధ్యక్షా, ఇవాళ మార్నింగ్ నుంచి వారు వర్కు చూసుకొన్నప్పటికి వారు కంట్రోల్ చేసుకొని చాలా బాగా మాట్లాడుతున్నారు. ఇప్పుడు ఒకటి రెండు ఇట్లా ఉన్నాయి. కాని ఇప్పుడు వచ్చేసరికి మరల ఉదయం నుంచి ఉన్న శాంతి అంతా పోయింది ఏమో పత్రికల్లో వార్తలు చదవడం మొదలు పెట్టారు. నేను ఒకటి అడుగుతున్నాను. జనార్ధనరెడ్డిగారు ఈ చర్చ ఫలప్రధంగాసాగాలని అనుకుంటున్నారా? లేదా? మీరు పత్రికల్లో వచ్చిన వార్త దానికి ఎవర్నీకోడ్ చేసి ఫలానా మనిషి చెప్పి రాలేదు.నేను ఒక వార్త చెబుతున్నాను. మీకు సమాధానంగా కోలా కృష్ణమోహన్ అనే అతను చంద్రబాబునాయుడుగారికి కో టి 10 లక్షల రూపాయలు ఇచ్చినారని తాను చెప్పినట్టుగా పత్రికల్లో వచ్చింది దానిని ఆదారం చేసుకొని నన్ను మాట్లాడమంటారా? మీరుచెప్పండి, ఎక్కడికి పోతాము పత్రికల్లో వస్తూనే వున్నాయి మీరు చెప్పిన వార్తకి ఆథర్ ఎవరు లేడు కాని పత్రికల్లోవచ్చింది వేరొక పేపర్లో నేరుగా వారిపైన చెప్పినట్లుగా వచ్చింది. దానిని ఆధారం చేసుకొని ఇక్కడ చర్చిద్దామని అంటారా ఆలోచించండి. మీరు చక్కగా మాట్లాడుతున్నారు.

డా.ఎన్.జనార్ధనరెడ్డి: అధ్యక్షా, ఒక చీటరు మాట్లాడిన మాటలు నమ్మి రోశయ్యగారు మాట్లాడడం శోభ తెస్తుందా? మా మీద నిందలు మోపడం, ఒక చీటరు, ఒక మోసగాడు, ఆయనతోపోల్చుకుంటారా? ఎట్లా సర్.

శ్రీ కె.రోశయ్య: అధ్యక్షా, నేను అతను మంచి వాడని సర్టిఫికెటు ఇవ్వడం లేదు. అతను దగ్గర చందా తీసుకొని తిప్పిపంపలేదు. మీరు అతని దగ్గర 10 లక్షల రూపాయలు తీసుకొని మొదట్లో మంచి వాడని అనుకున్నారు. బహుశ చీటర్ అని తెలుసుకొని కాబోలు 10 లక్షల రూపాయాలు వాపస్ చేశారు. అతను చెప్పిన మాట పత్రికల్లో వస్తే నేను ఏమి అన్నాను. దానిని ఆధారం చేసుకొని మాట్లాడమంటారా?
సా.6.40

ఆవిధంగా మాట్లాడటం సబబు కాదని నేను అనుకుంటున్నాను. మీరు పత్రికల్లో ఏదో వచ్చింది చెబుతున్నారు. దానికి ఎవరు ఆథర్? ఎవరు వ్రాశారు? అటువంటి వార్తలను తీసుకుంటే చర్చ ఎక్కడకుపోతుంది? అంతకంటే వేరే ఏమీ అనటంలేదు.

మిస్టర్ స్పీకర్: జనార్ధనరెడ్డిగారూ, బాగా మాట్లాడుతున్నారు. End it in a nice way. 5 నిమిషాల్లో కంప్లీట్‌చేయండి.

డా. ఎన్. జనార్ధనరెడ్డి: సర్, ఒక హాఫ్ యాన్ అవర్ కూడా ఇవ్వకపోతే ఎట్లా? నేను ఎక్కడ మాట్లాడాను, మొత్తం ఇంటరప్షన్సే వస్తున్నాయి. నేను మాట్లాడింది మొత్తం ఒక్కసారి చూడండి.

రోశయ్యగారిని ఒక్కటి అడుగుతున్నాను. ఈరోజు ఏదైనా మాట్లాడవచ్చునుగాని గతంలో చెన్నారెడ్డిగారు ఉన్నప్పుడు రాజశేఖరరెడ్డిగారిని మంత్రివర్గంలోనుండి తొలగించాలంటూ ఆయన కూడా వెళ్లిన సందర్భాలు ఉన్నాయి. అవన్నీ అవాస్తవాలా? అంటే పేపర్లో వ్రాసినవన్నీ అవాస్తవాలా?

శ్రీ కె. రోశయ్య: ప్రతిపక్ష నాయకులు కానీ లేక మీరు మాట్లాడేది కానీ నేను కాంట్రడిక్ట్ చేయలేదే. నేను ఒక్కటే అడుగుతున్నాను. మీరు ఈరోజు బడ్జెట్ స్పీచ్‌ని పత్రికల్లో వచ్చిన వార్తల ఆధారంగా మాట్లాడుతుంటే, జవాబుచెప్పేటప్పుడు నన్ను అలాంటి గాలివార్తలు కాదు, ఒక మనిషిని క్వోట్‌చేసి వచ్చిన వార్తను ఉటంకిస్తూ మాట్లాడమంటారా? ఇది ఒక్కటే నా ప్రశ్న.

డా. ఎన్. జనార్దనరెడ్డి: రోశయ్యగారికి చాలా ధన్యవాదాలు. మీలో ఒకవేళ చిత్తశుద్ధి ఉంటే నేను నిరూపిస్తాను. పేపర్స్ అన్నీ తెచ్చి మీ ముందు ఉంచమనండి. దాంట్లో అవినీతి ఉందని మేము నిరూపిస్తామని సవినయంగా మనవిచేస్తున్నాను. ఈరోజు రూ.100 కోట్లు ఇస్తారు, రూ.200 కోట్లు ఇస్తారు. రైతులకు గిట్టుబాటుధర విషయానికొస్తే ఈరోజు మీరు మిర్చీకి అంటుపెడుతున్నారు, ప్రత్తికి అంటుపెడుతున్నారు. ఆఖరకు రైతులు వారిని వారే అంటుపెట్టుకునే పరిస్థితి వచ్చింది. నిన్న బి.ఎ.సి. మీటింగ్‌లో మీ సమక్షంలోనే రఘువీరారెడ్డిగారు చెబుతున్నారు. ఎల్లుండి తనన ముఖ్యమంత్రిగారు ఢిల్లీకి పొమ్మన్నారని చెబుతున్నారు. రైతులు మొత్తం అమ్ముకున్నాక, మొత్తం ప్రత్తి మరియు పొగాకులు మిడిల్‌మెన్‌కుపోయాక అప్పుడు వెళ్లి మీరు పెంచండి. అప్పుడు రైతులకు బాగా లాభం జరుగుతుంది, మిడిల్‌మెన్ మంచిగా లాభపడతారు. కర్రపెండలం విషయం ఈరోజు ఏమైందని అడుగుతున్నాను. కర్రపెండలానికి కూడా చాలా ఇబ్బందిపడే పరిస్థితి వచ్చింది.

వృద్ధుల పెన్షన్స్ విషయానికొస్తే రూ.25 పెంచారు. ఎంత పెంచారు అనేదాని జోలికి నేను పోదలచుకోలేదు. సర్, వీరు ఏమి చెప్పారు? మనిఆర్డర్స్‌ద్వారా పంపిస్తామని చెప్పారు. పాపం, వృద్ధులేమో రోజూ పోస్టాఫీసువద్దకు వెళ్లి మనిఆర్డర్స్ కోసం కూర్చుంటున్నారు. ఇదెట్లా సర్? ఇరవై లక్షలమందిది ఉన్నది. కరువులో కూడా మీరు పెన్షన్స్ సరిగా ఇవ్వలేదు. ఈనాడు కరువును దృష్టిలో పెట్టుకుని మీరు మరింతగా పెంచవలసిన అవసరం ఉన్నది. 10 కిలోల బియ్యమైనా పెంచాలి.

ఈనాడు పనిచేసే శక్తి ఉన్నవారంతా వలసలు వెళ్లిపోయారు. వారు మన రాష్ట్రంలో కూడా లేరు. బాంబే, మహారాష్ట్రవంటి అన్ని ప్రాంతాలకు వెళ్లిపోయారు. ఈనాడు ప్రాజెక్టులు కడుతున్నామని అంటున్నారు. కాని వలసలు ఎక్కడా ఆగటంలేదు. అంటే, వీరి మీద నమ్మకంలేక జనం అంతా వెళ్లిపోతున్నారా? అందుకోసం దయచేసి సంఖ్య పెంచమని కోరుతున్నాను.

మహిళల విషయానికొస్తే వారికి లేఖలు వ్రాసేదానికోసం అల్లాడారు. మహిళలకు ఎన్నో లేఖలు వ్రాశారు. వంటగ్యాస్‌మీద వంద రూపాయల సబ్సిడి ఇస్తామని అన్నారు. అధికారం వచ్చిన తరువాత రూ.45 పెంచారు. ఇంకా దానిపైన టాక్స్‌కూడా పెంచారు. వీరి చేతుల్లో ఉన్నది ఎందుకు తగ్గించరు సర్? ఈ రోజు మహిళలు గ్యాస్ సిలిండర్స్ అన్నీ అటక ఎక్కించారు. మహిళలు వాటిని వాడే పరిస్థితిలో లేరు. తెలుగుదేశానికి ఓట్లువేస్తే పెట్రోల్‌ధర, డీజిల్‌ధర పెరుగుతుందని అన్నారు. మీరు ఓట్లు దండుకుని ఏమిచేశారో చెప్పవలసిన అవసరం ఉన్నది. ఈరోజు కూడా 50 పైసల సెస్సు పెంచారు. దానికి ఏమంటారని నేను రోశయ్యగారిని నేను మనవిచేసుకుంటున్నాను. మద్యం విషయంలో మాత్రం ఊరూరా బార్లు తెరిపించి మహిళలతోనే అప్లికేషన్స్

పెట్టించేకాడికి వచ్చారు. ఇది ఎంత ఘోరం, ఎంత విడ్డూరం. ఈ విషయంలో కోర్టులు వాట్లు పెట్టిన విషయం మరపోవద్దని మనవిచేస్తున్నాను.

ఆరోజు మా నాయకుని ప్రపంచబ్యాంక్ జీత`గాడని అన్నారు. ఆంధ్రప్రదేశ్ అప్పుల ఊబిలో కూరుకుపోయిందని ఆనాడు అన్నారు. రాష్ట్రం తరపున ఇప్పుడు మీరు కూడా ఋణం తీసుకుంటున్నారు. రాష్ట్రాన్ని ఎక్కడకు తీసుకుపోతున్నారు. వరల్డ్‌బ్యాంక్ ఏషియన్ డైరెక్టర్ వస్తే ఇంటికి తీసుకెళ్లి టిఫిన్ పెట్టాడు. ఈయన ఎవరికి ఆవిధంగా చేశారు సర్? ఈయనను అయితే మేము ఏమీ అనము సర్. ఎందుకంటే నేను అంతటి స్థాయికి దిగజారదలచుకోలేదు. ఎందుకు ప్రపంచబ్యాంక్‌మీద ఈరోజు ప్రేమ పొంగుకువచ్చిందో తెలియటంలేదు.

గోల్ఫ్ ప్రాజెక్ట్, గన్నవరం పోర్ట్ అన్నారు. రాజగారు తలచినారు సర్. గన్నవరం పోర్ట్ పోయింది, రహేజా ప్రాజెక్ట్స్ కూడా పోయాయి. వారు వచ్చి బాంబేలో కలిసినారని చెప్పాము. వారిని వ్యతిరేకించారు. వారిపై ఆనాడు ఆరోపణలు చేశారు. ఇప్పుడు మీరు ఎట్లా ఇస్తున్నారు? మీరెట్లా ఇసున్నారో చెప్పండి. ముఖ్యమంత్రిగారూ, ఈ సభలో మీరు ప్రస్తావించింది ఒక్కసారి చదువుకోండి. గతంలో మీరు ఇక్కడ కూర్చుని ఏమేమి మాట్లాడారో, ఆ కాపీలను మీరైనా పంపించండి, కొంచెం మాకు ఆ సహాయం చెయ్యండి. వారు దానికి ఏమి సమాధానం ఇస్తారో చూద్దాం.

ఈరోజు వోక్స్‌వ్యాగన్, ఇంటర్నేషనల్ ఎయిర్‌పోర్ట్‌లగురించి మాట్లాడుతున్నారు. ఇప్పుడు ఈ ప్రభుత్వం చేస్తున్నది ఏమీలేదు. కట్టిన ఇళ్లకు, పెట్టిన పొయ్యిలకు ఇనాగురేషన్ చేస్తున్నారు. గతంలో నల్గొండకు పోయారు. నేను ఫ్లోరైడ్ పీడితప్రాంతాలకు రూ.400 కోట్లు ఇస్తున్నానని అన్నారు. ఒక్క రూపాయి కూడా ఇవ్వలేదు. నేను పంచాయితీరాజ్‌శాఖామంత్రిగా ఉండగా రూ.95 కోట్లు ఇవ్వటంవలన గ్రామాలకు నీరుపోతే ఆ స్కీమ్ కంప్లీట్‌చేసి దానిని ఇనాగురేట్‌చేస్తూ గత ప్రభుత్వం ఏమిచేసింది, ఏమిచేసింది గత ప్రభుత్వం అని ఉపన్యాసాలు ఇస్తున్నారు. ఈరోజు నల్గొండ టౌన్‌కు నీరు ఎవరు తెచ్చారు? ఆరోజు ఎవరు నాబార్డ్‌నుండి నిధులు తెచ్చారు? మా ప్రభుత్వం, చంద్రబాబునాయుడుగారి ప్రభుత్వం ఆనాడు తెచ్చిందని మనవిచేస్తున్నాను. ఈరోజు సుంకేశులవద్దకుపోయి దానిని ఇనాగురేట్‌చేసి గత ప్రభుత్వం రైతులకు ఏమిచేసిందని అంటున్నారు. ఇట్లా చెప్పుకుంటూ పోతుంటే ఎన్నో ఉన్నాయి. మీరేమో టైమ్ లేదంటున్నారు. నాకు ఒక రోజు టైమ్ ఇవ్వండి సర్. వీరి కథ మొత్తం చెబుతాను.

ఇక వారి పరిపాలన విషయానికి వస్తాను. మన రాజశేఖరరెడ్డిగారు శాసనసభ్యులుగా, పార్లమెంట్ సభ్యులుగా ఉన్నప్పుడు ఒకేదానిపై 4, 5 ఉత్తరాలు వ్రాసే అలవాటు ఉన్నది. ఇప్పుడు వీరు చేసిన ఐ.ఎ.ఎస్., ఐ.పి.ఎస్. అధికారుల బదిలీల విషయాన్ని పరిశీలిస్తే ఆ విషయం నిజమే అనిపిస్తుంది. ఐ.ఎ.ఎస్.-189, ఐ.పి.ఎస్.-161, ఇక మీ మంత్రుల విషయానికి వస్తే చెప్పనవసరమే లేదు. గతంలో ట్రాన్స్‌ఫర్స్ అప్పుడు ఇసుకవేస్తే రాలనంత జనం ఉన్నారు. పైరవీకారులదే రాజ్యం అయిపోయింది. ఎందుకు కౌన్సిలింగ్ పెట్టారు? ఎందుకు మీరు ఒక ప్రాతిపదికపై ట్రాన్స్‌ఫర్స్ చేయరు? గత ప్రభుత్వం ఏర్పాటుచేసిన మంచి విధానాలు మీకు ఎందుకు రుచించటంలేదని నేను అడుగుతున్నాను. భళేరావు ఫైలు విషయంగురించి కూడా మొన్ననే మా నాయకుడు మీ దృష్టికి తీసుకువచ్చారు. ఈరోజు బదిలీల విషయానికి వస్తే ఎమ్.ఎ. సర్దార్‌ను రైల్వే డి.ఐ.జి.గా వేశారు. జూన్ 12 నాడు వేశారు. అతనిని కరీంనగర్ రేంజ్‌కు 25వ తేదీనే తిరిగి మార్చారు. రాజారత్నం నాయుడును పశ్చిమగోదావరికి జూన్ 12 నాడు ఎస్.పి.గా వేశారు. జూన్ 26 నాడు మరలా మార్చారు. ఇట్లా

చెప్పుకుంటూపోతే ఎన్నో ఉన్నాయి. వీరికి ఒక కన్‌సిస్టెన్సీ లేదు. ఏ ఆఫీసర్‌ను ఎక్కడకు ట్రాన్స్‌ఫర్‌చేయాలో ట్రాన్స్‌ఫర్‌చేసేప్పుడే ఆలోచించాలి కదా? ఐ.ఎ.ఎస్., ఐ.పి.ఎస్. ఆఫీసర్స్ బదిలీలు ముఖ్యమంత్రి స్థాయిలో జరుగుతాయి కాబట్టి ట్రాన్స్‌ఫర్స్ చేసేప్పుడు మొదటే ఆలోచించాలి కదా? తరువాత ముఖ్యమంత్రిగారి చైనా యాత్రగురించి చెప్పదలచుకున్నాను. ముఖ్యమంత్రిగారు చైనా యాత్రకు వెళ్లినప్పుడు అవినీతిని రూపుమాపటం ఎట్లా అని అక్కడ అడిగినట్లు పత్రికలలో వచ్చింది.
సా.6.50

టి.వి. ఛానళ్లలో ఇంటర్వ్యూలు చూశాం, పెద్దలు మన మున్సిపల్ శాఖా మాత్యులు టి.వి. ఛానళ్లలో చెప్పిందేమంటే, నా పి.ఏ కు ఎవరైనా డబ్బులు ఇచ్చినపుడు తీసుకుంటే పొరపాటా? మా కుటుంబ సభ్యులు ఎవరినైనా ట్రాన్స్‌ఫర్ చేయమంటే చేస్తే తప్పా? అని అంటున్నారు. అదెలాగో ముఖ్యమంత్రిగార్కి, వాళ్లకే తెలుసు . ఈవిధంగా మంత్రుల గురించి చెప్పుకుంటూ పోతే చాలా వుంది. ఈ మంత్రుల లీలలు చూతము రారండీ, ఎన్నెన్ని చిత్రాలో, నా సొమ్ము పోయింది – నీవు తీసుకరా అని పత్రికలలో వచ్చింది. కోస్తా జిల్లాకు చెందిన ఒక మంత్రిగారు నైట్ క్లబ్‌కు వెళ్లి పేకాట ఆడి డబ్బులు పోగొట్టుకుని, అధికారులకు ఫోన్లు చేసి తీసుకరమ్మంటున్నారు. ఆ క్లబ్‌కు అమాత్య కళ , ఒకరే అంత ఇస్తే –అంటే ఒక మంత్రిగారు ఒక ట్రాన్స్‌ఫర్ చేస్తే రూ. 17లక్షలు ఇచ్చారంట. ఒకడే అంత ఇస్తే మిగిలిన వాళ్లు ఎంత ఇస్తారు? అయ్యా, ఇవి మీ లీలలు . మీకు పత్రికల మీద గౌరవం లేకుంటే మేము ఏమీ చేయలేం . పెద్దలు ఎం .ఎస్.ఆర్ గారు బోళా మనిషి, మీ మంత్రుల కథలు చెబుతుంటారు అప్పుడప్పుడు . ఈ ప్రభుత్వం వచ్చిన తర్వాత వినూత్న పథకాలు చేపడుతారేమోనని అనుకున్నారు ప్రజలు . వీళ్ల మీద ప్రజలు ఎన్నో ఆశలు పెట్టుకున్నారు. కాని ఈ ప్రభుత్వం చేసిన కార్యక్రమాలు ఏమిటి? పథకాల పేర్లు మార్చారు. ఈ సందర్భంగా నేను ఒక విషయం గురించి చెబుతాను. అధ్యక్షా, మీకు అమెరికా తెలుసు . ఈ దేశం రీసెర్చ్ అండ్ డెవలప్‌మెంటు కు చాలా ప్రసిద్ధి . అక్కడ ఒక కంపెనీ వాళ్లు వెంట్రుక మందం వుండే స్టీలు రాడ్‌ను తయారుచేశారంట . అంతకంటె ఎక్కువ ఎవరైనా చేస్తారేమోనని అన్ని దేశాలు తిరుగుతూ జపాన్‌కు వెళ్లారట . జపాన్‌కు వెళితే అక్కడ వాళ్లు దానికి మధ్యన హోల్ వేశారట. జపాన్ వాళ్లు ఆవిధంగా చేసి అమెరికా వాళ్లకు ఏమి చెప్పారంటే – మీరు హైదరాబాదుకు వెళ్లండి, అక్కడ సిఎల్‌పి లో, గాంధీ భవన్‌లో ఇంతకంటె ఎక్కువ పరిజ్ఞానం వున్న వాళ్లున్నారు,అక్కడికి వెళ్లండని చెప్పారు. దాన్ని అక్కడి నుంచి తీసుకొచ్చి వీళ్లకు ఇచ్చారు . వీళ్లు దాన్ని ఏమీ చేయలేదు, ప్రొద్దున వచ్చి చూస్తే కూడా అది అలాగే వుందట . అయితే భూతద్దంతో చూస్తే దాని మీద "made by CLP of Andhra Pradesh " అని వుందట . అసలు వీళ్లు పథకాలకు పేర్లు ఎందుకు మార్చాలి?

(అధికార పార్టీ సభ్యుల నుంచి అంతరాయం )

సార్, నేను అన్‌పార్లమెంటరీ మాట్లాడడం లేదు. ఎవ్వరినీ ఇబ్బంది పెట్టేటట్లుగా నేను మాట్లాడడం లేదు. పోలవరం ప్రాజెక్టుకు ఇందిరాసాగర్ అని, దుమ్ముగూడెం ప్రాజెక్టుకు రాజీవ్ సాగర్ , భీమా ఎత్తిపోతల పథకానికి రాజీవ్‌గాంధీ ఎత్తిపోతల పథకం, నెట్టెంపాడు ఎత్తిపోతల పథకానికి జవహర్‌లాల్ నెహ్రూ పథకం, కల్వకుర్తి ఎత్తిపోతల పథకానికి మహాత్మాగాంధీ ఎత్తిపోతల పథకం, జన్మభూమి కార్యక్రమానికి రాజీవ్ పల్లెబాట, రాజీవ్ నగర బాట అని పేర్లు పెడుతున్నారు. రాజీవ్ ఢిల్లీ బాటకు కూడా వెళుతున్నారు. రాజీవ్ ఇంటర్నెట్ విలేజ్ అని, సిఎంఇవై కు రాజీవ్ యువశక్తి, మున్నేరు వంతెనకు రాజీవ్ మునేరు వంతెన, వెలుగు, డ్వాక్రా లను విలీనంచేసి ఇందిరా క్రాంతి పథకం అని పేర్లు మార్చి పెడుతున్నారు, ఏమిటి సార్ ఇది? ఈ రాజీవ్ జపం చేసుకోవాలంటే వాళ్ల పార్టీలో చేసుకోవాలి గాని ఇక్కడ ప్రజల వద్దకు వచ్చి చేస్తే ఎలా? మళ్లీ వచ్చే ప్రభుత్వం ఈ పథ

కాల పేర్లను మార్చాలా? అలా ఉండకూడదు కదా ! మీ పరిపాలను మేము విమర్శిస్తే, తప్పని అంటున్నారు. తెలుగుదేశం పార్టీకి సరిపడక ఆవిధంగా విమర్శిస్తున్నారని అంటారు. ఢిల్లీ నుంచి వస్తున్న మీ పార్టీ అధినేతలు ఏమంటున్నారండీ? రక్షణ శాఖా మంత్రి ప్రణబ్ ముఖర్జీ ఏమన్నారు, వై.యస్. చెడగొట్టుకుంటున్నారు అని చెప్పారు. డిసిసి అధ్యక్షులు ఏమంటున్నారంటే – ప్రభుత్వ ప్రతిష్ట చెడలేదు కాని కాంగ్రెస్ పార్టీకి అందోళన కలిగిస్తోందన్నారు. కొందరు సీనియర్ మంత్రులు ఇదేమి పని అంటున్నారు. మన పెద్దాయన ఎంఎస్ఆర్ – వరదలు లేవు, నీరు లేదు , కాలువలెందుకు అని అంటున్నారు. ఇదే గాకుండా ఒకప్పుడు మా మిత్రులు, ప్రస్తుతం మీ మిత్రులు ఫిబ్రవరి 7,8 తేదీల నాడు నల్గొండలో నిర్వహించిన సిపిఐ జాతీయ మహాసభలో , అదే విధంగా వరంగల్ లో నిర్వహించిన సిపిఎం సభలో – వై.యస్. పరిపాలన నిరాశాజనకంగా వుందని వాళ్లు తప్పు బట్టడం జరిగింది. నరేంద్రగారు ఏమన్నారంటే ...........

(అధికార పార్టీ సభ్యుల నుంచి తీవ్ర అభ్యంతరం)

మిస్టర్ స్పీకర్ : జనార్ధన్ రెడ్డిగారూ, అర్ధ గంట నుంచీ ఐదే నిముషాలు మాట్లాడుతానంటూ వచ్చారు. You have to close. I am sorry. I will allow you in clarifications. Yes, reply by the Minister now. It is almost half an hour. How long can you continue like this? You have to conclude now. You can seek clarifications. Please conclude now.

డా. ఎన్. జనార్ధన్ రెడ్డి : సార్, ఈనాటి ముఖ్యమంత్రిగారు ప్రతిపక్షంలో వున్నపుడు మార్చి 20 నాడు పోలీసు పాలన గురించి ఒక విషయం చెప్పారు. గ్రామాలు మంచిగా వుండాలంటే మంచి ఆఫీసర్లను వేయాలని చెప్పారు. అది చదివి వినిపిస్తాను. ఈరోజు ఫ్యాక్షన్స్‌కు సంబంధించి ముఖ్యమంత్రిగారు పార్ధసారధిరెడ్డి, రాంభూపాల్ రెడ్డి మధ్యన వున్న కక్షలను మరచిపోమని చెబుతూ వాళ్లను రాజీ చేస్తున్నారు . కోర్టులో అబద్ధపు సాక్ష్యం ఇచ్చే పరిస్థితిని ముఖ్యమంత్రిగారు క్రియేట్ చేస్తే ఎలా? ఇదెక్కడి న్యాయం? ఇది మంచిది కాదు.

అధ్యక్షా, ఇంతకు ముందు చిన్నారెడ్డిగారు మాట్లాడుతూ, ముఖ్యమంత్రిగారిని సైమన్ కమిషన్‌తో పోల్చారు. గతంలో చిన్నారెడ్డిగారి కారుకు ఒక జెండా వుండేది, దాంట్లో రాట్నం గుర్తు వుండేది . అది పోయి చెయ్యి గుర్తు వచ్చింది, తర్వాత తెలంగాణా గుర్తు వచ్చింది, దాని తర్వాత ఇప్పుడు ఏ గుర్తూ లేకుండా మూడు రంగులు పెట్టుకుని తిరుగుతున్నారు. ఆరోజు రాజశేఖర్ రెడ్డి గారికి ఏమేమి లెటర్స్ వ్రాశారో గుర్తు చేసుకోండి. తెలంగాణా విషయానికొస్తే ..........

(అధికార పార్టీ సభ్యుల నుంచి అంతరాయం)

MR.SPEAKER: Do not get into repetition. Close it now.

రా.7.00

డా. ఎన్. జనార్ధన్ రెడ్డి : ఈరోజు చిన్నారెడ్డిగారు రోశయ్యగారికి చెబుతున్నారు, ఇదే విధంగా ఇంకా నాలుగు బడ్జెట్లు ప్రవేశపెట్టమని. అంటే తెలంగాణా అంశం ప్రక్కన పెట్టినట్లే కదా . టిఆర్ఎస్ వాళ్లు కూడా తెలంగాణా అంశాన్ని ప్రక్కనబెట్టారు. ఈరోజు సత్యనారాయణరెడ్డిగారు తెలంగాణా అంశాన్ని, తెలంగాణా పాటలు వదలిపెట్టి మమ్ములను తిట్టే పాటలు పాడుతున్నారు. ఇది ప్రజలు హర్షిస్తారా? తెలంగాణా విషయం

మీద ఏమీ మాట్లాడడం లేదు. కెసిఆర్ మాత్రం కరీంనగర్ పార్లమెంటు సీటుకు మాత్రమే పరిమితమయ్యారు. ఆయన కూడా తెలంగాణా గురించి ఎక్కడా మాట్లాడడం లేదు, తెలంగాణా అభివృద్ధి గురించి మాట్లాడడం లేదు. వీళ్లందరూ కూడా అక్కడ జెఎంఎంలో ఐరన్ లెగ్స్ పెట్టి సిబూసోరేన్‌కు నష్టం కలిగిస్తున్నారు.

(అంతరాయం)

MR.SPEAKER: You please conclude. I have given you ample time. You seek in clarifications. You cannot go on repeating like this. Now reply by the Finance Minister. Janardhana Reddy Garu, please conclude. It is almost 7.00 p.m. You cannot go on like this. Take your seats. You have to conclude. I am sorry. I will have to withdraw the mike. You please conclude now.

డా. ఎన్.జనార్ధన్ రెడ్డి : అధ్యక్షా, ఈరోజు పల్లెబాట, నగర బాట పోయి ఢిల్లీ యాత్ర చేపట్టారు. ఒక్క క్లియరెన్స్ కూడా తీసుకరాలేకపోయారు. రైతులకు గిట్టుబాటు ధరలు లేవు, సిసిఐ ఒక్క బేళు కూడా కొనలేదు. ఇక్కడేమో రఘువీరారెడ్డిగారు ఇప్పుడు పంపిస్తామంటున్నారు. అధినాయకుడు అక్కడికి పోయి మా పరిపాలన భేష్ అని అంటున్నారు. ఇక్కడ రాష్ట్రం అంటుకపోతోంది రైతులకు గిట్టుబాటు ధరలు లేక, పత్తి, మిర్చి, టమాటా, పొగాకు లకు ధరలు లేక . పనులు లేక ప్రజలు వలసలు పోతున్నారు, గ్రామాలకు గ్రామాలు వలస పోతున్నాయి. మంచినీటికి కటకట, ఆకలి చావులు, ఆత్మహత్యలు, హత్యలు, కరెంటు కోతలున్నాయి. పశువులకు నీరు లేక, గ్రాసం లేక కబేళాలకు తరలిస్తున్నారు. అధ్యక్షా, నేను పేపర్లో చూశాను, ముఖ్యమంత్రి గారు ఢిల్లీకి వెళితే అక్కడ క్షణం క్షణం నిరీక్షణ చేసే పరిస్థితి వచ్చింది. పరిస్థితులు ఈవిధంగా వుంటే ఇక వీళ్లు ఏవిధంగా ప్రాజెక్టులను పూర్తి చేస్తారో చెప్పాలని కోరుతున్నాను.

శ్రీ టి. హరీష్ రావు : సార్, ఈరోజు జనార్థన్‌రెడ్డిగారు మాట్లాడుతుంటే, దెయ్యాలు వేదాలు వల్లించినట్లుగా వుంది. ఆయనగారు పంచాయతీరాజ్ మినిస్టర్‌గా వున్నపుడు నాగర్‌కర్నూల్ నియోజకవర్గం నుంచి తెలుగుదేశం పార్టీకి చెందిన సర్పంచ్‌తో సహా వేలాది మంది వలస పోయినట్లు దినపత్రికలలో వ్రాశారు. అప్పుడేమి చేశారు వీళ్లు? తెలుగుదేశం పార్టీకి చెందిన సర్పంచ్ కుప్పంకు వలస పోయినట్లుగా పత్రికలలో పతాక శీర్షికన వ్రాశారు, వీరు ఆరోజు పంచాయతీరాజ్ మినిస్టర్‌గా వున్నారు. వీరు మెడికల్ అండ్ హెల్త్ మినిస్టర్‌గా వున్న సమయంలో జడ్చర్లలో ఒక మెడికల్ కాలేజీకి అన్ని అర్హతలున్నాయి, దానికి పర్మిషన్ కావాలని అప్లై చేసుకుంటే, తన అనుయాయులకు , తన బంధువులకు ఆ కాలేజీని కట్టబెట్టడానికి దాన్ని ఏవిధంగా క్యాన్సిల్ చేయాలని ఆలోచించి, తెలంగాణాలో ఆల్‌రెడీ మెడికల్ కాలేజీ వుంది, దీనికి పర్మిషన్ ఇస్తే రీజినల్ ఇమ్‌బ్యాలెన్సెస్ వస్తాయని చెప్పి దాన్ని రెజెక్ట్ చేసి, తన అనుయాయులకు ఆ మెడికల్ కాలేజీని కట్టబెట్టారు. అధ్యక్షా, వారికి వలసల గురించి మాట్లాడే హక్కే లేదు.

(అంతరాయం)

ఈరోజు వాళ్లు ఇళ్ల గురించి మాట్లాడుతున్నారు, వారికి ఇళ్ల గురించి మాట్లాడే హక్కే లేదు. 1999 ఎన్నికల మేనిఫెస్టోలో ప్రతి సంవత్సరం ఏడు లక్షల ఇళ్లు కడతామని చెప్పారు, అసలు మీరు కట్టిన ఇళ్లు ఎన్ని? తిన్న ఇళ్లు ఎన్ని? లెక్కలు చెప్పండి. 35 లక్షల ఇళ్లు కడతామని మీ మేనిఫెస్టోలో చెప్పి ఎన్ని ఇళ్లు కట్టారు? ఇందులో కట్టినవి తక్కువ , కట్టిన వాటిలో చాలా వరకు నీళ్లే మేయడం జరిగింది. ఈయనగారు 1999 ఎన్నికల సందర్భంలో మాట్లాడుతూ, కల్వకుర్తి ఎత్తిపోతల పథకానికి నీరు తీసుకరాకపోతే నేను ఆత్మహత్య చేసుకుంటా, ఉరేసుకుంటా, నీరు తీసుకొస్తేనే మీకు కనిపిస్తాను అని చెప్పారు. ఎక్కడికి పోయాయి మీ నీళ్లు? 1999 లో నాగర్ కర్నూల్ నియోజకవర్గంలో తిరిగినపుడు కల్వకుర్తి ఎత్తిపోతల పథకానికి నీరు తీసుకరాకపోతే ఉరేసుకుంటానని మీరు చెప్పలేదా? దానికి మీరు ఈరోజు ఇచ్చే సమాధానం ఏమిటి?

(అంతరాయం)

MR.SPEAKER: The House is getting disoriented. You are moving away from the subject. I am sorry. It is over now. It is getting disoriented. You have taken almost 1 ½ hours. Please conclude now. It is already 7.05 p.m. Now, reply by the Finance Minister. I have cautioned you. I am sorry. Once you make allegations, counter allegations will be there. You can seek clarifications after the Minister's reply. What is this?

(INTERRUPTIONS)

Again, the House will be in pandemonium. Please complete it in a minute. I have to end it now. Please conclude now.

డా. ఎన్. జనార్ధన్ రెడ్డి ః సార్, నామీద అలిగేషన్ చేశారాయన. నేను మంత్రిగారి పేరు తీసుకోలేదు. నామీద ఏమేమో అభియోగాలు మోపారు. మెడికల్ కాలేజీ నేను ఇచ్చానా?సిట్టింగ్ జడ్జి ద్వారా వచ్చిన అప్లికేషన్స్ ను వెరిఫై చేయించాను. ఈరోజు నర్సింగ్ కాలేజీలు ఏవిధంగా ఇస్తున్నారో చూడమని చెబుతున్నాను. ఒక మంత్రిగా ఆయన ఆవిధంగా మాట్లాడడం తగదు. నేను ఎలాంటి అవినీతి చేయలేదు, నేను పంచాయతీరాజ్ శాఖా మంత్రిగా గ్రామ గ్రామానికి డబ్బు పంపాను, బియ్యం పంపించాను. కూలీ చేసే ప్రతి వాడింట్లో ఐదు సంచుల బియ్యం వుండేలా చేశాను. వీళ్లు ఈరోజు తెలంగాణా గురించి మరచిపోయారు. సిబూసొరేన్‌కు సహాయం చేస్తామంటూ వీళ్ల లెగ్స్ అక్కడ పెడితే సిబూసొరేన్ మీసాలు ఊడిపోయాయి, ఆయనకున్న గడ్డం ఊసిపోయింది. నేను తప్పులు చేసింటే, మీరు ఈరోజు గవర్నమెంటులో వున్నారు, అన్ని ఫైల్స్ తెప్పించుకుని చూడండి. 30 లక్షల ఇళ్లు కట్టాలని అంటున్నారు, ఈరోజు గవర్నమెంటులో మీరున్నారా? మేము వున్నామా? సార్, మాకు న్యాయం చేయండి.

MR.SPEAKER: You wanted to clarify and you have clarified your stand. Now you please sit down. Your point is clarified. Now, let us close it here.

శ్రీ కె. రోశయ్య ః అధ్యక్షా, 2005-06 సంవత్సరానికి సంబంధించినటువంటి బడ్జెటును 18వ తారీఖున ఈ సభలో ప్రవేశపెట్టాను. 21 వ తారీఖున చర్చ ప్రారంభమైంది. ఈరోజు ఆరవ రోజు . నేను మొదటి నుంచి కూడా అనుకుంటున్నది ఏమంటే వరుసగా ప్రతిరోజు కొందరు మాట్లాడుతారు, వారు మాట్లాడిన విషయాలను నోట్ చేసుకుని సంబంధిత శాఖల నుంచి సమాచారాన్ని సేకరించి, ఆఖరి రోజున మేము జవాబు చెబితే కొంతైనా న్యాయం జరుగుతుందనే భావనతో వున్నాను. కాని దురదృష్టవశాత్తు సమావేశాల తీరు మరొక స్వరూపాన్ని అందుకున్నాయి. చర్చ లేకుండా పోయింది, కనీసం ఆఖరి రోజైన ఆరో రోజున మిత్రులు మాట్లాడితే, అది ఉదయానికి అయిపోతే, ఏదైనా ఒక గంట టైము దొరికితే కొంత వివరణ, సమాచారం తెప్పించుకోవాలనుకున్నాను. కాని జనార్ధన్‌రెడ్డిగారు ఇప్పుడే రెండు నిముషాల క్రితం ముగించారు. అంటే ఇప్పటివరకూ చర్చ సాగుతూ వుంది. ఈనాడు చర్చలో సోదర మిత్రులు తమ్మినేని వీరభద్రం గారు, యనమల రామకృష్ణుడుగారు, చిన్నారెడ్డిగారు, చాడ వెంకటరెడ్డిగారు, పద్మాగారు, పురుషోత్తమరెడ్డిగారు, అక్బరుద్దీన్ ఓవైసీగారు , కిషన్‌రెడ్డిగారు, కృష్ణారావుగారు, ఉదయభానుగారు పాల్గొన్నారు, ముగింపు జనార్ధన్ రెడ్డిగారు చేశారు, మొత్తం పదకొండు మంది మాట్లాడారు. ఆ పదకొండు మందికి నా హృదయపూర్వక ధన్యవాదాలు తెలుపుతున్నాను. వారి ప్రసంగం సందర్భంలో అనేకమైన సూచనలు చేశారు. ప్రభుత్వంలో లోపాలున్నాయని వారికి అనిపించిన కొన్నింటిని కూడా ప్రస్తావించారు. సరే, సహజంగా అధికార పీఠానికి దూరమైన తర్వాత కొంత దుర్దతో

మిత్రులు కొన్ని ఆరోపణలు చేశారు, వాటిని కూడా మేము వేరే అనుకోవడం లేదు. నేను వారు మాట్లాడిన అంశాల గురించి మాట్లాడే ముందు బ్రీఫ్‌గా ఒకసారి ఈ రాష్ట్రంలో ఉన్నటువంటి ఆర్థిక వ్యవహారాలకు సంబంధించిన పిక్చర్ పై – అది బడ్జెటు ప్రసంగులో వున్నా, అది బహుశా సంపూర్ణంగా లేదేమో, దాన్ని ఒకవేళ సభ్యులు గమనంలో పెట్టుకున్నారో లేదో అనే ఉద్దేశ్యంతో – కొంత ప్రస్తావన చేయడానికి ప్రయత్నం చేస్తాను. 2004-05 సంవత్సరంలో రెవెన్యూ ఆదాయం రూ. 22090 కోట్లు . సొంత వనరుల నుంచి వచ్చే ఆదాయం రూ.15131 కోట్లు . కేంద్రం నుంచి వచ్చే వాటా రూ. 4898కోట్లు, గ్రాంట్లు రూ. 2060 కోట్లు . ఫిబ్రవరి ఎండింగ్‌కు రాష్ట్రంలో ఉన్నటువంటి ఆర్థిక పరిస్థితి ఏమంటే – రెవెన్యూ లోటు రూ. 858కోట్లు, నిన్న సాయం కానికి రూ. 858కోట్ల రెవెన్యూ లోటుతో వున్నాం . అలాగే నిన్న సాయంకాలానికి రూ. 3667 కోట్ల ద్రవ్య లోటుతో వున్నాం . కంపేరిటివ్‌గా గత సంవత్సరం 2003-04 లో ఇదే కాలానికి , ఫిబ్రవరి ఆఖరు నాటికి రెవెన్యూ లోటు రూ. 3057కోట్లుంది. ద్రవ్య లోటు రూ. 6175కోట్లుంది. రెవెన్యూ లోటుకు సంబంధించి కంపేర్ చేసి చూస్తే, నిన్నటి రోజున ఇది రూ. 858కోట్లు వుంది, గత ఆర్థిక సంవత్సరంలో ఇదే కాలానికి రూ. 3057కోట్లుంది.

రా.7.10

ఎంత వ్యత్యాసం ఉందో సభ్యులందరూ ఆలోచించాలని కోరుతున్నాను. మిత్రుడు రామ కృష్ణుడు కాని మరొకరు కాని వచ్చిన డబ్బు అంతా గల్లా పెట్టెలో పెట్టుకొని తాళం వేసి ఖర్చు పెట్టకుండా ఉంటే రెవిన్యూ లోటు తగ్గదా? అదే మేము అయితే ఖర్చు పెట్టే వాళ్లం అని అన్నారు. ఒక్కొక్కరి స్వభావం ఒక్కొక్కలాగా ఉంటుంది. ఒకరు జల్సాగా ఖర్చు పెట్టగలరు, సరదాలు తీర్చుకోగలరు. మరొకరు పొద్దుట బయలుదేరి రా.12 గంటల వరకు ఎక్కడో తిరిగి రాగలరు. నా లాంటి వాడు అంత సాహసం చేయలేడు. అంత ఖర్చు పెట్టలేడు. ప్రభుత్వం కూడా అవసరం ఉన్న చోట రాష్ట్ర సంపాదన పెంచుకునే చోట, అభివృద్ధికి దోహద పడే చోట ఖర్చు చేస్తూ వచ్చాము. మిగిలిన వి మార్చి లోపల ఖర్చు చేస్తామని మనవి చేస్తున్నాను. తొమ్మిది సంవత్సరాలు అధికారంలో ఉన్న మిత్రులను అడుగుతున్నాను. మీరు గత 3,4 సంవత్సరాలలో బబడ్జెట్‌లో చూపించిన క్వార్టర్ రిలీజ్ చేశారా? అని అడుగుతున్నాను. మేము అధికారానికి వచ్చిన తరువాత సమస్యలు తక్కువగా లేవు. అనేక మైన సమస్యలున్నప్పటికీ లాస్ట్ క్వార్టర్ బ్లాంకెట్ అన్ని డిపార్ట్‌మెంట్సుకు అప్పు కు వెళ్లకూడదని మా ఫైనాన్సు డిపార్ట్‌మెంట్‌లో తీర్మానం చేసుకొని పీరియాడికల్‌గా రెవ్యూ చేస్తూ, ఏ శాఖకు ఎంత కేటాయించాము? దానిలో మూడు క్వార్టర్సులో ఏ మేరకు ఖర్చు పెట్టారు? ఆ ఖర్చు వల్ల ఏ మేరకు ప్రయోజనం చేకూరింది? ఫలితాలు ఎలా ఉన్నాయి? 4వ క్వార్టర్ రిలీజ్ చేయాలా, అక్కరలేదా? అని ఎగ్జామిన్ చేసి చేయాలి. ఉత్పాదనకు దోహద పడుతుందని అనుకుంటేనే 4వ క్వార్టర్ రిలీజ్ చేస్తున్నాము. 3 క్వార్టర్సు రిలీజ్ చేసినా ఖర్చు పెట్టని వారిని ఎందుకు ఖర్చు పెట్టలేదని మా శాఖ ఉన్నతాధికారులు ఆరా తీస్తున్నారు. బ్రిటిషర్సు కాలంలో బడ్జెట్‌లో కేటాయించిన తరువాత జిల్లాలో కాని రాష్ట్ర స్థాయిలో కాని ఖర్చు సరిగా చేయకపోతే సెప్టెంబర్, అక్టోబర్ మాసాలలో రెవ్యూ చేసి ఏ ఏ శాఖలు ఎక్స్‌పెండిచర్ ప్రాపర్‌గా బుక్ చేయదో పుల్ అప్ చేసి, నోటీసులు ఇచ్చి సెన్సార్ విధానం ఉన్నట్టు నాకు జ్ఞాపకం ఉంది. కాని కాలం మారిపోయింది. వాళ్లు ఖర్చు చేస్తున్నా కూడా డబ్బు లేదనే పేరుతో మరొక కారణంతో రిలీజెస్ ఆగిపోతున్నాయి. చాలా వ్యత్యాసం వచ్చింది. ఇది తెలుగుదేశం పార్టీతో వచ్చింది లేకపోతే మిగతా దేశం అంతా

బాగుందని భావించడం లేదు. అసలు సిస్టమ్‌లోనే ఒక మార్పు వచ్చింది. బడ్జెట్‌లో కేటాయింపులు, రిలీజెస్, ఎక్స్‌పెండిచర్ ఒక్కో రకంగా ఉంటున్నాయి. శాసన సభ బడ్జెట్‌ను ఆమోదించిన తరువాత దానిని కట్టకట్టి అవతల పెట్టడం జరుగుతుంది. సప్లిమెంటరీ డిమాండ్సు రియల్ బడ్జెట్ అవుతుంది. ఒరిజినల్ బడ్జెట్ రిచ్చువల్‌గా మొక్కుబడిలాగా సాగుతుంది. ఇది కొంత కాలం సాగుతూ వచ్చింది. అటువంటి ట్రెండుకు ఒక్కరోజులో బ్రేకు వేసి రివర్సు గేరులో మార్చాలనే మూర్ఖుడిని కాదు. ఒక ప్రయత్నం చేద్దాము. డిపార్ట్‌మెంట్ వైజ్ ప్రతి రూపాయిని సవ్యంగా ఖర్చు చేయాలని దిశలో ఉన్నాము. అవసరం ఉన్న చోట ఖర్చు పెట్టాలి. అక్కరలేని చోట అదుపు చేసుకోవాలి. మిత్రులు ఉదయభానుగారు మాట్లాడారు. గత సంవత్సరంలో 2003-04లో వేస్ అండ్ మీన్స్ క్రింద రు.6859 కోట్లు 175 రోజులలో వాడారు. రామకృ ష్ణుడుగారికి గుర్తు చేస్తున్నాను. మేము ఒక్క రోజు కూడా ఒ.డి. కి వెళ్లలేదు. వేస్ అండ్ మీన్స్ వాడుకోలేదు. అంటే ఆయన ఏమన్నారంటే ఒక ఫెసిలిటీ రిజర్వుబ్యాంకు ఇస్తే వాడుకోవడానికి రోశయ్యగారికి చేత కాలేదు, నాకు చేతనైంది వాడుకున్నాను. అని అన్నారు. It is a facility. We have engaged it. We have used it అన్నారు. అది వారి ఆలోచన నేను సాధ్యమైనంత వరకు మన దగ్గర ఎంత ఉంది, జాగ్రత్తగా చూసుకుందాము మన అవసరాలు ఏమిటో మదింపు చేసుకుందాము. నేను సహజంగా లేనిపోని ఆడంబరాలకు పోయే కుటుంబంలో పుట్టలేదు. పుట్టుక దగ్గర నుండి ఇప్పటి వరకు చాలా జాగ్రత్తగా ఖర్చు చేస్తాను. మా తల్లిగారు 102 సంవత్సరాలు బ్రతికింది. ఎవరైనా జనార్ధన్‌రెడ్డిగారు లాంటి స్నేహితుడు వస్తే, ఉంటే కాఫీ ఇచ్చేది తప్ప లేకపోతే బాగున్నారా జనార్ధన్ రెడ్డిగారూ అని అడిగేది. కాని ఫ్యాను వేసి కూర్చోపెట్టి, దొడ్లోకి వెళ్లి జనార్ధన్ రెడ్డిగారు అనే అతను వచ్చాడు ఒక ఉగ్గిన్నడు పాలు ఇవ్వండి, ఇంకొక ఇంటికి వెళ్లి కొంచెం డికాక్షన్ అడిగి, మరొకరి ఇంటికి వెళ్లి కప్పు, సాసర్ అడిగి తీసుకువచ్చి ఇవ్వడానికి ప్రయత్నం చేయలేదు. ఇంట్లో ఉంటె ఇచ్చాము. తప్ప లేకపోతే లేదు. అది మా సంసారంలో మేము నేర్చుకున్నది. అలాగే ప్రభుత్వంలో అనుసరిస్తున్న విధానం . మరొకరి విధానం అనుసరిస్తూ లేని పోని ఖర్చులు చేయడం మా పద్ధతి కాదు. ఎందుకని డబ్బును తక్కువగా రెవిన్యూ లోటు చూపగలిగాము అని చెప్పడానికి తప్ప మరొకటి కాదు. అంతేకాకుండా ప్రభుత్వం చేపట్టిన కార్యక్రమాల గురించి కూడా మిత్రులు చాలా మాట్లాడుతున్నారు. కొన్ని వెగటుగా ఉండవచ్చు. రాజీవ్ అనా, ఇందిరా గాంధీ అన్నా వారికి వెగటుగా ఉండవచ్చు. అది ఒక్కొక్కరి ఇష్టం . దానికి ఏమి ఉంది? మహాత్మాగాంధీగారు సహజంగా మరణించాడా, కాదే, ఆయనది అసహజమైన మరణమునకు గురి అయ్యాడు. ఆయన అనుసరిస్తున్న లౌకిక విధానం గిట్టని శక్తులు, ఆయన ఏదో ఒక మతానికి ద్రోహం చేస్తున్నాడని మత ఛాందసవాదులు ఆయనను పొట్టన పెట్టుకున్నారు. గాంధీగారిని, రాజీవ్ గాంధీ గారిని, ఇందిరా గాంధీగారు లాంటి వారు త్యాగాలు చేసిన కొంతమంది ఆ త్యాగాలు రుచించకపోవచ్చు. వారి పేర్లు ఏవగింపుగా ఉండవచ్చు. ప్రజలు ఇచ్చిన అధికారంతో పరిపాలన చేస్తున్నారు రాజశేఖర్ రెడ్డి గారు. మీరు గతంలో పరిపాలన చేసినప్పుడు 1999 నుండి 2004 వరకు మీకు ఈ శాసనసభలో ప్రధానమైన ప్రతిపక్షంగా 91 మంది శాసనసభ్యులతో ఉండేది.ఏనాడు కూడా అంత బలమైన ప్రతిపక్షంగా లేదు. అటువంటి దానిని లెక్క చేయకుండా మీకు తోచిన పేర్లు మీరు పెట్టుకోలేదా? మీరు అధికారంలో ఉన్నారు. ప్రజలు మీకు ఓటు వేశారు. మీరు ఎన్నో స్కీమ్స్ పెట్టారు. ఆదరణ, ముందడుగు, చేయూత, రోషిణి, గోపాల మిత్ర, బాల మిత్ర, సుబ్బ లక్ష్మి మిత్ర, ఇంకుడుగుంతలు, రాబడికి పోదా, లే బడికి పోదాం , దీపం మొదలైనవి. ఏ ఒక్కరిని ఉద్దేశించి మాట్లాడుతుంది కాదు. మీరు గంటన్నర సేపు వాయించి, వాయించి వదిలారు. చెమట పట్టేట్టు వాయించావు కదా. ఈ పేర్లు ఎందుకు పెట్టారని అడిగామా? ఒక్క మాట చెప్పండి. చదువుకుందాం రా అంటే ఏమిటి? ఇది సాదారణంగా ఉన్న పదమా? అయినా ప్రజలు మీకు అధికారం ఇచ్చారు. మీ ఇష్టం వచ్చిన పేర్లు మీరు పెట్టుకున్నారు. ఇంకా ఒక సంవత్సర కాలం ఉంటే కూడా మరల

అధికారంలోకి రావాలని, ముందుగా ఎన్నికలు పెట్టారు. కాని ప్రజలు రిజెక్ట్ చేశారు. రాజశేఖర్ రెడ్డిగారి నాయకత్వాన్ని బలపరిచి కాంగ్రెసుకు అవకాశం ఇచ్చారు. పరిపాలన చేసేటప్పుడు మా దృష్టిలో సముచితము అనుకున్న రీతిలో జాతీయ నాయకులుగా ఉన్న వారు ఈ దేశం కోసం సర్వస్వాన్ని అర్పించిన కుటుంబంలో పుట్టినటువంటివారు దారుణంగా హత్యలకు గురైన వారు. ఒక రోజు ముందు శ్రీమతి ఇందిరాగాంధీ గారు మరణానికి ముందు రోజు ఒరిస్సాలో భువనేశ్వర్‌లో మాట్లాడుతూ కొన్ని శక్తులు నన్ను అంతమొందించడానికి తయారుగా ఉన్నాయి. ఒకవేళ అదే జరిగితే నా శరీరం నుండి కారే రక్తపు బిందువులు ఈ దేశాన్ని ఐక్యంగా ఉంచాలి అని అన్నారు. ఈ సత్యాన్ని ఎవరూ కాదనలేరు. తెల్లారేసరికి ఒక మహా నాయకురాలు హత్యకు గురైంది. అటువంటి త్యాగమూర్తి గురించి మేము సంబరపడుతుంటే, అటువంటి అమ్మ పేరు పెట్టుకుంటే..........

/అంతరాయం/

బలరామ కృష్ణమూర్తిగారికి ఆమె అంటే చాలా రోజులు ఇష్టంగా ఉండేది.

రా.7.20

( తెలుగుదేశం పార్టీ సభ్యుల నుండి అంతరాయం )

శ్రీ కె. రోశయ్య : అధ్యక్షా, ఎవరికి ఎవరి మీద గురి వుంటే, గౌరవం వుంటే ఆ నాయకులను గౌరవించుకోవడంలో తప్పు లేదు.

( అంతరాయం )

వెంకట రావు గారూ, మీరు కూడా చాలా కాలంగా రాజకీయాలలో వున్నారు. అనేక బాధ్యతలు నిర్వహించారు. జనార్ధన రెడ్డి గారు మాట్లాడేటప్పుడు గాని, లేక రామకృష్ణుడు గారు మాట్లాడేటప్పుడు గాని ఇలా రన్నింగ్ కామెంటరీ ........

( అంతరాయం )

MR.SPEAKER: I will allow you in clarifications.

( INTERRUPTIONS)

Nothing is going on record. You please address the Chair.

డా.యస్. జనార్ధనరెడ్డి : ఇందిరా గాంధీ గారు బట్టలు మార్చుకోవాలంటే గెస్ట్ హౌస్ ఇవ్వలేదు.

శ్రీ కరణం బలరామ కృష్ణమూర్తి (అద్దంకి): ఇందిరా గాంధీ గారు గతంలో ఒంగోలుకు వచ్చినప్పుడు బట్టలు మార్చుకోవాలంటే గెస్ట్‌హౌస్ ఇవ్వలేదు.

శ్రీ కె. రోశయ్య : అధ్యక్షా, తమరి ద్వారా మాట్లాడుతున్నాను. నాకు ఒకటి కనబడుతుంది. మొన్న గవర్నరు గారి ప్రసంగానికి ధన్యవాదాలు తెలిపే తీర్మానం మీద ముఖ్యమంత్రి గారు మాట్లాడే సమయం వచ్చేసరికి వాకౌట్ చేయడం, వ్యతిరేకత వ్యక్తం చేయడం జరిగింది. నేను ఏమని అంటున్నానంటే ఇవాళ కూడా

ఆ పద్ధతి దయచేసి అనుసరించకండి. మీరు కూర్చోండి. బలరాము కృష్ణమూర్తి గారు గాని, దయాకర్ రావు గారు గాని నేను మాట్లాడిన తరువాత మీరేదైనా అడిగితే అవకాశం ఇస్తాను. ఇది పద్ధతి కాదు, ఇది పద్ధతి కాదు.

MR.SPEAKER: I will give you in clarifications. I will come back to you. Let him complete. I will come to you.

(Interruptions from T.D.P. Members )

When the Minister is not yielding what is this? I will come back to you. Janardhana Reddy Garu, please take your seat. I will give you in clarifications.

శ్రీ కె. రోశయ్య : అధ్యక్షా, మాకు ఇష్టమైన పేర్లతో మేము ప్రజా సంక్షేమం కోసం ఉద్దేశించినటువంటి కార్యక్రమాలు చేపడుతున్నాము. ఉచిత విద్యుత్‌కి సంబంధించి మిత్రులు అనేకం మాట్లాడారు. ఎవరైతే ఉచితంగా వ్యవసాయానికి విద్యుత్ ఇవ్వడానికి వీలులేదని అన్నారో, ఆచరణలో సాధ్యం కాదని అన్నారో, ఇది ఏ దేశంలో కూడా లేదని వాదించారో వారే ఎన్నికలలో ఓటమి చవిచూచిన తరువాత పద్ధతి మార్చుకొని ఇప్పుడు అందరికీ ఉచిత విద్యుత్ ఇవ్వాలనే బాణీతో వారు మాట్లాడుతున్నారు కాని మేము కాదు. ఉచిత విద్యుత్ రమారమి లక్షలాది మందికి ఖరీఫ్ పంటకు ఇవ్వడమే కాకుండా అనాథరైజ్‌డ్‌గా వున్న వారికి కూడా పంట పోకుండా కాపాడాలనే సదుద్దేశ్యముతో ఆథరైజ్‌డ్ కనెక్షన్స్ కాకపోయినా కూడా ఒక సంవత్సరము పంటను కాపాడుకోమని వారికి కూడా ఇచ్చి ఫ్యూచర్‌లో .....

( తెలుగుదేశం పార్టీ సభ్యుల నుండి అంతరాయం )

మిస్టర్ స్పీకర్ : వారు మీ పేరు కూడా తీసుకోలేదండీ. మీరు ఇంటరెప్ట్ చేస్తూ పోయారు. You have to understand Balram Garu. At any point, మీరు ఇంటరెప్ట్ చేస్తూ పోతే అది కాదండీ అని చెప్పారు.When will you complete? It is already 7.30 p.m. It is not proper. అప్పుడే మీ పేరు తీసుకున్నారు తప్ప మీ పేరు తీసుకొని వారు ఏమీ అనలేదు. క్లారిఫికేషన్‌ను వారు ఇప్పుడే స్టార్ట్ చేశారు. ప్రతి ఐదు నిమిషాలకు అంతరాయం చేస్తూ వుంటే, ఒక్కటే నిమిషం, ఒక్కటే నిమిషం అంటూ మూడు వందల నిమిషాలు అయిపోతుంది. How can I allow you like this? This is not proper. It is not the question of one minute or two minutes. You cannot force like this. Take your seat. He has not taken anybody's name. మినిస్టరు గారు మాట్లాడుతున్నారు. వారు ఎవరి పైన ఆక్రోశం చేయలేదు.

( తెలుగుదేశం పార్టీ సభ్యుల నుండి అంతరాయం )

శ్రీ కరణం బలరామ కృష్ణమూర్తి : అధ్యక్షా, రోశయ్య గారు పథకాలు చెబుతున్నారు, మాకు ఏమీ అభ్యంతరము లేదు. కాని పేర్లు పెట్టేవారు మనస్పూర్తిగా వుంటే నేను కూడా సంతోషిస్తాను. ఇందిరా గాంధీకి సంబందించినంత వరకూ నాకు ఏమీ అభ్యంతరము లేదు. పైగా మీ అందరి కంటే ఎక్కువగా నేను ప్రొటెక్ట్ చేసిన వాడిని. గతంలో ఇందిరా గాంధీ గారు ఒంగోలుకు వస్తే ఆమె చీరె మార్చుకోడానికి గెస్ట్ హౌస్‌కు కూడా అవకాశం ఇవ్వకుండా బయటకు తరిమివేసిన పెద్దలు ఈ రోజున ఆమె మీద ప్రేమ వున్నట్లు చెప్పడం అంతకంటే ఘోరమైన విషయం ఇంకొకటి లేదు.

శ్రీ కన్నా లక్ష్మీనారాయణ : అధ్యక్షా, ఇందిరా గాంధీ గారికి గెస్ట్ హౌస్ట్ ఇవ్వకపోవడం ఏమో గాని, తెలుగుదేశం ఆవిర్భావానికి కృషి చేసిన గౌరవనీయులు యన్.టి. రామారావు గారికి వెన్నుపోటు పొడిచినందు వలన వారు రాజీనామా చేశారు. వారు రాజీనామా చేసిన తరువాత ఈ హౌస్‌లో రాజీనామా చేసినటువంటి ముఖ్యమంత్రిగా ప్రజలకు నేను ఎందుకు రాజీనామా చేయవలసి వచ్చిందో చెప్పుకోడానికి కూడా వీలులేకుండా వీళ్లు బయటకు తరిమివేశారు. ఆయన వచ్చినప్పుడు, ఆయన పైన చెప్పులు, రాళ్లు వేసి కొట్టించారు. వీరు ఇంకా దాని గురించి మాట్లాడుతున్నారు. ఒకటి మాట్లాడి, పది మాటలు అంటారేమిటి.

( అధికార, ప్రతిపక్ష పార్టీ సభ్యుల నుండి అంతరాయం )

MR. SPEAKER :Let them deny. What more you want?

శ్రీ కె. రోశయ్య : అధ్యక్షా, మా అప్పీలు ఏమిటంటే మీరందరూ పదకొండు మంది మాట్లాడుతుంటే నేను మెయిన్ పాయింట్స్ రాసుకున్నాను.

( అంతరాయం )

అధ్యక్షా, మేము ఉచిత విద్యుత్ ఇస్తామని అంటే చాలా మంది ఎకసెకాలు చేశారు. అంతేకాదు, ప్రపంచములో ఇది సాధ్యము కాదు .....

( అంతరాయం )

అధ్యక్షా, ఇదే తరహా అయితే రామకృష్ణుడు గాని, డా.యన్. జనార్ధన రెడ్డి గాని మొత్తం మీరంతా 25 మంది దాకా వున్నారు. మీరు ఇదే తరహాలో ఈ విధంగా మాట్లాడుతూ వుంటే ఇవతల ఎంతమంది వున్నారో లెక్కవేసుకోండి. ఇదే తరహాలో మాట్లాడితే సాగుతుందా? పద్ధతేనా ఇది? దయచేసి మీరు మాట్లాడుతున్నటువంటి ప్రతి మాటా నేను విన్నాను. కంక్లూడ్ చేసే దానికి, జవాబు చెప్పే దానికి మీరు సహృదయంతో సహకరించాలి. రన్నింగ్ కామెంటరీ వద్దు. మీరు ఏదైనా మాట్లాడాలి అంటే తరువాత అడగండి రోశయ్య గారూ, ఇది తప్పు అని. మీకు ఏమైనా డౌట్స్ వుంటే ఇది లేదు, ఇది సరిగా సమాధానం చెప్పమని అడగండి.

(కరణం బలరామ కృష్ణమూర్తి నుండి అంతరాయం )

కరణం బలరామ కృష్ణమూర్తి గారూ, నేను ఏమి మాట్లాడాలో మీరు రాసిస్తే నేను చెప్పను. నేను ఏమి మాట్లాడాలో మీరు కాదు చెప్పవలసింది. నేను మాట్లాడే స్వేచ్ఛ నాకుంది. ఏమి ప్రొవోక్ చేశాను. రాజీవ్ గాంధీ గారు, ఇందిరా గాంధీ గారి పేర్ల గురించి మీరు ఎగతాళి చేస్తే , వాటిని గురించి చెప్పుకునే హక్కు నాకు లేదా?

( అధికార, ప్రతిపక్ష పార్టీ సభ్యుల నుండి అంతరాయం )

ప్రొవొకేషన్ పద్ధతి ఇది కాదు. ప్రొవొకేషన్ మీ దగ్గర నుండి వస్తుంది. నేను స్పీకరు గారి అనుమతితో మాట్లాడుతున్నాను. అనుమతి లేకుండా మాట్లాడలేదు. ఈ విధంగా మాట్లాడే సాంప్రదాయం మంచిది కాదు.

( తెలుగు దేశం పార్టీ సభ్యుల నుండి అంతరాయం )

MR.SPEAKER: Take your seat. What is this? You cannot go on interrupting like this. What did he say? Take your seat.

శ్రీ ఇ. దయాకర్ రావు (వర్ధన్నపేట) ః జనార్ధన రెడ్డి గారు మాట్లాడేటప్పుడు పది మంది లేచి మాట్లాడారు.

శ్రీ కె. రోశయ్య ః జనార్ధన రెడ్డి గారు కొన్ని ప్రెస్ కటింగ్స్ చెబుతున్నారు కాబట్టి నేను చాలా సవ్యంగా చెప్పాను. మీరు ఆ రకంగా మొదలుపెడితే ఎక్కడకు పోతుందో ఆలోచించండి. అసలు చర్చ పక్క దారి పడుతుంది అని మాట్లాడాను తప్ప ఇంకొక రకంగా కాదు.
రా.7.30

అధ్యక్షా, ఇంకొక రకంగా కాదు. మా పార్టీ నాయకురాలు మా పార్టీ నాయకుడైనటువంటి వారు దారుణంగా హత్య చేయబడిన పరిస్థితులలో .. వారు మాకు ఆరాధ్యం, వారిని గౌరవించుకునే ఉద్దేశ్యంతో కొన్ని పేర్లను మేము పెట్టుకున్నాము. అవి వారికి ఇష్టం లేకపోతే OK. నేను వారి పై రుద్దడం కాని, వారు ఉచ్చరించాలని ఒత్తిడి చెయ్యను. వారికి ఇష్టమైన పేర్లతో వారిని పిలుచుకోమనండి. విద్యుత్‌కి సంబంధించినంతవరకు సభలో కూడా చర్చ వచ్చింది. నేను ఒక్క మాట మనవి చేస్తున్నాను. వ్యవసాయానికి ఉచిత విద్యుత్ ఇస్తామని చెప్పాము. ఆనాడు తెలుగుదేశం పార్టీ ప్రభుత్వంలో ఉండి ఏమి చెప్పారంటే, ఉచిత విద్యుత్ ఇవ్వడం దుస్సాధ్యం, ఎక్కడా ఏ దేశంలో జరగలేదు, కొన్ని రాష్ట్రాలలో ప్రయత్నించి వెనక్కి వెళ్లిపోయారు, ఉచితంగా విద్యుత్ ఇస్తే తీగ మీద గుడ్డలు ఆరేసుకోడం తప్ప, పిల్లలు ఊగాల్సిందే తప్ప, విద్యుత్ ప్రవహించదని చెప్పారు. OK వారి అభిప్రాయం వారిది. వారికి ఉన్నటువంటి కమిట్‌మెంట్ , వారి ఆలోచనను నేను తప్పుబట్టడం లేదు. కాని, ఇప్పుడేమంటున్నారంటే, అందరికి ఉచిత విద్యుత్ ఇవ్వాలి ...

(తెలుగుదేశం పార్టీ సభ్యులచే అంతరాయం)

నేను మీరు మాట్లాడినంతసేపు విన్నాను కదా మహానుభావులారా! నన్ను కూడా మాట్లాడనివ్వండి, అప్పుడే తొందర పడితే ఎట్లా?

అధ్యక్షా, మార్జినల్‌గా కొన్ని మాడిఫికేషన్స్ చేశాము. మేము మాట వెనక్కి తప్పామని వారంటున్నారు. సరే, వారు రెండు రూపాయలకే కిలో బియ్యం మా ధ్యేయం, రాష్ట్ర ఖజానాకు ఎంత డబ్బైనా ఫరవాలేదు అని ప్రజలను నమ్మించి అధికారంలోకి వచ్చిన తరువాత మూడున్నర రూపాయల రేటున్నటువంటి దానిని రెండు రూపాయలకు తగ్గించి, 25 కేజీలని 16 కేజీలకు కుదించి, మూడున్నర నుండి తగ్గించారు, మళ్లీ మూడున్నర చేసి, తరువాత ఐదున్నర చేసి దీనిని ఏమంటారు? మాట తప్పడం అంటారా, ఎన్ని కల వాగ్దానాలను వమ్ము చేయడం అంటారా, ఏమని పిలవమంటారు, ఏ ముద్దు పేరు పెడితే బాగుంటుందంటారో వారినే చెప్పమనండి. అలాగే, నాకు బాగా గుర్తు. పోయిన ఎన్నికలలో .. ఆడపిల్ల ఎక్కడైనా కెవ్వున కేక వేస్తే, .. బహుశా బాబు గారిని గుర్తు చేసుకోమని కోరుతున్నాను. ఒక చిన్న టెలిఫిల్మ్ అప్పట్లో ప్రచారం చేసారు. ఏమనంటే, ఆడపిల్ల ఎక్కడైనా కెవ్వున కేక వేస్తే, చంద్రబాబు గారు వెళ్లి ఇదుగోమ్మా 5 వేల రూపాయలు, నువ్వు ఏమి భయపడనక్కర లేదని తల్లికి ఇస్తున్నట్లుగా చూపించారు. ఎంత మందికి అవి ఇచ్చారు, ఎన్ని లక్షల మంది ఆడపిల్లలకు ఇచ్చారో చెప్పమనండి. కనుక ...

(తెలుగుదేశం పార్టీ సభ్యులచే అంతరాయం)

అధ్యక్షా, వీళ్లకు నేను ఇందాకే చెప్పాను. వాళ్ల ప్లాన్ ఏమిటంటే, మంచి మాటలు వినకూడదని నిర్ణయించుకున్నారు. మళ్లీ బయటకు వెళ్లిపోవాలని అనుకుంటున్నారు. అంత తొందర ఎందుకు వాళ్లకు?

(తెలుగుదేశం పార్టీ సభ్యులచే అంతరాయం)

చూడమ్మా అరుణమ్మా ! నువ్వు మా అమ్మాయి లాంటి దానివి. ఆడపిల్లంటే నువ్వేనా (శ్రీమతి పడాల అరుణ) ఇంకెవ్వరూ లేరని అనుకుంటున్నావా! ఎందుకు అంత కేకలు పెడతావు? వినడానికి కొంత సహనాన్ని చూపు. కొంచెం నేర్చుకో.

అధ్యక్షా, నేను ఈల్డ్ కావడం లేదు. ప్రతి ఒక్కరూ లేచి, నేను మాట్లాడుతాను, నేను మాట్లాడుతాను అంటే .. ఏమిటిది?

అధ్యక్షా, ఉచిత్ విద్యుత్ ఇస్తూ పార్షియల్ మాడిఫికేషన్ చేశాము. సిస్టమ్‌ని కొలాప్స్ కాకుండా ఉండే నిమిత్తం, కేవలం వ్యవసాయ రంగానికి మాత్రమే కాకుండా, మిగిలిన రంగాలకు కూడా ముప్పు ఏర్పడకుండా ఉండాలి. అనుభవం అన్నింటికంటే గొప్పది, చదువుకంటే కూడా! మనకు ఒక సామెత చెబుతారు. చదువుకున్నటువంటి యువ డాక్టర్ కంటే, అనుభవం ఉన్నటువంటి ఒక కాంపౌండర్ చాలా జాగ్రత్తగా వైద్యం చేస్తాడని. అదే విధంగా అనుభవంలో దీనివల్ల కొన్ని చిక్కులు వచ్చాయని అనేక మంది మేధావులు, రైతు సంఘాల నాయకులు చెప్పి న తరువాత మేము కూడా ఆలోచన చేశాము. సిస్టమ్ కొలాప్స్ కాకుండా చూడవలసిన బాధ్యత ప్రభుత్వం మీద ఉంటుంది. దేవేందర్ గౌడ్ గారు ఈ సభలో వార్న్ చేశారు. సిస్టమ్ కొలాప్స్ అవుతుందని వారు అన్నారు. ఇలాంటి వారిని దృష్టిలో పెట్టుకొని మార్జినల్‌గా మాడిఫికేషన్ చేస్తే దీనిని మాట తప్పడం అంటున్నారు. నేను మళ్లీ రెండవ అంశం చెబితే మళ్లీ కేకలు వేస్తారు. వాళ్లు సంపూర్ణ మధ్య నిషేధం మా ధ్యేయమని చెప్పారు. విజయ భాస్కర రెడ్డి గారు ముఖ్యమంత్రిగా ఉన్న రోజులలో నెల్లూరు జిల్లా దూబగుంటలో రోశమ్మ అనేటువంటి ఆవిడ సారా వ్యతిరేక ఉద్యమం ప్రారంభిస్తే అది అదునుగా తీసుకొని తెల్ల జండా మీద మహాత్మా గాంధి గారి బొమ్మ వేసారు. ఎన్.టి. రామారావు గారు, చంద్రబాబు నాయుడు గారు మిగిలిన తెలుగుదేశం నాయకులు నెల్లూరులో బండెక్కి విశాఖపట్నం వరకు నాలుగున్నర గంటలు ఆలస్యంగా రైలు నడిచేటట్లుగా ఉపన్యాసాలు చేశారు. ఎన్నో గంభీరమైన ఉపన్యాసాలు చేశారు. సంపూర్ణ మధ్యపాన నిషేధం మా ధ్యేయం, ఎంత ఖ జానాకి లోటు వచ్చినా మేము లెక్క చేయము, మహిళల బ్రతుకు చూడాలని చెప్పారు. మహిళాల తోడ్పాటుతో వారు అధికారంలోకి వచ్చారు. సరే వచ్చారు, వచ్చిన తరువాత రామారావు గారు వైదొలగడం .. సరే మళ్లీ అది వివరిస్తే మళ్లీ అది ఒక గోల అందుకని దాని జోలికి వెళ్లడం లేదు.

శ్రీ టి. దేవేందర్ గౌడ్(మేడ్చల్): సార్, బడ్జెట్ పైన ఫైనాన్స్ మినిస్టర్ గారు జవాబు చెబుతారని ఆశించాము. OK వారు చెప్పడానికి ప్రయత్నం చేస్తున్నారు, నేను కాదనడం లేదు. నాగురించి ఆయన ఒక విషయం చెప్పారు. నేను సలహా ఇచ్చానని అన్నారు.

శ్రీ కె. రోశయ్య: సలహా కాదు వార్న్ చేశారు.

శ్రీ టి. దేవేందర్ గౌడ్: నాకు బాగా గుర్తుంది. నేను వార్నింగ్ కూడా ఇచ్చాను. ఎలక్ట్రిసిటీ చాలా ఇంపార్టెంట్ థింగ్. మన యొక్క ఎంటైర్ సిస్టమ్‌కు ఇది జీవనాడి లాంటిది దానితో ఆటలాడుకుంటున్నారు. దాని మూలంగా ఎకానమీ మొత్తం కొలాప్స్ అవుతుంది, సిస్టమ్ కొలాప్స్ చేయబోతున్నారని నేను వార్నింగ్ ఇచ్చాను. నేను ఎలక్షన్ ముందు చెప్పాను, అంతకంటే ముందు కూడా చెప్పాను, ఫ్రీ గా ఇస్తామని చెప్పినప్పుడు ఈ విషయాలన్నీ చెబుతూ వచ్చాను. I stand on that. వీరేమి చెప్పారంటే ఎలక్షన్ ముందు, ఇది సాధ్యమవుతుంది, మీరేమో సాధ్యం కాదని అంటున్నారు, సెమినార్స్ పెట్టారు, ఎక్కడ పడితే అక్కడికి వెళ్లి చెప్పారు. రోశయ్య గారు కూడా చెప్పారు. మీతో కాకపోతే నాకు అప్పజెప్పండని ఆనాడు చెప్పారు. మీరు ఎలక్షన్స్‌లో ప్రామిస్ చేశారు, ఇది కీలకమైన అంశం. వారు పాదయాత్రకు పోయిన సరే, ఎక్కడికి పోయినా సరే మీరు ఓటు వెయ్యండి, ఖచ్చితంగా ఫ్రీ కరెంట్ ఇస్తామని అన్నారు. చిన్న రైతులు, పెద్ద రైతులు అనే క్వశ్చన్ లేకుండా అందరికి ఫ్రీగా ఇస్తాము, బల్బులు ఫ్రీగా ఇస్తామని చెప్పారు. ఇవన్నీ చెప్పి, గెలిచి చాలా అనుభవంతో నడిపిస్తామన్నారు. దానిని సక్రమంగా నడిపి ప్రజలకిచ్చిన వాగ్ధానాన్ని నిలబెట్టమని అడుగుతున్నాను. ఇప్పుడేమంటున్నారంటే, మధ్యపాన నిషేధం అన్నారు, రెండు రూపాయలకు కిలో బియ్యం అన్నారు ఇవన్నీ చెప్పలేదా అంటున్నారు. మేము మాట తప్పామని మీరు అంటున్నారు అందుకే మమ్మల్ని ప్రజలు ఓడగొట్టి ఇక్కడ కూర్చోబెట్టారని అంటున్నారు. మేము కూడా మాట నిలబెట్టుకునే పరిస్థితులలో లేము, మేము ఫ్రీ కరెంట్ ఇవ్వజాలము అని చెప్పండి. ఇదంతా ఎందుకు? ఆ వయస్సులో అవస్థ పడుకుంటూ ఇదంతా ఎందుకు? వాక్ చాతుర్యం ఒక్కటే ఉంటే సరిపోదు, let us be frank. మీరు ఏదో మమ్మల్ని నోరు మూయించేటట్లు, మేము మిమ్మల్ని నోరు మూయించేటట్లు ఇవన్నీ ఎందుకు. ప్రజలు ఏదైతే అనుకుంటున్నారో, మేము మోసపోయామని అనుకుంటున్నారో దానిని రిమైండ్ చేస్తున్నాను. మీరు జవాబు చెప్పగలిగితే చెప్పండి. మీరు మోసం చేశారు, మేము మోసం చేసామని చెప్పుకుంటే సమస్యే ఉండదు.

రా.7.40

శ్రీ కె. రోశయ్య: అధ్యక్షా, దేవేందర్ గౌడ్ గారు సత్యమే చెప్పారు కాని ఒక మాట పొరపాటుగా చెప్పారు. నేనేం చెప్పానంటే 1989-1994 మధ్య కాలంలో ఎలక్ట్రిసిటీ బోర్డును నష్టం లేకుండా 3 శాతం గ్రాస్ రేట్స్ ఎక్కువ వచ్చేట్లుగా నడిపించాము, అది కూడా తక్కువ టారిఫ్‌తో అనే మాట చెప్పాను.

( తెలుగుదేశం సభ్యులు శ్రీ కె. సుబ్బారాయుడు గారిచే అంతరాయం )

గౌడ్ గారూ, మీరైనా చెప్పండి ఇది పద్ధతేనా? అధ్యక్షా, నేను చెప్పింది మీ హయాంలో ఎలక్ట్రిసిటీ బోర్డుకు నష్టాలు వస్తున్నాయంటున్నారు. అలా రావడానికి వీలు లేదు. అలా నష్టాలు లేకుండా నడపడానికి నేను తయారుగా వున్నాననే మాట చెప్పాను కాని వ్యవసాయానికి ఉచిత విద్యుత్తు ఇస్తామన్న సందర్భంలో కాదు.దయచేసి ఒకసారి రికలెక్ట్ చేసుకోండి. అధ్యక్షా, వారు కూడా ఒక మాటన్నారు. మీరిచ్చిన వాగ్దానాలు నిలబెట్టుకోలేమని ఒప్పుకోమంటున్నారు. వంద తప్పులకు ఒక క్షమాపణ అన్నట్లుగా చెప్పారు. అధ్యక్షా, వాళ్లు కూడా మద్యపాన నిషేధాన్ని ఎత్తివేసినప్పుడు, ఆడపిల్లలకు ఐదు వేల రూపాయలు ఇవ్వకుండా ఎగ్గొట్టినప్పుడు, రెండురూపాయలకు కిలో బియ్యాన్ని మూడున్నరకు, ఐదున్నరకు పెంచినప్పుడు అలాంటి మాటలు వాళ్లు కూడా చెప్పి వుంటే తప్పకుండా ధైర్యంగా మేము కూడా అలాగే చెబుతాం. ఆ సందర్భాలలో వాళ్లు ఏ మాటలైతే అన్నారో మేము కూడా అవే మాటలు చెప్పడానికి అభ్యంతరం లేదు. మీకు ఒక మాట మాకు ఒక మాట అక్కర్లా. అంతేకాకుండా విద్యుత్ బకాయిలను మాఫీ చేస్తామని చెప్పాం . మాకు భారమైనప్పటికీ , ఇబ్బంది అయినప్పటికీ మాట నిలబెట్టుకున్నాం. అదేవిధంగా రాజశేఖర రెడ్డి గారు డ్వాక్రా సంఘాల గురించి

మాట్లాడుతూ వారు నిల్వ చేసుకున్న రూపాయో, అర్థ రుపాయో మొత్తానికి మనం మూడు శాతమే వడ్డీ చెల్లిస్తున్నాం. కాని వారికిస్తున్న రుణాలపై మాత్రం 12 నుంచి 15 శాతం వరకు వడ్డీ వసూలు చేస్తున్నాం, అది న్యాయం కాదు. వారికిచ్చే రుణాలపై కూడా మూడు శాతం వడ్డీ మాత్రమే వసూలు చెయ్యాలని, ఆ వడ్డీ చెల్లింపులోని డిఫరెన్స్‌ను ప్రభుత్వమే భరించాలని నిర్ణయించి అ మలు చేయడం జరుగుతున్నది. అధ్యక్షా, ఇక గ్రూప్ వన్ గ్రూప్ టు పోస్టులకు సంబంధించిన నియామకపు పనులు చేపట్టడం జరిగింది. అందుకు గాను నోటిఫికేషన్స్ కూడా ఇచ్చి వాటిని ఫిలప్ చేయడానికి ఏర్పాట్లు చేయడం జరుగుతున్నది. అంతేకాకుండా సాగునీటి ప్రాజెక్టులకు సంబంధించి మిత్రులు చాలా మాట్లాడారు. ఈ ప్రాజెక్టుల గురించి, టెండర్ల గురించి, సిస్టమ్స్ గురించి ఇండివిడ్యువల్‌గా మాట్లాడిన సభ్యులకు మంత్రి పొన్నాల లక్ష్మయ్య గారుఇరిగేషన్ డిమాండ్ల సందర్భంగా వివరిస్తారు. జనార్ధన రెడ్డి గారు లాస్ట్ మినిట్‌లో వాటి గురించి అడిగారు. వాటి గురించి నాకు అంత డీటెయిల్డ్‌గా తెలియదు. వాటి గురించి పూర్తిగా అర్థం చేసుకొని చెప్పాలి. టైం వుంటే సంబంధిత అధికారులతో బ్రీఫ్ చేయించుకొని చెప్పివుండేవాణ్ణి. ఇక ప్రకృతి వైపరీత్యాలకు సంబంధించినంత వరకు రాష్ట్రంలో 795 మండలాలను కరువుపీడిత మండలాలుగా ప్రకటించడం జరిగింది. కరువు వున్నప్పటికీ సహకార బ్యాంకులలో రైతులకు కావలసిన లోన్స్ విషయంలో రీషెడ్యూలు చేయడం లేదని ఎవరో అన్నట్లుగా విన్నాను. కాని అది కరెక్ట్ కాదు. కోఆపరేటివ్ సెక్టార్‌ను గత ప్రభుత్వం మసకబార్చిన విషయాన్ని ఒకసారి గుర్తుకు తెస్తున్నాను. గతంలో డిస్ట్రిక్ట్ కోఆపరేటివ్ బ్యాంక్స్‌లో కలెక్షన్స్ చేయకుండా వున్నందువల్ల సెక్షన్ 11 అట్రాక్ట్ అయి ఎలిజిబిలిటి లేకుండా పోయింది. అధ్యక్షా, ఇలా ఎందుకు జరిగిందో చంద్రబాబు గారు ఒకసారి ఆలోచించాలని కోరుతున్నాను. దానివల్ల రు. 196 కోట్లు ఒకరోజు, రు. 21 కోట్లు ఒక రోజు రాష్ట్ర ఖజానా నుంచి చెల్లించి వాటికి ఎలిజిబిలిటి వచ్చే నిమిత్తం , కోఆపరేటివ్ సెక్టార్‌ను పరిరక్షించే నిమిత్తం, వాటికి తిరిగి రుణాలు ఇచ్చే యోగ్యతను కల్పించడం కోసం మొత్తం రు. 217 కోట్లు ఇచ్చిన విషయాన్ని గుర్తు చేస్తున్నాను. ఎందుకంటే ఇది మేం వచ్చిన తొమ్మిది నెలల్లో వచ్చిన డెవలప్‌మెంట్ కాదని గతంలో అవి చైతన్యరహితంగా వుండి అర్హతను కోల్పోయినా పట్టించుకోకుండా సైలెంట్‌గా వున్న అప్పటి ప్రభుత్వంలో నిర్జీవమైన వీటిని మేం వచ్చిన తరువాత ఎన్నో బరువు బాధ్యతలున్నా అవి మూతపడకుండా వుండాలన్న వుద్దేశంతో రు. 217 కోట్లు ఇచ్చి వాటిని అదుకునే ప్రయత్నం చేశాం.

ఇక సునామీ గురించి కొంతమంది మిత్రులు వ్యంగ్యంగా మాట్లాడారు. అది పాయింట్ కాదు కాని అది ఒకరకంగా బాధాకరమైనదే. కాని మన అదృష్టం ఏమంటే 965 కిలోమీటర్ల పొడవున్న కోస్తా తీరమున్నప్పటికీ 105 ప్రాణాలతో మనం ఒడ్డున పడ్డాం. ఈ 105 ప్రాణాలు కూడా మనకు అత్యంత విలువైనవే. కాని ఈ త్సునామీ రాకగురించి మెట్రాలజీ డిపార్ట్‌మెంటు కూడా పసిగట్టలేకపోయింది. ఎందుకంటే ఇది మనకు కొత్త కాబట్టి ఇది వచ్చి నష్టం జరిగిపోయిన తరువాత కాని ఇది వచ్చిందని మనకు తెలియలేకపోయింది. ఇది ఒక ఉప్పెన లాగా అలలు ఆరేడు మీటర్లకంటే ఎక్కువ ఎత్తుకు వచ్చింది. ఒడ్డున వున్న వాళ్లను లాక్కొని వెళ్లింది. యాక్చువల్‌గా ఇది ఉదయం వచ్చింది. ఆ సమయంలో నేను ముఖ్యమంత్రి మరియు చీఫ్ సెక్రటరీ తదితర అధికారులతో ఒక రెవ్యూ మీటింగ్‌లో వున్న సందర్భంలో ప్రకాశం జిల్లా కలెక్టర్ నుండి చీఫ్ సెక్రటరీకి ఈ విషయమై ఫోన్ వచ్చి నప్పుడు ఈ వివరాలు తెలియజేసినప్పుడు నేను మాట్లాడుతూ చూడమ్మా ప్యానిక్‌గా ఫీల్ అయి మమ్మల్ని ప్యానిక్ చెయ్యబాకు. ఒక అరగంట తరువాత అన్ని విషయాలు కన్‌ఫర్మ్ చేసుకొని మళ్లీ ఫోన్ చెయ్యమని చెప్పినప్పుడు ఆమె నేను సముద్రపు ఒడ్డునుండే మాట్లాడుతున్నానని, ఊహించని ఎత్తు నుండి అలలు వచ్చి మనుషులను సముద్రంలోకి లాక్కొని పోవడం జరిగిందని, ఆ డెడ్ బాడీస్ దగ్గర నుండే తాను మాట్లాడుతున్నాని ఆమె చెప్పిన వెంటనే ముఖ్యమంత్రి గారు

నేను రెండు హెలికాప్టర్లలో బయలుదేరి ముందుగా ప్రకాశం,జిల్లా, తరువాత గుంటూరు జిల్లాఆ తరువాత మంగినపూడి బీచ్‌లకు వెళ్లి పరిస్థితులను పరిశీలించడం జరిగింది. నేను నా నియోజకవర్గంలో జరిగిన నష్టాలను పరిశీలించి, శవాల్ని దరికి చేర్చి బాధితులను ఆదుకోవడానికి గాను మృతులలో పెద్ద వారికి లక్ష రూపాయలు పిల్లలకు రు. 50 వేల చొప్పున నష్టరిహారం చెల్లించడానికి ఏర్పాట్లు చేయడం జరిగింది. ప్రధానమంత్రి గారు కూడా వెంటనే స్పందించివారు కూడా లక్షరూపాయలిస్తామని చెప్పారు. వారు కూడాఈ త్సునామీ బాధితుల సహాయ చర్యల కోసం వంద కోట్ల రూపాయలనుఇవ్వడం జరిగింది. ఈ విషయంలో కేంద్రప్రభుత్వం కూడా వెంటనే స్పందించి సహాయం చేయడానికి ముందుకొచ్చినందుకు కృతజ్ఞతలు తెలియజేస్తున్నాను. ఆ విధంగా కేంద్రం ప్రకటించిన మొత్తం రు. 317 కోట్లతో పునర్నిర్మాణ కార్యక్రమాలను చేపట్టడం జరిగింది. ఇందులో ప్రధానంగా మత్స్యకారులకు కేంద్రం నుండి 20 వేల గృహాలను రాష్ట్రం నుండి 20 వేల గృహాలను మొత్తం 40 వేల గృహాలను నిర్మించడం జరుగుతున్నది. ఈ సంఘటన విషయం తెలిసిన వెంటనే ఏ మాత్రం అలసత్వం లేకుండా ప్రభుత్వ యంత్రాంగం చొరవ తీసుకొని సహాయ, పునరావాస కార్యంకమాలను చేపట్టడం జరిగింది.

అధ్యక్షా, నేను ప్రెజెంట్ చేసిన బడ్జెట్‌ను తయారు చేయడంలో చాలా ప్రయత్నాలు చేశాను. ఉదాహరణకు ప్రభుత్వంలోఎవరున్నప్పటికీ డెఫిసిట్‌ను తగ్గించాలని అనుకుంటారు. అయితే గతంలో వున్న ప్రభుత్వం డెఫిసిట్‌ను తగ్గించడంలో ఆశించినంత మేర సాధించలేకపోయిందన్న విషయాన్ని నేను గమనించాను. ఎందుకంటే రెవెన్యూ డెఫిసిట్ వివరాలు ఏ ఏ సంవత్సరాలలో ఏ విధంగా ఉందో ఒకసారి మనవి చేస్తాను. 1995-96లో 738 కోట్లు 1996-97 3,199 కోట్లు, 1997-98 లో 703 కోట్లు, 1998-99లో 2684 కోట్లు, 1999-2000 లో 12,33 కోట్లు, 2000-01లో 3595 కోట్లు, 2001-02లో 2801 కోట్లు, 2002-03లో 3054 కోట్లు, 2003-04లో 2962 కోట్లు, ఇలా ఉంది అధ్యక్షా!

అధ్యక్షా, పై వివరాలు ఒకసారి చూస్తే మధ్యలో అంటే 1995-96లో రు.738 కోట్లు వుండగా దానిని 1997-98లో మాత్రం రు.703 కోట్లకు కర్‌టైల్ చేయగలిగారు తప్ప మిగతా సంవత్సరాలలో చేయలేకపోయారు. మా ప్రభుత్వం వచ్చిన తరువాత కేంద్ర ప్రభుత్వంతో మాకున్న సంబంధబాంధవ్యాలు సవ్యంగా వుండడం వల్ల వారిచ్చే సహాయానికి మనకు అర్హత వుండాలి. మనం డెఫిసిట్‌ను కంట్రోల్ చేస్తే తప్పవారి సహాయం అందే పరిస్థితి వుండదు. అందుకే కేంద్రం నుండి సహాయం అందటం కోసం మన బండి దూకుడుగా పోకుండా పగ్గాలు వేద్దాం, వేగాన్ని తగ్గిద్దామనే వుద్దేశంతో రెవిన్యూ డెఫిసిట్‌ను కంట్రోల్ చేయడానికి ప్రయత్నం చేశాం.

రా.7.50

అధ్యక్షా, ఈ సంవత్సరం పధ్నాలుగు వందల ఒక కోటి అంటే జి.ఎస్.డి.పిలో 0.62 శాతం ఉండేటట్లుగా compared to the year 2004-05 ప్రస్తుత సంవత్సరంలో 1970 కోట్లు ఎస్టిమేటెడ్‌గా. అలాగే ఫిస్కల్ కూడా 8,380 కోట్లుగా 2005-06 లో ఉంటుందని అంచనా వేస్తున్నాము. జి.ఎస్.డి.పిలో 3.72 శాతం ఉంటుంది. కరెంట్ ఇయర్‌లో 7,570 కోట్లు ఫిస్కల్ డెఫిసిట్ ఉంది. ఇది 3.36 శాతం అవుతుంది. అలాగే ఇందాక మిత్రులు చెప్పారు, అప్పు పెరిగిపోతుందని ఆందోళన చేశారు. ఇప్పుడు 76,520 కోట్లు ఉండబోతుందని మేము అంచనా వేశాము. చాలా మంది మిత్రులు ఇంకా ఎక్కువగా ఉంటుందా, మీరు ఇదివరలో కంటెయిన్ చేసారా అన్నారు, డెఫినెట్‌గా కంటెయిన్ చేస్తామని అన్నారు. రామకృష్ణుడు గారు ఆర్థిక శాఖామాత్యులుగా ఉన్నప్పుడు డేట్ 29.12.03 అని నేను అనుకుంటున్నాను subject to correction... 29.12.03 కేంద్రప్రభుత్వానికి పంపించిన ఒకాకొక లేఖలో .. నా దగ్గర లేఖ ఉంది కావాలంటే వారికి పంపిస్తాను.

2005-06 వచ్చేసరికి డెట్ 80,794 అవుతుందని చెప్పారు. అది మీరు అంచనా వేస్తే, మేము 4,200 కోట్ల వరకు తగ్గించగలిగాము. ఇది పెద్ద ఎచీవ్‌మెంట్ అని నేను అనను. కాని ఒకటి గుర్తు పెట్టుకోవాలి. మేము అనేకమైన పెద్ద పెద్ద ప్రాజెక్టుల నిర్మాణం చేపట్టాము. ఈ ప్రాజక్టులకు మొట్టమొదటి నుండి చెబుతున్నాము. మన దగర ఉన్నటువంటి మన ఆదాయంలో మన పరిపాలనా నిర్వహణ సాంఘిక సంక్షేమ కార్యక్రమాల కోసం వైద్యం కోసం, విద్య కోసం వీటన్నింటికి పోను ఇరిగేషన్ ప్రాజెక్టులను మేము కోరుతున్నటువంటి ధర, మిగలుబాటు ఉండదు కనుక అప్పు తేవాలి. కాంగ్రెస్ ప్రభుత్వం ఈ రాష్ట్రంలో పరిపాలన చేసిన రోజులలో 99 మే, 9 వ తారీఖు కోస్తా తీరంలో పెను తుఫాను వచ్చి నానా బీభత్సం చేసే పరిస్థితులు సృష్టించబడితే విఫరీతమైనటువంటి నష్టం జరిగింది. ఆ రోజులలో వి.పి.సింగ్ గారు ప్రధానమంత్రిగా ఉన్నారు, 2800 కోట్లు నష్టం ఉంటుందని చెప్పారు. చెన్నా రెడ్డి గారు ముఖ్యమంత్రి గా ఉండిప్రకృతి వైఫరీత్యాల వల్ల నష్టం వస్తే, ప్రపంచ బ్యాంకు వద్దకు వెళ్లి నష్టాన్ని పూరించడానికి, గృహ నిర్మాణ కార్యక్రమాలు చేయడానికి 713 కోట్ల రూపాయలను తీసుకురావడం జరిగింది. అయితే అప్పట్లో చాలా మంది అప్పు తీసుకొచ్చి రోడ్లు వేస్తారా అని అన్నారు. అప్పు తీసుకొచ్చి పడిపోయిన ఎలక్ట్రిసిటీ లైన్లు వేస్తారా, అప్పు తీసుకొచ్చి కాలువలు త్రవ్వుతారా, డ్రైనేజ్ బాగు చేస్తారా అన్నారు. ఎవరు ఏమనప్పటికీ మన దగ్గర ఉన్న నిధుల కొరత దృష్ట్యా ప్రపంచ బ్యాంక్ దగ్గర నుండి రు.713 కోట్లు తెచ్చి డెల్టా సిస్టమ్‌ని కాటన్ మహాప్రభువు నిర్మాణం చేసి వెళ్లిన తరువాత ఎన్నడూ కూడా అంత పెద్ద ఎత్తున పునర్నిర్మాణం జరగ లేదు. 90 మే 9 తేదీన జరిగిన నష్టం తరువాత డెల్టా సిస్టమ్‌ని పునర్నిర్మాణం చేసుకోగలిగాము. అదే వధంగా డ్రైనేజ్ సిస్టమ్, బద్దలు బద్దలైనటువంటి రోడ్లను ఏర్పాటు చేసుకోగలిగాము. ఒక్క ఎలక్ట్రిసిటీ డిపార్ట్‌మెంట్‌నే విద్యుత్ స్థంబాలు పడిపోయాయి, టవర్లు మెలికెలు తిరిగాయి, సబ్ స్టేషన్లు పడిపోయాయి, విద్యుత్ రంగం చిన్నాభిన్నమైతే రు. 154 కోట్ల 64 లక్షలతో ప్రత్యేకంగా విద్యుత్ రంగానికి ఖర్చు పెట్టి మరలా కొత్త సిస్టమ్‌ను ఏర్పరిచాము. అలాగే పంట పొలాలకు విఫరీతమైన నష్టం కలిగింది. తోటలు పాడైపోయాయి. ఈ నష్టాన్ని అంతా కూడా భర్తీ చేసుకున్నాము. మా సిద్ధాంతం అప్పుడు కూడా అంతే. ఎవరు ఏమనుకున్నప్పటికీ కూడా తెచ్చే అప్పు వెంటనే ఫలితాన్ని ఇవ్వాలని, సిస్టమ్ బాగుచేసుకుంటే వెంటనే ఫలితం వస్తుందనే ఉద్దేశ్యంతో చేశాము. నాలుగైదు సంవత్సరాల లోపల సిస్టం రీబిల్ట్ చేసుకున్న తరువాత ఎకరానికి 5 నుండి 6 బస్తాల వరకు కోస్తా తీరంలో అధిక దిగుబడి వచ్చి, శక్తి పెరిగి, గవర్నమెంట్‌కి ఆదాయం పెరిగి, తిరిగి మనం రీపే చేసుకునే విధంగా కృపాసిటీ వచ్చింది. అందువల్ల తెలుగుదేశం పార్టీ అధికారంలో ఉన్నా మా వాదన ఒక్కటే. వారిని అప్పు తేవద్దని కాదు, అప్పు తెచ్చినా కూడా నీడ్ బేస్డ్‌గా ఉండాలని. దేనికి తెస్తున్నారో జాగ్రత్తగా ఆలోచించి చెయ్యండని అన్నాము. అవసరం మేరకు తీసుకురండి. తెచ్చిన రూపాయితో ప్రొడక్టీవిటి పెంచడానికి ప్రయత్నం చెయ్యండి తప్ప సిద్ధాంత రీత్యా మొండిగా ఎవరో వాదించినటువంటి విధంగా మేము అప్పే తేకూడదని చెప్పినటువంటి వాళ్లము కాదు. ఈ అప్పులు తేవడానికి పరిమితులు తీసుకోవాలి. ఇరిగేషన్ ప్రాజెలు భారీ ఎత్తున చేపట్టాము. ఇవ్వాళ మిత్రులు జనార్థన రెడ్డి గారు 26 ప్రాజెక్టులకు 46 అంటారు, 30కి 46 అంటారు నెంబర్ ఎంతున్నా 46 అంటారని. ఇవన్నీ అంచనాలని మనవి చేస్తున్నాను. ఏదో ఒక మాట పట్టుకొని .. 46 అంటే 46తో అవుతుందా? మీ కాలంలో ఎన్ని ప్రాజెక్టులను మీరు నిర్మాణం చేసారో చెబుతున్నారూ కదా! ఏ ప్రాజెక్టుకైనా అడ్మినిస్ట్రేటీవ్ శాంక్షన్‌తోటి ఆ రేటుతో క్లోస్ అయ్యిందా? అందువల్ల మాటను పట్టుకొని 26 ప్రాజెక్టులకు ఒకటే అన్నారు, 30 కి ఒకటే అన్నారు .. అది కాదు, ప్రాజెక్టులు కట్టాలి, ఇది ఒక పెద్ద యజ్ఞం, ఈ యజ్ఞాన్ని , దీనిని పూర్తి చేసేందుకు విధి లేని పరిస్థితులలో అప్పు తెస్తున్నాము. అప్పు కూడా మిత్రులు ఎవరో చెప్పారు, వరల్డ్ బ్యాంక్ గాని .. ఆస్ట్రియా ప్రెసిడెంట్ వచ్చి మీ పంచ బాగుందని చెప్పి వెళ్లారని, ఆస్ట్రియా ఎంత దేశం హైద్రాబాద్ అంత ఉంటుంది. పెద్ద దేశం కాదు. రెండున్నం సంవత్సరాల క్రితం .. మొన్న ఆయన చెప్పిన మాటలు విన్నాను.

మొన్న ఆయనన్ను కలుసుకునే బృందంలో నేనున్నాను. వెళ్లి కలిస్తే ఆయన He was trying to recollect. శర్మ గారని ప్రిన్సిపాల సెక్రటరీ ఇరిగేషన్ ఉంటే, ఆయన గుర్తు పట్టి శర్మ రెండున్నర సంవత్సరాల క్రితం నేను స్పీకర్‌గా ఉండి, ఈ రాష్ట్రానికి వచ్చాను. అప్పుడు చంద్రబాబు నాయుడు గారు ముఖ్యమంత్రి గారు కదా, వారిచ్చినటువంటి హెలికాప్టర్‌తో నేను గోదావరి తీరం అంతా తిరిగొచ్చాను, నీకు గుర్తుందా ఐ రికలక్ట్ నువ్వు కూడా వచ్చావు నోతోటి అంటే, అవునండి నేను వచ్చాను నేను మిమ్మల్ని తీసుకెళ్లాను, అన్నీ చూపించాను అన్నాడు. మరి రెండున్నర సంవత్సరాలు నాడు వచ్చి హెలికాప్టర్‌లో వెళ్లి ఆయన ఏమిచ్చి వెళ్లిపోయాడో లెక్కల్లో ఏమి కనపడ లేదు. చంద్రబాబు గారు, రామకృష్ణుడు గారు చెప్పాలి. ఎంత ఇచ్చాడు, ఎక్కడ పెట్టారు, ఏ బ్యాంకులో పెట్టారు, మొన్నంట ఆయన వచ్చి నీ పంచ బాగుందని వెళ్లాడంట. పంచ బాగుంది అంటే దానిని పట్టుకొని రామకృష్ణుడు గారు మీరు, పంచ బాగుందని సర్టిఫికెట్ ఇచ్చాడు ఆస్ట్రియా ప్రెసిడెంట్ అంటన్నారే, స్విస్ మినిస్టరు ఈ రాష్ట్రానికి 18 ఫిబ్రవరి 2000లో వచ్చినప్పుడు, ఆయన ఏమి మాట్లాడాడు, ఆలోచించండి. చంద్రబాబు నాయుడి గారి ప్రెజెంటేషన్ చూచి నా మాటలు కాదు ఆయన మాటలు చదివి వినిపిస్తాను. "When Chief Minister, N.Chandrababu Naidu began receiving out the State's development data, little did he expect anybody to contradict him and when it turned out to be visiting Swiss Minister, who proceeded to state that such tall claim made back home would have landed him in the jail or hospital, Mr.Naidu on a rare occasion found himself on a defensive." వాస్తవం కాదా? స్విస్ మినిస్టర్ గారు వచ్చి చెప్పి ఏమి చెప్పారంటే ముఖ్యమంత్రి చంద్రబాబు నాయుడు గారు నేను ఈ కార్యక్రమాలు చెయ్యబోతున్నానని విజన్ 2020 లాంటివి అన్ని చెబుతుంటే ..

(అంతరాయం)

నేను మామూలుగా మాట్లాడితే బాగుండదని ఆధారంతో వచ్చాను. మీకేమైనా డౌట్ ఉంటే, పంపిస్తాను. బిల్ క్లింటన్ కూడా వచ్చాడు. ఆయన 25 మార్చి .. పేపర్‌లో వచ్చిన మార్చి 24న వారు మాట్లాడుతూ కూడా వెంటనే బిల్ క్లింటన్ గారికి డ్రైవింగ్ లైసెన్స్ ఇప్పించారట. ఇదంతా కూడా పెద్ద స్టేట్‌మెంట్ చదివి వినిపించను. ఒక్క మాట అన్నాడాయన. పరీక్ష లేకుండా డ్రైవింగ్ లైసెన్స్ ఇవ్వడం మా దేశంలో సాధ్యం కాదు, నేను ఈ లైసెన్స్ పట్టుకొని ఇక్కడికి వచ్చి డ్రైవ్ చేస్తే ఎన్ని ట్రాఫిక్ హజార్డ్స్ వస్తాయో అని .. ఎవరో కాదు అమెరికా అధ్యక్షుడు, ఈ దేశంలో గొప్ప గౌరవం కలిగిన బిల్ క్లింటన్ అన్న మాట.

రా.8.00

అధ్యక్షా, నేనమంటున్నాను అంటే రామకృష్ణుడుగారు మాట్లాడుతూ పంచె గురించి మాట్లాడాడు కాని డబ్బులు ఇవ్వలేదన్నారు. అది న్యాయమేనా? వచ్చిన ఆయన రెండున్నరేళ్ల నాడు మీరు మాట్లాడి పెట్టిన చర్చల కొనసాగింపుగా వచ్చాడే తప్ప, ఆయన డబ్బులు ఇవ్వడానికి రాలేదు. ఫైలూ తేలేదు. అధ్యక్షా, ఎన్ని ఎంక్వయిరీలు ఉంటాయో మీకు తెలుసు. మీరు ఒక్క రోజు కాదు తొమ్మిదేళ్లు పరిపాలన చేశారు. రాష్ట్ర కేంద్ర సంబంధాలు కూడా మీకు తెలుసు. వారు గతంలో మీతో మాట్లాడినపుడు, నాకు సావరిన్ గ్యారంటీ కావాలి, నేను మీకు లోన్ అసిస్టెన్స్ ఇస్తానన్నాడు. సావరిన్ గ్యారంటీ ఇష్టం లేక ఆలోచిస్తున్నప్పుడు, ఆ ప్రాసెస్‌లో వారు ఒక మాట అంటే, దానిని రామకృష్ణుడుగారు ఆ మాటను రిపీట్ చేయడం న్యాయమేనా? ...

(తెలుగుదేశం పార్టీ సభ్యుల నుండి అంతరాయం )

శ్రీ జి. కిషన్ రెడ్డి : మీ ఇరిగేషన్ మినిస్టరుగారే అంగీకరించారు. స్టేట్‌మెంట్ ఇచ్చారు.

మిస్టర్ స్పీకర్ : క్లారిఫికేషన్‌లో అడగండి.

శ్రీ కె. రోశయ్య : అధ్యక్షా, 2005-06 ప్లాన్ అవుట్‌లే చూసుకుంటే, ఈ సంవత్సరం ప్రణాళిక వ్యయం రూ. 15651 కోట్లను ఖర్చు పెట్టాలని ఉద్దేశించాము. ప్రస్తుత సంవత్సరం అంటే 2004-05 కు సంబంధించినంత వరకు రూ. 13291 కోట్లు ప్లాన్ సైజ్‌గా ఉంది. అంటే ప్రస్తుత సంవత్సరం కంటే వచ్చే ఆర్థిక సంవత్సరానికి 17.75 శాతం ప్రణాళిక వ్యయంలో అధికంగా పెట్టాలని తలపోస్తున్నాము. ఇది మా లక్ష్యం. మేము ఈ రకంగా ప్రభుత్వాన్ని నడపాలని, ఈ రాష్ట్రాభివృద్ధికి తోడ్పడలనుకుంటున్నాము. ప్రధానమైన మూడు, నాలుగు సెక్టార్లకు సంబంధించి, మన మిత్రులు ఇందాక అన్నారు ఒకటి, రెండు సెక్టార్లకు కోసేశామని, తగ్గించామని. అది సరైన మాట కాదు.

అధ్యక్షా, ఇరిగేషన్‌కు సంబంధించినంత వరకు 2004-05లో ఒరిజినల్‌గా రూ. 4222 కోట్లు బడ్జెట్‌లో ప్రొవైడ్ చేశాము. వచ్చే బడ్జెట్‌లో అంటే 2005-06 సంవత్సరంలో రూ. 6352 కోట్లు ప్రొవైడ్ చేశాము. అంటే 50.4 శాతం అధికం. ఒకవేళ 4222 కోట్లు కాకుండా 4 వేల కోట్లే ఖర్చు పెడితే కొంత తగ్గవచ్చు. ఏమైనప్పటికీ కూడా ఇరిగేషన్ మీద మీరు సరిగా ఖర్చు పెట్టలేదు, మొబిలైజేషన్ గ్రాంట్లు ఇచ్చారన్నారు. అధ్యక్షా, ఈ మొబిలైజేషన్ గ్రాంట్ల సిస్టమ్ మేము వచ్చిన తరువాత పెట్టామా? అంతకు ముందే అమల్లో ఉందా? మీరు ఇదివరలోనే తెచ్చారా లేదా? కనుక అధ్యక్షా, కంటిన్యూయింగ్ సిస్టమ్‌లో మీరు తెచ్చిన పద్ధతినే అది మంచిది అనుకున్నప్పుడు మేము మార్చవలసిన పని లేదు. మీరు టెన్ పర్సెంట్ ఇచ్చిన సందర్భాలు కూడా ఉన్నాయి. మేము టెన్ పర్సెంట్ ఎవరికీ ఇవ్వలేదు. అంతేకాదు అధ్యక్షా, నేను ఇక్కడ ఎవరినీ ఉద్దేశించి అనడం లేదు. అందరికీ తెలిసిన చిదంబర రహస్యమే. కొన్ని టెండర్లు ఫైనలైజ్ చేసిన తరువాత వ్యవహారం కోర్టుకు పోయి మూడు మాసాల కాలం అయిందా లేదా? పనులు సాగుతాయా? దానికి నేను ఎవరినీ అనడం లేదు, మీరు ముందున్నారని, మీరు వెనక ఉన్నారని, మీరు ప్రోత్సహించారని అనే దానికి తయారుగా లేను. కాని వ్యవహారం కోర్టుకు వెళ్లింది. కోర్టుకు వెళ్లిన తరువాత మూడు మాసాల వరకు వ్యవధి పోయింది. కనుక కొంత ఎక్స్‌పెండేచర్ తగ్గవచ్చు. దానికి మీ అంకెలు సరిగా లేవని అనడం న్యాయం కాదు. అంతేకాదు మార్చి వరకు ఉంది. We are confident అంతేకాకుండా మేము పది కార్యక్రమాలు పెట్టుకుంటే ఆ పదింటిని ఒకే స్పీడుతో, ఒకే మోతాదుతో అన్నీ ఏకకాలంలో చేయగల్గుతాము అనుకునే వాళ్లం కాదు. పది కార్యక్రమాల్లో ఇరిగేషన్‌కు, అగ్రికల్చర్‌కు, ఇండస్ట్రీస్‌కు, విద్యకు, వైద్యానికి, ఎస్‌సి, ఎస్‌టి, బిసి, మైనార్టీల వెల్ఫేర్ యాక్టివిటీస్‌కు వీటన్నింటికి దేనికి ఏ ప్రాధాన్యత ఇవ్వాలో ఆ ప్రాధాన్యత ఇస్తూ, ఇరిగేషన్‌ను ప్రత్యేకంగా వ్యవసాయ రంగాన్ని బాగా చూద్దాము, నిర్లక్ష్యానికి గురయిందనే ఉద్దేశ్యంతో వ్యవహరిస్తున్నాము. అధ్యక్షా, ఇండస్ట్రీస్‌కు సంబంధించినంత వరకు 2004-05 సం.లో 250 కోట్ల రూ.ల కేటాయింపు ఉంటే, 2005-06 సం.లో 365 కోట్లు అంటే 46 శాతం అధికంగా కేటాయించాము. ఎస్‌సి, ఎస్‌టి, బిసి వెల్ఫేర్ కొరకు 2004-05లో 892 కోట్ల రూ.లు ఉంటే, 2005-06 సంవత్సరంలో 1031 కోట్ల రూ.లు అంటే 15.6 శాతం అధికంగా ఉంది. అలాగే మెడికల్ అండ్ హెల్త్‌కు సంబంధించి 2004-05లో అంటే ప్రస్తుత సంవత్సరంలో రూ. 410 కోట్లు ఉంటే, వచ్చే సంవత్సరం 461 కోట్లు రూ.లు ప్రొవైడ్ చేశాము. అంటే 12.4 శాతం అధికంగా ఉంటుంది. అలాగే విద్యకు సంబంధించినంత వరకు 2004-05లో రూ. 708 కోట్లు ఉంటే, 2005-06లో రూ. 729 కోట్లు ప్రొవైడ్ చేయడం జరిగింది. వ్యవసాయానికి సంబంధించినంత వరకు 2004-05లో రూ. 111 కోట్లు ఉంటే, రూ. 148 కోట్లు ఈ సంవత్సరం కేటాయించాము. అర్బన్ డెవలప్‌మెంట్‌కు రూ. 471 కోట్లకు

బదులుగా రూ. 566 కోట్లు కేటాయించాము. ట్రైబల్ వెల్ఫేర్‌కు రూ. 314 కోట్లు ఉంటే దానిని పెంచి రూ. 405 కోట్లుగా చేశాము. బి.సి. వెల్ఫేర్ కు రూ. 179 కోట్లు ఉంటే, 207 కోట్లుకు పెంచాము. మైనార్టీస్ వెల్ఫేర్‌కు రూ. 36 కోట్లు ఉంటే, మరొక పది కోట్ల రూ.లను అదనంగా ఇచ్చి రూ. 46 కోట్లుగా పెంచాము. హ్యాండ్‌లూమ్ ఇండస్ట్రీస్‌కు సంబంధించినంత వరకు ఇదివరలో రూ. 24 కోట్లు ఉంటే, 20 కోట్లు అంటే 83.3 శాతం అధికంగా చేసి రూ. 44 కోట్లు కేటాయించాము.

అంతేకాదు, తక్కువ కేటాయింపులు ఉన్న రంగాల గురించి కూడా చెప్పాలి. ట్రాన్స్‌పోర్టుకు సంబంధించి, 2004-05లో రూ. 843 కోట్లు ఉంటే, ఈ సంవత్సరం రూ. 697 కోట్లు అంటే మైనస్ 17.3 శాతం.దీనికి కారణం, ఇఎపి, ఎపిఇఆర్‌పి అంటే అవి మన ప్రాజెక్టులు కాదు, వాటి టర్మ్ అయిపోయాయి, కాబట్టి ఆ ప్రాజెక్టుల ఖర్చు తగ్గింది. రూరల్ డెవలప్‌మెంట్‌కు సంబంధించి, ఆర్ఐడిఎఫ్ ఈ సంవత్సరం నాటికి అయిపోయింది. కాబట్టి 2004-05 సంవత్సరంలో 97 కోట్ల రూ.లు ఉంటే, 2005-06లో రూ. 76 కోట్లకు తగ్గింది. అంటే మైనస్ 21.6 కోట్ల రూ.లు

అధ్యక్షా, మేము కొత్తగా ప్రతిపాదించిన ప్రాజెక్టుల్లోని ముఖ్యమైన అంశాలను కూడా చదివి వినిపిస్తాను. రాజీవ్ పల్లెబాట ప్రోగ్రామ్ కింద గ్రామాలకు వెళ్లి గ్రామీణ ప్రాంత ప్రజల్ని కలుసుకుని, వారికి ఉన్న చిన్న చిన్న సమస్యలను తెలుసుకుని, అక్కడికక్కడే పరిష్కరించే సమస్యలుంటే, వాటిని సత్వరమే పరిష్కరించడం కోసం ఇదొక మాస్ కాంటాక్ట్ ప్రోగ్రామ్‌గా పెట్టుకున్నాము. దానికి గాను రూ. 92 కోట్లు కేటాయించాము. ఇది కొత్త ప్రాజెక్టు. అలాగే రాజీవ్ నగర బాట కింద పట్టణ ప్రాంతాలకు వెళ్లి అక్కడి ప్రజల అవసరాలను గుర్తించి, మనం కొన్ని పనులైనా చేయాలనే ఉద్దేశ్యంతో రూ. 50 కోట్లు కేటాయించాము.

అలాగే Assembly Constituency Development programme ప్రతి శాసనసభ్యుడికి 50 లక్షల రూ.ల చొప్పున రూ. 147 కోట్ల 50 లక్షల రూ.లను కేటాయించాము...

(అధికార పక్షం నుండి చప్పట్లు )

ఒకప్పుడు ఉండేది. కాని ఇటీవల కాలంలో బహుశా బాబుగారు ఈ 90 మందికి ఎందుకు ఇవ్వాలి, వీళ్ల రోగం కుదర్చాలని అనుకున్నారో ఏమో, దానిని తీసేశారు. ఈ మధ్య కాలంలో ఆ స్కీమ్ లేకుండా పోయింది. శాసనసభ్యులందరూ కూడా ముఖ్యమంత్రిగారిపైన, ప్రభుత్వంపైన తరచూ ఒత్తిడి తీసుకుని రాసాగారు--మేము గ్రామాలకు వెళ్లినపుడు, కనీసం ఏదైనా ఒక చిన్న పనైనా చేయడానికి ఆస్కారం లేకుండా ఉంది అని అంటే, ప్రతి శాసనసభ్యుడికి 50 లక్షల రూ.ల చొప్పున కేటాయించడం జరిగింది. Rajiv Yuvasakthi is provided Rs.124 crores against Rs.20 crores of current year. అలాగే స్పోర్ట్స్ అథారిటీకి సంబంధించి, ఇదివరలో 18 కోట్ల రూ.లు ఉంటే, 2004-05లో , 2005-06 సం.లో ఎంత జంప్ ఉందో చూడండి అధ్యక్షా, రూ. 12 కోట్లు అదనంగా పెట్టి 30 కోట్ల రూ.లను ప్రొవైడ్ చేయడం అయింది. అంతేకాదు, విడో పెన్షన్స్ కాని, ఓల్డ్ ఏజ్ పెన్షన్స్ గాని, ఫిజికలీ హ్యాండీక్యాప్డ్ పెన్షన్స్ కాని, వీవర్స్ పెన్షన్స్ కాని ఇవన్నీ కూడా అధ్యక్షా, కొంత కాలంగా నంబరు అట్లాగే స్టాగ్‌నెంట్ అయి ఉంది. ఎక్కడకు వెళ్లినా అడుగుతున్నారు. కొత్తగా ఎన్నికైన శాసనసభ్యులు గ్రామానికి వెళ్తే అయ్యా నాకు గతి లేకుండా ఉంది అని పది మంది పెన్షన్స్ ఇవ్వమంటే ఇచ్చే పరిస్థితి లేకుండా ఉంది. ఇదివరలో ఎలా ఉండేదంటే, ఒక గ్రామంలో కాని, ఒక మండలంలో కాని పెన్షనర్స్ ఎవరైనా చనిపోతే,ఆ వేకన్సీ మాత్రమే ఫిల్ అప్ చేయడానికి అవకాశం ఉండేది.

కొత్త పెన్షన్స్ ఇవ్వడానికిఆస్కారం లేకుండా ఉండేది. దానిని దృష్టిలో పెట్టుకుని శాసనసభ్యులందరూ కొత్తగా ఎన్నికయ్యారు కాబట్టి ప్రజలు ఎన్నో ఆశలుపెట్టుకున్నారు, గ్రామాలకు వెళ్లినపుడు ఒక పేద ముదుసలి నాకు పెన్షన్ ఇవ్వమంటే లేదూ అంటే అది సవ్యంగా ఉండదు. కాబట్టి కొంత భారమైనప్పటికి, దానికి రూ 2 లక్షల 50 వేల రూ.లు ఈ సంవత్సరం ఇదివరలో ఉన్న పెన్షన్ కంటే ఎక్కువగా మంజూరు చేస్తున్నాము. 75 రూ.ల నుండి 100 రూ.లకు పెంచాము. కొంత మంది అన్నారు ఇరవైఅయిదు రూపాయాలే అని. అధ్యక్షా, అసలు లేకుండా చేసే దాని కంటే అనేక ఆర్థికపరమైన సమస్యలు ఉన్నప్పటికీ రూ.25 లు పెంచాము. అది కాదు. ఒక మాట మనవి చేయదలచుకున్నాను. మేము ఎన్నికయింది ప్రజల మద్ధతుతో, అయిదు సంవత్సరాలు పరిపాలించడానికి. ఒక సంవత్సరంతో కాదు కదా ! ఇందాక మిత్రులు ఎవరో చదవి వినిపించి, ఈ మొత్తం ఎందుకు చేయరు అని అడిగారు. ఒక సంవత్సరం చేయడానికా మేము వచ్చింది? ఏదైనా ఎన్నికల మ్యానిఫెస్టోలో ఒక లక్ష్యం పెట్టుకుంటము. ప్రభుత్వ కార్యక్రమాల్లో కూడా ఒక ప్రణాళిక పెట్టుకుంటాము. ఫైవ్ ఇయర్ ప్లాన్ ఎందుకు పెట్టుకుంటాము? రాబోయే అయిదేళ్లలో ఏమేమి చేయాలని. అలాగే కొన్ని కార్యక్రమాలను ఒకేసారి చేయలేము. అలాగే ముందు 75 రూ.లు ఉన్న దానిని 100 రూ.లు చేశాము. at the same time, నేను మనవి చేయదలచుకున్నాను, ముఖ్యమంత్రిగారు, మేమ ప్రధానమంత్రిని, ఆర్థిక మంత్రికి ఒకటికి రెండుసార్లు నొక్కి చెప్పాము, సార్, మాకు చేతనైంది మేము చేస్తాము, మీరు కూడా సహాయపడండి అని అడుగుతున్నాము. ముస్ముందు కూడా వారిపైన మాకు ఉన్నటువంటి మంచి అనండి లేకపోతే ఇంకొకటి అనండి చెప్పే దానికి ప్రయత్నం చేసి కొంత అయినా పెరుగుతుందని ఆశపడుతున్నాము.

రా. 8.10

అధ్యక్షా, రిటైర్డు ఉద్యోగస్తులున్నారు. 22 మాసాలుగా వారికి ఇవ్వవలసిన డి.ఏ. ఇవ్వకుండా ఉన్నారు. మీరు ఆలోచించండి. సర్వీసు చేసి రిటైర్ అయిన తరువాత, వయస్సు పెరిగితేనే రిటైర్‌మెంట్ వస్తుంది. వయస్సు పెరిగిన తరువాత సహజమైనటువంటి రుగ్మతలు వస్తాయి ఇప్పుడు ఒక యువకుడికి ఉన్న ఆరోగ్యం నాకు ఉంటుందని నేను అనుకోను. ఉండదు కూడా. తేడా వస్తుంది తప్పనిసరిగా. ఎవరో కోటికి ఒకరు ఆ అదృష్టవంతులు ఉంటారు. అరుదుగా ఉంటారు....

డా.ఎన్. జనార్ధన రెడ్డి :రోశయ్యలాంటి వాళ్లు ......

శ్రీ కె. రోశయ్య : నేను ఏదో ఊరికే భీకరంగా కనిపిస్తాను. కాని నాకూ అంత ఆరోగ్యంగా లేదు. అధ్యక్షా, మామూలుగా వయస్సు పెరిగిన తరువాత అనారోగ్యం వస్తుంది. ఇంట్లో భార్యకు గాని, కుటుంబ సభ్యులకుగాని ఇబ్బంది వస్తుంది. అటువంటి రిటైర్ అయిన వారు కేవలం పెన్షన్ మీదే ఆధారపడి బ్రతుకుతారు. అయితే గతంలో 22 మాసాలుగా డి.ఎ. ఇవ్వలేదు. మేము వచ్చిన తరువాత డి.ఏ.ను 22 మాసాలది ఒక్కసారే ఇవ్వవలసి వచ్చింది.

అంతేకాకుండా, మేము ఇన్‌ఫ్రాస్ట్రక్చర్ డెవలప్‌మెంట్ కోసం అంటే ఇండస్ట్రలైజేషన్ బాగా జరగాలి, మిత్రులు ఇందాక కూడా సలహా ఇచ్చారు. మనం ఊరుకునే అనుకుంటే ఇండస్ట్రీస్ రావు, ఇండస్ట్రలైజేషన్ జరగాలంటే ఇన్‌ఫ్రాస్ట్రక్చర్ బాగా ఉండాలని అన్నారు. నిజమే, ప్రపంచంలో చూస్తున్నాము, మన దేశంలో కూడా

చూస్తున్నాము. ముఖ్యంగా మన కన్నా దూరంగా ఉన్న గుజరాత్ రాష్ట్రాన్ని చూస్తే, ఎస్.ఇ.జెడ్.ల ఫార్మేషన్, వారు చేస్తున్నటువంటి రీతీ చూస్తే ఎన్ని ఎస్.ఇ.జెడ్.ల్లో లెక్క పెట్టలేనన్ని వచ్చాయి. అక్కడ జరుగుతున్నటువంటి ఇండస్ట్రియల్ గ్రోత్ కనువిప్పు కల్గించే రకంగా ఉంది. దానికి కారణం ఒక్కటే అధ్యక్షా, అక్కడ కావలసిన రోడ్ కమ్యూనికేషన్, ట్రైయిన్ మూవ్‌మెంట్ అన్నింటి కంటే మించి పవర్, వాటర్ సమృద్ధిగా దొరుకుతున్నాయి. పొల్యూషన్ సర్టిఫికేట్ వేరే అక్కర్లేదు. ఇక్కడ ఎక్కడైనా ఇండస్ట్రీ పెట్టాలంటే, పొల్యూషన్ సర్టిఫికేట్ అంత ఈజీగా వచ్చేది కాదు. అలాగే ఎస్.ఇ.జెడ్.ను నోటిఫైడ్ ఏరియాగా పెట్టి అక్కడ ఉన్న ఫెసిలిటీస్ ఇచ్చి స్టేట్‌గా ఎంటర్‌ప్రీన్యుయర్‌కు ల్యాండ్ అలాట్ చేస్తే, ఇండస్ట్రీస్ పెట్టుకొనేందుకు వీలుంటుంది. అలాంటి ఎస్.ఇ.జెడ్.లను దృష్టిలో పెట్టుకుని, ఈ సంవత్సరం 100 కోట్ల రూ.లు కేటాయించాము.

అధ్యక్షా, కల్చరల్ అకాడమీలు గతంలో ఉండేవి. ఈ మధ్య లేకుండా పోయాయి. మన సంస్కృతిని కాపాడుకోవలసిన అవసరం ఉందని పదే పదే పెద్దలందరూ అంటూ ఉంటారు. తెలుగు సంస్కృతిని కాపాడుకోవాలనే ఉద్దేశ్యంతో నృత్య, నాటక మొదలైన అకాడమీలను పునరుద్ధరించే నిమిత్తం రూ. 50 లక్షలు బడ్జెట్‌లో పెట్టడం జరిగింది. అలాగే మనకు ఉన్నటువంటి ఏకైక, సెంట్రల్లీ లోకేటెడ్‌లో ఉన్న మంచి ఆడిటోరియం రవీంద్ర భారతి. అది చాలా కాలంనాడు కట్టింది. It requires renovation. దానికి ఒక 75 లక్షల రూ.లు బడ్జెట్‌లో ప్రొవైడ్ చేశాము.

అలాగే మండల రెవిన్యూ ఆఫీసులకు స్వంత బిల్డింగులు చాలా చోట్ల లేకుండా ఉన్నాయి. వెనుకటికి బ్రిటీష్ కాలంలో కాన్సెప్ట్ ఎలా ఉండేదంటే, తాలుకా ఆఫీసులు, ఆర్.డి.ఓ. ఆఫీసులన్నీ ఒకచోటే జిల్లా కలెక్టరు కార్యాలయంలో ఉండేవి. కోర్టులు ఒకే చోట ఉండేవి. అలాగే తాలుకా ఆఫీసులో కూడా తాలూకా మేజిస్ట్రేట్ ఒక వైపున ఉండేవాడు, మరో వైపు తాహశీల్దారు ఉండేవాడు, మధ్యలో ట్రెజరీ ఉండేది, పోలీసు స్టేషన్ ఉండేది. ఆ విధంగా ఒక మంచి వాతావరణం ఉండేది. ఇటీవల కాలంలో ..........

శ్రీ జి. కిషన్ రెడ్డి : అందుకే మొన్న నేను చెప్పాను హైదరాబాద్ కలెక్టరు కార్యాలయాన్ని మార్చమని.....

శ్రీ కె. రోశయ్య : కిషన్‌రెడ్డీ నువ్వు మంచి కోరికే కోరావు. ఆలోచిద్దాము. అయితే ఇటీవల కాలంలో మనకు అలా లేకుండా పోయింది. కాబట్టి కనీసం మండలానికి ఒక స్వంత ఆఫీసు అయినా ఉంటే బాగుంటుందనే ఉద్దేశ్యంతో ఈ సంవత్సరం బడ్జెట్‌లో 10 కోట్ల రూ.లు ఏర్పాటు చేయడం జరిగింది. అంతే కాకుండా, మేము ఆర్ఐడిఎఫ్ కింద జూనియర్ కాలేజీల బిల్డింగ్స్ కట్టించడానికి గాను పదిన్నర కోట్ల రూ.లు రు బడ్జెట్‌లో కేటాయించడం జరిగింది. ట్రైబల్ సబ్ ప్లాన్ గురించి కూడా మిత్రులు మాట్లాడారు. ట్రైబల్ వెల్ఫేర్‌ను చూడవలసిన అవసరం ఉంది. బహుశా వీరభద్రంగారు అనుకుంటా చెప్పారు, subject to correction ట్రైబల్ వెల్ఫేర్ చూచుకోవలసిన అవసరం చాలా ఉంది. ట్రైబల్ ఏరియాల్లో ఉన్న సమస్యలు కూడా బహుముఖంగా ఉన్నాయి. .....

(డా.ఎన్. జనార్ధన రెడ్డి నుండి అంతరాయం )

జనార్ధనరెడ్డికి కొంచెం విసుగు వచ్చి నట్లుగా ఉంది. జనార్ధనరెడ్డీ, నువ్వు పొద్దుటి నుండి ప్రిపేర్ అయి, మెడిటేషన్ చేసి వచ్చి గంటా నలభై అయిదు నిమిషాలు మమ్మల్ని గుక్క తిప్పుకోనీయకుండా బాదావే? వినే ఓపిక కూడా నేర్చుకో.

అధ్యక్షా, ట్రైబల్ సబ్ ప్లాన్ కాంపోనెంట్‌లో ఇప్పుడు ఉన్న ఆరు శాతాన్ని ఏడు శాతానికి పెంచడం జరిగింది. అంతేకాకుండా, జంటనగరాలకు త్రాగునీటి సమస్య తీవ్రంగా ముంచుకు రాబోతున్నది. ఇప్పటికే అక్కడక్కడ శివారు ప్రాంతాల్లో ఈ సమస్య ఫీల్ అవుతున్నారు ప్రజలు. కృష్ణా వాటర్‌ను తీసుకుని వచ్చే దానికి ఇదివరలోనే చంద్రబాబునాయుడుగారు ముఖ్యమంత్రిగా ఉన్నప్పుడు పథకాన్ని చేపట్టినప్పటికీ, ఇంకా దానిని పూర్తి చేయవలసిన అవసరం ఉంది. దానికి గాను ఈ సంవత్సరం రూ.261 కోట్లు కేటాయించాము. ప్రస్తుతం 119 కోట్ల రూ.లు ఉంది. అంతేకాకుండా, ఫుడ్ సబ్సిడీకి 50 కోట్ల రూ.లు, అదనంగా చేర్చి, ఇదివరలో ఉన్నటువంటి 500 కోట్లను 550 కోట్ల రూ.లకు పెంచడం జరిగింది.

అధ్యక్షా, నేను ఒకటి రెండు మాటలు మనవి చేయాలి. శాసనసభ ప్రారంభమైనప్పటి దగ్గర నుండి కార్యక్రమాలను ఎలా తీసుకోన్నామో ఒకసారి ఆలోచిద్దాము. నేను ఎవరినీ తప్పు పట్టడం లేదు. శాసనసభ పవిత్రను కాపాడే దానికి నేను ఏమంటున్నాను అంటే ఈవేళ పొద్దుటి నుండి చాలా సుహృద్భావంతో మాట్లాడిన వారు, ఆలోచన ఎంత తీవ్రంగా ఉన్నా, మేము వినే దానికి సిద్ధంగా ఉన్నాము. ఈ రోజు కనీసం బడ్జెట్ మీద చర్చే లేకుండా, సమాధానమే లేకుండా అయిపోయిందని అనే చెడ్డ మాటకు మన శాసనసభ నోచుకోకుండా ఈవేళ పొద్దుటి నుండి చర్చిస్తున్నాము. మేము డే వన్ నుండి చెపుతూనే ఉన్నాము. మీకు కూడా తెలుసు. అనేక సమస్యలున్నాయి, రైతాంగానికి చెందిన సమస్యలు గాని, అంటే గిట్టుబాటు ధరలు లేకపోవడం కాని, కరవు కాటకాల గురించి కాని, నీటి ఎద్దడి గురించి కాని లేకపోతే ఏదైనా సరే మనం కూర్చొని మాట్లాడుకుని ఒక టైమ్ టేబుల్ పెట్టుకుని పోదాము అంటే దానికి అనువైన వాతావరణం లేకుండా ఉంది. మనం ఇంకొక నెల రోజులు కూర్చోంటున్నాము. ఈ నెల రోజులు అయినా సమస్యలను చర్చించండి, ఏదైనా ఒక రూపంలో రండి, నిబంధనావళి ప్రకారం రండి, మన గౌరవం పెరుగుతుంది, ప్రజలు మనల్ని ఎన్నుకున్నందుకు విచారించవలసిన పని లేకుండా నడుస్తున్నది బాగానే, ఏదో పది రోజులు అలా సాగిపోయింది అనే భావం వచ్చేటట్లు సభను నడుపుకుందాము అని మనవి చేస్తున్నాను.

అధ్యక్షా, ఇందాక మిత్రులు పొద్దున మాట్లాడుతూ, మీ తోలు మందం అని ఏదో అన్నారు. అధ్యక్షా, మాములుగా అయితే ఈ విషయాన్ని ఏ డాక్టరో పరీక్షించి ఎవరి తోలు ఎంత మందమో చెపుతారు.........

(తెలుగుదేశం పార్టీ సభ్యుల నుండి అంతరాయం )

ఆ డాక్టర్ నీకు పనికి వస్తాడు. కాని నా కుపనికి రాడు. అధ్యక్షా, ఆరోపణలు చేస్తూ, టెండర్లు గురించి గాని, మరొకటి గాని చేసి మీ తోలు మందం అన్నారు. మీరు వెనక్కి తిరిగి చూసుకుంటే ఆ మాట అనలేరు. నేను ఏమంటున్నాను అంటే తొమ్మిది సంవత్సరాలు మీరు ఈ రాష్ట్రాన్ని పరిపాలించినపుడు, మీ పరిపాలన తీరుపై అనేక అవినీతిపరమైన ఆరోపణలు పుంఖాను పుంఖాలుగా వస్తే, ఒక్కదానికైనా విచారణకు అంగీకరించారా? మేము వచ్చిన తరువాత ఈ తొమ్మిది మాసాల్లో ఎన్నిటికి విచారణకు ఆదేశాలు ఇవ్వలేదు. హౌజ్ కమిటీలు కాని, విచారణ కమిటీలు గాని వేశామా లేదా? కాబట్టి నేను ఏమంటున్నాను అంటే ఆ పదాన్ని వదిలివేద్దాము. అట్లా కాకుండా బాధ్యతగా స్పర్శతో వ్యవహరిస్తున్నాము. మీరు కూడా స్పర్శతో .......

డా.ఎన్.జనార్ధన రెడ్డి : అధ్యక్షా, రోశయ్యగారిని ఎవరన్నారో తెలియదు. నేను ఉదయం నుండి సభలోనే ఉన్నాను. ఎవరూ అన్నట్లుగా వినపడలేదు. అయితే నా డాక్టర్ పదవి గురించి అన్నారు. నేను

ఉస్మానియా మెడికల్ కాలేజ్‌లో బాగా చదువుకుని పట్టా తీసుకున్నాను. కాబట్టి నా డిగ్రీని కించపరిచే విధంగా మాట్లాడితే నేను ఊరుకోను. ఎం.ఎల్.ఏ.గా ఉంటే ఉంటాము, పోతే పోతాము కాని ఆ డిగ్రీ ఎప్పటికీ ఉండిపోతుంది. ఆ డిగ్రీ ద్వారానే ఈ రోజు ఈ సభకి రాగలిగాను. డాక్టర్‌గా ప్రజలకు సేవ చేసి, గుర్తింపు పొంది వచ్చాను తప్ప రోశయ్యగారి ఓటుతోనో, కామెంట్‌తోనో నేను రాలేదు. అధ్యక్షా, మెడిటేషన్ చేసే డాక్టర్ అడ్రస్ ఇస్తాను, రోశయ్యగారు వెళ్లి మెడిటేషన్ చేయించుకుంటే బాగుంటుందని సలహా ఇస్తున్నాను.
**రా.8.20**

మిస్టర్ స్పీకర్ : వారు భయపడేదంతా మీ ఫీజుతో .

శ్రీ కె.రోశయ్య: జనార్దన రెడ్డీ విను. ఇప్పుడు రోగికి వైద్యుడిపై విశ్వాసం ఉండాలి. లేకపోతే ఆ వైద్యం పని చేయదు. ఈ విషయాన్ని మీరు ఎవరినైనా అడగండి. సరైన డాక్టరు అని విశ్వాసం ఉంటే తప్ప మందు పని చేయదు. విశ్వాసం ఉంటే 50 శాతం మందు పని చేస్తుంది. మనిషికి ఉండే విశ్వాసం వల్ల 50 శాతం రోగం కుదురుతుంది. నాకు బలరాం ఏమి చెప్పారంటే నీవు ఈయన దగ్గర చూపించుకో అన్నారు. అమ్మో నాకు వద్దు ఆయన అన్నాను. నాకు ఆయన మీద విశ్వాసం లేదు కాబట్టి అలా అన్నాను. అంత మాత్రాన నేను నీకు డిగ్రీ లేదని అన్నానా? ఎప్పుడైనా అన్నానా? అన్నానా? నీ డిగ్రీ ఫేక్ అని గానీ, నీవు చదవ కుండానే మేనేజ్ చేసుకుంటూ వచ్చావనిగానీ అన్నానా? ఇలాంటి దుర్మార్గం మాట ఎప్పుడైనా అన్నానా? నేను ఎప్పుడూ అనలేదు. పొరపాటున కూడా అనలేదు. అనబోను కూడా. డాక్టర్‌గా చాలా కాలం ప్రాక్టీస్ చేశారు. అయితే నాకు విశ్వాసం లేదు. నన్ను కంపెల్ చేయలేవు కదా? నీ వద్దకు వైద్యానికి రావాలని నీవు నన్ను ఎట్లా కంపెల్ చేస్తావు?

డా. ఎన్. జనార్దన రెడ్డి : సార్, ఇప్పుడు నా మీద ఆయన విశ్వాసం లేదు అంటున్నారు. నా పైన ఆయనకు విశ్వాసం లేదు. కానీ, నామీద ప్రజలకు విశ్వాసం ఉంది. ప్రజలు విశ్వాసం చూపించారు. నేను డాక్టరుగా రాజకీయాల లోకి వచ్చాను. నా మీద ఆయనకు విశ్వాసం లేక పోవచ్చు గానీ , ఆ ప్రక్కనున్న రాజశేఖర రెడ్డి గారి మీద విశ్వాసం ఉందేమో చెప్పమని అడగండి.

శ్రీ కె. రోశయ్య : అధ్యక్షా, ఆయన రాజకీయాలలో డాక్టరుగా ఉన్నాడు. మీరు కొన్నాళ్లు ప్రాక్టీసు చేశారు. ఆయన కూడా ప్రాక్టీసు చేశారు. నేను ఏమంటానంటే నాలాంటి వాడిని పట్టుకుని నీవు ఫలానా వారి దగ్గర వైద్యం చేయించుకుంటావా లేదా అని రెక్కలు పట్టుకుని లాక్కెళితే ఎలా? నాకు విశ్వాసం ఉన్న వారి దగ్గరకు వెళ్తా , అంతే తప్ప ఇంకేమీ అనలేదు.

అధ్యక్షా, పరిపాలన చేసినప్పుడు మీ పరిపాలనా కాలంలో కూడా చాలా లోపాలున్నాయి. వాటిని గుర్తు తెచ్చుకోండి. అందువల్ల ఆ పదాలు వద్దు. ఎన్నో సందర్భాలొస్తాయి. మాట్లాడండి. అలాగే వాల్యూ యాడెడ్ టాక్స్ సిస్టం గురించి మాట్లాడండి. రామ కృష్ణుడు గారూ, మిమ్మల్ని రి కలెక్టు చేసుకోమని కోరుతున్నాను. మీరు ఇది 2000 సంవత్సరంలో మొదలైంది అంటున్నారు. అయాం సారీ . కాదు 1993– 94 సంవత్సరంలో నేటి భారత ప్రధాని ఆనాడు ఆర్థిక శాఖా మంత్రిగా ఉన్నటువంటి రోజులలో మన్మోహన్ సింగ్ గారు తొలుత చర్చ పెట్టారు. బెంగాల్లో ఉన్నటువంటి హషీం దాసు గుప్తా గారిని , మార్కిస్ట్ నాయకుడు వారిని అడగండి. అప్పటి నుంచీ ఎమ్‌పవర్ కమిటీ ఉంది. నేను 1993-94 లో నేను మన

రాష్ట్రం నుంచి ఆర్థిక శాఖా మంత్రి గా ఉండి ఎంపవర్డు కమిటీలో నేను కూడా మెంబర్‌గా ఉన్నాను. కనుక 1993-94 వ సంవత్సరం నుంచి ఈ విషయమ్మై మాటలు జరుగుతున్నాయి. ఇటీవల ఒక స్వరూపానికి వచ్చింది. అలా రావడానికి చాలా కాలం పట్టింది. మంచిది అన్నారు. చిన్న వ్యాపారస్తులకు ఇబ్బంది అన్నారు. మీరు 2003 సంవత్సరంలో దీనికి యాక్ట్ చేశారు. అందులో ఏమి చెప్పారు? చిన్న వ్యాపారి అంటే ఎవరంటే రూ. 3 లక్షల వరకు మాత్రమే పెట్టుబడితో వ్యాపారం చేసేవాడు. అలాంటి చిన్న వ్యాపారస్తుడికి రిజిస్ట్రేషన్ అక్కర లేదు. వ్యాపార పెట్టుబడి రూ. 3 లక్షలు దాటితే అతనికి రిజిస్ట్రేషన్ కావాలని మీరు చెప్పారు. అది చట్టంలో ఉంది. కానీ మేము వచ్చి ఏమి చేశామంటే, దేశం మొత్తం మీద కూడా రూ. 3 లక్షలు కాదు రూ. 5 లక్షల వరకూ ఉన్నటువంటి వారిని చిన్న వ్యాపారులుగా చూసి వారికి మినహాయింపు ఇస్తూ ఉంటే, మన రాష్ట్రంలో చిన్న చిన్న వ్యాపారులను ఎందుకు వేధింపులకు గురి చేయాలనే భావనతో దీనిని రూ. 5 లక్షలకు అప్పర్ లిమిట్‌గా పెంచాం .

రెండవ విషయం రూ. 5 లక్షలు దాటిని వారికి ఇదివరలో 15 శాతం టర్నోవర్ ట్యాక్స్ ఉంది. దానిని 1 శాతానికి తగ్గించి, అంతే కాకుండా అప్పర్ లిమిట్ 1 శాతం టర్నోవర్ టాక్స్ కట్టే వాళ్లు కూడా ఇది వరలో రూ. 25 లక్షలవరకే లిమిట్ ఉంది. మిగిలినటువంటి వాళ్లందరూ 4 శాతం , 12.5 శాతం కిందకు వస్తారని మీరు అన్నారు. దానిని మేము దానిని రూ. 25 లక్షలను రూ. 40 లక్షలుగా మార్చి, రూ. 40 లక్షల వరకూ కూడా ఈ టర్నోవర్ 1 శాతం కడితే చాలని చెప్పి మార్పు చేశాం. అలాగే తప్పు చేస్తే కఠినమైనటువంటి శిక్ష వేయాలని సేల్స్ ట్యాక్స్ యాక్ట్ 1958 లో ఉన్నది. రీ ప్రొడ్యూస్ చేశారు. అది వ్యాపార వర్గాల వారిలో చాలా తీవ్రమైన ఆందోళనకి గురి చేస్తూ ఉంటే వారందరితో 32 సమావేశాలు పెట్టి, ఆ వ్యాపార వర్గాల వారి సందేహాలను తీర్చడానికి ప్రయత్నం చేశాం .

అధ్యక్షా, వాల్యూ యాడెడ్ ట్యాక్స్ సిస్టం అమలు లోకి వచ్చిన తర్వాత మొదటి 2, 3 ఏళ్లు కొంత నష్టం రాష్ట్రానికి వచ్చే మాట నిజం . ఇది ఒక అంచనా కూడా. మన రాష్ట్రం తరఫున మనం వేసుకున్నటువంటి అంచనా రూ. 1200 కోట్లు, 1300 కోట్ల వరకూ కూడా సేల్స్ ట్యాక్స్ ద్వారా వచ్చే ఆదాయానికంటే వ్యాట్ ద్వారా వస్తే ఫస్ట్ ఇయర్ మనకు నష్టం వస్తుంది అనుకున్నాం . కేంద్ర ప్రభుత్వంతో మనమే కాదు అన్ని రాష్ట్రాలూ కల్సి ఈ విషయమ్మై అడుగుతూ వచ్చాం . నేనూ రామకృష్ణ గారూ ఈ 9 మాసాలుగా ఒక 5 లేక 6 సార్లు ఈ విషయమ్మై సమావేశాలకు వెళ్లడం జరిగింది. అప్పుడు హాషీం దాస్ గుప్తా గారితో కూడా మాట్లాడటం జరిగింది. అంతేకాదు , పంజాబ్, యు.పి, రాజస్థాన్ ,ఒరిస్సా ఆర్థిక శాఖా మంత్రులందరూ కూడా కలిసి మాట్లాడుకుని కేంద్ర ప్రభుత్వానికి ఒక స్పష్టమైన హామీ ఇస్తే తప్ప చేయమని చెప్పాం . ఇన్నేళ్ల నుంచి ఇది ఎందుకు ఆలశ్యం అవుతోందని మేము అడిగితే వారు ఏమి చెబుతున్నారంటే, అధ్యక్షా, కేంద్రలో ఎవరు మంత్రిగా ఉన్నా మేము ఈ విషయాన్ని అడిగితే ... we will come with a proposal... . అంటూ వచ్చారు. మేము మొన్న అక్కడ వారిని ఒక్కటే అడిగాం . చిదరంబరం గారూ ఇప్పుడు 33 1/3 శాతం మహిళలకు రిజర్వేషన్ అంటూ, రిజర్వేషన్ కథ ఎలా నడుస్తూనే ఉందో ఇప్పుడు ఇది కూడా అలాగే ఉంటుందని అంటే... అలా కాదు ... you must make it clear.... మాకు 100 పర్సెంట్ లాస్ ఇస్తామంటే తప్ప మేము దీనిని గురించి ఆలోచించడానికి తయారుగా లేమని చెప్పిన తర్వాత , వారు ప్రధానమంత్రి తో మాట్లాడి స్పష్టమైన హామీ ఇచ్చారు. మీకు ఫస్ట్ ఇయర్ ఎంత లాస్ వస్తుంది? అనే దానికి కూడా ఒక ఫార్ములా పెట్టారు. గత 5 సంవత్సరాల టోటల్ కలెక్షన్ తీసుకుని 5 ఏళ్లలో బెస్ట్ త్రీ ఇయర్స్ మీద క్యాలిక్యులేట్ చేసి , ఆ మూడేళ్లలో యావరేజ్ చేసుకుని, ఆ యావరేజ్ ఎంత అవుతుందో అంతకంటే ఎక్కువ

నష్ట ం మీకు వస్తే ఫస్ట్ ఇయర్ 100 పర్సెంట్, సెకండ్ ఇయర్ 75 పర్సెంట్ ఇస్తామనీ, థర్డ్ ఇయంర్ 50 పర్సెంట్ ఇస్తామనీ అంగీకరించిన తర్వాత మేము ఒప్పుకున్నాం . తేదీ. 1-4-2005 నుంచి ఈ వ్యాల్యూ యాడెడ్ ట్యాక్స్ సిస్టం అమలు లోకి రాబోతున్నది. మేము ఎప్పుడూ కూడా ఇది మేము వచ్చి తీసికు వచ్చామనో, ఈ 9 మాసాలలో వ్యాట్ తీసుకు వచ్చామనో ఇది వరలో మీరు ఏమీ చేయలేదనో ఎప్పుడూ పొరపాటున కూడా మాట్లాడ లేదే? మిరు అధికారంలో ఉన్నప్పుడు మీరు చేశారు. మీరు చట్టం కూడా చేశారు. అయితే చట్టంలో కొన్ని సవరణలు మొన్న ఆర్డినెన్సు ద్వారా జనవరి 29 వ తారీకున మేము చేయడం జరిగింది. త్వరలోనే శాసన సభ ముందు కూడా ఆర్డినెన్సును రిప్లేస్ చేయడానికి బిల్లు రూపంలో కూడా ఇది రాబోతున్నది. అందువల్ల వ్యాట్‌కు సంబంధించినంతవరకూ ఇది చాలా కాలంగా వస్తున్నదే. 149 దేశాల్లో ఇది అమల్లో ఉంది. ఇది సవ్యంగా జరుగుతుంది. దీనిలో ఒకటే చెబుతాను. రేటు అంటే ట్యాక్స్ రేట్స్ ఏవయితే ఉన్నాయో ఒక రాష్ట్రానికి మరొక రాష్ట్రానికి మధ్య ఇప్పటి వరకూ పోటీలు ఉన్నాయి. సేల్స్ టాక్స్ విషయంలో మోటర్ కారుకు సంబంధించినంత వరకూ పాండిచ్చేరీ లో చాలా ' లో ' రేట్ ఆఫ్ ట్యాక్స్ ఉంది. మనకు కావలసిన కార్లుగానీ, ట్రక్స్ గానీ ఇవన్నీ కూడా పాండిచ్చేరీ రిజిస్ట్రేషనే అయి వస్తాయి. అలాగే మరి కొన్ని కమోడిటీస్ ఇంకో రాష్ట్రం నుంచి, ఆ రాష్ట్రంలో ఎక్కువా తక్కువా ఉంటే , ఆ రాష్ట్రాల మధ్య నుంచి ఆహ్లాదం, ఆరోగ్యకరం కానటువంటి రీతిలో పోటీ ఉంటే దీనిని తగ్గించాలనీ, దేశం మొత్తం మీద యూనీఫార్మిటీ రావాలనీ ఎస్కలేషన్ రాకుండా ఉండాలనీ కాస్కేటింగ్ ఎఫెక్ట్ లేకుండా ఉండాలనీ అనేకమైన ఆశయాలతో దీనిని పెట్టారు. ఏమైనా వ్యాపార వర్గాల వారికీ, ఇంకా చిన్న చిన్న వాళ్లకూ దీని గురించి కొన్ని భయాలు ఉన్నాయి. ఇది వరలో టెక్స్‌టైల్స్, సిమెంట్, షుగర్ మీద కూడా ఇది ఉంది. దరిమిలా వాటిపై లేదు. అలా ఉన్నప్పుడు మీరు కూడా బహుశా దీని గురించి మాట్లాడి ఉంటారు . ఇటీవల మేము జరిపినటువంటి సమావేశాల్లో వాటిని మినహాయించి వాటిని వ్యాట్‌లోకి తీసుకు రావడం లేదు. కొన్ని మార్పులు చేస్తున్నారు. ఇప్పుడున్న సిస్టం తేది. 1-4-2005 నుంచి అమలు లోకి వచ్చినా ఎవరినీ హెరాజ్ చేయడానికి గానీ, తప్పుపట్టి ఇబ్బందుల పాలు చేయడానికి గానీ మేము ఏమీ చేయడం లేదు.

అధ్యక్షా, కేంద్ర, రాష్ట్ర ప్రభుత్వాల మధ్య సంబంధాలు సవ్యంగా ఉండాలని మేము ఎప్పుడూ కోరుకుంటాం . మీరు ఒక్కసారి ఆలోచించండి. 1989-94 వరకూ ఉన్నప్పుడు ఢిల్లీలో ఉన్నది కాంగ్రెస్ ప్రభుత్వం కాదు. కొంత కాలం కాంగ్రెసేతర ప్రభుత్వాలు ఉన్నాయి. అంతే కాదు 1978 సంవత్సరం నుంచి చూసినా కూడా అప్పుడు కేంద్రంలో జనతా ప్రభుత్వం ఉంది. అంటే రాష్ట్రంలో ఏ ప్రభుత్వం ఉన్నా, కేంద్రంలో ఏ ప్రభుత్వం ఉన్నా మనం ఒక సత్సంప్రదాయంతో రాష్ట్ర , కేంద్ర ప్రభుత్వాల సంబంధాలు సవ్యంగా నడుపుకోడానికి అలవాటు పడిన వారం . అలాగే మీరు కూడా మీరు పరిపాలన చేసిన కాలంలో కూడా ప్రధాన మంత్రులు ఎవరు, ఏ పార్టీ వారు ఉన్నా, మీరు సన్నిహితంగా ఉన్నా, లేదూ మామూలుగా ప్రధానులుగా ఉన్న వారిని మనం పరస్పరం గౌరవించుకుంటూ, రాష్ట్రానికి రావలసిన సహాయాన్ని రాబట్టుకునేందుకు ప్రయత్నం చేశారు తప్ప కాంగ్రెస్ ప్రభుత్వం కేంద్రంలో ... we never invited confrontation with them. అధ్యక్షా, గుర్తు పెట్టుకోవాలి .. yes, there is a Congress run Government is there at the Centre. అంత మాత్రంతో మేము అనుచితమైన ఒత్తిడి తెచ్చి మీరు రాష్ట్రానికి ఇది తేలేదు అది తేలేదు అంటే ఎలా? మీరు గట్టిగా ఒత్తిడి చేయాలంటే ఎలా? ఎంత మేరకు నాగరికంగా ఒత్తిడి చేయాలో తప్పకుండా అంత మేరకు ఒత్తిడి చేస్తాం . ఎంతమేరకు వారితో మాట్లాడాలో అంతవరకూ మాట్లాడతాం . సంబంధాలను సవ్యంగా నడుపుకోవడానికై ప్రయత్నం చేస్తాం . కానీ కలుషితం

అయిన ఒత్తిడి తెచ్చి కేంద్ర, రాష్ట్ర ప్రభుత్వాల మధ్య సంబంధాలలో అపోహలకు దారితీసే విధంగా వ్యవహరించం అనే మాట మనవి చేస్తున్నాను.

డా. ఎన్. జనార్దన రెడ్డి : అధ్యక్షా, ఒత్తిడి చేసి తీసుకు రావాలి.

శ్రీ కె.రోశయ్య : అధ్యక్షా, అంటే మీరు మామూలుగా ట్రక్కుల్లో తీసుకొచ్చారు. అందుచేత అందరికీ కనపడుతూనే ఉండేవి. మేము ట్రాన్స్‌ఫర్ ఏదైనా ఉంటే అది వస్తుంది తప్ప అలా ట్రక్కులో పోము. ట్రక్కులో అలా డబ్బు రాదు. మరొక ప్రధానమైన విషయం . మిత్రులు మాట్లాడుతూ నీటి ఎద్దడి గురించి చెప్పారు. నీటి ఎద్దడి ఉన్న మాట నిజమే. కృష్ణా నదికి చివరి భాగంలో మనం ఉన్నా వాళ్లం . ఇదివరలో పై భాగం వారు నదిపై కట్టడాలు కట్టకుండా వదిలి పెట్టడం మూలంగా మనం కంప్లీట్‌గా నీరు వాడుకున్నాం . నీరు వృధాగా పోయినా పట్టించుకోలేదు. కానీ ఈ రోజు నదికి ఎగువ భాగాన కొన్ని ప్రాజెక్టులు కట్టిన తర్వాత ముఖ్యంగా ఆల్‌మట్టి కట్టిన తర్వాత మనకు చాలా ఇబ్బంది ఏర్పడిన మాట వాస్తవం . అయితే ఆల్‌మట్టి కడుతూ ఉన్నప్పుడు మీరు ఏమి చేశారు? మీరు నిద్రపోయారనో,లేదా పట్టించుకో లేదనో అనడం లేదు. ఈ వేళ సమస్య అది కాదు. ప్రాజెక్టులు కట్టారు. ఆ ప్రాజెక్టులు కడుతున్నప్పుడు మిత్రులు జనార్ధన రెడ్డి గారు సిఎల్‌పి నాయకుడిగా ఉండి, ఇక్కడ నుంచి పత్రికా విలేఖరులను తీసుకెళ్లి వాళ్లు పెట్టినటువంటి భయానికి భయపడకుండా, దానిని లెక్క చేయకుండా ఆ ప్రాజెక్టు ఎత్తు పెరుగుతున్నదనీ, పర్మిటెడ్ లెవెల్ కంటే ఎక్కువ ఎత్తుకు వారు ప్రాజెక్టు కడుతున్నారనీ మొదలు పెట్టిన తర్వాత చంద్ర బాబు నాయుడు గారు తన శక్తి వంచన లేకుండా ప్రయత్నం చేశారు.

రా . 8 . 30

రెండు మూడు ఆల్‌పార్టీ మీటింగ్స్ పెట్టారు . నేను కూడా హాజరయ్యాను . ఏమిచేసినా, ఆల్‌మట్టి డ్యాం నిర్మాణం అయింది . నీళ్లు ఫ్రీగా రాకుండా కొంత ఇబ్బంది కలుగుత్నుది . 137 సంవత్సరాల చరిత్ర కలిగిన కృష్ణా డెల్టాకు ఇబ్బంది ఏర్పడింది . అంతేకాకుండా కృష్ణ క్రింద ఉంది, దాని ఎగువన సాగర్ వుంది . కుడి ఎడమవైపుల నుండి కూడా నీటి ఎద్దడి చూస్తున్నాము . పైన శ్రీశైలం పవర్ ప్రాజెక్టుకు కూడా నీటి ఇబ్బంది ఉంది . పవర్ జనరేషన్‌కు సంబంధించి రాబోయే సమ్మర్‌లో వాటర్ లెవెల్ డిప్లీట్ అయితే ఇబ్బంది అవుతుందని హెచ్చరిక చేశారు . ఇది ప్రభుత్వదృష్టిలో ఉంది . ఇది కంటింజెన్సీ ప్లాన్ ఎలా ఉండాలి, వాటర్ లెవెల్స్ పడిపోతే ఏమిచేయాలి పంటలను కాపాడడానికి శక్తివంచన లేకుండా ప్రయత్నం చేస్తామని ముఖ్యమంత్రిగారు, ఈ శాఖకు సంబంధించిన మంత్రిగారు పదే పదే చెప్పారు . ప్రజల దగ్గర నుండి కేకలు వినిపించినపుడు, మొన్న ఒంగోలు వెళితే బలరాం చెప్పారు . ఇక్కడ రెయిజ్ చేశాడు . నేను ఒక్కటే చెబుతున్నాను . We are aware of the problem, we are aware of the seriousness. మేము నిర్లక్ష్యం చేసేవాళ్లము కాము . మనకున్న పరిధిలో రైతాంగం ఖర్చుపెట్టి పండించిన పంట అది జాతీయ సంపద, దానిని వృధా కానివ్వకుండా ప్రయత్నం గట్టిగా చేస్తామనే మాట మనవిచేసుకున్నాను .

హాస్పిటల్స్‌కు సంబంధించి మందులు లేవు, డాక్టర్లు లేరు అన్నారు గత 9 మాసాల నుండే లేరా లేక కొంతకాలం నుండి డాక్టర్లు లేనిమాట ఉందా ? ఒక రోజు వచ్చింది కాదు . పరిస్థితులను దయచేసి అర్థం చేసుకోండి . డాక్టర్లు లేని పరిస్థితి ఉందని కంట్రాక్టు పద్ధతిలో డాక్టర్లను పెట్టారు .

అందుకనే కంట్రాక్టు పద్ధతి కాకుండా 1000 డాక్టర్లను రెగ్యులర్ బేసిస్ మీద రూరల్ ఏరియాలలో పనిచేయాలనే ప్రీ కండిషన్‌తో రిక్రూట్ చేసి గ్రామప్రాంతాలకు వైద్యసేవలు మెరుగుపరచడానికి ప్రయత్నం చేస్తాము .

మిత్రులు కొందరు మాట్లాడుతూ, గిర్ గ్లానీ కమీషన్ నివేదిక వచ్చింది దీనిపై ఉద్యోగులలో అనేకమైన అపోహలు ఉన్నాయి . ఒక ప్రాంతం వారికి చెందవలసిన ఉద్యోగాలు ఇతర ప్రాంతాల వారు వచ్చి అనుభవిస్తున్నారని గిర్ గ్లానీ కమిటీ రిపోర్టు కూడా టేబుల్‌మీద పెట్టాము . ఒకసారి వెనక్కు తిరిగిచూస్తే రెండు యాజిటేషన్లు కూడా సర్వీసు మ్యాటర్స్‌కు సంబంధించి ప్రారంభం అయ్యాయి . సెపరేట్ తెలంగాణా గానీ, సెపరేట్ ఆంధ్ర గానీ రెండు ఉద్యమాలు అనేక అండర్ డెవలప్‌మెంట్స్ పైన, మిగతా ఇస్యూలు ఉన్నాయి . ప్రధానంగా సర్వీసు మ్యాటర్స్‌కు సంబంధించి చాలా సెన్సిటివ్ ఇస్యూ . గిర్ గ్లానీ గారి రిపోర్టు వస్తే , అందరూ చదువుకోడానికి వీలుగా, దాచిపెట్టవలసిన అవసరం లేదు . అది ఓపెన్‌టుక్ . చాలామంది చూచి ఉంటారు . ప్రభుత్వం దీనిపై ఆలోచిస్తున్నది ఏమిటంటే, ఇప్పటికే సత్యనారాయణ రావుగారి నేతృత్వంలో 7 మంది సభ్యులు కలిగిన క్యాబినెట్ సబ్ కమిటీని గిర్ గ్లానీ గారి నివేదిక రాకముందే వేయడం జరిగింది . ఇందులో అన్ని ప్రాంతాల వారు ఉన్నారు . సంబంధించిన ఇస్యూలు అన్నీ ఎగ్జామిన్ చేస్తున్నారు . సిక్స్ పాయింట్స్ ఫార్ములా , జోనల్ ఆర్డర్స్ ఉన్న కానిస్టిట్యూషనల్ ఎమెండ్‌మెంట్స్ గానీ జివో 610 గానీ, దరిమిలా ఇచ్చిన 124 గానీ హౌస్ కమిటీ రెండు రిపోర్టులు ఇచ్చింది అది గానీ గిర్ గ్లానీ గారి రిపోర్టు అన్నీ కలిపి డీప్‌గా స్టడీ చేయాలి . నాలాంటి వాడికి మిడి మిడి జ్ఞానంతో చదివితే అర్థం అయ్యేది కాదు . మిత్రులందరితో మాట్లాడి చంద్రబాబు గారికి నేను ప్రత్యేకంగా వెళ్లి చెప్పాను . మీరు కూడా ఆలోచించండి, సెన్సిటివ్ ఇస్యూ సర్వీసు మ్యాటర్స్ బాగా తెలిసిన అధికారులను కూర్చోబెట్టి, ఏజి, లా డిపార్ట్‌మెంట్, అన్ని ప్రాంతాల వాళ్లు క్యాబినెట్ సబ్ కమిటీలో వున్న వారితో సహా రెండు మూడు సిట్టింగ్స్ తీసుకుని ఎగ్జామిన్ చేద్దాము . కూర్చుని లోపల మాట్లాడుకుంటే దీనికి బహుశా ప్రయోజనం ఉంటుంది . టెన్షన్లు అనవసరంగా రెయిజ్ కాకుండా ఉంటుంది . అందరి దృష్టి సముచితమైన పరిష్కారం చేయాలి, ఏ ప్రాంతానికి కానీ పెద్దలు చేసుకున్న ఒప్పందాలకు గానీ, చట్టాలకు గానీ భిన్నంగా పోవడానికి, ఎవరికయినా అన్యాయం చేయాలని లేదు, అందువలన దీనిని చూద్దామనే మాట చెప్పాను.. గిర్ గానీ రిపోర్టు కూడా కలిపి, త్వరలోనే డెఫినిట్‌గా , శాసనసభ సమావేశాలు ముగిసేలోగా అందరినీ పిలిచి కూర్చోబెట్టి వన్ డే లాంగ్ సెషన్ తీసుకుని , లేకపోతే రెండు రోజులు గానీ, ఎంత సేపయినా కూర్చుని ట్లాడుదాము . ఒక సముచితమైన పరిష్కారం ఎవరికి అసంతృప్తి లేకుండా మాకు అన్యాయం జరిగిందనే బాధ, భావన లేకుండా చేద్దామని మనవిచేస్తున్నాను .

మరొక మాట కూడా మనవి చేయాలి. ఇందాక మరొక సభ్యుడు మాట్లాడుతూ సిఎం గారికి ఇంత ఇల్లు కట్టుకున్నారు అన్నారు . ఆయన సిఎంగా ఉన్నంతవరకు ఆ ఇంట్లో ఉండడానికి పనికి వస్తుంది . ఆయనగానీ మరొకరు గాని అది వెంట తీసుకుని వెళ్లేది కాదు, అది ఆయన స్వంత ప్రాపర్టీ కూడా కాదు . రెండవ మాట ఈ మాట మీరు అంటే, దానికి ప్రతిగా 1, 2 మాటలు న్నే అంటే మీరు గయ్యన లేస్తారు . 1, 2 ఇండ్లు పడగొట్టారు అన్నారు వాటికి తరువాత ఆనంద నిలయం కట్టారు . ముఖ్యమంత్రి నివాసంగా, బ్రహ్మానంద రెడ్డిగారు ముఖ్యమంత్రిగా ఉండగా కట్టించిన దానిని ఎందుకు పడగొట్టారు ? మీరే చెప్పండి . దీనికంటే పాతవి పడగొడితే తప్పు అంటున్నారు . నేను ఏమన్నాను . మొన్న స్వర్గీయ ఎన్ టి రామారావుగారి స్మృత్యర్థం ఎన్‌టిఆర్ ఘాట్ అని కట్టారు . దానికి ఎన్ని కోట్లు

ఖర్చుపెట్టారు . చెప్పండి . వారిని గౌరవించాలని కట్టారు . వారు నివాసం ఉండడానికి కాదు . ఒక నాయకుని గౌరవించుకునేదానికి ......... నేను అదే చెబుతున్నాను . మీరు మాట్లాడేవి మాట్లాడుతారు . నేను తిరిగి ఏదన్నా అంటే ఇంత ఇదైపోతే ఎట్లాగండీ ?

డా ఎన్ జనార్ధన రెడ్డి : మీ నాయకులకు ఖర్చుచేయలేదా ? చెన్నారెడ్డిగారికి ఎంత ఖర్చుపెట్టారు ?

శ్రీ కె రోశయ్య : చెన్నారెడ్డిగార స్మృతికి ఎంత ఖర్చుపెట్టారో జనార్ధన రెడ్డిగారికి తెలియకపోతే ఎవరినయినా అడిగి తెలుసుకోండి . మీరు అన్నారు కాబట్టి నేను చెప్పవలసి వస్తుంది . ముఖ్యమంత్రి ఇంటిని గురించి ప్రస్తావించారు కాబట్టి చెప్పవలసి వస్తుంది . లేకపోతే ఆ ప్రస్తావన ఎందుకు వస్తుంది ? మీరు ఒకటి ప్రస్తావన చేస్తే దానికి ఎక్స్‌ప్లెయిన్ చేయాలి కదా ? ఖర్చు జరుగుతూ ఉంటుంది . మహాత్మాగాంధీ గారికి రాజ్‌ఘాట్‌లో కట్టిన కట్టడానికి ఎన్నికోట్లు ఖర్చయింది ? మనం ఇక్కడ ఎంత ఖర్చు పెట్టాము . గాంధీగారితో పోల్చుకోవాలా అక్కరలేదా ? కనుక మీరు ఖర్చుపెడితే ఎవరన్నా ప్రస్తావన చేశామా ? మీరు ఇంటిని గురించి ప్రస్తావించితే జవాబు చెప్పాలా లేదా ? నేను చెప్పేది ఒక్కటే . అది ముఖ్యమంత్రిగా ఎవరుంటే వారి నివాసం . ఇబ్బందికరం కాని పరిస్థితులలో, వెనుకటి రోజులలో వెంగళ రావుగారు ఒక చిన్న ఇంట్లో ఉండేవారు . చాలా చిన్న ఇల్లు . సెక్రటేరియట్లో పాత బిల్డింగులో ఉండేవారు . అలా నడిచిపోయింది . కాలం మారింది. ముఖ్యమంత్రిగా కార్యాలయం ఎక్కువ కావలసి వస్తుంది . నాకు గుర్తు ఉన్నంతవరకు బ్రహ్మానంద రెడ్డిగారి దగ్గర జానకిరాం అనే అసిస్టెంట్ ఉండేవాడు . వాడే టెలిఫోన్ ఆపరేటరు, అపాయింట్‌మెంట్లు వాడే ఇచ్చేవాడు . సీతాపతి అని డి ఎస్‌పి క్యాడర్ సెక్యూరిటీ ఆఫీసర్ ఉండే వారు ఆయనే ప్రతి పని చేసేవాడు . కాలం మారింది . ఈ రోజు అలా నడవడానికి ప్రజల ఆకాంక్షలు, సమస్యలు పెరిగాయి . పెద్ద ఎస్టాబ్లిష్‌మెంట్ కావాలి . ఎవరు ఉన్నా ఇవన్నీ అవసరం . చంద్రబాబు గారికి ఉంది, రాజశేఖర రెడ్డిగారికి లేదు, మరొకరికి అని అనడంలేదు . ఇటీవల కాలంలో వచ్చిన మార్పుల దృష్ట్యా పెద్ద సెక్యూరిటీ కావాలి . బహుశా బాబుగారికి గుర్తు ఉండి ఉంటుంది . స్టాండర్డ్ 10 అని చిన్నకారు . బాగా చిన్నకారు . బ్రహ్మానంద రెడ్డిగారు కూడా ఆ కారే వాడేవారు . ఇప్పుడు అటువంటి కారులో వెళ్లడం సాధ్యం అవుతుందా ? అప్పుడు ఉన్న పరిస్థితులు వేరు . వాతావరణం వేరు . అందులన ఇల్లు కడితే దానిని పెద్ద సమస్యగా చేసి శాసనసభ వేదికగా, బడ్జెట్ ప్రసంగంలో ప్రస్థావన చేసి దానిని ఇష్యూ చేయాల్సిన అవసరం లేదు అనే మాట మనవిచేస్తున్నాను . ఇప్పటికే చాలా కాలాతీతం అయింది . మినిమం సపోర్ట్ ప్రైస్ గురించి డిస్కస్ చేద్దామని అనుకున్నాము . సమయం చాలలేదు . ఈ బడ్జెటు ప్రతిపాదనను మీరంతా దయచేసి ఏకగ్రీవంగా ఆమోదించాలని కోరుతూ సెలవు తీసుకుంటున్నాను .
రా.8.40

శ్రీ టి.దేవేందర్ గౌడ్ : స్పీకర్ సర్, ఇప్పటికే చాలా సమయమైంది. నేను మరీ ఎక్కువ సమయం తీసుకోకుండా 3 క్లారిఫికేషన్లు అడగదలచుకున్నాను. మొదటిది, రోశయ్య గారికి ఫైనాన్స్ మినిస్టర్‌గా చాలా అపారమైన అనుభవం వుంది. 5 బడ్జెట్‌లను ప్రవేశ పెట్టిన వ్యక్తి. ఆయనకు బిజినెస్ రూల్స్ తెలియవని నేను అనుకోవడం లేదు. ఒక క్లారిఫికేషన్‌ను నేను అడుగుతున్నాను. నాకు తెలిసినంతవరకూ బిజినెస్ రూల్స్ ప్రకారం అప్రూవల్ లేకుండా ఎటువంటి ఫైనాన్షియల్, అడ్మినిస్ట్రేటివ్ శాంక్షన్స్ ఇవ్వరు. ఈ రోజు ఇరిగేషన్

ప్రాజెక్ట్‌లకు సంబంధించి ఇప్పటికే రు.26000 కోట్లకు టెండర్లు కంప్లీట్ చేస్తున్నారు. ఈ నెలాఖరుకల్లా మరొక రు.20, 25 కోట్ల మేరకు టెండర్లు పిలుస్తామని అన్నారు. అది కూడా ఈ ఫైనాన్షియల్ ఇయర్‌లో అయిపోతుంది.

ఒక ఫైనాన్స్ మినిస్టర్‌గా, మీరు ఈ రోజు వీటికి అడ్మినిస్ట్రేటివ్ శాంక్షన్స్ ఇచ్చేసి, వర్క్స్ స్టార్ట్ అయిపోయిన తరువాత, మీ బడ్జెట్‌లో పెట్టిన పద్దుల ప్రకారం మీరు రు.6000 కోట్ల వరకూ చేపడుతున్నారు. మీరు ఆల్‌రెడీ అంగీకరిస్తున్నారు, మీరు ఎక్కడా ఇవ్వలేదా, మేము కూడా ఇస్తాము 10 % అడ్వాన్స్ ఇవ్వదలచుకున్నామని అన్నారు. ఎవ్వరైనా ఇస్తారు, అది జగమెరిగిన సత్యం. మీరు 10% అడ్వాన్స్ ఇచ్చేస్తే, బడ్జెట్ అయిపోతుంది, వర్క్స్ స్టార్ట్ అయిపోతాయి.

అయితే ఏ ఒక్క ప్రాజెక్ట్‌కూ ఫైనాన్షియల్ టై అప్ లేదు. ఏ విధంగా ఈ ప్రాజెక్ట్‌లకు డబ్బులు సమకూరుస్తారు ? --Because you have given administrative sanctions for them. దాని మీద ఫైనాన్స్ డిపార్ట్‌మెంట్ అడ్మినిస్ట్రేటివ్ శాంక్షన్ ఇస్తుంది. How are you going to manage finances for the specificified projects? దీనిని ఏ విధంగా మేనేజ్ చేస్తారు, దానికి ప్రొవిజన్స్ ఎట్లా పెట్టుకుంటారు అనే విషయాలను తెలియజేయాలని కోరుతున్నాను.

తరువాత గత 5 సంవత్సరాల కాలంలో, ఇదే సీట్‌లో కూర్చుని రాజశేఖర రెడ్డి గారు పదే పదే ఒక ప్రస్తావన చేస్తూ వచ్చారు. దాని మీద చాలా లాంగ్ డిబేట్స్ జరిగాయి. పవర్ పర్చేజ్ అగ్రిమెంట్స్‌ను చాలా ఎక్కువ ధరలకు చేసుకున్నారు, దాని వల్ల వేలాది కోట్ల రూపాయలు ప్రైవేటు పవర్ జనరేషన్ కంపెనీలకు వెళ్లిపోతున్నాయి, మేము రాగానే ఇమ్మీడియట్‌గా వాటిని రెవ్యూ చేసి ధరలను తగ్గిస్తామని ఈ రాష్ట్రానికి వేలాది కోట్ల రూపాయలను సేవ్ చేస్తామని చెప్పారు. దానికి అనుగుణంగానే రోశయ్యగారి చైర్మన్‌షిప్‌లో పవర్ పర్చేజ్ అగ్రిమెంట్స్‌ను రెవ్యూ చేయడానికి మేము ఒక కమిటీని వేసామని చెప్పారు.

కాబట్టి ఆ కమిటీ ఇప్పటి వరకూ ఎన్ని పవర్ పర్చేజ్ అగ్రిమెంట్స్‌ను రెవ్యూ చేసింది, అందులో ఎంత సేవింగ్ చూపించారు అనేది వివరణ ఇవ్వాలి. మొన్న మాత్రం ముఖ్యమంత్రి గారు మాట్లాడుతూ ఒక విషయం చెప్పారు. స్పెక్ట్రమ్ విషయంలో చాలా అవకతవకలున్నట్లుగా మాకు తెలిసింది, అందుచేత మేము దానిని సి.బి.సి.ఐ.డి.కి ఇచ్చాము, మిగతా వారు మర్యాదగా వస్తారో లేదో చూసి వారిని కూడా సి.బి.సి.ఐ.డి.కి ఇచ్చేసి ధరలను తగ్గించే ప్రయత్నం చేస్తామని అన్నారు, అందులో మీరు వెనుకకు పోతున్నారా ? స్పెక్ట్రమ్‌లో పొరపాట్లు జరిగినట్లుగా తెలిసిన తరువాత, సి.బి.సి.ఐ.డి.కి ఇచ్చిన తరువాత, మిగతా ప్రాజెక్ట్‌ల విషయంలో మీరు ఎందుకు సి.బి.సి.ఐ.డి. ఎంక్వైరీ వేయడం లేదు ? ఆ విషయంలో మీరు తీసుకున్న చర్యలేమిటి అనేది చెప్పాలని కోరుతున్నాను. ఇది నా రెండవ క్లారిఫికేషన్.

నా మూడవ క్లారిఫికేషన్ ఏమిటంటే, రాజీవ్ పల్లెబాట విషయంలో ముఖ్యమంత్రి గారు అనేకమైన వాగ్దానాలను చేస్తున్నారు. ఫైనాన్స్ మినిస్టర్‌గా ఆయన ఎన్ని వాగ్దానాలను చేసినట్లుగా మీ దృష్టికి వచ్చింది ? వారు రాజీవ్ పల్లెబాట, నగరబాటలలో చేసిన వాగ్దానాలను నెరవేర్చడానికి ఎంత ఖర్చు పెట్టారు, ఎంత అంచనా వేసారు, అందులో ఎన్ని నెరవేర్చారు ? దానికి మీరు బడ్జెట్‌లో కేటాయించిన రు.80, 90 కోట్లు సరిపోతాయని

అనుకుంటున్నారా లేకపోతే వారు ఇచ్చిన వాగ్దానాలను గాలికి పోయే మాటగానే తీసుకోమంటారా ? మీరు ఎన్ని నిధులను ఇచ్చారు, ఎన్ని నిధులను ఇవ్వబోతున్నారనేది చెప్పాల్సిందిగా కోరుతున్నాను.

శ్రీ నోముల నర్సింహయ్య : అధ్యక్షా, మనం బడ్జెట్ మీద చర్చ మొదలు పెట్టి సుమారుగా 12 గంటలు దాటింది. ఈ 12 గంటల చర్చ సారాంశాన్ని ఒకసారి పరిశీలన చేస్తే, ఇప్పుడున్న పరిస్థితులలో బడ్జెట్‌కు సంబంధించి ఇప్పుడు వచ్చిన అవకతవకలన్నీ ఈ 9 మాసాలలోనే వచ్చాయని ఎవరూ అనుకునే పరిస్థితులలో వుంటారని అనుకోను. కాని రోశయ్య గారు బడ్జెట్‌ను వెబ్‌సైట్‌లో పెట్టేటంత అవసరం ఏమొచ్చింది. బడ్జెట్ లీక్ అయితేనే ఒక మంత్రిగారు రాజీనామా చేసారని వారే చెప్పారు. మరి వీరు ఈ విధంగా చేయడానికి కారణాలు ఏమిటి? పాత పద్ధతిని, కాన్‌స్టిట్యూషనల్ ఆబ్లిగేషన్‌నూ వదిలేసి వెబ్‌సైట్‌లో బడ్జెట్‌ను ఎందుకు పెట్టాల్సి వచ్చింది ? రోశయ్య గారు ప్రాజక్ట్‌లకు సంబంధించి చాలా విషయాలను చెబుతున్నారు.

కొత్త డాక్టర్ కంటే పాత రోగి మేలనే సామెత లాగ, రోశయ్య గారు ఆర్థిక శాస్త్రవేత్త కాకపోయినా ద్రవ్యలోటును తగ్గిస్తామని అంటున్నారు. ప్రజల మీద ఏ రకమైన భారం వేయకుండా, కార్పొరేటు వ్యవసాయం మీద, కార్పొరేటు విద్య మీద, ధనవంతుల మీదా ఎటువంటి పన్నూ వేయకుండా ఆర్థిక లోటు దానంతట అదే పడిపోతుందని అనుకుంటున్నారా ? అన్నం పెట్టకుండా ఎంత బక్కచిక్కి పోయావురా కొడకా అని తల్లి మాట్లాడినట్లుగా మాట్లాడడం కాదు కాని, ఈ లోటును పూడ్చడానికి వారు అనుసరించే పద్ధతులను ఇందులో చెప్పాలి. మన రాజ్యాంగంలోని ఆర్టికల్ 202, 203 లలో అన్ని విషయాలనూ విశదీకరించి చెబుతున్న పద్ధతులలో మన బడ్జెట్ మన ముందర వుంది, మనం చర్చిస్తున్నాము. కాని ఒక్కొక్క సందర్భంలో ప్రభుత్వ ఆస్తులను ఒక వైపు వేలం వేస్తూ వుంటే డబ్బు చెల్లించలేని పరిస్థితి వుంటుంది. ఆ దీనావస్థ ఎందుకు వస్తుందనేది ఆర్థిక మంత్రి గారు గమనించవలసిన అవసరం వుంది.

1, 2 విషయాలలో స్పష్టత కావాలి. ఎస్.సి., ఎస్.టి.ల వెల్ఫేర్‌కు సంబంధించి చాలా అంశాలను పొందుపరిచామని అంటున్నారు. వారికి సంబంధించిన కొన్ని కేటాయింపులను పెంచిన మాట వాస్తవమే. కాని ఎకనామిక్ సర్వే ఆధారంగా చేసుకుని, వ్యవసాయ కార్మికుల వినియోగానికి సంబంధించిన అంశాన్ని చూస్తే, 2004 సంవత్సరంలో ఆంధ్ర ప్రదేశ్ రాష్ట్రంలో 0.9 శాతం వుంటే, భారత దేశం మొత్తం పరిస్థితి 2.4 వుంది. ఈ వ్యత్యాసానికి గల కారణమేమిటి ? రెండో విషయం పారిశ్రామిక కార్మికులకు సంబంధించి మన ఆంధ్ర ప్రదేశ్‌లో 2.0 శాతం వుంటే, జాతీయ స్థాయిలో పారిశ్రామిక కార్మికులకు సంబధించి 3.6 వుంది. ఒక వైపు నుంచి చిన్న పరిశ్రమలు మూత పడుతూ వుంటే, వున్న వాటిని తీసివేసి, సంస్కరణల పేరుతో, మానవీయ షేక్ హాండ్ ఇచ్చేసి పంపిస్తూ వుంటే, కార్మికుల వినియోగ శాతం పెరగడానికి అవకాశం వుందా, ఆ విషయంలో ఏమి ఆలోచిస్తున్నారు?

రా.8.50

మన రాష్ట్రానికి సంబంధించి దిన దిన పౌరసరఫరాలకు సంబంధించిన ధరలు ఈ సంవత్సరం ఏప్రెల్ నుండి నవంబరు వరకూ పరిశీలన చేస్తే, బియ్యం కిలో రు.10.04 నుండి రు.10.06 పై.కి పెరిగిపోయింది. చింతపండు అబ్‌నార్మల్‌గా పెరిగింది. 22.01 నుండి 40.83కి పెరిగింది. ఏ విధంగా దీనిని కంట్రోల్ చేస్తారు? జి.సి.సి. దగ్గర రు.5కి ఖరీదు చేయనిది, జి.సి.సి, నా దగ్గర డబ్బు లేదని చేతులు ఎత్తేసింది. కాబట్టి అటువంటి సంస్థలాంటి వాటికి డబ్బులు ఇచ్చి అటవీ ఉత్పత్తులను తెచ్చి పౌరసరఫరాల ఉత్పత్తులకుగాను

మెరుగుపరుస్తారా? లేదా? జి.ఎస్.డి.పికి సంబంధించి 2002-03 ఆంధ్ర దేశానికి సంబంధించి మంత్రిగారే సప్లయి చేసిన ఎకనామిక్ సర్వే ప్రకారంగా 2.59 శాతం ఉంటే, ఆల్ ఇండియాది 3.99 శాతం ఉంది. 2003-04 సంవత్సరంలో 7.64 శాతం, ఆల్ ఇండియాది 8.51 శాతం ఉంది.

ఈ సంవత్సరం 2004-05లో మనది 4.96 అయితే, ఆల్ ఇండియాది 6.91 శాతం ఉంది. ఈ జి.ఎస్.డి.పి పెరగడం కోసం ఏ రకమైన స్పష్టమైన చర్యలు ఉన్నాయో చెప్పవలసిన అవసరం ఉంది. ఎంప్లాయిమెంట్‌కి సంబంధించి గ్రోత్ రేట్, ఇది చాలా ప్రధానమైన అంశం. దీనికి సంబంధించి ప్రాంతీయ ఆందోళన, అరాచకాలు యువతను పెడదోవ పెడుతుంది. ఇక్కడ మన వద్ద ఈ గ్రోత్ రేట్ 0.35 ఉంది, ఆల్ ఇండియాది చూస్తే 1.07 ఉంది. ఇలా ఉంటే ఏ విధంగా ఉపాధి కల్పిస్తారు? ఉపాధి కల్పన కోసం రాజీవ్ యువశక్తి , గతంలో ఉన్న సి.యం.ఇ.వై సరిపోదు. వెలాసిటి ఆఫ్‌ది ఎంప్లాయిమెంట్ ఆంధ్ర దేశానికి సంబంధించి 0.07 ఉంటే, ఆల్ ఇండియాది 0.16 ఉంది. ఈ విధంగా ఉంటే, ఇప్పుడున్న పరిస్థితులలో ఆదాయం పెరగకుండా వినియోగం పెరగదు. వినియోగం పెరగకుండా పరిశ్రమలు రావు. ఇదంతా ఒక సర్కిల్‌కి సంబంధించింది. దీనిని ఏమి చేస్తారు? ఇంకో ప్రధానమైన అంశం. బడ్జట్‌లో కేటాయించే సంక్షేమ కార్యక్రమాల డబ్బులు ఒకవైపు ఉంది. తమ ద్వారా మంత్రిగారిని కోరేదేమంటే,ఈ వ్యవసాయ ఉత్పత్తుల మీద, ఇతరత్రా ఉత్పత్తుల మీద జరుగుతున్న నిలువు దోపిడిని వెంటనే అరికట్టడం కోసం వెంటనే మార్పు తీసుకురావలసిన అవసరం ఎంతైనా ఉంది. పత్తి, మిర్చి కొనే నాధుడు లేరు.కొన్నా తక్కువకే కొంటున్నారు. దీనిని నిరోధించడం కోసం తక్షణం చర్యలు తీసుకోవాలి. 9 మాసాలయింది. ఇప్పుడు ఎలా చేస్తారో చెప్పాలి.

తోటలకు సంబంధించి, వ్యవసాయ శాఖామంత్రిగారు ఒక మాట చెప్పారు. కనీసం నిమ్మ, బత్తాయి కొనే దిక్కు లేకుండా పోయింది. ఈ పరిస్థితులలో వ్యవసాయ రంగానికి ప్రధానమైన హార్టీ కల్చర్ పోతోంది. దీనిని ఏ విధంగా ఆదుకుంటారు? వ్యవసాయ మంత్రిగారి హార్టీకల్చర్ బడ్జట్ చూస్తే, చాలా తక్కువఅని తెలుస్తుంది. ఇది చాలా విలువయినది. చల్లముంతలో పాజ్యం ఉంది. శతకోటి లింగాలకు పెడితే సరిపోతుందా? హార్టీ కల్చర్ బడ్జట్‌తో హార్టీకల్చర్‌కి సంబంధించి తోటలను రక్షించగలుగుతారా, ఈ విషయాలు స్పష్టంగా చెప్పవలసిన అవసరం ఉంది.

( అంతరాయం )

అన్ని విషయాలు చెబుతున్నాను. అసలు విషయానికి వస్తే, గొర్రెల పెంపకందార్ల ఫెడరేషన్‌ని ఏర్పాటు చేస్తామని అన్నారు. రు.20 కోట్లు, రు.25 కోట్లు వీరి ఖజానాలో ఉన్నాయి. కనీసం ఏర్పాటు చేస్తారో లేదో చెప్పమనండి. అంగన్‌వాడీ కార్యకర్తలు, గ్రామ సేవకులు, మహిళా ప్రాంగణాలలో పని చేసే వారు ఇబ్బంది పడుతున్నారు. వారిని ఏ విధంగా ఆదుకుంటారు? డి.ఎస్.సికి సంబంధించి మాట్లాడతాను. డిఎస్‌సి., ఉపాధ్యాయులది అరణ్య రోదనే. దీనికి సంబంధించి ఖచ్చితమైన స్పష్టమైన వైఖరి కావాలి. ఉత్తర్వు నెం:610కి సంబంధించి చూస్తే, హనుమంతుడి పెళ్లి రేపుఅని గోడ మీద వ్రాసినట్లుగా ఉంటుంది. దానిని ఎలా చేస్తారో చెప్పమనండి. గీత కార్మికులకి సంబంధించి స్పష్టమైన విధానం లేదు. 2 ఈత చెట్లు = 1 తాటి చెట్టు అంటున్నారు. ఏమీ లేదు. దాని కోసం ఏమి చేస్తారో చెప్పమనండి. ఖచ్చితంగా గీత కార్మికుల మీద దాడి జరుగుతోంది. కుండలు చేసేవారు, కమ్మరి, వడ్రంగి, రజకులు మొ.న వారి సంక్షేమం కోసం ఏమి చేస్తారు?

మిస్టర్ స్పీకర్ః ఉ.8.30 నుండి ఇప్పుడు రా.8.55 అంటే దాదాపు పన్నెండున్నర గంటలు చర్చ జరిగింది. మినిస్టర్ జవాబు చెప్పారు. సప్లిమెంటరీస్ ఉన్నాయి. జనరల్‌గా ఫైనాన్స్ మీద అడిగితే మంత్రిగారు జవాబు చెబుతారు. స్పెసిఫిక్‌గా డిపార్ట్‌మెంటల్‌వైజ్ అంటే ఎలా? రేపటి నుండి డిమాండ్స్ ఉన్నాయి. అప్పుడు టేకప్ చేద్దాము. రెండవది మీరు ఎంత ఆవేదనతో అడిగినా, వారికి కూడా హ్యూమన్‌లీ పాజిబుల్ కావాలి కదా? ఒకో సభ్యుడు 10, 10 సప్లిమెంటరీస్ అడిగి క్లారిఫికేషన్స్ అడిగి దానికి జవాబు చెప్పాలంటే పాజిబుల్ కాదు. ఇది ప్రజా సమస్యనే, కాదనడం లేదు. అన్నీ ముఖ్యమే. దానికీ జవాబు రావాలికదా?

శ్రీ నోముల నర్సింహయ్యః మైనారిటీలకు సంబంధించి 11 శాతం ఉన్నారు. పోయినసారికన్నా రు.40 కోట్లు వచ్చింది. దళితులకన్నా అధ్వాన్న పరిస్థితిలో మైనారిటీస్ ఉన్నారు. బి.సి., మైనారిటీలకు సంబంధించి వారికి అదనంగా ఎంత ఇస్తారని అడిగాము. రాజ్యాంగపరంగా ఆర్టికల్ 203 చెబుతుంది. బడ్జెట్‌కి సంబంధించి ఎలొకేషన్స్‌లో మార్పులు చేర్పులు చేయడానికి చెప్పాను. దళితవాడలకు సంబంధించి, విద్యుత్ బకాయిలను వసూలు చేసే పద్ధతిలో తేడాలున్నాయి. అంత సాఫ్ట్‌గా లేరు. ఇళ్లకు తాళాలు వేస్తున్నారు. మరీ హౌజింగ్ బోర్డ్‌కి వెళ్లి ఏమి చేస్తారో చెప్పమనండి? బడ్జెట్ ఎలొకేషన్ చూస్తే, మేము అడిగేదేమంటే, నేతి బీరకాయలో నెయ్యి ఎంత ఉందో ప్రజలు ఆ విధంగా విశ్వసిస్తున్నారు.

( అంతరాయం )

వారు మమ్ములను తప్పు పట్టారు. జనార్ధనరెడ్డిగారు మాట్లాడుతూ, ఈమొత్తం మేము చేస్తున్నామనీ, మా పార్టీ పైనది చూసి, నడిమిది చూసి, క్రిందది చూసారంట. నేను చెప్పేది తప్పులని అంటున్నారు. ఈ రోజు ఉన్న పరిస్థితులలోఈ రకంగా పోతే ఎలా? అనేక రకాల ఇబ్బందులకు గురవుతున్నారు. వీరిని ఆదుకోవడం కోసం ప్రపంచ బ్యాంక్ విధానాల వైపు పోతారా చెప్పమనండి? ప్రజల సంక్షేమం వైపు పోతారా? ఇది 9 నెలల్లో వచ్చింది కాదు. 9 సంవత్సరాల దుర్మార్గ పాలనలో వచ్చింది. అటువైపు పోకుండా చూడమంటున్నాను. విద్యుత్‌కి సంబంధించి కూడా ఒక మాట అడగదలచాము. దేవేందర్‌గౌడ్‌గారు ఏదో సలహా చెబితే వినను అంటున్నారు. ప్రపంచబ్యాంక్ చెబితే విన్నారు. వారికి ఎవరు చెప్పారు.

విద్యుత్ ఇస్తామన్నారు. పి.పి.ఏలను, ఇతర లైన్ లాసెస్ సరిచేస్తామన్నారు. చేయలేదు. వీటన్నింటిని సరిచేయమనండి. వారి సలహా వింటే, వీరు ఇటు అతి తక్కువ సంఖ్యలో ఉన్నారు. అంగవైకల్యంతో వచ్చారు. ఇప్పటికయినా చంద్రబాబునాయుడు, లెఫ్ట్‌ల వైఖరి మారలేదంటే లాభం లేదు. అసలు వారి వైఖరి మారిందా? వారే ఆత్మపరిశీలన చేసుకొన్నారా? ఈ సంస్కరణల కిరాతకం వల్ల అటుపోయారనే అనుకుంటున్నారు. మతోన్మాదాన్ని అడ్డం పెట్టుకొని ఇంకా నాటకాలు ఆడుతున్నారు. ఇప్పటికయినా వారి పద్ధతిని మార్చుకున్నారా? వారి పద్ధతిలో వైఖరిలో మార్పు రాలేదు. కమ్యూనిస్టులో మార్పు రావాలని కోరుకుంటే అది వారి అజ్ఞానం తప్ప మరొకటా?

శ్రీ కె. రోశయ్యః నేను మొదట్లో మనవి చేశాను. టైమ్ ఉంటే ఇండివిడ్యుల్‌గా ఏమైనా ప్రత్యేకంగా ప్రశ్నలు వస్తే, నాకు ఒక రోజు టైమ్ ఉంటే నోట్స్ తెప్పించుకుని జవాబు చెబుతాను. కానీ అలా కాకుండా, కొన్ని జనరల్ ఇష్యూస్ బడ్జెట్‌కి సంబంధించి, అడగమనండి, నా వద్ద సమాచారం ఉంది, జవాబు చెబుతాను. ఇంక అన్నీ డిమాండ్స్ ఉన్నాయి. ఇవన్నీ అప్పుడు అడగవచ్చు. దానికి సంబంధించిన మంత్రిగారు చెబుతారు. అప్పుడు ఏమైనా ఇంకా చెప్పాలంటే చెబుతాను. ఇప్పుడ తమ ద్వారా రిక్వెస్ట్ చేసేదేమంటే, ఇప్పటికే సభ

మొదలయి పన్నెండున్నర గంటలయింది. దేవేందర్‌గౌడ్ గారు, నర్సింహయ్యగారు జనరల్ ఇష్యూస్, స్పెసిఫిక్ ఇష్యూస్ కాకుండా రెండు, మూడు మాటలు అన్నారు.
రా. 9.00

అడ్మినిస్ట్రేటివ్ సాం క్షన్స్ ఎన్ని ఇచ్చారు, ఏమిటి? ఇవన్నీ చూసే ఇచ్చారా అన్నారు. డిమాండ్స్‌లో ప్రాజెక్టువైజ్‌గా అడ్మినిస్ట్రేటివ్ సాంక్షన్ గురించి మాట్లాడతారు. అడ్మినిస్ట్రేటివ్ సాంక్షన్ ఇవ్వగానే, దాని మొత్తం ఖర్చు ఆ సంవత్సం బడ్జెట్‌లో పెట్టడం అనేది ఈ దేశంలో, కేంద్రంలో ఎక్కడా ఉండదు. Administrative sanction is a general sanction. స్పెసిఫిక్‌గా ఆ ప్రాజెక్టు టేకప్ చేస్తున్నప్పుడు దీనికి సంబంధించి ఇరిగేషన్ బడ్జెట్‌లోఅడ్మినిస్ట్రేటివ్ ఎన్నింటికి ఇచ్చారు. దేనికి ఎక్కువ పెట్టారని అడగవచ్చు. పి.పి.ఏ.ల గురించి వారు అడిగారు. నర్సింహయ్యగారు అడిగారు. పి.పి.ఎ.లు చాలా ఔదార్యంతో చేసుకొన్నారన్న భావన ఉండేది. ఇప్పటికి అదే విధంగా ఉంది. కాకపోతే, చెప్పాల్సిన రీతిలో చెప్పి పి.పి.ఏ.లో ఎక్కడ ఎక్సెసీవ్‌గా ఉంది, మీరు తగ్గించుకోవాలి, తగ్గించుకోని ప్రభుత్వానికి సహకరించుకోవాలి అని ......

(అంతరాయం)

సుబ్బరాయుడు గారు మరీ పెద్దగా అరవకండి. మీరు చాలా మంచి వారు. కోపం అంత తీవ్రంగా రావడం మంచిది కాదు. పి.పి.ఎ. అగ్రిమెంట్ విషయంలో రెవ్యూ చేస్తున్నాము. We are at it. Of course, time తీసుకొంటే కొంత టైమ్ తీసుకోవచ్చు. దీనికి కంక్లూజన్, అల్టిమేట్‌గా దారికి తీసుకు వచ్చేట్లుగా ఉండాలి. తొందరపడి చేస్తే ప్రమాదం వచ్చే పరిస్థితి ఉంది.1994వ సంవత్సరంలో డంకన్ అండ్ మక్లీన్స్ వారికి ఒక స్థలం ఆనాటి కాంగ్రెస్ ప్రభుత్వం ఇచ్చింది. 1995వ సంవత్సరంలో వారితో ప్రభుత్వం మాట్లాడి, మీరు ఒప్పుకోండని వారికి రూ.22 కోట్ల అసలు, 12 కోట్ల వడ్డీ కట్టి సుమారుగా రూ.34కోట్లు subject to correction చెపుతున్నాను. వారిని పంపించేశారు. వారు ఒప్పుకొని వెళ్లారు. కోల్‌కతా కోర్టులో రూ.394 కోట్లకి డామేజస్‌కి వేస్తే దేశంలోఉన్న సీనియర్ అడ్వకేట్స్‌ని ఎంగేజ్ చేశారు. మనం కోల్‌కతా కోర్టు చుట్టూ తిరుగుతున్నాము. లీగల్‌గా చర్య తీసుకొనే ముందు డిఫరెంట్ యాంగిల్స్‌లో చూడాలి. మీరు నన్ను తొందరపెట్టి ఇంత ఆలస్యం అవుతోందంటే నేను పరిగెత్తే పరిస్థితి ఉండదు. ఆలోచించాలి. We are at it. We are at it. We are at it.

అధ్యక్షా, దేవేందర్ గౌడ్ గారు పల్లెబాట కార్యక్రమంలో చేసిన హామీల గురించి అడిగారు. దీని గురించి ప్లానింగ్ డిపార్ట్‌మెంట్‌లో ఒక సెల్ ఉంది. 13.6.2004న చేవెళ్లలో ఈ కార్యక్రమాన్ని ప్రారంభించి అన్ని జిల్లాలు పర్యటించడం జరిగింది. 47,909 పిటీషన్స్ అందాయి. వీటిలో 1049 అస్యూరెన్స్‌లు ఇవ్వడం వాటిని జిల్లాల్లో ప్రాసెస్ చేయడం జరుగుతోంది. 34,309 Petitions have been addressed and 581 Assurances have been fulfilled as on 31.01.2005. ఇవన్నీ కూడా పల్లెబాట కార్యక్రమంలో సామాజికంగా, ఆయా గ్రామాలకు ప్రాంతాలకు సంబంధించిన అనేక సమస్యలు వస్తున్నాయి. దీనికి గాను 2005-06వ సంవత్సరం బడ్జెటులో రూ.92 కోట్లు ప్రొవైడ్ చేశాము. దీనిని స్ట్రీమ్‌లైన్ చేసి వచ్చే సంవత్సరం నుండి పక్కా సిస్టం చేయాలని అనుకొంటున్నాము. నర్సింహయ్య గారు వెబ్‌సైట్‌లో ఎందుకు పెట్టారని అడిగారు. An agreement was entered into with the Government of India under MPFF in 2004 January. The condition was that the Annual Fiscal Framework ie., Draft Budget be published in Website. వెబ్‌సైట్‌లో పెట్టడం లోగడ ప్రాక్టీస్‌లో ఉంది. కేంద్ర ప్రభుత్వంతోచేసుకొన్న ఒప్పందంలో భాగంగా, వాటి కండీషనాలిటీస్‌కి లోబడి చేస్తున్నాము.

నర్సింహయ్య గారు హార్టీ కల్చర్ గురించి చెప్పారు. హార్టీకల్చర్‌కి, ఆర్.ఐ.డి.ఎఫ్., మైక్రో ఇరిగేషన్‌కి రూ.250 కోట్లు ఇంతవరకు ఉంది. 2004-05 సంవత్సరానికి దీనికి రూ.135 కోట్లు తగ్గించాము. ఇది ఆర్.ఐ.డి.ఎఫ్ క్రింద ఉంది. ఈ ప్రాజెక్టు కంప్లీట్ అయింది. వచ్చే సంవత్సరానికి సంబంధించినంత వరకు రూ.130 కోట్లు పెట్టాము. అవసరం ఉంటే, దీన్ని ఖర్చు చేస్తే అదనంగా డబ్బు ఇవ్వడానికి తప్పనిసరిగా ప్రయత్నం చేస్తాము. రెవెన్యూ డెఫిసిట్, కొత్త పన్నులు వేయకుండా, పెద్ద పెద్ద వారిని వదిలి పెట్టి రెవెన్యూ డెఫిసిట్ ఎట్లా తగ్గిస్తారని అన్నారు. కొత్తగా పన్నులు వేయడం లేదు. ఏదైనా సలహా వస్తే మంచి మంచి సలహాలు ఇస్తే పది రూపాయల ఆదాయం రావడానికి ఉంటుంది. సామాన్య ప్రజలకు ఇబ్బంది లేకుండా ఉంటే తప్పకుండా ఆలోచిస్తాము. మామూలుగా ట్యాక్స్‌లో 17శాతం బయెన్సీ ఉంది. దాని వల్ల కొంచెం తగ్గింది. ఇంట్రస్ట్ రిలీఫ్, డెట్ స్వాపింగ్ రూ.281 కోట్ల అధిక వడ్డీతో తెచ్చుకొన్న ఋణాలను, వారితో మాట్లాడి, తక్కువ వడ్డీతో లభ్యమైన ఋణాలు తెచ్చి వారికి రీ పే చేయడం ద్వారా ఇంట్రస్ట్ బర్డెన్ రూ.281 కోట్లకి తగ్గించుకోగలిగాము. రివైజ్డ్ బడ్జెట్ ఎస్టిమేట్స్ తగ్గించగలిగాము. ఈ మూడు విధానాల ద్వారా రెవెన్యూ డెఫిసిట్ తగ్గించుకోగలిగాము. మిగిలినవి ఉంటే రేపు డిమాండ్స్‌పై వచ్చినప్పుడు, చెప్పండి. అప్పుడు జవాబు చెపుతాను.

డా.ఎన్. జనార్ధనరెడ్డి :-అధ్యక్షా, నెట్టెంపాడు ఎస్టిమేట్స్‌లో అవకతవకలు జరిగాయి. రూ.170కోట్లు అధికంగా వేశారు. ఇంజనీర్లు సిండికేటై అంచనాలు వేశారని చెప్పారు.

Mr.Speaker: You won't get answer now. ఇరిగేషన్ డిమాండ్స్‌పై చెప్పండి. దయచేసి కూర్చోండి.

డా.ఎన్. జనార్ధనరెడ్డి :- మా జిల్లాలో చాలా మంది వలస వెళ్లిపోయారు. పది లక్షల పెన్షన్స్ పెంచాలని రోశయ్య గార్కి విజ్ఞప్తి చేస్తున్నాను. లెదర్ పార్క్, అపరల్‌పార్క్, టెక్స్‌టైల్ పార్క్ ఇచ్చాము. ఎస్.సి. కాలనీలకు కరెంటు ఇవ్వాలని కోరుతున్నాను. ముఖ్యమంత్రి గారి ఇంటి గురించి మాట్లాడారు. ఎన్.టిఆర్ ఘాట్, వెంగళరావు పార్కు, చెన్నారెడ్డి పార్కు,బ్రహ్మానందరెడ్డి పార్కు, కృష్ణకాంత్ పార్కు, ఢిల్లీలో ఇందిరాగాంధీ పార్కు గురించి మాట్లాడడం కరెక్టు కాదు.

రా. 9.10

శ్రీ జి. దేవుడు (చింతపల్లి) : అధ్యక్షా, ఆర్థిక శాఖా మంత్రి రోశయ్య గారు బడ్జెట్ పైన చేసిన ప్రసంగం గురించి చెబుతూ చాలా చక్కని విషయాలు చెప్పారు. ధన్యవాదాలు. ఇందులో భాగంగానే రాజీవ్ పల్లె బాట, రాజీవ్ నగర బాట అనే పేర్లతో అక్కడ ఉన్న పరిస్థితులు ఎలా ఉన్నాయో వాటిని గమనించి బాగు పరచాలని నిర్ణయం చేసి , ఆ విధంగా రాజీవ్ పల్లె బాట ద్వారా పల్లెలలో పరిస్థితులను బాగు చేసేందుకు, నగరాలలో అయితే నగరాలలో పరిస్థితులను బాగు చేయడానికి కొంత నిధులను కేటాయించడం జరిగిందని చెప్పారు. చాలా సంతోషం . ఆదిలాబాద్ నుంచి శ్రీకాకుళం వరకూ మన రాష్ట్రంలో చాలా అడవులు ఉన్నాయి. దానిని దండకారణ్యం అంటారు. మన హిందువులు దేవుడుగా కొలుస్తున్న, మునులు చెప్పిన రాముడు ఈ ప్రాంతాలలో తిరిగినట్లుగా చరిత్ర చెబుతున్నది. తమరి ద్వారా ముఖ్యమంత్రి గారికి చెప్పేదేమంటే ఈ ఏజెన్సీ ప్రాంతానికి కూడా రాజీవ్ అడవి బాట పేరుతో కొంత నిధులు కేటాయించమని. అలాచేస్తారా అని అడుగుతున్నాను.

బడుగు బలహీన వర్గాలకు, బిసిలకు, ఇళ్లు కట్టిస్తున్నారు. వాటికి రూ. 7 వేలు మాత్రమే సబ్సిడీ ఇస్తున్నారు. కానీ ఇప్పుడు ఇందిరా ప్రభ కార్యక్రమం తెస్తున్నారు కాబట్టి . మీ ద్వారా ప్రభుత్వాన్ని కోరేది సబ్సిడీని ఇంకా పెంచుతారా?

ఎస్సి, ఎస్టి, బిసి లకు బ్యాక్ లాగ్ పోస్టులు ఖాళీగా ఉన్నాయి. వాటిని ఎప్పటి లోగా భర్తీ చేస్తారని అడుగుతున్నాను. రేషన్ కార్డుల విషయంలో చాలా మంది అర్హులు అయిన వారు ఉన్నారు. వారందరికీ ఇంతవరకూ కార్డులు ఇవ్వలేదు. ఎప్పటిలోగా రేషన్ కార్డులు ఇస్తారు?

SRI AKBARUDDIN OWAISI: Sir, I have a few clarifications to seek. They are:

(1) Separate package for Telangana development;

(2) Revival of Regional Boards for Telangana, Rayalaseema and Coastal Andhra. In the last Budget speech the Hon'ble Finance Minister promised that the Regional Boards would be revived. They have now not been revived. Is the Government reviving or not? He has to give answer in his reply.

(3) Separate Second Official Language Commission for Urdu;

(4) Separate Minority Finance Corporation for Women as promised in the Manifesto;

(5) Release of all pending funds to the Minority Welfare Department since the present financial year is ending within 30 days;

(6) increase of allocation in the Budget for Minority Welfare from Rs.49.00 crores to Rs.100.00 crores;

(7) Vigilance Enquiry on the administration of Wakf Board;

(8) Separate package for old city;

(9) A1 City status to Hyderabad;

(10) Constituency Development Fund. It has been stated that out of Rs.50.00 lakhs, Rs.25.00 lakhs would be given for Weaker Sections' Housing. Is it right or wrong?

(11) Implementation of MMTS system. Delhi Metro has already prepared a Project Report for Hyderabad city;

(12) Holding of civic elections to 118 Municipalities. When it is going to be held?

(13) How many Essentiality Certificates have been given to new Minority Colleges?

(14) Revival of 40,000 small and medium industries with provision of revolving fund;

(15) White Paper on the status of minorities.

I want a clear and specific answer.

శ్రీ పి. జనార్దన రెడ్డి (ఖైరతాబాద్): అధ్యక్షా, ఇప్పుడు నేను ఆర్థిక శాఖా మంత్రి గారిని అడిగేది ఒకటే. ముఖ్యంగా ఢిల్లీ మెట్రో రైలు వాళ్లు గత ప్రభుత్వానికి ఒక ప్రాజెక్టు రిపోర్టు ఇవ్వడం జరిగింది. జూన్ 2003లో ప్రాజెక్టు రిపోర్టు ఇవ్వడం జరిగింది. హైదరాబాద్ సిటీ లేక అహమ్మదాబాద్ లేక చెన్నై ఈ మూడు రాష్ట్రాలకు రాష్ట్ర ప్రభుత్వాలను వారు ఇన్వైట్ చేస్తున్నట్లు చెప్పారు. మెట్రో ట్రెయిన్స్‌ను ఇంట్రడ్యూస్ చేస్తున్నట్లు నిన్న సెంట్రల్ ఫైనాన్స్ మినిష్టర్ హరు బడ్జెట్ స్పీచ్‌లో చెప్పడం జరిగింది. వారు సుమారు రూ. 5,500 కోట్లు బడ్జెట్‌లో పెట్టారు. రూ. 1,650 కోట్లు గ్రాంట్‌గా పెట్టారు. మరి ఈ రోజు రాష్ట్రంలో హైదరాబాదు సిటీలో రద్దీ బాగా పెరిగింది అటువంటి సమయంలో ఇప్పుడు సెంట్రల్ మినిస్టర్ గారు మొన్న స్టేట్ గవర్నమెంట్‌ను దీని గురించి ఇన్వైట్ చేసినప్పుడు మీరు దీని గుంంచి ఏమి చెబుతున్నార్టు నిన్న కూడా బడ్జెట్‌లో చెప్పడం జరిగింది. మరి దీనిని మీరు వెంటనే ఇంట్రడ్యూస్ చేస్తారా లేదా కృష్ణావాటర్ గురించి రూ. 260 కోట్లు కేటాయించడం జరిగిందని చెప్పారు. ఇంతకు ముందు అక్కంపల్లి రిజర్వాయరు నుండి ఫస్ట్‌ఫేజ్ నీరు తెచ్చారు. వేసవి కాలం వల్ల అక్కడ వారు నేళ్లు లేకపోతే పంప్ చేయడం చేస్తున్నారు. మరి సుంకేశల నుంచి చేస్తే వచ్చే పరిస్థితి ఉంది అన్నారు. ఆ విధంగా తేవడానికి మీరు ఏమైనా ఆలోచన చేస్తున్నారా?

610 జిఓ గురించి రోశయ్య గారు చంద్రబాబు నాయుడి గారితో మాట్లాడట చేస్తామని చెప్పారు. ఇ నేను అనేది వాళ్లు గవర్నమెంటగ్‌లోనే దానికి అన్యాయం జరిగింది. ఈ 610 జిఓ అమలు కాలేదని చెప్పడం జరిగింది. దీనిపైన ఇంతకు ముందు హౌస్ కమిటీ కూడా వేశారు. గిర్‌గిలానీ రిపోర్టు అమలు చేయడం గురించి ... ఎన్‌టిఆర్ 610 జిఓ తెచ్చారు. అమలు చేయడానికి ఇబ్బంది ఉందని చెప్పారని మనవి చేస్తున్నాను.

శ్రీ కె.రోశయ్య : నేను కాని పని అని ఇందాకే మనవి చేశాను. అక్బరుద్దీన్‌కు కూడా .సాయంత్రం 7 గంటలకు కొన్ని ఇష్యూలు రెయిజ్ చేస్తే నేను ఇక్కడే కూర్చుని బయటకు వెళ్లకుండా ఎక్కడ నుంచి సమాచారం తెచ్చి ఇవ్వగలను? అందుకని నా రిక్వెస్ట్ ఏమంటే జనరల్ ఫైనాన్షియల్స్ గురించి అడిగితే ఏదైనా చెప్పే అవకాశం ఉంటుంది.

SRI AKBARUDDIN OWAISI: Yes or No you say. That is enough.

MR. SPEAKER: He has to examine them. I have a suggestion on this.

SRI AKBARUDDIN OWAISI: Last year he has promised.

(INTERRUPTIONS FROM SRI AKBARUDDIN OWAISI)

MR. SPEAKER: Minister has expressed his inability for the fact that for some of the questions you have raised, information is not available with him. He has to get information. I will suggest to the Minister.

SRI K. ROSAIAH: I am sorry. He is using very harsh language. It is not proper. He cannot dictate. I cannot say yes or no unless the issues are examined.

(INTERRUPTIONS)

SRI AKBARUDDIN OWAISI: Minorities are suffering a lot. The issues have to be addressed immediately.

MR. SPEAKER: The issues you have raised are very important. The Minister said that he did not have the information. Wherever information is available on the issues raised by you, the Minister has an option of writing back to you. Kindly understand this.

Now, the House is adjourned to meet again tomorrow at 08.30 AM.

(The House then adjourned at 09.19 AM to meet again at 08.30 AM on Wednesday, the 2nd March, 2005).